U8.445213
35D8

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

U8.445213 7926
35D8
Srinatha Kavi
Kashi khandamu

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

[illegible]

[illegible]

[illegible]

[illegible]

No. 20.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

U8.445213
35D8

7926

SHRI JAGADGURU VISHWARADHYA JNANAMANDIR
(LIBRARY)
JANGAMAWADIMATH, VARANASI

Please return this volume on or before the date last stamped
Overdue volume will be charged 1/- per day.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీ గురుభ్యోనమః.

శ్రీమదాంధ్రకవిశేఖరుండగు

శ్రీనాథకవీంద్రునిచే రచియింపంబడిన

కాశీఖండము.

ఈ గ్రంథము

లేఖకప్రమాదాదిజనితదోషరహితంబుగ

పండితులచేఁ బరిష్కరింపఁబడి,

వంకాయల - కృష్ణస్వామిశెట్టిగారి

స్వకీయ

శ్రీరంగవిలాసముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రచురింపంబడియె.

చెన్నపట్టణము-౧౯౦౮ సం.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

U8.445213
35D8

LIBRA
No. 7926

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీగణేశాయనమః.

కాశీఖండము.

ప్రథమాశ్వాస ప్రారంభము.

శా॥ శ్రీకాశీనగరాధిరాజ్యపదవీ సింహాసనాధ్యాసిలో। కైకగ్రామణివిశ్వనాథుఁడు విశాలాక్షీమనోభర్తసు। శ్లోకున్దొడ్డయయళ్ళభూవర తనూజున్వీరభద్రేశ్వర। క్ష్మాకాంతున్జగనబ్బగండని మహైశ్వర్యాన్వితుంజేయుతన్॥ సీ॥ కంఠాగ్రకరిరాజు డుంఠివిఘ్నేశుండు పడకుగుబ్బలికూఁతు కొడుకుగుఱ్ఱ। యాకాశమండలంబనునల్లగలువకు నకరువాద్యుండులోలార్కమూర్తి। గోపాలభామలగుబ్బచన్నులమెచ్చు గీర్వాణవంద్యుండు కేశవుండు। కత్రిప్రీడాఘూన్యకటిగోపురద్వారపరిరక్షకుఁడు కాలభైరవుండు। గాలకంఠునిశిరసుపూగగనగంగ। కాశికాక్షేత్రమున కేడుగడయునైన। యిందఱును నిత్తురెల్లప్పుడీప్సితమ్ము। లల్లభూపాలువీరభద్రాధిపునకు॥ సీ॥ కబరికాభారంబు గైపెక్కువిరులతోఁ నవటుభాగంబుపైన త్తమిల్ల। నలఁతివేఁజెమరుచేనసలుకొన్నలలామ కుంకుమంబునఁజిన్నికురులుమునుఁగఁ। బసిఁడికుండలఁబోలు పాలిండ్లభరము నసన్నపుఁగాఁదీఁగజలదరింపఁ। దరళతాటంక రత్నప్రభారింఛోళి గండస్థలంబులఁగాఁగిలింపఁ। గాశికారామకల్పవృక్షములనీడఁ। గుతపవేళలయందునాకొన్నవారి। కమృతదివ్యాన్నమిడువిశాలాక్షిగారి। శాశ్వతైశ్వర్యములుగృతిస్వామికొసఁగు॥ ఉ॥ పాయకనిన్నిరోధ నిరపాయసమగ్ర కృపాగుణైకపా। రాయణతావిలాసము దిరంబుగనంబుజసూతివీరనా। రాయణుదానవైభవ ధురంధరుసంగరసవ్యసాచిదీ। ఘాయురుపేతుఁజేయుత నృపాగ్రణినల్లయవీరభద్రునిన్॥ గీ॥ కంఠపీఠిక నోంకార ఘంటమొఱయఁ। జెలఁగుఁగావుత మన్మనఃక్షేత్రసీమఁ। గవికుటుంబాబుపాలిటి దివిజసురభి। జలజసంభవుబోఁటి భాషావధూటి॥ వ॥ అని సముచితప్రకారంబునఁ బూజ్యపూజాతత్పరుండనై యొక్కనాఁడాత్మగతంబున నిట్లనివితర్కించి॥ సీ॥ చిన్నారిపొన్నారిచిఱుతకూఁకటినాఁడు రచియించితిమరుత్తరాట్చరిత్ర। నూనూఁగుమీసాల నూత్నయౌవనమున శాలివాహనసప్తశతినొడివితి। సంతరించితినిండుజవ్వనంబునయందు హర్షనైషధకావ్య మాంధ్రభాషఁ। ప్రౌ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఘనిర్భరవయః పరిపాకమునఁ గొనియాడితి భీమనాయకునిమహిమఁ । బ్రా
యమింతకుమిగులఁ గైవ్రాలకుండఁ । గాశికాఖండమను మహాగ్రంథమేను।
దెనుఁగుఁ జేసెదఁ గర్ణాటదేశకటక । పద్మవనహేళి శ్రీనాథభట్టసుకవి॥
ఉ॥ స్కాందపురాణసంహితకు ఖండము లేఁబదియాఱులోన నా । నందవనాను
భావ కథనంబున శ్రోతకు వక్తకున్ శుభా । నందపరంపరావహము నైజగు
ణంబునఁ గాశిఖండ మా । కందువ యేనెఱింగి సమకట్టితిఁ గావ్యముగా నొన
ర్పఁగన్॥ వ॥ ఇమ్మహాప్రారంభంబు గర్ణాకర్ణికావశంబున నాకర్ణించి క
ర్ణాంత విశ్రాంత విశాలనేత్రుండును, బంటవంశ కమల మిత్రుండును, న
శ్రాంత విశ్రాణన క్రీడాపరాయణుండును, వీరనారాయణుండును, నిత్య
సత్యుండును, బల్లవాదిత్యుండును, భూభువనభారభరణ దీక్షాదక్షదక్షిణభు
జాభుజంగుండును, రాయవేశ్యాభుజంగుండును, కీర్తిగంగాతరంగిణీ ప్రవా
హపవిత్రితస్వర్గమర్త్యపాతాళుండును, జగనగోపాలుండును, విమలధర్మ
శీలుండునునగు నల్లయ వీరభద్రభూపాలుం డొక్కనాఁడు॥ సీ॥ త్రైలో
క్య విజయాభిధంబైన సౌధంబు చంద్రశాలా ప్రదేశంబునందు । సచివసై
న్యాధీశ సామంతనృపవార సీమంతినీ జనశ్రేణిగొలువ । శాస్త్రమీమాంస
యు సాహిత్యగోష్ఠియు విద్వత్కవీంద్రులువిస్తరింపఁ । గర్పూరకస్తూరికా
సంకుమదగంధ సారసౌరభముదిక్పూరితముగ । నిజభుజావిక్రమంబున నిఖిల
దిశలు । గెలిచ తనురాజ్యపీఠమెక్కించినట్టి । యన్నవేమేశ్వరుని యంకమా
శ్రయించి । నిండుకొలువుండె గన్నులపండువగుచు॥ వ॥ అప్పుడు నన్నుం బి
లువంబంచి సముచితాసనంబునం గూర్చుండ నియమించి యున్న యవసరం
బున॥ గీ॥ రాయవేశ్యాభుజంగసంగ్రామపార్థ । గాయగోవాళవేమనక్ష్మా
వరుండు । కూర్మి యనుజన్మ హృదయంబు కోర్కె యెఱిఁగి । యర్థి ననుఁ
జూచి యిట్లని యానతిచ్చె॥ సీ॥ వచియింతు వేములవాడ భీమనభంగి నుద్దండ
లీలనొక్కొక్కమాటు । భాషింతు నన్నయభట్టుమార్గంబున నుభయవా
క్ప్రౌఢి నొక్కొక్కమాటు। వాక్రుత్తు దిక్కయజ్వప్రకారము రసాభ్యుచితబం
ధముగ నొక్కొక్కమాటు। పరిఢవింతు ప్రబంధపరమేశ్వరుని శైవసూక్తి వైచి
త్రి నొక్కొక్కమాటు। నైషధాది మహాప్రబంధములు పెక్కు । చెప్పినాఁడవు
మాకు నాశ్రితుఁడవనఘ। యిపుడు చెప్పఁ దొడంగిన యీ ప్రబంధ। మంకితము సే
యు వీరభద్రయ్య పేర ॥ శా॥ ఈక్షోణిన్ నినుఁబోలు సత్కవులు లేరీ నేఁటికా
లంబునన్। దాక్షారామచళుక్యభీమవర గంధర్వాప్సరోభామినీ। వక్షోజద్వ
యగంధసారఘుసృణ ద్రవ్యానుసారంబున । ద్రాక్షాపాకము నీకవిత్వమున స్వారాజ్యభోగాప్తికిన్। హర్షించునొ కదా యని సార్వభౌమ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భవదీయప్రౌఢసాహిత్యములే॥ వ॥ అని యనంతరంబ కర్పూరవసంతరాయండు వీరభద్రేశ్వరుండు కర్పూరతాంబూలసహితంబుగా జాంబూనదాంబరాభరణంబులిచ్చినం బరిగ్రహించి॥ సీ॥ ఆంధ్రక్షమామండలాఖండలుండైన వేమభూపతికృపావీక్షణంబు। ఘోడెరాయాంకసద్గురురాజ భీమేశ్వరస్వామి పదసమారాధనంబు। కమలాద్రినిలయమార్కండేయశివమౌళి చంద్రాంశునవసుధాసారధార। వేదాద్రినరసింహవిపులవక్షస్థలీ కల్హారమాలికాగంధలహరి। కారణంబులుసుదోద్బోధకములుగాఁగ। సంభవించిన సాహిత్య సౌష్ఠవమున। వీరభద్రేశ్వరుఁ బ్రబంధవిభునిఁ జేసి। కాశికాఖండము దెనుఁగుగానొనర్తు ॥ గీ॥ కలిగెఁబదియాఱువన్నెబంగారమునకుఁ। బద్మరాగంబుతోడిసంపర్కలబ్ధి। కాశికాఖండమనుమహాగ్రంథమునకు। నాయకుండువీరభద్రభూనాథుఁడగుట॥ వ॥ అని తన్మహాప్రబంధకల్పనా కుతూహలాయత్తచిత్తుండనై॥ సీ॥ బాదరాయణుపాదపద్మంబులకు మ్రొక్కి ప్రాచేతసునిమనంబున వినిలిపి। భట్టబాణమయూరభవభూతిశివభద్ర కాళిదాసులమహాకవులఁదలఁచి। రాజశేఖరునిభారవిమాఘుఁగీర్తించి ప్రవరసేనుని దండిభానుఁదలఁచి। హర్షబిల్హణునిమల్హణుఁజోరుఁగొనియాడి క్షేమేంద్రజిత్పుఁజిత్తగించి। శబ్దశాసనునన్నపాచార్యవర్యు। సత్కవిశ్రేష్ఠుఁదిక్కయజ్వనుభజించి। సత్ప్రబంధమహేశ్వరు శంభుదాసు। నధికతరభక్తిసంయుక్తినాదరించి॥ గీ॥ మత్పితామహుఁడగు పితామహునిదలఁతుఁ। గలితకావ్యకళాభోగమలనాభుఁ। జంద్రచందనమందారసదృశకీర్తి। సరససాహిత్యసామ్రాజ్యచక్రవర్తి॥ వ॥ అని యనంతరంబ కృతీశ్వరు నభివర్ణించెద॥ సీ॥ కలశాబ్ధికన్యకాకరపల్లవద్వయీ సంవాహనక్రియాసముచితంబు। నిఖిలవేదాంతవాణీవధూధమ్మిల్ల బహుళపుష్పామోదభావితంబు। ప్రణుతనానాసుపర్వకిరీటసంభూత రత్నాంశునీరాజితంబు। సనకాదిసన్మునీశ్వరమనోమంటపా భ్యంతరరత్నదీపాంకురంబు। పతగకేతను శ్రీపాదపంకజంబు। గారణంబుగజన్మించెభూరిమహిమ। గంగసయిదోడురిపుకోటిగళముత్రాడు। నాలుగవజాతిసమధికోన్నతవిభూతి॥ శా॥ ఆవర్ణంబున నుద్భవించి గుణరత్నార్ణోనిధానంబుశ్రీ। దూపూరం బెకుమాణి రెడ్డియభివృద్ధుల్గాం చెమ్మృత్యుంజయ। గ్రీవాక్ష్వేళకళంకపంకహరణ క్రీడాకళాగర్విత। ద్యావాపృథ్వ్యవకాశపేశల యశోధారానభస్సింధువై ॥ గీ॥ అతనియర్థాంగలక్ష్మిశ్రీ యన్నమాంబ। గాంచెఁదనయులనర్థార్థికల్పతరుల। వల్లయాధీశ పెదకోటయన్నప్రోల। కువలయేశ దొడ్డయపిన్నకోటవిభుల॥ సీ॥ అవనిభారధురీణతాధరీకృతమహా క్రోడప్రధానమల్లాడనృపతి। ధాటీసమాటీకనాటోరువిధ్వ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

స్త్ర కుటిలాహితుఁడు పెదకోటశౌరి। పంటాన్వయక్షీరపాథోధిసంపూర్ణ పూ ర్ణిమావిధుఁడన్నప్రోలవిభుఁడు। ప్రోద్దామ సుప్రతాపోదయవ్యతికర స్ఫా యాధికుండుదొడ్డాయరెడ్డి। హాటకాచలధీరుండు మేటిబిరుదు। పాటికలవాఁ డు కరహాటలాటఘోట। కాళకర్ణాటదేశరాట్కటకసుకవి। కోటినుతకీర్తి శ్రీపిన్నకోటరెడ్డి॥ గీ॥ పంటకులరాజు దొడ్డభూపాలునకును। బరమకల్యాణి యున్నమాంబకునుసుతులు। ప్రోలభూపతియును గోటభూపతియును। భువన నుతకీర్తి యల్లాడభూపతియును॥ అందు॥ సీ॥ కుటిలారిరాట్కంఠకుహరాం తములఁగాని క్రీడింపనీఁడు కౌక్షేయకాహి। హరిదంతసౌధశృంగాగ్రవీథులఁగా ని తిలకింపనీఁడు కీర్తిధ్వజంబు। నాశ్రితబంధుమిత్రారామములఁగాని సాఁగ నీఁడు కృపావసంతలక్ష్మి। హరిణభృన్మూర్ధన్యచరణాబ్జములఁగాని మరుడనీఁ డు నిజాత్మమధూళిహంబుఁ। ప్రళయసంరంభ శుంభదారభటిపటిమ। భయద ఫాలాక్ష ఫాలసంభవదభంగ। దహనమహనీయ దివ్యప్రతాపవిసర। దనుజ ఝంఝహరి దొడ్డయయల్లశౌరి॥ మ॥ జయధాటీసమయంబులన్ విలయ జంఝా మారుతాడంబరా। న్వయరంహఃప్రవిజృంభమాణఘన నిస్సానోగ్రభేరీస్వనం। బులయొడ్డాదిభయంకరోడ్డమర శౌర్యంబైనశ్రీరెడ్డిదొ। డ్డయయల్లాడనృపా లువాలునకు బిట్టల్లాడుదిక్చక్రముల్॥ మ॥ లలితాహంకృతి దొడ్డభూవరుని యల్లాడక్షమానాథునా। జులమారొక్కన్న విరోధిరాజులమర స్తుత్యప్రతాప ప్రభా। కలితశ్రీయుతులై సుఖింతురెలమిం గల్యాణశైలంబుపైఁ। గలధౌతా మలహర్మ్యరేఖలమరుత్కాంతాకుచాగ్రంబులన్॥ మ॥ అనవేమక్షితిపా లుపౌత్రుఁడును వేమాంబామహాదేవికిన్। ఘనుఁడయ్యల్లడ భూమిపాలునకు సంగ్రామస్థలీగాండివుల్। తనయుల్వేమవిభుండు వీరవసుధాధ్యక్షుండు దొడ్డ ప్రభుం। డనునన్నయ్యయుబాహువిక్రమ కళాటోపప్రతాపోద్ధతుల్॥ వ॥ అందగ్రజుండు॥ మ॥ కొనియెన్ గంచుకముల్ సముద్భటనట ద్ఘోటీభటప్రౌఢిఁ గై। కొనియెన్వేడుకఁ బేశికాడ యహితక్షోణీశులల్లాడఁజే। కొనియెన్నాక వరంబు వీఁక మదవద్ఘోరారిసంహారియై। ఘనుఁడల్లాడమహీశువేమన నిరా ఘాటైకధాటీగతిన్॥ సీ॥ సప్తమాదియరాయచంద్రబింబాననా చికురవల్ల రులపైఁ జిన్నిపువ్వు। ఝాడజంతుర్నాటి జననాథశుద్ధాంత కుచకుంభముల మీఁదికుంకుమంబు। బారహద్దొంతిభూపాలలీలావతీ గండస్థలంబులఁగలికిన వ్వు। కలువపైయొడ్డాదికటకాధిపతివధూ సీమంతవీథులఁజేరుచుక్క। యల్ల డాధీశ వేమక్షమాధినాథ। భూరినిష్ఠురధాటీవిహారచటుల। సైన్యనాసీరతు ఘారశఫపుటోద్ధ। వింధ్యపార్శ్వ వసుంధరా విపులధూళి॥ సీ॥ పండువా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సురథాణి పావడంబిచ్చిన భద్రేభములు వీథిఁ బాళెముండు। నొక్కఢాత్రీనా థుఁ ను పదంబుత్తెంచిన బింబారుణోష్ఠీనం బెలవహించుం। గర్ణాటభూపతి కానుకయనిపిన ముక్తాతపత్రంబు మ్రోల మెఱయు। యవనాధిపతియుపాయన ముగానొసఁగిన హాగాహయంబులునా గెవచ్చు। దూరమంతంత బారవాదొం తిమన్న। సప్తమాడియ రాజన్యసమితి మ్రొక్కు। రాయవేశ్యాభుజంగ సం గ్రామపార్థు। గాయగోవాళ వేమనక్ష్మాధవునకు॥ క॥ చటులతనళ్ల యవేమన। పటుధాటీవిజయభేరి భాంకృతు లెనయుఁ। ఇటసామజహరిసమధిక। కటుకంఠ గభీరకుహర కహాకహారవము॥ సీ॥ ధరియింప నేర్చిరి దర్భ వెట్టెడుమ్రేళ్ల లీల మాణిక్యాంగుళీయకములు। కల్పింప నేర్చిరి గంగమట్టియమీఁదఁ గస్తూరికా పుండ్రకములు నొసల। సవరింప నేర్చిరి జన్నిదంబుల మ్రోలఁ దారహారములు ముత్యాలసరులు। చెరువంగ నేర్చిరి శిఖల నెన్నడుములఁ గమ్మనికొ త్తచెంగ ల్వవిరులు। ధామముల వెండిబైఁడియుఁ దడఁబడంగ। బ్రాహ్మణోత్తము ల గ్రహారములయందు। మేరుభూపాలుఁడనుజన్ము వీరభద్రు। ధాత్రియేలింప గాతమీతటమునందు॥ గీ॥ ప్రకటశాఖోపశాఖలఁ బంటవంశ్యు। డుద్ధరించి నవేమేంద్రుఁ డుదయువేళ। శివువిశాఖుని తండ్రిఁ బూజించుభక్తి। లలితబిల్వ త్రిశాఖఫలాళసమితి॥ సీ॥ త్ర్యంబకాచలకన్య కాంబుపూరంబున నఘమర్షణ స్నానమాచరించి। నిద్దమైనమడుంగునీర్కావిదోవతి కనక మేఘులతోడఁ గటి ఘటించి। మూలమంత్రాక్షరంబుల భూతిమంత్రించి పుండ్రకంబుగఫాలమున ధరించి। క్రొత్తముత్యములతోరుద్రాక్షమాలిక లష్టోత్తరశతంబుల ఱుతఁదా ల్చి। పుండరీకాజినమునఁ గూర్చుండి శంభు। నర్చనముఁ జేయునపుడు మహాప్ర ముఖుఁడు। చాలనొప్పారు రెండవశంభువట్లు। వీరనారాయణుఁడు రెడ్డి వేమ విభుఁడు॥ శా॥ చంచల్లీలలవా స్తకంకణమణి చ్ఛాయల్విపాళింపఁబూ। జిం చు న్వేమమహీవిభుండు ననరాజీవంబుల్ గల్వల్। బ్రౌంచత్కాంచనపు ష్పకేసరములం బ్రాసాదపంచాక్షరిం। మంచుంగొండయనుంగు ఇంద్రిక్రొ డుకుఁ మధ్యాహ్నకాలంబునన్॥ వ॥ తదనుసంభవుండు॥ ఉ॥ రాజశశాంక శేఖరుఁడు రాజకిరీటనతంసమప్పది। గ్రాజమనోభయంకరుఁడు రాజుల దేవర రాజరాజుశ్రీ। రాజమహేంద్రభూభువన రాజ్యరమారమణీమనోహరుం। డా జిఁగిరీటికీర్తినిధి యల్లయవీరనరేంద్రుఁ డున్నతిన్॥ మ॥ మనుతుల్యుండగు గాట భూవరుని వేమక్ష్మాతలాధీశునం। దనఁ బాణిగ్రహణంబు చేసి శ్రియమె దా వీరభద్రేశ్వరుం। డనితల్లిన్వినశాతామతల్లి సుదయాస్తాదీంద్రసీమావనీ। ఘనసా మ్రాజ్యసమర్థసుప్రథిమ సాక్షాదిందిరా దేవతన్॥ గీ॥ అట్టివీతల్లి పుణ్యాగుణాభి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రాముఁ। దనకుఁబట్టంపుదేవిగా ధన్యలీల । వసుధయెల్ల నేకాతపవారణము
గ। నేలునల్లయ వీరభద్రేశ్వరుండు॥ సీ॥ మకరకుండలవజ్ర మాణిక్యదీప్తులు
చెక్కుటద్దములపైఁ జిరువాఱ। డాకాలిగండపెండారంబుదావున్న బొమ్మలై వై
రిభూభుజులు వ్రేల। గలయంగనలఁదినకస్తూరినెత్తావి యష్టదిక్కులయందు న
వఘళింప । మొగము చూచినమాత్రమూర్ధాభిషిక్తులు మోడ్పుఁజేతులు మ
స్తములఘటింప। మెఱుఁగుదీఁగెలఁబోలు భామినులుగొలువ। నిండుకొలు
వుండెఁ గన్నులపండువగుచు। రాయవేశ్యాభుజంగ వీరప్రతాప। విభవుఁడ
ల్లాడభూపతి వీరవిభుఁడు ॥ స్రగ్ధర ॥ జంభారాతీభజోభా చకచకనిభముల్
శాంభవీయాట్టహాసా। రంభావష్టంభ రేఖా రభటిలటహముల్ రాజరాజా
ద్రితేజ। స్సంభారభ్రాంతిదంబుల్ సకలభువనదీక్షా కరంభంబులయ్యెం। జృం
భించు వీరభద్ర క్షితిరమణుయశశ్శ్రీవధూవిభ్రమంబుల్ ॥ క॥ లేరీధరణిపు
లల్లయ। వీరక్ష్మాపతికిసాటి వితరణగరిమన్। ధారాధర ధారాధర। ధారాధర
వాహదాన ధారానిధికిన్ ॥ సీ॥ గోదావరీపావనోదకంబుల హేమకలశశతం
బులజలకమార్చుఁ। గర్పూరకస్తూరికాకుంకుమంబులఁ గలపంబుగూర్చిశ్రీ
గంధమలఁదు। సప్తగోదావరస్వర్ణపుష్కరహేమ సౌగంధికములనర్చనమొ
నర్చుఁ। గలధౌతపాత్రలఁగాలాగరుచ్ఛేద బహుళధూపంబులుపరిఢవించు।
వేనవేలునివాళుల విస్తరించు। నమృతదివ్యాన్నముల నుపహారమిచ్చు। సం
ఘటించునశేషోపచారములును। ప్రమథనాయకునకు వీరభద్రనృపతి॥ చ॥
విలసితకీర్తిశాలియగు వీరమహేశ్వరు దేహరంబుశ్రీ। నిలయమునంద్రిసంధ్య
మును నిర్మలసాధసువర్ణజాలకం। బులవెడలుగ్గిరీశగళ మూలహాలాహ
లకాంతిఁబోలిగు। గ్గులమహిసాక్షివాసనలఁ గ్రొవ్విన మంగళధూపధూమ
ముల్॥ ఉ॥ ఈశ్వరుఁడింటివేల్పు జగచేకగురుండగుఘోడిరాయభీ। మేశ్వరుఁ
డాత్మవంశగురుఁ డీగులునిత్యవినోదకృత్యముల్। శాశ్వతధర్మకీర్తులు దలం
పఁగనమ్మినసొమ్ములాదిగ। నైశ్వరుఁడంటనైజమెనయే నృపులల్లయ వీరశౌరి
కిన్॥ సీ॥ తెంచునెవ్వనిహేతిదృప్తారినరవర గ్రైవేయపరిలసత్కంధరముల।
ముంచునెవ్వనికీర్తిముగ్ధేందుధరకంఠ కాకోలవిషమషీ కాళిమంబు। బెంచునె
వ్వనిబుద్ధిపంచాస్త్రపరిపంథి పాదపాథోజతాత్పర్యచర్య। మించునెవ్వనిమూ
ర్తిమీనచిహ్నజయంత నలకూబరాదులనలిజయించి। యతఁడుపొగడొందు
రాయవేశ్యాభుజంగుఁ। డవధిమహీధర చరమగాఢాంధకార। ఘట్టఘట్టన పట
హప్రతాపతపనుఁ। డల్లనరనాథుఁ దొడ్డభూవల్లభుండు॥ శా॥ ఔరాయల్లయ
రెడ్డిదొడ్డవసుధా ధ్యక్షుండు ధాటీచమూ। భేరీభాంకృతి ఘోరఘోషమున

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నిర్భేదించెనొడ్డాదిశ్రృం। గారంకోటయులోతుగడ్డయును నుద్ఘాటించెనత్యుద్ధ
తిన్। క్షీరాంభోధితటంబునన్నిలిపె దిక్సీమాజయ స్తంభముల్ ॥ మ॥ హరిఁ
దాఁటించెఁబురోపకంఠమున వాహ్యాళిప్రదేశంబునం। దరుదేయాళ్ళయరెడ్డి
నందనుఁడుదొడ్డయ్యాఖ్యమాహీశ్వరుం। డిరువై నాలుగుమూళ్ళమేర యడఁపోనె
క్కింపఁగానేలయ । ద్ధరణీనాథునికీర్తిదాఁటెఁ గడునుద్దండించిబ్రహ్మాండ
మున్॥ మ॥ సరిలేరీజలరాశివేష్టిత మహీచక్రంబునన్విక్రమా। పరగాండీవికి
జక్రవాళమహీభృత్పర్యంత విశ్వంభరో। ద్ధరణప్రౌఢభుజాభుజంగమునకున్
ధాత్రీశులల్లాడభూ। వరునన్నయ్యకకుంఠవాఙ్మయకళా వైకుంఠరాట్కయ్యా
కున్॥ సీ॥ జిష్ణువై భవరేఖఁజెలువొందుటయుఁగాక పావకవిస్ఫూర్తిఁబరఁగు
టెట్లు। ధర్మరాజువిభూతిదర్పించుటయుఁగాక పుణ్యజనోత్సాఖ్యఁబూను టె
ట్లు। మహిఁబ్రచేతోరీతిమహిమచాల్చుటగాక తగజగత్ప్రాణాఖ్యఁదాల్చు
టెట్లు । ధనదత్వవిఖ్యాతిఘనతనొందుటగాక శంకరసుషమచేజరగు టెట్లు।
తెలిసి దిక్పాలకాంతావతీర్ణుఁడగుట। భోగమునశుద్ధిసూనృతమునజయమున।
నాజ్ఞబలమునధనమునవధికకరుం। నళ్ళభూపాలనందనుఁడల్లవిభుఁడు॥ ఉ॥ వల్ల
కివక్కికాహళయు వంశము ఢక్కహుడుక్కజర్ఝరుల్। ఝల్లరియాదిగాఁగ
లుగుశబ్దపరంపరతాళశబ్దమై। యుల్లసిల్లంబ్రబంధములకొప్పగనాడుదు రగ్ర
వేదిపైఁ। బల్లవపాణులీశ్వరునిబంటమహీశులు పూజసేయఁగన్॥ శా॥ మా
ర్కండేయమహేశ్వరుండఖిల సామ్రాజ్యంబుఁబాలింపఁగా। నర్కేందుల్గల
యంతకాలము తదీయాంఘ్రిద్వయీభక్తిసం । పర్కోదంచితభాగ్యసంప
దలనాత్మామండలీవల్లభుల్ । కోర్కుల్ నిండఁగసేవకత్వమునఁ గైకొండ్రి
యుదైశ్వర్యముల్॥ సీ॥ ఉండునేలీలమార్కండేయమునినాథ సజ్జలింగమనం
గశాసనుండు। ప్రవహించునేవీటిపశ్చిమప్రాకార మొరసిగంగమ్మసాగరము
కొమ్మ । యావిర్భవించినాఁడేవీటికోటలో వలభేదిమదనగోపాలమూర్తి ।
పాలించునేవీటిప్రాగుదక్కోణంబు నుమపోదిశ్రీముల్లగూరిశక్తి । ప్రబలధా
రాసురత్రాణ భద్రజాతి। కరిఘటాసైన్యదుస్సాధకనకలోహ। గోపురద్వార
కవాటప్రదీపితమతి॥ సాంద్రవిభవంబు రాజమహేంద్రపురము॥ మ॥ కలపుం
స్కోకిలకంఠకోమలకుహూకారస్ఫురత్పంచమ। స్థలధన్యమ్ములైన కాల
ముల మార్కండేయనాథేశ్వరున్ । లలితక్రీడలవీరభూపతినసంతంబార్చున
వ్వీటిపై। ఘులఁగర్పూరహిమాంబుసంకుమద కస్తూరీపటీరంబులన్॥ ఉ॥ ప్రా
కటవిక్రమస్ఫురణరాజమహేంద్రమురాజధానిగా । నేకసితాతపత్రమున నేలు
నువీరనృపాలుఁడుత్తమ। శ్లోకుఁడు వేమశౌరియనుజుండుసమున్నత వైభవా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ధుర్యుఁడై। చీకటియుఁ గళింగయును జిల్కసముద్రముసింహశైలముఁ॥

—*(షష్ఠ్యంతములు.)*—

క॥ ఈదృశగుణగణనిధికిని। వేదార్థకవిత్వతత్వవిధివిత్పతికిన్। ఘ్మాదివిజ
కవిజనాశీ। ర్వాదప్రాగీయమానవైభవనిధికిన్॥ క॥ తుఁకాకరభేతాళున। క
రిభయదభుజాపరాక్రమాభీలునకున్। శరణాగతమరుకేరళ। కురుభూపాలున
కుజగనగోపాలునకున్॥ క॥ అంభోధివలయితావని। సంభరణప్రౌఢనిజభుజా
గ్గళయుగళీ। సంభావితకిటికచ్ఛప। కుంభీనససార్వభౌమకులకుధరునకున్॥ క॥ వే
మాధిపానుజునకును। రామామదనునకుఘోడెరాయగురుశ్రీ। భీమేశ్వరశి
ష్యునకు। న్వేమాంబాగర్భసలిలనిధిచంద్రునకున్॥ క॥ త్రైలోక్యవిజయసా
ధవి। శాలమహాచంద్రచంద్రశాలాసతత। వ్యాలోకితగౌతమక। న్యాలహరీవి
రహతాండవాటోపునకున్॥ క॥ అసితల్లివల్లభునకున్। గనకాద్రివినిద్రకల్పక
ద్రుమలీలా। వనభవనకిన్నరస్త్రీ। జనతాజేగీయమానచారిత్రునకున్॥ క॥ ని
ర్ఘృణనిర్ఘాతస్ఫుట। నిర్ఘోషకఠోరధాటినిస్సాణమహా। దీర్ఘతరధణధణంకృ
తి। ఘూర్ఘట్టననిర్దళిత చతుర్దిక్కునకున్॥ క॥ హాటకకుంభృద్ధనుర్ధర। జూటీ
కోటీకుటీంసుమనస్తటినీ। వ్యాటికితోర్మిసంఘా। ఘాటవచోవైఖరీజితద్రు
హిణునకున్॥ క॥ గజదళవిభాళబిరుదున। కజగవధరభక్తిభావితాత్మునకుసమి।
ద్విజయునకురాయవేశ్యా। భుజగునకును వీరభద్రభూపాలునకున్॥ వ॥ అభ్యు
దయపరంపరాభివృద్ధిగానాయొనర్పంబూనిన కాశీఖండంబు॥ *॥ సీ॥ పద్మాది
కంబులుపదియు నెనిమిదియునాదిపురాణంబులాపురాణ। జాతంబునాల్గులక్షల
సంఖ్యగలయదియునుబురాణంబులందుద్భవించెఁ। బదునొకండ వదియైబ
హుసంహితలతోడబహుఖండములతోడబహువిచిత్ర। కథలతోనేకలక్షగ్రం
థపరిమాణకలితమై శ్రీమహాస్కాందమొప్పు। నమ్మహాస్కాందమునకు సా
రాంశమనఁగ। నాల్గుపురుషార్థములకుఁదానకమనంగ। బ్రహ్మవిద్యకునాది
కారణమనంగ। నఖిలఖండంబులందుఁ బ్రఖ్యాతివడసి॥ గీ॥ మూఁడులక్షలుఁ
బదియేడు మొనసిపోవఁ। దాఁబ్రవర్తిల్లులక్షగ్రంథములతోడ। సమధికస్ఫూ
ర్తి నేపురాణములుసాటి। గరిమకెందంబునకుమహా స్కాందమునకు॥ గీ॥ వరు
స నెనిమిదియన్యదేవతలఁ జెప్పుఁ। బదిపురాణంబులీశ్వరుఁ బ్రస్తుతించుఁ। జంద్ర
మౌళిప్రభావంబుసమధికముగ। శ్రుతులయట్లపురాణ సంహితులునొడువు॥
గీ॥ సరవిసర్గంబునాఁ బ్రతిసర్గమనగ। వరుసతోవంశవంశానుచరితములనఁ।
గ్రమపరిప్రాప్తిమన్వంతరములనంగ। లలిఁబురాణంబునకునైదులక్షణములు॥
గీ॥ గ్రంథపరిసంఖ్యనాల్గు లక్షలుపురాణ। మదిచతుర్దశవిద్యలయందుఁ జె

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్ర। సాంగుం ధర్మార్థపుం దానుషంగికమయి । యాదికాలికమందు బ్రహ్మార్థగరి
మ॥ ఉ॥ అట్టిదివోపురాణముమహావ్యాసుసూతుండు దద్విదుండుగాం। బట్టిక
నిష్ఠజన్మమునం బ్రాకృతుండయ్యునురుప్రభావులై। నట్టిమహామునీంద్రులకు
నంబుజసంభవునంతవారికిన్ । దిట్టతనంబుమీఱ నుపదేశము సేయుచునుండు
బ్రహ్మముక్తా॥ సీ॥ ఆదిమనోమయంబగునొక్క చక్రంబుం గల్పించె బ్రహ్మజగద్ధి
తముకై। గల్పించి యాబండికలుడొల్చె సత్యలోకంబుననుండి యాకమలగ
ర్భుం। డదిడొల్లిగిరివిష్టపాంతరంబులుదాంటి క్రమముతో భూమిచక్రమునద్రా
లె ద్రాలిరంహస్ఫూర్తిం వచ్చివచ్చి ధరిత్రి నిమ్నోన్నతులశీర్ణ నేమియయ్యె।
నేమివిరిసినకతనన న్నేల నెలవు । నైమిశంబయ్యె నదియతా నైమిశంబు। దన్మ
హాపుణ్యవనమున ద్వాదశాబ్ద। సత్రయాగంబు గావించె శౌనకుండు॥ వ॥ ఆసత్ర
యాగంబునందు శౌనకాదిమహామునులును స్తుత్యహర్షసంభవుం డైనసూతున
ర్చించి తన్ముఖంబునం బురాణేతిహాససంహితలువినిరి గావున నిమ్మహావిద్యా
స్థానంబు సూతముని సంవాదాత్మకంబు॥ గీ॥ స్కాందమునయందు నేంబదిఖం
డములకు। బహుకథాసంగతులు సేయ బాగుగాదు । ఖండఖండంబులందును
గలిగినట్టి। కథలపాలివి సంగతిగ్రహణమునకు॥ వ॥ ఇమ్మహాస్కాందమ్మునకు
నవయవంబులా ఱుసంహితల విక్రమంబున సనత్కుమార సంహిత పంచపం
చాశత్సహస్రిక సూతసంహిత షట్సహస్రిక శాంకరసంహిత త్రింశత్సహస్రిక వై
ష్ణవసంహిత పంచసహస్రిక బ్రహ్మసంహిత త్రిసహస్రిక। సౌరసంహిత యేకసహ
స్రిక యీసంహితలయందుం బంచనాగరఖండంబు గమలాలయఖండంబు శే
వాఖండంబు నేకవీరాఖండంబు మైలారఖండంబు గోదావరీఖండంబులివియా
దిగాంగలయవి పంచాశత్ఖండంబులందు॥ ఉ॥ ప్రాశస్త్యంబు వహించు ద్వాద
శసహస్రగ్రంథసంక్లప్తివి। శ్వేశక్షేత్రవియన్నదీవటుకడుంఠిశాదిసత్కీర్తనో।
ద్దేశప్రక్రమశోభితాద్భుతకథాధిష్ఠానమై శ్రేష్ఠమై। కాశీఖండమఖండవైభవ
మునర్చస్కాందాబ్ధిమధ్యంబునన్॥ వ॥ ఈకాశీఖండంబు వేదవ్యాససూతసంవా
దాత్మకంబనియునుం గొందఱు చెప్పుదురు దీనికింగథాక్రమణిక వింధ్యనారద
సంవాదంబు బ్రహ్మలోకప్రభావంబు గోదానమాహాత్మ్యంబు వారణాశియం
దగస్త్యాశ్రమవర్ణనంబు మునిదేవతాసమాగమంబు పతివ్రతాచరిత్రంబు కుం
భసంభవప్రార్థనంబు తీర్థప్రశంస శివశర్మోపాఖ్యానంబు సప్తపురీప్రశంస
సంయమనీస్వరూపంబు మహేంద్రలోకదర్శనంబు వహ్నిసముత్పత్తి క్రవ్యా
ద్వరుణసంభవంబు గంధవత్యలకావర్ణనంబు చంద్రలోకప్రాప్తియుడులో
కవృత్తాంతంబు శుక్రసముద్భవంబు శనైశ్చరలోకవర్ణనంబు సప్తర్షిలోక

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ధ్రువలోకవర్ణనంబులు కుమారాగస్త్యసంవాదంబు మణికర్ణికాసముద్భ
వంబు గంగామాహాత్మ్యంబు భైరవావిర్భావంబు దండపాణిజన్మంబు కళావ
త్యుపాఖ్యానంబు సదాచారంబు బ్రహ్మచారిప్రకరణంబు స్త్రీలక్షణంబు కృ
త్యాకృత్యప్రకరణంబు గృహస్థధర్మంబు యోగనిరూపణంబు కాలజ్ఞానంబు
దివోదాసవర్ణనంబు యోగినీవర్ణనంబు లోలార్కోత్తరార్కసాంబాది
త్యద్రుపదాదిత్యారుణాదిత్య వర్ణనంబులు దశాశ్వమేధతీర్థమాహాత్మ్యం
బు పిశాచమోచనంబు గణేశ్వరప్రేషణంబు గణేశ్వర మాయాప్రపంచంబు
ఢుంఢిప్రాదుర్భావంబు విష్ణుమాయాప్రపంచంబు దివోదాససముచ్చాటనంబు
పంచనదోత్పత్తి బిందుమాధవ సంభవంబు వైష్ణవతీర్థ మాహాత్మ్యంబు
మందరాచలంబుననుండియిందుమౌళికాశికాపురంబునకేతెంచుటజైగిషవ్యో
పాఖ్యానంబు కృత్తికావాససముత్పత్తి దుర్గామాహాత్మ్యంబు ఓంకారమా
హాత్మ్యంబుత్రిలోచనసముద్భవంబు కేదారకేశవ ర్మేశమాహాత్మ్యంబులు ప
క్షికథ విశ్వభుజాఖ్యానంబు దుర్దమకథవీరేశ్వరాఖ్యానంబు కామేశ్వరవిశ్వ
కర్మేశ్వర సతీశ్వరామృతేశ్వరవర్ణనంబులువ్యాసభుజాస్తంభంబు క్షేత్రతీర్థక
దంబవర్ణనంబుముక్తిమంటపవర్ణనంబువిశ్వేశావిర్భావంబు దేవతాయా
త్రావిధానంబునసంబున్యాఖ్యానంబు లేకోత్తర శతంబునుంగలిగి॥ శా॥ ఆశా
స్యంబులుసంఘటించును బహూపాఖ్యానశాఖోప శా। ఖాశోభాసముదంచి
తాభ్యుదయమైస్కాందాబ్ధిసంజాతమై। యీశానుగ్రహలబ్ధముక్తిఫలమైయొ
క్కాలముశోభితమ్ము। గాశీఖండమఖండవైభవమునన్ గల్పద్రుమప్రక్రి
యన్॥ వ॥ పూర్వఖండంబునబ్రహ్మర్షి నారదుండు తీర్థయాత్ర చరించెననిసూ
తుండు శౌనకాది మహామునులకుం జెప్పివారడుగం గాశీవృత్తాంతంబిట్లని చె
ప్పందొడంగెఁగృష్ణద్వైపాయనుండు ప్రియశిష్యుండైనసూతునకనంతరకథా
క్రమంబునం గాశీఖండకథాకథనప్రారంభంబున నిట్లనియె" గీ॥ ఇవ్విధంబున
దీర్థంబు లెల్లనాడి। నర్మదానదినవగాహనంబొనర్చి। దలంచిగోదావరీసింధు
తటమువట్టి। దండకాననవీథిమధ్యంబుదరిసి॥ ముందట॥ శా॥ కాంచెన్ గాం
చనగర్భసంభవుండుదగ్రగ్రావకోటిస్థల। చ్ఛంచన్నిర్ఝరవేణికానివహసం
జాతాబ్జసౌగంధ్యమున్। బంచాస్యస్ఫుటకంఠ నాద హతశుంభత్కుంభిగ
ర్వాంధ్యమున్।న్యంచద్ఘాటకభూమిభృచ్ఛిఖరగర్వానంధ్యమున్ వింధ్యమున్
క॥ రేవాతరంగశీకర। సేవాహేవాకపాకశిశిరమరుత్ప్ర। స్తావపరికంప్యమాన
జ। టావలియనునతండువింధ్యమల్లనచేరెన్॥ క॥ తాపసకులాగ్రగణ్యా। శ్రీ
పాదాంభోజయుగళచిహ్నశ్రేణీ। నైపథ్యపరమపుణ్యాశి। లాపట్టంబయినయ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

య్యాలాధర మొప్పఁగ॥ సీ॥ త్రసరేణుపరిమాణధాతుధూళీపాళి యలకంబుల
కువింత చెలువునొసఁగ। ఘనమైనరారాపుచనుదోయిరాయిడినిఱు పేదనడిమి
కివెఱపుచూపఁ। దొలుకారుమెఱుఁగుదీఁగలనేలుకన్నులు వడదాఁకియొ
క్కింతవాడఁబాఱ। సిందూరతిలకంబు చెమటచిత్తడిదాఁకియలికభాగంబునం
దసలుకొనఁగ। రసనమేఖలజఘనచక్రమునజాఱ। నీవిబంధము నాభిపై నెమ్మి
వదల। మహతిధరియించియొకతనుమధ్యదన్ను। ననుసరించుచుగాంధర్వమ
భ్యసింప॥ సీ॥ కర్పూరకదళికాకాంతారపవనంబు లధ్వనీనులశ్రాంతి నపన
యింప। మాదురంగఁబండినమాలూరఫలములు చెంచుకన్యలకుచశ్రీలఁజెన
యు। నురగవల్లీగాఢపరిరంభణంబులఁబోఁకమ్రాఁకులఁ గెంపుపొదలుకొనఁగ।
పాటలీవకుళచంపకసౌరభముతోడ విచికిలామోదంబువియ్యమందఁ। గమి
యనామ్రాలచూడంబుగాఫలించి। యంబరముమోచియున్నయుదుంబరము
లు। తీలఁబ్రహ్మాండభాండమాలికలభూష।లవధరించినవృషభాంకుననుకరించె॥
క॥ దరవికచవకులకురువక। పరిమళసంభారలోల బంభరమాలా। పరిష
జ్ఝంకారధ్వని। తెరువరులకుమన్మథ పదీపనమొసఁగుఁ॥ వ॥ వెండియుఁగర్క
శేటుకఠోరతారరటనంబును దాత్యూహవ్యూహకుహూకుహూరావ కోలాహ
లంబునుంగలకంఠకంఠకోమలకుహూకారంబును మదకలకలవింకచుంకృతి
కారకాకలీకలకలంబును ఝుంఝానుపుంఖఝిల్లీఝుంకార ధారాప్రసారంబును
సముద్ధతధ్వాంక్ష నిధ్వానపాట వాటోపంబునుసముత్కటోత్క్రోశ వాసిత
వ్యాపకక్రోశసంరంభసంభ్రమంబును కోయష్టివదననిష్ఠ్యూతనిష్ఠురారావనిష్ఠా
సౌష్ఠవంబునుంగూడికిటిశరభగండవేదండశార్దూలసింహగవయసృమరచమ
రవాతప్రమీలులులాయఖడ్గకురంగ భల్లూకఫేరవగోలాంగూలాది నానామృ
గంబులమెలుంగులతోడఁగీల్బెరసిలతాకుడుంగగర్భంబులం బ్రతిశబ్దంబులావి
ర్భవింపంజేయఁగిసలయముకుళకుసుమశలాటుఫలభరితంబై బిసరుహబాంధ
వునికిరణవిసరంబులనుసుంగనిమసమసకనైయిరులసల్పుకొనుచు నినుకచల్లి
నరాలనిపసనుడాలువింధ్యవసుంధరాధరప్రాంతకాంతారంబుదరసిచనువాఁడు
ముందట॥ మ॥ నలినప్రోద్భవసూతిగన్గొనిమెవింధ్యక్షోణిభృత్కంధరా।బల
వద్దండశిలాభిఘాతవిలుఠత్పాథస్తరంగచ్ఛటా। స్ఖలనారంభవిజృంభమాణ
పటుఝుంకారస్ఫుటాంతర్మదా। గలనాత్తప్సరభక్తలోకపరిరక్షాశర్మదా న
ర్మదా॥ గీ॥ దివిజమునినర్మదానదీదీర్ఘమాడి। విమలభస్మంబు నిఖిలాంగక
ములనలఁది। యఱుతరుద్రాక్షమాల్యంబులనువుపఱిచి। భవునినోంకారనా
థునిబ్రస్తుతించి॥ అప్పుడు॥ గీ॥ స్థావరంబైనరూపంబుజలదవీధి। నాదరించు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చు మొదలనున్నట్లయుండ। జంగమంబైనరూపంబుచనధరించి । యెదురుగా వచ్చెవింధ్యమహీధరంబు॥ గీ॥ అతిథిగమునల్పుఁడైననునధికుఁడైన। నింటికేతేరఁబ్రియమందు నెవ్వఁడేని। వానిగౌరవమదిగౌరవంబుగాని। కాదుగౌరవమాకారగౌరవంబు॥ సీ॥ మొగులుముట్టినమహామూర్ధంబుధరమోవఁ బాదాంబుజములకుఁబ్రణుతిఁ జేసి। యున్నతరంగముకంబెనత్యున్నతంబైన పృథుహేమపీఠంబు వెట్టఁబంచి। దధ్యాజ్యమధుపుష్పదర్భాదికములైనయష్టాంగములతోడియర్ఘ్యమిచ్చి। యాత్రాసముద్ధితాయాసఖేదము వాయనంఘ్రిసంవాహనంబాచరించి । శ్రాంతిదీరుటమెఱిఁగిహస్తములు మొగిచి । వినయవినమితగాత్రుఁడై విన్నవించి। తనగుహారంధ్రములుప్రతిధ్వనులనీన। వేల్పుఁదపసికినిట్లనెవింధ్యశిఖరి॥ వ॥ మహానుభావా భవదీయకృపాకటాక్షవీక్షాసుధారసప్రవాహంబునరజఃప్రసరంబునుద్వదంఘ్రినఖచంద్రమండలజ్యోత్స్నాసమున్మేషణంబునం దమఃకాండంబునుఖండింపంబడియె నింతగాలంబునకుఁబ్రాగ్జన్మకృతంబులైనసుకృతంబులుఫలించె విశ్వంభరాభారభరణ దీక్షాధురంధరంబులగునాకులంబువసుంధరాధరంబులలోనమాన్యుండనైతి ధన్యుండఁగృతార్థుండభాగ్యవంతుండనదియట్లుండె యుష్మత్పాదారవిందసందర్శనంబునం బ్రభవించినయానందప్రవాహంబుల్లంబున వెల్లివిరిసినకతంబున నేయర్థంబునకునవకాశంబు లేదైననునొక్కవిన్నపంబుసావధానమతివై యవధరింపుమిదినీకు సేవాంజలీపుటంబు పంచాశత్కోటివిస్తీర్ణంబైనభూమండలంబునందు నీచూడనియట్టిమహీధరంబులు లేవకొండలు లెక్కకుఁ బెక్కుగలుగుంగాకేమి దిక్కుంజరంబులకు దిక్కై కూర్మంబునకు నర్మిలివై క్రీడాక్రోడంబునకుఁదోడై పాపతేనికింబ్రాపై యేనుబోలె నెక్కటియీసర్వసర్వంసహాచక్రంబునుభరియింపంగలయది యేమందరంబుమందరశ్మినీలంబునీలనిలయంబస్తంబస్తవ్యస్తంబుదయంబనభ్యుదయంబు క్రౌంచంబకించనంబు గంధమాదనంబుపేదపారియాత్రంబేతన్మాత్రంబు మలయదర్దురత్రికూటంబు లోకపాటివిమహేంద్రనిషధద్రోణంబులుదరిద్రాణంబులు హేమకూటంబుగిటగిటనఁదక్కుచిఱుగొండలఁబేర్కొనంగారణంబేమి యిప్పుడిప్పాటనాతోడం బ్రతిభటింపంగలయది సురగరుడఖచర విద్యాధరయక్షకిన్నరగంధర్వదర్వీకరాశ్రయంబునుం గల్పతర్వాదికాననకామధుగ్ధేనుమండలంబును విబుధవేదండశుండాదండ చుళికితోద్గీర్ణస్వర్ణదీకాండగండూషితబ్రహ్మాండగోళంబునునగు సుమేరుశైలంబుమాయిద్దఱతారతమ్యంబును నెఱుంగుదు నాకునగ్గిరికినిప్పుడు గొన్నివాసరంబులనుండి యీరసంబు వెఱుగంగటకటి నెట్టుకొని సాగుచున్నదియింక న్నె

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ట్టుండు భట్టారకామోహంబుడిగి పక్షపాతంబు పరిత్యజించి యానతిమ్ము॥
గీ॥ అనియవష్టంభసంరంభమతిశయిల్లఁ। బలుకుటయునాత్మగర్హించి నలువ
పట్టియొండునాకయొక్కింతసేపూరకుండి। యుస్సురనుచును నేఁడినిట్టూర్పు
పుచ్చె॥ వ॥ పదంపడినిలింపమౌని కలహప్రియుండుగావునఁ ద్రిభువనోపద్రవ
కారణంబైనను నమ్మహామహీధరసంఘర్షణంబునకు సమ్మతించి శక్తిసంధు
క్షణార్థంబువింధ్యంబున కిట్లనియె॥ శా॥ నాతోనీవిపుడెట్టులాడితి ప్రధాన
త్వంబపేక్షించిప్ర। స్ఫీతాటోపమహాప్రతాపగుణగంభీరార్థ యుక్తంబుగా।
నాతోనిట్లనియాడెమేరువుప్రధానత్వంబపేక్షించిప్రి। స్ఫీతాటోప మహాప్రి
తాపగుణగంభీరార్థయుక్తంబుగన్॥ గీ॥ నీవెఱుంగుదునీలావునిక్కువముగ। నె
ఱుఁగుదనలావుతానమ్మహీధరంబు। తప్పకుండమీయిద్దఱతారతమ్య। మెం
తవారును దెలియంగనెంతవారు॥ వ॥ శ్రీశైలవేంకటాహోబిలశోణాద్రి
సాలగ్రామాదిపర్వతంబులుమహానుభావంబున మీయిద్దఱకంటెనధికంబులు
మీగర్వాలాపంబులువినియోర్వవచ్చునేమిమ్మునేమనవచ్చు హెచ్చుకుందా
డనేరకీవిషాదంబుననిట్టూర్పునిగుడించితి మముఁబోటితీర్థయాత్రాపారీణులకుని
దియేటిచింతమీకుమేలయ్యెడుం బోయివచ్చెదననినారదుండెందేనియుంజని
యెఁదదనంతరంబ॥ గీ॥ విబుధమునిమాటచెవికిఁగ్రొవ్వేఁడిగాన। వంధ్యగర్వో
దయుండైనవింధ్యశిఖరి। చాలనుద్వేగమందెవిచారపరత। నాత్మగతమున
దానునిట్లనుచునుండె॥ గీ॥ శాస్త్రమాచార్యసన్నిధిఁజదువఁడేని। సిద్ధబోధం
బుమదిసంగ్రహింపఁడేనిఁ। దెగువమీఱప్రతిజ్ఞ సాధింపఁడేని। జ్ఞాతిజయమం
దఁడేనితజ్జనుఁడుజనుఁడె॥ ఉ॥ కంటికినిద్రవచ్చునె సుఖంబగునే రతికేళిజిహ్వ
కున్। వంటకమిందునేయితరవైభవముల్ పదివేలుమానసం। బంటునెమాను
షంబుగలయట్టిమనుష్యునకెట్టివానికిన్।గంటకుఁడైనశాత్రవుఁడొకండుదనం
తటివాఁడుగల్గఁగన్॥ క॥ ఎవ్వనితోనెచ్చోటం। జివ్వకుఁజేఁజాఁపవలదుచేఁ
జాఁచినచో। నివ్వాలనవ్వాలనెవ్వరు। నవ్వకయుండంగఁ బగసనందీర్పఁదగున్॥
శా॥ ఆచందంబుననంతరంగమునకత్యంతంబుదీప్రవ్యథా। ప్రాచుర్యంబుఘ
టింపఁజాలదతిఘోరంబైనదావానలం। బేచందంబుననంతరంగమున క్షీష్మజ్ఞా
తిభూభృజ్జిగీ। షాచింతాభరమావహించునతిదుస్సాధవ్యథాభారమున్॥ సీ॥భే
షజంబద్దానిభేదింపఁజాలదులంఘనంబున నెద్దిలావుచెడదు। తలఁగించుబుద్ధిని
ద్రామహోత్సాహతుష్టాకార తేజోబలాదినెద్ది। నాసత్యచరకధన్వంతరి
ప్రభృతివైద్యులకునసాధ్యమైయుండునెద్ది। దివసంబులాఱేడతిక్రమించినయ
ప్పుడుజీర్ణత్వదశసదిష్ఠింపదెద్ది। ప్రత్యహంబునవర్ధ్వంబువడయునెద్ది। యట్టిచిం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తాఁ జ్వరంబున నన్నలమికొని యెు। నేమి సేయుదు నింక నే నెచటఁ జొత్తు। నెట్టు నిర్జిం
తు మేరుమహీధరంబు॥ క॥ ఉప్పరమెగసి యజాండము। చిప్పలు రాలంగ మే
రుశిఖరంబుల పైఁ। గుప్పించి దాఁటుకొందునొ। తప్పక నా మనసులోని తహత
హ దీర౯॥ ఉ॥ ఒక్కఁడ మాకులంబున సముద్ధతిఁ జూపి సజాతరోషుఁడై। తె
క్కలు దుంచి వేలుపుల తేఁడటు పాపము చేసెఁ గాక యా। తెక్కలు నేఁడు గల్గిన
నెఱింగి జనంబుఁ బాఁపు తెంచి బి। ట్టక్కనె కూటకోటితతు లెల్లను నుగ్గులుగా
గ మేరువు౯॥ గీ॥ అసువులోపలఁ దాటి పండది మిన్నట్టు। లదుముదు నెకాని పా
తాళమంటికొనఁగ। వేల్పు లెల్లను విభ్రాంతి విహ్వలింపఁ। బాదముల మెట్టి నా
చాయఁ బసెడి కొండ॥ శా॥ ఈ యైశ్వర్యము చూడఁ జాలుదు నె నేనిప్పాట నా
నాటికి। నేరియిందు గ్రహతారకంబులు పగల్ నీరేరుహాప్తుండు నే। వా యోగం
బు మెయి౯ బ్రదక్షిణము గా వర్తిల్లఁగా నిర్భరా। సూయామానపరీత చేతసు
డనై ఘోరోద్యమ ప్రక్రియ౯॥ గీ॥ అడ్డ పెట్టఁగాక తీవ్రాంశురథము। బ్రహ
రిదిరుగకయుండ గభర్మగిరికి। దరతరం బీ యజాండకర్పరము దాఁక। ఘనశి
రశ్శృంగశృంగాటకములు వెంచి॥ వ॥ అనియవష్టంభ సంరంభంబున॥ మ॥ అ
వరోధించెను వింధ్యభూధరము బ్రధ్నాశ్వంబు దర్పోద్ధుర। వ్యవసాయోద్భట
కాద్రిభంగి నురులింగాకారుఁడై యీశ్వరుం। డవరోధించిన గర్వలేఖబలి దైత్య
ధ్వంసి నారాయణుం। డవరోధించిన దేవమూర్ధ మొగి నూర్ధ్వాండంబుతో రా
యఁగ౯॥ గీ॥ మేదినీధరమిబ్భంగి మిన్ను ముట్టి। నిట్టనిలుచుండి చూచె నిర్నిమి
షదృష్టిఁ। దనయనుష్ఠానకాలంబు దప్పకుండు। బ్రాహ్మణుఁడు తాపకడఁబోలె
భానుఁడపుడు। అంత॥ సీ॥ చిఱుసోనఁ బట్టించి చికిలి సేయించిన గండ్రగొడ్డలి
నిశాగహనలతకు। గాఱ్ఱాకన్న నిబిడాంధకారధారాచ్ఛటా సత్రవాటికి పీతి
హోత్రజిహ్వ। నక్షత్రకుముదకాననము గిల్లెడు బోటి ప్రాచి నెత్తిన హస్తప
ల్లవాగ్ర। మరసి మింటికి మంటికైక్యసందేహంబు పరిహరింపఁగఁ బాల్పడ్డయవ
ధి। సృష్టికట్టెల తోలు సంజచెలిమికాఁడు। కుంటువినతామహాదేవి కొడుకు గు
ఱ్ఱ। సవితృసారథి కట్టెఱ్ఱచాయఁ దెలుప। నరుణుఁడుదయించెఁ బ్రాగ్దశాభ్యం
తరమున॥ సీ॥ ప్రాలేయకిరణబింబంబు వెల్వెలఁబారి యస్తాచలంబు పైనత్తె
మిల్ల। వరుసతో నోషధీవల్లీమతల్లులు కాంతి వైభలక్ష్మి కచ్చునదల। రవికాంత
పాషాణరత్నంబులం [illegible] బ్బియగ్ని ప్రత్యుద్గానమాచరింపఁ। ప్రబలాంధకార
దారాచ్ఛటాపటలంబు పంచబంగాళమై పాఱిపోవ। నుదయపర్వతకటకగండ
పలములు। పత్త్రమూలచ్ఛిద్రావ్రణప్రభవమైన। నెత్తురని యెడు విచికిత్స నివ్వటి
ల్ల। భానుకిరణంబులొక కొన్ని ప్రాకె నవభము॥ సీ॥ తలపి వెన్నెలలో సిధావళ్య

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మొకకొంత నవసుధాకర్దమద్రవముగాఁగఁ। జిన్నారిపొన్నారిచిఱుతచీఁకటి
చాయ నసలుకొల్పినమషీరసముగాఁగ। నిద్రమేల్కాంచిన నెత్తమ్మిమొగడ
లపరువంపుపుప్పొళ్లహారిదళముగఁ। దొగఱువన్నియ లేఁతతొలుసంజ కెంజా
యకమనీయధాతురాగంబు గాఁగ। వర్ణములుగూడియామినీవ్యపగమమున।
జగముచిత్రింపఁదూలికచందమైనఁ। గొమరుఁబ్రాయంపునూనూఁగుఁగొంద
మమొండ। ప్రాచికభినవమాణిక్యపదకమయ్యె॥ గీ॥ ప్రాగ్దిశాకాంతనిండుగర్భం
బునందు। సూర్యుఁడుదయింపఁబ్రొద్దులుచొచ్చియుఁడ। మొదలఁదీండ్రించు
లేఁతక్రొమ్మొల్కమొండ। నింగియింగిలికాననభ్యంగమార్చె॥ చ॥ కమలము
లుల్లసిల్లరవికాంతశిలాధమనీలతాసహ। స్రములఁగృపీటసంభవుఁడురాజఁగఁ
జీఁకటియారుసొరుగాఁ। గుముదముని(ద్ర)వోఁబొడవుఁగొండపయిన్ రవియొ
ప్పెఁజూడఁగా। సమధికలీలనింద్రునిహజారపుమేడకుఁబైఁడికుండయై॥ సీ॥ చర
మరింఖాపుటాంచలటంకశిఖరంబులుదయాద్రిచత్రిఁ జాఱకుండ మోపి। తీఁగ
సాఁగినభంగిదీర్ఘదీర్ఘములైనయాంగకమ్ములవాజులలమియొత్తి నుత్తానుఁడై
వెన్కకొరిగిపిచ్చుకకుంటువిప్రతీపంబుగావినుతిసేయ। నపగతవ్యాసంగమగు
టఁజత్కారంబువెలిగాఁగఁజక్రంబువిభ్రమింప। నభ్రవీథికిలంఘించె నాహ
వాది। గంధవాహ ప్రవాహాభిఘట్టనమునఁ। గేతనముమీఁదిపసిఁడికింకిణులు
మొరయ। మెఱపుమెఱసినచందానమిహిరురథము॥ సీ॥ దోర్దండఘట్టనత్రుటిత
గ్రహాగ్రాహధూళిపాళీమిళద్ద్యుస్థలములు। ధ్వజపటీపల్లవోద్ధతమరుత్సంపాత
పరికంపమానోడుపరివృఢములు। గ్రాసాభిలాషానుగతవిధుంతుదపునఃప్రాప్త
చక్రవ్యథోపద్రవములు। శ్రాంతాశ్వనిబిడ నిశ్వాసధారాధుతస్వర్ధునీనిర్ఝర
జలచరములు। గగనపదలంఘనైకజాంఘాలికములు। పద్మవనబాంధవునిరథప్ర
స్థితములు। సాఁగెనదిదక్షిణాయనసమయమగుట। దర్దురముమీఁదమలయభూ
ధరముమీఁద॥ గీ॥ నడచెఁ మంజీర దేశంబునడిమిచాయ। గగనఘంటాపథంబు
నఁగమలహితుఁడు। పాండ్యభూపాలశుద్ధాంత భవనహేమ। దీర్ఘికలయందుఁ
దననీడ దేజరిల్ల॥ సీ॥ ఒకదీవి కేకొండయుదయాద్రివైయుండు నదియొండుదీవి
కిన స్తశిఖరి। యొకదీవిఁదొలుసంజయు నేమ్మమునఁబొందు నుదయించుమఱు
సంజయొండుదీవి। నొకదీవినిండుఁజంద్రికలుమిన్నులుప్రాఁకునొకదీవి కేమొండ
యుబ్బికాయు। నొకదీవిశవణీలునొకఋతుప్రారంభమొకదీవినిగురొత్తునొం
డుఋతువు। దక్షిణాయనమొకదీవిఁదమకుఁజూపు। నుత్తరాయణమొకదీవి
నుప్పతిల్లు। నిన్నిటికియత్ప్రభావంబుహేతుభూత। మట్టిరవితేరుసాగెలంకాద్రి
మీఁద॥ సీ॥ మలయాచలంబుపైఁజిలువయిల్లాండ్రులఫణరత్నములయందుఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రతిఫలించి। లంకాపురంబున శాంకరీదేవతమకుటేందురేఖతో మచ్చరించి। కాంచీపురోపాంతకంపాతరంగిణీనాళికావనరాజి మేలుకనిపి। ద్రవిళసీమంతినీస్తనమండలంబులనవకంపు చెమరుబిందువులనిలిపి। సహ్యగిరిరాజకన్యకాజలనిధాన। సలిలహారిపరస్పరాస్ఫాలనోద్ధ।కణలవాసారనీహారగంధవాహ।సంగమంబులఁబథిపరిశ్రాంతిఁదొలఁగి॥ వ॥ ఇవ్విధంబునదక్షిణాపథంబునం జనునప్పుడు॥ సీ॥ విస్ఫుమర ధ్వాంతౌఘవిధ్వంసనక్రియా పరమదీక్షారంభగురుమయూఖ। దశశతపరిషదధారమండలుఁడైనచండభానునికధిష్ఠానమగుట।భారంబుభరియింపబరువుపడ్డదివోలె మూపుమూపుననుండి మొక్కలమున।ననిలంబులేదనునం చెలంచెలుగట్టియాకాశవీథినందందనడవ। నడచురవితేరుమింటినన్నడిమిదక్క। బ్రగ్గనఁగఁదాకె వింధ్యపర్వతముచటుల। కఠిననిర్ఘోషనిర్ఘాతఘట్టనమునఁ। బంకజాతభవాండకర్పరమువగుల॥ క॥ తగులువడియప్పుడువడి చెడి। గగనమణిరథంబు దొరగలువడినిలిచెఁ। బొగరు మొగగడలియక్కలిఁ। దగిలినిలువఁబడినఘనవితతియుంబోలెఁ॥ క॥ ఒక్కని మేషము రాహువు। వుక్కిటిలోఁదగులువడకపోయెడుభానుం। డిక్కొండప్రక్కఁజిక్కెం। బెక్కుడులువిధివశంబు పెంపెట్టిదియో॥ గీ॥ రెండువేలును నిన్నూటరెండుయోజ।నంబులర్ధనిమేషమాత్రంబునందు। నంబరంబునఁబారుతీవ్రాంశురథము।నిలిచెబహుకాలమిట్టిదెనియతిమహిమ॥ క॥ స్థితిసర్గవిసర్గములను। గతిభానుఁడు గేవలంబకానఁదదీయ। ప్రతిబంధముదైత్రిలోక్య। ప్రతిబంధంబైవిపత్పరంపరదనరర్॥ సీ॥ లేవయ్యెస్వాహాస్వధావషట్కారంబులుడివోయెఁ దేత్రితాగ్నిహోత్రవిధులు। కాలంబుకొలఁదిలెక్కలు వెట్టనేరకచిత్రగుప్తాదులు చిక్కువడిరి। యిదిసంజయిది రాత్రియిదివాసరంబను సమయావర్ణము లపక్రమములయ్యె। స్రావితోవర్షంబుసమకూఱకుండుటపంట లేబరమయ్యెఁబాడితోడఁ। గొన్ని దేశంబులెండచేఁగొపరిపోయెఁ।గొన్ని దేశంబులివముచేఁగొంకువోయె। గొన్ని దేశంబులిరులచేఁగుత్తిపడియెఁ। గొన్ని దేశంబులివచేతఁగూడఁబడియె॥ సీ॥ పూఁబినకొలవిపూఁబొదరింటిచందానఁ గత్తెరయొక్కచోఁగదలకుండె।నొకచోఁదగుల్పడియుపకారికొఱటికిఁదరమైనరోహిణీతారకంబు। లొకచోబునర్వసుపూఁగివృక్షముకొమ్మ సుడివడ్డముత్యాలసోగువోలె। శయనించెనొకచోటశ్రవణనక్షత్రంబుగుంటిమీఁదటఁబ్రత్తికొదుకువోలె। స్వాతిచిత్తలుతోరణస్తంభయుగము। ననుకరించుచునొక్కచోనత్తమిల్లెఁ।జిఱుతవోయినమూఁకుటి చెలువుదాల్చి। హత్తెనొకచోవిశాఖవింధ్యాద్రియందు॥సీ॥ నేత్రంబులు స్మేషనిస్పృహత్వమునొంద। శ్రుతిపుటంబులశక్తి చౌక్కమగుడ। ఘూ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ణేంద్రియజ్ఞానకళ యాఱుసొరుగా జిహ్వావివేకంబు చిఱుతవోవ। నంతరంగము
న మోహాంధకారము గ్రమ్ముఁడనువు చేష్టాదరిద్రత వహింపఁ। బ్రాణముల్ శ్వా
సమాత్రమునఁ బర్యవసింపఁదలఁచీర యెఱుఁగనిదశ ఘటిల్లఁ। చాముగ అచిన
మూర్ఛిల్లిపడినయట్లు। పడిరి పాశ్చాత్యదేశంబు పంచజనులు। తరణిదీధితి లేమి
జైతన్యమెడలి। వితతనిద్రాసమావేశవిహతులగుచు॥ వ॥ అనిన విని నైమిశా
రణ్యమునీశ్వరులటమీఁదివృత్తాంతం బెయ్యదియని యడిగిన॥ శా॥ పారావా
రపరీతవిశ్వవసుధాభారోద్ధతిప్రక్రియా। ధౌరంధర్యసరోరుహేక్షణసమిద్గాండీ
వకోదండదా। స్ఫారారామప్రమదాకఠోరకుచకుంభాభోగసంక్లప్తక। స్తూరిస్థా
నకముద్రితస్థగితవక్షోవీధికాభ్యంతరా॥ క॥ వేమాంబాప్రియనందన। హేమా
చలధీరభువనహితచారిత్రా। వేమాధిపానుసంభవ। రామారతిరాజరాజరా
జకిరీటా॥ భుజంగప్రయాతము॥ హరశ్రీపదాంభోరుహద్వంద్వపూజా। పరా
ధీనకారుణ్యపాథోనిధానా। కురంగేక్షణాపుష్పకోదండమూర్తీ। శరచ్చంద్రి
కాస్నిగ్ధసంసిద్ధకీర్తీ॥

గద్య ✱ ఇది శ్రీమత్కమలనాభపౌత్ర మారయామాత్యపుత్ర సుకవిజ
నవిధేయ సార్వభౌమ శ్రీనాథ నామధేయ ప్రణీతంబయిన కాశీఖండం బను
మహా కావ్యంబునందుఁ బ్రథమాశ్వాసము,

కాశీఖండము - ద్వితీయాశ్వాసము.

క॥ శ్రీరాజమహేంద్రవరమ। హారాజ్యశ్రీస్వయంవరాధీశ్వరశృం।
గారకళాఝుషకేతన। యారాధితభుజగహారయళ్ళయవీరా॥ వ॥ అక్కథకుం
డు శౌనకాదిమహామునుల కిట్లనియె నిర్విఘ్నంబున నకాండప్రళయంబు సంభవిం
చిన నమరాసురోరగంబగు లోకంబు గాంధిశీకంబగుటయు మునులు దేవతలు
నుగూడి బ్రహ్మలోకంబునకుం బోయి బ్రహ్మ నిట్లని స్తుతియించిరి॥ గీ॥ బ్రహ్మ
బ్రహ్మస్వరూపహిరణ్యగర్భ। యమృతకేవలయప్రతర్క్యానుభావ। వేదవేద్య
చిదాత్మ యనాదినిధన। చిత్తగింపుము సంస్తుతిం జేద మునిన్ను॥ గీ॥ డెందమును
వాక్కు నెవ్వాని నంద లేవు। కాంతు రెవ్వాని దహరపుష్కరమునందుఁ। బరమ
యోగీంద్రు లధికతాత్పర్యలీల। నట్టి నీకు నమస్కారమఖిలవంద్య॥ గీ॥ ప్రకృతి
రూపగుణత్రయోపాధియుక్త। కాలకాలాతిరిక్తనిష్కామహృదయ। సత్వగు
ణమున హరి వై రజస్తమోగు। ణముల శంభుండవగు నీకు నతివిరించి॥ సీ॥ బుద్ధ్య
హంకారరూపుని భజింతు మునిన్నుఁ బంచతన్మాత్రరూపా భజింపు। పంచకర్మేం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్రియపంచబుద్ధీంద్రియాత్మకమనోరూపయేమఱకుమమ్ము । క్షిత్యాదిపంచ
కాకృతిరమ్మురక్షింపువిషయాత్మకామమమ్మువిడువవలదు। బ్రహ్మాండరూపమా
పాలిపెన్నిధినీవు పాలింపుమముఁదదభ్యంతరస్థ। కొలుతుమర్వాక్పరాగ్రూపు
గోరినిన్ను। విశ్వరూపునినిన్ను సేవింతుమెపుడు । నవధరింపుమునిత్యసత్యస్వ
రూప। సదసదీశ్వరయభయహస్తంబునూపు॥ సీ॥ నిగమత్రయంబునీనిశ్వాస
పవనంబునీమూర్తిభేదంబునిఖిలజగము । నీయంఘ్రిమేదినినీమూర్ధమాకాశ
మంతరిక్షము నాభియండ్రునీకుఁ । చంద్రుండుహృదయంబుచక్షువబ్జహితుం
డుతనురుహవ్రాతంబుదరులునీకు । నీవుసర్వంబునునీయందుసర్వంబు స్తోత్ర
స్తుతిస్తవ్య జాతమీవు। మ్రొక్కెదమునీకునని మహామునులుసురలు। నళిక
తలమునసేవాంజలులుఘటింప । ద్రుహిణుఁడొంతయునాత్మసంతోషమంది ।
యందఱినిజూచియిట్లనియానతిచ్చె॥ గీ॥ ఆర్యమగుమీస్తవంబునకనఘులా
ర। యేనుబరితుష్టినొందితినిచ్చయిందు। నేమివలసిననట్టిదయిచ్చుఁగాన।నిది
యభీష్టదమను పేరనింపుమిగులు॥ మ॥నిరవద్యస్థిరభక్తితోడననుఁగానీశంభుఁ
గానీరమే। శ్వునుఁగానీగుఱియించియెవ్వరఁటయీసార స్తవంబుఁజపిం। తురు
వారందఱకేమముఁ పూర్వముసంతుష్టింబ్రసాదింతుమిం । పరుదారార్థధనధాన్య
పౌత్రపశురష్ట్రాయుస్సుఖారోగ్యముల్॥ వ॥మీకెయ్యదియుఁటవరంబుఁగోరుం
డిచ్చెదనిక్కడికివచ్చియునిక్లేటికినాకులత్వంబువిడువరుస్వస్థులుగంద్రునాలో
కంబునఁ గామక్రోధలోభమోహమదమాత్సర్యహింసాసూయాదులు లేవు
మూర్తంబులగునీయామ్నాయంబులు విద్యలుయజ్ఞంబులుదక్షిణలు సత్య
ధర్మతపోబ్రహ్మచర్యముఖ్యంబులు నుల్లసిల్లెడుంజూడుండని మఱియునిట్లనియె॥
సీ॥ తల్లిదండ్రులకునిద్దపుభక్తిశవణెల్ల శుశ్రూషచేసినశుద్ధమతులు । పతుల
కునిర్వ్యాజపరమతాత్పర్యతఁ బరిచర్యసలిపినపద్మముఖులు । సజ్జనావలికిని
ష్కారణంబున నుపకార మొనర్చిన ధీరగుణులు। దఱిదప్పకుండ సంధ్యాజప
హోమ తంత్రంబులు నెఱపినధర్మవిమలుః। బ్రహ్మరతులుతపస్వులు భవ్య
తీర్థ। సేవకులునుసద్వ్రతులు నిస్పృహులు మొదలు । గాఁగనొప్పెడు తత్పు
ణ్యకర్మపరులు। వీరెచూడుఁడుసుఖమున్న వారలిందు॥ క॥ నుతిచేసియిష్టధన
ములు। క్షితిసురులకునొసఁగినట్టిశిష్టులువొండీ । యతులహిరణ్మయహర్మ్య।
స్థితులగుచుఁజరించువారుచిరశుభలీలః॥ గీ॥ఉభయముఖులగుగోవులనొండొ
నొండెఁ।గపిలలగు ధేనువులఁ బుణ్యకాలతిథుల। దానమొనరించినట్టి సత్యప్రతి
జ్ఞు। లీమహాహర్మ్యపీఠంబుల నెసఁగువారు॥ వ॥ అని చెప్పియప్పరమేష్ఠి బ్రాహ్మ
ణులసామర్థ్యంబును గోవులమాహాత్మ్యంబును నొక్కించుకవర్ణించుతలంపున

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నిల్లనియె॥ గీ॥ నాకశంభునకును బద్మనాభునకును । దుష్టికరములు రెండువస్తు వులుగలవు। విప్రులను గోవులను నవినుఁడు మొదల । నొక్కకులము ద్విధా భంగినొందియుండు॥ చ॥ సకలఫలంబులుం గురియు జంగమతీర్థము లెందు బ్రాహ్మణా। ప్రకరములట్లు గానఁ బెడవాయుటయెట్లు తదీయభాషణో । దకములు సేవ కావలికిఁ దక్షిణమాత్రనజన్మజన్మబో। ధకశతసంగతంబులగుఁ దత్తదనేకమహాఘపంకముల్॥ చ॥ వినుఁడనయంబు గోవులు పవిత్రము గోవులు మంగళంబు ధ। ర్షనఖురటంకశృంగపరిఘట్టదళద్ధరణీరజశ్ఛటల్ ।గనుఁగొనినవ్వచుం డుఁబురఘుస్మరమూర్ధజటాటవీనట । ద్ఘునపదసింధువార్లహారిగర్వభరార్భటిఁ బాపనోన్నతిన్॥ చ॥ ప్రతివసియించు గోవులఖురంబులయందు సమస్తతీర్థ సంతతియును సర్వపర్వతవితానము గొమ్ములమధ్యసీమన । ద్భుతచరితుండు శంకరుఁడు భూధరకన్యయుఁ దానునుండుఁ ద। ద్వితతకుచేభకుంభ పరిదిగ్ధపటీర పవిత్రవత్తుఁడై॥ క॥ కొనియాడుఁ బితృగణంబులు। గొనియాడు బుషివ్రజములు గురుసమ్మదముల్। జనియించు వేల్పులకుఁ గం। దని పెంపున నరుఁడు గోవుదానము సేయన్॥ శ్లో॥ గోమయం యమునా సాక్షా ద్గోమూత్రం నర్మదా సదా। శుభా చ గఙ్గా క్షీరస్తు యాసాం వై కిమతః పరమ్॥ గవామంగేషు తిష్ఠన్తి భువనాని చతుర్దశ। యస్మాత్తస్మాచ్ఛివం మే స్యా దిహలోకే పరత్ర చ॥ క॥ అనుమంత్రంబులు చెప్పుచు। నొనరించిన ధేనుదానముర్వీసురవ । ర్యునకెప్పుఁడాతఁ డధిగత। వినుతులుగను జగమునందు విశ్రుతలీలన్॥ క॥ స్తుతిపూర్వముగఁ బ్రదక్షిణ। మతిభక్తి రచించు నెవ్వఁడావులకతనిన్। ధృతిఁ బొందునపుడు సకల । క్షితికిఁ బ్రదక్షిణము నియతిఁ జేసినఫలముల్॥

క॥ ముందటఁ బిఱుఁదం గ్రేవల । డెందమునం గరము సందడింప సదాయు। స్పందశుభావహములు గో । బృందములని మాఱుఁ బుట్టుఁ బ్రియమెల్లపుడున్॥ క॥ నీరాజనంబు నెఱిఁ పుడు। రారఁగ గోపుచ్ఛమున నిజాంగంబులకై । వ్వారలు వారలయఘములు। దూరమున నడంగు నిండ్ల దొరకొను బ్రియముల్॥ గీ॥ వినుఁడు గోవులు విప్రులు వేదచయము । సతులు లోభవిహీనులు సత్యపరులు। దానశూరులియ్యేడును దాల్చు నెపుడు। నవని నెంతయు విగతభయంబుగాఁగ॥ గీ॥ నాడు లోకంబునకు మీఁదు నలిననాభు లోకమందూర్ధ్వమగు గుహులోకమవల। భర్గులోకంబు దత్సమీపస్థలమున । గోకులంబుల లోకంబు గొమరుమిగులు॥ సీ॥ ప్రవహించు నెచ్చోటఁ బరిపూర్ణసంపదఁ దొలుకాడుచు నపారదుగ్ధనదులు। సవరిల్లు నెచ్చోట జరడగ్గఱఁ గనీక సంతతయావనసౌష్ఠవంబు। లలఁగొందు నెచ్చోట నాజ్యనిర్ఝరులతో బహుసంఖ్యఁ బాయసపర్వతములు। బెడగొందు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నెచ్చోటఁగడమయొంతయులేమి సామగ్రిశుభవస్తుసంచయంబు । నట్టిగోలో
కమునయందు నధివసింతు । రభవుచేఁ బ్రొద్దుబ్రొద్దు నెయ్యంబుగనుచు ।నల
ఘుమూర్తులు గోమాతృకలునునీల । యాదిగాఁగలపరమకల్యాణనిధులు॥
వ॥ అట్లుగావున గోవులకు మిగిలిన యుపాసనీయంబులు లేవు గోప్రదాతల
కు మిగిలిన పుణ్యవంతులు లేరు వెండియు నాకర్ణింపుఁడు సరస్వతీతీర్థమృతు
లును మార్తాండుండు మకరస్థుండగుచుండఁ బ్రయాగతీర్థంబున మాఘస్నా
నంబుచేసిన కృతార్థులును వారణాశియందుఁ బంచనదంబునం గార్తికమా
సంబునఁ దీర్థమాడిన విశుద్ధదేహులును గురుక్షేత్రంబునం గాకణిమాత్రం
బైనను గనకంబు దానంబొనర్చిన దాతలు మొదలుగాఁగల నానాధర్మపరు
లస్మదీయలోకంబున ఏ రేనిజకర్మోచితపథంబులం గల్పస్థాయులయి సుఖం
బు లనుభవించుచున్నారు మీకును నింక భయంబువలవదు మీరు వచ్చిన
కార్యంబే నెఱుంగుదు వింధ్యంబవంధ్యగర్వోదయంబున గీర్వాణభూధరంబు
తోమచ్చరించి శృంగోచ్ఛ్రాయంబులనంబరమార్గం బవరోధించి భువనంబు
లకు బాధసేయుచున్నయది యీయకాండప్రళయంబునకు బెగ్గలంబంది యా
పత్పరిహారార్థంబు నన్ను శరణంబుఁజొచ్చితిరి యరిష్టనిరసంబునకు నుపా
యంబు చెప్పెద మహాముని యగస్త్యుండవిముక్తంబను విముక్తక్షేత్రంబు
న విశ్వేశ్వరువిరూపాక్షు భోగమోక్షప్రదాయకుం దాంకబ్రహ్మాభీష్టదేశా
ర్థంబు సేవించుచున్నవాఁడతఁడు మీకార్యంబు సంఘటింపంగలవాఁడు మీ
రచ్చోటికరిగి యమ్మహాత్ము నభ్యర్థింపుఁడు॥ క॥ వాతాపీల్వలులనియెడు। దై
తేయులఁగుటిలకపట తగ్రతోద్ధతులన్। భ్రాతలవధించె వేల్మిడి। నాతం డెల్ల
రును వెఱతు రమ్మునిపలికిన్॥ వ॥ పొండు మీకు మేలయ్యెడునని పుండరీకభ
వుండు వీడ్కొలిపినవారును మహాప్రసాదంబని ప్రసన్నాంతరంగులై సత్య
లోకంబు వెలువడి వచ్చువారంతరాంతరంబుల మూర్తిమంతంబులైన వే
దంబుల వేదాంగంబుల యజ్ఞంబుల దక్షిణల సత్యంబు ధర్మంబు దపంబు
శ్రుతిస్మృతిపురాణేతిహాసంబులం బతివ్రతల బ్రహ్మచారుల మాతాపితృభ
క్తుల గోగ్రహణహేతుల గాయత్రీజపపరాయణుల నుభయముఖిగోప్రదాత
లఁ గపిలదానతత్పరుల బ్రాహ్మణపాదోదకప్రాశనుల సరస్వతీతీర్థమృతుల
మకరరాశిస్థితుండై మార్తాండుండుండ మాఘస్నానంబు ప్రయాగతీర్థంబు
నం జేసిన కృతార్థుల వారణాశియందుఁ బంచనదంబునం గార్తికమాసంబునం
దీర్థంబాడిన విశుద్ధదేహులఁ గురుక్షేత్రంబునం గాకణికామాత్రంబైనను
గనకంబు దానంబుచేసిన దాతలను మఱియును బుణ్యవంతులను విలోకించు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సు వెలువడి॥ గీ॥ విమలకైవల్యకల్యాణ విత్తనిధికి। విశ్వనాథుని మొదలిశ్రీ
వేశ్మమునకుఁ। గాశికాక్షేత్రమున కేగఁ గదలిగపుడు। గోర్కులిగురొత్తబృం
దారకులనుమునులు॥ వ॥ హర్షోత్కర్షంబునం దమలోన॥ సీ॥ మనభాగ్య
మునఁగాదెకనకాచలేంద్రంబు విశ్వాధికోన్నత విభవమొందె। మనభాగ్య
మునఁగాదె మార్తాండమండలివినువీథిరోధించె వింధ్యశిఖరి। మనభాగ్యము
నఁగాదె మర్త్యపాతాళత్రివిష్టపంబులకు నరిష్టమొదవె। మనభాగ్యమునఁగా
దె కనకగర్భుండుప్రత్యక్షమైయుపదేశ మానతిచ్చె। నహహా మనభాగ్యము
నఁగాదె యమరతటిని। దరివసించినవాఁడు వాతాపిదమనుఁ। డిన్నిభాగ్యం
బులనుగూడి యిచ్చెమనకుఁ। గాశికాక్షేత్రరాజ వీక్షాసుఖంబు॥ క॥ ఏక
క్రియఫలయుగ్మము। నాకర్షింపంగఁజాలు నాలోపాము। ద్రాకాంతుగుఱిఁచి
పోఁగ। శ్రీకాశీదర్శనంబు సిద్ధించెఁదగన్॥ వ॥ అనుచు బ్రహ్మలోకంబున
నుండి డిగ్గి వారు వారణాశిపురోపకంఠంబున శ్రీకంఠజటాటవీకుటజకోర
కంబును బరమేష్ఠికమండలుసలిలధారాధోరణియునుం గుపితకపిలముని పరి
వృఢకపిలదృగనలచుళికితవపురఖిలసగరసుత స్వర్గారోహణసోపానమార్గం
బును నగు భాగీరథియందు మణికర్ణికాకుండంబునఁ దీర్ఘంబాడి తీర్థోపవా
సులకు వాసోహిరణ్యగంధసార కర్పూర కస్తూరికాకుంకుమంబులను ఖండ
శర్కరాపూపసూపాజ్యదధిపయఃఫలాది తర్పణద్రవ్యంబులను పాదత్రాణ
కాచ్ఛత్రంబులను గుండికాదండరల్లకవ్యజనచామరంబులఁ గౌపీనశాటికాక
రండంబులను దైలలవణేంధనంబులను గుగ్గులు మహిసాక్షిప్రముఖ ధూప
ద్రవ్యంబులను వెండియుం గ్రియాకాండంబులనుం బరితోషంబు సంపాదిం
చి విశుద్ధహృదయులుఁ బ్రసన్నాత్ములునై శ్రుతిస్మృతిపురాణేతిహాసప్రతిపా
దిత వేదానువచనయజ్ఞదాన తపోవ్రతాదులచేతం బ్రక్షీణ సకలకలుషులు
భస్మోద్ధూళితాంగులు రుద్రాక్షమాలికాలంకారులునై శంకరుం గురంగాం
కశేఖరు నిరస్తసమస్తోపాధిక స్వప్రతిష్ఠాఖండసచ్చిదానందైక రసాద్వితీయ
స్వరూపువిరూపాక్షు విశాలాక్షీహృదయాధీశ్వరువిశ్వేశ్వరమహాదేవు సంద
ర్శించి ప్రణమిల్లి జగన్నిర్మాణనియమ పరిపాలనాదిశక్తియుక్తుండగు నద్దేవుం
బంచబ్రహ్మపంచాక్షరప్రణవమంత్రంబుల నావాహనస్థాపనసాన్నిధ్య సన్ని
రోధన సంకలీకరణాదులగు దశవిధసంస్క్రియాకలాపంబుల నుపచరించి
వెండియు॥ క॥ ఆడిరిప్రమోదనృత్తము। పాడిరిమంద్రక మహా ప్రబంధంబుల
మో। మోడిరి తైర్థికులకుఁగో। ల్లాడిరి కైవల్యలక్ష్మి నమరులుమునుల్॥
సీ॥ అందంద చేసిరియభవు గేహమునకుధన్యాత్ములంగప్రదక్షిణములు। మ్రొ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గపీఠారూఢసుమఃబోటి నర్చించి రభ్యర్హితులుసువర్ణాంబుజముల। డుంఠివి
ఘ్నుశలడ్డుకపూపమోదకాద్యుపహారములఁ దృప్తినొందఁజేసి। రవధరిం
చిరిపురాణాఖ్యానముఖముల సమధికంబగు మహాస్థానమహిమ। వీటిపెద్ద
తలారివిస్సాటికలికి। దిస్సమొలవేల్పుపార్వతీ దేవిపట్టిఁ। గాలభైరవుఁగుక్కు
రగణ పరివృఢు। ననుచరించిరిమునులు నాకౌకసులును॥ వ॥ అనంతరంబ॥
సీ॥ పంచాక్షరీమాత్రపారాయణమునకు నెవ్వానిమానసం బేడుగడయు। ద
ర్పోద్ధతులగువాతాపిల్వలులకును వధశిలాస్థానమెవ్వానికుక్షి। యాదినె
వ్వానిదివ్యావతారమునకుఁ బూర్ణాంబుకుంభంబు పురిటియిల్లు। మెఱసిలోపా
ముద్రమెఱుఁగుపాలిండ్లపైఁ బవళించునెవ్వాని భవ్యమూర్తి। కసరిమెవ్వా
నికంఠ హుంకారరవము। కొండచిలువలకులములోఁ గూర్చెనహుషు। నట్టి
పరమమహాశైవు నలఘుతేజు। వెదకిరానందవనములో విబుధమునులు॥ సీ॥
డుంఠివిఘ్నేశుఁడుండు ప్రదేశమీక్షించిలోలార్కునగరిమోసాలవెదకి। దం
డపాణ్యాసవ భాండేశ్వరంబులుగుక్కుటస్థానంబు గుద్దలించి। కేశవస్వామి
లోఁగిలి పరామర్శించికాలభైరవదేవు గవనుజూచి। శ్రీవిశాలాక్షిగోష్ఠీవాటి
శోధించియపవర్గమంటపో పాంతమరసి। విబుధగంగాతరంగిణీ వేణిమధ్య। సై
కతోత్సవవేదికా సంప్రరూఢ। తరుణమంజులకుంజవేతసకుడుంగ। వీధికల
యందుదృష్టి యావిష్కరించి॥ వ॥ కుంభసంభవు నన్వేషించువారు జగద్ధిత
కార్యారంభులు జంభమథనపురోగములైన సురలును గీష్పతిప్రధానులైన
మునులును నానందకాననంబున మహాశ్మశానంబున రుద్రావాసంబునం గాశి
యను వారణాసియనునవి ముక్తక్షేత్రంబున లోలార్కకేశవులు కోటిద్వ
యంబును భాగీరథినారియుధర్మంబుశరంబును గవిలత్ర్యంబును విహాపాకుం
డుధన్వియుంగా ముక్తిపురంధ్రీభ్రూలతానుకారంబును జంద్రరేఖాచ్ఛాయా
ప్రకారంబై తాను గోదండంబుభంగి నంగీకరించి విశ్వేశ్వర శ్రీమహాదేవున
కు నిఖిలదేవతాసార్వభౌమునకుఁ ద్రైలోక్యసామ్రాజ్యపట్టాభిషేకంబునకుఁ
దగు పీఠంబునుం బోని యమ్మహాస్థానంబు గలయ గ్రుమ్మరి యచ్చోటి పె
ద్దలవలనం గందువఱింగి చని తత్పుణ్యాశ్రమంబుఁ బ్రవేశించి రందు॥ సీ॥
కండూయనము సేయు కరటిశుండాదండ పుష్కరమున్న సింహపోతకంబు। వా
లారునఖములవదనమించుకయెత్తి ముద్దాడుఁబులి లేఁటిముద్దరాలి। నిండుకౌఁ
గిటఁజేర్చి నెమ్మిమైఁదోడేలుగోదమచింబోతునుగుస్తరించుఁ। గుఁజమంటప
కుటీక్రోడ మధ్యంబుననాఖుతోఁ జెఱలాడు నడవిపిల్లి। యొండదాఁకకయుం
డంగనెత్తిపట్టుఁ। బగలుముంగికిభుజగంబుపడగగొడుగు। కోఁతితోమైత్రివా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

టెంచుకొండ గోఁజియ। యూర్వశేయుని పుణ్యాశ్రమాంతరమున॥ వ॥ వెండి
యునవ్వనంబునఁ నీవారోదన మండంబుష్ణ మధురంబుగ గండూషించి క్రొత్త
పురిటాలికిం గురంగికి మెత్తమెత్తన కురంగంబు గ్రోల్చుం బ్రసర్పత్సర్పిరభఘాత
ప్రవాహధారాగంధపాణింధమంబై కర్కంధూఫలోన్మిశ్ర శాకపాకంబుల
తాలింపులకమ్మ నికంపు పాంథఘ్రాణంబుల కింపుసొంపు సంపాదించు సరసీతీరం
బున సారసంబు సారస్యంబు పక్ష్మలింపలక్ష్మణాకంఠోపకంఠంబునం గంఠంబు
జేర్చి సుఖపారవశ్యంబునం జొక్కెనో ముక్కంటిలోఁ గంటంగనుంగొనుచు ని
శ్చలధ్యానయోగానుసంధానంబున మాధుర్యంబు భుజించెనో యెఱుఁగరాకుం
డనుండు శ్రుతిస్మృతిపురాణేతిహాససంహితా తాత్పర్యపర్యాలోచనపచేళిమం
బైన వివేకంబున మత్స్యమాంసంబభ్యహితులు పరిహరింతురని యెఱింగి
కాఁబోలుఁ బంకజోత్పలకుముద కల్హారసంకులంబులగు కొలంకులఁ బెద్దమీను
కొండికమీనుం దాఁకదు దరవికచవకుళకురువక నాగకేసరపరాగధూసరంబు
లగు మధుమాసవాసరంబులందును బంచబాణుండించువిల్లెక్కువెట్ట వెఱచుం
గావునఁ గొంచికొంచియుఁ బశుపక్షిమృగమిథునంబులు నిధువనక్రీడలాచరిం
చుఁ గంఠగతప్రాణంబులగు జంతువులకుం గాలకంఠుండు గరుణావశంవదుం
డై కర్ణోపకంఠంబు చేరి యుపదేశించు తారకబ్రహ్మమంత్రరాజంబు మంత
నంబున విని యెఱుఁగుటం జేసి మధుమదోల్లాసంబున నదివెల్లివిరి సేయుచున్న
యవియోయన నిందిందిరంబులు మందస్వరంబున ఝుంకారంబు సేయు నక్తభో
జనవ్రతస్థులతోడి సంసర్గంబుననో చకోరవర్గంబు నక్తంబులం జంద్రచంద్రికాక
రంభంబునఁ గాక్షింభర్యంబు సంభావించునట్టి పుణ్యాశ్రమంబు దరిసి చనున
ప్పుడు మునులు బృందారకులు నునిజాంతర్గతంబున॥ గీ॥ ఎన్నఁడును సేగి జేనట్టి
యిమ్మహాశ్మశానమునయందుఁ గావున్న జంతువులకు। నేటి నాకంబు పుణ్యక్షయం
బెడలినప్పు। డొఱక మునఁ గూలవలయుఁ గీలూడినట్లు॥ గీ॥ అపునరావృత్తి
శంభులోకాధివాస। సౌఖ్యమొనఁ గూడు నిచ్చోటిజంతువులకుఁ। గాన మునకం
టెఁగడు మేలు కాశినుండు। కీటపక్షిసరీసృపక్రిమికులంబు॥ సీ॥ కాశికానగరం
బుకడ సీమనమున నున్న చండాలుబోల రాఖండలాదు। లానందవనములోనన శవ
స్థితినున్కి భువనసామ్రాజ్యవైభవముఁ బోలు। నవిముక్తదేశస్థుఁ డయ్యె నేఁబ
తితుండు నశ్వమేధాధ్వరాహర్త దొరయు। వారణాశీసంభవంబైన మశకంబు
నై రావణముతోడ నవఘళించు। నాఁటుకొని శ్రీమహాశ్మశానమున నున్న। యు
ణుకెనగ్నాలవటుఁడైన నాగ్రహమున। గర్వితోద్ధతి నేతెంచు కాళరాత్రి। మృ
త్యుదేవతమునిపండ్లు మెఱికెఁ జాలు॥ గీ॥ ఎన్ని కల్పంబు లరిగిన నెడలిపోవ। దెం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దరీంద్రులుగడచిన నెలమిదప్పు। డెన్నిమన్వంతరంబులుచన్న నెపుడుఁ। బసిమిడ
ప్పదుకాశికాపట్టణంబు॥ ఉ॥ తత్తరపాటులేకనదిదాన మొనర్చి పినాకపాణి దేవో
త్తమువిశ్వనాథుఁ గరుణోదధిఁ గమ్మనిపువ్వుగుత్తులన్। బత్తిరిఁ బూజచేసినుతి
పాఠములన్ శరణంచువారికిన్। దొత్తులువోలెఁ దక్కుదురు దొప్పలు దోరలు
ముక్తిభామినుల్॥ సీ॥ ధర్మంబు కాశికాస్థానమధ్యంబున నాల్గుపాదంబులనడచి
యాడు। నర్థంబు కాశీపురాంగణంబునయందు నానాప్రకారమై నీనుమిగులుఁ।
గామంబు కాశికాకటకఘంటావీథి గర్వించు రాజలోకంబు తేవ। మోక్షసంప
దలు కాశీక్షేత్రమునయందుఁ బ్రవ్రీతండంబులై నివ్వటిల్లుఁ। గాశికల్యాణమున
కాదికారణంబు। కాశియణిమాదిసిసిద్ధులకట్టుపట్టు। కాశిజనలోకసంకల్పకల్ప
వల్లి। కలుషపిశితంబు మెసవురాకాసి కాశి॥ సీ॥ ఉర్వీధరశ్రేణులు జ్వాలలూ
గంగ నేడు గాడ్పులు వీచు నెన్నఁడేని। చండభానుండు పంద్రెండుమూర్తులు దా
ల్చి మెసఁగి యెండలు గాయు నెన్నఁడేని। పుష్కలావర్తకాంభోధరవ్రాతం
బు లెలగోలు వర్షించు నెన్నఁడేని। భూర్భువస్స్వర్లోకములు ముంచి జలరాసు లే
కోదకము చూపు నెన్నఁడేని। యెన్నఁడేనుండుగాలంబు మిన్నచిక్కు। భూతము
లుగ్రాలు నెన్నఁడేఁ బుట్టినిండ్లు। నపుడు వారాణశి క్షేత్రమైదుక్రోసు। లంతమేర
యుపద్రవంబందకుండు॥ గీ॥ ఉత్తరోత్తరమభివృద్ధి నొందుచుండుఁ। గాశిధ
ర్మార్థకామమోక్షములు నాల్గు। చంద్రకళయట్లు శుక్లపక్షంబు రేలు। నాఁడు
నాఁటికి నభివర్ధనంబునొందు॥ సీ॥ పాలిండ్లు గదలంగఁ బసపుపయ్యెద విచ్చన
చలాధిపతికూర్మియాఁడుబిడ్డ। ఢూత్కారమొనరించు తొండంబు నుక్కన
శీకరాసారంబు చిలుకుచుండి। ప్రత్యక్షమై వచ్చి బాగీరథీగంగ మ్రుచులహస్తము
సాఁచి మేనునిమురుఁ। బ్రమథోత్తముఁడు భృంగిభయరక్షణార్థమై ఫాలాగ్ని
మునఁ దీప్చుభసితరేఖ। దక్షిణశ్రుతిమీఁదు గాధాత్రిఁ జెంది। పెద్దనిద్రకు బ్రమా
గన్ను వెట్టు వేళఁ। బంచజనులకుఁ దారకబ్రహ్మవిద్య। యభవుఁడుపదేశమొన
రించునపుడు గాశి॥ వ॥ అనివారణాశిపురంబు వర్ణించుచు॥ గీ॥ వృక్షశాఖాం
చలంబుపై వ్రేలుచున్న। కోటిసంఖ్యల నీర్కావిగోవణములు। విఘ్నమృగము
లఁబట్టంగ వేసినట్టి। చీరతెరలను సంస్మృతిచిగురుగొల్పు॥ సీ॥ ఎదురలో పావు
ద్రపదపద్మముల ముద్రసికతిలంబగు నేలఁ జెలువుమిగుల। శ్యామాకముష్టియా
జ్ఞాథంబు మృగములు ఋషికన్యకలకాక కెదురుచూడ। దేవార్చనాధూపదివ్య
గంధముల జే హోమధూమము తావియుద్దివడయ। వటుజనస్వాధ్యాయపర్ణ
సందోహంబు శారీశుకంబులు చర్చసేయఁ। గాశికాపట్టణమునకుఁ గ్రోశమాత్ర
గగనగంగాప్రవాహనైకటికభూమి। బ్రహ్మలోకమునకు నను ప్రాసమైన। కలశజు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నిషణ్ణశాలడగ్గఱిరిమునులు॥ వ॥ అప్పుడు॥ మ॥ శివుఁడే దాతశివుండెభోక్త శి
వుఁడే చేయున్మఖాదిక్రియల్। శివుఁడే విశ్వమునన్ శివుండెయనుచున్ జింతించు
చున్ జాహ్నవీ। సవిధశ్రీఫలవృక్షవాటమునభస్మస్నానశుద్ధాంగుఁడై। భవకా
శీధవనీలకంఠయనుచున్ భావించుధన్యాత్ముని‌న్॥ క॥ రుద్రాక్షభూతిముద్రా।
ముద్రితనిఖిలావయవుని ముక్తిపదశ్రీ। భద్రాసనస్థులోపా। ముద్రాపరిపూ
ర్ణోపాస్యుమునిపుంగవుని‌న్॥ మ॥ నిజనామంబునశంభులింగము భవానీదృ
క్కారంభంబునం। బుజగర్భాదిసురేంద్రవందిత పదాంభోజంబుగల్పించె మం।
త్రజపధ్యానపరాయణుండగుచుఁ దత్పార్శ్వంబునన్ దీపిరా। డజినాగ్రంబు
ననున్న పాశుపతవిద్యారాజ్యపీఠస్థుని‌న్॥ క॥ పాటలజటాకిరీటుల। లాటం
తపస్తపస్త్రిలలితమనోజ్ఞ। స్ఫాటికమణిజపమాలా। వ్యాటికరత్కరసరోరు
హాంగుళిపార్శ్వ౯॥ క॥ పంచబ్రహ్మంబునుశ్రీ। పంచాక్షరమునుసఘోరపా
శుపతంబుల్। గించిత్పరిస్ఫురదధరో। ష్ఠాంచలముగజపముసేయు నాదిమశై
వున్॥ మ॥ అవధానంబునసప్పుటప్పటికి భక్త్యావిష్టుఁడై పార్వతీ। ధవగంగాధర
నీలకంఠమదనధ్వంసీమహాదేవరు। ద్రవిరూపాక్ష భుజంగహార యనుచున్
ధారాధరవ్యూహాసం। భవగర్జారభటిన్ బఠించుపరమబ్రహ్మర్షిన్ లేఖపన్
భున్॥ సీ॥ అంతర్విలోకనవ్యాప్తియుద్వాసించి బాహ్యంబునకుదృష్టిపాఱ
విడిచి। లీలరుద్రాక్షమాలికదక్షిణ శ్రవణశష్కులీశిఖయందు సంతరించి।ప
దిలంబుగాముస్నుఁ పరిధవించినయట్టి నలినాసనంబు బంధమువదల్చి। వేదా
గమపురాణవిద్యోద్భవములైన పురమర్దనస్తోత్రములుపఠించి। యప్పుడప్పు
డయోగసమాధియుడిగి। యధికశాంతిప్రసన్నాత్ముఁడై నవాని। బ్రణవపంచా
క్షరీమంత్రపరమసిద్ధుఁ। గుంభసంభవమునిఁగనుంగొనిరి సురలు॥ గీ॥ జయజ
యధ్వను లెసఁగంగసంయములును। నమరులును మ్రొక్కిరపుడమ్మహాత్మునకు
ను। చిన్నపెద్దతనంబురూపింపనీదు। శాంభవంబైనదివ్యతేజంబుమహిమ॥ వ॥ అ
గస్త్యుండును బ్రత్యుత్థానంబుచేసి యాదఱకు నాతిథ్యసత్కారంబొనర్చి సు
ఖాసీనులైనవారిం గుశలప్రశ్నపూర్వకంబుగా నాగమనకారణంబడిగిన॥ గీ॥ ము
నులునమరులు నత్యంతవినయపరతఁ। దారువచ్చినకార్యమంతయును జెప్పి।
యావదర్థపదోక్తివిద్యానిరూఢు। నాంగిరసుఁ బ్రార్థనము చేసిరధికభక్తి॥ వ॥ బృ
హస్పతియునమ్మహానుభావునవలోకించి యిట్లనియె॥ సీ॥ ధన్యాత్మకుండవు మా
న్యుండ వెంతయుఁ గృతకృత్యుఁడవు జగద్ధితకరుఁడవు। ప్రత్యాశ్రమంబును బ్రతి
నగరంబును బ్రత్యరణ్యంబును వ్రతులు లేరె। నీప్రతాపంబును నీప్రభావంబు నీ
యౌదార్యమును నెందు లేదుగాన। బ్రణవపంచాక్షరబ్రహ్మవిద్యామహిమ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పనివత్తునీపాణిపల్లవాగ్ర। మిట్టినిను వేఁడవచ్చితిమిందఱము। గమలగర్భుని
యానతిఁ గాశిపురికి। భువనసంక్షోభకారివై పుట్టనొక్క । కడిఁదియుత్పాత
మదినీవు గడపవలయు॥ వ॥ అనిపలికి వాచస్పతిపుష్పంబునకు వాసనయుంబో
లె నవినాభావసంబంధంబున నమ్మహామునికి సహధర్మచారిణియై యరుంధతికి
సావిత్రికి ననసూయకు శాండిల్యకు సరస్వతీలక్ష్ములకుమాకు శతరూపకు మేనకకు
సునీతికి సంజ్ఞకు స్వాహాకుం దోడిజోడగు లోపాముద్రఁ వీక్షించి యిట్లనియె॥ గీ॥ అ
మ్మకుశలంబె సాధ్వియనామయంబె। దేవిభద్రంబె లెస్సలాపూవుబోఁడి। సా
శపరమపతివ్రతాచారవైభ। వాధిరాజ్యంబు జరుగుచున్నదియె తరుణి॥ సీ॥ ప్రా
ణేశుఁడారగింపక భుజింపవు భర్త నిద్రింపకయ మున్న నిద్రవోవు । నాథుండు
మేలుకొనకమున్న మేల్కాంతువై సేయకెన్నఁడుగవయవధిపు। ధవుఁడుపో
షితుఁడైనతటివాడియుండుదు పతికి నెప్పుడుమాఱుపలుకవీవు। పురుషునీగికిన
ల్పమునకు సంతోషింతు మొగమెత్తినేరవు మగని యెదురఁ । జెంగుమాసిన
మూన్నాళ్లుసిగ్గుతోఁడ। బతివిలోకనమార్గంబు పరిహరించి। సవితుఁడుదయిం
పనాల్నాళ్లజలకమాడి। చూడవెవ్వారిఁబురుషుని జూచికాని॥ మ॥ పసపుంగుం
కుమకజ్జలంబునును గూర్పాసంబు తాంబూలముల్। గుసుమంబుల్ కబరీభరం
బు చెవియాకుల్ మంగళాలంకృతుల్। విసువొక్కింతయు లేక తాల్పవలయున్
వీనిన్ సదాకాలము । న్నసిచక్కంగ బ్రియుండువర్ధిలుటకై నాళీకపత్రాక్షికిన్॥
గీ॥ రజకితోడను దక్కృతో శ్రవణతోడ। విధవతో నాథుతో రాయువెలఁదితో
డ। జెనిపెతోఁ జాలఁబోరామి సేయఁజనదు । ప్రాణసంకటములను బుణ్యాం
గనలకు॥ సీ॥ పతిపిల్వఁబంచినపని యేమియనివచ్చి చెప్పినయుడిగంబు సేయవ
లయు। భర్తయానతి లేక ప్రకృతిబంధునకైన నేపదార్థంబును నీగిపెట్ట।
జీవితేశ్వరుఁడుజించిన యోగిరంబులు గుత్ససేయక భుక్తిగొనుటతగవు। సుఖ
సుప్తుఁడగుని జేశుఁబ్రబోధమొనరింపఁగా దనుస్థానభంగములుదప్ప । నొంటి
నెచ్చోటికరుగుటయుక్తిగాదు। తడవుగట్టకనీళ్లాడఁదగవుగాదు। కడపమీఁ
దను మఱిసన్నెకంటిమీఁద। జక్కిమీఁదను గూర్చుండజాడగాదు॥ క॥ నాగరి
కత్వము వాచా। ప్రాగల్భ్యముఁ జూపఁజనదు పతిముందటసం। భోగక్రీడావిభ
వో। ద్యోగంబులఁదక్క సతికి నుత్పల నయనా॥ క॥ ఇదిధర్మంబిదియాలువ।
యిది వ్రతమిదిసద్వివేక మిదియాచారం। బిది దేవపూజయధిపతి। యుదితంబా
లంబు సేయకుండుటసతికిన్॥ క॥ కాంతుఁడుసంతోషించిన। సంతోషింపంగవ
లయుసతికతఁడాత్మన్। సంతాపించినపట్టున। సంతాపింపంగవలయు జలజేక్షణ
కున్॥ వ॥ కొండుకుకులటలుపతిదురవస్థఁబొందినఁ దెవులువడిన శృంఖలాబ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్ధంబై ననుం బరిత్యజింతురు గొందఱేటికిఁ బరుఁలు లేమిఁ గుందువడినభర్తనధిక
కార్పణ్యంబుపచరించిసర్పిర్లవణతైలతండులాదులకై సిబ్బితివడుతురు కొం
దఱిచ్ఛావర్తులు ప్రియుండు దమకు నేమియిచ్చిన మెచ్చక హెచ్చుకుందాడు
దురు కొందఱువరాకలే కాకినులై మగని మొఱఁగి యెక్కడికేని యుంబోదురు
కొందఱు దుశ్శీలలశ్లీలవాక్యంబులనందంద ప్రియుని ముందటమం దెమేలంబు
నం బ్రేలుదు రిందఱు నాథునింగులంబువారిని నరకంబునం ద్రోచి తారునునం
దకులుదురు॥ సీ॥ చీఁకటితప్పుచేసిన సరోరుహనేత్ర గూబయైవసియించుఁ
గోటరమున। వింతవానిఁ గటాక్షవీక్షణంబునఁ జూచు గిసలయోష్ఠివహించుఁ
గెల్లకన్ను। మగఁడుదన్నొత్తినమాఱొత్తునలివేణివ్యాఘ్రియైజనియించువన
ములోనఁ। జెఱుదిండిఁదనవారి మొఱఁగియాహారించు నతివెసూకరజాతియం
దుఁబుట్టు। నధిపుఁ గోపించి హుంకారమాచరించు। పడఁతినూగవుసవతి సౌ
భాగ్యలక్ష్మిఁ। జూడఁజాలక మదిలో ననూయసేయు। భామదుర్భగ యగు
నన్యభవములందు॥

ఉ॥ దూరమువోయి యెండఁబడిదూపిలివచ్చిన ప్రాణనాథునిన్ ॥ ద్వారకవా
టగేహళులదాఁక నెదుర్కొని తీర్థమార్చియా। హారము వెట్టివీడ్యముసమర్ప
ణచేసివిహారశయ్యపై। నూరువులొత్తిచిత్తమునకుబ్బొనరించుట ధర్మమింతి
కిన్॥ గీ॥ తగవుపాటించియల్పంబుదండ్రియిచ్చు। నల్పమల్పంబు భ్రాతయు
నాత్మజుండు। ప్రార్థితంబై నధనమునల్పముగనిచ్చుఁ। బ్రాణనాథుని సరియెయే
బంధువులును॥ సీ॥ ఓప్పుమైనుప్పిండి నుపవాసముండనీ మగనాలిసరివోల్పఁ
దగదువిధవ। సద్భక్తిదేవతార్చనము సేయంగ నీమగనాలిసరివోల్పఁ దగదువి
ధవఁ। దిరిగినానాపుణ్యతీర్థంబులాడనీమగనాలిసరివోల్పఁ దగదువిధవ। నిద్ర
మేల్కాంచిరేపాడినియమపరత। నహిమభానునివీక్షింపకటకమున్న। తగదు
వీక్షింపనరునకుఁ దల్లివదినెనత్తగారినిదప్పించియన్యవిధవ॥ ఉ॥ జీవముతోడఁ
బాసియశుచిత్వముఁ బొందినమేనుగంధతో। యావభృథాభిషేకముసహస్ర
ఘటంబులనాచరించినన్। బావనమౌనెయట్లపతిఁ బాసివితంతుతనొందినట్టి
రా। జీవదళాయతాక్షి యశుచిత్వము వాయదు వేతెఱంగులన్॥ గీ॥ ప్రియము
గలిగినన్ గీకరింపవలదు। ముండదీవన రేపాడమోముఁ జూచి। బైసిమాలినపర
మనిర్భాగ్యురాలు। విధవదానియాశీస్సునువిషనమంబు॥ సీ॥ పెండిలినాఁడు
భూబృందారకులుగన్యనప్పగించిరో లేదో యధిపుఁ గూర్చి। సహచారిణివిగమ్మ
సకలకాలమునందు నీడుఁ జందురునిచంద్రికయుఁ బోలెఁ। దొలుకాఱుమెఱుఁ
గువిద్యుల్లేఖయును బోలె ననుగమింపఁగఁ బాడియతివమగనిఁ। బిత్రువనంబున

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దాఁకఁ బతివిమానము వెంటఁ గై సేసికొలనాఁడు గదలుభంగిఁ। బిత్రికికండయొ
కింత లేక ఆమె వేడ్కఁ। జచ్చు నక్కఁ బోవు వికచరాజీవనేత్ర। కశ్వమేధంబు ఫలము
తథ్యంబుగ గలుగుఁ। బదము పదమునకిది వేదభాషితంబు॥ గీ॥ పుట్టలోపలి పాము
నభ్యుద్ధరించు। వశ్యమంత్రుండు పాములవాఁడపోలె। భర్త నభ్యుద్ధరించు పా
పంబువలన। నగ్నినుఱికినయట్టి పద్మాయతాక్షి॥ గీ॥ పెక్కుమాటలనిటు జా
గు పెట్టనేల। సాధ్వి ఘూర్ణింపనొకఁడొట్టు చాలఁ గలఁడు। గంధవాహంబు వెలచు
నక్కలువకంటి। పనవు పద్మోదపాలిండ్లఁ బాయఁదట్టు॥ గీ॥ ఔర్వశిఖికంటె శిఖి
కంటెనర్కుకంటెఁ। బిడుగుకంటెను దీవ్రమై బిఱుసు చూపు। నాత్మఁ దప్పఁ గఁ
దలఁచు దురాత్మకులకు। నహహ పతిదేవతా ప్రభావాతిశయము॥ చ॥ తొలఁ
గుదురంతనంత్రయమదూతకిరాతులు భీతచిత్తులై। కలుషసమన్వితుండయిన
కాంతుని నారుణలోహపాశశృం। ఖలికలు వీడ్చి పుచ్చికొని కాంత్రచితాగ్నిశిఖా
ముఖంబునన్। వెలువడి యాత్మభర్త వెనువెంట హుటాహుటిఁ గూడవచ్చి
నన్॥ గీ॥ ఎన్ని కనుగోమకూపంబు లెన్ని గలవు। దివ్యవర్షంబులన్ని మోదిం
చు సాధ్వి। నాకభువనంబునందాత్మనాథుఁ గూడి। వెఱపు కింతయు లేక చిచ్చు
జొకెనేని॥ గీ॥ తండ్రివంశంబునం జేడుతరములకును। దల్లివంశంబునం జేడుతర
ములకును। ధవునివంశంబునం జేడుతరములకును। శాశ్వతస్వర్గసౌఖ్యమీఁ జా
లు సాధ్వి॥ వ॥ అనిపలికి బృహస్పతి లోపాముద్రం గనుంగొని నీప్రసంగంబున
గొన్ని యోషిద్ధర్మంబులు చెప్పితి నీవు మహాపతివ్రతవు నీబోటి పుణ్యవతులు కొం
దఱు కలుగం బట్టి కదా వసుంధర దిరంబై యున్న యది నీకు నమస్కారంబు॥
క॥ మావచ్చిన కార్యమునకు। నీవనుకూలత భజించి నిర్మలకరుణా। శ్రీశైలయఁ
గఁ బ్రార్థింపుము। నీవల్లభు భువనకుశలనిర్వాహకునిన్॥ వ॥ అనియగస్త్యమహా
మునిం జూచి వెండియుం బ్రణమిల్లి యాఖండలగురుం డిట్లనియె॥ సీ॥ ప్రణవంబు
నీవు నిర్మలగుణాలంకారయామ్నాయవిద్యయీ యలరుఁబోఁడి। తపమీవు శో
శికళోత్తంసభక్తినిధాన శాంతియీ సంపూర్ణచంద్రవదన। ఫలమీవు వా
తాపిబలదర్పభంజన సత్క్రియయీ గంధసారగంధి। మిహిరుండవీవు విశ్వహిత
ప్రవర్తకచైతన్యలక్ష్మియీ చపలనయన। బ్రహ్మతేజంబు నీయందు బ్రజ్వరి
ల్లుఁ। బ్రజ్వరిల్లు బతివ్రతాపరమతేజ। మీల తాతన్వియందు మాకిందఱకును సు
భయ తేజంబులును మహాభ్యుదయ మొసఁగు॥ గీ॥ శక్రుఁడీతండు శిఖివీఁడు జముఁ
డితఁడు। రాక్షసుఁడు వీఁడు పాథోధిరాజు వీఁడు। పవనుఁడీతండు కిన్నరపతియి
తండు। వృషభవాహనుఁడీతండు విశ్వవంద్య॥ వ॥ వీరె మునులు వీరె సిద్ధసాధ్య
మనుష్యకిన్నరకింపురుష గంధర్వవిద్యాధరులగు దేవయోనులు మావచ్చినకా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ర్యంబవధరింపు వింధ్యంబనుమహీధరంబు విబుధశైలంబుతోఁ బ్రతిస్పర్ధించి యూర్ధ్వాండకర్పరంబు నిజశిరశ్శృంగశృంగాటకంబులనుద్ఘాటించుచుననూ రుసారథిరథంబవరోధించి నక్షత్రగ్రహతారకాచక్రంబుఁ జిక్కుపఱిచి సప్తస మీరణస్కంధంబులనుం బ్రతిబంధించి శింశుమారాకారంబునం దారకావీథిఁ బవ్వళించినపాంచజన్యధరునొరసి యౌత్తానపాదినుత్తరించి గగనగంగ నా లింగనంబుచేసియురులింగాకారుండైన ధూర్జటిం ద్రివిక్రమాకారంబున విరాడ్రూ పుండగు విష్వక్సేను ననుకరించుచున్న యదిమ దినిమేషకాష్ఠా కళాముహూ ర్తాహోరాత్ర పక్షమాసర్త్వయన సంవత్సరయుగ సంధ్యాసంధ్యాంశ మ న్వంతరకల్పమహాకల్పాది భేదభిన్నంబై పదార్థంబులం బరిచ్ఛేదించు కా లంబు నిరస్తసమస్తోపాధిక స్వప్రతిష్ఠాఖండ సచ్చిదానందైక రసాద్వితీయ రూపుండైన విరూపాక్షుండు దప్పించియన్యులం బరిచ్ఛేదించు నట్టికాలంబున ఖందపనపరిస్పందంబుమూలంబు మార్తాండుండు కొండప్రక్కం జిక్కి కడలిమొ గయుక్కలిందగులువడినజోగునుంబోలె నెదుఱునడవమఱలంబఱవలేక చీకా కుపడియున్నవాఁడు ప్రాహ్ణాపరాహ్ణ మధ్యాహ్న సమయంబులు గత్తరఁగల సియుంటం జేసి నిత్యనైమిత్తికాదిక్రియాకలాపంబు లుపసంహృతంబు లయ్యెఁ బ్రాచ్యోదీచ్య దేశంబు లంధకా రాతపహిమానిలంబులచేతం జేతనానైక ల్యంబు వహించె భువనంబు వనకాండ ప్రళయంబా విర్భవించెఁ గల్పాంతకా లంబునందునుంగసుగంధకుండుంగావున నవ్వేసవిఁ గాశీక్షేత్రంబునందు నుపర తిచూపఁ జేమియునమ్మహోపద్రవంబునకుం బ్రశాంతిగోరియుబ్రహ్మణ్యం బుసేయుచు బ్రహ్మశరణుంజొచ్చితి మవ్విరించి కరుణాకటాక్షంబున నీక్షించి యీయాపదయపనయింప వాతాపిహారితాపసుండుదక్కం దక్కినవాఁడు స మర్థుండుగాఁడతనిం బ్రార్థింపుఁడు పొండని తానసీకంచువ చెప్పిన సీయానందవ సంబునకరుదెంచితిమిటమీఁదఁ గోపాటోపావికుంఠకలిన హుంకారధారావ ష్టంభంబునం ద్రివిష్టపరాజ్యలక్ష్మీమదాంధుండైన నహుషుని నిమిషమాత్రం బున ధాత్రీమండలంబునం బడఁద్రోచినమహానుభావుండవు నీవ ప్రమాణంబు॥

క॥ ఎవ్వఁడు నిసర్గకఠినుం। డెవ్వఁడు సన్మార్గరోధియాన్యాపరుఁడై। యెవ్వఁడు దనకధికునితోఁ। జివ్వకుఁ జేసాఁచు వానిసిరులధ్రువముల్॥ వ॥ అనినవాచస్ప తిపలుకులాకర్ణించి యమ్మునిపుంగవుండిట్లనియె॥ గీ॥ యత్న మొనరింతునీకా ర్యమనువుపడఁగ। జనుఁడుమీమీనివాస దేశములకర్థి। నున్నవాఁడుగదావీఁ డెయుమయుఁదాను। గాశికాభర్త మనపాలికల్పతరువు॥ వ॥ అనినవారునుమ హాప్రసాదంబనిసముచితప్రకారంబునం గుంభసంభవునివీడ్కొనినిజనివాసంబు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri -

లకుంజనిరి యనంతరంబ యగస్త్యుండులోపాముద్రంజూచి యిట్లనియె॥ గీ॥ క
మలలోచనమనుజుఁడొక్కటిఁదలంప । దైవమొక్కటిఁదలఁచుజెంతయుని
జంబు। కాశిఁబెడఁబాయనని యేనుగదలకుండఁ। గాశిఁబెడఁబాపె దైవంబుక
రుణలేక॥ గీ॥ అప్పటికినియ్యకొంటిఁగాకంబుజాక్షి। ఋషులపాలింటి వేయింత
లేసివనులు। కొసరకాఁబోతునాఁబోతుఁగుమ్మలాడ। నడిమిలేఁబెయ్య దెసవ
చ్చెనాకునిపుడు॥ సీ॥ వివరించిచూడంగ విసుమానములుగాక గోత్రారి వెఱ
చునే కుధరములకు। యుగవిరామమునను ఘూర్ణితలూపఁగఁజాలుగాలికొండ
దమింపఁజాలదెట్లు। సర్వభూతంబులశాసింపఁజాలెడు జములావుగిరియందు
జటులువడునె। దహనునిదాహకత్వంబు మహీధ్రసంస్తంభంబునకుశక్తిచాల
దొక్క। రుద్రులాదిత్యఋషులుమరుద్గణములు। దక్కఁగలదేవతలుజగత్త్రి
యమ్ముమ్రింగి। యుమియఁజాలుదురట్టివారోపలేరె। వింధ్యగిరిగర్వసంరంభవి
భవమడఁప। గీ॥ కామధేనువుఁదనయింటఁగట్టినాఁడు। గలవుదనతోఁటలోప
లఁగల్పతరులు। అట్టియింద్రుఁడుప్రార్థించెనట్టినన్ను। నింతపనికియ్యకొనకుం
డనెట్లునేర్తు॥ సీ॥ మాటనిల్కడఁగాదెమధుకైటభులుదొల్లి హరిచేతఁజచ్చి
రేకార్ణవమున। గరుడుండుమోమోటఁగాదె వాహనమయి వనజాక్షు నె
క్కించుకొనియెఁదీవు। సాకతంబునఁగాదె చక్రాయుధుఁడడంపఁ బాతాళబి
లములోబలియడంగె। విశ్వాసమునఁగాదె వృత్రాసురేంద్రుండు సమసెనంబు
ధివేలశక్రుచేత। మెఱసియుపకారమొనరింపమేలువచ్చుఁ। గీడువచ్చుమనం
బులోనోడవలదు। వాఁడుచేసినధర్మంబువానిఁగాచుఁ। గీర్తియొక్కటిసాలదే
కేవలంబ॥ చ॥ ప్రతిదివసంబువిందుముపురాణముఖంబునఁగాశియందుసం। త
తముగనంతరాయములుదాఁకుచునుండుననంగనిప్పుడా। శ్రుతినిజమయ్యెనే
నిదెయశోకమనస్కతనుండఁగానత। క్కతగలివచ్చెఁజూడుమిదెకిన్నరకంఠిమ
హాంతరాయముల్॥ గీ॥ విముఖుఁడయ్యెఁజుమీనాకువిశ్వభర్త। గాకయూ
రక యేభంగిఁగలుగనేర్చు।సకలకైవల్యకల్యాణజన్మనిలయ।కాశికాక్షేత్రవిప్ర
యోగవ్యథార్తి॥ గీ॥ పాణియాహారకబళంబు పాఱవైచి। కూర్పరమునాకు
నిలవెళ్ళికూళ్ళవోలె। భోగమోక్షములకు జన్మభూమియైన। కాశివిడిచినరుం
డన్యదేశమరుగు॥ చ॥ తటుకుననియ్యకొంటి మతిదప్పిమద్గురుఁడంత వాని
తో। నటమటమింకఁబోక యడియాసలనుండుటఁబాపుదైనమా। యిటున
నుఁజిక్కువెట్టుదెయనేకవిధంబులనెట్లు చెప్పిరన్। గటకటయెట్లువాయనగు
గాశికమోక్షపదప్రకాశికన్॥ సీ॥ పాయఁగవచ్చునేప్రాలేయగిరికూటసమవ
ర్తీర్ణజలౌఘజహ్నుకన్య। మఱువంగవచ్చునేమందారమధురసాస్వాదఘూ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ణేతనేత్రు వటుకనాథు। విడునంగవచ్చునే విఘ్నాంధకారార్కుఁ డుండ విఘ్నే
శు మండూకజఠరు। మానంగవచ్చునే మధ్యాహ్నకాలంబు శ్రీవిశాలాక్షికెం
జేతిభిక్ష। సురలు ప్రార్థింపఁగాఁ బ్రతిశ్రుతిము చేసి। యెట్టువో కుండ నేర్తు నేనిం
తవాఁడ। నెట్టువో నేర్తుఁ గాశిఁ బుణ్యైకరాశిఁ। బ్రకటగుణరత్న దుగ్ధాంబు
రాశిఁ బాసి॥ క॥ కాశీక్షేత్రము పంచ। క్రోశము గైవల్యలక్ష్మి కులగృహమని
యా। క్రోశించు శ్రుతులు వినియును। దేశాంతర మరుగ సమ్మతింతురభాగ్యు
ల్॥ గీ॥ కాశిఁ బాయుదుఁ గాకేమి కలువకంటి। యంతరవిముక్తతీర్థంబు నా
శ్రయింతు। నంతరవిముక్తతీర్థ మెయ్యది యొయనిన। వరణయును నాశియును
నైనవారణాశి॥ వ॥ భ్రూఘ్రాణంబుల సంధియ విముక్తస్థానంబది యభ్యంత
రతీర్థంబు తీర్థంబులు బాహ్యాంతరభేదంబుల ద్వివిధంబులై యుండు॥ గీ॥ ఎల్లవి
యు బాహ్యతీర్థంబు లిందువదన। యరయ బాహ్యంబులయ్యు నాభ్యంతరము
లు। కాశీకాతీర్థమాదిగాఁ గలవు కొన్ని। వానివినిపింతుఁ బరిపాటి వనితవిను
ము॥ సీ॥ శీర్షంబునందలి శ్రీశైలతీర్థంబు మల్లికార్జునదేవు మనికిపట్టు। ఫా
లభాగమునందుఁ బ్రాలేయమయమైన విమల కేదారతీర్థము వసించుఁ। గుచ
చూచుకములందుఁ గురుజాంగలక్షేత్ర తీర్థరాజము సంప్రతిష్ఠఁ బొందు। భ్రూవ
ల్లరీయుగ్మమునకు మధ్యంబున నానందవనతీర్థ మధివసించు। నంతరంగమునఁ
బ్రయాగ మాశ్రయించు। నిమ్మహాతీర్థములు పార్వతీశ్వరునకు। విహరణస్థానము
లు పెద్దవిశ్రుతములు। వెలుపలను లోపలనునుండుఁ దలిరుబోఁడి॥ వ॥ బా
హ్యాభ్యంతరంబులయందును నవిముక్తతీర్థంబుత్తమోత్తమం బట్టి తీర్థం
బుననుండి యఖండంబు సచ్చిదానందైకరసంబున ద్వితీయంబునగు నిష్కళస్వ
రూపంబున నర్ధనారీశ్వరాదిరూపంబైన సకలస్వరూపంబునను విశ్వనాథును
పాసించి యొండగూడదయ్యెం గావున నింక నేను భావతీర్థంబున నయ్యభవు
నుపాసించెద సంసారసాగరంబుఁ దరియింప సాధనంబగుటఁ దీర్థంబయ్యె నా
భ్యంతరంబైన యవిముక్తతీర్థంబు బ్రహ్మవిష్ణుమహేశ్వరుల కుపలబ్ధిస్థా
నంబగుటం ద్రిమూర్తులకు సాధారణం బయ్యును మహేశ్వరునకుం బ్రధాన
స్థానంబై యుండు॥ సీ॥ ఏవిధంబున నాత్మ నెఱుఁగుదు నేనంచు యాజ్ఞవల్క్యు
నినత్రియడిగెఁ దొల్లి। యవిముక్తమున యం దుపాస్యుఁ డాత్ముఁ డటంచు యా
జ్ఞవల్క్యుం డత్రికానతిచ్చె। నాయవిముక్త మొందాశ్రయించినదియం చడ
గెఁ గ్రమ్మఱ నత్రి యాజ్ఞవల్క్యు। నను వారవరణయందును నాశియందును నది
యుండు నని యత్రికానతిచ్చె। యాజ్ఞవల్క్యుండు భ్రూమధ్యమా స్థలంబు। వర
ణ సంసారదోష నివారణంబు। నాశి యింద్రియదోష వినాశనంబుఁ। జేయు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చుండుటయుదినిర్వచింపఁబడియె॥ వ॥ ఆభ్యంతరావిముక్త క్షేత్రదర్శనంబు బ్రహ్మనాడీపవమానజయంబునంగాని సిద్ధింపదు॥ సీ॥ ప్రకృతిరూపిణిమైన పాఁపపూఁబోఁడికి మహదాదివిక్రృతులుమలక లేదు। మొగమువిచ్చిసుషుమ్న మూలరంధ్రముగప్పి వంశాస్థిసంబంధపళనలీల। నదిమీఁదుప్రాఁకి మధ్యమనాడిత్రోఁగూడి ద్రుహిణరంధ్రముగప్పఁదోఁకచివరఁ। జక్కఁజాయఁజరింప సమకూరకుంకుట నిడపింగళనుగారియెక్కడిగ్గఁ। గెలనివాకిళ్ళురెండు వేగిరమమూసి। నడిమివాకిలిదెఱవ నెన్నండునేర్చు। సాధకుఁడునాఁడుగాని వశ్యంబుగాదు। పవనవిజయంబువానికిఁ బద్మనయన॥ క॥ ఇడవామనాడిపింగళ। కుడినాడిసుషుమ్నమధ్య గోచరయగునీ। కుడియెడమమధ్యనాడుల। కుడురాజాననత్రిమూర్తుఁలొగి దైవంబుల్॥ క॥ హరియిడకునలువపింగళ। కరవిందదళాయతాక్షియమృతాంశుకళా। ధరుఁడుసుషుమ్నానాడికిఁ। బరిపాటినధీశులనుచుఁబలుకుదురార్యుల్॥ వ॥ పవనంబునకు సుషుమ్నాప్రవేశలక్షణంబైన యోగంబువివరించెద బ్రహ్మలోకప్రాప్తిద్వారంబగుట సుషుమ్న బ్రహ్మనాడియనంబరఁగు షణ్ణవత్యంగుళప్రమాణంబైన దేహంబునట్టనడుమఁ ద్రికోణాకారంబై కుక్కుటాండంబు చందంబుననుండునది కందస్థానంబు॥ గీ॥ నాభికందంబుక్రిందటనలినగంధి। కుండలీశక్తిదేవతయుండునెలవు। కుండలీశక్తి నాఁగఁజకోరనేత్ర। పామునందాననుండెడు ప్రథమమని॥ వ॥ ఆదిమూల ప్రకృతిమహదాదిప్రకృతివికారంబులేడును దానిమేని మలకలప్పఁపచేసియయు సుషుమ్నానాడిత్రోడం బెనంగొనియుండు॥ క॥ గిటగిటనెనిమిదిమలకలఁ। గుటిలీభావముభజించి కుండలిప్రాఁకుఁ। నిటలాంతముదాఁకనుగ్రం। దటిమొగమై వేలునంద్రుతజ్ఞులుదార్కి॥ గీ॥ దానిచుట్టుననుండు వేదలిరుబోఁడి। డెబ్బదియురెండువేలునాడికలుమేన। ముఖ్యనాడులువానిలోముద్దరాల। పదియునాలుగుననుచుఁ జెప్పుదురుబుధులు॥ వ॥ ఇడానాడియందుఁజంద్రుండధివసించియుండుఁగావుననందుఁ బవనంబుద్గమించుకాలంబు రాత్రిప్రవేశించుకాలంబుపగలు పింగళానాడియందు సూర్యుండధివసించుఁగావున నందుఁబవనం బుద్గమించుటదివంబుప్రవేశించుటరాత్రి ప్రాఙ్ముఖస్థితుండగు పురుషునకుఁబింగళానాడి దక్షిణదిక్కున నిడానాడి యుత్తరదిక్కుననుండుఁ గావున మకరాయనసమయంబున దక్షిణదిగవస్థితుండగు సూర్యుండుఁగర్కటాయన పర్యంతంబునుత్తరాయణంబునడచుటం జేసి యుత్తరాయణంబయ్యె నీచందంబునం బింగళాస్థితుండగుపవనుండు యావత్కాలంబున నిడయందుసంక్రమించునం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తకాలంబు త్తరాయణం బీప్రకారంబున దక్షిణాయనంబు నెఱుంగునది॥ ఉ॥ స
మగతి నేకకాలమున సంగతియామవతీకళత్రుఁడుర్వి। గమలహితుండు ప్రాణమ
ను గాడ్పులు దారయి కూడ్పింగళా। ధమని నిడాసితీవ్రగతిఁ దాఱ్కొని క్రుంకుదు
ర స్తమింతు రే। సమయమునందుఁ దాల్చునది చంద్రనిభాస్య యమాభిధాన
ముర్వి॥ గీ॥ పాముకుండలి చంద్రుండు ప్రాణపవన। మాశిరోవల్లి యప్పుడయ్యె
నిలుగ్రోలు। నదియ శేషాంగకగ్రాసమైనయట్టి। గ్రహణకాలంబు సుమ్ము సా
రంగనయన॥ వ॥ ప్రాణంబయాదిత్యుం డాదిత్యుండ చంద్రుం డాప్రాణానిలంబ
మూలాధారప్రవేశానంతరం బుదయించు మూర్ధప్రవేశానంతరం బ స్తమిం
చు దేవతలకు మొదలి విషువంబైన మేషాయణంబున సూర్యుండుదయించు వి
షువాంతరంబైన తులాయనంబున న స్తమించుఁ బ్రాణోదయా స్తమయ స
మయంబులు విషువద్వయంబు॥ చ॥ మొదల సుషుమ్నఁ జొచ్చు నిడ ముట్టిన
గాడ్పు గొంత సేపునం। బిదప సుషుమ్నఁ బుట్టిన సమీరము చొచ్చు నిడాఖ్య
నాడికన్। మొదలను బిమ్మట న్బవనముల్ దిరుగంబడి చొచ్చు గానయ।య్యె
డనులు సంక్రమంబులని యాడుదురాగమతత్త్వకోవిదుల్॥ వ॥ అనియ విము
క్తక్షేత్రవియోగదుఃఖంబు మానసంతర విముక్తక్షేత్రమాహాత్మ్యంబు పన్యసిం
చియనంతరంబ కాశికావిరహవేదనాభారంబు దుస్సహంబగుట నౌర్వశేయుం
డు కాశినిలక్ష్యంబు చేసి యిట్లనియె॥ క॥ ఆమచ్చిక లాచనువా। ప్రేమాతిశయం
బువిస్తరింపఁగవశమే। క్ష్మామండలతిలకమపర। భూమికి నిన్నెట్లు వాసిపోవు
దు కాశీ॥ మ॥ నిజమేఁ బల్కెదబాహులెత్తి శ్రుతివాణీజాహ్నవీదేవతా। ధ్వ
జినీడుంఠిగణేశ్వరుల్ గలుగవో వారాణశీదేవియో। గజచర్మాంబరు కూర్మిపట్ట
ణమయో కల్యాణినిన్ బోలనం। బుజగర్భాండమునందు లేవు నగరంబుల్ తీ
ర్థరాజంబులున్॥ గీ॥ లేవు లింగంబుల విముక్తలింగమునకు। సాటిసేయంగ
భూర్భువస్స్వస్త్రయమున। రావు దక్కటి పుణ్యతీర్థములు నీకు। సాటిసేయంగ
భూర్భువస్స్వస్త్రయమున॥ వ॥ అని మెట్టకేలకుంగదలి విచాలింగొన్న చందం
బున మరులుగుడిచినపోల్కి నపస్మారం బెత్తినపగిది నన్ను గొన్నవిధంబున దూ
పటిల్లిన తెఱంగున దూలవోయినరీతి విషం బెక్కినలీల మ్రాఁగన్ను వెట్టినలా
గునలాహిరివట్టిన భాతి మదం బెక్కిన మాడ్కి నుంగిటిగొన్న భంగినోసరిల్లుచు
నుహ్వానుచు నుమ్మలించుచు నుదిలఁగొనుచు నుపతాపంబందుచు నూటాడు
చు నూర్వశీనందనుం డూర్ధ్వబాహుండై యుచ్చైస్స్వరంబున॥ సీ॥ పరమ
కల్యాణిమో భాగీరథీగంగ వార్ధిభామిని పోయివత్తునమ్మ। యమ శేంద్రులా
రలోలార్క కేశవులార వనజసంభవ పోయివత్తునయ్య। శ్రీవిశాలాక్షిదాక్షి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ణ్యపుణ్యాకటాక్షనాసవార్చితపోయివత్తునమ్మ। శ్రీపూర్ణభద్రపారిషదనాయ
కులార వటుకభైరవ పోయివత్తునయ్య। తీర్థసంవాసులార కృతార్థులార
పాశుపతులార భాగ్యసంపన్నులార। మందిరోద్యానవాటికావాటములార।
పోయివత్తునెమీకాశిపురమువిడిచి॥ సీ॥ కలహంసిరారాదెకదలినాతోఁగూ
డనీవేలవత్తిమ్మునెమ్మినుండి। కదళికాకాంతారకదలిగాననుఁగూడ నీవేలవ
త్తిమ్మనెమ్మినుండి। శ్రీవిశాలాక్షి విచ్చేయునాతోఁగూడినీవేలవత్తిమ్మనెమ్మి
నుండి। నాతోడఁగూడియంతర్గేహయే తెమ్ము నీవేలవత్తిమ్మ నెమ్మినుండి।రం
డుననుఁగూడియోపరిత్రాట్టులార। వత్సలతగల్గి మీరేలవత్తురయ్య। పరమ
నిర్భాగ్యుఁడైననాపజ్జవట్టి। కటకటాసౌఖ్య జలరాశిఁగాశిఁబాసి॥ వ॥ అనియె
ట్టకేలకుఁగాశీనగరంబు వెడలి కొంతదవ్వు నడచి విప్రయోగ వేదనాదూయ
మానమానసుండై వదనంబునఖువట్లు వట్టంబాదంబులు గుదివడునుహ్వాను
చునొక్కవట విటపినీడనజ్జటాధరుండు చతికిలంబడి లోపాముద్ర కిట్లనియె॥
గీ॥ భూమిపతిపుత్రిచెప్పుమాబుద్ధిమతివి। కాశివెడలంగవలసెనేకారణమున।
గారణములేక యూరకగలుగునెట్లు। సుఖముదుఃఖంబునరునకు సులభలీల॥
వ॥ కాశ్మీరంబులయందుఁ గుంకుమంబుననది దేశాపేక్ష దినంబునంద కమల
వికాసంబురాత్రియందయుత్పలవికాసంబునదికాలాపేక్ష పుణ్యవంతునకు సు
ఖంబు పాపిష్ఠునకుదుఃఖంబుననునదియదృష్టాపేక్ష సర్వంబునునీశ్వరేచ్ఛా
యత్తంబనునది యీశ్వరాపేక్ష విశ్వంబును గ్రహవశంబనునది గ్రహాపేక్ష
మాకుఁజూడనీశ్వరప్రేరణంబునం గర్మంబుసుఖదుఃఖంబుల నాపాదించునీశ్వ
రుండెవ్వనిరక్షింపవలసె వానిచేఁ బుణ్యకర్మంబులుసేయించు నెవ్వనిం జెఱు
పవలసె వానిచేఁబాపకర్మంబులుచేయించు నవిద్యాన్విత రాగద్వేషాదిలక్ష
ణక్లేశ పంచకమూలంబుగ చాకర్మాతిశయం బకర్మంబిహలోకపరలోకం
బులంబ్రాణులనుభవింతురు కర్మంబులకు మూలభూతంబైన క్లేశపంచకంబెం
తగాలంబనువర్తించు నంతగాలంబు కర్మంబునకుం ద్రివిధంబు పరిపాకంబు
నానావిధయోనిజన్మప్రాప్తియు నాయువుసుఖదుఃఖఫలోపభోగంబునుజన్మం
బునుజన్మహేతు కర్మంబుచరితార్థంబయ్యె నేనియు నవశిష్టంబులనీ యాయు
హేతువులు భోగహేతువులునైనకర్మంబులకు ఫలానురూపంబై నభాగ్యం
బుపరమేశ్వరుండు గల్పించుచుండు॥ గీ॥ ఏమిచెప్పఁగనున్నది యేవిధమునఁ।
గాశి వెడలించుచున్నాఁడు గాళగళుఁడు। మనములోఁగితి మేనిలోఁగునె శివా
జ్ఞ। యుడుమునడికిననడుకు నేబడియు పెట్టు॥ వ॥ అనివెండియు॥ సీ॥ వక్షస్థ్సలం
బున వెచుమంత్రము చెప్పిజమిళిపాముల రాచ జన్నిదంబు। జడలల్లిచొల్లియం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బిడి యొకసకెముగా బాలేందుశకలంబు పదిలపఱచుఁ । గంఠమూలము
నందుఁగస్తూరిమాఱుగాఁ గాలకూటవిషంబు గీలుకొలుపుఁ । గటిభాగమున
యందుఁగట్టురింగులువాఱ మెఱుఁగారుమువ్వన్నె మెకమఁతోలు । గట్టువా
లుపడంతి చక్కటికిఁదోఁపఁ। దఱుచుగై సేయుచుండునాతల్లిగాశి। యయిదు
గ్రోసులపాలములోనంతనంతఁ। జావకుండంగఁబుచ్చినజంతువులకు॥ చ॥ అ
నిమెషరుండి మ్రొక్కునయనాంబురుహంబుల బాష్పబిందువుల్। చినుకఁగ
వెక్కివెక్కి కలశీసుతుఁడోయన నేడ్చునీరెలుం। గునన్నొకకొంతసేపుమఱిగొ
బ్బునమిన్నులుమోవ నుద్ధుర । ధ్వనిఁబఠియింపఁజొచ్చెఁ బ్రణవంబునఁగూ
ర్చినమంత్రరాజముల్॥ వ॥ అచ్చోటుగదలి ప్రతిదినప్రయాణంబులవింధ్యాచ
లంబు డాయంజనుదెంచి విషమదృషత్ఖండవిలసనస్థలంబును జరత్తరుకోట
రజఠరలుఠదజగరగళగుహానిష్ఠ్యూత నిష్ఠురపవన సంధుక్షమాణ దవదహనశి
ఖాకలాపంబును నుగ్రతరళశరభచటుల చపేటపాతమోహిత కోలంబునుస
ముద్ధత స్తబ్ధరోమకంఠకఠోరఘుర్ఘురధ్వాన ఘుమఘుమాయమానదిక్కుంజ
రక్రోడంబును గ్రీడించు చిక్రోడశిశుచరణ నఖశిఖాశిఖరశీర్యమాణ శిఫరశే
ఫాలికా కుసుమ కేసర రజఃప్రసరధూసర వాసర కరకరవాళితంబును బరుష
తరపవనబిలపతితపచేళిమదధిఫలభక్షణఫుల్లగల్లభల్లూకప్రకరంబునునగుమ
హాగహనమధ్యంబున॥ సీ॥ యక్షరాజుఁదలంచి యక్షిగోళంబున నశ్రుపూర
మునించునర్మమిగిలి। పలుమాఱుమఱిదండపాణిసౌహార్దంబు భావించిభా
వించి పలవరించు। సంభ్రమోద్భ్రములవిశ్వాస పాత్రంబుల సావిదల్లులనర్థి
సంస్మరించు। దిగ్గజాఘోరసిద్ధివినాయకకపర్ది చింతామణీగణేశితులఁ బొగడు।
జ్యేష్ఠసౌభాగ్యసుందరీ చిత్రకంఠ। వికటదుర్గామహాదేవి విశ్వబాహు। వాపి
కాదేవతలనిజస్వాంతవీథిఁ। గాంచిగఱుదాల్చుసర్వాంగకములఁదపసి॥ క॥ త్రి
ణయనునిరాణివాసము। నణిమాద్యైశ్వర్య వితరణామరతరువు। న్మణికర్ణి
కముక్తివధూ। మణికర్ణికఁదలఁచుఁదపసిమానసవీథిన్॥ సీ॥ కరవల్లిఁజింతిం
చుఁగరముసంశోధించుఁ బ్రాణోపనిష దభిఖ్యామరయుఁ। బరిపాటిముండ
కోపనిషత్తుఁదాప నీయోపనిషత్తునభ్యుపగమించు । ధరయునథర్వవేద శిరః
ప్రపంచంబు లారణ్యకముత్రోవ లరసిచూచుఁ । బ్రహ్మోపనిషదర్థపరిమళం
బుగ్రహించు శ్రీభగవద్గీతచిత్తగించుఁ । దలఁపఁగారంబు శ్వేతాశ్వ తరమున
నెఁడు। నుపనిషత్తులుదలపోయు నొయ్యనొయ్యఁ। గాశికాక్షేత్రవిప్రయోగప్ర
భూత। హృదయసంతాపశాంతికై యిల్వలారి॥ వ॥ అప్పుడు॥ మ॥ క్షితిపా
లోత్తమవంశభూషణము లక్ష్మీభారతీపార్వతీ। ప్రతిబింబంబుసమగ్రకాంతిమ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తిలోపాముద్రవీక్షించియు। మృతముంబొందుచువింధ్యనాయక మహాభూమీధరారణ్యదే। వతలందండనమస్కరింతురు మనోవాత్సల్యమేపారఁగన్॥ మ॥ వలివింధ్యాచలకాననాంతరమున న్వారాణశీత్యాగవి। హ్వాలభావంబున నిల్చి నిల్చిహరనీహారాంశుమూర్ధన్యని। ర్మలకాశీశ్వరనీలకంఠయనుచున్ బ్రహ్మాఁగన్నువాటిల్లఁద। త్కలశీసూనుఁడు మూర్ఛఁగైకొనుఁ గ్రమస్పష్టాక్షరోల్లాపియై॥ వ॥ వెండియుఁ గుంభసంభవుండు॥ చ॥ దురితములెన్ని చేసితినొ తొల్లిటిజన్మమునందుఁ గాశికా। పురమునసర్వజంతువులు భూరివిముక్తులుగొల్లపెట్టఁగా। హరహర నెత్తిఁ జేతులిడి యశ్రులుగన్నులనుప్పతిల్లఁగాఁ। గిరినిభయానతోనిదెహాకాలెద మిన్నులువడ్డచోటికిన్॥ గీ॥ ఏలభ్రమింగితివాతాపినిల్వలునిని। ఏలత్రోచితి దివినుండి నేలనహుషు। నాప్రభావంబుగాదె నన్నదరిపాటు। కాశి వెడలఁగఁద్రోచె నిష్కారణంబ॥ సీ॥ ఎన్నఁడుచూతునో యింకొక్కమారేనుమహిమాస్పదముముక్తిమంటపంబు। నెన్నఁడుచూతునో యింకొక్కమారేనుబ్రకటకైవల్యంపురాశిఁగాశి। నెన్నఁడుచూతునో యింకొక్కమారేను జగదేకపావని జహ్నుకన్య। నెన్నఁడుచూతునో యింకొక్కమారేనువిశ్వలోకాధ్యక్షువిశ్వనాథు। నింక నెన్నఁడుచూతునో యేనుడుంఠి। నింక నెన్నఁడుచూతునో యేనుదుర్గ। నింక నెన్నఁడుచూతునో యేనువటుకు। నింక నెన్నఁడుచూతునో యేనుగుహుని॥ వ॥ అనుచునల్లనల్లనవచ్చు కుంభసంభవుదవ్వుదవ్వులఁగాంచి కాంచనశిరః శృంగశృంగాటకంబులం గమలభవాండకటాహంబులుఘట్టించు తనమేనిపొడవు నేలసపాటంబుగావించి వింధ్యాచలంబుమహానుభావు నెదుర్కొనియె నప్పుడర్కునిరథంబు చక్కఁజాయనడచెఁ బవనస్కంధంబుల నిర్బంధంబులుడిగె నిందుండు చిందిలిపడసాగె మంగళబుధబృహస్పతి శుక్రశనైశ్చర రాహుకేతువులుదమతమతానకంబులు దప్పకచరింపందొడఁగిరి ప్రపంచంబుసర్వంబును యథాపూర్వంబుసంబ్రవర్తిల్లఁగాలంబులేర్పడియె ననంతరంబ పురుషాకారంబుదాల్చియజ్జగతీధరంబు గొన్నిహజ్జలు ప్రత్యుద్గమించి॥ సీ॥ ప్రణవపంచాక్షరోప నిషత్ప్రపంచంబుకడదాఁక నెఱిఁగినకఱకలాని। వాతాపిదైత్యునిల్వలునితోఁ గూడంగజఠరాగ్ని వ్రేల్చిన సవనకర్తఁ। గోపించినహుషుని గుంభీనసంబుగా హుంకారమిచ్చిన యుగ్రతేజు। వానకాలమునందువండువట్టిననీటి కాలుష్యముడిపినకతకఫలముఁ। బాండుభసితత్రిపుండ్రాంతఫాలభాగు। భద్రరుద్రాక్షమాలికాభరితవక్షు। భార్యయును దానునే తెంచుపరమశైవుఁ। గాంచె వింధ్యాచలేంద్రంబుకలశభవుని॥ క॥ కాశీనగరీవిరహా। క్లేశభవక్రోధవహ్నికీలలనాశా। కా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శధరిత్రీవలయము। లాశుగతిం గాల్పఁగఁ గడఁగునట్టి మహోగ్రుఁ॥ వ॥ కాంచియుక్కుంభిసింధురంబు కుంభసంభవునతిథిసత్కారసంభావనా విశేషంబులం బరితోషంబు సంపాదించి కరాంభోరుహంబులు మొగిడ్చి మహానుభావా నీయాజ్ఞ ప్రసాదభావంబున ననుంగృతార్థుం జేయుమనిపలికిన॥ సీ॥ వింధ్యాచలేంద్రపృథ్వీభృత్కులశ్రేష్ఠ దక్షిణాపథము తీర్థంబులాడఁ। బోవుచున్నారమీపుణ్యబోఁడియు నేను బెద్దగాలమునాఁటి పెరువగాన। లావుచాలదు జరాక్లైబ్యంబు కతమునఁ బొడవెక్కినవు డుడిగెదునపుడును। నభ్రంకషములైన యాశిరశ్శృంగాగ్రశృంగాటకములిట్లు చిఱుతపఱిచి। యనఘ నేఁగ్రమ్మఱఁగవచ్చునంతదాఁక। నుండవలయు ధరిత్రిలో నొదిగి నీవు। చేయు నాయాజ్ఞ లెస్సగాఁ జేయఁదున్న। నెఱిఁగెదవుగాక యజ్జాడ నేలయిపుడు॥ వ॥ అనిన వింధ్యంబు మహాత్మా చరాచరంబైన జగంబునందు నీయాజ్ఞఁ జేయని వారునుంగలరె నీవు మరలి విచ్చేయునంతదాఁక నునిట్లయుండెదననినఁ గుంభసంభవుండతని దీవించి నిజపాదాంభోరుహవిన్యాసంబుల విశ్వంభరాభాగంబు భాగ్యవంతంబు గావించుచుఁ దక్షిణదిశాభిముఖుండయి చనియెనని చెప్పిన నైమిశారణ్యవాసులటమీఁది వృత్తాంతం బెయ్యది యనుటయు॥ ఉ॥ బలవద్బ్బరహదొంతిమన్నె ధరణీపాలావరోధాంగనా। విలసన్మంగళసూత్రరక్షణకళా విఖ్యాతకారుణ్యయు। త్కళకర్ణాటతురుష్కరాట్పరమమిత్రా కుండలి స్వామికుం। డల పూజాపరతంత్రధీవిభవపంట క్ష్మాపచూడామణీ॥ క॥ భూపాలమథనజంబూ। ద్వీపేశ్వరవిమతరాయవేశ్యావిటఘా। టీపటహధ్వాన్నినాదా। టోపప్రక్షుభితదిక్కుడుంగక్రోడా॥ ఉత్సాహ॥ బంధులోకపారిజాత పంటవంశపావనా। సంధివిగ్రహప్రధాన షడ్గుణావిశారదా। గంధవాహభుక్కలాపకంఠకోణనాభిని। ర్గంధనక్రియామహా ప్రగల్భకీర్తివైభవా॥

గద్య * ఇది శ్రీమత్కమలనాభ పౌత్ర మారయా
మాత్యపుత్ర సుకవిజన విధేయ శ్రీనాథ నా
మధేయ ప్రణీతంబైన కాశీఖండంబను
మహాప్రబంధంబునందు
ద్వితీయాశ్వాసము,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీగురుభ్యోనమః.

కాశీఖండము - తృతీయాశ్వాసము.

శ్రీమద్దేసటివంశ । గ్రామణిమూర్ధాభిషిక్తకంఠీరవసు । త్రామనిభ
వైభవోన్నత। భామాపాంచాల వీరభద్రనృపాలా॥ వ॥ అక్కథకుండు శౌ
నకాది మహామునుల కిట్లనియె॥ ఉ॥ ఆపృథివీధరంబుహృదయంబున సంతస
మందె నెంతయుం। గోపముఁ జెల్లకాలమును గుంభభవుం డలతఁడిప్పుడుగ్రుఁ
డై । శాపవిషప్రయోగమునఁ జంపఁదలంచిన నష్టమెన్వర । ష్టాపదశైలమి
పుటికిశంకవహింపకయుండుఁ గావుతం॥ వ॥ అనికుంభసంభవుని ప్రత్యాగ
మనంబుగోరుచు వింధ్యాచలంబవంధ్యోదయంబై వసుంధరాగర్భంబున స
డంగియుండె॥ గీ॥ మునిజటాధారిశివభక్తుఁ డనఘమూర్తి। యెవ్వఁడే తెంచు
నప్పుడట్టె త్రిచూచుఁ। గుంభసంభవుఁడనుకోర్కి కొనలుసాగ। వసుమతీధ
రమతఁడేలవచ్చుమరలి॥ గీ ॥ మొదలిపెక్కువయును బోయి మునిఁ గెనద్రి।
కలశజునినేత్రమునఁ గొంపుగాననైన। నొరునియైశ్వర్యమీక్షించి యుపతపిం
చు। నట్టిఖలునకునది పెద్దయానె తలఁప॥ క॥ సిద్ధింపవీప్సితంబులు। సిద్ధించిన వె
నిసిపిదపఁ జెడునన్యునిసం। వృద్ధియుఁగనుఁగొని యెంతయు। బుద్ధిననూయాగ్ర
హంబుఁ బొందునతనికిం॥ గీ॥ అప్రయోజనమభివృద్ధి నతిశయిల్లు। నప్రయోజ
నమడఁగుఁగాలాంతరమున। నకటయీర్ష్యాగ్రహగ్రస్తుఁడైనయట్టి। ఖలుని
సంపదవిభవచన్నులునుబోలె॥ వ॥ ఆసమయంబునం బాకశాసనపావక పరేత
రాజపలలాశిపవనపౌలస్త్యపశుపతులు పరమహర్షోత్కర్షంబున నగస్త్య
మహర్షిం బ్రస్తుతించిరి పతంగుండును బసిండికొండ నెత్తంబుచక్కటి వియ
త్తలంబున నడవం దొడంగె॥ సీ ॥ స్ఫటికభూములయందుఁ బ్రతిబింబములు
చూచి యితరాశ్వబుద్ధిహేషిత మొనర్చుఁ। బద్మరాగోపలప్రస్థభాగములందు
జరమసంధ్యాశంక జాడ్యమందు । మరకతమణిశిలామధ్యంబునందుదృశ్యా
దృశ్యమూర్తులై యలచుఁ సూతు। వైడూర్యమణిమయ వప్రాంతరములం
దు సలిలాభిలాషనొందలువాంచుఁ। గిన్నరస్త్రీలఁజూచి లంఘింపఁ బాఱు।
గావరం బెత్తియుద్దామ కామవికృతి । వాయుజవములరవి తేరి వారువములు।
వేల్పుగుబ్బలిప్రస్థానవీధియందు ॥ సీ ॥ తమతనుచ్ఛాయమేఘములపచ్చనివ
న్నె నుభయపక్షములునై యూఁగియాడఁ। గల్యాలఁ దెగిన సృక్వములకొ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

న్నె త్తురులాననంబులకుఁ గెంపావహింప । నుడుపథంబునయందునుండినగతిఁ దారగమన వేగంబునఁ గానఁబడఁగ। శుకముఖద్విజకోటి సులభ కౌతూహల వ్యలిషంగమునఁ జేరియను చరింపఁ। జిలుకలును బోలెహేమాద్రిశిఖరశృంగ।క ల్పవృక్షాటవీ వాటికలఁ జరించె। మహీధరము సేయునంకిలిమానుటయును ।వన జవన బాంధవుని తేరివారువములు॥ సీ॥ ఆకాశవాహినీ సైకతంబుల ఖురాం చల టంకములు గ్రుంగఁ జటులపడిన । శానకుంభాచలస్థపుటస్థలంబున వజ్రాభిహతి వడివాలకున్న। బహుళదూర్వాశంకఁ బ్రణత దేవకిరీట మరకతద్యుతుల కై మ రులుకొన్న । నిందుబింబముఁ జూచి చెందుప్వగలు సావి యఱులెత్తినాకంగనా సపడినఁ। బసిఁడిగిలుకలచేరొ్ క్కలఁబరిఢవించి। కఠినహుంకారఘోనరించి కన కరథము। వారువంబులఁ బఱపెదుర్వార లీల। బిరుసుతహాతహావినువీథిఁ బిచ్చు

—*(అగస్త్యుఁడు దక్షిణకాశికి బోవుట.)*—

కుంటు॥ వ॥ ఇవ్విధంబునంభువనోపద్రవంబు ప్రశాంతింబొందించి దక్షిణకా శీసందర్శనంబునం గాని కాశీవియోగ వేదనాభారంబుడిందుపడదని డెందంబు ననిశ్చయించి మంద మంద ప్రయాణంబులఁ గెందలిరాకుబోఁడిం గసుగందకుం డముంద ఱపిఱుందనడపించుచు నెడ నెడఁ బుణ్యవాహినీతీర్థంబులఁ గ్రుంకులు వెట్టియచ్చటనుమూర్తిఁ నభ్యర్చించుచుం గొన్ని వాసరంబులకుఁ గుంభ సంభవుండు గోదావరినొరసికొనుచు నాంధ్ర దేశంబున నరుగునప్పుడు॥ మ ॥ అహరారం భ ములం దుఁ గ్రుంకు సవణ శైలాధిత్యకా కందరా । కుహరక్రోడకటాహగద్గదన టద్గోదావరీసింధువార్ల హరీశీకరమాలికాశిశిరముల్ పంపానఖుల్ దండకా। గహనగ్రాహులువాయువులొ దపసికింగల్పించె నాహ్లాదముల్॥ గీ॥ ఋషికిఁబం పాసరోవీచిప్పృషత శిశిర। గంధవాహప్రవాహసంబంధములును । గాశికాక్షే త్రవిప్రయోగప్రభూత। తాపశాంతియొనర్పంగనోపవయ్యె॥ సీ॥ పట్టసశ్రీవీరభ ద్రేశుసేవించి తిలసోమనాథునంఘ్రిలకు నెరఁగి। పురశాసనువనంతభోగేశ్వర స్వామి హిమశైలకన్యకానేశుఁగొల్చి। పద్మాద్రిపై రుద్రపాదంబులర్చించి చే రిమూర్కుం డేయశివుభజించి। కోటిపల్లీతీర్థ కుండలాముఖముల నర్ధేందుధరుని రూపాక్షుఁదలఁచి। పల్వలస్థానమున భూతభర్తనిలిపి। కొంతమున వృద్ధగంగ స్నగ్రుంకువెట్టి। దక్షవాటికన ప్తగోదావరమున । మునిఁగిభీమేశ్వరునిఁగాంచె మునివరుండు॥ శా॥ ప్రాతఃకాలముతీవ్రభానుఁడుదయింపన్ సప్తగోదావర। స్రోతఃపూరమునన్మునింగియభవున్ సోమార్ధచూడామణిన్। జ్యోతిర్లింగమ హస్స్వరూపుఁ గొలిచెన్ శుద్ధాంతరంగంబునం । బాతివ్రత్యమహాప్రభావనిధి లోపాముద్రభీమేశ్వరున్॥ మ॥ మునిచూడామణి యెల్లసత్కుశలమున్ మూర్ధా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భిషిక్తుంబుగా । పునర్భూరికరణాంగహారములు తావుల్మెచ్చి కీర్తించుచుఁ॥
శనివారోత్సవవేళఁ గన్గొనియె నాస్థానంబునన్ రాజనం । దనయుం దానును దేశి
మార్గమున గంధర్వాప్సరోనృత్తముల్॥ అంత ॥ గీ ॥ కుంభజుఁడు దక్షిణాభి
ముఖుండగుటయు। నదనువీక్షించి వచ్చెనో యనఁగ వచ్చె । శంబరారిప్రతా
పాగ్ని సామిధేని। నవశరద్వేళ శ్రీభీమనాథుఁ గొలువ ॥ గీ ॥ జిగురుకొన్న రజః
స్ఫూర్తిఁ జెఱఁగుమాసి। జలదకుంభోదకంబున జలకమాడి। మలయజాచ్ఛప
యోధరమండలీల। దిగ్వధువులందు శుచిఁ బ్రవర్తించె నినుఁడు॥ సీ॥ అభినవో
న్మేషచిహ్నంబై నతోలుచూపు కౌస్తుభాలోకరేఖలకు నలఁగ। సాంగభంగం
బై నయావులింతకు వేల్పులంగుళిస్ఫోటంబులాచరింప। సౌఖశాయనికులై సం
వర్తభృగ్వాదిమునులు అస్తాంభోజములు మొగుడ్ప । ధృతచేతనంబులై ది
వ్యాయుధంబులు జయజయధ్వనులతో సంస్తుతింప। నలరుతేకులువోని పెంజిలు
వతేని। యరఁటికుబుసంబుపొరలు మైనంటియుండ। నిదురమేల్కాంచి కూర్చుం
డెను దధినదుమ। విష్ణుఁ డఖిలేశ్వరుఁడు శరద్వేళయందు॥ వ॥. వెండియుఁ బాకవ
శవిశీర్ణదిశాశల్మలీగుల్మతూలరాశిదేశీయంబులు వియదురగనిర్మోకశకలవి
భ్రమంబులు నభ్రముపతిశరీరశుభ్రంబులునగు సితాభ్రంబు లభ్రంబునం బరి
భ్రమించి ఖండఖండంబులై యాఖండలకోదండంబుల గగనమండలంబున లంక
రించెఁ గొదమ మొగుళ్ళు దెరలును దడంబడు వలుద వడగండ్లు పుష్పాంజలులు
నుఱుము చప్పుళ్లు మర్దళధ్వనులుగా గగనరంగస్థలంబునం గ్రొమ్మెఱుఁగు గొం
డ్లి పరిఢవించె మత్తవనమయూరమత్తకాశిని సకలమధురకంఠకేకాగీతికావ
సానంబునం గళాపించెఁ గుంభద్రోణంబు లంభోధరంబులు గురిసి వెలిచిన యనం
తరంబ యాంతంత నుట్టిపడునట్టు సలిలబిందువులునుంబోలె రజనీశుక్తిఘుక్తాఫ
లంబు నక్షత్రంబు లంతరిక్షంబున సంప్రేక్షణీయంబులయ్యె దాక్షారామకట
కాప్సరస్తటంకినీవదనారవిందలావణ్యబిందునిష్యందంబు చందురుండు కంద
ర్పదిగ్విజయకీర్తిస్ఫూర్తియుం బోని యచ్చవెన్నెల విచ్చలవిడిం గాయం దొ
డంగెఁ గుముదంబులు ముదంబొదె లాంగలి చెంగలించె తెల్లుల్లసిల్లెఁ గాసరగాఁ
చెదోసదోరగిలం బారెఁ బయ్యెర విసరె వారివండఁటిమోఁ గరిమదంబు గురిసె నం
దిపోతు పోతరించి ఖణిల్లున ఱంకెవైచె వసలదుగుపడియె నెఱినిసుకదిబ్బ చూ
పె నిద్రించవియ్యె నేడాకులపొన్న క్రొన్ననఁ బెరిగె వరిగ వెరిగె గసగసమొసక
మొసఁగెఁ జెసరుసురుకొని మొదవనికపొదలె తెక్కప్రాసంగు దొండముక్కుప
డియె మదకలకలహంససారసకలాలాపకోలాహలవ్యాజృంభితకకుభంబులై వి
హారవేశంతంబులం గాంతాకుచద్వయద్వయసవారిపూరవంతంబులయ్యె న

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

య్యవసరంబున॥ సీ॥ కార్తికిక వేళభీమశంకరునినగర । వింధ్యసంస్తంభయిత
దూతవిమలబుద్ధి। దొయ్యలియుఁదానుజిచ్చులతోరణంబు। కలుషసంహ
తిసంహారకారణంబు॥ క॥ దక్షిణవారాణశియగు। దాక్షారామంబుసొచ్చిత
రుణేందు ధరుఁ। వీక్షించినగోలెనుగా। శ్రీక్షేత్రాలోకసుఖముచేకుతెబుషి
కిఁ॥ క॥ క్లేశంబును సౌఖ్యంబును। నాశువుననుగుంభజన్ముఁ డభిమర్శించెం।
గాశీవిరహముదక్షిణ। కాశీసంగమమువరుసఁగలిగినకతనఁ॥ వ॥ పరోపకారప
రుఁడయినవానికిఁ బుంఖానుపుంఖంబు సంపదలు సంభవించుఁ దీర్ఘస్నాన
దానజపహోమ దేవతార్చనాదులు పరోపకారంబునంబోల నేరవు పరోప
కారంబుకంటె ధర్మంబు లేదు లోకోపకారపరాయణుండైన వాతాపితాపసు
నకింత లేస్ప్రయోజనంబులు సమకూఱకుండునె యివ్విధంబున భోగమోక్షని
వాసంబయినదాక్షారామంబునం గొన్ని దినంబులుండి కొల్లాపురంబునకు శ్రీ
మహాలక్ష్మిఁ దర్శింపంబోఁదలంచియమ్మైత్రావరుణి॥ సీ॥ అంతఃప్రవాహియై
యావిర్భవించెనే ధరణీధరముపొంతతల్లిబావి। పారెనే శైలంబుపాదమూలం
బునగల్లేటితోవృద్ధగంగవాసి । యుదయించెనే కొండయుత్తరాశారసాతలకు
క్షిసప్తగోదావరంబు। జనియించెనే శిలోచ్చయముదక్షిణమునఁ గణ్వవాహి
నియుప్పొంగడలికొమ్మ। పద్మగిరితోడఁబుట్టువేపర్వతంబు। బలిసియుండునె య
ద్రికిఁబంచలింగి। యట్టివీరభద్రాఖ్యమహాచలమున। కరుగుదెంచెనువింధ్యమ
దాపహారి॥ వ॥ ఇట్లరుగుదెంచి లోపాముద్రకిట్లనియె॥ గీ॥ దక్షిణానందవిపిన
మధ్యంబునందుఁ। గ్రతువిధిధ్వంసవేళ దేవతలనతికి। వీరభద్రేశుఁడీయద్రి వె
న్నుఁదన్ని। గౌతమీ వారిఁదరవారిఁ గడిగినాఁడు॥ గీ॥ పంకజక్ష్మాధరమువీర
భద్రగిరియు । నంధ్రభూమికి వక్షోరుహద్వయంబు । భువనచక్షుఃకరంబమం
భోరుహాక్షి। గౌతమీగంగముత్యాలకంఠమాల॥ సీ॥ ఎవ్వాఁడుడాచేతి క్రొ
వ్వాఁడినఖమునఁజిదిమె భాషాదేవి చిగురుముక్కు । గనకమేఖల గ్రుచ్చికట్టె
నెవ్వాఁడులీలఁజాఱఁగుమైఁ బూసార్కు మెఱుఁగుపండ్లు। కోరకెవ్వాఁడుపదాం
గుష్ఠభాగంబున నుసురాజు పొట్టగుజ్జుఱుకనూఁదెఁ । దఱిగెనెవ్వాఁడుఖడ్గధా
రాంచలంబున నగ్నినాలుక లేడునంటఁబట్టి । మోదెనెవ్వాఁడుముప్పదిమూఁ
డుకోట్లు। వేలుపులఁబారబార వెన్వెంటఁదగిలి। యట్టిశ్రీవీరభద్రుఁడీ యద్రి
మీఁద। భద్రకాళియుఁదానుండుఁ బద్మనయన॥ గీ॥ బ్రహ్మసంవేద్యమాది
గాఁబట్టిసాంత। మతివగోదావరీనదీహారమునకు। నడుమనాయకరత్నమైసలువు
మిగులుఁ। బంచలింగాశ్రయము వీరభద్రశిఖరి॥ వ॥ అనిచెప్పియచ్చోటుగదలి
ప్రతిదినప్రయాణంబుల॥ క॥ క్షీరారామంబునఁబ్రా । చ్యారామంబుననునా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దివ్యారామమునం। దారాధిపచూడామణి। నారాధించెనుమునీంద్రుఁడతివి
యుఁడాన్క॥ వ॥ అనంతరంబ యమ్మునిసింహుండు సహ్యగిరికన్యకా ప్రవా
హంబునంగృతావగాహనుఁడయి కదలి పశ్చిమాంభోధితీరంబున సౌరాష్ట్రసో
మనాథేశ్వర శిరశ్చంద్రచంద్రికాధౌత కలధౌత సౌధవీధికాసముల్లిఖితగగన
మండలంబయి పను నెనిమిది యోగపీఠంబులందును సుప్రసిద్ధంబయిన కొల్లా
పురంబున కుంజనియెను॥ ఉ॥ శ్వేతవరాహకల్పమున వెన్నుఁడు సూకరవేష
ధారియై। యాతతదంష్ట్రికాంకురమునం దుధరిత్రి వహించి యుండఁగా। నా
తనిమీఁద లేఁతపొలయల్కవహించి తొలంగినచ్చెనో। యాతరలాక్షి యం
ద్రుబుధులెవ్వతె నాజగదేకమాతృక॥ గీ॥ భద్రకాళికయై ఖండపరశుధారఁ।
గోలదైత్యునిఁ బోరిగొన్న ఘోరమూర్తి। శౌరివక్షస్స్థలీనభశ్చంద్రరేఖ। శ్రీ
మహాలక్ష్మి భక్తి వీక్షించెదపసి॥ క॥ కొల్లాపురిలక్ష్మికిఁ బ్రణ। మిల్లిరిపుల
ఖాంకురములు మనసులఁ బొడమక। హృల్లేఖామంత్రోపని। షల్లతికాకుసుమము
సకు సతిఁ జూచి యతియు॥ వ॥ అనంతరంబ కుంభసంభవుం డాత్మగతంబున॥

—*(అగస్త్యుఁడు లక్ష్మినిస్తోత్రముచేయుట.)*—

సీ॥ క్షీరోదకన్యకు శ్రీమహాలక్ష్మికిఁ గమలాయతాక్షికిఁ గంబుకంఠికఖి
లలోకేశ్వరి కామ్నాయవినుతకుఁ గనకకేతకిపుష్పగర్భగౌరి। కరుణాధరోష్ఠి
కినఘరకోటికిరీట కోటివిటంకసంఘాటఘటిత। రత్నాంకురప్రభారాజనీరాజి
తశ్రీపాదపద్మపీఠోపకంఠ। కంబుకంఠినాభు దేవికినాదిశక్తి। కిందిరకులోక
మాతకునిగురుబోఁడి। కలరువిలుకానితల్లికిఁ బ్రార్థితార్థ। కల్పవల్లికిఁ బ్రమొక్కం
గఁగంటిమంటి॥ అనియనంతరంబ॥ గీ॥ చందురునియందు జ్యోత్స్నవైపు చంద్రవ
దన। ప్రభవువాసరకరునందుఁ బద్మనయన। దాహశక్తివి పూఁబోఁడి దహనునం
దు। ప్రొక్కెదను నీకుఁ గల్యాణమూర్తి లక్ష్మి॥ గీ॥ బ్రహ్మ పుట్టించు మనుచు
నారాయణుండు। హరుఁడు హరియించు భువనంబు లవసరమున। నెట్టు సమ
కూలువీరికి నీప్రభావ। మీవు గలుగంగఁ బట్టి కాకిందునదన॥ ఉ॥ పండితుఁడా
తఁడాతఁడు ప్రభావసమగ్రుఁడతండు శూరుఁడాతండు వివేకియాతఁడున దాన్యుఁ
డతండు మహాకులీనుఁడా। తండు కళావిదుండతఁడు ధన్యుఁడతండు మనోజ్ఞమూ
ర్తియె। వ్వాఁడు భవత్కృపాకలనవైభవలక్ష్మికిఁ బాత్రమిందిరా॥ చ॥ పురు
షుని భార్యయందు మునుబొల్తుకయందు విలాసరేఖయుం। గరిహరులందుఁ బ
క్షిభుజగంబులయందు మహీరుహావళీ। హరితతృణాదులందుఁ బసులందును బె
య్యాలయందుఁ గుక్కలం। దరుదుగఁ జెంపనొప్పు భవదంశవిశేషము సూవె
ఖ్యుందిరా॥ గీ॥ కమలనయన నీవు గలచోటు సరసంబు। నీవు లేనిచోటు నీరసంబు।

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కంబుకంఠనీవుగలవాఁడుకలవాఁడు। లేనివాఁడునీవు లేనివాఁడు॥ సీ॥ పరిపూర్ణ హేమకుంభములుహస్తంబులధరియించి యిరువంకఁగరులుగొలువఁ। బగళమైపరశంఖపద్మమహాపద్మమకరాదినిధులు నేమమునఁగొలువ। వింజామరలుదాల్చి వెనుకదిక్కున దేవగంధర్వగుహ్యకాంగనలుగొలువ। నెలవంకఁబలువంకనింద్రాదిదివిజులు సేవాంజలులుమౌళిఁజేర్చికొలువ। భర్మపంకజకర్ణికాభద్రపీఠి। కాగ్రమునసిందుకొలువుండియఖిలలోక। రక్షణము సేయునిన్నేను బ్రస్తుతింతు। ననమసౌభాగ్యగుణధన్యయబ్ధికన్య॥ వ॥ పరమార్థవస్తువిచారము సేయవచ్చినశక్తిమంతుండయిన యీశ్వరునకుశక్తియగు నీకు భేదంబు లేదుగావునశక్తియుక్తుండయినయీశ్వరునకుఁగలసృష్టిస్థితిసంహృతి తిరోభావానుగ్రహ రూపంబులయిన కృత్యంబులయిమనునియ్యవిదమానునకు దాహశక్తియునుష్ణాంశునకుదీధితియుఁ జంద్రునకుఁజంద్రికయునుంబోలె నీశ్వరునకు నీవుసహజవృద్ధువవునైయుండు దిహజన్మజన్మాంతరంబుల విహితంబులయిన వ్రతదానాదుల చేతసంచితంబులయినదురితంబులు నిరసింపంబడుటంజేసి సత్వరజస్తమస్తనులయినయుత్తములు విశుద్ధసత్వులయినీతత్వంబు. చింతింతురు భోగాపవర్గలక్షణంబయినఫలంబు పరమేశ్వరుండు పశుగణంబున కిచ్చునపుడునిన్ను మున్నిడికొనియీఁజాలండు శబ్దబ్రహ్మంబుకారణంబు బిందాత్మకంబై నిష్పందత్వంబునకుం బురుషేచ్ఛాప్రయత్నంబున మూలాధారావస్థితపవన సంధుక్షణంబునం జేసి యభివ్యక్తంబై పరావాక్కనంబడు నాద్బ్రహ్మంబీనాభిపర్యంతంబావాయువుచేత నభివ్యజ్యమానంబయినమనంబుతోడంగూడి సామాన్యస్పందప్రకాశరూపిణియుఁ గావ్యబిందుతత్వాత్మికయునీశ్వరాధిదేవతయునునై పశ్యంతీవాక్కనంబడు నాద్బ్రహ్మంబావాయువుచేత హృదయపర్యంతం బభివ్యజ్యమానంబై నిశ్చయాత్మకబుద్ధియుక్తంబై విశేషస్పందరూపయునాదబిందుమయయు హిరణ్యగర్భాధిదేవతయునై మధ్యమవాక్కనంబడు నాద్బ్రహ్మంబాస్యపర్యంతంబావాయువుచేతనకంఠాదిస్థానంబులయం దభివ్యజ్యమానంబై యకారాదిక్షకారాంత వర్ణమాలారూపంబై నిశ్చయాత్మమై శ్రోత్రగ్రహణయోగ్యంబై వైఖరీవాక్కనంబడు నీచతుర్విధసూక్ష్మస్థూల మాతృకాస్వరూపవిట్టి దేవినీకునమస్కారంబు॥ గీ॥ అనినుతించినఁబ్రియమందియబ్ధికన్య। కలశజునిఁజూచియిట్లనుఁ గారవమునఁ। ననఘనీస్తోత్రమునకునాయాత్మమెచ్చె। నీవుగోరినవరమిత్తునెమ్మివినుము॥ వ॥ ఇంకఁ రాఁగల యిరువయితొమ్మిదవద్వాపరంబున నీవు వ్యాసుండవై వారణాశిపురంబున వేదపురాణసంహితా ధర్మశాస్త్రంబు వక్కాణింపంగలవాఁడవు ఇప్పు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

డొక్క_హితంబు సెప్పెద• దుంగభద్రాతీరంబున గిష్కింధాచలోపాంతంబున స్వామిమలయను కాననంబునం గుమారస్వామివసించియున్నవాఁడు నీవచటికరిగి యతనివలనవారణాశిస్థాన మాహాత్మ్యంబువినుమని పలికి లోపాముద్రంగనుంగొని యక్కాంతకు ముద్రికాకటకహారకేయూరాదులగు దివ్యాభరణంబులు ప్రసాదించె నివ్విధంబునంగొల్లాపురలక్ష్మిచేతఁ బ్రసాదంబునడసి దంపతులు చరితార్థులయి సముచితప్రకారంబుననమ్మహాదేవివీడ్కొని స్వామిమలకుం జనువారలై కొన్ని పయనంబులరిగి ముందఱఁగ ఠోకమడ పరిణతి దశావష్టంభంబయి సంరంభసముజ్జృంభమాణ హేరంబదశనకులిశకోటిభిద్యమానహాటకకటకతాంకార ఘట్టితతారాంగణంబై చతుర్ద్వారంబులను జతురంతరచతుష్పథద్వారంబుల షోడశగవాక్షంబుల ద్వాత్రింశన్మకరతోరణంబులఁ జతుష్షష్టినాట్యకూటంబులఁ బంచాశదుత్తర సహస్ర దీర్ఘికలను శతసహస్రకోటిలింగంబులను దశసహస్రకోటిశక్తులనుం గోటితీర్థంబులనుం గలిగివరాహకుండ మల్లికారకుండ క్షీరకుండాది కుండంబుల చేతనుం గదళీవనబదరీవనగౌరీవన బిల్వవనాది వనంబుల చేతను హాటకేశ్వర గుప్తమాహేశ్వరవాదిమండల నివృత్త్యాదులయిన దివ్యస్థానంబుల చేతను వనసిద్ధి రసాయనసిద్ధి మూలికాసిద్ధి పాదుకాసిద్ధ్యాదులగు సిద్ధక్షేత్రంబుల చేతనుశోభితంబై దివ్యామృతనిర్మల శ్రీస్వయంభూజ్యోతిర్లింగమూర్తి యగు మల్లికార్జున మహాదేవునకు నిజవాసంబై యభిరామంబగు శ్రీశైలంబు చేరవచ్చె నయ్యవసరంబున॥

మ॥ పరిరంభంబొనరించెఁ గుంభభవునిం బాతాళగంగాంబుని। ర్ఘరకల్లోలఘటాచ్ఛదవ్యతికరప్రాలేయముల్ హాటకే । శ్వరజూటీకృతమాలకేసరరజస్సౌరభ్యసంపన్నముల్। గిరివక్త్రాభరణాహిపీతపరిముక్తంబుల్వనీవాయువుల్॥ శా॥ ఆమిత్రావరుణాంశసంభవుని వింధ్యాటోప విధ్వంసిలో। పాముద్రాసహితుంగనుంగొనిరి యుత్పన్నప్రమోదంబునన్। వ్యామగ్రావ్యాపమోహధరల్ కుటిలనీలాగ్రాలకల్ తథ్యమిథ్యామధ్యస్థితమధ్యలాటవికసేనాధీశసీమంతినుల్॥ సీ॥ వాతాపిదమనుండు పాతాళగంగయం దఘమర్షణస్నానమాచరించె। హాటకేశ్వరదేవు నారగ్వధంబుల నర్చించె వింధ్యదర్పాపహారి। గగనర్షివృషభుండు కంఠీరవాసను వైకుంఠబిలమధ్య వాసుఁగొలిచె। నేకాంతరామేశు నిందుశేఖరునిదర్శించె నీవారముష్టింపచుండు । గూర్మిరంభోరువును దాను గుంభభవుఁడు। కుంభినీధరదుహితృవక్షోజశాత। కుంభకుంభద్వయీపరిరంభణార్తు। శంభు శ్రీమల్లికార్జునిసంభజించె॥ మహాస్రగ్ధర॥ యమిహృల్లేఖాదిమంత్రాభ్యసన నిరతుఁడై యోగమోక్షప్రకార। క్ర

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సమయుక్తిఁ గంధపుష్పాక్షతదళములఁ శ్రీకంఠునర్ధాంగలక్ష్మి మ్రొక్కె। భ్రమరాంబా
దేవినంతర్భ్రమర ఫలభర ప్రహ్వ చూతద్రుపుణ్య। శమవాటీ హేమసింహాస
నవిలస దధిష్ఠానసర్చించె నిర్ఘ॥ గీ॥ చెలువయునుఁ దానునారీతి బిలపహ్వాస।
మార్గ శాఖోపశాఖలమౌనివరుఁడు। విధుకిరీటులఁ బూజించె వెదకి వెదకి।
యమృతమయలింగమూర్తులనధిక భక్తి॥ వ॥ వెండియునయ్యుల్వలమథనుం
డు యథావిధి మద్యాకకుండంబునం గ్రుంకి పంచాక్షరీమంత్రసిద్ధుండు పంచ
ధారాపల్లధారలసు నిర్ఝరప్రవాహంబులం గృతావగాహనుండయ్యెఁ బా
టలజటాకిరీటుండు హాటకకూటశిఖరశృంగశృంగాటకా ఖేటంబులఁ గోటిలిం
గంబులం భజించె లోపాముద్రాధిపతియద్రికటకభద్రాసనంబున సమున్ని
ద్రప్రతాపముద్రావిధృతాతుద్రోపద్రవుఁడగు నుద్యానవీరభద్రు శ్రీద్రవహ
రిద్రాక్షతంబుల భద్రదారుద్రుపారి భద్రద్రుమప్రసూరకంబులనారాధించె బ్ర
హ్మర్షి బ్రహ్మపాదారవిందద్వంద్వంబు హరిచందనచర్చామచర్చికలనర్చిం
చే సిద్ధతాపసమూర్ధాభిషిక్తుండు ఘంటాసిద్ధేశ్వరునివలన మంత్రసిద్ధి నడసె
మహాభాగుండు భోగవతీతీరంబున భోగేశ్వరు భోగాపవర్గప్రదు భుజంగభూ
షణు భజించె నీవారముష్టింపచుండిష్టకామేశ్వరునకుంబటిష్ఠనిష్ఠావిశేషంబులం
దుష్టిఁ గావించి భువనగుప్తమాతృకలఁ దలంచె నహుషమథనుండుముషితస
కలకలుషంబగు కదళీవన విషమభువినిగమభషక పరిషదనుగత వృషభ గమ
నుంగపటశబరనటు నచలదుహితృపరివృఢు నశరమతింగొలిచె ననంతరంబ
యొక్కవివిక్తప్రదేశంబున సుఖాసీనుండై॥ గీ॥ అర్థిఁ గుంభోద్భవుండిట్టుల
నియెసతికిఁ। బద్మలోచన చూడు శ్రీపర్వతమిది। పాయకిందుండుఁ బార్వతీ
ప్రాణవిభుఁడు। మల్లికార్జునదేవుండు మదనవైరి॥ గీ॥ ధవళలోచన శ్రీపర్వతం
బుమహిమఁ। బ్రస్తుతింపంగశక్యమే బ్రహ్మకైన। గండశిలలెల్లశంభు లింగం
బులిందు। సిద్ధమునులిందుఁ జరియించు చెంచులెల్ల॥ క॥ చాకున్న నీదుముక్తు
ల। శ్రీకాశీక్షేత్రమెవ్వరికి నేనిక్కం। బీకుధరమిచ్చుశిఖరా। లోకనమాత్ర
మునముక్తులుల్లసిలంగా॥ వ॥ అనియెనప్పుడులోపాముద్ర ముద్రికామణిమ
యూఖరేఖలునఖశిఖరంబులం జిగురొత్తవిద్రుమప్రవాళంబుల యుల్లాసంబు
నుల్లసంబాడు పాణిపల్లవంబులు మోడ్చి ఫాలభాగంబునంగీలించి వినయవిన
మితోత్తమాంగయైయున్నం గనుంగొని సస్నేహంబును సబహుమానంబు
నుసానురాగంబును సాభిప్రాయంబును సవిభ్రమంబును సోపాలంభంబునుం
గాఁ గుంభసంభవుండు మహాదేవికిట్లనియె॥ సీ॥ హృదయంబులో సంశయించి
నిగూఢార్థమిదమిద్ధమనినిశ్చయింపలేక। యదితేఁట తెల్లఁగా నడుగంగఁద

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లంచి లజ్జాసాధ్వసంబులు సందడింప । నవనమ్రముఖపద్మ వయ్యున్న దానవు ప్రాగల్భ్యసరణి యేర్పడునొయుంచు। మాటాడ నేరనిమాడ్కి నంగవునీవు సకలకాలంబునో సరసిజాక్షి। కాంతయే కాంత వేళలు గాంతు నెదుర। నగుచుం డెగడుచునుండుట తగవుసూవె। వలనిసిగ్గున వెఱవునం గలసిపెరసి। యుండవంటకుమాబోటులోర్వంగలరె॥ వ॥ అనినవిని లోపాముద్ర మౌనముద్ర దిగనాడి మునీంద్రునకిట్లనియె॥ సీ॥ చతురశీత్యాయామ సంపన్నమై యోజనోచ్ఛ్రేద వైభవాభ్యుదయమయ్యు। ముప్పది యోజనంబుల వెడల్పును గల్గిసార్ధత్రికోటితీర్థాన్వితమయి। సమధికాష్టాశీతి సాహస్రిసంయమి జనసమాకులమయ్యుసప్తకోటి। మంత్రాశ్రియంబయ్యు ననుమహనీయమహిమమై తనరారునీపర్వతంబునందు। శిఖరమీక్షించునంతన చేరునట్టి। ముక్తిజనులకు జీవనములుదొలంగం। జచ్చినప్పుడుగాని మోక్షంబులేని। కాశికరుగంగనేటికిగాత్మజాలి॥ వ॥ మఱికొందఱు కేవలవిజ్ఞానంబు ప్రశంసింతురు కొందఱువిజ్ఞానసముచితంబైన కర్మంబు సేవింతురు కొందఱు దానంబులు గొనియాడుదురు కొందఱు వ్రతంబులు సెప్పుదురు కొందఱు యజ్ఞంబులు మెత్తురు కొందఱుతపంబులుగోరుదురు కొందఱుబ్రహ్మచర్యం బభినందింతురు కొందఱుగార్హస్థ్యంబుంబ్రస్తుతింతురు కొందఱువానప్రస్థాశ్రమంబు మన్నింతురు కొందఱు సన్యాసంబుప్రసంగింతురుకొందఱు తీర్థసేవ యావిష్కరింతురు కొందఱు స్వాధ్యాయంబునధికరింతురు కొందఱు కాశీశ్రీపర్వతాది శివస్థానంబులభ్యర్థింతు రేనియు ముక్తిసాధనంబులయందులోన సులభంబగు ముక్తిసాధనంబెయ్యది విననలతు నానతిమ్ము సంశయబీజభూతంబులయిన యావిప్రతిపత్తి వచనసహస్రంబులు వినంగనాడెందంబు డోలాందోళనం బందుచుండు॥ క॥ అనియడిగినం గలశీసుతుం। డనుమోదరసార్ద్రహృదయుండై దేవికినిట్లు నునడుగవలయునర్థము। వనజాననయడిగితు ముక్తివైభవమలర॥ శా॥ శ్రీశైలాదులుముక్తికారణములై చెప్పంబడుందీర్థముల్। ప్రాశస్త్యంబునునన్నితీర్థములకప్రత్యూహమైవర్ధిలుం। గాశీప్రాప్తికరంబులైనకతనం గైవల్యలక్ష్మీదముల్। గాశీక్షేత్రముగైకొనుందరుణిసాక్షాన్ముక్తిహేతుత్వముం॥ వ॥ ప్రయాగనైమిశంబు కురుక్షేత్రంబు గంగాద్వారంబవంతిక యయోధ్య మథురద్వారకసరస్వతీసహ్యంబుగంగాసాగరసంగమంబు కాంచిత్ర్యంబకంబు సప్తగోదావరంబుగాలంజరంబుప్రభాసంబుబదరికాశ్రమంబుమహాలయంబోంకారంబుపురుషోత్తమంబు గోకర్ణంబుభృగుతీర్థంబుభృగుతుంగంబు పుష్కరంబు శ్రీపర్వతంబునా నివి మోక్షకారణంబులైన మహాతీర్థంబులు॥ సీ॥ శంభు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రసాదంబుసమకూఱకుండినఁ దీర్థయాత్రకుసమ్మతింపఁడాత్మ । దీర్ఘంబులా
డంగఁదివుటలేకుండినఁ బ్రతిబంధదురితంబువాసిపోదు । ప్రతిబంధదురితంబు
వాసిపోకుండినఁ గాశికేగెడునట్టికడఁక లేదు। శ్రీకాశికాపురక్షేత్రవాసము లేక
విజ్ఞానవాసనవిస్తరిలదు। జ్ఞానమునగాని మోక్షంబుసంభవింప । దతివజ్ఞానం
బనఁగ వేదాంతవాక్య। సంభవంబైనయదియ యజ్ఞానమందు । రితరమజ్ఞాన
మీసూక్ష్మమెఱిఁగికొనుము॥ క॥ ధారాతీర్థంబనఁగఁ । దారాధిపవదనఖ
డ్గధారాంచలమ। ద్ధారాంచలమునఁ ద్రవ్విన। వీరాగ్రేసరుఁడు ముక్తివిభవ
ముఁగాంచుఁ॥ గీ॥ తీర్థములుమానసములు ముక్తిప్రదములు। తరుణియివిమే
లు బాహ్యతీర్థములకంటె। మానవుండివియేమటి మధురవాణి। బాహ్య
తీర్థంబులాడ నిష్ఫలముసూవె ॥ సీ॥ తీర్థంబుసత్య మింద్రియనిగ్రహము
తీర్థమనసూయతీర్థంబువనరుహాక్షి। తీర్థంబుదానంబుతీర్థంబుసంతో
ష మనుకంపతీర్థంబుకనకగౌరి। బ్రహ్మచర్యంబుతీర్థంబుతీర్థము ధృతియు
మముతీర్థమువిద్రుమాధరోష్ఠి । సమతతీర్థంబువిజ్ఞానంబుతీర్థంబు పుణ్యాం
బుతీర్థంబుపువ్వుబోఁడి। తీర్థములుమానసంబులు దేహశుద్ధి । యతిశయి
ల్లంగ నివియాడకాడినట్టి। పంచజనులకుఁ గలహంసపక్షిగమన । బాహ్య
తీర్థావలులు తీర్థఫలమునీవు॥ చ॥ బిసరుహపత్త్రలోచన కృపీటములందుము
నింగియాడవే। మొసళ్లులుమీలుకర్కటకము ల్గమఠంబులువానికబ్బునే।య
సదృశమైనతీర్థఫల మట్టివిధంబుసుమీతలంపుమా। వసమగుతీర్థమాడని
జనంబులకుం బహుబాహ్యతీర్థముల్॥ గీ॥సుదతియేటికి నంతర్వ్యశుద్ధిలేని। బా
హ్యసంశుద్ధి బహుతీర్థపరిచయమున। వేయిగడవలజలముల వెలిఁగడిగిన।
గలుగునేశుద్ధి వారుణీకలశమునకు॥ గీ॥ రాగదోషమలాపహార క్షమంబు ।
మానసంబైనతీర్థంబు మందగమన। యవనిఁబంకరజో వ్యపాయక్షయంబు।
బాహ్యతీర్థంబు మేచకోత్పలదళాక్షి ॥ సీ॥ దర్శించినపుడచిత్తమునిర్మలం
ధనం బగుఁబ్రసాదగుణంబునందునేని।గలుషంబుగానిదుర్గంధంబుబొరయని
సలిలంబునెరవుగాఁగలుగునేని।పావనక్షేత్రపుణ్యావనీధర తపోవనసన్నికర్షం
బుదనరునేని। సంశితవ్రతులైనసంయమిశ్రేష్ఠుల యధికపరిగ్రహంబబ్బునేని।
దీర్థమదిదక్కఁగలయది తీర్థమగునె। ధవళలోచన సలిలమాత్రమునఁ జే
సి । ముదితదేహమునందంగ మొలకుఁబోలె। దారతమ్యంబుగలదు తీర్థ
ములకవని। వ॥ సారంగనయన తీర్థాంగంబులం బ్రతిగ్రహం బసహంకారంబ
కోపసత్వం బనాలస్యంబు సూనృతంబు సమాధానంబు శ్రద్ధధానత్వంబు హే
తుష్టనిక్షేత్రోపవాసంబు పితృతర్పణంబు బ్రాహ్మణభోజనంబు పితృశ్రాద్ధంబు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పిండప్రదానంబు శిరోముండనంబు మొదలుగాఁగల యవి సాంగోపాం
గంబులయిఫలంబులీఁజాలు మఱి తీర్థతారతమ్యంబువివరించెద॥ సీ॥ చెలు
వశ్రీగిరియందుశిఖరేశ్వరంబను శిఖరంబుఁజూచినఁజేరుముక్తి। కాంతశ్రీశైలం
బుకంటెవేగంబునఁ గేదారమీఁజాలుఁ గేవలత్వ। మంతకంటెను వేగమరవింద
లోచన యమృతమీనోపుఁబ్రయాగతీర్థ। మాప్రయాగముకంటె నతివేగ
మునఁజేయు నపవర్గమిలిమహాశ్మశాన। మతివయానందకానన ప్రాప్తికరము।
లఖలతీర్థంబులును సందియంబులేదు। కాశికాతీర్థమాడక కడియరాదు।
లక్షతీర్థంబులాడిన మోక్షలక్ష్మి॥ వ॥ ఈయర్థంబు దేటపడ నొక్క
యితిహాసంబు సెప్పెదవినుము మధురయనుపట్టణంబున శివశర్మయనువిప్రో
త్తముండుగలండతండు వేదంబులునదివి తదర్థంబులెఱింగి ధర్మశాస్త్రంబు
లుపఠించి పురాణంబులధిగమించి యంగంబులభ్యసించి తర్కంబులాలోడిం
చి మీమాంసాద్వయంబాలోకించి ధనుర్వేదంబవగాహించి యాయుర్వే
దంబువిచారించి నాట్యవేదంబుగ్రహించి యర్థశాస్త్రంబులుపాటించి
మంత్రశాస్త్రంబులుదెలిసి భాషలుగఱచి లిపులునేర్చి యర్థంబులుపార్జిం
చి ధర్మంబులుచేపట్టి భాగ్యంబులనుభవించి పుత్రులనుత్పాదించి వారిక
ర్థంబువిభజించియిచ్చి యౌవనంబుపోకకు ముదిమిరాకకుశోకించి వ్యాకు
లుండయి నిజాంతర్గతంబున॥ శా॥ నానాశాస్త్రములభ్యసింపను ననంతద్రవ్య
మార్జింపను। దానంబుంబడయంగఁబుత్రులకు నర్థంబుల్విభాగించియీఁ।
బౌనఃపున్యమునన్ సుఖంబనుభవింపంబోయెఁగాలంబు గా। రీనాథున్భజ
యింపనేరనయితిన్ శ్రీకాశికావల్లభున్॥ సీ॥ కొలువంగలేనైతిఁగోపాలకృష్ణు
నినర్చింపలేనైతిహస్తినదను। మ్రొక్కంగలేనైతిమునిజనశ్రేణికి సేవింపలే
నైతిఁజిత్రభాను। యజియింపలేనైతినమరసంఘాతంబుఁ బూజింపలేనైతిభూ
దివిజులఁ। గట్టింపలేనైతిఁగమలకాసారంబు నిలుపంగలేనైతిఁ దులసివనము।
పేరటాండ్రనర్చింపఁగనేరనైతి। సలిలసత్రంబు సాగింపఁజాలనైతి। నాజ్యతిల
హోమవిధులు మంత్రాన్వితముగ। హుతవహునియందుఁ జేయంగనోవ
నైతి॥ గీ॥ పురుషసూక్తము శ్రీసూక్తమునుజపింపఁ। బావమానిజపింపఁదత్ప
రతమీఱ। నర్థిశతరుద్రియంబు పంచాక్షరంబు। ప్రణవమంత్రంబు జపియింపఁ
బతిదినంబు॥ క॥ ఈహర్మ్యము లీతురగము। లీహేమములీభుజిష్య లీధాన్య
ములీ। దేహమునాతోవచ్చునె। యూహింపఁగఁ బుణ్యకర్మ మొక్కటిద
క్కన్॥ సీ॥ పొడిదగ్గుకంఠంబుపొరివుచ్చకయమున్న తలపులకంపంబుఁబొంద
కయమున్న। బొమలుకన్నుల్లమీఁదఁ బొదివివ్రాలకమున్న వారనేత్రములు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కన్నుచీఁకకమున్న। పలితపుటంబులశక్తిసురిఁగిపోవకమున్న వళులాననమునఁ
బర్వకయమున్న। హృదయంబులోజాగపదనుదప్పకమున్న గాత్రంబుశిథిలం
బుగాకమున్న। పండ్లువేఁటువాసి కదలుచూపకయమున్న । కాకికడకంటిపైఁ
జూపురాకమున్న। కాలుచెయ్యాడుతఱి యుండకెదలనలయుఁ। దీర్ఘసేవకుఁ
బ్రాణమస్థిరముగాన ॥ వ॥ అని తీర్థయాత్రాపరుండై యిల్లువెడలి రెండు
మూఁడుపయనంబులకొలఁది తెరవున నొకవటవృక్షంబుక్రిందఁ బరిశ్రమాప
నోదార్థంబువిశ్రమించి యంతరంగంబున నిట్లనివితర్కించె॥ మ॥ కరికర్ణాం
తవిలోలమాయువు శరత్కాదంబినీచంచలా । తరళంబాత్మపయస్తరంగచ
లము లారుణ్యము తీర్థముల్ । పరిపాటింజతురంతధాత్రిఁ జరియింపన్వచ్చు
నే యైననేఁ। బురముల్నాలుగుమూఁడు ముక్తిజనకంబుల్మున్నువీక్షించెదన్॥
గీ॥ ఉజ్జయినికాశిమాయ యయోధ్యకాంచి । మధురద్వారకయనెడు నాఘ
ములుగలిగి। పట్టణములేడు కీర్తిసంపదవహించు । మహితకైవల్యలక్ష్మికి
మందిరములు॥ వ॥ అనినిశ్చయించి॥ సీ॥ సాకేతమునకేగి సరయూతరంగిణి
నభిషేకమొనరించి యధికభక్తి । నల్పుదెల్పునునైననదులకూటముప్రయా
గాఖ్యంబునందు దేహంబుఁదోఁచి। గంగలో మణికర్ణికా తీర్థమునయందు
సంకల్పపూర్వంబుగ్రుంకువెట్టి। కైవల్యకల్యాణఘంటాపథంబైన యానంద
విపినంబునాశ్రయించి। తీర్థదైవతకోటిఁ బ్రార్థించిపలికి। యఖిలమునునాచ
రించి తీర్థాంగకములఁ। తీర్థములయందు శ్రీమహాదేవుఁగొలిచె। బా
వనాచారనిరతుండు బ్రాహ్మణుండు॥ సీ॥ బ్రహ్మలోకోన్నత ప్రాసాదనిశ్రేణి
యాజవంజవభీతి కభయపాణి। కలుషకంఠచ్ఛేదకాలాయసకృపాణి కైవల్య
నవమౌక్తికమునకాణి। ధీరావనీసమధిష్ఠితాంతర్వాణి చతురుత్సవగంధసార
సరణి। చేతఃప్రసాదలక్ష్మీవిహారక్షోణి కల్పాంతకాలంబుగలపురాణి। పరమ
కల్యాణియూపగాంభత్రివేణి। రాజశేఖావతంసు గారాపురాణి। సమధిక
ప్రీతి దేవియా సత్యవాణి। సేవలత్వశుభశ్రేణి గ్రేణివట్టె॥ గీ॥ అఖిలతీర్థంబు
లనునాడి యవనిసురుఁడు। గోర్కిమైఁబుణ్యాలతుమ్మలఁ గొల్లవెట్టె। నటువిశే
షించి గంగాప్రయాగతీర్థ। మధికతాత్పర్యనిష్ఠతో నాడఁదొడఁగె॥ సీ॥ వై
కుంఠమునసుండివచ్చిపై కుంతుండు దేవిసహాయుఁడై తీర్థమాడు। గోలోక
మునసుండిగోమాతృకలువచ్చి తీర్థమాడుదురంతిస్థిరమనీషఁ। గాశికాపురి
నుండికాలకంఠుఁడువచ్చి దినసంబుదివసంబుదీర్థమాడు।వరుసదిక్కులనుండి
వచ్చిదిక్పాలురు త్రిదశేశ్వరాద్యుల్లాడుదురుతీర్థ। మమరగంధర్వసిద్ధవిద్యా
ధరర్షి । గరుడకిన్నరయక్షరాక్షసపిశాచ। భూతమ్ములుదీర్థమాడు వేఁ

Jangamawadi Math, Varanasi
CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బోకచివురః। బూషనుకరస్థుఁడైనయప్పుడు ప్రయాగ॥ * * * *

వ॥ అని ప్రజాపతిక్షేత్రంబు యాగంబులకంటెను బ్రకృష్టంబగుటం జేసి దానికిఁ బ్రయాగసమాహ్వాయంబన్వర్థంబై యుండు మార్తాండుండు మకరరాశిస్థుండయియుండ మాఘమాసంబున మఘవమణిశిలాశకలంబుల వినర విస్ఫుమకిరణసందోహసందేహదానదీక్షా ధురంధరంబులగు కాళింది సింధుకబంధంబులతోఁ సంధించి కర్పూరగంధసారతారహారనిర్ఝరాహారనీహార క్షీరధారాశ్రేణీపాణింధమంబైన సౌరసైంధవ ధవళవారిప్రవాహంబు ప్రవహింప సితాసితచ్ఛాయాచ్ఛటాగుళుచ్ఛ వ్యతికరంబునం జేసి మోక్షలక్ష్మీ కటాక్షవీక్షణాంబునుంబోని యమ్మహాతీర్థరాజంబునం గ్రుంకి బ్రాహ్మణుండుగృతార్థుండయ్యె వెండియు॥ గీ॥ కాశికేతెంచు మఱిప్రయాగమున కేగుఁ। గాశికేతెంచు మఱిప్రయాగమున కేగు। మునుఁగు మణికర్ణికాతీర్థమునను మఱియు। మునుఁగు మణికర్ణికాతీర్థమునను మఱియు॥ శా॥ కింపుర్వాణ పురందరాదిక మహాగీర్వాణకోటీకిరీటాంకస్థాపితనూత్నరత్నరుచి ధారాశ్లేషకిమ్మీరవ। త్వంకేజుంమహరుండుజంతువులకుం బ్రాణాంతకాలంబునం। దోంకారాక్షరమంత్రరాజము చెవిఁ యోజించుఁగాశీస్థలిఁ॥ గీ॥ కర్ణికాంతము నేరియేకతమశివుఁడు। మునుపు మోక్షచింతామణి జనునకిచ్చుఁ। గానమణి కర్ణికా సమాఖ్యతవహించె। నమ్మహాతీర్థ మమరగంగాంతరమున॥ క॥ ఉద్భిజ్జములు జరాయు। పోద్భూతములండజాతములు స్వేదజముల్। తద్భూమండలిఁజచ్చిమ। హాద్భుతముగఁబుట్టు హాలహలకంధరులై॥ గీ॥ ఎడమప్రక్కయి కాశిలోనీల్గునట్టి। మశకశిశువున కోంకారమంత్రరాజ। మభవుఁడుపదేశమొనరింప నమరకోటి। సిగ్గువడుచుండుఁ దమన్యధాజీవములకు॥ చ॥ కటకటకాశికాపురి నొకానొకనిద్దురఁగన్న మోడ్చియు। పుటఁగనువిచ్చునప్పు నుడి భాగముఁగన్గొని చోద్యమందుఁదాపటిదెసఁజూచియచ్చెరువు పాటువహించుమనస్సరోజసం। పుటమువనాఁడులాగు మగపోఁడిమియుంగలజంతుసంతతుల్॥ మ॥ గృహమేధిప్రవరుండువిప్రుఁ డమృతక్షేత్రంబువారాణశిఁ। దుర్హీణక్షేత్రమువాసిపోవఁదలఁచెఁ దూరంబుగా వెండియుఁ। మహిఁగై వల్యతఁదీర్థము ల్గలిమిసంభావించి శాస్త్రజ్ఞతఁ। బహుధావిప్రతిపత్తికవిషయముల్ పాడైనశాస్త్రార్థముల్॥ సీ॥ ఆనందవిపినపుణ్యానుభావాధిక్య మెఱుఁగఁడాతానేమియెల్లదియును। తెలియఁడాతానేమి దేవలోకారోహ నిశ్రేణియగుగంగనిత్యమహిమ। మణికర్ణికాతీర్థ మాహాత్మ్యవిభవంబుఁ జూడఁడాతానేమిసూక్ష్మదృష్టి। సరయుఁడాతానేమియామ్నాయములఁ బురాణేతి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

హాసములవిశేషగరిమ। నకటనానాప్రమాణాంతరానువృత్తి। నుదకము
న్నతభూమిపైనుండలేక। పల్లమునకొడిగిల్లినపగిదినతఁడు। కదలెఁదీర్ఘాంత
రమునకుఁగాశినుండి॥ వ॥ కదలికతిపయప్రయాణంబుల॥ సీ॥ ఏవీటిశృంగారి
మెలదోఁటలోనుండుఁగదలకెప్పుడునీలకంధరుండు। ప్రతియుగంబుననునేప
ట్టణంబునకునుదివ్యాభిధానంబుదిరుగుచుండుఁ। జేనంటఁజేనంటశివలింగము
లుగోటిసంఖ్యనేపురమునఁజాలనొప్పు। గల్పాంతవేళనేకటకంబుమునుఁగదు
నింగితోరాయుమున్నిటివెల్లి। నట్టిమహిమలయుజ్జనికరుగుదెంచి। కాళిదర్శిం
చిశ్రీమహాకాళుఁగొలిచి। యుండెశివశర్మహారరాజయోగపరత। నిఖిలముక్తి
లకచోటునెలవుగాన॥ గీ॥ హాటకేశ్వరుఁడుమహాకాళనాథుఁడు। దారకేశ్వ
రుండుదలిరుబోఁడి। యుదకలింగములయియున్నారుపాతాళ। మర్త్యనాకభు
వనమండలముల॥ ఉ॥ కందవుగాజుపాఱవువికారమునొందవుపూతిగంధముం।
జెందవువాఁడవప్పురము సీమలనెల్లెడవామకర్ణముల్। క్రిందుగదీర్ఘనిద్ర
లధరిత్రిశయించినజంతుదేహముల్। సుందరియిట్టిచోద్యములుసూడముతక్క
నతీర్థభూముల॥ క॥ లీలమహాకాళమహా। కాళమహాకాళయనుచుఁగడు
భక్తిమహా। కాళస్థానాధీశ్వరుఁ। గాళగళుఁ సంస్మరింపఁ గాంతురెధన్యుల్॥
గీ॥ భవుమహాకాళుసేవించిబ్రాహ్మణుండు। గదలెఁగాంచికిసకాంచికాపు
రమునఁ। గలికివేడుకకత్తెశ్రీకామకోటి। గవయునేకామ్రనాథునిఁగరిగిరీశు॥
ఉ॥ కంచికిఁబోయిబ్రాహ్మణుఁడుగాంచెమదాపళభూమిభృచ్ఛిరః। కాంచన
కంధరానిలయుఁగైటభమర్దనుఁగామకోటిద। ర్శించెభజించెబాలశశిశేఖరు
నేకరసాలనాయకు। న్గాంచెనతండనేకజననంబులఁబుట్టినపాతకౌఘముల్॥
సీ॥ ముడువంగనేర్తురుమూలదాఁపటికిరాఁ జికురబంధములీఁగఁ జీరువారఁ।
బొన్నపువ్వులఁబోలుపొక్కిళ్ళుబయలుగాఁ గట్టనేర్తురుచీరకటిభరమునఁ।
దొడువంగనేర్తురునిడువేలుఁజెవులందు నవతంసకంబుగానల్లిపువ్వు। పచరిం
పనేర్తురుపదియాఱువన్నియ పసిఁడిపాదములిలఁబట్టువెంపఁ। బయ్యెదయు
సిగ్గుఁబాలిండ్లఁబ్రాకసీక। తఱుచుపూయుదురొడలగంధంపుఁబసవు। బందిక
త్తెలుసురతప్రపంచవేళఁ। గంచియఱవతలసమాస్త్రఖడ్గలతలు ॥ గీ॥ కంచి
యందురుగొందఱుకాంచిపేరు। కమ్రకురువిందరత్నసుకాంతిదంతి। యప్పు
రంబుననేఁడునాళ్ళధివసించి। బ్రాహ్మణుఁడుసర్వదేవతాప్రతతిఁగొలిచె॥ వ॥ అం
దుండిప్రభాసక్షేత్రంబుమీఁదుగాఁజని॥ క॥ ద్వారవతీనగరంబునఁ। గోరికశివ
శర్మయుండికొన్నిదినంబుల్। నారాయణపుణ్యకథా। పారాయణుఁడయ్యెఁబర
మభాగవతులతోఁ॥ గీ॥ ధవళలోచనయొక్క చోద్యంబువినుము। ద్వార

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వతియందుఁజచ్చినవారియొడలి। యస్థిశకలంబులందంతరాంతరములఁ। దన
రుశ్రీపాంచజన్యసుదర్శనములు॥ ఉ॥ కాంచనకేతకీకుసుమగర్భదళోదరసోదర
ప్రభా। భ్యంచితమైపటీరఘుసృణాగురుసౌరభలక్ష్మిన్మెత్తోఁబినా। మించుచుఁగ
ప్పునై పరిమళించునసముజ్జ్వలగోపిచందనం। బించుక వేడ్కఁ దోడఁధరియింతు
రుభాగవతోత్తములు ద్వారకన్॥ సీ॥ రమణీధరియింత్రునూర్ధ్వపుండ్రములు నెఱయ।
ఫాలతలమునసర్వోటిభాగవతులు। కఠినపాపపరంపరకంఠనాళ। ఖండనప్రక్రి
యాక్రూరఖడ్గలతలు॥ సీ॥ కమనీయగోపికాగంధసారంబున నూర్ధ్వపుండ్ర
ములు బాగొప్పఁదీర్చి। వక్షస్స్థలంబులవనజాక్షమాలికాచారునైపథ్యంబుసం
తరించి। దక్షిణశ్రవణరంధ్రములఁగోమలకృష్ణతులసీప్రవాళంబులలవరించి। న
లినలోచనదివ్యనామసంకీర్తనాభంగికిజిహ్వాలుపాలు పెట్టి। ద్వారవతియందు
ముక్తికాంతావిహార। మంటపమునందునుంద్రునిర్మలవివేక। నిరభిసంధికృపా
గుణనిర్విరోధ। పరమభాగ్యాన్వితులుమహాభాగవతులు॥ గీ॥ ప్రతియుగంబున
ద్వారకాపట్టణంబు। ముంచిరత్నంబులెల్లసుమ్ముచ్చిలించి। కొంచెఁబోయెడు
కతెమునఁగువలయాక్షి। యబ్ధికొడఁగూడెరత్నాకరాహ్వయంబు॥ సీ॥ కట్టు
రింగులవారఁగటిభాగమునయందుఁబసిఁడికమ్ములపచ్చపట్టుచేల। వక్షస్స్థలం
బునవనమాలధరియించుఁగౌస్తుభగ్రైవేయకమునఁగూర్చి। సేసకొప్పునఁజు
ట్టైశిఖిపింఛరింఛోళి మక్కళించినజిల్గుమఱుఁగుపాగ। గొజ్జంగిపూనీరుగులికి
మేదించినకమ్మకస్తూరిమేనఁగలయనలఁదు। ద్వారకాపట్టణముపొలిమేరసీమఁ।
గాలవశమునఁబీల్గితక్షణమునందుఁ। గైటభారాతిసారూప్యగరిమఁగన్న। కీటప
క్షిసరీసృపక్రిమికులంబు॥ ఉ॥ ఆపృథివీసుపర్వుఁడుప్రియంబునద్వారకయందుఁ
దీర్థసే। వాపరతంత్రుఁడై యయిదువాసరములువసియించిపోయెనా। యా
పురికమ్మహానగరమంబుజపత్రవిశాలనేత్రదు। ష్ప్రాపముపూర్వజన్మమునఁ
బాపముసేసినమర్త్యకోటికిన్॥ వ॥ ఆనగరంబునుగొందఱు హరిద్వారంబం
డ్రుకొందఱు మోక్షద్వారంబండ్రు కొందఱుగంగాద్వారంబండ్రెవ్వండైననిర్గ
మించికదాభాగీరథీభువనపావనిభవజటాజూటాటవీ వాటికాకుటజకోరకంబు
ముగ్నీటు బెక్కుముఖంబులంగలసినట్టిమాయాపురంబునందు॥ సీ॥ తీర్థోప
వాసంబుదీర్చిజాగరముండి తెల్లవాఱఁగ నేటఁదీర్థమాడి। పితృతర్పణముఁజే
సిపిండప్రదానంబుయుపసక్తుచరువుననాచరించి। యగ్నికార్యముదీర్చిహరుని
పభ్యర్చించిములు మోదుగాకులఁబులియగుట్టి। రాగిలోహండైనన్బ్రాయిలే
కుండఁగిపండిదింపనిపుఱుపుటకంబు। కుడువఁగూర్చుండివడ్డించు కొనఁదలంచు।
పంతలోనఖీరస్తోదనూవహిల్లె। మేనుగలుతాల్పెఁజలివచ్చె మెడలునొచ్చె। వేఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కిదలచూపె దాహమావిర్భవించె॥ వ॥ అంతశివశర్మనిజాంతర్గతంబున॥ గీ॥ బ
తుకుమీఁది యాసపాయంగఁ బెట్టితేఁ। జిచ్చువంటి వేఁకి వచ్చెనపుడు। జలధినట్ట
నడుమ సాంయాత్రికుఁడుగలం। బవిసినపుఁడు ధనమునాశవోలె॥ సీ॥ ప్రలివాస
రము గృహారామసస్య క్షేత్ర పశువీక్షణము సేయఁ బ్రాపుఁ డెవ్వఁ। డిటమీఁద
నేభంగి నిందుబింబాననవిఫలసంసారంబు వెడలఁద్రోయుఁ। దనయులింకేభంగి
ధనవిభాగములకై పోరితంబులు లేక పొసఁగియుందు। రఖిలపురాణేతిహాసశా
స్త్రాగమగ్రంథసంరక్ష యెక్కడిదిఁ యింక। నకటమిన్నులువడ్డచోసనదపోలె। ది
క్కుమాలిన ప్రేతనై తిరవలసె। శిరసుపై మృత్యువాడెడు జేనఁడంత। చావుని
క్కంబు బ్రతుకుటసంశయంబు॥ శా॥ సంతాపంబునఁ బొంద నేమిటికినీ సంసార
యాత్రావృథా। చింతాభారము పూనిజార్తిఁ దహనార్చిద్దాహముల్వాసలవే।
చింతింతున్మది విశ్వనాయకు శివున్ శ్రీకాశికాధీశ్వరున్। జింతింతున్ సరసీరుహా
క్షునిహరిన్ శ్రీద్వారకావల్లభున్॥ గీ॥ ఏల చింతింప నిహమున నెల్లసుఖము
ననుభవించితి మధురామహాపురమునఁ। బరమునందు విముక్తిసంపదయుఁ గలి
గె। నేడు పురములఁ దీర్థంబులాడఁగనుట॥ వ॥ అనివితర్కించుచుండ॥ శా॥
పాటిల్లెన్ ధరణీసురోత్తమునకప్పాటన్ విదాహజ్వరో। ద్ఘాటోపంబున నత్యుప
ద్రవమమైనా పాదమస్తంబుగాఁ। గోటీవృశ్చికకీటపుచ్ఛలతికాకోటీశిఖాకం
టక। త్రోటీకుట్టనసంప్రభూతవిషమానుశ్వారదాహాద్ధతిన్॥ క॥ తన్నె
ఱుఁగ కెదిరి నెఱుఁగక। కన్నులు దెఱవంగ నెఱుఁగక వసుంధరపైఁ। గొన్నది
నంబులు బ్రాహ్మణుఁ। డున్నట్లనయుండె నొంటియూరుపుతోడన్॥ క॥ ఇటుబ
హువిధములఁ గడుసం। కటపడి మాయాపురోపకంఠమున మరు। త్తటినీతటని
కటమునం। దటుకున శివశర్మ కాలధర్మమునొందెన్॥ అంత॥ మ॥ అసితాంభో
ధరనీలవర్ణులురుభద్రాకారులాజానుదీ। ర్ఘసముత్తుంగ భుజాచతుష్టయు
లలంకారాన్వితుల్పుణ్యశీ। లసుశీలాఖ్యులు విష్ణుకింకరులు లీలం బక్షిరాట్కే
తనోల్లసితంబైన రథంబు దెచ్చిరిరుచుల్ నల్దిక్కులం బర్వఁగన్॥

సీ॥ వెలిదామరలఁబోలు వెడదకన్నులతోడఁ గౌస్తుభగ్రైవేయకంబు
తోడఁ। బసిఁడికమ్మలపచ్చపట్టుపుట్టంబుతో మెఱుఁగుచామనిచాయ మేనితో
డఁ। గీలుకొప్పుపసిండి గేదంగిఱేకుతోఁ గస్తూరికాంగరాగంబుతోడఁ। నటవీమ
యూరపింఛావతంసంబుతోఁ జిగురొత్తమొలక లేనగవుతోడ। నపుడ సాక్షా
త్కరించిన హరియుఁబోలె। నెక్కు శివశర్మ గాంభీర్యమెసక మెసఁగఁ। గింకిణీ
జాలమాలికాలంకృతంబు। గరుడకేతనసహితంబుగనక రథము॥ వ॥ ఇట్లు వి
మానారోహణంబొనర్చి శివశర్మ విష్ణుకింకరులఁ జూచి యిట్లనియె॥ గీ॥ విష్ణు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భక్తులు చెప్పంగవిందు నెప్పుడు। నేఁబురాణేతిహాససంహితలయందుఁ। బుణ్యశీ
లసుశీలురఁ బుణ్యపురుషు। లచ్యుతునిసమ్ముఖమునఁ నుండ్రధికులనుచు॥ గీ॥ నా
రుఁగారుగదామినూనవనజనేత్రు। లంబుధరనీలవర్ణులు కంబుగళులు । భద్రది
వ్యాకృతులుచతుర్బాహులందు। లసితతులసీపలాశమాల్యాభరణులు॥ వ॥ అ
నినవారుమహాత్మానీయట్టిమహానుభావులెట్టిగని యర్థంబులుగల నెయ్యేమ
నీవు పెద్దలవలనం బురాణేతిహాససంహితాముఖంబుల విన్నపుణ్యశీలసుశీలుర
మగుమ. మనేకలోకంబులుగడచికాని వైకుంఠపురమునకుంబోవ రాదయ్యె
యిలోకంబులవిశేషంబులునీకుం జెప్పెదము సావధానమతివై యవధరింపుమీ
పృథునాడుగవలసినయర్థంబులడుగుమనిననట్లకాకయనిచనువాఁడుమందట॥
అకుపై నీడెనకుఱచజుంజులు మెండ్రుకలునుగందెనచాయకాయములు
గలిపోసినాన్పినగ్రచ్ఛకాయలభంగిఁ గొలదిమూలినట్టిదృగ్గోళకములు ।
త్రొప్పువాతెఱలపై దూరంబుసాగిన గొగ్గిపండులతోఁడికుముఖములును । గూ
నివీఁపులమీఁదగోడినైమెబోరెత్తి తరివడ్డకంకాళతండములును। రాసభక్రూ
రకంఠనిర్హ్రాదకఠిన। ఘుర్ఘురావ్యక్తభాషితోద్గానములును । గలిగియిదె
కొండఱున్నారుగగనవీధి। నారిమెగెడఁగూడుకొనియెవ్వరొకో యిరు॥ వ॥ అని
ననద్దివ్యపురుషులతనికిట్లనిరి॥ గీ॥ ఇదిపిశాచలోకమిటధూమ్రవర్ణులు। వినుపి
శాచరాజులనఘవీరు । చంద్రశేఖరునిబ్రసంగవశంబునఁ । గొలిచినారుభక్తి
గొంచియంబు॥ వ॥ అనియిట్లు గ్రమంబునఁ బ్రశ్నోత్తరరూపంబునఁగర్మాను
రూపంబులఫలంబు లనుభవించుచునుండు రనిన నమరభావంబుల నుత్తరో
త్తరాభ్యున్నతంబులగు నాయాయిలోకంబుల వసియించియున్న పుణ్యపురు
షులంగనుంగొనుచు శివశర్మగుహ్యకలోకంబును గంధర్వలోకంబును విద్యా
ధరలోకంబుచు నతిక్రమించియప్సరోలోకంబునకుంబోవునవసరంబున॥ చ॥ ఎ
దురుగవచ్చె హేమరథమెక్కి కృతాంతుఁడు సౌమ్యమూర్తియై। పదుమనిజా
ప్తకింకరులు పార్శ్వయుగంబునభక్తిఁగొల్చిరా । ముదిరనినాదముం జఱచి
యుండఁటిచక్కటిదివ్యదుందుభుల్। మృదులగభీరనాదములుమిన్నులుముట్టఁ
గనుండఁగన్॥ గీ॥ ఎదురుగావచ్చిదక్షిణంబేలురాజు। ధర్మరాజుగరం
బసమెలర్పు। సాధుసాధుమహాబుద్ధిబోధమహిత। మేలుమేలనిశివశర్మమె
చ్చగను॥ సీ॥ అభ్యసించితివేదమాఅంగములతోడఁ బరిచర్యచేసితిగురుజ
ను। నాదిపురాణేతిహాసంబులును ధర్మశాస్త్రంబుసదివితిసారఘపణ। సమ
ము మహేశ్వరుఁ బుండరీకాక్షు సేవించితేకాంతశీలమునను । గైవల్యక
ంఘంటాపథములైన తీర్థంబులాడితితివిరియేను। ననఘునీభాగ్యమునకె

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దియెంతగలదె। చూడుమాయెంతటిదియొనీసుకృతగరిమ। భూసురోత్తమ
మాయంత లేసివారి। చేననమస్కారములుగొనఁజెల్లెనీకు॥ వ॥ అనిధర్ముండుశివ
శర్మనభినందించినిజనివాసంబునకుంబోయెఁ దదనంతరంబ॥ గీ॥ విప్రకులము
ఖ్యుఁడత్యంతవినయపరత। నిటులననియెహృషీకేశుహితులఁజూచి। యనఘు
లారయతిక్రూరుఁడంద్రుయముని। సౌమ్యుఁడై యున్నవాఁడెట్టిచంద మొక్కొ॥
గీ॥ యమునిరూపంబువర్ణింతురనఘజనులు। గుండెఝల్లనునట్లుగాఘోర
లీల। జమునిఁజూడఁగఁగన్నులుచల్లనయ్యె। నిప్పుడారౌద్రరసరేఖయెందుఁబో
యె॥ గీ॥ ఇదియపూపంబొయీతనికింకనొక్క। రూపమున్నదియోమహాక్రో
ధమునకు। నెఱుఁగ నానతియిండునాకీరహస్య।మనఘమతులారసందేహమా
పహిల్లె॥అనినవారలిట్లనిరి॥ క॥ నినుఁబోటిపుణ్యవంతుల।కనఘాశమనుండుసౌ
మ్యమగునాకారం।బునసుండుదుర్జనులకీ। యనరౌద్రాకారుఁడై యుదగ్రత
చూపున్॥ వ॥ ఈదండధరుండుదంష్ట్రాకరాళవదనుండునుగ్రోధరక్తాంతలోచ
నుండునునూర్ధ్వకేశుండునుగృష్ణాంగుండును బ్రళయాంబుద నిస్వనుండును
బరిభ్రమద్భ్రుకుటీకుటిలనిటలతటవిటంకుండునువిశంకటవికటాకారుండును
నై దుర్వృత్తులనిట్లనిశాసించు॥ సీ॥ పాదంబులిరుచేతఁబట్టిగుంజుండురుఘూర్ణ
రితంబుగావీనిఁజట్టుజాత । మెడమెట్టిగోర్గొండి మెఱికిపుచ్చుఁడు వీనిగ్రుడ్లు
చెక్కుల నెత్తురులు స్రవింపఁ। గడికండలుగ వీనికంఠంబు వ్రేయుండు గర
సానఁబట్టిన ఖడ్గధారఁ। బలుత్రాళ్ళ బంధించి తలక్రిందుగా వ్రేలఁగట్టుఁడు
వీనినృక్షంబుకొమ్మ। అంపమునవీనిగంఠంబుద్రెంపి విడుఁడు। మడమతావుల
వీనిమర్మములునొంపు। డెట్టఁగానగ్నిఁగాఁగిన యినుపయినుకఁ। గులికిపోయుఁ
డువీనిముక్కునను జెవుల॥ గీ॥ పరకళత్రంబుకుచకుంభపాళియందు। నఖముది
విచినపాపాత్మునఖమునందు। నెట్టఁగానగ్నిఁగాఁచినయినుపసూదు। లుగ్రదృ
ష్టినిజొన్పుఁడత్యాగ్రహమున॥ వ॥ పరదారముఖాఘ్రాణంబుచేసినపాపిష్ఠువద
నంబుననిష్ఠురనిష్ఠీవనంబొనర్పుఁడు పరదారభావనగమనంబొనర్చినకర్మచండా
లునిపాదంబులుప్రచండఖడ్గంబునఖండింపుఁడుపరదారాధరోష్ఠబింబంబుచుం
బించునయ్యసంబంధుమూర్ధంబుద్ధతచపేటంబునం దాటింపుఁడు పరాపవా
దపరునివక్షంబు లక్ష్యంబు సేసి తీక్ష్ణముఖనిశితక్షురప్రంబున నేయుఁడు పరసం
తాపకారికటుకవచనుండగుకుటిలబుద్ధిని నింగలంబునం గాఁగిన మంగలంబు
నంద్రేల్పుఁడుపరునియందుమిథ్యాదోషం బారోపించునిర్దయుఁ బ్రతర్దనపూ
యశోణితకర్దమంబునముంపుఁడు గురునిందాకర్తయగుధూర్తు నోరసంవ
ర్తితతప్తలోహంబు పోయుండు పరకళంకప్రకాశకుండగు సంకుసుకు చెవుల

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నిశ్శంకశాలాయసశంకువులు గూర్పఁడని దండధరుండు ప్రచండకోపాటోపం
బునఁగింకరులంబలుకవెండియు॥ గీ॥ రౌరవంబనఁగనుమహారౌరవమనఁ।గా
లసూత్రంబుకుంభపాకంబుననఁగ।నంధతామిస్రమనఁగసంహారమనఁగ। నా
రకంబులుమఱియునెన్నంగఁగలవు॥ వ॥ ఈనరకంబులయందు దేవస్వభోక్త
లు బ్రాహ్మణస్వభుజుల శిశుహంతలఁ గృతఘ్నులగురుతల్పగులగోఘ్నస్త్రీ
ఘ్నమిత్రఘ్నులఁబరక్షేత్రపరాయాపహర్తలఁ గూటసాక్షులగర్భఘ్నులఁ
బ్రజాపీడాకరులసురాపులఁ గూటశాల్మలిం బ్రాఁకించియుఁ బట్టుగార్గంబట్టి
యుఁదలక్రిందుగావ్రేలఁగట్టియు నిశుయంత్రంబులంబీడించియు నంధకూపం
బునంద్రోపించియునినుపముక్కులకాకులంగఱపించియుయమకింకరులు పె
క్కువిధంబులబాధపెట్టుదురు॥ క॥ హరినామకీర్తనంబును। హరినామజపం
బు నెవ్వఁడావర్తించు। నరకగుహావేదనయ। న్నరునకుఁబ్రాపింపకుండునయ
తత్త్వనిధీ॥ వ॥ ఈయర్థంబునీకుఁదెల్లంబుగావించెద మాకర్ణింపుమాదికా
లంబునంగృతాంతుండునిజకింకరులతోనిట్లనియె ॥ సీ ॥ గోవిందభూతేశగోప
గంగాధరచాణూరమర్దన చండికేశ । కంసప్రణాశనకర్పూరగౌరగోపీపతి
శంకరపీతవసన । గిరిశగోవర్ధనోద్ధరణబాలమృగాంకవర్ణ మాధవభవవాసు
దేవ । విషమేక్షణమురారివృషభధ్వజహృషీకపతిభూతపతిశౌరిఫాలనేత్ర ।
కృష్ణహరిగరుడధ్వజకృత్తివసన । కల్మషారిగౌరీపతికమఠశూలి । యనుచుఁ
బఠియింతురెవ్వారుఘనులుమీకు।వందనీయులుచెనకంగవలదువారి॥ సీ॥ హ
రిరజనీశకళావతంసరమేశ్వరపినాకపాణిశ్రీరామభర్గ । యనిరుద్ధశూలపా
ణినృసింహత్రిపథగార్ద్రజటాకలాపమురహరయీశ । రాఘవయురగాభర
ణపద్మనాభయుగ్రమధుసూదన పినాకపతియాద్య । ప్రమథాధినాథనారా
యణమృత్యుంజయపురుషోత్తమత్రిదశైకనాథ । యచ్యుతాకామశత్రువయ
బ్జపాణి । దిగ్వసనచక్రపాణిభూతియుతయనుచుఁ। దలఁతురెవ్వారువారలుత్త
ములుభువన। పావనాత్మకులందఱుప్రభులుమీకు॥ సీ॥ బ్రహ్మణ్యదేవకర్మము
కుందవిశ్వేశ్వరసనాతనత్రినేత్రరావణారి।శ్రీకంఠధర్మధురీణశంభువకమలాకర
యీశానయదుపతిమృడ । ధరణీధరహరయంధకహర శార్ఙ్గపాణిపురారివి
ష్ణువనీలకంఠ । వైకుంఠదేవదేవమధురిపుఁడత్రిలోచనకైటభరిపుఁడచంద్ర
జూట। కేశినాశగిరీశలక్ష్మీపతిత్రిపు। రారివసుదేవసూనుఁడత్ర్యక్షయనుచు।
జపముసేయుదురెవ్వారివిపులపుణ్య । ఘనులఁగదిసినప్పుడమీకుఁగల్లవచ్చు ॥
వ॥ మఱియువినుండు శ్రీకాంతశివయసురనిబర్హణ మన్మథరిపుఁడజనార్దన
ఖండపరశుఁడశంఖపాణిశశిశేఖర దామోదరత్రిపురసూదన యంబుదనీలపా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ణువయానందకందన శ్వేశ్వరయను నీదివ్యనామంబులు భావించుకృతార్థులు మిాకుమాననీయులు సుండియని యివ్విధంబుననంతకుంచు గింకరవర్గంబున నుశాసించె నీహరిహరనామంబుల నష్టోత్తరశతంబువిన్నను బఠించినజనులకు నాయురారోగ్యైశ్వర్యంబులుసంభవించు॥ చ॥ శమనునిరాజధానియగుసం యమనీనగరంబు నంగరం । దమకురుధర్మసేన దృఢధన్వజయద్రథులాదిగా నృపో । త్తములునితాంతనిర్మలినధర్మధురంధరులుంద్రునిర్వ్యపా । యమునసన ర్ఘ్యరత్నమయహారిహిరణ్మయహర్మ్యవీథుల౯॥ వ॥ అసియివ్విధంబున॥ గీ॥ శమనలోకాభివర్ణనశ్రవణపరత । నుబుసుపోవంగశివశర్మ యొయ్యఁజేరె। నప్సరోలోకమద్రిప్రసూనాశుగునకు । లోకవిజయైకపట్టాభిషేకభూమి॥ వ॥ అ ప్పుడుశివశర్మ పుణ్యశీల సుశీలురకిట్లనియె॥ గీ॥ ఎవ్వరొకొవీరువిమలపూర్ణేం దుముఖులు।దివ్యభూషామహారత్నదీప్తిజాల । పరిధిచక్రావరణమధ్యభావ్య మాన । భువనమోహనమూర్తులిప్పురమునందు॥ అనినవారలిట్లనిరి॥ సీ॥ ఏ యిందుబింబాస్యలితకుకోదండునిత్రైలోక్యరాజ్యాధిదైవతంబు । లేయింతు లకుఁబుట్టినిల్లుదుగ్ధాంభోధిమధుకైటభారాతిమదుఁగుఁబొన్ను।ఏచకోరాక్షు లకింద్రచంద్రజయంతనలకూబరాదులునసుపుమిండ । రేపువ్వుబోఁడులయిసి రింతచూపులబుష్పులగట్టిమనంబులిగురువెట్టు । మహితభక్తినేభామలమను ఘరాంద్ర।దక్షిణానందవనమహాస్థానపతికి । భీమనాథేశ్వరునకు సుత్రాముఁ డిచ్చె । ననఘవీరుసుమ్మయ్య యయ్యప్సరసలు॥

వ॥ ఊర్వశిమేనక రంభ చంద్రరేఖ తిలోత్తమవపుష్మతిలీలావతియుత్పల వతియలంబసగుణవతి స్థూలకేశికళానిధి కర్పూరతిలకయుర్వరయనంగలతిక మదనమోహిని చకోరాక్షిచంద్రకళ మునిమనోహరచారునాససుపర్ణికచా రుసంజీవనిక్రతుశుల్కశుభాననతపశ్శుల్కతీర్థశుల్క దానశుల్కహేమా వతిపంచాశ్వమేధిక రాజసూయార్థినివీరుమొదలుగా నఱువదివేలుదివ్యాప్స రలీలోకంబునందధివసింతురు॥ సీ॥ బ్రహ్మచర్యం బొక్కరాత్రిదైవికమునమ ఆచితప్పినయట్టిమాసకమ్మ । కలకాలమెల్లనుగామికవ్రతములునలిపినట్టిచకో రశాబనయన। బళిమినొక్కనికిలోబడివానిన వ్వేళఁబతిఁగాఁదలంచివపద్మగంధి। పురుషుఁడు లేనియప్పుడుప్రమాదంబున మోసపోయినయట్టిముద్దరాలు। భోగ దానవ్రతంబులు పూనియపుడు।మకరకేతనునర్చించు మాఁటినంగ।కన్నెవయ సునఁగన్నెఱికంబుదప్పి।పిదపఁబతిభక్తియగునాతిత్రిదశవేశ్య॥గీ॥మాంత్రికుం డైనయొకసిద్ధమానినొండె। నొక్కవేలుపునోండెఁబ్రియుండుపసుప।పుత్రసం తానలబ్ధికైపొందినట్టి।లోలలోచనకప్సరోలోకవసతి॥ వ॥ అనిచెప్పిన నప్సరో

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లోకంబు గనుంగొనుచు భాస్కరలోకంబు చేరంజనీ యేకచక్రంబునుస ప్త
స ప్తియుననూరు సారథికంబును నప్సరోముని గంధర్వగ్రామణి సమన్వితంబు
నునగురథంబుమీఁదఁ గరధృతారవిందద్వయుండయి నభోమార్గంబునంజను
కమలబాంధవునింజూపి విష్ణుకింకరులిట్లనిరి॥ సీ॥ సిద్ధాంతసంశుద్ధిసిద్ధసంఘాతం
బువిథ్యు క్తపరిపాటివిబుధకోటి। చాటుధారా ప్రౌఢిఁజారణవ్యూహంబుకిన్న
రవ్రాతంబుగీతసరణి। ఖచరసంఘమువిశృంఖలవచోవై చిత్రియాతుధానశ్రే
ణియధికభ క్తి। గరుడలోకమునమస్కారవాక్యంబున నేకాగ్రమతిదండశూ
కసమితి। ప్రతిదినంబునుప్రాతరారంభవేళ। నిర్ణిబంధననిరుపాధినిరవగాధ। నిర్ణి
రోధనిరాఘాటనిరుపమాన। భ క్తిసంభజయింతురీప ద్మబంధు॥ సీ॥ సంచార
లోలుఁడౌజగదుపక్రియకునై సమధికస్థైర్యంబుజరుపుఁగాని। జనులదృష్టికి
వెక్కసంబై విభాసిల్లులోఁజైతన్యంబునీనుగాని। సంతాపహేతువౌసంయ
మిశ్రేణికినిర్వాణలీలయియ్యనేర్పుఁగాని। ఖరరుచిత్వముపూనుఁగాలక్రమంబు
నశీతలామృతమువర్షించుఁగాని। ప్రాగవస్థాభ్యధికతరోపర్యవస్థ। నతిశయిల్లు
చుభువనంబులఖిలములును। వారకత్యంతసత్కృపావైభవమున। ననఘుర
క్షించుచుండునీయబ్జహితుఁడు॥ వ॥ అనిననప్పుడు శివశర్మ దానొనర్చునమ
స్కారంబులంగీకరించుచు నిమేషార్ధమాత్రంబున రెండువేల యిన్నూట
రెండుయోజనంబు లతిక్రమించినంగాంచి యాశ్చర్యంబంది గోవిందకింకరుల
కిట్లనియె॥ గీ॥ అనఘులారఖరాంశుబింబాంతరమునఁ। బురుషునొక్కనినుం
డఁజెప్పుదురుబుధులు। పరమతాత్పర్యగరిమనప్పురుషునెట్లు। సేవసేయుదు
రొక్కసంసిద్ధివరులు॥ వ॥ అనినవారలిట్లనిరి॥ సీ॥ ఆకాశమధ్యస్థమగుభానుబిం
బంబునినులక్ష యోజనవి స్తృతంబు। తన్మధ్యమునయందు ధవళాంశుశేఖరు
నుద్గీతవిద్యాప్రయోగసరణి। హైమరూపుఁడుహిరణ్యశ్మశ్రుకేశుండుహ స్త
ప్రముఖహిరణ్యావయవుఁడు। గావిభావించియాకప్యాసలోచను నతఁడయే
నని సదా ధ్యానపరత। విమలమానసుఁడగుచు భావింపవలయు। బ్రహ్మవి
ద్యాంసుఁడగువాఁడుప్రాహ్ణవేళ। నర్కునర్ధోదయమునగాయత్రిగూర్చి। య
ర్ఘ్యమొ త్తినయాసమయంబునందు॥ వ॥ కాలలోపంబుసేయవలదు కాలంబు
ప్రతీక్షించునది కాలంబునంగదా యోషధులుఫలించుఁ గాలంబునంగాకపా
దపంబులుపూచునెట్లు కాలంబుననే మేఘంబులువర్షించు మందేహదేహనా
శార్థంబు బుదయాస్తమయంబుల బ్రాహ్మణోత్సృష్టంబగుగాయత్రీమంత్ర
తోయాంజలిత్రయంబు చిత్రభానుం డపేక్షించుచుండుఁ గాలంబుదప్పకుం
డసముపాస్యమాన్యుండయి భానుం డాయురారోగ్యైశ్వర్యంబులు ప్రసాదిం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చ॥ సీ॥ మేలైన రెండుతొమ్మిదులువిద్యలలోన మహనీయమగుచుమీమాం
సవెలయు। మీమాంసకంటెను మేలుప్రాభవమునఁదర్కశాస్త్రముశోభొద
ర్కగరిమఁ। దర్కశాస్త్రముకంటెఁ దానమభ్యధికంబువివరించిచూడంగ
వేదరాశి। యామ్నాయములకంటెనభ్యర్హితంబులుచర్చింపనుపనిషత్స
ముదయములు। నుపనిషత్తులకంటెనునూర్ధ్వపదవి। మంత్రరాజంబుగాయ
త్రిమహిమఁగాంచుఁ। బ్రణవమనుస్రేపుతోఁగూడిపాడిఁబిదుకు। నవనిసురు
లకుగాయత్రియనెడుసురభి॥ గీ॥ మంత్రములలోనగాయత్రిమహిమఁగాంచు।
నగరములలోనఁగాశియున్నతివహించు। దైవతంబులలోసుధాధామమౌళి।
విశ్వనాథుండుప్రాధానవిభవమొందు॥ స్రగ్ధర॥ గాతారంత్రాయతేనాఁగలిగిన
తెలివిఁగల్గెగాయత్రిశర్థా। న్వీతంబైనామధేయంబితర మనువులందిప్రభా
వంబులేదీ। ప్రాతర్మధ్యాహ్నసాయోపగమములఁ బరబ్రహ్మమీమాంసు
లార్యుల్। జ్యోతిర్మూర్తిఁభజింతుర్సురగణవినుతుఁసూర్యునిఁసిద్ధవిద్యుఁ॥
క॥ గాయత్రిపరబ్రహ్మము।గాయత్రికధీశ్వరుంశుకమలాప్తుఁడుశ్రీ। గాయ
త్రీమంత్రమునకు। నేయవియునుసాటివచ్చునేమంత్రమ్ముల్॥ వ॥ ఈ వేదమూ
ర్తిహంసుండుభానుండుసహస్రాంశుండుతపనుండు రవివికర్తనుండువివస్వం
తుండువిశ్వకర్మవిభావసుండు విశ్వరూపుండువిశ్వకర్త మార్తాండుండంశు
మాలియాదిత్యుండుష్ణగుం డర్యముండుభగుండు యముండుబ్రధ్నుండుదివా
కరుండుద్వాదశాత్ముండుసప్తహయుఁడు భాస్కరుండహస్కరుండుఖగుండు
త్రిలోకేశ్వరుండు లోకసాక్షిత మోరిశాశ్వతుండు శుచిగభస్తిహస్తుండుతీ
వ్రాంశుండు తరణిమహారణి ద్యుమణిహరిదశ్వం డర్కుండు భానుమం
తుండు భయార్దనుండు చండాంశుండు వేదవేద్యుండు భాస్వంతుండుపూష
వృషాకపియేకచక్రరథుండుమిత్రుండుమందేహారితమిస్రహుండుదైత్యహుం
డుపాపహర్త ధర్మాధర్మప్రకాశకుండుహేళి చిత్రభానుండు కళిందుండుతా
ర్క్ష్యవాహనుండువికృతిపద్మినీనాయకుండు కుశేశయకరుండు ధర్మరశ్మిదుర్ని
రీక్ష్యుండుఅరుణుండుకశ్యపాత్మజుండుమీఢుష్టముండు పరిష్టుండను నీడెబ్బది
నామంబులుగలిగియుండు॥ సీ॥ మోకాళ్ళభూమిపై మోపిహస్తాంబుజద్వయ
మునఁదామ్రపాత్రముధరించి। యర్ఘ్యోదకంబులయందు దూర్వాంకురాక్ష
తములునవరక్తచందనంబు।కరవీరముఖ్యరక్తప్రసూనంబులువైచిమొక్కొ
కపేరువరుసతోడ। నందంబుగాఁజతుర్థ్యంతంబుగాఁబ్రణవాదిగాఁబఠియిం
చుచర్ఘ్యపాత్ర। మౌళిపర్యంతమెత్తుచుమాటిమాటి। కర్ఘ్యమిచ్చినఁబ్రీ
తుఁడైయర్కుఁడొసఁగు। సేవకునకాయురారోగ్యధీవివేక। భాగ్యసౌభాగ్య

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వైభవప్రాభవములు॥ సీ॥ అతిగుహ్యమైయకారాదిక్షకారాంతపంచాశదక్ష
రప్రకృతిమైన । మాతృకయేమహామంత్రరాజంబునైదవయవంబులఁబుటి
యంధకార । మునకునునోంకారమునకును కారంబు నకుబిందువునకును నాద
మునకుఁ । బ్రత్యేకమపదేసిపదియేసి వర్ణంబులనఘజన్యంబులై యతిశయి
ల్లు । నట్టిప్రణవంబు హేమసింహాసనముగ । భాస్కరుండనుమాణిక్యపదకభూ
ష । యటుతధరియించి దేవిగాయత్రియొప్పుఁ । గడుపుచల్లంగ వేదాలఁగన్నత
ల్లి॥ క॥ సంశితవిజ్ఞానచతు. । ర్వింశతితత్త్వంబులకుని వేశనమగుఁనీ।యంశుమ
దధిపతిమంత్రమ । సంశయముగ నెపుడుమనకొసఁగునభిమతముల్॥ సీ॥మూఁ
డు వేదంబులుమూఁడుపాదంబులు నాభియాదిమపురాణవ్రజంబు।క్రిందుమీఁ
దునుజతుర్దిశలు నాల్గత్తులు భువనంబు దేహంబుదివియుదరము । ధర్మశా
స్త్రంబుహృత్సరసిజముకుళంబు చంధోవితతికుచస్తబక యుగము । సాంఖ్య
శాస్త్రంబులుశ్రవణపాశంబులు జాతవేదుఁడు వక్త్రచంద్రబింబ । మైదుదల
లునుశిక్షాదికాంగకములు । చేష్టయాధర్వణశ్రుతిశిఖశివుండు । బ్రహ్మమూ
ర్ధంబుహరియాత్మభావలక్ష । ణములుమీమాంససావిత్రికమలచరిత॥ క॥
వ్యాహృతులతోడఁబ్రణవో । ద్గ్రాహముతో శిరముతోడఁగమలాప్తనమః।
ప్రాహుణకంబై యీమను । వాహుతిఁగొనుఁబాతకమునునగ్నియుఁబోలెఁ॥
మ॥ క్షితిదేవోత్తమబ్రాహ్మణుఁడు వెలిగాఁజంపాభిచారక్రియా । క్రతుతం
త్రంబునశాస్త్రముంగుఱిచియీగాయత్రివర్ణావళిఁ । బ్రతిలోమంబుననుచ్చ
రించివిడువన్ బ్రహ్మాస్త్రమై తాఁకియా । ప్రతిపక్షుం దెగటార్చునంగుళిశిఖా
ప్రస్ఫోటమాత్రంబునన్॥సీ॥గాయత్రివిష్ణుండుయగాయత్రిశంభుండుగాయత్రిప
రమేష్ఠికర్మనిష్ఠ । గాయత్రివిధివిష్ణుకమల సంభవమూర్తియైన మార్తం
డుండుమానివర్య । గాయత్రిజపియించి గాయత్రిగొనియాడి కాంచువిప్రుఁడు
ముక్తికలితపుణ్య । గాయత్రిసేవించుకాలంబు గాలంబుమంత్రతంత్రములుని
ర్మలవివేక । యనఘసావిత్రియనఁగగాయత్రియనఁగ। విశ్వజనయిత్రియనఁ
జతుర్వేదమాత।యనఁబరాపరబ్రహ్మాద్వయంబనంగ । నమ్మహాదేవికసమా
హ్వయాంతరములు॥ వ॥ అనిపుణ్యశీలసుశీలురుసూర్యలోకమాహాత్మ్యంబభి
వర్ణింపనాకర్ణించుచుశివశర్మముండట నయనానందసందోహసంధాయి
యగునొక్క పట్టణంబు గనుంగొనియవ్విష్ణుగణంబులకిట్లనియె॥ గీ॥ పుండరీ
కాక్షులారయీపురవరంబు । నెఱియనుత్సవమొనరించె నేత్రములకు। నెఱుఁ
గఁజెప్పుఁడు నాకది యేభువనము । శోభితంబగు కారుణ్యవైభవమున॥ గీ॥అనిన
వారిదినముచిమర్దనునివీడు। కనకగోపురకనకాట్టకనకసౌధ । కనకకుట్టిమ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వేదికాకనకభిత్తి। కనకరాజీవసరసీప్రకాశితంబు॥ సీ॥ చికిలించుకయుండుఁజా
గురుతెప్పలలోనఁగుసుమసాయకవైరినొసలికన్ను। పద్మనాభునికౌస్తుభము
కాంతిపొలిపోయెఁబద్మచన్నులమీఁది పసపుదాఁకి। ధళధళుక్కులనింగిదాఁ
టించిచనుఁగానినిలువనేరదు ప్రోదినీప్రకాశ। మస్తినాస్తిప్రకాశానుసారం
బునమినుమిన్కుమనుచుండుననలుదీప్తిపగలువగలయ్యెశశివిభాప్రసరమునకు।
దానపోదిక్కుదీప్తిసంతానమునకు। ననఁగననఁగనుగనకవర్ణాభుఁడైన। భా
నుఁడిష్వరివర సమీపముననడచు॥ చ॥ అమవసలందుఁ దాసరసిజాప్తునిగర్భ
ముదూఱఁబోవునా। సమయమునన్ స్వకీయయగుచంద్రికయిల్లడవెట్టెనో
సుమీ। యమృతమయూఖుఁడీనెలవునందనుసంశయమావహించెను। త్తమకు
లచూడుమిప్పురి సుధాధవళోన్నత సౌధవీధికల్॥ శా॥ పౌనఃపున్యమునన్ ఘు
టింపఁదొడఁగెన్ బ్రహ్మస్వయోత్తంసగా। ష్ఠీనాగ్రంబునలేగపెయ్యయడె
కంటేకామధేనూద్భవం। బానందంబునడెందముబ్బఁగజనన్యాపీనవాపీసుధా।
పానోత్పుచ్ఛమనూనమైచటులఝుంపాతాండవాటోపమున్॥ శా॥ కంటేస్వః
కరికంఠపీఠవిలుఠద్దైవేయలోహార్గళా। ఘంటాటంకృతిఁదారసౌధవలభీ
గర్భంబునందార్కొనన్। ఘంటావీథిఁజరించుచున్నది పురింగారామువాటిం
చి వె। న్వొంటన్దివ్యకరేణువభ్రముపధావింపంగదర్పోద్ధతిన్॥ క॥ నందనవనమ
దెఫరణీబృందారకయెల్లపెద్దపృథివీరుహముల్। మందారకల్పతరుహారి। చం
దనసంతానపారిజాతాహ్వయముల్॥ మ॥ దివిజాధీశసుధర్మయన్ సభ సము
ద్వీక్షింపభూచేవరెం। డవకైలాసమువోలెనున్నయదిబ్రహ్మాండంబుతోరా
యుచున్। ధవళాధీశధరాట్ప్రహాసవిమలద్రాఘిష్ఠశృంగాగ్రమై। యవదాతధ్వజ
శాటికాంచలచపేటాధూతజీమూతమై॥ సీ॥ చెఱువులేటికిరేలుశశిరాంశుక
రములఁగరఁగుచంద్రోపలగిరులుగలుగ। గల్పవృక్షంబులు గలుగంగనేటికి
వలువలకైతంతువాయసమితి। గణకులేమిటికిసంకల్పార్థచింతకుఁజింతామ
ణిశిలాశ్రేణిగలుగ। గామధేనువులుగల్గఁగనేమిటికిమఱియోదనంబునకునై
యాదనికులు। నాఁగసర్వపదార్థజన్మస్థలంబు। భూరికల్యాణవైభవకారణం
బు। విశ్వభువనైకవినుతంబువిబుధరాజ। పట్టణంబదిపంకజప్రభవవంశ॥ శా॥
క్షీరాంభోధినిసంభవించినఘృతాచీమేనకామంజుఘో। షారంభాహరిణీతి
లోత్తమలువిశ్వాచీ చకోరాక్షియు। న్స్వారాజప్రియవారభామినులునా
నాభూషణాలంకృతుల్। గారామారఁగఁజూచె దర్పనలసీకంజాతులంజూ
డుమీ॥ వ॥ ఈయింద్రలోకంబునందుఁదరురత్నంబు పారిజాతంబు గాంతార
త్నంబూర్వశి వనరత్నంబునందనంబు తురగరత్నంబుచ్చైశ్శ్రవంబు గజరత్నం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బైరావతంబు రత్నరత్నంబు చింతామణిసప్తార్చిప్రభృతులగు సప్తలోకపాలు
రునారదాదులగుమునులుదనుజమనుజదైత్యులు గంధర్వయక్షకిన్నరకింపురు
షులుసగరనలనహుషమాంధాతృదుంధుమారాదివసుంధరాధిపతులు జ్యోతి
ష్టోమాది యాగంబులు చేసిన సోమయాజులుందులా పురుషాదిమహాదానం
బులొసంగినదాతలు సంగ్రామమందున పరాఙ్ముఖులై యక్లీబాదులై యాల్గి
నవీరులు వసియింతురనియనంతరంబ యగ్నిలోకంబున నర్చిష్మతీపురంబు చేరం
గానిపోయి శివశర్మునకుం బుణ్యశీలసుశీలురిట్లనిరి॥ సీ॥ అమరావతీపురంబమర
విభుండేలు నర్చిష్మతీపురంబనలుండేలు। శ్రాద్ధదేవుండేలు సంయమనీపురంబ
సురనాయకుండు పుణ్యవతినేలు। నమలావతీపురంబంబునాయకుండేలు వాయు
వేలును గంధవతీపురంబు। నలకాపురంబు యక్షాధీశ్వరుండేలు నైశానియేలుం
జంద్రార్ధమౌళి। యనిరి దిక్పాలపురములందవనిసురుఁడు। రెండవపురంబువీ
క్షించి ప్రీతినుండె। నవ్వుడు వర్ణింపందొడంగి రయ్యగ్నిలోక। మహిమసంపద
గోవిందమాన్యహితులు॥ సీ॥ శిఖకర్మకులకు నిశ్శ్రేయసశ్రీదాతధరణీసు
రులకుం దీర్ఘంబు వహ్ని। యాశుశుక్షణి గురుండవనినిర్జరులకునగ్రవర్ణులక
గ్నియాశ్రమంబు। దహనుండేడ్గడయునుత్తమవర్ణభవులకుం బావకుండీశుం
డు బ్రాహ్మణులకుం। బ్రత్యయంబు తనూనపాత్తు బాడబులకుం బాఱులకనలుం
డు పారిజాత। మాశ్రయాశుండు ప్రాణులకంతరాత్మ। చంద్రశేఖరమూర్తియు
షర్బుధుండు। సకలజగదుద్భవస్థితిసంహృతులకుం। గేవలమహేశభూతుండు కృష్ణ
వర్త్మ॥ మ॥ వివిధాజ్యాహుతిధూపదీపములు నైవేద్యంబు నీయగ్నిమున్।
జవిగొన్బిమ్మట భుక్తిముక్తులు ననశ్యప్రీతిగా నెప్పుడున్। జవిగొండ్రంబురు
హాసనాచ్యుతమహేశానాదిబృందారక। ప్రవరుల్సర్వహృషీకతర్పణముగా
బ్రహ్మార్థపారంగతా॥ వ॥ అనినవిని శివశర్మ వైశ్వానరుండనంగనెవ్వండె
వ్వానితనూజుండే ప్రకారంబున నాగ్నేయంబైన తేజంబతనికి సంభవించె మహా
త్ములారా యెఱుంగింపుండనిన వారు వైశ్వానరమాహాత్మ్యంబు వివరింపందొ
డంగి యిట్లనిరి॥ సీ॥ విశ్వానరుండు నాసీశ్వరభక్తుండు శాండిల్యగోత్రసంజాతుం
డనఘుం। డభినుతబ్రహ్మచర్యాశ్రమనిష్ఠుండై బ్రహ్మయజ్ఞములు తప్పకయొన
ర్చు। నియతుండై విజ్ఞాతనిఖిలశాస్త్రార్థుండై లోకతత్వజ్ఞుండై యేకతమున। నొ
కనాఁడు చింతించుచుండె నేయాశ్రమంబొక్కొ నాల్గింటిలోనుత్తమంబు। భ
క్తినేయాశ్రమంబు చేపట్టినప్పు। నైహికాముష్మికసుఖంబులందవచ్చు। నిది
యమేలన్న యట్లుండునదియ లెస్స। యన్నయట్లుండు నొక్కొక్క యాశ్రమం
బు॥ వ॥ అదియెట్లనిన వర్ణాశ్రమాచారంబు శివప్రసాదద్వారంబున జ్ఞానసాధ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రాజసూయంబునను వైశ్యుండు వైశ్యసోమంబునను యజియింతురిదియాదిగా
గలయవిమటి యాశ్రమధర్మంబు లధ్యయనాదులు బ్రహ్మచారిధర్మంబులు
గృహస్థధర్మంబులగ్న్యాధానాదులువనస్థధర్మంబు లరణ్యవాసాదులుయతిధ
ర్మంబులు శ్రవణాదులుబ్రహ్మచారిగృహస్థవానప్రస్థభిక్షుకుల యాశ్రమంబు
లుత్తరోత్తరంబులుత్కృష్టంబులీచతురాశ్రమంబులవారును నిజధర్మానుష్ఠా
నంబుదప్పకయీశ్వరపూజాతత్పరులై సంసిద్ధివడయుదురు నాకుంజూడ నగ్ని
యాశ్రమంబులకునాధారభూతంబైన గృహస్థధర్మంబుముక్తిసాధనంబై తో
చుచున్నదిసర్వాశ్రమంబులకు స్వరూపలాభంబు గృహస్థాశ్రమనిబంధనంబు
గొందఱు వర్ణాశ్రమాచారనిష్ఠునకుబ్రహ్మనిష్ఠసిద్ధింపదు బ్రహ్మనిష్ఠయునస
ర్వవ్యాపారపరిత్యాగంబున ననన్యచిత్తంబునంజేసి బ్రహ్మంబు నెఱుంగుటయ
దిమార్గానుష్ఠాన కర్మత్యాగంబులకుఁ బరస్పరవిరోధంబుగావునఁ గర్మశూ
రునియందుసంభవింపదండ్రు వర్ణాశ్రమ కర్మానుష్ఠానవంతునకు యథా
వకాశంబున బ్రహ్మనిష్ఠాతాత్పర్యంబు సుకరంబుగావునఁగర్మపరుండుబ్రహ్మం
బు నెఱుంగండనునిషేధోక్తింబనిలేదు పరదారపరిత్యాగంబున నాత్మదార
పరితోషంబున ఋతుకాలాభిగమనంబునను బ్రహ్మచారియు రాగద్వేషకా
మక్రోధవర్జనంబున వానప్రస్థుండును నయాచితోపస్థితదేహయాత్రమా
త్రంబున భిక్షుకుండునై గృహస్థుం డఖిలాశ్రమంబులు దానకై కొను దే
వయజ్ఞంబు పితృయజ్ఞంబు భూతయజ్ఞంబు మనుష్యయజ్ఞంబుబ్రహ్మయజ్ఞం
బనుపంచమహాయజ్ఞంబులుంజేసి వివిదిషాముఖంబున గృహస్థుండుముక్తుం
డగుఁగావునగార్హస్థ్యంబగుధర్మంబునం గైవల్యంబువడసెద॥ మ॥ అనియ
త్యుత్తమవంశసంభవవివాహంబయ్యె శాస్త్రోక్తవి। ధ్యనురూపంబుగ భా
గ్యలక్ష్మినతికల్యాణీగుణాన్వితశో। భనపుణ్యాకృతివిప్రకన్యకమహాభాగుం
డువిశ్వానరుం। డనుకూలస్థిరపుణ్యలగ్నమునవంశానందసంధాయియై॥ ఉ॥ చే
డియనామధేయముశుచిష్మతియాచిగురాకుబోఁడికిఁ। ప్రౌఢయుఁ గేశభా
రమునువృత్తపయోధరముల్నితంబముఁ। బోడమునెమ్మనంబు రతిభావ
ముతోడననాఁడునాఁటికిఁ। వీడఁగఁజొచ్చెబాల్యమును వీడఁగఁజొచ్చెఁద
దీయచింతతోఁ॥ సీ॥ అనుదినంబునుబ్రాతరారంభవేళల నోలగందంబు
తోనువకమాడె। యంచవన్నియతోడనందమైనమడుంగు నిద్దంపుపుట్టంబు
నెఱయఁగట్టె। నెఱియంగఁగూడిన నెఱిగూఁకటులుదాఁచి పొంకంబుగాఁగ
మ్మపూలుదుఱిమె। కాశ్మీరతిలకరేఖామధ్యమునయందుఁ బుణ్యంపుచిఱు
బొట్టుపొందుపఱిచె। విసువులేకగ్నిహోత్రంబువేల్వఁబెట్టె। దీపధూపం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బు లోఁడఁగూర్చు దేవపూజ । కోగిరంబులుగావించు నొప్పుగాఁగ। బాలపా
ణేశుహృదయంబుపల్లవింప॥ వ॥ అనంతరంబ యౌవనారంభంబున నారం
భోరువువినయవతియు వివేకవతియువిలాసవతియు విభ్రమవతియుశాంతిమతి
యుసౌజన్యవతియుసౌహార్దవతియునై శుశ్రూషాతాత్పర్యంబునం బతిడెం
దంబున కానందంబు సంపాదించుచుండం బెద్దగాలంబరిగిన॥ గీ॥ కానరాద
య్యెఁబుత్రసంతానలబ్ధి। నెన్నినోములునోచినవిందుముఖికి। నంతనొకనాఁడు
తరుణియేకాంతవేళ। విభునిపాదంబులకు మ్రొక్కి విన్నవించె ॥ ఉ॥ కట్టి
తిఁబట్టుపుట్టములు కాంచనభూషణముల్ ధరించితిం। బెట్టితిబంధుకోటికినభీప్సి
తవస్తుచయంబుకీర్తి చే । పట్టితినీపదాబ్జములుపాయకనిచ్చలు సేవ సేయఁ
గాఁ। బట్టివసుంధరంగలరెభామలునాసరిభాగ్యసంపదన్ ॥ క ॥ సకలైశ్వర్య
సమృద్ధులు। నొకతలసంతానలాభ మొకతలయదియే । టికిఁదడసె నిందుశే
ఖా। మకుటునికృపయేల లేదుమనకిప్పటన్॥ క॥ చింతించిచూడవచ్చిన।సం
తానమువంశమునకుసకలంబునకున్। సంతానముసుర ధేనువు । చింతామణిసి
ద్ధరసముచిరతరపుణ్యా॥ వ॥ సంతానంబుగలుగునట్టియుపాయంబు విచారిం
పుమనిప్రార్థించిన॥ ఉ॥ ఇంతవిచారమేమిటికినిందునిభానన నెమ్మనంబులో।
సంతతిలబ్ధికై విడువుశంకశశాంకకళాకిరీటుఁగా । లాంతకుఁగాశికానగరహాట
కనిర్మలహర్మ్యమాలికా। భ్యంతరవర్తి విశ్వపతి నాశ్రితవత్సలునాశ్రయిం
చెదన్॥ వ॥ అనినవినిశుచిష్మతీదేవి యర్చిష్మత్ప్రభావుండగు భర్తకు వెం
డియుం బ్రణమిల్లి పాణిపల్లవంబులు మొగిడ్చి వినయ వినమితోత్తమాంగయై
యార్యపుత్ర!పుత్రసంతానలాభంబు నాయందుంబడయ నభిమతంబయేనియే
నుం బ్రసాదభాజనంబగుదు నేనినిందుశేఖర సదృశుండైన నందనుం బ్రసాదిం
పుమనుటయు॥ గీ॥ ధర్మగేహినిపైఁగలకూర్మిపేర్మి । సంశితవ్రతుండైన వి
శ్వానరుండు। వనరుహాయతనేత్ర గోరినవరంబు । మునికులశ్రేష్ఠుఁడిచ్చితిన
నుచుఁబలికె॥ సీ॥ ఇదిమనోరథవీధి నెట్లుచొరఁగవచ్చు నేయింతిపతి వేఁడెని
ట్టివరము। వరము వేఁడిన వేఁడవచ్చుఁగాకిబ్బంగి నీనేరవచ్చునే యీప్సితార్థ।
మాగమంబులుసమానాధికరహితుఁగా శశిరాంశుశేఖరుఁజెప్పుచుండు। నత
డలీలావతారార్థమీచపలాక్షి దనకుఁగారణముగాఁదలఁచెనొక్కొ। కా
నినాఁడిట్టితలఁపెట్లుగలుగనేర్చుఁ। దరుణికించువితర్కించుఁ దరతరంబ। యొ
కముహూర్తంబుసేపునైష్ఠికతపూని । శంభుభక్తిపరుండువిశ్వానరుండు ॥
వ॥ అనంతరంబయమ్మునీశ్వరుండు తపఃప్రభావంబున భవునిఫాలలోచనుభ
గున్ భాగీరథీతీరభవను భక్తనిధి భావనాసులభ స్వభావుభజింతుంగాక యని

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భవభయోదన్వదుత్తారయానపాత్రంబైన కాశీక్షేత్రంబునకుంజని॥ సీ॥ మం
దాకినీవారిమణికర్ణికాంబువు నాపికాకూపపల్వలజలంబు। కుండికాసలిలం
బుగుల్ఫాగ్రప్రపూరంబు సెలయేటిపాథస్సు చెలమనీరు। ధారాకృపీటంబుదమ్మి
వాపిపయస్సుగాసారనీరంబుగ్రయ్యతోయ। నూటకుండముబుగ్గయుదకంబు
జలపుష్కరమునదహ్రదశంబరంబులివియు। మొదలుగాసర్వసర్వతోముఖ
ముగాశి। తీర్థరాజంబులుగసమర్థించుశ్రుతులు। గాననిన్నింటియందువిశ్వా
నరుండు। దేవసంకాశుఁడతిభక్తిఁదీర్థమాడె॥ గీ॥ అవనిదివిజుండుమణిక
ర్ణికాదిపుణ్య। తీర్థములయందు దేహంబు తేల్చితేల్చి। శాంతిఁబొదించెఁ
బ్రాగ్జనుశ్శతసహస్ర। పరిచితంబైనబహులతాపత్రయంబు॥ సీ॥ భద్రేభ
ముఖులకుభద్రకాళికలకుఁ గాలభైరవులకు గణములకును। నాదికేశవము
ఖ్యులైనకేశవులకు లోలార్కముఖులైనహేళులకును। బ్రణమిల్లిసురధునీ
మణికర్ణికాతీర్థ ములనుబిండప్రదానములఁబెట్టి। పాయసాపూపాదిబ
హువిధాన్నంబుల జగతీమరుత్సహస్రంబుదనిపి। కానవచ్చినయుబ్బులింగం
బులకును। గానరానినిగూఢలింగంబులకును। బుణ్యవాసరములమహాపూ
జచేసి। యాతఁడిట్లువితర్కించెనాత్మలోన॥ వ॥ ఓంకారేశ్వరుండుగృత్తివా
స ఈశ్వరుండు కాళేశ్వరుండు వృద్ధకాళేశ్వరుండుకళశేశ్వరుండుకైదారేశ్వ
రుండుగామేశ్వరుండు చంద్రేశ్వరుండు త్రిలోచనుండు జ్యేష్ఠేశ్వరుండుజంబు
కేశ్వరుండుజైగిషవ్యేశ్వరుండు దశాశ్వమేధేశ్వరుండు దృమిచండేశ్వరుం
డుగోకర్ణేశ్వరుండుడిండీశ్వరుండుగజసిద్ధేశ్వరుండుధర్మేశ్వరుండు దారకేశ్వ
రుండుచండకేశ్వరుండు మోక్షేశ్వరుండుగంగేశ్వరుండుపత్రేశ్వరుండు త్రిపురే
శ్వరుండుమార్కండేశ్వరుండు మణికర్ణేశ్వరుండుయమునేశ్వరుండు లాంగ
లేశ్వరుండుశ్రీవిశ్వేశ్వరుండు విముక్తేశ్వరుండువిశాలాక్షీవ్యాఘ్రేశ్వరుండు
వారాహేశ్వరుండుమాహేశ్వరుండువృషభధ్వజుండు వరుణేశ్వరుండు విధీశ్వ
రుండువసిష్ఠేశ్వరుండు సోమేశ్వరుండింద్రేశ్వరుండుసంగమేశ్వరుండుహరిశ్చం
ద్రేశ్వరుండు త్రిసంధ్యేశ్వరుండు భవానీశ్వరుండు కందుకేశ్వరుండు మహే
శ్వరుండు మిత్రావరుణేశ్వరుండు ననసిద్ధామృతజ్యోతిర్లింగాదులగుమహేశ్వ
రులు శతసహస్రసంఖ్యలంగల రీమహేశ్వరుల సిద్ధస్థానంబుల నెందేనిదివ్యస్థా
నంబునందపంబాచరించి శీఘ్రసంతానలాభంబు నొందుదు॥ గీ॥ అహహా
తెలిసితివిస్మృతంబైనయర్థ। మేలసందేహమందంగహృదయవీథి। సిద్ధసంసే
వితముసర్వసిద్ధికరము। దర్శనస్పర్శనములఁదీర్థములరాజు॥ సీ॥ ఉద్ఘాటి
తంబులై యుండు రేలుపగళ్ళుగ వనితల్పులునాగకటకమునకు। సర్వజంతువుల

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కనుసిద్ధిసంపద గరతలామలకమై కానవచ్చు। వికటమహాదేవి విశ్వనాథు
నిభామపర్వతాధిపుపుత్రిపాయ దేవుడు। సిద్ధివినాయక క్షేత్రపాలకులుం ద్రుప
రిరక్షణైకతత్పరతవ్రాని। భూమితిలమాత్రమునువృథవోవకుండ। నమృతలిం
గంబులర్భవస్వర్గప్రదములు। గలవుతీర్థాధిరాజ్యంబుగాశియందు। మహిమ
కావాసమవిముక్తమంటపంబు॥ క॥ ఎందుండునువిశ్వేశ్వరుఁ। డెందుకళా
ధరుఁడుగిరిదుహితృసహితుఁడై। యెందుండుభుక్తిముక్తులు। సందేహము
లేదుదపమఛటనొనరింతుర్॥ సీ॥ అప్సరోంగనలెల్లనాటపాటలవెంటఁ బ్రా
పించిరిమనోరథార్థసిద్ధి। గంధర్వుఁడొక్కఁడుగానవిద్యాప్రౌఢిశీఘ్రంబునం
దపంసిద్ధిగాంచెయక్షపుంగవుఁడువిద్యాధరశ్రేష్ఠుండుకోకిలాలాపయునొక్కమ
లియును। శతరుద్రమంత్రైకజపపరాయణుఁడైన వేదశిరుండనువిప్రవరుఁడు।
చంద్రమౌళిభరద్వాజసంయములును। హంసపదియనునొకకిన్నరాంగనయు
ను। నాప్రవాళోష్ఠిమగఁడు వేయప్రియుండు। సిద్ధిబొందిరియవిముక్తసీమయం
దు॥ క॥ సిద్ధమరుత్సాధ్యాదులు। సిద్ధిం బ్రాపింతురంద చిరకాలమునన్। సిద్ధ
మిదియగుటశంభుఁ। డద్ధరణినిసిద్ధలింగమనఁగా వెలయున్॥ వ॥ అమ్మహా
జ్యోతిర్లింగమూర్తి విశ్వేశ్వరుండనంబ్రసిద్ధివహించె నమ్మహేశ్వరుండు జయ
ద్రథునకువిష్ణూనుసకుమగధాధిపతికి వసుదత్తునకుమనోరథార్థంబుల చిర
కాలంబునంబ్రసాదించెనేనునువిశ్వేశ్వరమహాదేవునారాధించి యభిమతార్థం
బులువడ సెదంగాకయనిచంద్రకూపంబుసనభిషేకంబాచరించి సంకల్పపూ
ర్వకంబుగానియమంబువహించి యొక్కమాసం బేకాహారుండును నొక్క
మాసంబున నక్తాశనుండును నొక్కమాసంబుయాచితాశనుండును నొక్క
మాసంబుపయోవ్రతుండును నొక్కమాసంబుశాకఫలాశనుండును నొక్క
మాసంబుపిష్టతిల[illegible]ండునునొక్కమాసంబుపానీయభోజనుండును నొక్క
మాసంబుపంచగవ్యాశనుండును నొక్కమాసంబుచాంద్రాయణవ్రతుండు
నునొక్కమాసంబుకుశాగ్రజలపాయియు నొక్కమాసంబు వాయుభక్షుం
డును నొక్కమాసంబునిరశనుండును నై వత్సరంబుగడపిత్రయోదశమాసం
బునంబ్రథమదివసంబున॥ సీ॥ హారులేడునేడుగత్త్యాంతరంబులు గాఁగనియ
మంబుమైనాక్షనిలుపువాఁడు। వెండికట్టులతోడివేత్రంబుమాఱుగా బంగా
రుమునికోలపట్టువాఁడు। ఝుంకించిపరపృథగ్జనకోటిచఁగదానఁ గలుకుచీఁకటి
వెన్నుసఱచువాఁడు। వసుమతీభృచ్ఛ్రేణివరుసతోఁగుఱిచూపి యొండొండ
కాన్పించుచుండువాఁడు। త్రిభువనస్థానపతియైన దివసకరుని। ప్రాక్ప్రతీహార
పాలుండుప్రాచినోసలి। ఘుసృణలీలాలలామంబుబిస[illegible]హోప్తు। తేరిసారథియొ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రసన్నై తేఁడిరించె॥ సీ॥ ప్రథమసంధ్యాకాల బలిశంఖనినదంబు ప్రభవించె శ్రీవి
శ్వభర్తనగరిఁ। గదిసెనంగుళీయుగ్మకంబంతరముగాఁ గగగనగంగారథాంగ
ద్వయంబు। నెఱయంగఁగై సేసినిలువుటద్దముచూచె నవిముక్తమునవిశాలా
క్షిగౌరి। కొక్కొరెకోయని కుక్కుటంబులుగూసెఁ గడఁగికుక్కుటచతు
ష్కంబునడుమ। ప్రహరిదిరుగుటచాలించి భైరవుండు। గవనిమొగసాలయరు
గుపైఁగన్నుమొగిచె। డుంఠివిఘ్నేశ్వరుండు గండూషసేసె। యమిసెవినువీ
ధిఁజంద్రకుండోదకములు॥ సీ॥ ముక్తిప్రయోజనంబునఁ గుటీచరకోటి సవిత్రి
తత్వంబుసంగ్రహించెఁ। బరమహంసలుపరబ్రహ్మార్థమీమాంస శోధించిరు
పనిషద్వీథులందు। నిగమాంతవాసనానిర్వృతస్వాంతులై హంసులుండిరిద్వై
తైకాంతపరతఁ। బ్రత్యగ్రగోజాలరజ్జుసంబంధంబు దండంబులు బహూదకుం
డుదాల్చె। భసితముద్ధూళనము చేసి పాశుపతుఁడు। దీర్ఘపాటలజటలబం
ధించె మౌళిఁ। గలుమఠంబులమీఁద శ్రీకాశినడుమఁ। గొక్కొరొకోయనుచుఁ
గోడిగూయుటయును॥ అంత॥ సీ॥ ధరణీధరములందు ధాతుపాషాణంబుపా
దపంబులయందుఁ బల్లవంబు। పాథోనిధులయందుఁ బవడంపు లేఁదీఁగ కాలా
భ్రములయందు గోల మెఱుఁగు। హరిదంతనాగంబులందు సిందూరంబు భూ
మి యొడలియందు హేమభూష। యాకాశవీథియందబ్జవదనమాలయబ్జభ
వాండంబులందుదివియ। యగుచుబాలాతపముజగంబాక్రమింప। నంధకా
రంబుదిక్కులనస్తమింప। భానుబింబంబు పొడిచెఁ బ్రభాతలక్ష్మి। కబరిభా
రంబుమీఁది చెంగలువకచ్చు॥ వ॥ అయ్యవసరంబున విశ్వానరుండు సకలకలి
కలుషవిషభంగజాంగలికంబగు గగనగంగాప్రవాహంబున నఘమర్షణస్నా
నంబాచరించి విరజానలసంభవంబైన భస్మంబున సర్వాంగోద్ధూళనం బొన
ర్చి తిర్యక్పుండ్రంబులు శిరోబాహుమూలంబుల ధరియించి రుద్రాక్షమాలి
కాధరుండయి సరస్వతీస్కందవిఘ్నేశ్వరులకు నాదిత్యానిలాగ్నులకుఁ బ్రమో
క్తి పుండరీక చర్మాసనంబునం బ్రాఙ్ముఖుండయి దక్షిణజానూరుమధ్యంబు
న వామపాదంబును వామజానూరుమధ్యంబున దక్షిణపాదతలంబును విన్య
సించి సమగ్రీవామూర్ధకాయుండును సంవృతాస్యుండును నిశ్చలుండును
నై నాసాగ్రంబున సుధాధారాబిందు నిష్యందంబునందునిందుబింబంబు వీక్షిం
చుచుం బ్రాణాయామంబు సేసి ప్రాణాయామంబునఁ జిత్తశుద్ధివడసి చిత్తశు
ద్ధివలన వేదాంతజ్ఞానంబు విశదీకరించి విశుద్ధ వేదాంతజ్ఞానవాసనా వశంబు
న శ్రోతవ్యుండును మంతవ్యుండును నిదిధ్యాసితవ్యుండును నిరస్తసమస్తోపాధి
కస్వప్రతిష్ఠాఖండ సచ్చిదానందైకరసాద్వితీయస్వరూపుండునయిన పరమ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శివపరంజ్యోతిర్లింగమూర్తియైన యవిముక్తవిశ్వేశ్వర శ్రీమన్మహాదేవునం దుభావించిభావించి చూచుచుండం బ్రాచీనంబై పచేళిమంబై భవ్యంబైన భాగ్యాతిశయంబున॥ సీ॥ శ్రీపాదములం బైడి చిఱుగజ్జియలతోడ రవణిల్లు గండపెండారమమర। వెలిదామరలం బోలు వెడందక్రాల్గన్నులు మద్దికాయలతోడ నుద్దివడయ। మొలకకూకటం గ్రాలుముత్యాలరవిరేక భసితంపు బొట్టుతో బాదరంపం। బాలబుగ్గలకాంతిపల్లవంబులతోడం జిన్నిలేనగవులు చెలిమిసేయ। లజ్జయెఱుంగని కటిమండలంబుమీంద। వలుదవజ్రాలకమరుగ ర్వంబుసూప। దివ్యబాలకుండొక్కండు దేజరిల్లెం। గాశివిశ్వేశశంభులింగంబునడుమ॥ చ॥ ప్రవిశదభంగిదివ్యశిశురత్నము సప్రణవాక్షరంబుగా। శ్రవణమనోహరంబుగం బ్రసన్నముగాం బఠియింపం జొచ్చెమూం। డవసవనంబునన్ శ్రుతిసమభ్యధికంబుగం దత్ప్రతిస్వనం। బవిరతలీలగర్భభవనాంతరభూములనుద్భవింపంగాన్॥ వ॥ అప్పుడువిశ్వానరుండానందాశ్రుపూర్ణలోచనుండును రోమాంచకంచుకితాఖిలావయవుండునుగద్గదికానిరుద్ధకంఠధ్వనియునయి యంజలీపుటంబులలాటంబునఘటియించి యేకంబు బ్రహ్మంబద్వితీయంబునిత్యంబొక్కరుండరుద్రుండొక్కరుండకర్తయెవ్వండట్టినీకు నమస్కారంబు రజ్జువందుసర్పంబును శుక్తియందు రౌప్యంబును మరుమరీచికయందు సలిలంబునుంబోలె నెవ్వానియందుం బ్రపంచంబు గానంబడునట్టి నీకు నమస్కారంబు తోయంబునందు శైత్యంబును వహ్నియందు దాహకత్వంబును దపనునందుం దాపంబును జంద్రునందుం బ్రసాదంబును బుష్పంబునందుగంధంబును దుగ్ధంబునం ఘృతంబునుంబోలె సర్వంబునం దెవ్వండంతరాత్ముండై యుండునట్టినీకు నమస్కారంబు శబ్దంబు గ్రహించు నశ్రవణుండు గంధం బాఘ్రాణించు నఘ్రాణుండు దూరంబు నడచు ననంఘ్రి చూచు నలోచనుండు రసంబుగొను నరసజ్ఞుండెవ్వండట్టి నీకు నమస్కారంబు నిజభక్తుండు దక్క విష్ణువిరించిపురందరాదిబృందారకులెవ్వానికం దువ మెఱుంగరట్టి నీకు నమస్కారము గోత్రంబు జనంబు నామంబు రూపంబు శీలంబు దెలియరాకుండియు భక్తులకు నభీప్సితంబులొసంగు నెవ్వండట్టినీకు నమస్కారం బెవ్వనివలన సర్వంబును నెవ్వండు సర్వంబునుంగనుంగొను నెవ్వండు సంపన్నుండెవ్వండు దరిద్రుం డెవ్వండు పృథుండెవ్వండు యువయెవ్వండు బాలుండెవ్వండట్టినీకు నమస్కారంబని సంస్తుతించి సాష్టాంగదండప్రణామంబు సేసిన నతనిం గరుణాతరంగితంబగు నపాంగవీక్షణంబునం గనుంగొని వృద్ధవృద్ధుండగు నర్భాలుండు ముగ్ధస్మితజ్యోత్స్న చిన్నిబుగ్గలం జగుర్లొత్త నిట్లనియానతిచ్చె॥ మ॥ క్షితిదేవోత్తమనీమ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నోరథముసంసిద్ధిఁ వహింపంబతి। వ్రతకర్మశోభనపుణ్యలక్షణకు విశ్వస్తుత్యా
చారిత్రక। పతిమహాభవభాగ్యవైభవకళాపారీణకర్మీాశుచి। ష్మతికిం
బుట్టెదఁగాశికాపురతపశ్చర్యాఫలంబల్పమే॥ గీ॥ అచిరకాలంబునందయేన
వతరింతుఁ। బరమపావనిమైననీభార్యయందుఁ। జనునిజాశ్రయమునకుసంశ
యముమాని। విమలపుణ్యవిశ్వానరవిప్రముఖ్య॥ వ॥ అనిచూడంజూడన
య్యిందుచూడుండానందాక్రీడవాటికాక్రోడక్రీడావిహారహేలాచిక్రోడంబ
ద్దంబులోనినీడయుంబోలెఁ బొడచూపి యవిముక్తక్షేత్రాపీడంబగు వీశే
శ్వర లింగంబునందుఁ గుడుంగంబునందునుంబోలె డాగియుండె విశ్వానరుం
డును విశ్వాస తాత్పర్యంబుమనంబునం బెనంగొన నయ్యనంగమథనుందలం
చి శుచిష్మతియుం దానునంజలిపుటంబు లలాటంబునఁ ఘటియించి ప్రస్తు
తించుచుం బ్రమోదించుచు నిజనివాసంబునకుంజనె ననినవిని నైమిశారణ్య
వాసులీశ్వరుం డెబ్భంగిశుచిష్మతికింజన్మించె ననియడిగిన॥ శా॥ కర్ణాటో
త్కళపారశీకనృపసఖ్యప్రాభవశ్రీనిధీ। యర్ణోరాశిపరీతభూభువనమధ్యాం
ధ్రక్షమాధీశ్వరా। కర్ణాభ్యర్ణవిశాలనేత్ర జగదేకప్రాజ్యసామ్రాజ్యదృ
క్కర్ణాధీశ్వరహారభక్తినిరతక్ష్మాపాలచూడామణీ॥ క॥ పంచారామన
ధూర్జటీ। ప్రాంచత్త్రైలింగరాజపరమేశ్వరయా। భ్యంచితదయాధురంధర। చెం
చూమలచూరకారచిరపుణ్యనిధీ॥ భుజంగప్రయాతము॥ త్రిలోకీనకార్యప్రదీ
ప్రప్రతాపా। కలాంభోజయాచార్యకల్పావనీజా। నలేక్ష్వాకుదుష్యంతనాభా
గలీలా। కలారెడ్డిభూపాల కల్పాంతకాలా॥

గద్యము॥ ఇది శ్రీమత్కమలనాభపౌత్ర మారయామాత్యపుత్ర సుక
విజనవిధేయ కవి సార్వభౌమ శ్రీనాథనామధేయ ప్రణీతంబయిన
కాశీఖండంబను మహా ప్రబంధంబునందుఁ
తృతీయాశ్వాసము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీగురుభ్యోనమః.

కాశీఖండము – చతుర్థాశ్వాసము.

శ్రీకంఠచరణసేవా! వైకుంఠయకుంఠశౌర్యవైభవలోకా! లోకగి
రిప్రాచీన! క్ష్మాకల్పయశఃప్రసారయల్లయవీరా ॥ వ ॥ అక్కథకుండు శౌన
కాదిమహామునులకిట్లనియెనంతఁ గొంతకాలంబున॥ క ॥ నెలమసలెనిందువ
దనకు! జనజాక్షికినల్లనయ్యెఁ జన్నులముక్కుల్ ! తలిరుంబోఁడికిలవళ్లీ! దల
పాండువులయ్యె గండదర్పణతలముల్ ॥ గీ ॥ గర్భగోళస్థితుండైనకాలకంఠు!
కంఠహాలాహలచ్ఛాయకాళిమంబు! నాభిబిలమున వెడలికన్పట్టినట్లు! కమల
పత్రేక్షణకునారుగాఁబొడకొనియె॥ సీ ॥ సరసిజాననయహర్వ్యరతిసంధ్యాకాల
మానందతాండవం బాడఁదలఁచె ! జంతుకోటికిముమూర్షావేళఁ గాశిలో
నోంకారమానతీనువిదగోరెఁ! బసిఁడికమ్ములతోడిపచ్చియేనుగతోలు పచ్చ
డంబుధరింపభామదివిరె ! నతిఃయువ్విభ్యారెనారకూటపిశంగ మకుటాగ్ర
మునఁజందమామఁదుఱుము! ముదితగాంక్షించె నేనుఁగుమోముకొడుకు! నం
కపీఠమునందుంచియాదరింప! నహరహంబునుగర్భంబునందుఁ బెరుగు! కాల
కంఠునియనుభావగౌరవమున॥ వ॥ వెండియు॥ శా॥ ఆచంద్రాననయధ్వరంబు
లఁబురోడాశంబుతోమంత్రస ! ధ్రీచీనంబుగయాయుజాకులుసమర్పింపంగ
నాజ్యాహుతుల్ ! ప్రాచుర్యస్థితినారగింపఁదలఁచున్ బ్రాగ్వంశ మధ్యంబు
నన్! శోచిష్కేశుఁడుగర్భగోళమునఁదోల్పూచెలున్నతిం బొందఁగాన్॥ వ॥ అ
నంతరంబ యాహాంసగమనకుఁ బుంసవనసీమంతంబులుగృహ్యోక్తప్రకా
రంబుననిర్వర్తించిన ॥ మ ॥ నవమాసంబులునిండఁగాగురుఁడు కేంద్రస్థాయి
యైయుండఁగా ! శివలగ్నంబుననుద్భవించె సుతుఁడర్చిష్మంతు నంశంబునన్!
ధవళాంభోరుహపత్రనేత్రక విముక్తస్థానవీశేశశం । భ్వవతారాంతర మ
ప్రదృశ్యేతర దివ్యాకార తేజంబునన్॥ వ॥ అప్పుడు గంధవాహంబులు దివ్య
గంధంబులువహించెఁ ఘనాఘనంబులుపుష్పవర్షంబులుగురిసె దేవదుందుభు
లు మొరసె దిఙ్ముఖంబులు ప్రసన్నంబులయ్యె వాహినులు విమలసలిల ప్ర
వాహంబులయ్యె సకలభూతంబుల మనంబులు తెలివిం బొందె విద్యాధరయ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క్షగంధర్వులు వసిష్ఠవాలఖిల్యాదిమునులు బ్రహ్మవిష్ణుమహేశ్వరులును గు
మారావలోకన కౌతూహలాయత్తచిత్తులయి యేగుదెంచిరాసమయంబున॥
క॥ ద్రుహిణుండుగైటభారియు। నహికటకుఁడుగూడియిచ్చి రక్కొడుకున
కుఁగా। గృహపతియని యెడు నామము। మహనీయకృపావిధేయమానసులగు
నుఁగా॥ వ॥ పదునొకండవదివసంబున నామకరణంబుగల్పించి వేల్పులుచన్న
సిమ్మట గురుజనంబులుగ్రమంబున॥ సీ॥ గృహనిష్క్రమంబుసాగించిరి నాల్గవ
మాసంబునందుఁగుమారునకును। వత్సరార్ధమునందువాలాయముగఁజేసిరన్న
సంప్రాశనంబర్భకునకు। నంతఁజూడాకర్మనాచరించిరిబిడ్డ నికిగృహ్యాసంప్రో
క్తనియమపరతఁ। దతిత్రోడఁగర్ణవేధంబుగల్పించిరి శ్రవణర్క్షమున నాత్మసం
భవునకు। బ్రహ్మతేజోభివృద్ధికై పంచమాబ్దు। వేళనల్పిరుపాకర్మ విధిసుతున
కుఁ। జదువఁబెట్టిరి వేదంబుపదముగ్రమము। సాంగముగబాలకునినుపాధ్యాయు
నొద్ద॥ వ॥ అంతనొక్కనాఁడు నారదుండుయదృచ్ఛాగతుండై యతిథిసత్కా
రంబువడసి తనకునమస్కరించిన గృహపతింగనుంగొని దంపతులకిట్లనియె॥
గీ॥ ఓయివిశ్వానరుండవిశ్వోపకారి। యోశుచిష్మతిపరమపుణ్యోజ్జ్వలాత్మ।
బాలుఁడీతండుమీమీఁదభక్తిగలఁడె। చేయునావీఁడు సులభుఁడై చెప్పినట్లు॥
గీ॥ తల్లిదండ్రులయాజ్ఞయధఃకరింప। కుండుటయచూవెధర్మమత్యుత్తమంబు।
దైవమనఁగగురుండు నాధర్మమనఁగ। నర్థమనఁదల్లిదండ్రులెయాత్మజునకు॥ క॥ జ
ననీజనకులఁగొలుచుట। తనయునకునుముఖ్యమైనధర్మముజననీ। జనకులఁగొ
ల్చుటకంటెను। దనయునకభ్యధికమైనధర్మముగలదే॥ సీ॥ నవదరించుటయె
ట్లుజఠరగోళమునందునవమమాసావసానంబుదాఁక। వేఁకనైనఁబ్రసూతివేళా
సముద్భూతసంకటంబోర్వంగఁజాలునెట్లు। కుత్సింపకుండెట్టులుత్సర్గవిణ్మూ
త్రలాలాద్రవశ్లేష్మజాలమునకు। నందందవక్షోరుహాములెదింపులుపోవఁదొ
డుకనిచ్చుటయెట్లుదుగ్ధరసము। పంచకరపాట్లనడితెన్నుఁబెంచివిసికి। యాప
దలఁబాపిరక్షించినట్టితల్లి। దేవతాబుద్ధిభావించి తెలియవలయుఁ। గొడుకువం
శాభివృద్ధికొనలుసాఁగ॥ క॥ రేపాడఁగొడుకుజననీ। శ్రీపాదములకునమస్క
రింపఁగఁదగుఁద। చ్ఛ్రీపాదక్షాళనసలి। లాపోశనమెపుడునదులకాయుష్య
మగుఁగా॥ గీ॥ సర్వతీర్థాంబువులకంటెనమధికంబు। పావనంబైనజనయిత్రిపాద
జలము వరతనూజులకఖిలదేవతలకంటె। జననియెక్కుడుసన్నుతాచారనిర
త॥ వ॥ అని నారదుండుగృహపతింజూచి యన్నవైశ్వానరయిటురమ్మనిచే
రందిగిచితొడలమీఁదంగూర్చుండఁబెట్టుకొని దక్షిణహస్తంబుచూచి లక్ష
ణంబులుపరీక్షించి యంతంబోవక॥ సీ॥ ఆపాదమస్తకంబంగకములును సాంగ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కములుఁ బ్రత్యంగకములువరుసఁ। దనువైనకార్పాసతంతుసూత్రమునఁగుంకుమ రసాక్తంబునఁగొలిచికొలిచి। తప్పకయ్యయిచోట్లుదర్శించిదర్శించియంగుళీము ఖముననంటియంటి। నడపించినిలిచియుండఁగఁబెట్టికూర్చుండనియమించిపరికిం చినిశ్చయించెలక్షణములుశుభాశుభాలంబనంబు। లంబురుహాసూతిసుతుఁడు సంయమివరుండు। సకలసాముద్రికాగమజ్ఞానశాలి। నారదుఁడుసర్వవిద్యావి శారదుండు॥ వ॥ ఇట్లునిశ్చయించి॥ గీ॥ తిర్యగూర్ధ్వంబుగొలువంగదేహయ ష్టి। యెవ్వనికివేళ్ళునూఱును నెనిమదియగు। నూనమునవాఁడుధరణిసామ్రా జ్యపట్టబంధయోగ్యుఁడుభాగ్యవైభవముకలిమి॥ గీ ॥ ముక్కుభుజములులో చనంబులునుజాను। హనువులునునైదుదీర్ఘంబులగుటమేలు। మెడయుజం ఘాయుగంబునుమేహనంబు। హ్రస్వములుగాఁగవలయు భాగ్యాన్వితునకు॥ గీ॥ నాభిరంధ్రంబుసత్త్వకంఠస్వరములు। మూఁడునత్యంతగంభీరములుగవల యు। నంగుళీదేశజత్రుత్వగంఘ్రిగుల్ఫ। పంచకముసూక్ష్మమైయుండుభాగ్యనిధికి॥ గీ॥ కరములునుగుక్షియునుగటిస్కంధములును। ఫాలమును మోమునున్నతి వడయవలయు। హస్తరేఖాదృగంతజిహ్వాధరోష్ఠ। తాలునఖములుగెంపైనధ న్యుఁడతఁడు॥ గీ॥ కటియువక్షస్స్థలంబునునిటలతటము। విస్తృతము లెవ్వనికి వాఁడువభుతగాంచుఁ। బదముగోమలమయ్యునుబాణికరిన। మయ్యునైశ్వర్య మొసఁగుమహానుభావ॥ గీ॥ తాల్చునెవ్వఁడుభ్రూలతాంతరమునందు। వర్తు లంబైనదక్షిణావర్తరేఖ। యాతఁడేకాతపత్రమౌనట్లుగాఁగ। ధరణిరాజ్యం బుగావించుఁదథ్యమనఘ॥ క॥ కమలోదరారుణములై। సమగుల్ఫములై మృ దుత్వసంయుక్తములై। విమలారుణనఖరములై। చెమరింపనియడుగులొసఁగు సిరిమనుజులకున్॥ సీ॥ లింగంబుగృశమైనలెస్సమాత్రము దక్షిణావర్తవిస్తృ తంబైనమేలు। మధుగంధమైననుమత్స్యగంధంబైననింద్రియంబుశుభంబునీన జాలుఁ। గంఠనిర్హ్రాదంబు కాంచదుందుభఘోషగంభీరమగుటసౌఖ్యప్రదం బు। చతురికనీనికసరఘామధుచ్ఛాయఁ బింగళంబై యిచ్చుమంగళంబు। న యిదు రేఖలనొసలివాఁడయయుతుండు। భాగ్యనిధిముప్పదియు రెండుపండ్ల వాఁడు। కంబునిభమైనమెడవాఁడఖండకీర్తి। నూర్ధ్వరేఖలపదమువాఁడు త్తముండు॥ గీ॥ హస్తమిరియించిపట్టినయపుడుగదసి। యంగుళులురంధ్రహీ నంబులయ్యేనేని। వతనిఁగల్యాణలక్షణాన్వితునిగాఁగఁ। జెప్పసాముద్రికజ్ఞాన సిద్ధబుద్ధి॥ వ॥ ఏను జెప్పినయీభాగ్యలక్షణంబులెన్నిగలవన్నియునిక్కుమారు నియందుసంపన్నంబులై యున్నయవి॥ గీ॥ ఇన్నిగుణములుగలిగినయన్నరునకు। నన్నిగుణములుసేబలేయవగుణంబు। లకటయత్యంతనిర్దయుండగువిధాత।

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యచ్చపలమునఁ బరాఙ్ముఖుండయ్యె నేని॥ గీ॥ చెప్పనోరాడ దేమని చెప్పవాఁడ।
నెఱిఁగనర్థంబు చెప్పక యెట్లుడంతుఁ । బదియు రెండవ యేఁట నీ బాలకునకు।
గండ మొక్కటి దంభోళికారణముగ॥ వ॥ అని చెప్పి నారదుండరిగిన శుచిష్మతి
యు విశ్వానరుండు నశనిపాతదారుణంబైన యమ్ముని భాషితంబునకు భయంబం
ది హాహాకారంబొనర్చి మూర్ఛాంధకారంబున మునింగి యెట్టకేలకుం దెలిసి బ
హుప్రకారంబుల విలపించుచుండ రాసమయంబునఁ దల్లిదండ్రులకు వైశ్వాన
రుండిట్లనియె॥ సీ॥ ఓయమ్మ యేలమ్మ యుపతాప మొందెదవో తండ్రి యేలయ్య
భీతిఁ బొందె। దస్మన్నిమిత్తమై యకటమీ శ్రీచరణాంభోజధూళి నాకహరహం
బు సర్వాంగరక్షయై సంధిలుచుండఁగ మృత్యు వెబ్భంగి నామీఁదఁ గనయుఁ।
గవిసె నేనిఁ గఠోరకంఠహుంకారంబు నొనరించి మీయాన వొడుచువాఁడ। నా
నయును దోఁచి వచ్చె నేనాగ్రహమున। దీర్ఘనిర్ఘాతసంపాత నిర్ఘృణో
గ్రకఠినతర వామపదపార్ష్ణిఘట్టనమున। దాని పండ్లన్ని రాలంగఁ దన్నువాఁడ॥
మ॥ వినుఁడీ నా ప్రతిజ్ఞ మీ హృదయమోద్వేగంబు వర్జించియో। జనయిత్రీ
జనకుల్ గురుల్ భవదనుజ్ఞాముద్ర చేపట్టి యేఁ। జని కాశీపతి విశ్వనాయకు శివుం
జంద్రార్ధచూడావతం। సుని మృత్యుంజయు నాశ్రయించి విగతాశర్ణ జేసె
దన్మృత్యువుర్॥ వ॥ అనిన విని దంపతులపయోధరంబైన వర్షంబును నదుగ్ధాబ్ధియై
న శుద్ధోదకంబును ననిందుబింబంబైన చంద్రికాలోకంబును నైన యామాటకు
బరితోషంబునొంది యెట్టెట్టని క్రమ్మఱఁ గ్రమ్మఱ నడుగుచు సుతునకిట్లనిరి॥
సీ॥ కావఁడే యాభీలకాలపాశనిబద్ధు శ్వేతకేతుని బ్రాణవిగమభీతు। రక్షింపఁ
డే కాళరాత్రి పాల్పడకుండ నెనిమిదేఁడుల శిలాదుని తనూజుఁ। బాలింపఁడే విష్ట
పంబులీరేడును గాలకూటాగ్ని సోఁకకుండ। మనుపఁడే యాయుఃప్రమాణం
బునిండినఁ గారుణ్యబుద్ధి మృకండుతనయు। నంధకాసురవ్యాఘ్రజలంధరేభ। ద
క్షమఖపుష్పశరపురధ్వంసకునకు। విశ్వభర్తకుఁ గాశికాధీశ్వరునకు। నిందుమౌ
ళికి నినుఁగాచు టెంతభరము॥ వ॥ అని శుచిష్మతియు విశ్వానరుండును గొడుకు
నాశీర్వదించి యనిచిన నతండును గాశికరిగి మణికర్ణికఁ దీర్థమాడి విశ్వనాథు
దర్శించి తద్దివ్యజ్యోతిర్లింగంబు గనుంగొని పరమానందకందంబనియును బిం
డీభూతంబైన త్రైలోక్యసారసర్వస్వంబనియును దుగ్ధాబ్ధిసముద్భవంబగు సు
ధాపిండంబనియును గైవల్యవల్లీమతల్లీస్తంబకంబనియును మోక్షవృక్షఫలం
బనియును స్వాత్మావబోధపాదపంబునకుఁ బ్రథమాంకురంబనియును బ్రహ్మర
సాయనంబనియును లింగకైతవంబున నాకారంబు భజించి నయనాకారత
త్వంబనియును నానారత్నప్రపూరితంబైన బ్రహ్మాండభాండంబనియును బు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ష్వగర్భంబైన నిర్వాణలక్ష్మీకేశపాశంబనియును సంసారమోహవ్యూహగా
ఢాంధకార విధ్వంసనబ్రధ్న మండలంబనియును నమృతకల్యాణశ్రేణి రమణీ
శృంగారలీలాదర్పణంబనియును నిశ్శ్రేయసశ్రీకరక్రీడాకందుకంబనియును నప
వర్గోదయాద్రిసుధాకరబింబంబనియును భావించి భావించి వితర్కించి నమస్క
రించి యొక్క పుణ్యాశ్రమంబున శుభవాసరంబున లింగస్థాపనంబు చేసి తత్సమీపం
బున వత్సరద్వయంబు ఘోరంబైన తపంబు చేసె నంత నొక్కనాఁడు॥ శా॥ ఆవిర్భా
వము నొందెను నిర్జరవిభుం డైరావణారూఢుఁడై। యావైశ్వానరుచక్కఁగ
ట్టుమరబాహాస్తంభదంభోళియున్। గ్రీవాలంకృతితారహారలతికారింఛోళికే
ళీసఖ। గ్రైవేయాభరణాభిశోభియును నై కాశీప్రదేశంబునన్॥ గీ॥ జంభవై
రివిరోధిసాక్షాత్కరించి। వరము వేఁడుము నీతపోవైభవమున। కనఘ మెచ్చితి న
ముచిసూదనుఁడ నేను। నాపుమను నాశచిష్మతీనందనుండు॥ క॥ ఏవరము వేఁ
డనిన్నునుఁ। దేవేంద్రా నీకు నాకధీశ్వరుఁడగు కా। శీవిశ్వనాయకమహా। దేవు
నినర్థింతు వరమధికతరభక్తిన్॥ వ॥ అనుటయు॥ గీ॥ శ్రీమహాదేవుఁడనఁగఁగా
శీపతియన। విశ్వనాయకుఁడన నొక వేల్పుగలఁడె। యేను పాలింతుఁ ద్రైలోక్య
మేనునఖిల। దేవతాచక్రవర్తిన్ సందియము లేదు॥ క॥ నాకంటెనధికుఁడెవ్వఁడు।
లోకత్రయమున మనంబులో విశ్వాస। స్వీకారమేలవదలెద। వాకాంక్షింపం
గరాదె యభిమతవరముల్॥ అనుటయు॥ క॥ ఏలాయీమాటలఁబని। పాలో
మీవరుఁడ నీప్రభావము కంటె। కాలుని ప్రభావము సునీ। త్రైలోక్యంబెఱుఁగ
వలదె తగవతిపలుకన్॥ మ॥ అడుగన్నిన్ను వరంబు వేగమయ హాల్యాజారవి
చ్ఛేయునా। కుడురాజార్ధవిభూషణుండు వరమీనున్నాఁడు యుష్మాదృశుల్।
బడుగుల్ వాంఛితమీసమర్థులె వృథాలాపప్రబంధంబులన్। జడివెట్టంబనిలే
దు మిన్నకతపశ్చర్యావిరోధంబుగాన్॥ వ॥ అనియుల్లసంబాడినంగటకటంబడి
బిడౌజుండుద్గీర్ణసురాయుధంబు విబుధవిరోధివధూవైధవ్యదీక్షాదానదేశి
కంబును నిర్ధూమధూమకేతనజ్వాలాజాలజటిలంబును నగు వజ్రంబు గేలంబూ
నివైశ్వానరుముందఱఝుళిపించిన॥ శా॥ దంభోళిజ్వాలనాభిఘట్టనమునన్ ధై
ర్యంబుపోనాడియున్। గంభీరస్థిరభక్తివైభవమునం గాశీపురాధీశ్వరున్ శంభున్
శంకరు నీలలోహితునుమానాథున్ విరూపాక్షుని। సంభ్రమంబొప్పఁదలంచుచుం
ద్విజుఁడు మూర్ఛంబొందెఁ దీవ్రవ్యథన్॥ వ॥ ఆసమయంబున॥ సీ॥ వికటపా
టలజటామకుటకోటిపినద్ధముగ్ధచంద్రుఁడు జగన్మోహనుండు। గళమూలకఠో
రకాలకూటకళంకకజ్జలుండర్ధార్థికల్పతరువు। కుటిలకుండలిరాజకుండలా
లంకారమండితుండానతాఖండలుండు। భసితధూళిచ్ఛటాపాళిసమిద్ధాళి తా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లాంగుండవిశ్వాధికుండు। విశ్వనాథుండు గాశికాధీశ్వరుండు। లీలఁ బ్రత్యక్ష
మైవచ్చి లెమ్మనవత్స। యనినఁ జైతన్యమందిదిగ్గనఁగ లేచె। శంభుభక్తిపరుండు
వైశ్వానరుండు॥ వ॥ ఈశ్వరుండును వైశ్వానరునాదరించి విశ్వోత్తరంబైన
యాయగ్నిలోకంబునకధీశ్వరుని జేసి యంతర్హితుండయ్యెఁ గృహపతిపరమే
శ్వరానుగ్రహంబున దీర్ఘాయుష్మంతుండును దిక్పతియునై చరితార్థత్వం
బునొంది నిజవాసంబునకువచ్చె నిది వైశ్వానరువృత్తాంతంబు॥ గీ॥ అనినఁ బ్రి
యమందిశివశర్మయంబుజాక్షు। కింకరులకిట్టులని మెనక్షీణభక్తి। నిఋతిలో
కంబు మొదలయిననిఖిలలోక। ములును జూపుఁ డనుక్రమంబునను నాకు॥
వ॥ వైవస్వతలోకంబు మున్నెఱింగితిన టమీఁదిలోకంబు లెఱుంగవలసియుం
డుననిన నారు మహాత్మా సంయమనీపురంబున కవ్వలజాతిమాత్రంబున రాక్ష
సులై యనుజ్ఝిత శ్రుతిమార్గులు నపరద్రోహులు దీర్ఘస్నానపరులు దేవ
పూజాపరాయణులు దానదయాక్షాంతి దాంత్యస్తేయసత్యాహింసా నిరతు
లుసర్వభోగసములునైన పుణ్యజనులకునివాసంబై నిఋతిలోకంబొప్పచుం
డు॥ గీ॥ తీర్థములయందువిధిమీఱి తెగినపుణ్యు। లనఘయీలోకమునను నుం
దురాత్మహనన। మొక్క కాశీపురంబునఁ దక్క నొండు। తీర్థములయందుఁ
బాపంబు దెచ్చునండ్రు॥ వ॥ ఈలోకంబునకధీశ్వరుండైన దిక్పతిచరిత్రంబు
చెప్పెదము సావధానమతివై యాకర్ణింపుము॥ సీ॥ వింధ్యాద్రినడుమ నిర్విం
ధ్యాతటంబునఁ గానలోనొక్క పక్కణముగలదు। పింగాక్షుఁడనియెడు పేరి
వాఁడా వెంటఁ బల్లెయేలెడు భిల్లపరివృతుండు। క్రూరకర్మపరాఙ్ముఖుండక్రూ
రాత్ముండు వ్యాఘ్రాదిదుష్టసత్వములఁ దక్క। దండింపఁడితరసత్వములనేణా
దుల నాఖేటమార్గంబునం దబ్రతుకు। విశ్వసించిన నీరుద్రావిననునిద్ర। పోయి
సను జూలుకొన్నను బొర్లుచున్నఁ। దెవులుపడ్డను గుంపైనదిట్ట చెడినఁ। జంపఁ
డనుకంపనెట్టి హింసంబునైన॥ సీ॥ ఫలమూలములనామపక్వాశనంబులద
ధిపయఃక్షౌద్రాజ్యతక్రములను। శిశిరాంబువులఁ దృప్తిసేయుసంబడమిచ్చుఁ
బాదరక్షలునాతపత్రములును। దాళవృంతములువస్త్రములుగోవణములునొ
సఁగురోగార్తుల నుపచరించుఁ। దస్కరబాధనొందకయుండ నెడరైన యట
వీస్థలంబున ననుపుఁ బెట్టుఁ। దీర్థములుపోవువారికి దివసదివస। మటువిశేషిం
చి కాశికి నరుగునట్టి। పుణ్యులకుఁ జేయుసత్కారములు నెరవుగఁ। బింగళాక్షుం
డుశబరరాట్పుంగవుండు॥ గీ॥ సంతతంబును నాశీర్వదింతురతని। దీర్థముల
కేగువారు సంతృప్తినొంది। యగ్నిహోత్రాంతములనుజపాంతములను। భో
జనాంతములనుదృప్తిపూర్వకముగ॥ క॥ దక్షుతని నివ్విధమునఁ బిం। గాక్షుఁడు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సంతతముదీర్ఘయాత్రాపరులకు। రక్షింపనటవినగరస । దృఢుండై యుండెఁ గొన్నిదినములు పేర్మికి॥ వ॥ అంత నొక్కనాఁడతనిపితృవ్యుండారకుండను లుబ్ధకుండు దెరువుగట్టితీర్థయాత్రాపరులైన కార్పటికులఁ గాంచి కొనియెనప్పు డప్పురుసవారుగలగంబాటి మొరయునుంగూఁతయునుఁ జెట్టిరి యిట్టువడిబిట్టు గల్పారంభసమయసముజ్జృంభమాణకపటకిటికైటభారాతికంఠనాళకఠోర ఘుర్ఘురధ్వానఘుర్ఘురంబైన యానిఘోషంబాకర్ణించి యటమున్న దైవయోగంబునం దొరంపువేఁటకు వెడలి నికటప్రదేశంబుననున్న పింగళా ఖ్యుండుచై చ్చన్నంబున నోహో వెఱకుం డేనుగలుగమీకు భయంబేల యనిపేరువాడి క్రీడికురుబలంబుపైఁ గవయు చందంబునఁగవసిపుంఖానుపుంఖం బుగాఁదీవ్రమార్గణంబులునిగుడించి లుంటాకులం దోలియోటవడకుండ సా ర్థవాహులంగడపి పుచ్చి విమలతరశబరవరసుభట కఠినతరభుజపరిఘువల యవలయిత పృథులధనురుదితనిశితశరశతఖచిత సకలశరీరుండై వెదురుపెరి గినయందంబునవీరశయనంబునశయనించి విగతప్రాణుండై పరోపకారపుణ్యా నురూపఫలంబునదిగీశ్వరత్వంబునొంది నిర్మృతియయ్యెని నిర్మృతిలోకంబున కు త్తరంబున॥ గీ॥ వరుణదేవునిలోకంబుధరణిదేవ । యిందునుండెడుపుణ్యా త్ములెవ్వరనిన। వాపికాకూపకాసారవారిపద్మ। వాటికోద్యానకల్పనావ్యా ప్తిపరులు॥ సీ॥ తరుణేందుమహాళిపై ధారాంబుకుంభంబునియమవ్రతంబుగా నిలిపినాఁడు। తనియఁదియ్యనిపంచదారపానకములు భూసురోత్తములకుఁబో సినాఁడు। చల్లఁగానెడరుచేఁజలివందిరులువెట్టి యధ్వనీనులదప్పి యార్చినాఁ డు। దీర్ఘయాత్రాపరాధీనమానసులకు నుదకుంభ్యపానత్తులొసఁగినాఁడు। వెళ్ళిలోనేయుపాయంబు వెంటనైన। మునుఁగకుండగజంతువుమనిచినాఁడు। గారవంబునవరుణలోకంబునందు । నిండు వేడుకసుఖియించుచుండువాఁడు॥ గీ॥ పుణ్యతటినులకవతారభూములందు। శిలలసోపానపజ్క్తులు చేర్చినారు। జనులసంకిళ్లువిడపించిపనిచినారు। వరుణలోకంబునందున్నవారలనఘ॥ వ॥ ఈ లోకంబేలు దిక్పాలకుండువరుణుండు జలాశయాధిపతి యాదఃపతిసర్వకర్మ సాక్షి యితనియుత్పత్తియాకర్ణింపుకర్దమప్రజాపతినందనుండు శుచిష్మం తుండనువాఁడుధైర్యమాధుర్యవైశారద్యాదిశోభనగుణసంపన్నుండతఁడు చిఱుతవయసున సంగడీలయిన బాలకులతోడంగూడ యచ్ఛోదంబనుకొలన సలిలక్రీడలునలుపుచుశింశుమారంబుచేతంబట్టువడియెఁ దోడిబాలకులుభయ భ్రాంతస్వాంతులై యేతెంచి దేవార్చనా సమయంబున సమాధినిష్ఠుండైన యాతనితండ్రికత్తెఱంగువిన్నవించిరి విజ్ఞాతసుతవిపత్తియయ్యును జిత్తంబు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చలింపనీక యత్తపోధనసత్తముండభిధ్యానమార్గంబున బ్రహ్మాండంబులభువనంబులభూతంబులం జంద్రసూర్యనక్షత్రతారకంబులం బర్వతంబులవనంబులనదులసముద్రంబులనంతరీపంబుల నానాదేశయోనులం దదీయస్థానంబుల వాపీకూపతటాకకుల్యాపుష్కరిణులంజూచి యందొక్కకెందమ్మికొలనమునికుమారులతోడంగూడినిమజ్జనోన్మజ్జనంబులరంజిలం గరయంత్రనిర్ముక్తసలిలధారాభిషేచనంబుల సముద్ధమరకాండ మడ్డుడిండిమధిమధిమ ధ్వానంబుల దారకుండు విహారంబు సలుపుటయు నప్పూర్ణేందుబింబవదనునిందుబింబంబుంబట్టంబఱతెంచురాహువుంబోలె నొక్కమహాగ్రాహంబుసమగ్రాగ్రహంబునం బఱతెంచిపట్టుటయు నమ్మౌనిసరసబిసకిసలయకుసుమసుకుమార దేహుండగునక్కుమారునుక్కడండనంబులువోలెందనరెండుకోఱలంబట్టాదిక ననకమెయిమెయింగబళించి కసుగందకుండ జలాధిదేవతాసమీపంబునకుం దెచ్చుటయు నచ్చిగురాకుబోడి యతనిసరిత్పతిసమ్ముఖంబునం బెట్టుటయునంతలోనంగ్రోధరక్తాంతలోచనుండునుద్రిశూలపాణియునగునొక్కదివ్యపురుషుండుపరుషదృష్టిఁ బ్రేక్షించి సలిలాధ్యక్షునధిక్షేపించి యోయి వరుణాలయకరుణారహితుండవై కర్దమప్రజాపతితనయు శివభక్తశిశువునక్రింబుంబంచిదంష్ట్రాక్రకచంబులంగబళించి తెప్పించితి మేలుగాకేమి నీలలోహితునిప్రభావంబునీ కెఱుంగనచ్చునేయని ఝుంకించిపలుకుటయునాతంకంబునొందియుదన్వంతుండాడింభునలంకరించిశంభుకింకరునకిచ్చిపాశనిబద్ధంబగునమ్మకరంబునతనికొప్పనంబుచేసి తత్సమేతుండై పరమేశ్వరునిసన్నిధికింజని బహుప్రకారంబులనుతియించి యపరాధంబువలనవిముక్తుండగుట నద్దేవుండువనుపంబ్రమథుండు జలగ్రాహంబుతోడంగూడంగుమారునియొద్దకుం గొనివచ్చుటయుంగాంచెనదియప్రణిధానావసానంబయ్యె నేత్రోన్మీలనంబాచరించి యప్పరమమాహేశ్వరుండు॥ సీ॥ గ్రాహదంష్ట్రాటంకికాశిఖాగ్రముసోకికందిన జఘనభాగంబుతోడ। నుదకబిందుకలాపముట్టియుట్టి పడంగంగర మొప్పుమద్దుగూకట్లతోడ। నవుణాంచలంబులైయరవిందగర్భపత్రములంబోలువిలోచనములతోడ। బహులయాతాయాతపరిపాటిం బాటిల్లు గఱువంపునిట్టూర్పుగాడ్పుతోడ। సంభ్రమంబుననచ్చోటనరసివెడలి। మేటినక్రంబునం దెడత్రాటంబట్టి। వచ్చుతనకట్టెదురనున్నవానింబుత్రుం। గాంచెదుర్దమతేజుండుగర్దముండు॥ వ॥ అట్లుగాంచి॥ క॥ చరణాంభోరుహయుగళీ। పరిసరమునం జక్కసాగిప్రణుతియొనర్పం। గురుండుప్రమోదంబారంగం। బరిరంభముచేసెం జచ్చిబ్రతికినకొడుకున్॥ గీ॥ అనఘశివశర్మయిట్టిచోద్యంబుగలదె! యభవు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వర్తించు వేళసమాధినుండె। కొడుకు దేసనై నయన్నిపోకలునుజూడఁ। గడచె
నూఱునునై దేవ్లకర్దమునకు॥ వ॥ కర్దముండునుసతిక్రాంతంబైన యద్దీ
ర్ఘకాలంబు మహాకాశధ్యానతాత్పర్యనిష్ఠాతిశయంబున ముహూర్తమా
త్రంబునుంబోలెఁగడపె ననంతరంబశుచిష్మంతుండును సముచితప్రకారంబు
నందండ్రియనుజ్ఞవడసి వారాణశీపురంబునకరిగి లింగస్థాపనంబు సేసి పంచవర్ష
సహస్రంబులుదపంబాచరించి ప్రత్యక్షంబైన పరమేశ్వరునివలన వరుణపదం
బువరంబునడసిరత్నాకరరత్నసరిత్సరఃపల్వలంబులకు వాపీకూపతటాకంబు
లకుంబడమటిదిక్కునకధీశ్వరుండయ్యెఁ గాశియందుఁ గాదర్దమి ప్రతిష్ఠితం
బైన మణికర్ణేశ్వరలింగంబునకునిర్ఋతిభాగంబునవరుణేశ్వరాహ్వయంబై
నశంభులింగంబును బ్రసిద్ధంబైయుండు నాలింగంబు సేవించినవారికి సంతాప
భయంబును నపాయమరణభయంబులును మొదలైన భయంబులుపుట్టకుం
డునిదివరుణలోకవృత్తాంతంబు॥ సీ॥ అచెగంధవతిచూడు మవనీసురోత్తమవ
రుణలోకమునకుత్తరమునందు। నిమ్మహాపట్టణంబేలుగంధవహుండు భవుకృ
పనీతఁడీ పదముగాంచె। నాదిఁగశ్యపునిచాయాదుండు పూతాత్ముఁ
డను పేరిబ్రాహ్మణుండనఘుయితఁడు। తరుణేందుధరు రాజధానివారాణశినయు
తాబ్జములుదపంబాచరించి।లింగసంస్థాపనంబుగల్పించిలింగ। మధ్యమునయం
దుగంధర్వమథనుఁగాంచి। జ్యోతిరభ్యంతరస్థునావ్యోమకేశు।సంస్తుతించెనతం
డువిస్పష్టఫణితి॥ వ॥ దేవ దేవమహాదేవ దేవాయభయప్రదబ్రహ్మనారాయ
ణేంద్రాదిసర్వదేవవరప్రదసంస్తుత్యుండవు స్తోతవు స్తుతివిసగుణుండవు నిగుణ
ణుండవు నామరూపవివర్జితుండవిచ్ఛాజ్ఞానక్రియాశక్తులునీయవి యొక్క
రుండవయ్యును శివశక్తిభేదంబు నద్వైతంబుభజియింతునీదక్షిణాంగంబచ్యు
తుండు చంద్రసూర్యాగ్నులునీనేత్రంబులు నీనిశ్వాసంబుశ్రుతులు నీప్రస్వే
దాంబువులునదులునీశ్రోత్రంబు సమీరంబునీభుజంబులుదిక్కులునీముఖంబు
లుబ్రాహ్మణులునీబాహువులు రాజన్యులునీయూరువులు వైశ్యులు నీపదం
బులు శూద్రులు నీకేశంబులంబుదంబులు నీవుప్రకృతిరూపంబున బ్రహ్మాం
డంబుసృజియింతు నీయందు సర్వభూతంబులు నీవసర్వభూతమయుండవనియ
నేకప్రకారంబులం బూతాత్ముండుసంస్తుతింపంబ్రసన్నుండై పరమేశ్వరుండ
తనికోరిన దిక్పాలక పదంబిచ్చి తన మూర్తులయందునంశంబుప్రసాదించి
సర్వగత్వంబును సర్వగత్వావబోధకత్వంబును బ్రాణాపానాది పంచమూ
ర్తిత్వంబునొసంగె ననఁడు కాశీక్షేత్రంబున జ్యేష్ఠేశ్వరుని పశ్చిమభాగంబు
నవాయుకుండంబు నుత్తరంబునఁ బ్రతిష్ఠించినపవమానేశ్వరునకు నవ్యాక్షే

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

11 పంబున భోగమోక్షప్రదత్వంబుసమర్థించి యంతర్హితుండయ్యె నిది గం
ధవతివృత్తాంతంబు॥ క॥ నిగమజ్ఞాగంధవతీ! నగరమునకుఁదూర్పుదిక్కున గు
ణాధారం! బగుపట్టణము డెయలకా! నగరంబది యేలుయక్షనాథుఁడుగరిమన్॥
వ॥ అక్కుబేరునిచరితంబువినరించెద నాకర్ణింపుము॥ గీ॥ భూసురోత్తమ
కాంపిల్యపురమునందు! యజ్ఞదత్తాఖ్యుఁడొక్కబ్రాహ్మణుఁడుగలఁడు! వేద
వేదాంగవేదార్థవిత్తముండు! యజ్ఞవిద్యావిశారదుండాద్విజుండు॥ గీ॥ అతని
పుత్రుండుగుణనిధియనెడువాఁడు! దర్పకునితోడిజోడు సౌందర్యరేఖ! నెయ్యా
మలరంగగురులుపనీతుఁ జేసి! చదువఁ బెట్టిరివానినాచార్యునొద్ద॥ క॥ ద్యూత
క్రీడారతుఁడై! యాతఁడుకితవులునుదానునాపురిసాయం! ప్రాతస్సమయము
దిరుగుస! పేతనిజాచారుఁడగుచు నెల్లెడనటన్॥ సీ॥ బ్రాహ్మణాచారంబుపరి
హాసకము సేయు నగ్నిహోత్రవిధానమన్ననలుగు! సంధ్యాభివందనశ్రద్ధయు
జ్జన సేయు గీతవాద్యవినోదకేళిఁదగులుఁ! బాషండభండదుర్భాషలావర్తిం
చు ద్యూతకారులతోడి యుద్దివసయు! ధాతువాదులమీఁదఁదాత్పర్యమొన
రించుఁ జెలిమివాటించునాస్తికులతోడ! నటులమన్నించుహర్షించువిటులఁ
జూచి! పీఠమర్దులకొనరించుఁ బెద్దతికము! కాల వేయులఁ బాటించుగారవిం
చుఁ! జేటకులదీక్షితునిపట్టిసిగ్గువిడిచి॥ వ॥ సజీవనిర్జీవద్యూతంబులనోడినధనం
బులు గితవులకుందల్లిమేనిరవణంబులనమ్మి పెట్టుచుండు॥ గీ॥ తల్లిబోధించుఁ
దత్పరత్వంబుగలిగి! యన్నమీయన్న చెప్పినయట్లచేయు! ధూర్తసంగతివిడు
వుసాధువులతోడఁ! బరిచయము సేయుమనిపుత్రుఁ బ్రతిదినంబు॥ వ॥ దీక్షితుం
డును గృహకార్యాంతరవ్యగ్రుండై కొడుకువర్తనంబు పరామర్శింపక యుం
డె॥ గీ॥ ఎడపఁదడపఁదనూభవుండెచటనుండుఁ! గానరాఁడనిగృహభర్తకాం
తనడుగ! నింతదడవును నాయొద్దనిచటనుండె! యరిగెఁజదువంగననిభర్తకలిప
మొఱఁగు॥ గీ॥ స్నానమాడెనెవార్చెనెసంధ్యయగ్ని! హోత్రమాచరించె
నెయింతిపుత్రుఁడనిన! స్నానమాడెనువార్చెనుసంధ్యయగ్ని! హోత్రమా
చరించెననుచు నువిద మొఱఁగు॥ గీ॥ గొడ్డుపేఁగికన్నబిడ్డండుగావున! నొక్క
రుండ కాననుత్పలాక్షి! ధూర్తుఁడైనవానిదుశ్చేష్టితములెల్ల! నధిపునెఱుఁగ
నీకయడఁచుచుండు॥ వ॥ చూడాకర్మానంతరంబున షోడశవర్షంబున గృ
హ్యోక్తప్రకారంబున నతనివివాహంబుచేసి ప్రత్యహంబును॥ క॥ స్నేహా
ర్ద్రహృదయమైయతి! సాహసకృత్యములుమాన్పసమకొల్పుటకై! యూహా
పోహవిచారస! మాహితగతిఁదల్లిసుతునిమఱిబోధించున్॥ గీ॥ అన్నమీతం
డ్రికోపగాఁడౌనొకాఁడొ! యీపువొనరించుదుర్వృత్తమెఱిఁగెనేని! గల్లత

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సములుపలుమాఱుగప్పిపుచ్చు । నట్టినామీఁదఁజంపంగనలుగకున్నె॥ సీ॥ స
చ్ఛ్రోత్రియులుననూచానులు సోమపీథులునైనకులము పెద్దలఁదలంచి । రా
జమాన్యుఁడుసత్యరతుఁడువినిర్మలా చారవంతుండైనజనకుఁదలఁచి । భాగ్య
సంపదయందుఁబతిదేవతలతోన నెన్నంగఁదగియెడునన్నుఁదలఁచి । వేదశా
స్త్రపురాణవిద్యానిరూఢులై వాసికెక్కినతోడివారిఁదలఁచి । చెట్టయింటిచ
ధారమైశివునికరుణ । నిన్నాటిలునిర్వ చేనేండ్లనిన్నుఁదలఁచి । పదియునాఱ్వత్స
రంబులభార్యఁదలఁచి । గోరతనములుమానురాకొడుకఁగుఱ్ఱ॥ గీ॥అఖిలక
ల్యాణగుణగణాయ త్తయ త్త । మానమౌదార్యతేజఃక్షమాహితుండు । ధైర్య
నిర్జితమందశాహార్యభార్య । తనయ యేలయ్యెకైకోవువినయగరిమ ॥ చ॥ విడు
వకనీవుపట్టణమువీథులవీథులవెఱ్ఱివాఁడవై । చెడుగులఁగూడిధౌర్త్యము
లు సేయుమహీరమణుఁడెఱింగినే । విడుచుమసోమయాజమనువృత్తులుచేకొ
ను నెల్లవంకలకా । జెడుదుముగాదెనీకతనఁజేరయుఁగూడును లేకపుత్రకా॥ గీ॥
పట్టణములోననీవుదర్పమునఁజేయు । కొఱయ్యతనములువీక్షించికూర్మితనయ ।
నవ్వుదురునిన్ను మొదలనానావిధముల । నవ్వుదురుదీక్షితునినవంతరమజను
లు॥ వ॥ అనియంతనిలువక॥ గీ॥ తల్లిబిడ్డకొల్లిచట్టనుచుల్లసంబు । నాడుదురు
నిన్నుఁగూర్చినన్నపరహంబు । దుర్నయంబెల్లనామీఁదఁద్రోచిజనులు । దబ్బ
రలుపల్కువారికడ్డంబుగలదె॥ క॥ అవినయనిధానమగునీ । నవయౌవనశై
శవములనడిమివయస్సుం । గవిసినవ్యసనోద్రేకంబవగాఢముదీనివహానవయ్య
తనూజా॥ వ॥ అని యనేకప్రకారంబులబోధించిన తల్లిమాటలు చెవులుసో
కనీకయిట్టట్టనకయూరకుండె మృగయామద్యపై శున్యవేశ్యాశౌర్య దురోదర
పరదారాభిలాషంబులదోషంబులు నవయౌవనారంభంబున సంభవించెనేని
వానింబరావర్తింప నెవ్వారునేర్తురు గురువచనం బతినిర్మలంబయ్యు సలిలం
బునుంబోలెశ్రవణస్థితంబై యాభవ్యునికి శూలపుట్టించును యథార్థనామ
ధేయుండగునగ్గుణనిధి యథాపూర్వంబు దుర్వర్తనంబులందిరుగుచుండ నొ
క్కనాఁడు॥ సీ॥ దర్శనంబిచ్చె నెద్దానిఁగోమటిక్రొత్త పాడచూపనేతెంచిభూ
భుజునకుఁ । దసకిచ్చె నెద్దానిదారాంబుపూర్వంబు పుణ్యకాలమునందుభూమి
భర్త । దానిచ్చె నెద్దానిధర్మగేహినిమైన సోమిదమ్మకుమనఃప్రేమమలరఁ ।
దఱిచూచియిచ్చె నెద్దానిఁబట్టికిఁదల్లి జూదమాడిననెపైఁడిసుట్టికొనిన । నట్టినవర
త్నమయమైనయంగుళీయ । కంబుయజ్ఞావభృథపుణ్యకర్మసాక్షి । నీటిలోనొ
క్క జూదరివ్రేలనున్నఁ । జూచెఁగనుఱెప్ప వేయకసోమయాజి॥ వ॥ చూచి తన
సొమ్మౌట యెఱింగి దీక్షితుండు తత్క్రీడాజీవునుఁగదిసి కేలువట్టియొత్తి యా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యంగుళీయకంబునీ కెట్టుగలిగె నున్నరూపు చెప్పవలెనప్పుడె జెప్పితేని భూపాలుస న్నిధిం బెట్టి నిజంబు దెలిపి దండింపింతుననిన జూదరిసేతనయుండు గుణనిధి నెత్తంబుననోడినవి త్తంబునకై యీయంగుళీయకంబు నాకిచ్చె మఱిబంగారు భృంగారుకర్కరీకళాచికలుతలియలుపళ్లెరంబులు తామ్రపాత్రంబులారకూటఘటంబులన్నియుం బాకట్టువెట్టియు దురోదరక్రీడాపరాయణుండై పట్టణంబులోనంజరియించుచున్నవాఁడు॥ గీ॥ అక్షధూర్తులలోననీయనుఁగుఁగొడుకు । దొరయునంతటియక్షధూర్తుండు లేఁడు । క్షితితలంబునయాగదీక్షితులలోనఁ। గీర్తికినీయట్టియాగదీక్షితుఁడు లేఁడు ॥ వ॥ అనినవిని లజ్జాక్రోధంబులుమనంబులో ముప్పిరిఁగొన యజ్ఞదత్తుండర్ధముండితుండై సమూర్ధంబున నీర్కాలివిదోవతి నతిముడిఁ జుట్టుకొని యింటికేతెంచి మొగంబుగంటువెట్టుకొని సోమిదమ్మయేమి సేయుచున్నదానవిటురమ్ము నీకొడుకెక్కడం బోయెం బోవుఁగాకేమి నాయుత్తమాంగుళీయకంబు దెమ్మ ॥ శా ॥ అంగోద్వర్తనవేళనీవు దరహాసాంకూరముల్లోచనా। పాంగప్రాంతములందిగుర్పనొకసయ్యాటంబు గల్పించినా। యంగుళ్యాభరణంబుపుచ్చుకొనవాయాయుంగరంబిప్పుడే। శృంగారింపనిచేతిఁబావకునకుం జేయన్ హవిర్భాగముల్॥ వ॥ అనినసద్దీక్షితాయిని యద్దీక్షితునకిట్లనియె॥ సీ॥ మధ్యాహ్నసంధ్యాసమాగమంబిదిదీర్ఘ మపథరింపుము సంధ్యయాచరింపు। మగ్నికార్యముదీర్పుమ భవుఁబూజింపుము పంచమహాయజ్ఞసమయంబవగును । మొగసాలనున్నారుజగతీసుపర్వులు గ్రాసార్థులగుచుఁబెక్కండ్రతిథులు । పక్వాన్నములుశాకపాకాదికంబులు చల్లనాఱినయేనిచవులుదప్పుఁ। బదిలముగమందసమునందుబరిణలోన । నునిచిదాఁచిన బానమీయుంగరంబు। దీరదిప్పుడుపెట్టె శోధించిచూడ । నారగించినపిదప నేనధిప తెత్తు॥ గీ॥ అనినవినిసోమయాజికోపాగ్రహమునఁ। దత్తరించుచువడి సోమిదమ్మఁబలికె। నవునెసత్పుత్రజనయిత్రివవునెసాధ్వి। యవునెసూనృతభాషిణియా నెభార్య॥ సీ॥ స్వాధ్యాయమెన్నండుఁ జదువంగఁబోకుండఁ బోలునెచదువంగఁబోయెననుట। తెల్లవాఱఁగనేటఁదీర్థమాడకయుండ ననురూపమే తీర్థమాడెననుట। సమయానుకూలతసంధ్యవార్వకయుండ నైదగ్ధియే సంధ్యవార్చెననుట। అఱితోడనగ్నిహోత్రము వేల్వకుండంగ విజ్ఞానసరణియే వ్రేల్చెననుట। కల్లలాడంగఫలమేమిగలిగెనీకు। మాటిమాటికినేను నీమాటనమ్మి। యరసిరక్షింపనేరకయనుఁగుఁగొడుకు। భ్రష్టుఁజేసితినేమిచెప్పంగగలము ॥ సీ॥ ఏడఁబోయెనొకదా బేడులామంజిష్ఠ పెనుఁబండువునఁబైటఁబెట్టఁజాలఁ। దాకట్టునడదెయింతకు వైశ్యగృహమున ఘనపుబంగారుభృం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గారకంబు। పట్టసూత్రమయంబుపసిఁడియొడ్డాణమే యిగురుబోఁడికటీరమె
క్కనొక్క। శశికాంతదీపికా స్తంభలీలారత్న సాలభంజికయెందు సాగె
నొక్క। యెచటనున్నదియో రత్నఖచితమైన। హంసతూలికడోలావిహార
తల్ప। మూఁచముట్టుగనీవునీయింటికొడుకుఁ। బాడుచేసితిగృహమునిర్భా
గ్యులార॥ గీ॥ చాలునింక నాపాలికిఁజచ్చినాఁడు। కొడుకుగుణనిధియనువాఁ
డుకులవిషంబు। తిలలుదర్భయునుదకంబుఁజెత్తుగాక। యేనివాపాంజులుల
వానికిత్తునిపుడు॥ వ॥ కుపుత్రత్వంబుకంటె నపుత్రత్వంబుమేలు కులపాంసనుం
డైనవానినొక్కనిందృజించి కులంబురక్షించుట నీతియకదాయనిపలికి కోపా
వేశంబునఁ బెదవులదరఁ గటతటంబులదర భ్రూకుటినిటలంబున నటింపఁ గ
టాక్షంబులం గెంపుగదురం గటకటంబడుచు నాహ్నికంబయిన క్రియాకలా
పంబు నిర్వర్తించి యాగ్రహంబు గృతార్థత్వంబునొందం గొన్నిదివసం
బులకు నొక్కశ్రోత్రియునిపుత్రిం బెండ్లియాడి యజ్ఞదత్తుండు గృహస్థధర్మం
బునిర్వర్తించుచుండె సంతకమున్న గుణనిధితండ్రికోపం బెఱింగి యింటికిం
బోవకుండి యెక్కడేనియుంజనువాఁడనని మనంబుననిట్లనివితర్కించె॥ గీ॥
ఏమిసేయుదు నెక్కడికేగువాఁడ। ధనమునిప్పచ్చరంబువిద్యయుహుళిక్కి। పె
ట్టసాగెడునాచేయిభిక్షసేయ। నెట్టునేరుచు దైవంబయెఱుఁగునింక॥ గీ॥ ఏభ
యంబును నెచ్చోట నెనయ లేదు। నరున కెప్పాటవిద్యాధనంబుధనము। చోర
బాధాదికముల చేఁజూఱవోవు। ధనముధనమాన యెన్నిచందములఁదలఁప॥
గీ॥ అక్కటకటమరోదరవ్యసనమెట్లు। యాయజూకవిశిష్టాన్వవాయమెట్లు।
యెట్లుచేసినఁ జేయుఁగాకేమనంగ। నేర్చువారము విధిదయానిస్వహృదయి॥
చ॥ అరుణగభస్తిబింబ ముదయాద్రిపయింబొడ తేరగిన్నెలోఁ। బెరుగునువం
టకంబు వడపిందెలునుంగుడువంగఁ బెట్టుని। ర్భరకరుణాధురీణయగుప్రాణము
ప్రాణము తల్లియున్నదే। హరహర యెవ్వరింకఁ గడుపారసి పెట్టెదరీప్సితాన్న
ముల్॥ వ॥ అనుచు నెందేనియుంజని యెనంత॥ మాలిని॥ ఘుసృణకుసుమమాలా
కోటిపాటల్యలీల। న్గిసలయములచాయంగేరచంచూపుటశ్రీ। విసృమరసృమ
రోర్ణావిభ్రమప్రోషిమింటన్। బిసరుహహితుడీ ప్పుల్ పింగళత్వంబునొందెన్॥
గీ॥ పాటలాంశుజటాభారభాసురుండు। భార్గవుఁడువోలెనోలాడభాస్కరుండు।
రాగరక్తచ్ఛటానిర్ఝరప్రపూర్ణ। చరమసంధ్యాశమంతపంచకనదముల॥
వ॥ వెండియుఁదారకూటపాటలకోమలాతపంబై వాసరంబు పలుకం బాశా
సస్త్రాదికిరీటకూటంబున దరవికచవిమలకుసుమమంజరీపుంజంబునుంబోలె మి
హిరబింబంబు చూపట్టెఁజరమధరాధర ధాతుధారాప్రవాహంబునుంబోలెసం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ధ్యారాగంబుగగనచక్రంబునాక్రమించెఁ జైత్యద్రుమంబులు విద్రావణద్రో
ణకాకకా కాకారకాకలీకోలాహలకులకులాయంబులయ్యె నంధకరిపుకంధ
రామూలకాలకూటచ్ఛాయాపాణింధమంబై యంధకారంబుబ్రహ్మాండమం
డలంబునాచ్ఛాదించె రజనీశక్తిముక్తాఫలంబులుచుక్కలువొడిచె భవిష్య
ద్వాసరకరకరప్రరోహబీజాంకురంబులుంబోలెఁ బ్రదీపంబులు భవనాంతరం
బుల వెలింగె నప్పుడుగుణనిధి పేరాఁకలి పేర్చ కార్చిచ్చునుంబోలెఁ బెచ్చువె
రిగియందందకడుపుమండింపనంటకం బెక్కడఁగలుగునోయనిచింతాక్రాంతుం
డై యున్నయవసరంబున నద్దినంబురాత్రి శివరాత్రి యగుటం జేసి శైవుండొ
క్కరుండు నగరబాహ్యప్రదేశంబున నొక్క శివలింగస్థానంబున జాగరంబు
జేసి నాలుగుజాలు నుపహారంబు సమర్పించువాఁడై నియమవ్రతంబుపూని
భక్తివిశ్వాసతాత్పర్యాతిశయంబున॥ సీ॥ మరిచిధూళీపాళిపరిచితంబులుమా
ణిబంధాశ్మలవణపాణింధమములు। బహుళసిద్ధార్థజంబాల కాండంబులు
పటురామఠామోదభావితములు। తింత్రిణీకరసోపదేశధూర్ధరములుజంబీ
రనీరాభిచుంబితములు । హయ్యంగవీనధారాభిషిక్తంబులు లలితకుస్తుంబు
రూల్లంఘితములు। శాకపాకరసావళీషాడవములు। భక్ష్యభోజ్యలేహ్యంబులు
పానకములు । మున్నుగాఁగల యోగిరంబులుసమృద్ధి । వెలయఁగొనివచ్చె
నొండొండవివిధములను॥ వ॥ అప్పుడుభూసురప్రవరుండు నాసికాపుటకుటీ
కుటుంబియగు పక్వాన్నగంధంబు గాలివెరవుననాఘ్రాణించి యాయన్నంబు
నాకునెబ్బంగిఁగుడువ నమకూఱునోయని యప్పరిమళంబు సవపట్టుకొని పో
యి శంభుభవనద్వారంబునంగూర్చుండి నృత్తగీతవాద్యంబులు ప్రవర్తిల్ల
సరిప్రొద్దుపోవునందాఁక జాగరంబుచేసి యంతంతసాగి ప్రజలుచొక్కుమడం
గియుండదానయ్యవసరంబున॥ సీ॥ కట్టాయితంబుగాఁగటిమండలంబునఁదీర్చి
దట్టీచేలదిండుగట్టి । తలుపుగిఱ్ఱనకుండఁదరిమికొంచెంబైన యోరవాకిట దె
హమొయ్యఁజొనిపి। మునివ్రేళ్ళులొయ్యొయ్య మోపిచప్పుడుగాని పరిపాటిప
వనంబుపట్టినడచి। దీపాంకురచ్ఛాయఁదెలివిసాలనియట్టికొనచీఁకటినిలోనిక్రొ
నరఁజొచ్చి। పళ్ళెరములందపూపసూపములతోడ। ననఁటిపండులతోడ నా
జ్యంబుతోడ। దధిపయఃక్షౌద్రబహుపదార్థములతోడ। ధవళకలమాన్న
మీక్షించెధరణీసురుఁడు॥ గీ॥ గర్భమంటపదీపికాకలికయపుడు। దశచెడఁగ
గాలినిర్వాణదశవహింప । దీప్తిసంధుక్షణముచేసి తెలివిపడఁగ । నన్నమీ
క్షింపఁదలఁచెబ్రాహ్మణకులుండు॥ శా॥ గ్రుక్కిళ్ళుమ్రింగుచు నొక్క యోద
న మహాకుంభంబుపేక్షించివాఁ। డకోణంబున మందరశ్మియగుదీపాంకూ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రముల్ మీఁదికై । యొక్కండ్రోచి ఘృతంబు నించి నిజవస్త్రికాంతముం జిం
చిచే। నొక్కఁ డావత్తిగ నేతఁడోఁచెను శిఖన్యోజించె వైశ్వానరుఁ॥ సీ॥ పక్వా
న్నపాత్రంబు పాణిఁ గైకొని బహిర్ద్వారభూమి భుజించు వాంఛ నతఁడు। వెల్వ
డి వచ్చుచో విధివశంబున వాని కాలి వ్రేలొక నియంగంబు దాఁకె। దాఁకిన వాఁ
డు దత్తరపాటుతో మేలు కని మ్రుచ్చు మ్రుచ్చంచుఁ గళవళించెఁ। గళవళింపఁగ
దారగతిక మార్గంబున నాక్రోశ మొనరించి రఖిలజనులు। నన్నపాత్రంబు వి
డువక యనని సుసుఁడు। పాఱె భయవిహ్వలుండయి బయలు పట్టి। వెంటఁదగిలి
తలారులు వెగడు పడఁగ। బాణముల నేసి చంపిరా బ్రహ్మకులుఁ॥ గీ॥ అతనిఁ గొ
నిపోవఁ బనిఁ బూని యమునిభటులు। వరుణపాశాగ్రహస్తులై వచ్చిరపుడు। వా
నిఁ గొనిపోవఁ బనిఁ బూని వచ్చిరపుడు। త్ర్యంబకుని కింకరులు విమానంబుఁ గొం
చు॥ వ॥ అనంతరంబు పట్టిన త్రిశూలఖట్వాంగ ప్రముఖ బహువిధ ప్రహరణపా
ణులగు పినాకపాణి భటులం జూచి భీతచిత్తులై కృతాంతకింకరులు కరపంక
జంబులు మొగిడ్చి యిట్లనిరి॥ గీ॥ అభవుకింకరులార మహాత్ములార। తగవు
ధర్మంబు పాశిపంతంబు దెలియు। మీకునడ్డంబుగల దెమ్ముల్లోకములను। నెం
తవారము మేము మీ యెదుర నిలువ॥ వ॥ వీఁడు కులాచారహీనుండు వీఁడు పితృ
వాక్యపరాఙ్ముఖుండు సత్యశౌచ పరిభ్రష్టుండు సంధ్యాస్నాన వివర్జితుండు
శివనిర్మాల్యఘాతర్ఁ వీని యందొక ధర్మంబు లేశంబు గలిగిన నానతిండు విని
యెదము వీని పుణ్యాపుణ్య వివేకంబునకు మీర ప్రమాణంబనినఁ గృతాంతకిం
కరుల వాక్యంబు లాకర్ణించి శివకింకరులు వారి కిట్లనిరి॥ క॥ శివధర్మంబ
తిసూక్ష్మము। శివధర్మము లేశమాత్ర సిద్ధించిన యే। వివిధమహాపాపోప। ద్ర
వములు చేరంగ రావు ధన్యుని నతని॥ గీ॥ స్థూలదృష్టి వీక్షించినఁ దోఁపకుండు।
సూక్ష్మదృష్టి వీక్షించినఁ జూడ్కి కందుఁ। గాన శివభక్తిమార్గంబు గాఢమ
హిమ। కానవచ్చిన యట్లుండుఁ గానరాదు॥ క॥ ఆచారంబిది యనఁగన। నా
చారంబిది యసంగ సజ్జనకు నైనన్। గోచరము గాదు శివధ। ర్మాచారము సూ
క్ష్మసూక్ష్మమై వర్తిల్లున్॥ వ॥ ఇతఁడు చేసిన పుణ్యకర్మంబులు వినుండు॥ సీ॥ అ
శన మబ్బకయున్న నైనను శివరాత్రి యొరంతపొద్దును నుపవసించె। నోగిరంబు
హరింపనొన వెట్టుకొని యైన వేగు నంతకుఁ జేసె జాగరంబు। పాత్రివలోకనో
పాయంబునకు నైన వెలనైన దీపంబు వెలుఁగఁ జేసెఁ। జూడనొల్లక యైనఁ జూ
చెనీశ్వరుమహాళిఁ బరులు చేసినయట్టి ప్రసవపూజఁ। జచ్చె విధిముడి యైనను
జంద్రధరుని। నగరి మోసాలఁ బెంద్రోవనట్టనడుమ। సూక్ష్మదృష్టి విచారించి
చూచినప్పు। డింతకంటెను ధర్మంబు లెవ్వి గలవు॥ వ॥ అనిపారిషదులు య

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సుధూతలవీడ్కొలిపి యతనిదివ్యవిమానారూఢుంజేసి శివలోకంబునకుంగొనిపోయిశివునిసన్నిధింబెట్టిరి శివుండును బ్రదీపతేజస్సంధుక్షణాదిపుణ్యానురూపంబైన ఫలంబునం గళింగదేశాధిపతియైన యరిందమునకుఁ దనయుండై దముండను పేరనాదేశంబునకురాజుగానను గ్రహించిపుత్తెంచె నీశ్వరానుగ్రహంబునంబట్టాభిషిక్తుండై॥ క॥ చాటించెఁగళింగేంద్రుఁడు। వీటను దేశమునకెంభు వేశ్మంబులలోఁ। బాటించెదీపకళికా। కోటులసంఖ్యములు మెండుకొనియుండుటకున్॥ క॥ ఇలువరుసఁజంద్రశేఖరు। నిలయంబునదీపకళికనిలుపనివారిన్। దలఁదెవ్వఁగవేయుండని। తలవరులంబంచెరాజుదన దేశమునన్॥ వ॥ దీపికాదాన పుణ్యప్రభావంబునఁ గళింగాధిపతి జన్మాంతరంబునం గుబేరుండై యీశ్వరునకుసఖుండయ్యె నావృత్తాంతంబువినిపించెదము సావధానమతివై యాకర్ణింపుము॥ సీ॥ పద్మకల్పమునందు బ్రహ్మమానససరోజమునఁబులస్త్యుండు సంభవించె। నాపులస్త్యునకుమహామునిప్రవరుఁడా విర్భావమునుబొందె విశ్రవస్సు। విశ్రవస్సునకుఁదపశ్శ్రీసనాథుండు వైశ్రవణుఁడు సముద్భవమునొందె। వైశ్రవణుండు సర్వజ్ఞునెచ్చెలికాఁడు పాలించెనలకయ్యాపట్టణంబు। ఘనయశుఁడుమేఘవాహనకల్పవేళ। యాజ్ఞదత్తిధనేశ్వరుఁడయ్యెఁ బిదపఁ। జిత్ప్రకాశిక గాశికిఁ జేరవచ్చి। శివుఁబ్రతిష్ఠించెనవిముక్తసీమయందు॥ మ॥ అవిముక్తంబునయాజ్ఞదత్తిశివునీహారాద్రిరాట్కన్యకా। ధవునిందప్పకచూచుచుండె నయుతాబ్దంబుల్ నిమేషక్రియా। వ్యవహారస్పృహలేనినేత్రములఁజర్మాస్థుల్ సిరావల్లరీ। నివహంబుల్ పరిశుష్కముల్లనభివర్ణింపఁగఁ ద్రైలోక్యమ్మున్॥ సీ॥ గజదైత్యదమనుండు కార్పాసఫలతూల వర్తిప్రరోహభావముభజింప। నడకుగుబ్బలిరాచ వారికూరిమికన్యయాలంబనస్తంభ యష్టిగాఁగఁ। బరమవిశ్వాసతాత్పర్యనిర్భరభక్తిసంపద్విశేషంబుచమురుగాఁగఁ। బ్రవితతధ్యానధారాసముచ్ఛ్రాయంబు సమధికోజ్జ్వలతరజ్వాలగాఁగఁ। గామమునుగ్రోధమును నాదిగాఁగఁగలుగు। శాత్రవులు పాతకములైన శలభములుగ। విమలవిజ్ఞానదీపంబు వెలుఁగఁజేసె। నప్రతిమధైర్యసంపత్తియాజ్ఞదత్తి॥ గీ॥ విమలవిజ్ఞానదీపంబు వెలుఁగుచుండ। శాంతిధారాజలంబులజలకమార్చి। భవునినర్చించెభావపుష్పములభక్తి। నతివిశుద్ధమనోవృత్తియాజ్ఞదత్తి॥ వ॥ ఇవ్విధంబున యాజ్ఞదత్తివిజాతీయప్రత్యయావ్యవహితసజాతీయ ప్రత్యయసంతానానువృత్తిరూపంబైననిదిధ్యాసనంబుననివాతనిష్కంపదీపంబునుంబోలెఁ బెద్దగాలంబుకాలకంఠుమంగళజ్యోతిర్లింగమూర్తినంతరంగంబున నాలింగనంబుసేయుచుండ నాఖండేందుమౌళి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రసన్నుండై వత్స వరంబు వేడుమనిన సమాధినిమీలితంబులైన లోచనం
బులు దెఱచికనుంగొనునప్పుడు శతసహస్రకోటి సూర్యప్రభా భాసురంబైన
తేజోమండలంబునడుమ ఫణికుండలుండును దప్తారకూటపాటల జటాజూట
కోటీపినద్ధముగ్ధేందుండును దుగ్ధధారాధవళస్నిగ్ధభసిత విశుద్ధ దేహుండునయి
యద్దేనతాయూర్ధ్వాభిషిక్తుండర్ధాంగలక్ష్మియైన భవానితోడంగూడి పొడ
చూపిన విధూమధూమకేతనజ్వాలాజాలంబుతో మేలంబాడు నమ్మృడునా
డలికీర్తి మిఱుమిట్లుగొనుచు వెఱచ వనటిముట్రింజఱిచినందూరం దారుపో
యియతనికన్నుల శక్తిగడతేరనంధుండై యంధకారాతినందుం దలప కార
ఛాందోగ్యముండకైతవేయబృహదారణ్యక శ్వేతాశ్వతరాద్యుపని మత్తుల
ను బంచబ్రహ్మపంచాక్షర ప్రణవాదిమంత్రంబులనారాధించి యంజలిపుటం
బులలాటంబున ఘటియించి నిర్నిరోధనిరవగాధ కరుణాసుధాపూరపూరితాం
తఃకరణశరణు దేవతా కోటికోటీరకోటీఘటిత మణిమయూఖ రేఖాపుంజకిం
జల్కితంబులు త్రయ్యంతవిద్యాసీమంతినీ సీమంతసీమాసిందూరపరాగ పాట
లంబులు గుటిలకృతాంతదంతతాడనక్రీడానిష్కృపంబులగు శ్రీపాదపద్మంబు
లుదర్శించునట్టిసామర్థ్యంబు గృప సేయవేయిదియనాకు వరంబనినందద్రివ్యాం
బకుండు బింబఫలారుణాధరంబునంజిఱునవ్వుచిగురుకొనం దపస్వికిదివ్యదృష్టి
యొసంగినం గృతార్థుండై యతండు॥ చ॥ చులుకనమేలుకన్నతొలుచూపు
నంజూచెబినాకపాణిదా। పలిదెసషోడశాబ్దముల ప్రాయముమత్తచకోరనే
త్రిసు। త్పలదళదామకోమలవిభాకమనీయమనోజ్ఞగాత్రింగుం। డలకటకాం
గదాదికకనద్బహురత్నవిభూషణోజ్జ్వలన్॥ వ॥ అయ్యవసరంబున॥ చ॥వ
ఱలఫలాను కారులయివట్రివలై మెఱుంగారుకొ్రొత్తమా। క్తికముల పేరో
కింతదుళకింపంగనిర్మలహేమరత్నక। ణీకలుచలింపనగదియలక్రేంకృతిగం
కణమేఖలాధ్వనిం। బ్రికటముసేయుమందగతి భాస్వరనవ్యవిలాసమేర్పడన్॥
గీ॥ అసమబాణపునర్జీవనౌషధంబు। రాగజలధివిధూదయారంభవేళ। సకల
జగదేకసౌభాగ్యజన్మభూమి। శంభుడాయంగవచ్చె నాశైలతనయ॥ వ॥ ఇవ్వి
ధంబునడాయువచ్చి కాలోన్మీలితశిరీషకుసుమ కేసరమాలాసుకుమారంబు క
స్తూరికాస్థానక ముద్రాభిముద్రితంబును నైనభుజంబు భుజగాభరణభూషితం
బైన ఫాలలోచనుభుజంబొరయ నట్లుగానిలిచినంజూచి యాజ్ఞదత్తిచిత్తం
బునందు॥ సీ॥ ఎవ్వతెయొక్కొయీయిందుబింబానన జగదేకసౌభాగ్యజ
న్మభూమి। కమలాయతాక్షి నాకంటె నగ్గలముగా నెటుచేసెనొక్కొ తాసీ
తవంబు। పరమేశుడీబింబఫలపాటలాధర ననుమీఱమన్నించినాడు మేలె।

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భాగ్యంబుగాకేమిబాలేందుశేఖరుకృపగాంచెనీరాజకీరవాణి।యనుచుఁ గ్రేఁ
గంటనీరసంబాంకురింపఁ। గినుపుకిలికించితమునాత్మఁగీలుకొనఁగ। సవతివీక్షిం
చుఁబ్రౌఢయోషయునుబోలె। బ్రాహ్మణుఁడుచూచెఁ బర్వతరాజతనయ॥
అప్పుడు॥ సీ॥ కృత్యపంచకముసాగింపలేఁడేయింతి ప్రాపులేకకృతాంతభంజ
నుండు। నిండుజందురునిజంద్రికవోలెనేభామ పంచబాణవిరోధిఁబాయకుం
డు। నేలేమశశిమౌళికిచ్ఛాక్రియాజ్ఞాన శక్తియైకల్పించెసకలజగము। నేగం
ధగజయానహృదయమువ్విభ్యార్చి భవునిమైఁజక్కఁపాఁబాలుఁగొనియె। మ
హితహృల్లేఖికామహామంత్రమునకు। నేవరారోహముఖ్యాధిదైవతంబు।సకల
జగదధిష్ఠాత్రియా శైలపుత్రి)। విభునకిట్లనిమధురోక్తి విన్నవించె॥ ఉ॥ త్ర్యంబక
యీతఁడెక్కడిదురాత్ముఁడు ఁడీయవలక్షణంబపాం। గంబులనన్నుమాటికిని గ
న్గొనుచుఁబహుభంగులన్వికారంబులుసూపెడుం దరతరంబయబద్ధములా
డెదుఁరహా। స్యంబునవీనికిట్టి చనువబ్బుటనీకృపపెంపునంజుమీ॥ క॥నాహా
పమునకుమదిలో। నీరసపడుచున్నవాఁడు హృదయేశ్వరని। ష్కారణము వీని
చందం। బారసియెఱుఁగంగవలయు ననిపలుకుటయుఁ॥ వ॥ మందస్మితసుం
దరవదనారవిందుండై యిందుధరుండు ధరాధరపుత్రికిట్లనియె॥ చ॥ మనమున
యందునీనెగులుమానుము పర్వతరాజపుత్రిసీ। తనయుఁడునందనుల్ బహువి
ధంబులధార్త్యములాచరించినన్। గినియునెతల్లిభావమునఁ గీల్పరికించిన దేవ
తావలం। బనరతిభావమైపరఁగు భావవిలాసములీవికారముల్॥ క॥ ఈకాశీ
క్షేత్రమునన। నేకాబ్దములాచరించె నీతఁడుతపము। స్తోకగుణాయీపుణ్యశ్లో
కునిఁగరుణార్ద్రదృష్టిఁజూడఁగవలయున్॥ క॥ ఏవరమిచ్చెదవీనికి। నీపునువర
మిమ్ము నాకు నీకును భేదం। బావిష్కరింపవచ్చునె। యేవారికినైనఁబర్వతేశ్వ
రతనయా॥ వ॥ అనిపలికి పరమేశ్వరుండాయాజ్ఞదత్తికి యక్షకిన్నరగుహ్యక
లోకాధిపత్యంబును సఖ్యంబునునిచ్చె భవానియు॥ సీ॥ఎడమలోచనముగు
డైగసిగవ్వయుఁబోలె నుబ్బాతఁలూఁగుచునుండుఁగాక। కుడికన్నుతారకాగో
ళంబుపల్లమై యొండులోచనముతోనారయుఁగాక। యీశుండుగృపసేసియి
చ్చినట్టివరంబు లట్లయూఁగాకనియానతిచ్చె। నాయొప్పిదమునకసూయసే
సితిగాన నభిధఁగుబేరుండవగుదుగాక। కాశియందీవునిలిపినకాలకంఠ।దివ్యలిం
గంబుసర్వసిద్ధిప్రదంబు। నఖిలలోకాభివర్ణనీయంబునిఖిల। పాపహరమును
నగుఁగాక భవ్యచరిత॥ వ॥ అనిపార్వతీదేవియతనిగారవించె నిదియాజ్ఞదత్తపు
ణ్యాచరితంబు॥ మ॥ ధనవంతుండగుబుద్ధిమంతుఁడగు విద్యావంతుఁడౌసాధు
నం। దనవంతుండగుభ్రాతృవంతుఁడగుఁ గాంతావంతుఁడౌనిత్యశో। భనవం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తుండగుఁగీర్తిమంతుఁడగు సత్త్వధాన్యవంతుండగుఁ । ధనదాధీశ్వరహూస
వోత్తముఁడు సందర్శించి కాశిస్థలిఁ॥ వ॥ విశ్వేశ్వర శ్రీమన్మహాదేవు దక్షిణ
భాగంబునఁ గుబేరేశ్వరస్థానంబునందుఁ గుబేరేశ్వరు సేవించినవారికి నణిమా
ద్యష్టైశ్వర్యంబులుసిద్ధించునని యిట్లుయాజ్ఞదత్తికి నభిమతంబులు ప్రసాదిం
చి దేవుండు దేవీసహితుండై వైశ్వేశ్వరంబైనపదంబుప్రవేశించె నీప్రకారం
బున శంభుతోఁజెలికారంబువడసి ధనదుండు॥ సీ॥ ఏపట్టణమునకు నెలదోఁట
నందనారామంబు వెలిచైత్రరథవనంబు । క్రీడావిహారదీర్ఘికయేపురమునకు
మధురామృతాంబువుమానసంబు। మాణిక్యముకురబింబంబుకైలాసమేనగ
రివారవధూజనప్రతతికి । నేపేటిపొలిమేరయింతయంతనరాని దవ్వునందున్న
యుత్తరపుదిక్కు। పృథివితోడవైనయప్పటభేదనంబు। రాజధానిగఁదారకా
రాజమౌళి। రాజితంబైనకృప పెంపుప్రాపుగాఁగ। రాజరాజు పేరను నేలెరాజ
సమున॥ వ॥ ఆరాజరాజు రాజీవభవ హరిపురందరాదిబృందారకమకుటసందా
నితమందారమాలా మకరందబిందుధారాధౌతచరణారవిందు మందరాచల
మంథానమథ్యమాన దుగ్ధజలధిగర్భావిర్భూత కాలకూటకృపీటభవపిండగం
డూషాకళంకిత కంఠమూలోపకంఠకంఠోక్త త్రిభువనరక్షాదాక్షిణ్యదాక్షాయ
ణీకుచకలశపాళికేళి కస్తూరికామకరికాముద్రాభిముద్రితోరఃకవాటుఁ బశ్య
ల్లలాటుఁగుటిలసుధామయూఖ శకలవిచికిలకలికాకల్పితావతంసుఁబాంసు
క్రీడాపరిచయపేశలంబగు శైశవస్నేహానుబంధంబునంబోలె నిరభిసంస్నేహ
బాంధవంబున భజియించునది యక్షాధిపలోకస్వరూపంబీయాఖ్యానంబు స
ర్వపాపహరంబింకనీశానలోకస్వరూపంబువివరించెదమాకర్ణింపుము॥ గీ॥ అల
కయవులమహోదయమనుపురంబు । బ్రాహ్మణోత్తమయీశానురాజధా
ని। యందునుగ్రభుజశైకపాదాదులయిన । పదురునొక్కండ్రురుద్రులుపారి
షదులు॥ సీ॥ ఫాలభాగములనంబకములందటికిని నవతంసశశిరేఖలందటికిని।
డమరుఖట్వాంగఖేటకములందటికిని హస్తిచర్మపుటంబులందటికిని । శ్యామ
కంఠప్రదేశంబులందటికిని నాపవాహ్యావృషంబులందటికిని। బనమానభుక్క
లాపంబులందటికిని నాపాండుదేహంబులందటికిని। నందటికినగ్నితాపతప్తార
కూట। పాటలచ్ఛాయఘనజటాబంధనములు । దేటఁగానఁజూడుమీశాను
దిక్కునందు। బ్రాహ్మణోత్తమరుద్రులుపారిషదులు॥ వ॥ ఇందు నానందకాన
నంబునందు నీశానదేవుదివ్యలింగంబుప్రతిష్ఠించి యారాధించి తత్ప్రసాదం
బున నీశానదిక్కునందు శాశ్వతంబైనయైశ్వర్యమొందువారు ॥ గీ ॥ కాశినీ
శానదేవుశ్రీకంఠుఁగొలిచి। కాంచుమనుజుఁడుహృదయసంకల్పసిద్ధి। కాశికా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క్షేత్రమష్టదిక్పాలకులకు। గ్రామనాథాప్తిసంకల్పకల్పతరువు ॥ వ ॥ అనినవిని
యనంతరంబ కొంతదవ్వరిగి శివశర్మయిట్లనియె॥ సీ॥ ఆవేశచూర్ణంబులఖి
లేంద్రియములకు శృంగారరససముజ్జీవనములు। శంబరాంతకభుజాజయకీర్తి
మహిమలు కోకదంపతికిదృక్పాలశిఖలు। బ్రహ్మాండపురవీథిరత్నతోరణ
ములు యామినీకర్పూరహారలతలు। నీరదాభ్రాంభోజనీబిసాంకురములు కు
ముదకాననములకూర్పు చెలులు। గరళకంఠాట్టహాసంబుగర్వరేఖ। కైటభా
రాతినవనాభికమలశోభ। చంద్రికలుగాయుచున్నదిసాంద్రలీల। భువనమిది
యెద్దిపరమభాగవతులార॥ వ॥ అనినఁ బుణ్యశీలసుశీలురిట్లనిరి॥ చ॥ మధురా
పట్టణవిప్రముఖ్య శివశర్మ దేవశాస్త్రిగమాం। బుధిచంద్రోదయచంద్రలో
కమిది యాప్రోలేలుచుండుంగళా। నిధియాత్మ్రియమయూఖకందళశిఖా ని
ష్ఠ్యూతధారాసుధా। విధుల-భాసుగభస్తి తప్తమగు నీవిశ్వంబురక్షించు
చుఁ॥ వ॥ సర్గాదియందుశతానందుండు నేత్రంబులను మరీచిహృదయం
బునభృగువుశిరంబున నంగిరసునుదానంబునఁ బులస్త్యవ్యానంబునఁ బుల
హునపానంబునఁ గ్రతువుఁబ్రాణంబున దక్షు శ్రోత్రంబునన్నత్రి సమానంబు
న వశిష్ఠుసంకల్పంబునధర్ముసృజియించె నందున్నత్రియనుమునీశ్వరుండు॥ క॥ త్రి
సహస్రదివ్యవర్షము। లసదృశధృతినాచరించెనాతఁడుదపముఁ। విసుమా
నమతని తేజో। రసపూరము నెగసెబ్రహ్మరంధ్రము మోవఁ॥ సీ॥ బ్రహ్మరం
ధ్రముమోవఁ బారియయ్యింద్రియ ద్రవమోడిగిల్లెనేత్రములలోన। నేత్రగో
ళంబులునిండఁగఁబర్వియా వీర్యంబుగలధాతవిమలకాంతిఁ। బదిధారలై పా
ఱెఁబదిదిక్కులందును నమరాపగానిర్ఝరమునుబోలె। స్రావియించుచున్న
యాచరమధాతురసంబు ధరియించిచూలయ్యెదశదిశలును। నెలలుతొమ్మి
దిమోచికాష్ఠలుగఱోర। గర్భలై మూలిమాసంబుగదియుటయును। సర్వభా
రంబుభరియింపశక్తిలేక। వ్రాలెభూమండలంబుపై వడఁకివడఁకి॥ వ॥ ఆదిగ్దేవత
లగర్భంబుననుద్భవించిన తేజంబేకీభవించిచందురుండై యఖిలజగద్ధితార్థం
బయ్యరవిందభవునాజ్ఞనతనిదివ్యస్యందనంబెక్కి యష్టాదశద్వీపంబులం జరి
యించితనకుందానవృద్ధిఁబొందె నతనితేజోనిస్సరణంబునసకలజగదుపకారంబ
గునదీనివహంబుద్భవించెనట్లునర్తించి యాసుధాకరుండవిముక్తస్థానంబున
నమృతలింగమయునీశ్వరుండుజంద్రమౌళింబ్రతిష్ఠించి యమృతోదంబనుకుం
డంబునిర్మించి తత్సమీపంబునబహుదివ్యవర్షంబులుదపంబుచేసి యద్దేవు
నిప్రసాదంబుననోషధీతోయంబులకునగ్రజన్ములకురాజయ్యె నమ్మహాదేవు న
నుగ్రహంబునన వెండియు నాథై వాత్మకుండు॥ ఉ॥ ఏటికిఁ దానకంబయిన యి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తుహినరాసనమైరిజూటికా। కోటికిమల్లికాకుసుమ గుచ్ఛము శేవవహించునాగై
కొనుర్మ। బాటలిమంబు మాసపరిపాకవినోదనవేళఁ బార్వతీ। పాటలగంధిచా
రు పదపద్మనఖంబులకొత్తలత్తుకర్మ ॥ గీ॥ రాజరాజయిపాలించె రాజసమున।
వసుధయెల్ల నేకాతపవారణముగఁ। గాశికాక్షేత్రమునఁ బెద్దగాలమేని। దప
ము చేసినబహుళభేదంబువాయ ॥ వ॥ అతఁడుహిరణ్యగర్భబ్రహ్మత్రిభృగువు
లుద్విజులుగాహారిసవస్యుంవుగారజనీకుహూద్యుతిపుష్టిప్రభానసుకీర్తిధృతిల
క్ష్ములనందొమ్మండ్రుధర్మపత్నులతోడంగూడి యుమామహేశ్వరప్రీత్యర్థం
బురాజసూయాధ్వరంబునొనర్చి యవార్యంబైనయౌదార్యంబున॥ ఉ॥ దక్షి
ణయిచ్చెముజ్జగము దానగుణప్రవరుండతండుపా। లాక్షునిసన్నిధి మఖస
మాపనకాలమునందుఁదారకా। ధ్యక్షుఁడుకాశికాపురమునందుసదస్యులకుర్మ
బ్రసాదస౦। రక్షితసర్వవిష్టపుఁడు రాజుపవిత్రావవిరాజమానుఁడై॥ గీ॥ ఇందు
కుండంబు కెలనఁజంద్రేశునొద్దఁ। గాశిలోపలసవిముక్తకంఠసీమఁ। దపము
చేసినచోటనధవళకిరణుఁ। డాచరించెను రాజసూయాధ్వరంబు॥ వ॥ ఇట్లురా
జసూయాధ్వరంబు చేసిన సుధాకరు నవబృథస్నానాంతంమున॥ సీ॥ సకలలోకా
హ్లాదనంధానహేతువై వెలయునీకౌముదీవిభ్రమంబు। వర్తింతునీవునామూ
ర్తి భేదంబులం దొకమూర్తివై సముద్రోదయమున। శ్రీకాశిలోఁ బ్రతిష్ఠించి
నాఁడవునన్నుఁ జంద్రేశ్వరుండనుసంజ్ఞఁగూర్చి। బ్రహ్మదత్తంబైనరథమెక్కి
యవలీలఁ దిరిగియష్టాదశద్వీపములను। నాహరించితిరాజసూయాధ్వరంబు।
దత్పరతమిూఅఁడై త్రైలోక్యదక్షిణముగఁ। జంద్రనీయట్టిధన్యుండు జగతిఁగలఁ
డె। యనుచువర్ణించెరాజుఖట్వాంగపాణి॥ వ॥ ప్రతిమాసంబునఁబూర్ణిమా
దివసంబున జపహోమార్చనధ్యానదానబ్రాహ్మణభోజనంబులుచంద్రేశ్వ
రస్థానమునఁ జేసిననంతఫలమునొసంగు నెవ్వండేనిమత్కాలంబునఁ గుహూ
యోగంబునఁ జంద్రోదయవారినభిషిక్తుండై చంద్రేశ్వరుసందర్శించి వసురు
ద్రాదిత్య తర్పణంబొనర్చు నన్నరుండు పితృపరిసాదంబువడయునని పితృపి
తామహులాస్ఫోటింతురని వెండియు॥ సీ॥ ప్రత్యష్టమీతిథిఁ బ్రతిజతుర్ద
శిసిద్ధ యోగీశ్వరీ దేవియోగపీఠి। కాధిరూఢభవాని నకశోరశశిమౌళి హా
టకతాటంకహారకటక। కేయూరమేఖలా కింకిణీకంకణా ద్యఖిలవిద్యాభ
రణాభిరామఁ। బింగళాహ్వయన మధ్బృందారకశ్రేణి నాదిభైరవశక్తిన
ఖిలజనని। గాళిఁజంద్రేశ దేవోపకంఠనిలయఁ। జంద్రకుండోదకంబున జలక
మార్చి। గంధపుష్పోపహారాదికల్పనముల। సేవసేసినవిఘ్నంబుచేరకుండు॥
వ॥ ఇది చంద్రలోకమాహాత్మ్యంబీయుపాఖ్యానంబు విన్ననుబఠయిం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చినను జనునకాయురారోగ్యైశ్వర్యంబులు సమగ్రంబులై సంభవించు నని
నవిని శివశర్మధర్మశీలసుశీలురకట్లనియె॥ గీ॥ భాగవతులార భాగ్యసంపన్ను
లార। యింతయొప్పునెయ్యుడులోక మెట్టయెదుర। గగనలక్ష్మీలతాంతన్వికబరి
మీఁద। సంతరించినముత్యాలజల్లివోలె॥ వ॥ ఈలోకవృత్తాంతంబు వినవల
తుం జెప్పుండనిన నతనికి వారలిట్లనిరి॥ సీ॥ సర్గాదిఁబరమేష్ఠిచరణంబు పె
నువ్రేలదక్షుండుపుట్టెనాతనికిఁబుట్టి। రఱువంద్రుకన్యకలాకన్నియలురూప
లావణ్యలీలావిలాసవతులు। రోహిణీప్రముఖలారుక్మగౌరాంగులు శివుఁగూ
ర్చియాచరించిరితపంబుఁ। గాశిలోదివ్యలింగంబునక్షత్రేశ సంజ్ఞంబునొకప్ర
దేశముననిలిపి। వరణదరియందుసంగమేశ్వరునియొద్ద। దివ్యవర్షసహస్ర
బుద్రిపురవైరి। మెచ్చిపొడచూపియడుగుఁడుమీరువరము। లనినవారలిట్ల
నిరిగాలాంతకునకు॥ క॥ నీయట్టివాఁడుపురుషుం। డాయెడుమాకభవయని
నవట్టేఁడమీరుక్ష్మ। నాయకుఁడయ్యెడుననిదా। క్షాయణులకువరమునీలకంఠుం
డొసఁగెన్॥ వ॥ వెండియుఁసమస్తజ్యోతిశ్చక్రంబునందు నగ్రగణ్యులయ్యెద
రు మేషాదిరాసులకుంగారణంబులయ్యెద రోషధీశ్వరుండు బ్రాహ్మణాధిప
తియైన తారకాపతికింబత్నులయ్యెదరు మీచేతం బ్రతిష్ఠితంబైన నక్షత్రేశ
లింగంబు భజించువారలకు భోగమోక్షప్రదంబయ్యెడు మృగాంక లోకం
బునకు మీలోకంబూర్ధ్వలోకంబుగాఁగలయదిసర్వతారకామధ్యంబునమీ
రు మాన్యలయ్యెదరనియానతిచ్చిశివుండంతర్హితుండయ్యె నిది తారకాలో
కవృత్తాంతంబనినవిని యనంతరంబముందటబుధలోకంబుగనుంగొని॥ సీ॥ ప్ర
తిబింబమోకానిరజనివల్లభున కధ్యాహారమోగాని యమృతరుచికి। వినిమ
యంబోకాని విధునకన్వాదేశ మోకానియత్రినేత్రోద్భవునకు। వీప్సమో
కానిపూవిలుకానిసఖునకు నామ్రేడిత మొకానియబ్జజునకు। నభిధాంతర మొ
కానియరవిందవైరికిసారూప్యమోకానిచందురునకు। ద్రుమికయూఁడ్చినవాఁ
డుభర్గునికిరీట। కోటికాభరణంబై నకువలయాప్తు। మిగులఁజక్కనికొడు
కండ్రిమింటినడుమ। గ్రహములందీతఁడెవ్వండుగణములార॥ వ॥ ఈతఁడీ
లోకంబుసంభ్రమమయంబువిలాసమయంబురాగమయంబుశృంగారమయం
బును గావించుచుఁ జక్షురాకర్షణసిద్ధాంజనంబున మనోవశీకరణమంత్రంబు
ననింద్రియావేశచూర్ణంబునఁ గౌతుకంబునకుసంతోషంబును సౌభాగ్యం
బునకు సిద్ధయోగంబును మన్మథునకు జన్మాంతరంబును యౌవనంబునకు సా
మ్రాజ్యంబును గల్పించుచున్నవాఁడు షోడశవర్షదేశీయుం డీగ్రహగ్రామ
ణిమెవ్వఁడనినఁ బుణ్యశీలసుశీలురుశివశర్మకిట్లనిరి॥ మ॥ వినుమధురామ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

హానగర విప్రకులోత్తమబ్రహ్మవంశవ। ధర్మనశివశర్మపుణ్యకథధర్మకథల్ పరిపాటిఁజెప్పగా। వినవతిమాత్రిదూరమగువిష్ణుపదంబున కేగుచున్న చో। మనకుఁబథపరియాసములుమానెడు విఘ్నములుందొలంగెడున్॥ వ॥ ఇదిబుధశ్లోకంబు॥ సీ॥ రాజసూయ మహాధ్వరంబెవ్వఁ డొనరించెఁ ద్రైలోక్యహంతకార్యంబుగాఁగ। నెవ్వానిప్రియభామలిరువదేడ్వురు నలధవళాయతాక్షులుదక్షసుతలు। మన్మథాంతకుజటామకుటకోటికి నెవ్వఁ డవతంసకుసుమశుభ్రాల్పత్వనహించె। నెవ్వఁడునలువతే రెక్కియష్టాదశద్వీపాళినసివారు దిరిగెలెఁ। జంద్రికాపాండుకౌశేయశాటిధైన। యతనుజగజంపుగొడుగెవ్వఁడవ్విభుఁడు। పెద్దగాలంబుముత్యాలగద్దెయెక్కి। వసుధఁబాలించె నేకోష్ణవారణముగ॥ గీ॥ శైశవంబునశాస్త్రంబుఁ జదువవచ్చి। గురునిప్రియభామయునిచేయుఁబరమభక్తి। యెవ్వతెకునట్టితారపూర్ణేందువదన। నాఁటనుండియుఁగామిచెనలినవైరి॥ మ॥ జడచొల్లెంబునుబట్టుదట్టియును రత్నహాటకాలంకృతు। ల్మైడహారంబునుమట్టెవన్నెయగుచున్ లీలావిలాసంబుపెం। ఫడరంజేయఁగ యామినీధవుఁడువిద్యాభ్యాసకాలంబునన్। నిడువాల్గన్నులకుంబ్రిమోద మొసఁగున్ నిత్యంబునున్దారకున్॥ సీ॥ ఆచార్యుప్రియభామయని కొన్నిదివసంబులిచ్ఛగింపఁడుతెప్పలెత్తిచూడ। నుల్లమువ్విభ్యార నొకకొన్నిదినములు వీక్షించుఁజూడని వేళయుందు। నొకకొన్నితిథులుగర్భోభక్తిచాతుర్యంబుమెఱయ నేకాంతంబమేలనూడు। నొకకొన్ని ఘస్రంబు లొక్కొక్కనెపమున నంగాంగసంస్పర్శమాచరించు। వలచిపైఁబడునొకకొన్ని వాసరములు। హృదయమునరాగసంపదలిగురుకొలిపి। కవయుఁదొడఁగినయదియాదిగాఁగసునిచెఁ। జందురుఁడుతారశుద్ధాంత సదనభూమి॥ గీ॥ చదివెగురునొద్దధర్మశాస్త్రంబుదొలుతఁ। బరమవిశ్వాసతాత్పర్యభక్తిగరిమఁ। జదివెఁజంద్రుండు కామశాస్త్రంబుపిదపఁ। దవిరుఁబాన్పున ననురక్తిఁదారయొద్ద॥ గీ॥ ఆదిగర్భేశ్వరుఁడొటయనుచితంబు। మిగులఁజిక్కనివాఁడొట మేలుగాదు। పాపమభినవయావనోద్భాసియగుట। యరయమంచిగుణంబుల యవగుణములు॥ వ॥ అనినయనిదానంబైన స్వాతంత్ర్యంబునసుఁగుతూహలబహుళంబైన స్వభావంబునను ధైర్య ప్రతిరక్షంబైన యావనారంభంబునను నెవ్వని కేమనోవికారంబుపుట్టకుండునె యదియునుంగాక॥ సీ॥ ఘనతరాహంకారకాలకూటవిపానలాభీలములుగటాక్షాంచలములు। దుర్వారతరతీవ్రిగర్వగళగ్రహకలితగాద్గద్యఘుర్ఘురముమాట। యస్మితాసంప్రభూతస్మయాపస్మార విస్మృతధైర్యంబు వినయగరిమ। యుద్దామదర్పభారోష్ణ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దాహజ్వరారంభసంభృతవికారంబు మనసు। చరణచంక్రమ మభిరామసన్ని
పాత। సరణిసర్వాంగభంగంబు జనపతులకు। భూభుజులతప్పె యదివారిఁ
బొందియున్న। ధరణిసామ్రాజ్యభూతంబు తప్పఁగాక॥ సీ॥ భువనైకధన్వి చేఁ
బుష్పాయుధుని చేతఁ బ్రసవాస్త్రమున నేటువడనివాఁడు। నతిగాఢమైన క్రోధాం
ధకారంబునఁ గన్నులనంధుఁడు గానివాఁడు। నిర్ణిబంధనలోభనిద్రాభరం
బునఁ బారవశ్యంబు చేఁబడనివాఁడు। లక్ష్మీకటాక్షవిలాసదుర్మదమున మన
ములోపలనన్ను గొననివాఁడు। లేఁడు భూపతిగలిగెనేవాఁడు నృపుఁడె। విశ్వ
ధాత్రీజనులపాలి వేల్పుగాక। బాహ్యశత్రులఁ బరిహరింపఁగవచ్చు। నంతర
రులను వర్జింపసలవిగాదు॥ వ॥ అదియట్లుండెఁ దదీయవృత్తాంతంబు విను
మనియిట్లనియె॥ గీ॥ తాల్చెగర్భంబు దారసుధాకరునకుఁ। గువలయేక్షణారా
గంబు గొనలుసాగఁ। జంభరిపుదిక్కు ప్రత్యూషసమయమునను। దామరసబం
ధుగర్భంబు దాల్చినట్లు॥ గీ॥ గర్భసంస్థితుఁడగు గ్రహాగ్రణివిశుద్ధ। స్థితియ
శస్స్ఫూర్తి వెలిఁబ్రకాశించెననఁగ। దారమైదీఁగవికచలోధ్రప్రసూన। పాం
డురచ్ఛాయనొయ్యొయ్యఁ బలుకఁబాఱె॥ గీ॥ గర్భసంస్థితసద్గుణగౌరవమునఁ।
బోలెగాత్రంబు భరియింపఁజాలదయ్యె। నమృతధారారసాస్వాదసముపజాత।
తృప్తియును బోలె నాహారతృష్ణవదలె॥ శా॥ ప్రత్యుత్థానము సేయుఁ బెద్దలకు
నాప్రాశేందుబింబాస్యయ। ప్రత్యూహస్థిరభక్తిభారమునఁ దోరంబైన గర్భం
బుచే। నత్యంతాలసయయ్యు నగ్గురుజనంబందంద వారింపఁగాఁ। బ్రత్యగ్రోన్న
సఖీసమర్పితకరాబ్జాతావలంబంబునన్॥ క॥ అంగనయొక్కొక మఱియు త్తుం
గమణిస్తంభయష్టితోనొత్తగిలున్। మంగళభవనాంతరమున। బంగారుబొ
ఱుంగుసాలభంజికపోలెన్॥ ఉ॥ బింబఫలాధరోష్ఠి మణిభిత్తిపుటంబులయం
దునాత్మబిం। బంబుగరావలంబనసమర్థముగా మదిఁగోరుఁ గేలిసౌ। ధంబు
పయిన్ సమున్నతనితంబపయోధరభారగర్భభా। రంబునఁ గోమలాంగి కమరా
ట్పుడఁ గేలివిహారవేళలన్॥ గీ॥ భవనశృంగారవనలతాపల్లవముల। సబలకై
దండపట్టుటయద్భుతంబె। విహృతసౌధమణిస్తంభవిశ్రమరాంశు। కందళు
లనూఁతగొనఁబోవు గర్భగరిమ॥ గీ॥ పనులు వంపంగఁజాలదు ప్రాణసఖుల।
భవనకార్యప్రవృత్తికై పద్మనయన। తానుగర్భభరాలసత్వంబుకతనఁ జేయఁ
జాలదు మఱి వేఱచెప్పనేల॥ మ॥ అటమున్నెక్కుడు కేలికై లఘునసత్వారో
హణంబాచరిం। చుటకై నెచ్చెలికత్తియల్ నగుచు సంసూచించినన్ గాం
తయొ। క్కటసంత్రాసమునొందుఁ జన్నుఁగవయాకంపింపఁగా నిందువేఁ। కటి
భారంబునఁ జేసిధీరహృదయల్ గారాదిగర్భేశ్వరల్॥ వ॥ అంతనటబృహస్ప

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తిపత్నీవియోగవేదనాదూయమానమానసుండై చంద్రుండుచేసిన యపరా
ధంబు హరిహరహిరణ్యగర్భులకు నింద్రాదిసురులకు నెఱింగించిన॥ సీ॥ తగ
వుగాదని యెనుఁ దనముండివృత్తారి యనుచితంబనియెహుతాశనుండు। పాత
కంబని చెప్పెఁ బలికెదండధరుండు దౌరాత్మ్యమనియెను దానవుండు దుష్క
ర్మమని చెప్పెఁ దోయాధినాయకుఁ డపకీర్తియనితూలనాఁడెఁగాలి। యన్యా
యమనియె గుహ్యకసార్వభౌముండు గాదుగాదనియె శాక్వరగమనుఁడు।
హేతుదృష్టాంతములుచూపి రెల్లసురలు। నన్వయవ్యతిరేకమార్గానువృత్తి।
బుద్ధిఁ జెప్పిరి యెవ్విధమున శశాంకుఁ। డమరగురునకు మగుడ నీఁడయ్యె దార॥
అంత॥ చ॥ ప్రమథులతోడఁ గూడ నతిభైరవఘోరతరాట్టహాసుఁడై। శమ
నవిరోధి దాఁకుటయుఁ జంద్రుఁడు వేల్పులతో నెదిర్చిన। న్సమరము దారకామ
యమనంగనభోంగణభూమిఁ దారకా। సముదయభీతిహేతువయి సాఁగెఁ బురా
రికినబ్జవైరికి॥ గీ॥ ఈశ్వరునితోడనని సేయ నెట్లువచ్చు। నన్యులకు నెంతవా
రికి నాగ్రహమున। నీశ్వరుసమూర్తి గావున నెదిరి నిల్చి। యుద్ధ మొనరించెఁ
గాక యనుష్ణకరుఁడు॥ అప్పుడు॥ శా॥ చండీశుం బొంది వెన్నిశాకరుఁ డవ
ష్టంభంబుజృంభింపఁ బ్ర। హ్మాండక్రోడము శింజినీధ్వనులచే నాఘూర్ణనం
బొందను। చ్చండాటోపభుజావలేపకలనా సంరంభచక్రీభవ। ద్గాండీవప్రవి
ముక్తభీషణమహాకాండప్రకాండంబులన్॥ వ॥ ఇవ్విధంబునం బ్రతిఘటించి
గెంటి పరాని మగంటిమిం బెచ్చు పెరిగికలువల నెచ్చెలి చిచ్చులుమియు శిలీ
ముఖంబులొడలఁ గ్రుచ్చియార్చి శంఖంబుపూరించి సింహనాదంబు సేసి గాం
డీవజ్యారావంబు రోదసీకుహరంబు నిండ దండమహాకాళ నికుంభకుంభోదర వీర
భద్రాది ప్రమథవర్గంబుతోడం గూడఁ దన్ను నొప్పించిన గోపించి కించిదా
రజ్యమాన లోచనాంచలుండై లలాటలోచనుండు పురనిశాటతాటంకినీ క
పోలకస్తూరికామకరికాముద్రాద్రోహియు జలంధరహృదయ గర్వసర్వం
కషంబును సింధురాసుర శిరఃకూటపాకళంబును దక్షాధ్వరమృగధ్వంసనక్రీ
డానృశంసంబును దుషారగిరికన్యకాభ్రూవల్లీ విలాసరేఖాలలితశృంగంబును న
గు నజగవంబున బ్రహ్మశిరోనామకంబైన దివ్యాస్త్రంబు సంధించిన॥ శా॥ ఆక్రం
పింపఁ జగత్త్రయంబు దెసలల్లాడెన్ సముద్రంబులు। ద్రేకించెన్ భయమంది భూ
తలము భేదిల్లెన్ మహీధ్రంబులున్। శ్రీకంఠుండు వికుంఠవిక్రమమునన్ దివ్యా
స్త్రముం గూర్చి విల్లాకర్ణాంతముగా వెసం దివిచి శీతాంశున్నిరీక్షించుడున్॥
గీ॥ అప్పుడడ్డంబు సొచ్చి పద్మాసనుండు। ప్రమథనాథుని రోషసంభ్రమము
మాన్పి। చంద్రునికి బుద్ధిఁ జెప్పి యుత్సర్యముడిపి। యాలినిప్పించె నయ్యుచథ్యా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సుజనకు॥ చ॥ అమృతమయుండు గావున సుధాంశునితోడి సమాగమంబునన్ ।
రమణికి శుద్ధి లేదనుచు బ్రహ్మహరీశులు సంఘటింపఁగా। నమరగురుండు నై కొని
యొనంబుజలోచనం దారం దారకా । రమణముఖంబు ధ్వజించెను సురాజును భామి
ని నెట్టకేలకున్॥ వ॥ అనంతరంబ గర్భంబాలోకించి గురుండు దానికిట్లనియె॥
గీ॥ అతివ యీగర్భమెవ్వరికైతి చెప్పుము। చంద్రునికొనాకొయని రహస్యమున
నడిగె। సిగ్గువడి యెంత యడిగినఁ జెప్పదయ్యె। నాంగిరసునకుఁ దారతారాధిపా
స్య॥ గీ॥ చెప్పకున్నఁ గోపించి యిషీక యెత్తి। చూలుగరఁగంగ వై పంగఁ జూచె
గురుఁడు। వేల్పురాయిందుముఖి చూచి వెఱకి చెప్పె । నిజము చెప్పిన నీకు నే నె
గులు లేదు॥ ఉ॥ నాపురుషుఁ దారయొక్క వచనంబును బల్కక యూరకుండెల।
జ్జావనతాస్యయై సరసిజాసనుఁ డప్పుడు చేరవచ్చి యో । దేవి నిజంబు చెప్పుమీ మ
దీధితి సంగతినైన గర్భమో। జీవుఁడు దొంటి కాలమునఁ జేసిన గర్భమొ యంచు
బల్కినన్॥ గీ॥ తోయజాతదళాక్షి కేల్దోయి మొగిచి । పలికె నెత్తమ్మిచూలి
తోఁ బ్రస్ఫుటముగ। వనజసంభవ తారకావల్లభుండు। చూలు చేసినవాఁడంచు
సూత్మ్రఘణతి॥ వ। గురుండును దారకు జన్మించినట్టి కుమారుని జంద్రునికిచ్చె
జంద్రుండు నిజనందనునకు బుధుండను పేరు వెట్టె బుధుండును సంక్రీయనుమతి వ
డసి కాశికరిగి బుధేశ్వరుండను లింగంబు ప్రతిష్ఠించి పెద్దగాలంబు తపంబు చేసి
యా బుధేశ్వరలింగంబునందు సాక్షాత్కరించిన విరూపాక్షుం బ్రస్తుతించి
యమ్మహేశ్వరువలన నక్షత్రలోకంబునకునూర్ధ్వంబుననున్న యీలోకంబున
కధీశ్వరుండయ్యె॥ గీ॥ చంద్రకుండ చంద్రేశ్వరస్థానమునకుఁ । బ్రాగ్దిశాభా
గమునయందు భక్తివరుఁడు। గాశికాక్షేత్రసీమ బుధేశుఁ గొలిచి । పరమరో
ధంబు దప్పఁడు ప్రాణవిరతి ॥ గీ॥ అనుచు గోవిందకింకరులనఘమతులు । బు
ధునికథ చెప్పుచుండ సంభోదవీథిఁ। బోయె దివ్యవిమానంబు పుణ్యకర్మ। కరుల
నెలవైన శుక్రలోకంబు డాయ॥ వ॥ అప్పుడయ్యిద్దఱు శివశర్మ కిట్లనిరి నిశిత
శతక్రతు ప్రయోగ ప్రక్రియాక్రమసమర్థ శుక్రలోకంబిది యిందు దానవగు
రుండు గావ్యుండధివసియించు నాభార్గవుండు భర్గువలన వర్షసహస్రంబు కణ
ధూమంబాహారంబుగా దుస్సహంబైన తపంబాచరించి మృతసంజీవనీవిద్యార
హస్యంబును సఖిలంబుగా నెఱింగినాఁడు॥ గీ॥ ఎఱుఁగరీవిద్య నెవ్వారు నిజ్జ
గమున। బ్రహ్మవంశాగ్రగణ్యావాక్పతి మొదలుగ । గుహుఁడు దక్కంగఁ గరటి
వక్త్రుండు దక్కఁ। బార్వతీదేవి దక్కంగ భవుఁడు దక్క॥ గీ॥ హరునితోడవి
రోధించి యంధకుండు। యుద్ధమొనరించు చొక్కనాఁడోహటించె। నజగవా
స్మ్రత్తఘుననిశాతార్ధచంద్ర । బాణనిర్భిన్నవక్షః ప్రపాతుఁడగుచు॥ వ॥ కాల

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

హానగర విప్రకులోత్తమబ్రహ్మావంశవ। ధనశివశర్మ పుణ్యకథధర్మకథల్
పరిపాటిఁ జెప్పఁగా। వినవతిమాత్రదూరమగువిష్ణుపదంబున కేగుచున్నచో।
మనకుఁబఠప్రయాసములుమానెడు విఘ్నములుండొలంగెడున్॥ వ॥ ఇదిబు
ధలోకంబు॥ సీ॥ రాజసూయ మహాధ్వరంబెవ్వఁ డొనరించెఁ ద్రైలోక్య
హంతకార్యంబుగాఁగ। నెవ్వానిప్రియభామలిరువదేడ్వురు నలధవళాయతా
క్షులుప ద్మసుతలు। మన్మథాంతకుజటామకుటకోటికి నెవ్వఁ డవతంసకుసుమ
మూల్యంవహించె। నెవ్వఁ డునలునతే జక్కయష్టాదశద్వీపాళినసివారు దిరి
గెలిఁ। జంద్రికాపాండుకౌశేయశాటిమైన। యతనుజగజంపుగాడు గెవ్వఁడ
వ్విభుఁడు। పెద్దగాలంబుముత్యాలగద్దెయెక్కి। వసుధఁబాలించె నేకోష్ణ
వారణముగ॥ గీ॥ శైశవంబునశాస్త్రంబుఁ జదువవచ్చి। గురునిప్రియభామ
యునిచేయుఁబరమభక్తి। యెవ్వతెకునట్టితారపూర్ణేందువదన। నాఁటనుండి
యుఁగామిం చెనలినవైరి॥ మ॥ జడచోళ్లంబునుబట్టుదట్టియును రత్నాహాట
కాలంకృతు। ల్మైడహారంబునుమట్టెవన్నెయగుచున్ లీలావిలాసంబు పెం
పడరంజేయఁగఁ యామినీధవుఁడువిద్యాభ్యాసకాలంబునన్। నిడువాల్గన్నులకుం
బ్రమోద మొసఁగున్ నిత్యంబునున్దారకున్॥ సీ॥ ఆచార్యప్రియభామయ
ని కొన్నిదివసంబులిచ్చగింపఁడుజెప్పలెత్తిచూడ। నుల్లమువ్విళ్ళూర నొక
కొన్నిదినములు వీక్షించుఁజూడని వేళయందు। నొకకొన్నితిథులుగర్భోక్తి
చాతుర్యంబు మెఱయ నేకాంతంబ మేలమాడు। నొకకొన్ని ఘస్రంబు లొ
క్కొక్క నెపమున నంగాంగసంస్పర్శమాచరించు। వలచిపైఁబడునొకకొన్ని
వాసరములు। హృదయమునరాగసంపదలిగురుకొలిపి। కవయుఁదొడఁగినయ
దియాదిగాఁగసునిచె। జందురుఁడుతారశుద్ధాంత సదనభూమి॥ గీ॥ చదివె
గురునొద్దధర్మశాస్త్రంబుదొలుత। బరమవిశ్వాసతాత్పర్యభక్తిగరిమఁ। జది
వెఁజంద్రుండు కామశాస్త్రంబుపిదపఁ। దవిరుఁబాన్పున నసురక్త్రీదార
యొద్ద॥ గీ॥ ఆదిగర్భేశ్వరుఁడొటయనుచితంబు। మిగులఁజిక్కనివాఁడొట
మేలుగాదు। పాపమభినవయావనోద్భాసియగుట। యరయమంచిగుణంబుల
యవగుణములు॥ వ॥ అనినయనిదానంబైన స్వాతంత్ర్యంబునను గుతూహ
లబహుళంబైన స్వభావంబునను ధైర్య ప్రతిరక్షంబైన యావనారంభంబు
నను నెవ్వాని కేమనోవికారంబుపుట్టకుండునె యదియునుంగాక॥ సీ॥ ఘనత
రాహంకారకాలకూటపిపాసలాభీలములుగటాక్షాంచలములు। దుర్వారతర
తీవ్రగర్వగళగ్రహ కలితగాద్గద్యఘుర్ఘురముమాట। యస్మితాసంప్రభూత
స్మయాపస్మార విస్మృతధైర్యంబు వినయగరిమ। యుద్దామదర్పభారోష్ణ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దాహజ్వరారంభసంభృతవికారంబుమనసు। చరణచంక్రమ మభిరామసన్ని
పాత। సరణిసర్వాంగభంగంబుజనపతులకు। భూభుజులతప్పె యదివారిఁ
బొందియున్న। ధరణిసామ్రాజ్యభూతంబుతప్పగాక॥ సీ॥ భువనైకధన్వి చేఁ
బుష్పాయుధునిచేతఁ బ్రసవాస్త్రమున నేటువడనివాఁడు। నతిగాఢమైనక్రోధాం
ధకారంబునఁ గన్నులనంధుఁడుగానివాఁడు। నిర్ణిబంధనలోభనిద్ర[illegible]ం
బునఁ బారవశ్యంబుచేఁబడనివాఁడు। లక్ష్మీకటాక్షవిలాసదుర్మదమున మన
ములోపలనన్ను గొననివాఁడు। లేఁడుభూపతిగలిగెనేవాఁడునృపుఁడె। విశ్వ
ధాత్రీజనులపాలివేల్పుగాక। బాహ్యశత్రులఁ బరిహరింపంగవచ్చు। నంతర
రులనువర్జింపనలవిగాదు॥ వ॥ అదియట్లుండెఁ దదీయవృత్తాంతంబు విను
మనియిట్లనియె॥ గీ॥ తాల్చెగర్భంబుదారసుధాకరునకుఁ। గువలయేక్షణరా
గంబుగొనలుసాగఁ। జంభరిపుదిక్కుప్రత్యూషసమయమునను। దామరసబం
ధుగర్భంబుదాల్చినట్లు॥ గీ॥ గర్భసంస్థితుఁడగు గ్రహాగ్రణివిశుద్ధ। స్థితియ
శస్స్ఫూర్తి వెలిఁబ్రకాశించెననఁగ। దారమైదీఁగవికచలోధ్రప్రసూన। పాం
డురచ్ఛాయనొయ్యొయ్యఁబలుకఁబాఱె॥ గీ॥ గర్భసంస్థితసద్గుణగౌరవమునఁ।
బోలెగాత్రంబుభరియింపఁజాలదయ్యె। నమృతధారారసాస్వాదసముపజాత।
తృప్తియునుబోలెనాహారతృష్ణవదలె॥ శా॥ ప్రత్యుత్థానముసేయఁ బెద్దలకు
నాప్రాభేందుబింబాస్యయ। ప్రత్యూహస్థిరభక్తిభారమునఁదోరంబైనగర్భం
బుచే। సత్యాంతాలసయయ్యునగ్గురుజనంబందందవారింపఁగాఁ। బ్రత్యగ్రోన్న
సఖీసమర్పితకరాబ్జాతావలంబంబునన్॥ క॥ అంగనయొక్కొకమఱియుఁ। తుం
గమణిస్తంభయష్టితోనొత్తగిలున్। మంగళభవనాంతరమున। బంగారుమె
ఱుంగుసాలభంజికపోలెన్॥ ఉ॥ బింబఫలాధరోష్ఠిమణిభిత్తిపుటంబులఁదాం
దునాత్మబింబ। బంబుగరావలంబనసమర్థముగామదిఁగోరుఁగేలిసా। ధంబు
పర్యంకసమున్నతనితంబపయోధరభారగర్భభా। రంబునఁగోమలాంగకముఁ రా
ట్పడఁగేలివిహారవేళలన్॥ గీ॥ భవనశృంగారవనలతాపల్లవములు। సఖులకై
దండపట్టుటయద్భుతంబె। విహృతసౌధమణిస్తంభవిస్మయాంశు। కందళు
లనూఁతగొనఁబోవుగర్భగరిమ॥ గీ॥ పనులువంపంగఁజాలదు ప్రాణసఖుల।
భవనకార్యప్రవృత్తికై పద్మనయన। తానుగర్భభరాలసత్వంబుకతనఁ। జేయ
జాలదుమఱివేఱచెప్పనేల॥ మ॥ అటమున్నెక్కుడుకేలిశైలమునఁ నత్యారో
హణంబాచరిం। చుటకై నెచ్చెలికత్తియల్ నగుచుసంసూచించినన్ గాం
తయొ। క్కటసంతాపసమునొందుఁజన్నుఁగవయాకంపింపఁగానిండువేఁ। కటి
భారంబునఁజేసిధీరహృదయల్ గారాదిగర్భేశ్వరల్॥ వ॥ అంతనటబృహస్ప

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తిపత్నీవియోగవేదనాదూయమానమానసుండై చంద్రుండు చేసిన యపరా
ధంబు హరిహరహిరణ్యగర్భులకు నింద్రాదిసురులకు నెఱింగించిన॥ సీ॥ తగ
వుగాదనియె నంతనముండి వృత్రారి యనుచితంబనియె హుతాశనుండు। పాత
కంబని చెప్పె బలికె దండధరుండు దౌరాత్మ్యమనియెను దానవుండు దుష్క
ర్మమని చెప్పెం దోయాధినాయకుం డపకీర్తి యనియె తూలనాడె గాలి। యన్యా
యమనియె గుహ్యకసార్వభౌముండు గాదుగాదనియె శాక్వరగమనుండు।
హేతుదృష్టాంతములు చూపి రెల్లసురలు। నన్వయవ్యతిరేకమార్గానువృత్తి।
బుద్ధిం జెప్పిరి యెవ్విధమున శశాంకుం। డమరగురునకు మగుడ నీండయ్యెం దార॥
అంత॥ చ॥ ప్రమథులతోడం గూడ నతిభైరవ ఘోరతరాట్టహాసుండై। శమ
నవిరోధి దాంకుటయుం జంద్రుండు వేల్పులతో నెదిర్చిన। స్సమరముదారకామ
యమునంగనభోంగణభూమిం దారకా। సముదయభీతిహేతువయి సాగెంబురా
రికినబ్జవైరికి॥ గీ॥ ఈశ్వరునితోడ నని సేయ నెట్లవచ్చు। నన్యులకు నెంతవా
రికి నాగ్రహమున। నీశ్వరునిమూర్తి గావున నెదిరి నిల్చి। యుద్ధమొనరించెం
గాక యనుష్ణకరుండు॥ అప్పుడు॥ శా॥ చండీశుం బొంది వెన్నిశాకరుం డవ
ష్టంభంబు జృంభింపఁ బ్ర। హ్మాండక్రోడము శింజినీధ్వనులచే నాఘూర్ణనం
బొందను। చ్చండాటోపభుజావలేపకలనా సంరంభచక్రీభవ। ద్గాండీవప్రవి
ముక్తభీషణమహాకాండప్రకాండంబులన్॥ వ॥ ఇవ్విధంబునం బ్రతిఘటించి
గెంటింపరాని మగంటిమిం బెచ్చువెరిగి కలువల నెచ్చెలి చిచ్చులుమియు శిలీ
ముఖంబు లొడలం గ్రుచ్చియార్చి శంఖంబు పూరించి సింహనాదంబు సేసి గాం
డీవజ్యారావంబు రోదసీకుహరంబు నిండ దండమహాకాళనికుంభకుంభోదరవీర
భద్రాదిప్రముఖవర్గంబుతోడం గూడం దన్ను నొప్పించినం గోపించి కించిదా
రజ్యమానలోచనాంచలుండై లలాటలోచనుండు పురనిశాటతాటంకినీక
పోలకస్తూరికాకరిమకరికాముద్రాద్రోహియు జలంధరహృదయగర్వసర్వం
కషంబును సింధురాసురశిరఃకూటపాకళంబును దక్షాధ్వరమృగధ్వంసనక్రీ
డానృశంసంబును దుషారగిరికన్యకాభ్రూవల్లీవిలాసరేఖాలలితశృంగంబునున
గునజగవంబున బ్రహ్మశిరోనామకంబైన దివ్యాస్త్రంబు సంధించిన॥ శా॥ ఆకం
పింపఁ జగత్త్రయంబు దెసలల్లాడెన్ సముద్రంబులు। ద్రేకించెన్ భయమందె భూ
తలము భేదిల్లెన్ మహీధ్రంబులున్। శ్రీకంఠుండ వికుంఠవిక్రమమునన్ దివ్యా
స్త్రముం గూర్చి విల్లాకర్ణాంతముగా వెసం దివిచి శీతాంశున్నిరీక్షించుడున్॥
గీ॥ అప్పుడడ్డంబు సొచ్చి పద్మాసనుండు। ప్రమథనాథుని రోషసంభ్రమము
మాన్పి। చంద్రునికి బుద్ధిం జెప్పి మాత్సర్యముడిపి। యాలినిప్పించె నయ్యుచథ్యా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నుజనకు॥ చ॥ అమృతమయుండుగావున సుధాంశునితోడిసమాగమంబునన్।
రమణికి శుద్ధిలేదనుచు బ్రహ్మహరీశులుసంఘటింపఁగా। సమరగురుండునై కొని
యెనంబుజలోచనఁ దారఁ దారకా। రమణముఖంధ్యజించెనుదు రాజును భామి
నినెట్టకేలకున్॥ వ॥ అనంతరంబ గర్భంబాలోకించి గురుండు దానికిట్లనియె॥
గీ॥ అతివయీగర్భమెవ్వరికై తిచెప్పుము। చంద్రునికొనాకొయనిరహస్యమున
నడిగె। సిగ్గువడియెంతయడిగినఁ జెప్పదయ్యె। నాంగిరసునకుఁ దారతారాధిపా
స్య॥ గీ॥ చెప్పకున్నఁ గోపించియిషీకయెత్తి। చూలుగరఁగంగవైవంగఁ జూచె
గురుఁడు। వేల్పురాయిందుముఖిచూచివెఱకచెప్పు। నిజము చెప్పినసీకునేనె
గులులేదు॥ ఉ॥ నాపురుషుఁ దారయొక్కవచనంబునుబల్కకయూరకుండెల।
జ్జావనతాస్యయైసరసిజాసనుఁ డప్పుడుచేరవచ్చి యో। దేవినిజంబు చెప్పుహిమ
దీధితి సంగతినైనగర్భమో। జీవుఁడుదొంటికాలమునఁ జేసెఁ గర్భమొయంచు
బల్కినన్॥ గీ॥ తోయజాతదళాక్షి కేల్దోయిమొగిచి। పలికెనత్రిమ్మిచూలి
తోఁ బ్రస్ఫుటముగ। వనజసంభవతారకాపల్లభుండు। చూలుచేసినవాఁడంచు
సూక్ష్మఫణతి॥ వ॥ గురుండును దారకుజన్మించినట్టికుమారునిం జంద్రునికిచ్చె
జంద్రుండునిజనందనునకుబుధుండను పేరువెట్టె బుధుండును సంద్రీయనుమతివ
డసి కాశికరిగి బుధేశ్వరుండను లింగంబుప్రతిష్ఠించి పెద్దగాలంబుతపంబుచే
యా బుధేశ్వరలింగంబునందు సాక్షాత్కరించిన విరూపాక్షుం బ్రస్తుతించి
యమ్మహేశ్వరువలన నక్షత్రలోకంబునకునూర్ధ్వంబుననున్న యీలోకంబున
కధీశ్వరుండయ్యె॥ గీ॥ చంద్రకుండచంద్రేశ్వరస్థానమునకుఁ। బ్రాగ్దిశాభా
గమునయందుభక్తినరుఁడు। గాశికాక్షేత్రసీమబుధేశుఁ గొలిచి। పరమరో
గంబుదప్పుఁడుప్రాణవిరతి॥ గీ॥ అనుచుగోవిందకింకరులనఘమతులు। బు
ధునికథచెప్పుచుండ సంభోదవీధిఁ। బోయెదివ్యవిమానంబుపుణ్యకర్మ। కరుల
నెలవైనశుక్రలోకంబుఁ జాయ॥ వ॥ అప్పుడయ్యిద్దఱు శివశర్మకిట్లనిరి నిశిత
శతక్రతుప్రయోగ ప్రక్రియాక్రమసమర్థ శుక్రలోకంబిది యిందుదానవగు
రుండు గావ్యుండధివసియించు నాభార్గవుండు భర్గువలన వర్షసహస్రంబు కణ
ధూమంబాహారంబుగా దుస్సహంబైన తపంబాచరించి మృతసంజీవనీవిద్యార
హస్యంబును సఖిలంబుగా నెఱింగినాఁడు॥ గీ॥ ఎఱుఁగరీవిద్య నెవ్వారునిజ్జ
గమున। బ్రహ్మవంశాగ్రగణ్యవాక్పతిమొదలుగ। గుహుఁడుదక్కంగఁగరటి
వక్త్రుండుదక్కఁ। బార్వతీదేవిదక్కంగభవుఁడుదక్క॥ గీ॥ హరునితోడవి
రోధించియంధకుండు। యుద్ధమొనరించుచొక్కనాఁడోహటించె। నజగవో
న్ముక్తఘనవిశాతార్ధచంద్ర। బాణనిర్భిన్నవక్షఃప్రపాతుఁ డగుచు॥ వ॥ కాల

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కంధరునకు నంధకాసురునకు నైన యమ్మహాయుద్ధంబునఁ జీల్గిన రాక్షసుల నమృ
తసంజీవనీ విద్యాప్రభావంబున భార్గవుండు బ్రతికించుచుండ దండనికుంభ
కుంభోదర ప్రముఖులగు ప్రమథులు పరమేశ్వరున కిట్లనిరి ॥ సీ॥ దేవ మహాదే
వ త్రిపురదైత్యధ్వంస యభవ మా విన్నప మవధరింపు । మీచేతఁ బడసిన మృ
తజీవనీవిద్యఁ బ్రతికించుచున్నాఁడు భార్గవుండు । దైత్యవర్గము నెవ్విధంబున
మా కెట్లు జయము సిద్ధించునాఁ జంద్రమౌళి । నందికేశ్వరుఁ బంచి బందిగ్రహణలీ
లఁ గావ్యుఁ దెప్పించి శ్రీకంధరుండు । గరతలమునఁ బదరిపండు కాంతి నతనిఁ దా
ల్చి దధిత[illegible] చలిదిముద్దయును బోలె । విషము మ్రింగిన పెన్నద్దివేల్పు తేఁడు ।
మనసిజారాతి మ్రింగి గర్భమునఁ గ్రేపె ॥ వ ॥ అంధకాసురుండును భార్గవుండు
లేనిపిమ్మట కొంతకాలంబునకుఁ గృతాంతదమను చేత హతుండయ్యె బహు
కాలంబు కాలకంఠు జఠరగోళంబునందుండి కావ్యుండును ॥ మ॥ స్రవియించె
దుహినాంశుశేఖరుని మేఢ్రద్వారమార్గంబునన్ । గవిశుక్లంబయి తత్క్షణం
బున నిజాకారంబు దాల్చె న్మనో । భవవిద్వేషి నిజాత్మసంభవునిగా భావించి పి
ట్కాల్పె భా । ర్గవు నా తెంపు దపంబు సేయ నరిగెం గాశీపురీసీమకున్ ॥ వ॥ అరిగి
యానందకాననంబున లింగప్రతిష్ఠ సేసి యాలింగంబునందు విశ్వేశ్వర శ్రీమన్మ
హాదేవు భావించుచుఁ జంపక దుత్తూర కరవీర కుశేశయ మాలతీ కర్ణికార కదంబ
వకుళోత్పల మల్లికా శతపత్ర సింధువార కింశుకాశోక పున్నాగ నాగకేసర క్షుద్రా
మాధవీ పాటలా బిల్వ మందార ద్రోణ గ్రంథిపర్ణ దమన చూతపల్లవ దర్భ తుల
సీ నంద్యావర్త దేవదారు కాంచన దూర్వాంకురాదుల శంకరు ననేక కాలం బా
రాధించి శుక్రుండు ఈలోకంబున కధీశ్వరుండయ్యె ॥ క॥ వారాణశి శుక్రేశ్వరు । నా
రాధించిన నరుండు ప్రాపించు సమ । గ్రారోగ్యాయుః పుత్ర శ్రీరాజ్యైశ్వర్య శౌ
ర్యచిర సౌఖ్యంబుల్ ॥ వ॥ అటమూర్ధ్వంబున నున్నయది లోహితాంగలోకంబు ॥
సీ॥ తొల్లి దాక్షాయణితోఁ బాసి శంభుండు విరహసంతాపాగ్ని వేఁగుచుండ । నా
వేళ నొక్కనాఁడు భవు ఫాలంబునఁ బ్రస్వేదబిందు వుత్పన్నమయ్యెఁ । బరిపక్వ
కూశ్మాండఫలసన్నిభంబైన యాఘర్మజలకణంబు వనిఁ ద్రావాలె । వ్రాలి తత్క్షణ
మ యువ్వసుమతీస్థలమునఁ బద్మరాగోపల ప్రతిమ కాంతి । నొక్క దివ్యకుమా
రుఁడై యుండె నెదుర । సతని నందనుఁ గా శంభుఁ డాదరించె । ధాత్రియును వాని
భావించెఁ బుత్రుఁ గాఁగ । నతఁడు ప్రీతి నిదపము సేయఁ గాఁ గోరి ॥ సీ॥ భాగీరథీ గం
గ ప్రవహించు నేపాటి పరిసరంబున నుదగ్భాగమునను । వరుణాతరంగిణి వార్నిర్ఝ
రములతో నలివేణి యేపీటి యవధిఁ గూడెఁ । దత్తంబు హుతమును దత్తంబు నేపీ
టియైదు గ్రోసుల నిచ్చు నమృతలక్ష్మి । పలచు నేపీటిక వ్యాజరాగస్ఫూర్తిశై

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లకన్యకకంఠుఁజంద్రమౌళి। యట్టికాశికగుర్వ్యాజ్ఞనరుగుదెంచి। పరమనైష్ఠికుఁ
డగుచుఁదపంబొనర్చెఁ। గలుషసంతానకాననాంగారకుండు। దారకుఁడుభూ
తధాత్రికంగారకుండు॥ గీ॥ పాంచముద్రమహాస్థానపదమునందుఁ। గంబళాశ్వ
తదేశోపకంఠభూమి। నిష్ఠనంగారకేశుఁబ్రతిష్ఠసేసి। క్రాంచెనీలోకమేలనంగా
రకుండు॥ వ॥ ఇదియంగారకలోకవృత్తాంతంబు॥ క॥ అచెవీక్షింపుబృహస్పతి।
పసముఖరామరవరేణ్యబహువిధశుభసం। పదలకునాస్పదమీతఁడు। చది
వినవాఁడర్థశబ్దశాస్త్రముఖిలముగ॥ వ॥ అయ్యాంగీరసుండు గాశీక్షేత్రమునక
రిగియందుఁదనపేరశంభులింగంబుఁ బ్రతిష్ఠించి తత్సమీపంబున బహుదివ్యవ
ర్షంబులుదపంబుసేసి తనకుంబ్రత్యక్షంబైన విరూపాక్షునిట్లనిసంస్తుతించె॥
తోటకవృత్తము॥ జయశంకరశాశ్వతచంద్రధరా। భయనాశగిరీశ్వరభక్తిప
రా। నయనత్రయభాస్వరనాగహరా। యయవర్ధనశాంతదయామధురా॥ తో
టకవృత్తము॥ భువనావనపావనభూతపతీ। భవపన్నగభూషణభద్రకృతీ। శివ
దేవమహేశవిశిష్టమతీ। భవభంగఫలప్రదపాపహృతీ॥ తోటకవృత్తము॥ శ్రిత
పాపవిభంజనసిద్ధనుతా। క్షితిభృత్తనయాధరచిద్విదితా। మృతిజన్మవిధూత
హరిప్రణుతా। సతతప్రణవధ్వనిసాధరతా॥ క॥ చాటుకవితాకలాపరు। పాటిం
బాటించియారభటిభక్త్యావే। శాటోపంబునఁగీష్పతి। తోటకవృత్తములబొ
గడెఁ దుహినాంశుధరుఁ॥ శా॥ ఆటోపారభటిన్మునీశ్వరుఁడు దన్నందందవ
ర్ణింపఁద। చ్చాటుప్రౌఢికిఁజేసెనూర్జటిమహాశ్లాఘాశిరఃకంపముఁ। జూటీ
కూటవిటంకకోటి విలుఠత్స్రోతస్వినీవీచికా। కోటీధాటిరలత్కరోటికనూర
క్రోడావకాశంబుగాఁ॥ వ॥ ఇట్లుప్రీతుండై॥ సీ॥ బృహదుగ్రతపముసంభృ
తనిష్ఠఁజేసిన సామర్థ్యమునబృహస్పతివిగమ్ము। ప్రాణంబుప్రాణమై భక్తిఁజే
సితిగాన జీవాహ్వయమునీకుఁజెల్లుఁగాక। వాగ్డంబరమునఁగైవారంబుసేసితి
దగువాచస్పతిత్వమునకీవు। పఠియించువారికిఁబ్రాతిభస్ఫురణంబు దొరకిం
చునీచాటుతోటకములు। లోహితాంగుఁడుపాలించులోకమునకు। నూర్ధ్వ
మైనపదంబుననుండువత్స। యనుచువరములుగృపచేసియసితగళుఁడు। బ్రహ్మా
దలఁచెనుదేవతాప్రతతితోడ॥ వ॥ సంస్మరణమాత్రంబున నేగుదెంచిన బ్రహ్మా
దిదేవతలచేతనవ్వాచస్పతికిదేవతాచార్యపదవీసామ్రాజ్యంబునకుం బట్టాభి
షేకంబుచేయించి యప్పంచాననుండు చంద్రశేఖరునికి దక్షిణభాగంబున వి
శ్వేశ్వరునికినిరృతిభాగంబున ధిషణుండుప్రతిష్ఠించినధిషణేశ్వరునియందు సం
క్రమించె గురుండునునీలోకంబునకధీశ్వరుండయ్యెనిదిబృహస్పతిలోకవృత్తాం
తంబు॥ గీ॥ దివిజగురునివిష్టపంబునతిక్రమించి। సాంద్రభువనంబుగాంచియాశ్చర్య

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మంది। పుణ్యశీలుండు శివశర్మ పుణ్యశీలు।నకు సుశీలునకిట్లనె బ్రకటఫణితి॥ ఉ॥
పాంసుసద్మలోచనుని పార్శ్వగులార మహాత్ములార మా। ర్తాండసమానులా
రయి దెసప్రాంతమునందు సముజ్జ్వలప్రభా। మండలమధ్యవర్తియను సమగ్రవి
లాససమన్వితంబునై। రెండవనాకలోకమన దృష్టికి నింపొనరించె నెంతయున్॥
వ॥ ఇది యెవ్వరి లోకంబనిన వారలిట్లనిరి॥ గీ॥ సంశితవ్రతి యిది శనైశ్చరుని లో
క।మితఁడు గ్రహములలో నెల్ల నతిబలిష్ఠుఁ। డిమ్మహాత్ముని శుభచరిత్రమ్ము విను
ము। విశదముగఁ జెప్పెదము నీకు విస్తరించి॥ సీ॥ నారాయణుని నాభినలిన మ
ధ్యంబున జనియించె బ్రహ్మ యా వనజజునకు। సంభవించె మరీచి సంయమిగ్రామ
ణి గలిగె నమ్మౌనికిఁ గశ్యపుండు। ప్రభవించె నా కశ్యపప్రజాపతికి మార్తాండుఁ
డబ్బానుండు త్వష్టకూఁతు। సంజ్ఞాభిధాన రాజనిభాస్య వరియించె దరణికి సదియు
పత్యత్రయంబు। గాంచె మనువను యముఁడను గాఁదనయుల। యమునయను క
న్యనక్కాలమప్పురంధ్రి। యోర్వలేదయ్యె మగనియత్యుష్ణమైన। తేజముఁ నతి
తివకోమల దేహయగుట॥ గీ॥ ఛాయయను దాని సృజియించె సంజ్ఞ యొక్క।
మానినీమణి నాత్మసమాననమూర్తి। నగ్రమున యందుఁ బ్రాంజలియగుచు నుం
డె నది ప్రతిచ్ఛాయ లలితమాయాస్వరూప॥ వ॥ సంజ్ఞాదేవి సువర్ణయగు నా
ఛాయకిట్లనుఁ గల్యాణి యేఁ బుట్టినింటికిం బోయివచ్చెద నామాఱై నీవు మదీ
యాజ్ఞ సూర్యునికిం బరిచర్య సేయుము మనువును యముండును యమునయు నను
నపత్యత్రయంబు నీయది గాఁదలంపు మీరహస్యంబు కచగ్రహణశాపపర్యంతం
బెవ్వరికి జెప్పకుమని యప్పగించి పితృగృహంబునకుం బోయె నిట్లు సువర్ణయు॥
గీ॥ అష్టముండగు సావర్ణియనెడు మనువు। మఱి శనైశ్చరుఁ భద్రాసమాఖ్యఁ గ
న్యఁ। గాంచె నుష్ణాంశువలన నక్కలువకంటి। తరణియును దాని సంజ్ఞగాఁ దలఁ
చియుండె॥ వ॥ ఆసువర్ణయు సర్వస్త్రీస్వభావంబగు సాపత్న్యగుణంబున సంజ్ఞా
సంతానంబుకంటెం దన సంతతియందు నత్యంతవాత్సల్యంబు వాటించి భోజనా
లంకారలాలనంబుల పట్టున వైషమ్యంబు గలిగియుండ నొక్కనాఁడు భవితవ్య
తావిలాసంబుననో బాల్యచాపలంబుననో యమతాస్వాతంత్ర్యంబుననో జ
ముండు సంజ్ఞాదేవి సవతియైన పినతల్లి ఛాయాదేవిం గోపించి తన్నఁ దలంచి పా
దంబెత్తిన॥ సీ॥ తనయుని సంజ్ఞాదేవి మనములోఁ గడునమ్మి యిల్లడవెట్టుట యె
ట్లు మఱచె। బసిబిడ్డ నేరమి సట్టి పాలార్పంగఁ దగవుగాదని మేలు తలఁపదయ్యె।
చానేమి బిడ్డలఁ గాన దాసవతాలికొడుకు తప్పొకటిలోఁ గొన్న నేమి। యల్పదో
షంబునకెనను రూపంబైన ప్రబలదండంబొనర్పంగఁ దగవె। జముఁడు దనమీఁదఁ
బాదంబు చాఁచినప్పుడు। కనికరంబింత లేకయక్కలువకంటి। కంటికోనగెంపు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గనుఱంగఁగనలిచూచి । పదము చెగిపడశపియించె బాలుసతని॥ వ॥ అవ్విధం
బెఱింగిభానుండు ఛాయాదేవింజూచి యిట్లనియె॥ గీ॥ ఎట్టియపరాధ మొన
రించెనేనీఁదల్లి! కొడుకుశపియింపఁదిభృంగిఁ గ్రూరబుద్ధి । నతివసత్యంబు చెప్పు
మెవ్వతవునీవు । నావుడును శాపభీతినన్నలిననేత్ర॥ వ॥ తనవృత్తాంతంబు చెప్పి
నదానియందపరాధంబు పొడగానక యమునింజూచి మాతృశాపంబు నివర్తిం
పశక్యంబుగాదు నీచరణంబునంగల మాంసంబు కృమికీటంబులు దొలిచి భ
క్షింప భూమిపైఁబడియెడునని పలికి కొడుకును నూఱడించి త్వష్టప్రజాపతిభవ
నంబునకుం బోయి యతనివలన నిజభార్యాప్రపంబు సేయం జనుటయు నున్న గుఱు
తును నెఱింగి యగ్రభాగంబున॥ సీ॥ కఠినరింఖాపుటీఘట్టనంబున భూమి పట
హనిధ్వానంబు ప్రస్తరింప । ధవళలాంగూలపల్లవచాలనంబులు కౌముదీచ్ఛా
యలఁ గ్రాసియుమియ। వెలిదామరలఁ బోలు వెడఁదకన్నులయందుఁ బారంబు
లలరచందము వహింపఁ । బ్రోథసంపుటపరిస్ఫురణావసరముల దంతకోరక
కాంతివళ్లుకు చూపఁ । గొదమగోడిగయై కురుక్షోణియందు । విపినవీథులనే
కాంతపృత్తిఁదిరుగు। పరమపుణ్యాంగనాజనప్రమథగణ్య। సంజ్ఞఁ బొడఁగాంచె
దవ్వులఁ జండకరుఁడు॥ ఉ॥ ఘోటికయై చరించు తనకూరిమిభామినిఁ జూచి దవ్వ
లర్క। ఘోటకరూపుఁడై యతఁడు క్రొవ్వెసలారెడుకావరంబుపై । పాటున
డాయవచ్చె నిరుపాధిక సౌహృదవిభ్రమంబునన్ । జీటికిమాటికిన్ డెసలు చిల్లి
లువోవఁగఁ జేసె హేషలన్॥ గీ॥ అశ్వరూపుఁడై నయరవిందబాంధవుఁ। డశ్వ
యైనసంజ్ఞనల్లఁ జేరి । కావరంబుతోడి కందర్పవిక్రియ । మోరమోర మోపి
మూకుకొనియె॥ వ॥ ఇవ్విధంబున సాక్షాత్కరించినతపోలక్ష్మియుం బోలె
సబృశబబడబానలజ్వాలాజాలలీలావిడంబమహఃపటలపాటలిమపల్లవిత
దశదిశాభోగభోగింపఁదలంచి పూషవిషమబాణుచిట్టంబుననకఠోరదూర్వాం
కురచర్వణక్రియాసమభిహార హరితఫేనచ్ఛటాచ్ఛటపిచ్ఛిలంబును దారుణ్య
దర్పభరకవోష్ణ నిశ్వాసధారాధురంధరంబును జలాచలప్రోథదనసంపుటం
బునునగు స్ఫోటీవదనంబు చుంబించె సంజ్ఞయు నిజాంతఃకరణప్రవృత్తియప్ర
మాణంబుగా నతిప్రమాణమూర్తిఁ స్ఫూర్తియగు సత్తురంగంబుఁ బతంగున
కాదలంచి యిచ్చగించెనత్తుఱుఁడై నయమ్మత్తకాశిని గించిదున్నిద్రపారిభద్ర
కలికాచ్ఛాయాముద్ర కుద్దియగు ముద్రవిరియించుచు మొగుచుచుం గదల
కుంజమోర మోరతో వ్రాసియు గండంబు గఱచియు డాసియుఁ బాసియు నవళి
చేసియుఁ గొంతదడవు వినోదించియు నక్కహనాహయుం బగ్గోడిగ డగ్గఱియుం
డినప్పుడమ్మావు నమమునుఁ గ్రోళ్ళనెక్కి చరమధాతుద్రవంబు గదంబకుసుమకే

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సరపరాగగంధపాణోధమంబై స్రవించె నయ్యింద్రియంబునఁ జంద్రబింబా
ననకునిద్దఱుగవలవారు నాసత్యులనం బ్రభవించి రక్కుమారద్వయంబు॥ గీ॥ వి
బుధవైద్యద్వయంబయ్యెవిమలచరిత। యంతనిజమూర్తిధరియించె నబ్జహి
తుఁడు। సంజయునుదాల్చెనిజమూర్తిసంతసించి। దంపతులుచనిరాత్మసం
స్థానమునకు॥ వ॥ అంతనక్కడశనైశ్చరుండు వారాణశికింజని లింగస్థాపనం
బుచేసెనాశనైశ్చరేశ్వరుండువిశ్వేశ్వర దేవునకు దక్షిణభాగంబున శుక్రేశ్వ
రునకుత్తరంబునసుప్రతిష్ఠితుండై భజియించువారికి భోగమోక్షంబులుప్రసా
దించుశనైశ్చరునకుఁదత్ప్రసాదలబ్ధంబీలోకం బిది శనైశ్చరలోకవృత్తాంతం
బు॥ క॥ సప్తమహామునిలోకము। సప్తార్చిప్రతిమ తేజసకలైశ్వర్య। వ్యాప్తి
కరంబిదిచూడుము। ప్రాప్తాఖిలవిద్యభూసుపర్వవరేణ్యా॥ వ॥ మరీచియత్రిపు
లస్త్యాంగుపులహుండుక్రతు వంగిరసుండువశిష్ఠుండునేడుబ్రహ్మమానసపుత్రు
లుసప్తబ్రహ్మలువీరికిధర్మపత్నులు క్రమంబునసంభూతియునసూయక్షమప్రీ
తిసన్మతిస్మృతియక్షు వీరివలననాప్రజాపతులునానారూపప్రజలసృజియించిబ్ర
హ్మదేశంబున నయ్యావిముక్తక్షేత్రంబునఁదపంబు చేసిమరీచ్యత్రీశ్వరాదిలింగం
బులం బ్రతిష్ఠించిరిసంభూత్యనసూయాదులగుపతివ్రతలును దమపేళ్ళశివలిం
గంబులుం బ్రతిష్ఠచేసిరి తత్ప్రసాదలబ్ధంబై యాలోకంబున సప్తమహామునులు
ను బరమసుఖంబులనుభవించుచున్నవారిది సప్తమహామునివృత్తాంతంబీలో
కంబునకునూర్ధ్వంబున॥ సీ॥ త్రైలోక్యమంటపస్తంభసంభారంబుగగనలక్ష్మీ
కంఠకనకభూష। బ్రహ్మాండకేతకీ పాదపప్రసవంబు గంగాతరంగిణీక్రౌంచఖగ
ము। బలిదైత్యమథనాంఘ్రిపంకేజనఖరంబుదారకావళితులాదండయష్టి। ధా
తృలోకద్వారదంతకవాటంబుగ్రహమండలీ పశుగ్రామవేది। తారకాశింశు
మారకాకారుఁడైన। యాదినారాయణునితోఁక యలఁతిచిప్ప। దప్పకీక్షిం
పుధరణిబృందారకేంద్ర। వివిధకల్పపరంపరాధ్రువునిధ్రువుని॥ వ॥ ఈతని
లోకవృత్తాంతంబువినుము॥ క॥ స్వాయంభువమనుధాత్రీ। నాయకుఁడుత్తాన
పదుఁడనంగాఁ జెనుతుఁ। దోయజనేత్రిలు గేహిను। లాయయ్యకునిరువురం
బుజాసనవంశా॥ గీ॥ కాంతయొక్కతసురుచియొక్కతెసునీతి। సురుచికుత్త
ముఁడను పేరిసుతుఁడుపుట్టె। ధ్రువుఁడుపుట్టె సునీతికాధ్రువునికంటె। సుత్త
మాహ్వాయుమన్నించుచుండుఁదండ్రి॥ గీ॥ ఒక్కనాఁడోలగంబుననున్న వేళ।
గురునితొడమీఁదఁగూర్చుండెసురుచికొడుకు। ధ్రువుఁడునేతెంచివాఁడున్న
తొడయెక్క। సురుచివారించెభూపతిచూచుచుండ॥ వ॥ అప్పుడు మరలి
వాఁడంతఃపురంబునకరిగి యావృత్తాంతంబు తల్లికెఱింగించి పిన్నయయ్యను

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సుత్తమక్షత్రియ తేజోవిశేషంబునం బరిభవంబు సహింపఁజాలక తల్లియను
జ్ఞ వడసి తపంబు సేయంజనువాఁడు యదృచ్ఛాగతులగు సప్తఋషులఁ గాంచి
సముచితప్రకారంబునం దనవృత్తాంతంబు వారి కెఱింగించి వారివలన ద్వాదశా
క్షరమంత్రోపదేశంబు గొని పరమభక్తిపరాయణుండై నారాయణు మధు
వనప్రాంతంబున యమునాతటంబునం బెద్దకాలంబు పెక్కు విఘ్నంబులకు మ
నంబు చలింపనీక యారాధించిన సాక్షాత్కరించిన యప్పుండరీకాక్షువలన వి
శ్వోత్తరంబైన యిప్పదంబు గాంచె॥ గీ॥ ధ్రువునికిచ్చిన మహిమంబు ధ్రువము
గాఁగ। నతఁడు దాను వారణాశి కరిగి శౌరి। వానిఁ దన వెన్కదిక్కున వైనతేయు।
మీఁద నెక్కించుకొని చిట్టిమిడిచె నంత॥ మ॥ శివుఁ గాశీపతి విశ్వనాయకుని సంసే
వించియ పార్వతీ। ధవునాజ్ఞన్ గ్రహచక్రవాళమున కూర్ధ్వంబైన లోకంబు
నన్। ధ్రువ వర్తింపు మనేకకాలమనుచు న్బోధించి యేగెన్ మనో। జవనుండై
నఖగేంద్రు వేగమున విష్వక్సేనుఁ డాందేనియున్॥ ధ్రువుండును॥ సీ॥ మణిక
ర్ణికావారి మజ్జనంబొనరించి యవిముక్తమునయందు శివుని నిల్పి। యాశివలిం
గంబు ననిశంబు సేవించి యందు విశ్వేశ్వరు నావహించి। పంచాక్షరీమంత్రపా
రాయణంబును బ్రణవమంత్రంబును బరిచరించి। విశ్వనాయకుకృపావిభవంబు
పెంపునఁ బరమోన్నతంబైన పదము గాంచె। గాశిలో నధ్రువేశ్వరుఁ గాలకం
ఠు। భక్తి సేవింప ధ్రువమైన పదము గలుగుఁ। బంచజనునకు నిది సిద్ధభాషితంబు।
సమధికస్మార్తశుభకర్మ శంభుశర్మ॥ వ॥ అని చెప్పిరంత నవ్విమానంబు ధ్రువ
లోకంబు గడచి క్రమంబున మహాలోకజనలోకతపోలోకంబుల తిక్రమిం
చి సత్యలోకంబు గదిసె నప్పుడవ్విష్ణుకింకరులు శివశర్మ కిట్లనిరి॥ క॥ ముందఱిది
బ్రహ్మలోకము। సందర్శింపుము త్రినేత్రశర్మధరిత్రీ। బృందారక యిది పరమా।
నందస్థానంబు ద్రుహిణునకు నెలవగుటన్॥ వ॥ అనుచు నతనిం బద్మగర్భసమ్ము
ఖంబునకుం గొనిపోయి రవ్విభుండును వారలం బ్రసాదబహుమానంబులం దని
పి ప్రసంగవశంబున నమ్మహాశ్మశానంబున మృతుండుగాని వానికి ముక్తి సిద్ధింప
దని సముచితప్రకారంబుగా నేడుకొలిపె శివశర్మయు నమ్మాటకు సంశయాకు
లుండగుచుఁ దదూర్ధ్వంబుగాఁ జనిచని పుణ్యశీలసుశీలురం జూచి మనకింక
నెంతదవ్వుగవలయు నెఱుంగింపుం డప్పుడు పితామహుండు గాశియందు శరీ
రంబు విడువక మోక్షంబు లేదనియె నాకు నిశ్శ్రేయసప్రాప్తి యెట్లగు నవ్విధంబు
ను వివరింపుండనిన వారలిట్లనిరి॥ గీ॥ ఉర్వికెనిమిదికోటుల యోజనముల। పొడ
వునందుండు సీధాతృభువనమనఘ। యాప్రమాణంబుననయుండు నిందుమీఁద।
విష్ణులోకంబు సతతవర్ధిష్ణువగుచు॥ వ॥ అవ్వైకుంఠంబునకు మీఁదఁ బదాఱు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కోట్లయోజనంబులపొడవున శివలోకంబుగైలాసాహ్వయంబనందనర్చు దా
నికింబరమంబగులోకంబు లేదు॥ గీ॥ సుశితాచారపరదానిసంస్తుతింప। నూక
కాదచ్యుతునకుఁదామరసభవున। కైనశంభునకైననునహివిభునకు। నైనఁగీ
ర్పతికైననునలవిగాదు॥ వ॥ అప్పరమస్థానంబునందు నిందుధరుండు గిరినంద
నానహాయుండై గణాధిపతిస్కందనందికేశ్వరాదులుగొలువ నుదారవిహారం
బులం బ్రవర్తిల్లుచుండునవ్విశ్వేశ్వరుండు విశ్వరక్షణార్థంబుగాఁ జతుర్భుజుఁజ
తుర్దశభువనాధిపత్యంబునకుం బట్టాభిషిక్తుం జేసె యనంతరంబ ॥ సీ॥ మంచువే
సవినాఁటి మార్తాండబింబంబు గోడగించుపసిండిగుబ్బతోడఁ। దొలుకాఱు
క్రొమ్మెఱుంగులధాళధళ్యంబు శపఁణించురత్నదండంబుతోడ। నచ్చవెన్నెల
చాయ హెచ్చుకుందాడెడు వెలిపట్టుజగజంపువలువతోడఁ। గడలియందేకో
దకమువేళఁబుట్టిన పవడంపుఁదీఁగలపంజతోడ। వేనవేలోజనంబుల విరివి
నొప్పు। లక్షకోటికలాకికాలంకృతంబు। దారకాస్థూలమౌక్తికస్థాపితంబు। వి
ష్ణునకుఁ బట్టె వెనకయ్యె వెల్లగొడుగు॥ గీ॥ పార్వతీదేవికై సేసెబహువిధములఁ।
బలుకుదొయ్యలిరత్నదర్పణము చూపె। శచినివాళించె మణిదీపసంచయమున।
శేషశయనునిఁబట్టాభిషేకవేళ॥ సీ॥ చాముండియొనరించు జంపెతాళమునకు
భృంగీశ్వరుండాడెఁ జేరణంబు। వెనుకదిక్కుననుండి కనకభూషలుమ్రోయ
సూర్యుండుఁ శశియునుఁ జోపులిడిరి। వెండికట్టులతోడి వేత్రదండము పూని సంద
డినెడఁగ్రొజడి సెయముడు। గాలోచితంబుగాఁగై వార మొనరించెఁ బలుకు
దొయ్యలిగద్యపద్యసరణి। నఖిలలోకములకును బ్రహ్మాండములకు। నాధిప
త్యంబుపూనిసింహాసనమున। మునులచేవేలుపులచేత మ్రొక్కుగొనుచు। న
చ్యుతుండోలగంబున్న యవసరమున ॥ లయగ్రాహి॥ మ్రొక్కిరిగణేశ్వరులు
మ్రొక్కె జలజాసనుఁడు। మ్రొక్కె మునిమండలము మ్రొక్కిరిదిగీశుల్।
మ్రొక్కె సుమరుద్గణము మ్రొక్కె సురవ్రజము। మ్రొక్కె దనుజావళియు
మ్రొక్కి రురగేంద్రుల్। మ్రొక్కె నిగమప్రతతి మ్రొక్కె మనుయూధములు
మ్రొక్కె నితిహాసములు మ్రొక్కె నచలంబుల్। మ్రొక్కెఁ దటినీకులము
మ్రొక్కెఁ జతురంబుధులు నక్కమలనేత్రునకు నక్కజపుభక్తిన్॥ వ॥ ఇవ్వి
ధంబునం జతుర్భుజుని నిర్భరస్నేహంబున భూర్భువస్స్వర్భువంబుల సామ్రాజ్యభా
రభరణంబునకుం బట్టాభిషేకంబు సేసి ఫాలలోచనుండు ప్రావృషేణ్యపాథో
ధరధ్వానగంభీరంబగు నెలుంగున స్వాయంభువజంభారిప్రముఖులగు బర్హిర్ముఖు
లాకర్ణింప విష్ణుండ యేననియును నేనవిష్ణుండనియును నాకువిష్ణునకు భేదంబు
లేదనియును హరిమంగళాయతనంబనియును విష్వక్సేనుండుమానసీయుండని

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యును నారాయణుండు జగద్రక్షాపరాయణుండనియును నచ్యుతుండ నాదిని
ధనుండనియును నరవిందలోచనుం డాదిపురుషుండనియును హరిసర్వపాప
హరుండనియును నానతిచ్చి తనయిచ్చనెచ్చోటికేనియునిచ్చేసెనియీవ్యాఖ్యా
నంబు చతుర్భుజాభిషేకంబంద్రు దీనింబఠియించినను వినినను వ్రాసినను నరుల
కాయురారోగ్యైశ్వర్యంబులు సంభవించు శివశర్మ నీనిరహస్యధర్మంబెఱింగి
హరిహరత్వంబులయందు భేదంబు సేయకుండుమని చెప్పిరంత నవ్విమానంబు
విష్ణులోకంబుగదియుటయు నాతనిం జూచి యిది వైకుంఠలోకం బిందు లక్ష్మీస
హాయుండై వైకుంఠుండుండు నీవిందుఁబరమానందంబున శతానందసంవత్స
రపర్యంతంబు వసియింపు మిటమీఁది వృత్తాంతంబు చెప్పెదము పుణ్యతీర్థమర
ణోపాత్తంబయిన ఫలంబు ననుభూతసుకృతశేషంబున భూమండలంబునకుడిగ్గి
నందివర్ధననగరంబున వృద్ధకాలుండను పేరి రాజవై పెద్దగాలంబు రాజ్యంబు సే
యంగలవు నీరాజ్యంబునందు॥ క॥ కురియు నెలమూఁడువానలు । సురభులు
చన్నవిసి పితుకు సుకృతము జరుగున్ । ధరగోంద్ర వేలుపండున్ । బరఁగుంబురు
షాయుషములు ప్రజలకు నెల్లన్ ॥ వ॥ ఇవ్విధంబునం బెద్దగాలంబు రాజ్యంబు
చేసి సుతవిన్యస్త రాజ్యభారుండవై కాశికరిగియయోధ్యావంతీ మధురామా
యాద్వారవతీ కాంచ్యుజ్జయనీ తీర్థసేవాఫలంబున విశ్వనాథు ప్రసాదంబున
నపవర్గంబు గాంచెదవని పలికి విష్ణుకింకరులతని దివ్యవిమానంబువలనడించి
నారాయణదేవు సమ్ముఖంబునం బెట్టిరప్పుణ్యశ్లోకుండును విష్ణులోకంబునం బె
ద్దగాలంబు సుఖంబనుభవించి పుణ్యశీలసుశీలురు చెప్పిన ప్రకారంబున మోక్షం
బు వడసెనని లోపాముద్రకుఁగుంభసంభవుండు శ్రీశైలకటకంబునందు సకల
తీర్థంబులుం గాశీప్రాపణద్వారంబున నారాదుపకారంబులై మోక్షంబులి
చ్చున్ గాశియస్యవధానంబున ముక్తినిచ్చుననునర్థంబు దేటపఱిచె నిది శివశ
ర్మ నిర్వాణంబను నుపాఖ్యానంబు దీని విన్నను బఠియించినను వ్రాసినను నరుల
కాయురారోగ్యైశ్వర్యములు సంభవించునని చెప్పి॥ ఉ॥ చేసెఁ బ్రదక్షిణంబు
గలశీసుతుఁడద్రికి మల్లికార్జునా। వాసశిఖాంతరంబునకు వామవిలోచనతోడఁ
గూడవి । శ్వాసము భక్తియుక్తహితము శాంతియుదాంతియునొప్పనంతరా।
ధ్యాసిత శంభులింగసముదాయము వారక సంభజించుచున్॥ వ॥ చేసి కతిపయ
ప్రయాణంబుల॥ లయగ్రాహి॥ సామిమలకుంజనిమహాముని ఘటోద్భవుఁడు భా
మయును దానుగడు నేమముననుబుణ్యా। రామతరువాటిమణిధామమునమున్న
యభిరామసుకుమారతర హేమనిభగాత్రున్ । సామజముఖానుజ సుధామ
ధురమందహసితామలకపోలవదనామృతమయూఖున్ । హైమవతిపట్టి నఖి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లామరశరణ్యసతికామిలికరుణాగోష్ఠసామి భజయించె॥ వ॥ అనిన విని నైమిశారణ్యవాసులగు నాచంయములు కుంభసంభవుఁడు కుమారస్వామి దర్శించినయట మీఁదివృత్తాంతం బెయ్యదియని యడిగిన॥ శా॥ వేమక్ష్మోణివరానుసంభవది శా వేదండగండస్థలీ। సీమాపిచ్ఛిలదానగంధలహరీ శ్లేషానుభూతిక్రియా। సామగ్రీపటుకీర్తి సౌరభకుభృచ్ఛార్దూల సౌభాగ్యరే। ఖామత్సలీక్ష్వాజమత్స్యవంశనృపరక్షాకేలిపక్ష్మేక్షణా॥ వ॥ అరిరాజగజకంఠీరవ। బిరుదాలంకారపృథులభీషణబాహా। కరవాలనిశితధారా। పరిఖండితదుర్మదాంధపరిపంథినృపా॥ ఉత్సాహ॥ అసమబాణనిభవిలాసయాజిగాండీవాయుధా। బసవశంకరావిశుద్ధపంటవంశశేఖరా। కసిమికోటవేంకటాయికప్రకాండకిల్లెడా। ద్యసుహృదననిపాంతరంగ హాలహాలవిషానలా॥

గద్య॥ ఇది శ్రీమత్కమలనాభ పౌత్రమారయామాత్యపుత్ర
సుకవిజనవిధేయ శ్రీనాథ నామధేయ ప్రణీతంబైన
కాశీఖండంబను మహాప్రబంధంబునందు
చతుర్థాశ్వాసము.

కాశీఖండము — పంచమాశ్వాసము.

శ్రీమార్కండేయేశ। స్వామికృపాలబ్ధధరణిసామ్రాజ్యరమా। హేమాద్రిదానదీక్షిత। వేమాంబాప్రియకుమారవీరన్నృపాలా॥ వ॥ అక్కథకుండు శౌనకాదిమహామునుల కిట్లనియె. కుమారస్వామి పత్నీసహితుండైన మహామునినగస్త్యు నాదరించి కుశలంబడిగి కూర్చుండ నియమించి వచ్చిన ప్రయోజనంబు దెలిసి వారాణసీమాహాత్మ్యంబు వినిపించువాఁడై యక్కుంభసంభవునికిట్లనియె॥ గీ॥ ఆఱుముఖములుగలవాఁడ సోదుఁగాని। నిగమశాస్త్రార్థములుగాననేర్తుఁగాని। యఖిలవైదగ్ధ్యవంతుండ నగుదుఁగాని। కడఁగి వర్ణింపనోప శ్రీకాశిమహిమ॥ వ॥ అయినను నానేర్చుభంగిఁ గాశికామాహాత్మ్యంబు వినిపించెద నడుగవలసిన యర్థంబులడుగుము కొల్లాపురము మహాలక్ష్మి పుత్తేర నేతదర్థంబు నీపుర వచ్చుట. యెఱుంగుదు ననిపలికినఁ గుంభసంభవుండు కు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మారస్వామిపాదాంభోజంబులకెరఁగియిట్లనియె మహాత్మాయవిముక్తంబు మోక్షస్థానంబనియును మణికర్ణికాతీర్థంబుతీర్థరాజంబనియును నప్పుణ్యక్షేత్రంబువిముక్తంబానందకాననంబు మహాశ్మశానంబు రుద్రావాసంబు వారాణశిగాశియనునామధేయంబులు ధరియించుననియునుం జెప్పుడు తన్నియుం బరిపాటివినవలతుం దేటపడ నానతిమ్ము॥ గీ॥ అనినఁబర్వతరాజకన్యాసుతుండు। కలశసూతికినిట్లనుగారవమున। నిప్పలారిభవత్సముదీరితమగు। ప్రశ్నభాగంబువిస్తరింపంగభరము॥ వ॥ ఈయర్థంబుమాతల్లి పార్వతీదేవి మజ్జనకుహరునినడిగె నాసర్వజ్ఞుండాజగన్మాతకునానతిచ్చినప్రకారంబునీకుం జెప్పెద సావధానమతివై యాకర్ణింపుము॥ సీ॥ అంబుజాసనునాయురవసానమునయందు గ్రస్తసమస్తలోకప్రపంచ। మైమాయనిర్వికల్పాకారమునఁదను నాశ్రయింపఁగఁబరమాత్మయుండె। నిస్తరంగసముద్రనిభమైనిరస్తసమస్తవధికమయిప్రాణికర్మ। పరిపాకకాలంబుప్రాప్తమయ్యెడునంత దాఁక నెవ్వేళవిధాతృసృష్టి। గగనమొక్కండచిక్కంగఁగ్రాఁగిపోవ। నంధకారంబునీరంధ్రమగుచుఁబ్రబలె। సత్తునసత్తుసదసత్తురిత్తయయ్యె। నెఱుకపడదయ్యెనేమియు నేమిసెప్ప॥ వ॥ అనర్కచంద్రగ్రహతారకానక్షత్రంబ నహోరాత్రంబ నగ్నిభూసలిలమారుతంబ ప్రధానంబ శబ్దస్పర్శగంధరూపంబ దిఙ్ముఖంబై భువనప్రపంచంబంధకారావశేషంబైయుండ బ్రహ్మాండంబునిష్ప్రచారంబై కేవలత్వంబుభజింప ననామరూపవర్ణంబున స్థూలంబున కృశంబున హ్రస్వంబున దీర్ఘంబున లఘువున గురువున వనయంబున నుపచయంబున వాఙ్మనసగోచరంబు సత్యజ్ఞానానందరూపంబున ప్రమేయంబున నాధారంబున వికారంబు నిర్గుణంబు నిర్వికల్పంబు నిరాలంబంబు నిరామయంబు నిరుపద్రవంబునై పరబ్రహ్మంబుతూష్ణీభావంబుగై కొని నిష్కళంకంబై విహరించుచు లీలాకైవల్యంబున లోకమర్యాదనాదరించి నిజశరీరంబుననొక్కశక్తింగల్పించె నాశక్తి ప్రకృతిరూపంబవగునీవయాపరబ్రహ్మంబుపురుషరూపుండైనయేనుగల్యాణియాది కాలంబునందు॥ గీ॥ ఉండఁజోటెచ్చటను లేకయుత్పలాక్షి। మనముచేతిమ విముక్తమంటపంబు। నాఁడుమొదలుగనిప్పుడునున్నారమంమ। గాశికానగరీసంజ్ఞకంబునందు ॥ సీ ॥ అనిశంబుమనచేతనవిముక్తమైయున్కి ముగ్ధాక్షియదియవిముక్తమయ్యె। మనకునానందంబు నొనరించుఁగావున నానందవిపినాభిధానమయ్యె। సంవసింతుమహాశ్మశానభూములఁ గాన నేనుంటనుమహాశ్మశానమయ్యె। నోరంతప్రొద్దునునుండుచుండునిందనే నటుగానరుద్రగేహాఖ్యమయ్యె। నశియువరుణయుఁగూడుచున్నములసమితి। సామిసమితవారాణశిసంజ్ఞ

యయ్యెఁ। గాశృదీప్తావనంగవిఖ్యాతమైన । ధాతువునఁగాశియనియె భూతల
మునందు॥ శా॥ నక్షత్రగ్రహతారకంబులు నరణ్యంబుల్ నదుల్వార్ధి వి। శ్వక్షో
ణీధ్రములున్ దిశావసుమతీచక్రంబు గాలంబు చేఁ । బ్రక్షీణత్వముఁ బొందియు
న్న యెడవిశ్రాంతి౯ సుఖంబుండఁగా। శీక్షేత్రంబిదియంబుజాక్షి మానర్మాసిద్ధిం
చె నేకాలము౯॥ గీ॥ ఈరహస్యంబు చెప్పకుమెవ్వరికిని। శంభుభక్తునకత్యంత
శాంతమతికి। శ్రద్ధధానునకధికవిశ్వాసమతికి। ననఘమానసునకు ముముక్షు
నకుఁదక్క౯॥ వ॥ అని భవుండు భవానికానతిచ్చె మణికర్ణికామాహాత్మ్యంబు
వినుము॥ ఉ॥ నింకుమనంబుతోడ ధరణీధవకన్యయుఁ దానుఁ గాశిఁగా। పుండికు
టుంబభారము మహోన్నతిఁ బొందుటఁ జూచి విశ్వనా। థుండొకనాఁడు శై
లసుతతోడ విచారము చేసె నకుఁడో। క్కండు హితుండు భారకుఁడుగా వలదా
మనయింతయింటికి౯॥ గీ॥ అనివిచారంబు చేసి కాలాంతకుండు। చూచె నరగం
టగిరిరాజసుత మొగంబు। ప్రభవ మొందెనా చూపునఁ బ్రావృషేణ్య। ముదిర
నీలాంగుఁడగునొక్క ముద్దుకొడుకు॥ వ॥ అబ్బాలునింజూచి బాలేందుధరుం
డు॥ సీ॥ పుండరీకేక్షణ పురుషోత్తమాహ్వయ శిఖిపింఛసంఛన్నచికురభార ।
యాజానుదీర్ఘబాహార్గళద్వయయుగ్మ హరినీలసింహసంహననకాంతి ।
గంభీరతరనాభికాసారభవపద్మ శ్యామాపిశంగవాసఃకిరీట। శంఖచక్రగదాసి
శార్ఙ్గదివ్యాయుధ కందర్పకోటిరేఖావిలాస। కాశిపట్టణమునకైదు క్రోశము
లును। పటుతరక్షేత్రమిది రాజ్యపదవి నాకుఁ। బరమపుణ్యాత్మ యీ కుటుంబము
భరింపు। తత్పరతమీఱ భారకత్వంబు పూని ॥ వ॥ అనిపల్కి మహేశానుండు
బుద్ధితత్వస్వరూపియగు విష్వక్సేనుం గాశికాపురిసామ్రాజ్యభారంబు భరియింప
నియోగించిన జనార్దనుండును ॥ గీ॥ చక్రమునఁ ద్రవ్వి యొక్కపుష్కరిణి సే
సి । ఘనసవేశ్మప్రయాససంజనితమైన । ఘర్మజలమునఁ బూరించెఁ గైటభారి।
యమ్మహాపల్వలంబు గాశ్యంతరమున॥ క॥ వేయును నెనిమిది యేండ్లు । త్రో
యబలోచనుఁ జుచేసె దుస్సహతపము । త్రోయూధారము దరిఁగా। త్రాయ
న్యధిపతిగురించి యతులితభక్తి౯॥ వ॥ అనంతరంబ ॥ శా॥ ఇందూత్తం
సుండు కాశికాధిపతి విశ్వేశుండు ప్రత్యక్షమై। కందర్పారిముకుందనిర్మితమహా
కాసారముం జూచియా । నందం బొంది నృషధ్వజుండు బహుమానశ్లాఘఁగా
వించెదా । మందాందోళితమౌళియై విధుశిరోమాల్యావలుల్ మ్రోయఁ
గా౯ ॥ క॥ ఫణిభూషణుండు వాపీ । ప్రణుతిశ్లాఘాపరంపరల నానంపన్ ।
ద్రిణయనుని దక్షిణశ్రుతి । మణికర్ణికమిట్టెసరసిమధ్యమునఁ బడెన్॥ వ॥ పర
మేశ్వరశ్రవణ మణికర్ణికా ప్రపతన స్థలంబగుటం జేసి యచ్చక్రపుష్కరిణి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మణికర్ణికాహ్వయంబై యుండు॥ సీ॥ చక్రపుష్కరిణీతీర్థ సవిధభూమి।
శంఖచక్రగదాపాణి శంభునడిగెఁ। గాశికాతీర్థమాహాత్మ్య గౌరవంబు।
శివుఁడు నానతియిచ్చె నక్షీణకరుణ॥ వ॥ అదివివరించెద నాకర్ణింపుము మణిక
ర్ణికాతీర్థంబునందు సంధ్యాస్నాన జపహోమ వేదాధ్యయనంబులు వ్ర
తోత్సర్గవృషోత్సర్గంబులు లింగస్థాపనంబులును నక్షయమోక్షఫలంబు నొ
సంగు భూతభావిభవత్తీర్థంబు లీతీర్థరాజంబుతో సరిగావు సాంఖ్యయోగం
బాత్మావలోకనంబు వ్రతతపోదానంబులు దత్తీర్థస్నానంబునకు సమానం
బులుగావు శశమశకకీట పతంగోరగంబులు పంచక్రోశియందుఁ బంచత్వం
బునొంది నిర్వాణలక్ష్మిఁ గైకొనుఁ గాశీక్షేత్రము నందెప్పుడుఁ గృతయుగం
బెప్పుడు నుత్తరాయణం బెప్పుడు మహోదయంబు చతుర్వేదాధ్యయ
నంబు చేసిన పుణ్యంబు గాశిం బంచాహోరాత్రంబులు వసియించిన వా
రికిం గలుగు నశ్వమేధ రాజసూయాధ్వరంబుల నుపార్జితములైన ఫలంబు
లు గాశిం ద్రిరాత్రశయనంబున సమకూరుఁ దులాపురుషదానఫలంబు గాశీ
దర్శనమాత్రంబునం గలుగుఁ గాశీస్థానంబున నాయాజ్ఞదక్క నితరులయాజ్ఞ
చెల్లదు యోజనశతదూరస్థుండైన నరుండు గాశీస్మరణంబున దోషంబువలనం
బాయుఁ బంచక్రోశప్రవేశసమయంబునం బంచజనుని పాపప్రపంచంబు బహి
రంచలంబున నవసియించుఁ గాశిం బెద్దగాలంబుండి దైవయోగంబున నంబరస్థలం
బునకరిగి మృతుండైన మనుజునకుఁ గాశీమరణఫలంబు సంభవించు నవిముక్త
క్షేత్రవాసంబు గర్మనిర్మూలనక్షమంబు మణికర్ణికం గృతాభిషేకుండై తిల
వ్రీహియవంబులఁ బిత్రాదితర్పణంబొనర్చిన నరుండు సర్వయజ్ఞఫలంబు సం
ప్రాపించు మణికర్ణికాస్నానానంతరంబున మౌనంబునం జితేంద్రియుండై
విశ్వేశ్వర శ్రీమన్మహాదేవుని వర్ణించు నెవ్వండు వాఁడు సర్వవ్రతంబులుం జేసె
నుస్నానదేవార్చనాజపాదుల మూత్రవిసర్జనసమయంబుల దంతధావనహో
మకాలంబుల వాచంయముండై విశ్వేశ్వరు నర్చించిన నరుండేకవాసరంబున
యావజ్జీవశివార్చనాఫలము నొందు విశ్వేశ్వరప్రీణనార్థంబు గాశియందు నిధ
నంబు నొందు మానవుండు కైవల్యధనలాభంబు లంగీకరించు నిష్ప్రత్యూ
హంబైన యోగంబున నానాజన్మోపార్జితంబైన ఫలంబు గాశియందుఁ దను
త్యాగంబు చేసిన నరునకు సిద్ధించుఁ గాయంబు పాపాలయంబనియును బ్రసూతిమ
రణక్లేశంబులు దుస్సహంబులనియును వితర్కించి నరుండాయురవసానపర్యం
తంబు గాశినయుండునది॥ శా॥ అర్ణోరాశిపరీతభూభువనమధ్యస్వర్గఖండంబు
సు। పూర్ణైశ్వర్యసమృద్ధి గాశి కృతపాపుండైనఁ దత్పట్టణా। భ్యర్ణక్షో

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ణులనై దుష్క్రోశములఁ బ్రాణాంతంబుగన్ మర్త్యుఁడా। కర్ణింపండు కృతాంత
వాహమహిషగ్రీవేయఘంటాధ్వనుల్॥ వ॥ అనిశంబుం డువిశ్వంభరుఁ నిరీక్షిం
చి యింకొక్క విశేషంబాకర్ణింపుము భగీరథుండను రాజన్యుండు గపిలముని
ప్రదీప్తకోపానలదగ్ధులగు సాగరుల నిరయంబువలన నుద్ధరించుటకై తపోవి
శేషంబున మెప్పించి కొనితెచ్చిన యమ్మహానది యిమ్మణికర్ణిక మీఁదఁ బ్రవహిం
చెనది మొదలు నానాతీర్థంబులు సురాసురులకు వర్ణింపనశక్యంబై విలసిల్లుచుండు॥
సీ॥ భాగీరథీస్నానపరతఁ బోలంగలే దామ్నాయశాస్త్రాగమాధ్యయనము।
వాలాయము మనోవాక్కాయదురితాళి విదళించు గంగాభివీక్షణంబు। శ్రీకం
ఠకృపలేక సిద్ధింపనేరదు త్రిదశసంగానదీతీరవసతి। బ్రహ్మవిజ్ఞానసంప త్ప్రా
ప్తిహేతువు జహ్నుకన్యాసింధుసలిలసేవ। కలియుగంబునఁ గలుష చిత్తులగు శ
ఠుల। కన్యవిత్తాపహర్తల కనియతులకు। నాత్మయందుఁ బ్రాయశ్చిత్తమా
చరింపఁ। గాంక్షగలయట్టినరునకు గంగ దిక్కు॥ గీ॥ ఆదియుగమునఁ దీర్థం
బులఖిలములును। త్రేత ద్వాపరమునయందుఁ దివ్యమునకుఁ। బుష్కరంబు
గురుక్షేత్రమును సర్వ। నిమ్నగయుదీర్థములు బ్రహ్మనిర్మితములు॥ గీ॥ కృ
తయుగంబున ధ్యానంబు గేవలంబు। తపము త్రేతాయుగంబున ద్వాపరమున।
నధ్వరంబులు గలివేళ నుండు గంగ। జనులకిష్టార్థసంసిద్ధిసాధనములు॥ శా॥ స్వా
రాజావరజాత సారమకఃప్రాగ్జన్మాంతరాభ్యాససం। స్కారంబున్మదనుగ్రహం
బు వెలిగా స్నేహంబు సిద్ధించునే। వారాణస్యుపకంఠదేశవిలుఠ ద్వాశ్వేణి
వీచీఘటా। ధీరధ్వానపరంపరాకలకలోద్విగ్నాఘభాగీరథీ॥ క॥ ఆకంఠకర
టిమంతి। శ్రీకంఠజగండమదమషీచంద్రకితా। నేకప్రవాహజాహ్నవి। వైకుం
ఠా మెట్టిపాటివారికిఁ గలుగున్॥ క॥ గంగానది గంగానది। గంగానదియనుచు
తేపకడ మేల్కనుచో। గంగఁ గొనియాడు నెవ్వఁడు। భంగించునతండు ఘోర
పాతకచయముల్॥ ఉ॥ పాయునలక్ష్మి స్రవాయున శుభంబులు వాయును దుర్ని మి
త్తముల్। వాయునకీర్తి వాయుఁ బ్రతిబంధము వాయు మహాఘసంఘము। ల్గా
యు శుభంబు డాయు గుశలంబులు డాయు మనోరథార్థముల్। పాయక కాశి
కబ్జెసురఁ బాయుబియన్నదిఁ దీర్థమాడినన్॥ క॥ ఏలాయుపవాసవ్రత। మేలా
యుష్టాంగయోగ మేలా యజ్ఞం। బేలా తపంబు గంగా। కూలంకషఁ దీర్థమాడఁ
గూపన యేనిన్॥ క॥ శ్రద్ధాపురస్సరంబుగ। సిద్ధస్రోతోవహంబు స్నానాసం।
బద్ధహృదయులగువారికి। సిద్ధించును మోక్షలక్ష్మి చేరువ సహా॥ ఉ॥ వానికులం
బు నుంగులమె వానితపంబులు సుం దపంబు లే। వానిశ్రుతంబు నుంగృతమె వా
నిశ్రుతంబు శ్రుతం శ్రేష్ఠమె। వ్వానిమనంబు ... విశ్వనా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యకా। స్నానమహాశ్మశానదివిష త్తటినీముఖతీర్థ సేవన౯॥ క॥ విస్మయమేల
మరున్నది। యస్మ త్తేజోగ్నిగర్భయటుగా కున్న౯। భస్మము సేయు నె క్కె టభ।
ఘస్మరనిమిషమునసకలకలికలుషముల౯॥ చ॥ నడచుచుఁగూరుచుండుచును
నవ్వుచునిల్చుచుఁ బారియాడుచుం। గుడుచుచుఁబన్నళించుచునుగూర్కుచు
మేల్కనుచుం రమించుచుం। ఉడుచును లేచుచున్నగుఁడు భాసమునందవిము
క్తసీమనం। గడిఁబ్రవహించుశ్రీగగనగంగఁదలంచిత్యజించుఁబాపముల్॥ క॥ జి
హ్మగవిరోధివాహన। జిహ్మమతుల్దెలియువారెచిరకాలమున౯। బ్రహ్మాండ
మునఘముఁబర। బ్రహ్మమయపయఃప్రపూరభరసురతటిని౯॥ క॥ అంగీకరిం
చుమనుజుఁడు। సాంగోపాంగాధ్వరక్రియాఫలమువియ। ద్గంగాపులినంబునశి
వ। లింగార్చనమాచరించి లెస్సగ శౌరీ॥ ఉ॥ రోదనమాచరించువగఁగ్రోధమ
నోభవకామలోభమో। హాదులఁగూడితీర్థములయందునుముందలఁబట్టు
పట్టినేఁ। డాదిగదీనఁబాయఁబడెనామనకంచును గాశికానమ। ర్యాదమునన్వి
యు త్తటినినాడఁగమర్త్యుడుగట్టిడిగ్గు... గీ॥ గంగకరుగంగఁదలఁపవిఘ్న
ములు సేయుఁ। బ్రేతకంకపిశాచ...భూత...లు। గంగడాసినపిదపవిఘ్నము
లు సేయ। వాసవుడు లేఁడునరునకు...నిలిచె॥ మ॥ అనుషంగంబుననొంటె
నొంటెనువిహారాపేక్షనొండేసిథు...బుననొండెఁదీవ్రభయసంత్రా
సార్థ మొండేసిన। వ్యనియోగంబున...జనుఁగుగంగాంభఃప్రవాహం
బున౯। జనుఁడాతండునుబుండరీకనయ...ంచుపాపౌఘముల్॥ గీ॥ ఇచ్చ
లేకుండినను నగ్నిముట్లుగాల్చు। ...నవారినద్దాహశక్తి। నిచ్చ లేక
క్రుంకినను దహించునట్లు। తైర్థికునిఁబొందియున్న పాతకముగంగ॥ క॥ కంసాం
తకనయుఁడంతకు। సంసారక్లేశములవిపాకమునొందు౯। సంసేవించుంగాశ్యవ
తంసాభరణంబుగంగదానెపుడేని౯॥ చ॥ తెరలక కాశికానగరిదేవతరంగిణిఁ
దీర్థమాటకై। యరుగుచు నెవ్వఁడేనిమృతుఁడౌ భవితవ్యత కారణంబుగాఁ।
దెరువున నామనుష్యుఁడును దీర్థ...ఫలంబఖిలంబుగాంచియుం। బురుహాదశాత
పాపములఁబోకడ వెట్టుబు...౯॥ సీ॥ అరుణాంశుమండలంబంధకా
ముఁబోలె దంభోళివసుమతీధ్రముఁబోలె। ఖగసార్వభౌముండుకాద్రవేయ
లఁబోలెఁ గంఠీరవముగంధకరులఁబోలె। దివ్యౌషధంబువ్యాధినికాయముల
బోలె మండువేసవినిండుమడువుఁబోలె। జంఝూసమీరంబుజలధరంబుల
బోలె మానదంభంబుధర్మంబుఁబోలె। భక్తి సేవించువారిపాపములడంచు।
దురితతరుషండశతఖండపరశుధార। మదనవైరిజటాటవీమల్లికలకు। నభ
ధిపయోభంగయమరగంగ॥ క॥ యావజ్జీవముగంగా। స్నానంబొనరించునని

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

డుపంకజనయనా!జీవన్ముక్తుఁడు త్రిజగత్పావనుఁడని చెప్పుదురుతపస్విప్రవరుల్॥
గీ॥ వలదుతిథివారనక్షత్రవర్గణంబు! దీర్ఘసంవాసజనులకువారిజాక్షి! సంచి
తములయినఖిలదోషములువాయు! నాకవాహినినేకాభిషేకమునను॥సీ॥వలు
దచన్నులమీఁదిపలుపచ్చిగందంబు కమ్మఁదావులుదిఙ్ముఖములఁబొదువ!శశి
కాంతమణిశిలాశకలపాండురమైన మెయిచాయచంద్రికామృతముగురియ! జ
లదేవతాహస్తచామరానిలములు కుటిలాలకములకుఁగొండ్లిగఱప! ధవళాత
పత్రముక్తాదామకంబులు గురుసువర్ణకిరీటకోటిమెఱయఁ! బూర్ణకుంభం
బుత్తోసితాంబుజముతోడ! దరముతోడనక్షీతితోఁగరములలర! సదనదీపల్వ
లంబులుగదిసికొల్వఁ! గాశిఁజేరోలగంబుండుగగనగంగ॥ క॥ మండూకమక
రకచ్ఛప! గండూపదదుళికుళీరకలహంసకకా! రండవబకముల వెండిఁబ! సిం
డనిగావించిగంగఁజిదుముదుర్వ్రతుల్॥ వ॥ అనియిందుధరుండు ముకుందున
కానతిచ్చె గంగయు నీశ్వరోక్తప్రకారంబుననయరుగుదెంచి కాశీస్థానంబున
కపూర్వాలంకరణంబయ్యె నింకఁ గుంభినీధరపుత్రికి నద్దేవుండానతిచ్చిన ప్ర
కారంబునం గాశీమాహాత్మ్యంబు చెప్పెదఁ గుంభసంభవయవధానపరుండవై
యాకర్ణింపుము॥ గీ॥ పరిహసించును వేదాంతభాగమన్న! నుపనిషత్తన్న
వీనులనోకిలించు! గంటగించును సాంఖ్యయోగంబులన్నఁ! గాశినున్న నరుం
డుమోక్షమునఁదనిసి॥ క॥ దేహత్యాగముదానము! దేహనిపాతంబుదపము
ధృతిఁబరికింపక! దేహవియోగమయోగం! బాహా కాశీపురీకృతావాసుల
కున్॥ గీ॥ విశ్వనాథుండు దేహాళివిఘ్నరాజు! గవనిమొగసాలనధికారి గానొ
నర్చఁ! గాశిఁజొరనీఁడుతనముద్రగానియట్టి! ముక్తినిధినెవ్వఁడోడుచునోమో
నమునుచు॥ క॥ వరుణనశిరెండుదిక్కుల! దరుణేందుధరుండునిలిపెఁదలవరు
లంగాఁ! బరులెవ్వరిఁదారెఱుఁగక! చొరనీకుండనుచుముక్తిఁజొరకీశంకన్॥
వ॥ ఈశ్వరాదేశంబునంగాని కాశీనగరంబెవ్వరికిం జొరరాదీయర్థంబు దేట
పడ నొక్కయితిహాసంబుగల దాకర్ణింపుము దక్షిణాబ్ధితటంబున సేతుబం
ధసమీపంబున నొక్కగ్రామంబున ధనంజయుండన నొక్కవైశ్యోత్తముం
డుగలం డతండుమాతృభక్తుండు తల్లిజరాభారంబునం బెద్దకాలంబునకుఁగా
లధర్మంబునొందిన॥ గీ॥ గాసిపడిగంగనస్థులుగలఁపకున్న! దల్లిబుణమెట్లువా
యుఁబుత్రకునకనుచుఁ! గదలెఁగోమటియానందకాననమున! కంబకీకసశకల
సుహాతులుపూని॥ సీ॥ పంచగవ్యముననాప్లవనంబుగావించి పంచామృతమున
నభ్యంగమార్చి! యక్షకర్దమముననను లేపమొనరించి పుష్పమాల్యంబు
లఁబూజసేసి!పట్టువస్త్రంబునఁబరివేష్టణమొనర్చి యామూటఁదిత్రిలోసడిమి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తుటిమి। పుడవిగాఁగంబళంబునదృఢంబుగఁగట్టి ముద్దగామన్నద్దిముద్రవెట్టి।
జతనముగరాగిపెట్టెలోసంగ్రహించి। యఱుతఁబాళంబునునిచి చిక్కలవరిం
చి। యంబయస్థులకుపచారమాచరించె। నొడమెకునుబోలెగురుభక్తుఁడూ
రుభవుఁడు॥ వ॥ ఆయస్థిపేటికయులోహండియుఁదండులంబులు గంబళబులుం
దగినసంబడంబునువహించి యొక్కరుండునుం దెరువుతోడునుం బెక్కుదేశం
బులుగడచి హావిష్యాశనుండునుస్థండిలశయనుండునునై పథశ్రాంతినభిఘాత
జ్వరంబుసోకినలెక్కసేయకతటిమినడచి మార్గమధ్యంబుననొక్కవేఁటప
ల్లెనొక్కయాటవికునికిభృతియిచ్చిమూటమోపించుకొని మెటకేలకుంగాశీ
పట్టణంబుచేరి॥ క॥ ఆనందవనమునందొక। వానెవణిజునింటనుండి వైశ్యుం
డుపదా। ర్థానయనార్థముపోయెం। దానొక్కఁడుహాటమునకుఁ దదవ
సరమునన్॥ వ॥ మూటలోఁదామ్రసంపుటకంబునధనంబున్నయది యనిచెం
చువంచనాపరుండై బొక్కసంబెత్తుకొని తప్పుతెరువునంగాఁ దనపల్లెకుంబో
యె నిటఁగోమటియును॥ ఉ॥ అంగడినుండిబియ్యము పదార్థములుంగొనివ
చ్చిదప్పిమై। నంగముదూలనుహ్వానుచునల్లనకోమటిసెట్టిమందిర। ప్రాంగణ
సీమవేదిపయింబందిరినీడనువిశ్రమించిపి। ల్చెంగటముంబ్రసేనమునుజెచ్చెర
దెమ్మనిబంటుమ్లేచ్ఛునిన్॥ క॥ పిలిచిప్రతివచనమొదవమిఁ। గళవళమునసని
ల్లుసొచ్చికానకచేర్వన్। నెలవునఁగానకవైశ్యుఁడు। నలుమూలలువెదకినె
మ్మనముదలఁకొందన్॥ గీ॥ అస్థిగర్భితతామ్రపేట్యన్వితమగు। బొక్కసంబె
త్తికొనిపోయె బోయయనుచు। జననిఁదలఁచిప్రయాసంబుసంస్మరించి। మో
సదర్కించియవైశ్యముఖ్యుఁడేడ్చె॥ సీ॥ మధ్యాహ్నకాలంబుమందాకినీవా
రి నభిషేకమొసరింపనబ్బదయ్యె। శివునివిశ్వేశ్వరశ్రీమన్మహాదేవు మదనారి
వీక్షింపనొదవదయ్యె। దండపాణినిడుంఠిదక్షిణామూర్తి నిగాలభైరవుఁగొల్వ
గలుగదయ్యె। శ్రీవిశాలాక్షికిఁజేదోయిమొగిడించి శిరసుపైఁగూర్పంగ దొ
రకదయ్యెఁ। గోమటికిఁదల్లియస్థులకోకమూట। పాపకర్ముండుచెంచర్థభా
రమనుచు। వంచనాపాటవంబునఁగొంచుఁబోయి। యూరివేరంబుచేసినకార
ణమున॥ శా॥ జాలింబొందియుదప్పిఁజెందియుబుభుక్షావేదనంగుందియున్।
వ్యాళాభీలకరాళతీవ్రతరమధ్యాహ్నార్కరోచిశ్ఛటన్। జాలంగందియునుంగి
రాటుఁడరిగెన్సంరంభశుంభద్గతిన్। వైలక్ష్యంబునఁజెందు వెంటఁజననీవాత్స
ల్యానిఘ్నాత్మతన్॥ వ॥ అంతకమున్న యొక్కకాంతారాంతరంబుననమ్మూట
విడిచియామూటవికుండుపెట్టెదెఱచి యస్థిశకలంబులుచూచి తనవృథావస్థ
కుంజిన్నఁబోయి యవియచ్చోటనపారంజల్లి తనపల్లెకుంబోయి మఱుఁగుపడ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యుండెవ్వనిజయుండనుసనుస్వక్కాణంబున కేతెంచి॥ గీ॥ చెంచునింటికిఁబోయి చెంచెతకుఁ బ్రియము। చెప్పినమ్మించితలమీఁదఁ జెయ్యివెట్టి। వెఱకునుని తన్ముఖంబున నెఱుకుఁజేని। గాంచియాతనితోడసఖ్యంబు సేసి॥ వ॥ అతఁడుం దానునుంగూడి యయ్యస్థిశకలంబులు పారంజల్లిన కాంతారప్రదేశంబున కేతెంచినప్పుడు॥ గీ॥ ఎమ్ముకలుచల్లినట్టిచోటెఱుఁగఁడయ్యె। దైవవశమున నాభిల్లతస్కరుండు। దిగ్భ్రమంబెత్తియుదందతిరుగుచుండెఁ। గానలోపల నచ్చోటుగాన లేక॥ క॥ వచ్చినచోటికవచ్చుం। జొచ్చినకాననముచొచ్చుఁ జోరపుళిందుం। డచ్చోనస్థులుగానక। యచ్చెరుపడె దైవమతములవియల్పములే॥ వ॥ అయ్యాటవికుండప్పనడచుకొనికిరాటుండు బహులక్షుత్పిపాసాపరవశుండయి హాహాకారంబు సేయుచుం గ్రమ్మఱంగాశీపురంబునకరిగితనమందభాగ్యత్వంబుప్రకటించుచు మందాకినీస్నానంబు సేసిమరలినిజస్థానంబునకుంబోయెంగావున॥ గీ॥ అనఘచారిత్రవిశ్వేశ్వరాజ్ఞఁగాని। రాదువారాణశీనగరంబుఁజొరఁగ। బలిమిఁజొచ్చినయేనినప్పంచజనుఁడు। పడనిపాటులఁబడువిష్ణుపత్త్రిచేత॥ అనుటయు॥ గీ॥ కార్తికేయకృపాబుద్ధిగలిగనేని। శ్రవణయోగ్యుండనేనుమునవుదునేని। నానతీఁదగునానందకాననమునఁ। బ్రతివసించినక్రోధభైరవునిమహిమ॥ వ॥ అనినంగుమారుండు మైత్రావరుణికిట్లనియె॥ క॥ వారాణశికథాశ్రుతి। పారాయణుఁడైన పుణ్యపరునకునీకు। న్నేరిచినభంగిఁజెప్పెద। భైరవచరితంబువినుముపరమమునీంద్రా॥ గీ॥ హస్తములరెంటనందందనదిమియదిమి। తాటిపండారగించెడుచీటకమున। సత్యయంబునబ్రహ్మాండమాస్పదించు। భైరవుండెచ్చఁగాతశోభనముమునకు॥ మ॥ క్షయకాలంబునసింధుసాగరరసాస్వాదాతిరేకంబునన్। నయనాబ్జంబులుఘూర్ణితంబులుగసంధ్యాకాలరాత్రీకర। ద్వయతాళానుగతిప్రకారముననవ్వారిన్మహాస్నత్రము। బ్రియమేపారఁగనాడుభైరవుఁడుగల్పించున్మహైశ్వర్యముల్॥ వ॥ అని తత్కథాకథనప్రవీణహృదయంబునసిట్లనియె॥ క॥ హాటకవసుంధరాభృ। త్స్ఫూటస్థలియందుఁదొల్లిఁ గొలువుండెవిరా। ఘూటవిభవాభిజృంభిత। హాటకగర్భుండుజగములన్నియుఁగొలువన్॥ వ॥ అయ్యవసరంబునం దత్సభాసదులగుమునీంద్రులప్పరమేష్ఠికింబ్రణమిల్లియిట్లనిరి॥ గీ॥ వరదవాగ్వధూవల్లభ వనజగర్భ। యడుగఁగలదొక్కసంశయితార్థమిప్ప। డవ్యయంబగు తత్త్వమెయ్యదియొ తెలియ। నంతవట్టునునీవునానతిమ్ము॥ వ॥ అనిపవిని భారతీశ్వరుండు శ్రీమహాదేవమాయా మోహవశంబునం బరమాత్మ వివేకంబు లేక వారింజూచి జగద్యోనియగు నేనొక్కరుండనయీశ్వరుండ నాకధీశ్వరుండు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లేఁడు మీఁకి విధంబు దెలిసి యవ్యయతత్త్వంబునన్న కాశ్యపీపుండనియె నయ్యా
హంకారంబు సహింపక తత్సమీపంబున నున్న విశ్వంభరాంశ సంభవుండగు క్ర
తుపురుషుండు కుటిలభ్రూకుటిముఖ్యరీతుఁడ్యుం డగుచు గోర్ధతామ్రేక్షుండునగుచు
నతనికిట్లనియె। క॥ పరతత్త్వమె యగుదురుగ। పరమర్షులతోడ నేనపరముఁడ
ననుచున్। సురలెల్లఁ గొలువ నేయఁగ। దురహంకృతిఁ బలుకఁదగునె తోయజగ
ర్భా॥ వ॥ వినుమేను సాక్షాన్నారాయణుండను యజ్ఞపురుషుండ జగత్ప్రభుండన
వ్యయతత్త్వశబ్దవాచ్యత్వంబు నాయందు సంప్రతిష్ఠితంబు నీవిటవలని పెద్దరికం
బున నడచి పథకుండుమనియె నిట్లిద్దఱు బరస్పరజయార్థులగుచు వాదడచియ
డని తమతారతమ్యం బామ్నాయంబుల నడిగిరప్పుడు ఋగ్వేదంబిట్లనియె॥
సీ॥ సవరించు నెవ్వఁడు జఠరగోళంబునఁ బొడవడంగక యుండ భూతగణము। నె
రయించు నెవ్వఁడు నిజసనాతనమాయ సకలప్రపంచంబు సంతతముగ। నివ
సించు నెవ్వఁడు విబుధోపనిషదర్థహార్మ్యాగ్రములయందు మనహరహంబు। చరి
యించు నెవ్వఁడు శాశ్వతమంగళ ప్రౌఢదంతురశాంభవటినొక్కరుండు। నహ
హాయసూర్యాది దేవుఁడ నాఘయుండు। రుద్రుఁడవిచింత్యుఁడాద్యుఁడరూపుఁ
డుండ। నవ్యయంబగు తత్త్వమే నననళంబె। యన్యునకు నెట్టివానికి ననఘు
లార॥ వ॥ అనవుడు యజుర్వేదంబిట్లనియె॥ సీ॥ సకలాధ్వరక్రియాసంచయం
బులఁ జేసి ఇజ్యమానుండగు చెప్పుడలరు। నధ్యాత్మవిద్యారహస్యమార్గం
బునఁ దక్క నెవ్వఁడుగానఁదరముగాదు। ..మాయందుఁ గరముప్రామాణ్య
విశేషంబు లెడపకుండఁగఁ జేయు నెవ్వఁడిపుడు। ప్రకటకూటస్థస్వభావతన
ఖిలంబు గదలకెవ్వఁడు సమీక్షణమొనర్చు। నట్టిశివుఁడొక్కరుండుగాకర్హుఁ
డగునె। యవ్యయపుతత్త్వమను సమాహ్వాయముఁ దాల్ప। నితరుఁడెంతటివాఁ
డగునే తపర్థమాత్మ సంశయింపకుఁడు ధర్మాత్ములార॥ వ॥ అనిన సామవేదం
బిట్లనియె॥ సీ॥ విశ్వంబు నెవ్వని విపులక్రియాశక్తిఁ దిరుగుచున్నది తేఁగ తేఁపు
గాఁగఁ। జింతింతు రెవ్వనిఁ జిత్ప్రకాశాత్మకుఁ బరమార్థవిదులు తాత్పర్యమెు
ప్పు। రవిసుధాకరశిఖిగ్రహముఖ్యముల కెల్ల భాసకంబెవ్వని భవ్యతేజ। మిఁర
దుర్ధరమగు నీశ్వరశబ్దంబు దలఁచి యెవ్వనిఁ బాయదఘులీల। నతఁడు మఱ్ఱి
ధ్భవవ్యవహారదూరుఁ। డజుఁడు ఫాలాక్షుఁ డిందుశేఖరావతంసుఁ। డవ్యయ..ఁ
దత్త్వమగుఁగాక యల్పులౌరుల। శమ్మహత్త్వంబు గలుగునే యనఘులార॥
వ॥ అనిన నథర్వవేదంబిట్లనియె॥ సీ॥ ఎవ్వఁడు ప్రవణిల్లు నెల్లజీవులయందుఁ బూ
సలలోనున్న బొంబువోలె। నెవ్వనిఁ బొడగందు..హృత్పద్మవీథుల భక్త్యను
గ్రహమున భవ్యజనము। లెవ్వఁడు వికసిల్లు నింతయుఁ దానయ్యు నేమియుఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దాఁగాఁకయేకహేళి! నెవ్వనిసద్భావమిదమిత్థమని చెప్పఁజాలవు నేఁడుసుత్రా
త్ర్రఫణాతు । లతులకైవల్యమంగళాయతనము భవుఁ । డపరితర్క్యుండుశం
కరుఁడపరిమేయుఁ । డతఁడయవ్యయంబగుతత్త్వమనీదనర్పు । మఱువఁడొ
డుతలంపులుమహితులార॥ వ॥ అనియిట్లుచతుశ్శ్రుతులుపన్యసించినవినివిరిం
చిమఖపురుషులాహా ప్రకేతనిలయంబునఁగాంతాపరవశంబై యుండు ప్రమ
థనాథుండెక్కడనన్వయతత్త్వం బెక్కడఁ బరబ్రహ్మభావంబతని కెట్లుసమకూ
ఱుమీమాటలుప్రసంగవశ సమయంబునఁ బ్రణవంబుమూర్తిమంతంబై వారి
కిట్లనియె॥ క॥ శితికంఠుఁడలఘులీలా । ధృతవిగ్రహుఁడట్లుగానఁ దెల్లంబాత్మ వ్యతి
రిక్తయగుసరోజా । యతలోచనతోడఁగూడఁ డతఁడెన్నండున్॥ గీ॥ అర్ధశశిభూ
షణుఁడుస్వయంప్రబుద్ధుఁ । డున్నతుండునిత్యోర్జితజ్యోతియతని । సంతతానం
దశక్తియాసరసిజాక్షి । విశ్వజనయిత్రివారికి వేఱులేదు॥ వ॥ అనియివ్విధంబు
ననెంతసెప్పినవిధాతృమఖమూర్తులంజెట్టుకొన్న యజ్ఞానతిమిరంబుదొలంగ
దయ్యెనప్పుడుదశదిశావకాశ పరిపూర్ణంబగు నొక్కయఖండదివ్యతేజంబు
వారలనడుమనుద్భవించెననంతరంబతన్మధ్యంబునందు॥ సీ॥ కటిభాగమునగం
ధకరటిశార్ట్చర్మంబుకపటంపుఁజిమ్మచీఁకట్లనీన । వక్షస్స్థలంబునఁజతుశ్శ్రవో
భర్తతారహారముతేవదళుకుజూపఁ । గేలుదామరయందుశూలముద్భటనట
జ్జ్వలనకీలములవసంతమాడ । జూటదూటమునందుసొబగులేఁజందురు డాఁక
తోరసారచంద్రికలుగాయఁ । గుటిలనిర్ఘాతఘుర్ఘురఘోరఘోష । సరణిడమరు
నాదంబుపరిఢవిల్లఁ । బురనిశాటవిపాటనస్ఫుటవిహార । ధూర్జటుండగు
హాసుఁడుప్రాదుర్భవించె॥ వ॥ ఇట్లావిర్భవించినయవ్విరూపాక్షునిరీక్షించియు
వికసించిసురహుంకారంబుడుపనేరక పంచమవదనంబుననిట్లనియె॥ గీ॥ డమరుధ
రనీవునాలలాటస్థలమునఁ । దొల్లిజనియించితిది తేటతెల్లఁగాఁగ । రోదనము
హేతువుగనీకురుద్రనామము పుట్టియించినాఁడనేనలఘుమహిమ॥ వ॥ అ
ట్లుగావుననీవునాకుం బుత్రుండవు నన్నుశరణంబుఁజొచ్చి నావలనంబరిరక్షఁ
గాంచిబ్రదుకుమనుచుమధురాలాపంబులుపలికెభర్గుండును నఖండంబగుతదీ
యగర్వంబుసహింపకనితాంతరోషసంరంభంబున విజృంభించిన॥ సీ॥ ఢమ
ఢమార్భటీసముద్దామరఢక్కాధ్వనిపదిదిక్కులందును భ్రమరివార । గళమూ
లనిగళాళకాలకూటచ్ఛవియర్కబింబంబుమాయంబుసేయ । ఫాలదృగ్భ
వసముద్భటశిఖాజాలంబులుదధులనన్నింటినుడుకఁబెట్ట । గుటిలపాటలజటాం
కురకుట్టనంబులు జగదండసీమ బెజ్జములువుచ్చ । సంభవమునొందెహరునవ
ష్టంభరభస । శుంభదవగాఢరోషనిస్ఫురణవలన । విశ్వసంహారసన్నాహవి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

షమసుషమ। పరుషదుర్భైరవుండగుభైరవుండు॥ వ॥ ఇట్లుద్భవించియుద్భ
టప్రతాపదుర్నిరీక్ష్యుండగుచు నక్షణంబ నిరూపాక్షునాజ్ఞాపనంబునం బద్మ
గర్భునిం గదిసి॥ గీ॥ గంధకరటినూత్నకమలంబుఁ బోలెన। ప్పురుషుఁడలసలీల
ఘాటకరింపఁ। ద్రుంచెనవ్విరించి పంచమవదనంబు। ప్రఖరదీర్ఘహస్తనఖ
రధార॥ గీ॥ ద్రోహియాయంగమట్టివిరూపడంపఁ। దగవుగావునదూషకత్వం
బుదెలిసి। తునిమెఁబరమేష్ఠిపంచమానసమయేర్చి। భైరవుండింతయొప్పైనపా
డిగలదె॥ వ॥ అట్టియెడనారాయణాంశజుండయిన క్రతుమూర్తిశైనంబులై
న స్తోత్రంబులుపఠించె హిరణ్యగర్భుఁడును నహంకారంబుడిగి భీతివశంబునశ
తరుద్రీయంబుజపించె నంతశరణాగతవత్సలుండగునయ్యీశ్వరుండు వారినిద్ద
ఱింగరుణావిలోకనంబులమన్నించి నిజరూపాంతరంబైన భైరవదేవుఁజూచి
యీయధ్వరపురుషవిధాతలునీకు మాననీయులు వీరలయెడనింకఁ గోపాటో
పంబులుచాలునీవుపైధనంబైన కపాలంబుదాల్చి లోకాచారప్రకటనార్థంబు
భిక్షాశనంబు గొనుచుఁ గాపాలికవ్రతంబుతోడలోకంబులం జరియింపుమని
చెప్పి యనంతరంబ॥ సీ॥ మోకాళ్లుదిగకుండముడిచికట్టిన ధాతుశాటంబుగ
లకటిస్థలముతోడ। దట్టంబుగాఁగఁజందనపంకమలఁదిన యరుణంపువికట
దేహంబుతోడఁ। బిల్లికన్నులఁబోలుపింగళాక్షములందుఁ గ్రూరంబులగు
మిడిగ్రుడ్లతోడఁ। బొదఁగట్టువడుజపాపుష్పంబుచెరివిన చికిచికిపల్లవెంద్రుక
లతోడఁ। గఠినదంష్ట్రికాభీలవక్త్రంబుతోడ। జిహ్మనటనత్వరోల్లలజ్జిహ్వ
తోడఁ। గత్తితోఁబట్టితోమహోగ్రత్వమొంద। ఫాలనేత్రుండుసృజియిం
చెబ్రహ్మహత్య॥ వ॥ ఇట్లుసృజియించి దానిఁజూచి గాశికానగరంబు దక్కని
తరస్థలంబులెవ్వియునీకుదుఃప్రవేశంబులుగావు నీవితనిపజ్జ వర్తిల్లుమనుచుఁ
బుండరీకభవశిరఃఖండనుండయినభైరవుంజూపి యంతకాంతకుం డంతర్ధానం
బుసేసెనతండునునీశ్వరోక్తప్రకారంబున సకలజగమ్ములు గ్రుమ్మరుచు నొ
క్కనాఁడువైకుంఠపురంబుచొచ్చి వైకుంఠనికేతనంబునకేగిన॥ సీ॥ పదప
ల్లవంబునఁబ్రకటిల్లుచదలేఱు కడలెత్తిధాత్రివెల్వ్యాడిచిపాఱ। గటియందురం
జిల్లుకనకశాటి చెఱంగు గొళవుల రేయెండతళుకులీనఁ। బొక్కిటనెత్తమ్మిపూ
వునముసరెడునలులురుఝుమ్మనుచుసంకులతఁదిరుగుఁ। దులసీపలాశమంజులదా
మకంబులుగౌస్తుభపదకంబుగ్రందుపఱుప। సంభ్రమమువిస్మయంబును స
మ్మదంబు। భక్తియునుభావవీథిలోఁబరిఢవిల్ల। నిందిరయుఁదానుబద్మాక్షు
డెదురువచ్చె। భర్గమూర్తికినయ్యాదిభైరవునకు॥ వ॥ ఇట్లువచ్చియాల
క్ష్మీశ్వరుండగ్రభాగంబున॥ మ॥ కనియెంగుండలిరాజకుండలుమహాకాలున్

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లలాటస్థలీ। జనితానల్పకృపీటసంభవపటుజ్వాలాకరాళాత్ముఁడా। వసునింబ్ర
హ్మకపాలహస్తునిజటావ్యాఘ్రాకనప్రౌఢది । వ్యనదీవార్లహారీపరస్పరహతి
వ్యగాధ్రవుఁడాభైరవుఁడా॥ వ॥ కనిజయజయశబ్దముఖరుండగుచుం గదిసి ప్రణమి
ల్లి యంజలిపుటంబు నిటలంబునంగదియించి తత్ప్రభావవర్ణనా కుతూహ
లంబుననిందిరాదేవి కిట్లనియె॥ సీ॥ జలజాక్షి యితఁడువో సకలయోగీంద్రులు
భావవీథులఁగాంచు పరమతత్త్వ । మలివేణి యితఁడువో యఖిలభూతములకు
నాధారమగుచుని పారు వేల్పు । కలకంఠి యితఁడువో విలయకాలమునందు
నుసిపోని శుభమూర్తి నుండు పెద్ద । లలితాంగి యితఁడువో యలఘుతేజంబు
న విశ్వంబు వెలిఁగించు విశ్వనాథుఁ । డబ్ధిసంభవ యితఁడు వో హాలహాలవు।
విషముఁ బుక్కిటఁ దాల్చిన వెంగలీఁడు । పాటలీగంధి యితఁడువో భక్తతతికి। శా
శ్వతానందకరుఁడగు నీశ్వరుండు॥ క ॥ మన మెట్టిభాగ్య మొనరిం । చిన వార
మొ నేఁడు పూర్ణశీతాంశునిభా । నన యట్లు గాక శంభుఁడు । వినన చ్చెరువిచ
టికిట్లు విజయంచేసె॥ వ॥ అనిపలికి యప్పరమేశ్వరుండు వెండియు ననేకప్ర
కారంబులం బ్రస్తుతించి యతనివలనఁ దదీయభిక్షాటన వృత్తాంతంబంతయు
నెఱింగి యాశ్చర్యహృదయుండగుచుఁ బద్మమందిరకు సంజ్ఞ సేసిన నాజగన్మా
తయు నంతఃపురంబునకుం జని యనంతరంబ॥ సీ॥ అడుగుఁదమ్ములయందు న
డచునున్న నిడాలు కపటసంధ్యారుచిఁ గ్రిమ్మఁజింపఁ । గాంచీమతల్లికా కలక
లారవములు ఝషకేతు నట్టహాసముల నవ్వఁ । గుచకుంభయుగళి వేఁ
గుసేదోత్రుపడి పేద కౌంచీగజవజవఁగంప మొందఁ । గురియు లెక్కజాఁటిన క్రో
మ్ముకిలోపలి విరులుతుమ్మెదలకు విందు వెట్ట। సహజసంభ్రమతాత్పర్యసమ్మ
దములఁ। దళుకుచూపంగ నవరత్నదర్వి గొనుచు। నిందిరాదేవి యేతెంచి యిం
దుధరుని। హస్తపాత్రిక సమృతభిక్షాన్న మిడియె॥ వ॥ ఇట్లు మహాలక్ష్మీదేవిచే
త మనోరథవతియను పేరం బ్రసిద్ధియగు భిక్షఁగొని పద్మాక్షునందలి భయభ
క్తివిశ్వాసంబులకు మెచ్చి యతనికోరినవరంబులొసంగి యప్పటి యట్ల బ్రహ్మ
హత్యతోడన యేగుదేర జగంబులఁ జరియించుచు నొక్కనాఁడు॥ సీ॥ జననియే తీ
ర్థంబు సకలమణిఖావళి హారణప్రభావవిస్ఫురణమునకు । గృహిణియే తీర్థంబు
మహితహాలాహలగరళచ్ఛవిచ్ఛన్నకంధరునకు । నావాసమే తీర్థ మభిమత
ప్రదకళాకరవిశాలాక్ష్యాఖ్య కల్పలతకు । నావాసమే తీర్థ మఖిలతీర్థాలభ్య
ముఖ్యసౌఖ్యావహ మోక్షమునకు। నట్టితీర్థంబునకు నెమ్మి నరుగుదెంచెఁ। గాశి
నగరికి నికటభాగప్రకీర్ణ । గగనగంగాతరంగిణీకనకకమల। పరిమళోద్ధామణికి
మహాభైరవుండు॥ వ॥ ఇట్లు దేవుండు విశ్వేశ్వర నివాసంబు సొచ్చినంత నబహి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్వాగంబుననుండి యాకారంబున మొలవెట్టుచు బ్రహ్మహత్యాపాతాళం
బునఁబడియెనత్తనిహ స్తంబుననున్న కపాలంబునుసూడి ధాత్రీతలంబునంబడె
నె నదిమొదలుగానవ్వాటుకనాథుండానందంబున నయ్యానందవనంబునంద
వసియించెఁగపాలమోచనతీర్థంబు దన్నుభజించువారికిం బాపభంజనంబు
సేయుచుఁబుణ్యప్రదాయకంబయ్యె నియ్యాఖ్యానంబువిన్నఁబుబఠించిననుమ
హాపాతకంబుదొలంగుననిచెప్పి కుమారస్వామి వెండియునగస్త్యునకిట్లనియె॥
సీ॥ అజుఁడుదానధికుండననుచుగర్వించినఁ గరనఖాగ్రమునఁదచ్ఛిరముద్రుం
చె। సాకారమగుబ్రహ్మహత్యతోఁజను దేరసకలలోకంబులుసంచరించె। వై
కుంఠమునరమాపై కుంతులర్పింప నమృతభిక్షాశనంబారగించెఁ। గాశికానగ
రోపకంఠదేశంబునఁబగలవై చెఁ గరంబుబ్రహ్మపునుక। యాధిపత్యంబువడ
సెఁగామారిచేతఁ। బుణియవైచినచోనకాపురముసేసెఁ। గాశికాస్థానమున
కేడుగడయుఁజూవె। క్రోధభైరవదేవుండుకుంభజన్మ॥వ॥ దురితభక్షణంబునం
బాపభక్షకుండును: గలుషమర్దనంబున నామర్దనుండును గాలకలనంబునఁగా
లనాభుండునువ్రజినభైరవుండగుటభైరవుండునునైయ దేవుండుభజంచువా
రికిపాణ్మసిద్ధికరుండు॥ గీ॥ కలశయోనియవ్వీటికిఁ బలుతలారి। పాపహ్వ
ద్వైభైరవుఁడుగ్రోధభైరవుండు। గాశికాపటణంబైదుక్రోశములను। నవహి
తుండై యుతెండుచేటచ్చికాచు॥వ॥ అనినవినికుంభసంభవుండు హరికేశుండ
ను యక్షుండు దేవదేవునకుం బ్రేమపాత్రంబై వారాణశీపట్టణంబునం బ్ర
మథపరివారంబునకు దండనాయకుఁడయి యుండుననివిందు నతనిచరిత్రంబు
వినవలతు నానతిమ్మనినఁ గుమారస్వామి యాతనికిట్లనియె॥సీ॥ యక్షుండుర
త్నభద్రాభిధానుఁడు గంధమాదనంబుననుండు మహితకీర్తి। పూర్ణభద్రుం
డులెస్సపుత్రుఁడాతనిభార్య కనకమండనగంధకరటియాన। యాతేమతెనయుం
డుహరికేశుఁడతఁడు శ్రీయానందకాననాభ్యంతరమునఁ। దపమాచరింప
నాతనిశరీరముముంచిపుట్టైవల్మీకంబుపొదలువొద లెనభవుఁడుమతోడఁగూ
డిలీలార్థముచటి। కరుగుదెంచిప్రసన్నుఁడై వరమునొసఁగె। దండనాయకప
దవియాతఁడుగాశి। చక్రరక్షకుఁడై యుండుజనువుగలిగి॥ సీ॥ ధరియించు
నాతండుపాణిపల్లవమున వెండికట్టులతోఁడిదండయష్టి। వసియించునాతండు
వారాణశీపుర ప్రాకారగోపురప్రాంతభూమి। ధరియించునాతండు దస్తా
రకూటరుక్పరిపాటలచ్ఛాయఁబ్రబలజటలు। నవరించునాతండుసతతంబురు
ద్రాక్ష భూషావిభూతి త్రిపుండ్రకములు। సౌమ్యరూపంబు వహియించునస
జ్జనులకుఁ। బాపమతులకు వికృతరూపంబుదాల్చు। బింగళాక్షుండుదీర్ఘగంభీ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రమూర్తి । చండికాపతి ప్రమథుండు దండపాణి॥ వ॥ అనిననగస్త్యుండు మహా
త్మా! జ్ఞానవాపికాతీర్థ మాహాత్మ్యంబు వినవలతుం జెప్ప వేయనినం గార్తికే
యుండు॥ సీ॥ పాదాభిహతిసప్తపాతాళములతోడ నుర్వీకటాహ ముద్భ్రాంత
ముగ । నిబిరనతతజటానికురుంబకంబులు చెదరి బ్రహ్మాండంబు చెంపవెట్ట।
బాహార్గళాస్తంభ పరివర్తనంబుల దిక్చక్రవాళంబు ద్రెల్లిపడఁగ । వితతని
శ్వాసమారుతఘట్టనంబునఁ బృథ్వీధరంబులు పెల్లగిల్ల। డమరుధ్వాన్నాదములస
ముద్రముగలంగ। నారభటీవృత్తిఁ దాండవం బవధరించెఁ । బ్రళయవేళ మహా
కాలభైరవుండు। కాళరాత్రికుచంబులు గగుఱుపొడువ॥ గీ॥ అభవుఁ డెబ్భంగిఁ
దాండవం బాడెడస్సి । దప్పిగొని యారగింపఁ గాండంబు వెదకి। కానఁ డయ్యెను
సప్తలోకంబులందుఁ। దియ్యనై జిహ్వకింపైన తేటనీరు॥ గీ॥ ప్రళయకాలంబు
నందును బసిమి చెడక। నిలిచినది కాశిపురము కా నిశ్చయించి। యరిగె నీశానుఁ
డను సమాహ్వయము దాల్చి । ఘనపిపాసార్తి నంధకదనుజవైరి॥ క॥ కన్న
వా రెవ్వరును లేరు కన్నె మెఱుఁగు। గర్జితంబను వచనంబు గథలనిలిచె । శశ
విషాణప్రరోహంబు జలదవార్త । యంబు లెబ్భంగిఁ గలుగు నయ్యవసరమున॥
వ॥ అప్పుడీశానుండు॥ సీ॥ సంసారసస్యబీజములకూషరభూమి నిర్వాణలక్ష్మీశ్రీ
కినిలువనీడ । యల్ల నేరెడు దీవికవతంసకుసుమంబు కామధేనువు ముక్తికా
ములకును । విహారణస్థానంబు విశ్వనాయకునకుఁ గల్యాణముల కాదికార
ణంబు। కట్టుఁగంబము ముంరి గంధద్విపమునకుఁ బ్రణవాక్షరము పరబ్రహ్మ
మునకు । నెద్దియు కాశికాపురి కేగుదెంచెఁ । బసిఁడిలాతాపుకోలయు బల్ల
జడలు । నసితగళమాలమును ద్రిశూలాయుధంబుఁ । జాలనొప్పంగఁద
పసి వేషమున హరుఁడు॥ వ॥ ఇట్లు కాశికానగరంబు ప్రవేశించి యీశానుం
డు విశ్వేశ్వర శ్రీమహాదేవు నిర్మలజ్యోతిర్మయలింగాకారు సహస్రకలశాభి
షేకంబు సేయను దత్పాదతీర్థ ప్రసాదోదకంబు లాస్వాదింపను దలంచి॥
శా॥ చేతోజాతవిరోధి గాశినగరీ క్షేత్రోపకంఠంబునన్ । శాతాగ్రంబగు శూ
లమూఁది ధరణీచక్రంబు భేదించుచున్ । బాతాళంబులు గ్రొచ్చుచున్నిఁ
గుడెనాభవ్యాయుధంబావృత । స్రోతోభారము సోఁకునట్లుగ దృఢస్నా
త్రప్రభావంబునన్॥ గీ॥ దృఢముగాఁ గూఁది శూలంబు దివిసె హరుఁడు
దివిసినప్పుడ తన్మహా వివరసరణి । నేఁడుపాతాళములు దాఁటి యిలయుఁ
దూఁటి । యంబరము దాఁకె నవ్వారుణాంబుధార॥ వ॥ భూప్రమాణంబున
కు దశగుణప్రమాణంబై శుద్ధస్ఫటికనిర్మలంబును శరజ్జ్యోత్స్నాస్వచ్ఛంబు
ను నాకాశఖండసంకాశంబును సుధాధారామధురంబును బాటలాకుసుమసుర

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భిముసై యవ్వారిపూరంబు వెండితీఁగయుంబోలె నెగసిన నీశానుండు సహ
స్రధారాకలశంబుల సహ.సచారంబులు పంచాక్షరీ పంచబ్రహ్మ శతరు
ద్రీయ ప్రణవఘోర పాశుపతాది మంత్రంబులుచ్చరించుచు విశ్వేశ్వర శ్రీ
మన్మహాదేవు దివ్యలింగంబు నభిషేకించి॥ క॥ భువనావనోదకమున। భ
వునభిషేకంబు సేయఁబాసెనులయతాం। డవకేలీసమయసము। ద్భవమగు
నీర్వట్టుగపటపాశుపతునకున్ ॥ వ॥ అప్పుడు విశ్వేశ్వరుండు ప్రసన్నుండై
యీశాను కోరినప్రకారంబున॥ సీ॥ జ్ఞానోదమన శివజ్ఞానంబునా శివతీర్థం
బునా జ్ఞానతీర్థమనఁగ । జ్ఞానవాపికనాఁగసంజ్ఞాంతరంబులుగలిగిపానాభిషేక
క్రియలను । సంస్పర్శనామాభి సంకీర్తనధ్యానసంధ్యానంబులస ప్తతంతు। ఫ
లమునీఁజాలు ప్రభావంబు గైవల్యసంపత్ప్రదానైక చతురతయును । సన్ని
హత్యాది ఫల్గ్వాదిసకలతీర్థ । సంశుధికత్వంబు బ్రహ్మరాక్షసపిశాచ । శాకి
నీగ్రహకూశ్మాండ శాంతివిధియు । నిచ్చె నీశానకుండికకీశ్వరుండు॥ వ॥ అని
యానతిచ్చి శంభుండంతర్హితుండయ్యె నీశానవాపికాసమీపంబున నీశానుండు
కృతావాసుండయ్యెఁ గలశోద్భవ చిత్రార్థంబగునితిహాసంబుశివతీర్థమాహా
త్మ్య ప్రకారంబుసెప్పెద నాకర్ణింపుము హరిస్వామియనఁగనొక విప్రుండు
కాశీనగరంబుననుండు నతనికూతురు సుశీలయనునది రూపరేఖావిలాసంబు
లం ద్రిభువనంబులయందునుం బొగడందగియుండు నబ్బాలారత్నంబు॥ చ॥ బ
లబల వేగజేపకడఁ బంకజదీర్ఘికఁ దీర్ఘమాడినె। చ్చెలులును దాను నిందుముఖి
శేషవిభూషణుఁబూజసేయుని । చ్చలుదెలికన్నులునొ్మలకచన్నులుబొమ్మ
లమీఁదప్రాలుగుం। తలములుఁజూచిపొంకులుమనంబులనువ్విళులూరుచుం
డఁగన్॥ గీ॥ లలనసాక్షాత్కరించినలక్ష్మిమాోలెఁ గంకణంబులతోసూడిగము
లురాయ । విశ్వనాథునికల్యాణవేదియందు । ముగ్గువెట్టంత మోహించు
ముజ్జగంబు॥ గీ॥ బహుళసౌభాగ్యలక్ష్మినిఁబద్మముఖికి । ముజ్జగంబుల సరిలే
రు ముదితలనుచు । బ్రహ్మసంకేతరేఖలుఁవ్రాసెననఁగఁ । గాంతగళమున
నొప్పె రేఖాత్రయంబు॥ గీ॥ కడుపులోమూఁడు శంభులింగంబులుండుఁ। దొ
య్యలికిజ్ఞానవాపికాతోయసేవఁ । గలశసంభవ కేదార సలిలములును। గాశి
శివతీర్థజలములింగత్వమొందు॥ వ॥ ఒక్కనాఁడొక్కవిద్యాధరుండు రూ
పలావణ్యమోహితుండై యర్ధరాత్రంబమ్మచ్చెకంటి ముంగిటబిండిచల్లిన
విధంబున వెన్నెలలుగాయఁ జంద్రికాపాండుతల్పంబున నిద్రించియుండ ని
ద్రాభంగంబుగాకుండ మెత్తమెత్తన నెత్తమ్మిరేకులకంటెనుసుకుమారం
బులైనతనహస్తపల్లవంబుల నెత్తిగగనమార్గంబుననులయాద్రికింగొనిపోవు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రమూర్తి। చండికాపతి ప్రమథుండు దండపాణి॥ వ॥ అనిననగస్త్యుండుమహా
త్మా జ్ఞానవాపికాతీర్థమాహాత్మ్యంబు వినవలతుం జెప్ప వేయనినం గార్తికే
యుండు॥ సీ॥ పాదాభిహతిసప్తపాతాళములతోడ నుర్వీకటాహము ల్రూఁత
బూఁగ। నిబిరినతతజటానికురుంబకంబులు చెదరి బ్రహ్మాండంబు చెంపవెట్ట।
బాహార్గళాస్తంభ పరివర్తనంబుల దిక్చక్రవాళంబు ద్రెళ్లి పడఁగ। వితతని
శ్వాసమారుతఘట్టనంబునఁ బృథ్వీధరంబులు పెల్లగిల్ల। డమరుధ్వాన్నాదముల స
ముద్రముగలంగ। నారభటీవృత్తిఁ దాండవంబవధరించెఁ। బ్రళయవేళమహా
కాలభైరవుండు। కాళరాత్రికుచంబులుగగుఱుపొడువ॥ గీ॥ అభవుఁడీబ్భంగిఁ
దాండవం బాడెడస్సి। దప్పిగొనియారగింపఁ గాండంబు వెదకి। కానఁడయ్యెను
సప్తలోకంబులందుఁ। దియ్యనై జిహ్వకింపైన తేటనీరు॥ గీ॥ ప్రళయకాలంబు
నందును బసిమిచెడక। నిలిచినది కాశిపురము కానిశ్చయించి। యరిగెనీశానుఁ
డను సమాహ్వయము దాల్చి। ఘనపిపాసార్తి నంధకదనుజవైరి॥ క॥ కన్న
వారెవ్వరును లేరు కన్నె మెఱుఁగు। గర్జితంబను వచనంబుగథలనిలిచె। శశ
విషాణప్రరోహంబు జలదవార్త। యంబు లెబ్భంగిఁగలుగు నయ్యవసరమున॥
వ॥ అప్పుడీశానుండు॥ సీ॥ సంసారసస్యబీజములకూషరభూమి నిర్వాణలక్ష్మిశ్ర
కినిలువనీడ। యల్లనేరెడుదీవికవతంసకుసుమంబు కామధేనువుముక్తికా
ములకును। విహారణస్థానంబు విశ్వనాయకునకుఁ గల్యాణముల కాదికార
ణంబు। కట్టుఁగంబముసుంతి గంధద్విపమునకుఁ బ్రణవాక్షరము పరబ్రహ్మ
మునకు। నెద్దియుక్కాశికాపురి కేగుదెంచెఁ। బసిఁడిలాతాపుకోలయు బల్ల
జడలు। నసితగళమూలమును ద్రిశూలాయుధంబుఁ। జాలనొప్పంగఁ ద
పసివేషమునహరుఁడు॥ వ॥ ఇట్లు కాశికానగరంబు ప్రవేశించి యీశానుం
డు విశ్వేశ్వర శ్రీమహాదేవు నిర్మలజ్యోతిర్మయలింగాకారు సహస్రకలశాభి
షేకంబు సేయను దత్పాదతీర్థ ప్రసాదోదకంబు లాస్వాదింపను దలంచి॥
శా॥ చేతోజాతవిరోధి గాశినగరీక్షేత్రోపకంఠంబునన్। శాతాగ్రంబగుశూ
లమూఁది ధరణీచక్రంబు భేదించుచున్। బాతాళంబులు గ్రొచ్చుచున్ని
గుడెనాభవ్యాయుధంబావృత। స్రోతోభారము సోఁకునట్లుగ దృఢస్ఫూ
ర్తిన్ ప్రభావంబునన్॥ గీ॥ దృఢముగాసూఁది శూలంబుదివిసెహరుఁడు
దివిసినప్పుడు తన్మహా వివరసరణి। నేఁడుపాతాళములు దాఁటియిలయుఁ
దూఁటి। యంబరముదాఁకె నవ్వారుణాంబుధార॥ వ॥ భూప్రమాణంబున
కు దశగుణప్రమాణంబై శుద్ధస్ఫటికనిర్మలంబును శతజ్యోత్స్నాస్వచ్ఛంబు
ను నాకాశఖండసంకాశంబును సుధాధారామధురంబును బాటలాకుసుమసుర

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భియునై యవ్వారిపూరంబు వెండితీఁగయుంబోలె నెగసిన నీశానుండు సహ
స్రవారాకలశంబుల సహస్రధారంబులు పంచాక్షరీ పంచబ్రహ్మ శతరు
ద్రీయ ప్రణవఘోర పాశుపతాది మంత్రంబులుచ్చరించుచు విశ్వేశ్వర శ్రీ
మన్మహాదేవు దివ్యలింగంబు నభిషేకించి॥ క॥ భువనావనకారోదకమున । భ
వునభిషేకంబు సేయఁ బాసెనులయతాం। డవకేళీసమయసము। ద్భవమగు
నీర్వట్టుగపటపాశుపతునకున్ ॥ వ॥ అప్పుడు విశ్వేశ్వరుండు ప్రసన్నుండై
యీశాను కోరినప్రకారంబున॥ సీ॥ జ్ఞానోదమున శివజ్ఞానంబునా శివతీర్థం
బునా జ్ఞానతీర్థమనఁగ । జ్ఞానవాపిక నాఁగసంజ్ఞాంతరంబులుగలిగిపానాభిషేక
క్రియలను । సంస్పర్శనామాభి సంకీర్తనధ్యానసందర్శనంబులస ప్తతంతు। ఫ
లమునీఁజాలు ప్రభావంబు కైవల్యసంపత్ప్రదానైక చతురతయును । సన్ని
హత్యాది ఫల్గ్వాదిసకలతీర్థ । సంశుధికత్వంబు బ్రహ్మరాక్షసపిశాచ । శాకి
నీగ్రహకూశ్మాండ శాంతివిధియు । నిచ్చె నీశానకుండికకీశ్వరుండు॥ వ॥ అని
యీనతిచ్చి శంభుండంతర్హితుండయ్యెనీశానవాపికాసమీపంబున నీశానుండు
కృతావాసుండయ్యెఁ గలశోద్భవ చిత్రార్థంబగునితిహాసంబుశివతీర్థమాహా
త్మ్యప్రకారంబుసెప్పెద నాకర్ణింపుము హరిస్వామియనఁగనొక విప్రుండు
కాశీనగరంబుననుండు నతనికూతురు సుశీలయనునది రూపరేఖావిలాసంబు
లం ద్రిభువనంబులయందును బొగడందగియుండు నబ్బాలారత్నంబు॥ చ॥ బ
లబల వేగఁజేపకడఁ బంకజదీర్ఘికఁ దీర్థమాడినె। చ్చెలులును దాను నిందుముఖి
శేషవిభూషణుఁ బూజసేయుని । చ్చలు దెలికన్నులున్మొలకచన్నులుబొమ్మ
లమీఁద ప్రావాలుగుం। తలములుఁ జూచి పౌరులు మనంబులను వ్రీళ్ళులూరుచుం
డఁగన్॥ గీ॥ లలనసాక్షాత్కరించినలక్ష్మి యనఁగ కంకణంబులతోఁ సూడిగము
లురాయ । విశ్వనాథునికల్యాణవేదియందు । ముగ్గువెట్టంత మోహించు
ముజ్జగంబు॥ గీ॥ బహుళసౌభాగ్యలక్ష్మినిఁ బద్మముఖికి । ముజ్జగంబుల సరిలే
రు ముదితలనుచు । బ్రహ్మసంకేతరేఖలు వ్రాసెననఁగఁ । గాంతగళమున
నొప్పె రేఖాత్రయంబు॥ గీ॥ కడుపులోమూఁడు శంభులింగంబులుండుఁ। దొ
య్యలికి జ్ఞానవాపికాతోయసేవఁ । గలశసంభవ కేదార సలిలములును। గాశి
శివతీర్థజలములింగత్వమొందు॥ వ॥ ఒక్కనాఁడొక్క విద్యాధరుండు రూ
పలావణ్యమోహితుండై యర్ధరాత్రంబమ్మచ్చెకంటి ముంగిటబిండిచల్లిన
విధంబున వెన్నెలలుగాయఁ జంద్రికాపాండుతల్పంబున నిద్రించియుండ ని
ద్రాభంగంబుగాకుండ మెత్తమెత్తన నెత్తమ్మిరేకులకంటె నునుసుకుమారం
బులైన తనహస్తపల్లవంబుల నెత్తిగగనమార్గంబుననులయాద్రికింగొనిపోయె

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నయ్యవసరంబున॥ శా॥ విద్యున్మాలియనంగ నొక్కదివిషద్విద్వేషి యక్క
న్యకన్। విద్యుత్సన్నిభగాత్రిఁ జూచి మదనావేశంబునం బట్టుకో। నుద్యోగిం
చిననాలతాంగి నొకచో రోషించి విద్యాధరుం। డుద్యద్బాహుపరాక్రమ
స్ఫురణ దైత్యుం దాకెనయ్యిద్దఱున్॥ క॥ ఆహవము చేసి రంగజ। మోహాం
ధులు గడిమి మెఱసి ముష్టాముష్టిన్। బాహాబాహిం గచాకచి। సాహసముం జలం
బుది విజసుఘము వాగడన్॥ అప్పుడు॥ గీ॥ అప్సరస్త్రీ తిలోత్తమ యసుర
సురులు। తనకునై పోరఁ జూచుచందంబు దోఁప। జూచి విద్యాధరుండు శాత్ర
వుండు గడిమిఁ। దనకునై పోరుచుండంగఁ దలిరుఁబోఁడి॥ వ॥ అవ్విధంబున యు
ద్ధంబు సేసి యన్యోన్యముష్టిప్రహారంబుల నిద్దఱు నాసమయంబున నిధ
నంబొందిరందు॥ గీ॥ ప్రాణనిర్యాణవేళ విద్యాధరుండు। గ్రుక్కుదిరుగంగఁ
బడి విప్రకులజఁ జూచి। కటకటా నిన్ను ననుచుఁ గద్గదికకతన। మాటనాల్కన
యుండంగ మరణమయ్యె॥ వ॥ అంతనక్కాంత నిజాంతర్గతంబున॥ క॥ ఆలిం
గనంబు సేసెం। బాలిండ్లను ముట్టి వదనపద్మము తావుల్। గ్రోలెమ గండన
నెవ్వం। డాలనఁగా నెద్ది భర్తయతఁడే నాల్కన్॥ వ॥ అని విద్యాధరుతోడన
నుగమనంబు సేయందలంచి యామియమ్మెఱుంగుఁబోఁడి మలయాచలో
పాంతంబున॥ ఉ॥ వెగ్గలమైన కూర్మి నరవిందదళాయతనేత్ర కొండకా। ర
గ్గిపటీరకాష్ఠములయందు రవుల్కొనఁ జేసి కమ్మపూ। మొగ్గలదండ దాల్చి మ
దిమున్కుడఁ గాశిని విశ్వనాయకు। న్దిగ్గన సంస్మరించి జననిం జనకుం దలఁచెన్
గ్రమంబునన్॥ మఱియు నాత్మగతంబున॥ క॥ ఏమిటఁ దప్పితినో కానా। స్వా
మికి విశ్వేశ్వరునకు వారాణశిలో। సేమము న నెల్లరులుదవు। ధామంబుల
నుండనిట్టిదశ నాకొదవెన్॥ సీ॥ జ్ఞానవాపీపయస్స్నానక్రియావేళఁ జెలికత్తె
యలు నన్నుఁ దలఁతురొక్కొ। మదిలోన నే భంగి మఱుగుచుండుదురొక్కొ త
ల్లిదండ్రులు సంతతంబు నాకు। హరితాంకురంబు లేనందిక మేయని హరిణశా
బము నెవ్వరరయువారు। సేవ సేయించుకోఁ జిత్తగింపఁడు సుమీ నాచేత శ్రీవి
శ్వనాయకుండు। కాశిలోలార్క కేశవ కాళనాథ। దండనాయక ఢుంఠి వేదం
డవదన। సంభ్రమోద్భ్రములార యో జహ్నుకన్య। కానవచ్చెద మిమ్ము
ముంగలి భవమున॥ గీ॥ విధవనై జన్మమెల్లను వేఁగఁ జాల। నొకని చేపడి యో
పనొండొకని వెదుక। నితని తోడిద లోకమై యేగుదాన। ననలముఖమున నిమి
షపేదనకునోర్చి॥ ఉ॥ ఇంకొకఁ డెవ్వడేని నను నెక్కటినుండఁగఁ జూచి పట్టు
నో। కింక మహాటవిం గరటి కేసరి దంష్ట్రి తరక్షు యూధముల్। సంకట పెట్టు
నో యలి నృశంసతనింతులఁ జేసినట్టియా। పంకజసూతిపై నెరయఁ బ్రయ్యెడ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వేగమయగ్నిఁ జొచ్చెదన్॥ క॥ పాపపుదైవ మొనర్చిన । యీపరిభవవహ్ని కంటె నెక్కుడుపటుసం । తాపమునఁ జితాకాష్ఠో । ద్దీపితమగువహ్ని యేఁల ధృతిఁ దొలఁగంగన్॥ ఉ॥ భూధరరాజసన్నిభుఁడు పుష్పశరాసనుతోడఁ జోడు వి । ద్యాధరచక్రవర్తి ననుఁ దర్మిలి తెచ్చినవాఁడు నాకుఁగా । నీధరనాథుకై పురనీదశనుండఁగ విశ్వనాథకా । శీధరయంబికారమణ జీవితమేను ధరించు దానసే॥ అనిదుఃఖావేశంబున॥ చ॥ కొసరి వసంతకాలమునఁ గోయిల గ్రోల్పినభంగి నేడ్చిన । బ్బిసరుహనేత్ర కొండ చటిఁ బెద్దయెలుంగున వెక్కివెక్కివె । క్కసమగు మన్యువేగమునఁ గాటుక కన్నులనీరు సోనలై । యుసిరికకాయలంతలు పయోధరముల్ దిగుబారునట్లుగన్॥ మ॥ మలయం బెక్కడఁ గాశి యెక్కడ నసన్మార్గంబు పాటించితే । క్కలి దైవంబిటు నాకు నీయహితముం గావించు నేయించువే । తలయూచెంగల కంఠ యచ్చెరువునం దాటంకరత్నప్రభల్ । పలుకం బారిన చెక్కుటద్దముల పైఁబైపై విలంఘింపఁగన్॥ వ॥ వెండియు నక్కన్యక కర్పూరకదళికాద్రుమనిర్యన్నిర్యాసధారాద్రవ వాసనానుగంధంబులగు గంధసారగిరినితంబ నిర్ఝరాంబః ప్రవాహంబుల ముఖశాలసంబాచరించి విద్యాధరోపరివిరచిత చితాగంధసారకాష్ఠంబుల రవుల్కొనివనగంధకరటికర్ణతాళవృంతతాండవ ప్రస్తారవిస్తారితంబులగు మారుతంబుల వలనం బెచ్చు పెరిఁగి విచ్చలవిడిఁ జుఱ్ఱుండు విచ్చునకుం బ్రదక్షిణంబు వచ్చి నిసర్గకాతరంబులగు కటాక్షవీక్షణంబులు పుష్పాంజలివిక్షేపభంగి నంగీకరింపఁ జంపుడుగట్టయగు శిలాపట్టంబు మెట్టి నిలిచి సంతతస్వాధ్యాయాధ్యయనధ్వనిముఖరంబును నగ్నిహోత్రధేనుఖరఖురపలయార్ధచంద్రకితాజిరంబును ద్రిశాలశంభుపూజాసమారంభ విజృంభమాణశంఖకాహళబహుళకోలాహలాకులంబునునగు నయ్యానందకాననంబునందు బ్రహ్మపురివాడకుం జూడారత్నంబైన నాపుట్టినిల్లభివృద్ధిం బొందియుండుంగాక కాశికాకటకవిప్రకుటుంబినీశ్లాఘనీయచరిత్రయగు నాజనయిత్రి ప్రియంవదముత్తైదువయగుంగాత యష్టాదశమహావిద్యాస్థానసామ్రాజ్యభద్రాసనా సింధురుద్రావాస విద్వత్సింహంబు నాతండ్రి హరిస్వామి సమానులయందుత్తమశ్లోకుండగుంగాక । మహాశ్మశానంబునందనూచానంబగు నా బంధువర్గంబు బంధువర్గపుతీఁగయుం బోలెఁ గొనసాగి బ్రతుకుంగాకయని యాశీర్వదించి॥ సీ॥ ప్రప్రభాతంబుల నీశానవాపికననిశంబు తీర్థమాడినఫలంబు । వివిధభంగుల నేను విశ్వేశ్వరస్వామిను త్రిపుటపినిష్ఠ్రముగ్గుఫలము । ప్రతిచతుర్థినిడుంఠి భద్దేభవక్త్రుసేనారాధనము సేయునట్టిఫలము । నానందకాననాభ్యంతర క్షేత్రంబునం జేసు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జన్మించినట్టి ఫలము। సర్వమును గూడ మీఁద టిజన్మ వేళ। నితని కే భార్యగా సన్ను
నిచ్చుఁ గాత । యను చుహరిణాంకమూర్తి ప్రాంశుఁ బోలెఁ । గొసరకగ్నిఁ
బ్రవేశించెఁ గువలయాక్షి ॥ క॥ లింగత్రయగర్భిణియగు । సంగనసాన్నిధ్య
మునని శాటుంకునుఁడ । త్సంగతి విద్యాధరరా । జుంగాంచిరి త్రిదశపదమును
కృతిస్ఫురణన్ ॥ వ॥ అంతఁ గొంతకాలంబునం బ్రియాస్మరణంబు సేసెం
గావున విద్యాధరకుమారుండు మలయకేతుండను నామంబునను నగ్నిప్రవేశ
సమయంబున నవ్విద్యాధరకుమారుఁడు తనకుం బతికావలయునని కోరెంగా
వున సుశీల కళావతియను పేర ధాత్రీతలంబున జన్మించి వధూవరులై రాదంపతు
లయ్యెంద్రుఁగ కళావతీదేవి పూర్వజన్మవాసనావశంబున॥ మ॥ అళినీలాలకదా
ల్చుఁ జన్నుఁగవ రుద్రాక్షావళీదామకం । బులు ముక్తామణి భూషలొల్లదసి
తాంభోజాతిపత్రాక్షి మై । నలఁదుర్ భస్మములందనొల్ల దొకనాఁడైనం బ
టీరద్రవం । బులుఁ బన్నీరుఁ గురంగనాభియును గర్పూరంబు కాశ్మీరముల్ ॥ గీ॥ క
డుపు చల్లంగఁ గాంచెనక్కలువకంటి । మలయకేతుమహీపాలమన్మథునకు।
భాగ్యసౌభాగ్యవైభవప్రాభవాది । శుభగుణశ్రీసమృద్ధులసుతుల ముగు
రి॥ వ॥ అంతనొక్కనాఁడొక్క చిత్రకరుఁడు వారణాసీస్థానవృత్తాంతంబు
చిత్రపటంబున లిఖియించి తెచ్చి కళావతీసహితుండైన మలయకేతు సన్ని
ధిం బెట్టిన నవ్విలాసవతి పటంబు చూచి ప్రాగ్జన్మవాసనావశంబునఁ దన్ను మఱ
చి సమాధిస్థయుం బోలె లోచనంబులు మొగిచి ముహూర్తమాత్రం బూరకుండి
కన్నులు దెఱచి యీచిత్రపటంబునం గల యశేషవిశేషంబులు గ్రమంబునం
బూసగ్రుచ్చిన తెఱంగున నగరతర్జని జూపి చూపి ప్రియునికి చెప్పఁదొడంగె
నా ప్రకారంబు కుంభసంభవ నీకుం జెప్పెద నాకర్ణింపుము॥ గీ॥ గాశినగరిధ
నుర్వల్లి గంగనారి । కోటియుగ్మంబులో లార్కకుధరధరులు । వృషము బాణం
బుల త్ర్యాబువృజనరాశి । విశ్వనాథుండు ధన్వియుర్వీకళత్ర॥ సీ॥ ఇదె వియ
ద్వాహిని యిదె మణికర్ణికయదె కాశి నిఖిలకల్యాణరాశి। యదె విధాతృకపా
లమ్ము పని వ్రాలిన చోటు వాఁడె శ్రీమత్కాలవటుకరాజు । పంచతీర్థంబిదె
ప్రణవమంత్రాకృతి మత్స్యోదరీస్థానమండలమిదె । కామేశ్వరుఁడు వాఁ
డె స్కందేశ్వరుఁడు వాఁడె వాఁడె వినాయకేశ్వరుఁడు హరుఁడు । శశికిరీటుం
డు పార్వతీశ్వరుఁడు వాఁడె । వాఁడె భృంగీశుఁడధ్వరేశ్వరుఁడు వాఁడె । వాఁ
డె యుష్టాంగు ఖేశ్వరుఁడు వాఁడె శివుఁడు। ధర్మశాస్త్రేశ్వరుఁడు వాఁడె ధరణినాథ॥
గీ॥ ఇతఁడు సారస్వతేశ్వరుం డిందుమౌళి । యితఁడు రత్నజాతీశ్వరుఁడిభవి
రోధి । యతఁడు శైలేశ్వరుఁడు భుజగాభరణుఁడు । సప్తజలధీశ్వరుఁడు వాఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

డీశంకరుండు॥ సీ॥ సప్తకోటిమహామంత్రములకు నధీశ్వరుండితఁడు
మంత్రేశ్వరుండు। త్రిపురేశ్వరుండువీఁడె త్రిపురదానవులకు సాన్నిధ్యమై
పూజగొన్న వేల్పు। బాణేశ్వరుండువీఁడె బాణాసురునకు వేభుజములిచ్చిన
చంద్రభూషణుండు। వైరోచనేశుండువాఁడె ప్రహ్లాదేశనామ దేవ్వరులల్ల
వారెచూడు। ధరణినాయక యాదిగదాధరేశ। భీష్మకేశభృగ్వీశగోపీము
కుంద। నారసింహేశ్వరాత్రేయ నాథశేష। విష్ణురాజేశ్వరులఁజూడు వే
ఱువేఱ॥ గీ॥ బిందుమాధవదేవుఁడానందవిపిన। వీథికాకేళికలకంఠవిష్కి
రంబు। పంచనదతీర్థరాజంబు పార్థివేంద్ర। కాశికాఫాలకస్తూరికాతిలకము॥
క॥ ఇదెమంగళకాత్యాయని। యిదెమార్కండేయనాయకేశ్వరలింగం। బి
దెధాతపాతకేశ్వర। పదమిదిగిరిజేశునికిఁ బట్టుమహేశా॥ గీ॥ వేయునేటి
కినానందవిపినభూమి। నడుమశశిఖండకోటీరనాగకటక। నిటలలోచనగిరిశ
ధూర్జటులుహరులు। నారుబోసినచందాననాటియుండ్రు॥ వ॥ అనిచెప్పిక
ళానిధి జ్ఞానవాపికాతీర్థంబుఁజూపి॥ సీ॥ స్తంభరోమాంచాదిసాత్త్విక భావం
బు లందంద దోఁపంగనవ్వధూటి। మూర్ఛిల్లెనద్భుతంబునఁబొంది భూపతిశిశి
రోపచారంబు సేయుచుండె। బుద్ధశరీరిణీపుష్యత్స్రగల్భ యాధవళాక్షి బొం
దినిదానమెఱిఁగి। చిత్రపటంబుమైఁజేర్చికర్ణముఁజేర్చి జ్ఞానోదమనియునుజ్ఞా
నవాపి। యనియుశివతీర్థమనియుద్ధృతాక్షరముగఁ। బలికెముమ్మారుచేతనా
ప్రాప్తినొందె। సరసిజాతాయతాక్షితచ్ఛబ్దమాత్రి। వాడఁబారినసస్యం
బువానఁబోలె॥ వ॥ మలయకేతుండును గళావతీప్రేరణంబునం బుత్రసం
క్రాంతరాజ్యభారుండయి వారణాశీపురంబునకరిగి జ్ఞానవాపికాతీరంబునం
దపంబాచరించిముక్తుండయ్యెనిదిశివతీర్థమాహాత్మ్యంబుకుంభసంభవయిం
కేమియనఁగదలచెద వడుగుమనుటయు॥ గీ॥ అనఘనాకుసదాచారమాన
తిమ్ము। ధరణిసురుఁడు సదాచారపరతఁగాని। యాత్మసంశుద్ధివడయలేఁడా
త్మశుద్ధి। గానిసిద్ధింపనేరదుకాశివసతి॥ వ॥ అనినంగుమారస్వామియతనిం
జూచి మన్వత్రిభృగుభరద్వాజయాజ్ఞవల్క్యశనోంగిరస యమాపస్తంబ
సంవర్తకాత్యాయనబృహస్పతిశాతాతపశంఖలిఖిత పరాశరాదులమార్గం
బులసదాచారంబు ప్రసంగానుప్రసంగంబున వివరింపవచ్చిన నపారంబై
యుండుఁగావునఁ గుంభసంభవ నీకుదిఙ్మాత్రంబువివరించెద సావధానమ
తివై యాకర్ణింపుము॥ గీ॥ చాతురాశ్రమ్యమునుజతుష్కంధమయ్యె। మొ
దటిస్కంధత్రయము ధర్మములువహించు। నగ్రిమస్కంధమెల్ల వింధ్యాద్రి
దమన। జ్ఞానసంపద్విభూతికిఁదానకంబు॥ శా॥ ఓరాత్రింగను జెప్పవేయ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శమహిహాద్యోగంబునకు ధీరతా। ఖ్యాందర్యముపూసమానవునకుం దాత్స
ర్యవృత్తిః సదా। చారం బెట్టొనరింపవచ్చుఁగలశీసంజాత కాశీశ్వరుఁ। గా
రీవల్లభుసంస్మరించి బ్రతుకంగా కాతఁడ ప్రచ్యుతిః॥ గీ॥ ద్విజుఁడు వేఁ బోక
మేల్కాంచిదినదినంబె। ప్రత్యవాయపరీహారపరతఁజేసి। స్నానస్కారఃపంగ
దగుభక్తిసౌష్ఠవమున। మంగళాస్పదమగువస్తుమండలంబు॥ వ॥ బ్రాహ్మత్ర
ముహూర్తంబున మేల్కాంచి కృతాచమనుండయి వివిక్తప్రదేశంబునభ
స్మోద్ధూళనంబును భసితత్రిపుండ్రధారణంబునుంబొనర్చి రుద్రాక్షమాలికలు
ధరియించి పద్మాసనాసీనుండయి హేరంబునంబికాసహాయుం ద్రవ్యఁబకు
లక్ష్మీసమేతుఁబుండరీకాక్షు భారతీసహితుం బరమేష్ఠింబాకశాసన పావకప
శేతరాజ పలలాశిపాశిపవనపాల స్త్ర్యపశుపతులను వసిష్ఠాదిమునులగంగాది
పుణ్యవాహినుల బ్రయాగాదితీర్థంబుల శ్రీశైలాది పుణ్యపర్వతంబును
దుగ్ధోదాదిసముద్రంబుల మానసాదిసరోవరంబులజ్ఞానవాప్యాదిదీర్ఘికలనంద
నాదివనంబుల బుష్కరాదిదీపంబుల నార్యావర్తాదిజనపదంబుల గామధు
గ్ధేన్వాది ధేనువులం గల్పవృక్షాదివృక్షంబులం గాంచనాదిధాతువులలక్ష్మ్యా
దిపుణ్యాంగనల గరుడాదిపతంగంబుల శేషాదిమహానాగంబుల నైరావణా
దివారణంబులనుచ్చైశ్శ్రవాది తురంగంబుల గౌస్తుభాదిమణులనరుంధత్యా
దిపతివ్రతల రంభాద్యప్సరసల నైమిశారణ్యాదిపుణ్యారణ్యంబుల వారణా
స్యాదిపట్టణంబుల విశ్వేశ్వరాదిలింగంబులం బాంచజన్యాదిశంఖంబుల సుద
ర్శనాది దివ్యాయుధంబుల వేదాదివిద్యల బద్మాదిపురాణంబుల మానవా
దిస్మృతుల గాయత్ర్యాదిమంత్రంబుల సనకాదియోగీంద్రుల నోంకారాది
బీజాక్షరంబుల వ్రీహ్యాదిధాన్యంబుల నారదాదివైష్ణవుల బాణాదిశివభక్తుల
బ్రహ్లాదాదిభాగవతులమహాకాళాదిప్రమథుల బద్మాదినిధుల ధీచ్యాదివదా
న్యుల హరిశ్చంద్రాదిభూపతుల జననీజనకులబితరులగురులను సంస్మరించి
యీ యందరునాకునాయురారోగ్యైశ్వర్యంబులుప్రసాదింతురుగాక యను
చుం బ్రార్థించిప్రణమిల్లినిలిచి నిత్యనైమిత్తికాద్యనుష్ఠానంబుల నిష్ఠాపరుం
డయిద్విజుండొనర్పునది॥ సీ॥ వెడలియూరికిసూటుమిండ్లదవ్వున దైత్యు దెస
బహిష్కారంబుదీర్పవలయు। నన్నూన్న ఋవి డ్లమానమగుదూరమ్మునబయలి
కేగుటపాశిపట్టణమువదల ముసుంగిడి తృణంబులుగప్పినధరిత్రి విణ్మూత్రజల
ములవిసువవలయు। జెవిబ్రహ్మసూత్రంబుదవిలింపనర్హంబువిట్ప గ్రస్రోత్స
ర్గవేళలందు। దివసముఖసంధ్యలందుదగ్దిఙ్ముఖుండు। యామినులయందు శమ
వ దిగానసుంకు! నగుచుమానవ్రతంబుననవనిసురుఁడు। మలవిమోక్షంబుగావిం

చు గలశజన్మ॥ సీ॥ నిలుచుండి కారాదు జలమధ్యమునఁ గాదు కాదు దున్ననినేల
గాదుమంద। గాముగోసన్నిధిగాదగ్ని కెదురుండి కాదగ్రజన్ముల కభిదురుసు।
గాదు సస్యంబులగాదు రథ్యాభూమిగాదెదురుగాలికి గాదుగాట। గాదుతా
రాదినక్షత్రగ్రహంబుల గనుగొంచు మలవిమోక్షంబొనర్పు। శిశ్న మొకచే
తగబట్టించి చెరలుసీమ। లేకశర్కరగాకవల్మీకజంబు। నెలుకకలుగునుగా
నిమన్నుమకిపట్టి యరుగునది శౌచమొనరింపనవనిసురుడు॥ గీ॥ ముసుగుగవియ
గదిగిచి నెమ్మొగము వాంచి యంగుళీయాగ్రకమున ముక్కలమిపట్టి మలవిమో
క్షణమొనరించి తొలగునపుడు। కనుఁగొనంగగాద మేధ్యంబు కలశజన్మ॥ సీ॥ అ
యిదు వారములపానాభ్యంతరంబున నొకసారి శిశ్నమస్తకమునందు, బది
మారులపసవ్యపాణిపల్లవమున నిరుగేలులందును నేడుతూరు। లంఘ్రిద్వయం
బునయందొక్కమారుద్రివారి గ్రమ్మఱహస్తవనరుహముల। నంతరాంతర
ములయందు నిశ్శబ్దంబుగా బ్రకృత్యంబుసంక్షాళనంబు। గలుగునట్లుగనామలక
ప్రమాణ। మృదులమ్మృత్పిండఖండంబు మేవి మేవి। గంధలేశక్షయావధిగానొ
నర్పు। వలయు శౌచంబు మది కెక్క గలశజన్మ॥ వ॥ ఇది గృహస్థశౌచంబు దీనికి
ద్విగుణంబు త్రిగుణంబు చతుర్గుణంబును బ్రహ్మచారివానప్రస్థయతులకు నియ
తంబై యుండు॥ గీ॥ పగటిశౌచంబులో సగపాలు రేయి। రాత్రిశౌచంబులో
నర్థమూరుగార్తి। జోరబాధాదిదుష్టకాంతారమార్గమున దదర్థంబు శౌచం
బు మునివరేణ్య॥ క॥ పురుషుల శౌచములో సగ। దరుణులకర్ధంబు శౌచతంత్రం
బు మునీ। శ్వరనిష్కారణమింతికి। బురుషునకుం దగదు శౌచముం దలపంగన్॥
గీ॥ ధరణిధరమంత పోడవు మృద్రాశి సైన। నంబునిధియంత జలసైన ననఘచరి
త। భావశౌచంబు బోలదు బాహ్యశౌచ। మనిరి శౌచక్రియావేదులయినమును
లు॥ గీ॥ అగ్నిహోత్రాహుతులకు జాంద్రాయణాన్న। పిండమునకును శౌచ
మృత్పిండమునకు। గలశసంభవ యుసిరికకాయయంత। మానమని చెప్పుదురు
గిర్మమర్మవిదులు॥ వ॥ అనుష్ణంబులున ఫేనంబులు నబుద్బుదంబులు నక్షారంబు
లునలవణంబులు నకలుషంబులు నదుర్గంధరసంబులు నయిన యుదకంబులున
గకనిలుచుండక మాటలాడక వెలిజూడక వంగక లేగుండక వేగిరపడక యజ్ఞో
పవీతంబు విడువక ప్రసారితపాదుండుగాక బహిర్జానుండుగాక చప్పుడుగా
కుండ ముమ్మారు బ్రహ్మతీర్థంబున హృదయపర్యంతంబు డిగ్గశుద్ధిబుద్ధ్యర్థంబు
ప్రాశించునది యనంతరంబ యంగుష్ఠమూలదేశంబున నినుమారు గండస్థలం
బున నిరియించిన యోష్ఠాధరంబులు ముమ్మారు స్పృశించి యనంతరంబ కుడిచే
తంబుశిసిలించిన యుదకంబు వామహస్తసంపుటంబున నిలిచి దక్షిణవామపాదం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బులయందు మూర్ధంబునందును బ్రోక్షించునది మఱిమాటిమాటికి వామహ
స్తోదకంబుస్పృశించుచు నంగుళీత్రయంబున నాస్యంబును దర్జన్యంగుష్ఠంబు
ల నాసికారంధ్రంబులు నంగుష్ఠానామికాగ్రంబుల గనిష్ఠాంగుష్ఠయోగంబు
ననాభీరంధ్రంబును హస్తతలంబున హృదయంబును నంగుళ్యగ్రంబుల మస్త
కోభయస్కంధంబుల ముట్టునది కొంద ఱనుష్ఠానపరులీ చతుర్వింశత్యాచమ
నక్రియలందు గేశవాది చతుర్వింశతినామంబులుచ్చరింతు రవిక్రమంబుననం
భః ప్రాశనత్రయంబున గేశవనారాయణమాధవనామంబులు గపోలమార్జ
నద్వయంబున గోవిందవిష్ణునామంబులు నంతరాధరోష్ఠమార్జన త్రయంబున
మధుసూదనత్రివిక్రమనామంబులు వామహస్తోదకధారణంబున శ్రీధర నామం
బును దక్షిణవామపాదోదక ప్రోక్షణంబున హృషీకేశపద్మనాభ నామంబులు
శిరఃప్రోక్షణంబున దామోదర నామంబును నంగుళీత్రయాస్యస్పర్శనంబున సం
కర్షణనామంబును దర్జన్యంగుష్ఠనాసారంధ్రద్వయస్పర్శనంబున వాసుదేవప్ర
ద్యుమ్న నామంబులు ననామికాంగుష్ఠచక్షుశ్శ్రోత్రస్పర్శ చతుష్టయంబునన ని
రుద్ధపురుషోత్తమాధోక్షజ నారసింహ నామంబులు గనిష్ఠాంగుష్ఠ నాభిరంధ్ర
స్పర్శనంబుల నచ్యుతనామంబును హస్తతలంబున హృదయస్పర్శనంబున జ
నార్దన నామంబును గరాగ్రశిరస్స్పర్శనంబున నుపేంద్ర నామంబును నంగుళ్య
గ్రస్కంధస్పర్శద్వయంబున హరికృష్ణ నామంబులుచ్చరింతు రిది యాచమనప్ర
కారంబు॥ గీ॥ శుద్ధుడగు హృద్గతముల భూసురుడు నీళ్ల। గళగముల భూమిపతి
తాలుగముల వైశ్యు। డాస్యగంబుల శూద్రుడు నాటవియును। నాచమన వే
ళయందు వింధ్యాద్రిదమన॥ గీ॥ ముక్తకేశుండు సంవృతమూర్ధగళుడు। గా
కసంక్షాళితాంఘ్రియైత్మ్మాసురుండు। విమలజలముల నాచారవిధి యొనర్ప
నర్హమగు వింధ్యశైలదర్పాపహారి॥ ఉ॥ తుమ్మినయప్పు డుంబురముత్రో
వజరించిన యప్పు వారిపా। నమ్మొనరించినప్పు డశనంబు భుజించినయప్పు
నవ్యాప। స్త్రంబుధరించినప్పు దురితంబులు చూచినయప్పు పుణ్యకా। ర్యమ్ము
లయప్పు హేయముల నంటినయప్పుడు వారువంద గుర్ణ॥ సీ॥ చిటికిన వ్రే
లియంతటి పరిణాహంబు పదివేళ్లనిడుపున బలముగలిగి। తోల్గల్గితో
అలేక తోమంగనను వైనతరుకాష్ఠమున దంతధావనంబు। వదనసంశుద్ధికైన
లయుఁ గావింపంగ బ్రతిపద్దినంబును బర్వతిథియు। షష్ఠియు నవమియు సవితృ
వాసరమును బరిహార్యములు గాష్ఠభక్షణమున। కర్హదివసంబు లేక యున
ర్హవేళ। బండ్లు దోమంగవలసెనే బడియు రెండు। సలిల గండూషములు
సేయుసంవిశుద్ధిగలుగు వక్త్రంబునకు బ్రహ్మకర్మనిరత॥ గీ॥ దంతధావనపూ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ర్వంబు దానమాడి। ప్రాతరారంభవేళల బ్రాహ్మణుండు। సంధ్యవార్చంగవల
యునిచ్చలునువిష్ట। నర్ఘ్యమీఁదగు నర్కోదయంబునపుడు॥ సీ॥ సాధా
గ్యమేధా ప్రసాదసంపన్నమోహా త్సాహోదయములకుజన్మభూమి। నవ
రంధ్రములయందు స్రవియించురోఁతచే శుచిగానిమేనికిశుద్ధికరము। తేజంబు
గల్పింపదీర్ఘాయువొసఁగింపఁ జాలువాసరముఖస్నానమనఘ। యరుణోదయ
మునమూర్ధాభిషేక మొనర్చి తగునుజేయఁగమంత్రతంత్రవిధులు। స్నానమున
కంగకములుమృత్పంచయంబు। నక్షతంబులుఁదిలలుదర్భాంకురములు। గోమ
యంబును బావనూనిముఖంబు। లైనరుక్మంత్రములునువిధ్యాద్రిదమన॥ వ॥ వి
శుద్ధంబైన మృత్పిండంబు శుచిప్రదేశంబునం బెట్టియుదఙ్ముఖుండును బద్ధబ్ర
హ్మశిఖుండునునై యద్దేవతాకంబులైన మంత్రంబులుచ్చరించుచు సలిలావ
గాహనంబుచేసి॥ క॥ నేమంబొప్పఁగఁబ్రాణా। యామంబొనరించునదిజలాం
తరమునలో। పాముద్రాధిపపాణా। యామంబుశ్రుతిప్రసూత్ర యజపంబన
ఘా॥ గీ॥ మొదలితుదిమోంకృతులతోడమూర్ధమగుచు। వ్యాహృతులు
మూఁటినాల్గింటినధిగమించి। మంత్రరాజంబుగాయత్రిమహిమనొప్పు। గడు
పుచల్లంగశ్రుతివిద్యగన్నదల్లి॥ వ॥ గాయత్రిత్రివారజపంబు గాయత్రిప్రాణా
యామంబుగాయత్రిదశవారజపంబు దపంబుజలాంతరమున గాయత్రీత్రివా
ర జపంబొండెవిష్ణుసంస్మరణంబొండెఁ జేయునదిస్నానానంతరంబకారుణ్యాపి
తృప్రీతికరంబు వస్త్రనిష్పీడనంబొనర్చునది యిదిస్నానవిధానంబు॥ క॥ ధౌ
తపరిధానపరుఁడై। ప్రాతస్సంధ్యను భజించిబ్రాహ్మణుఁడుగుణా। స్ఫీతకరాం
గుండై ప్ర। ద్యోతనునకునర్ఘ్యమిచ్చునుదయింపంగన్॥ వ॥ అనంతరంబ
గాయత్రీజపంబాచరించునది॥ గీ॥ పగలునిలుచుండిజపియించునిగమమాత।
మాపుగూర్చుండిజపియించుమహితభక్తి। బ్రాహ్మణుఁడుసంధ్యవార్చనిబ్రా
హ్మణుండు। గీతలక్కవశూద్రుండు గేవలంబు॥ వ॥ ఈప్రకారంబునసమధ్యా
హ్నకాలంబునను బ్రహ్మవిష్ణుమహేశ్వరులనింద్రాదిదిక్పాలకుల మరీచ్యాది
మహర్షులమన్వాదిమనువుల సలిలతర్పణంబులందృప్తింబొందించునదిచం
దనాగరుకర్పూర గంధమిశ్రితంబులగుజలంబులు దర్పణార్హంబులు వేదం
బార్షంబు బ్రాహ్మంబు పైతృకంబను తీర్థంబుల వేదాదితర్పణంబులు నా
చరించునది॥ సీ॥ ఛందంబుత్రిష్టుపు చంద్రికాచ్ఛచ్ఛాయనభిరామ మభినవ
యౌవనంబు। రుద్రుండు దేవతభద్రమాకారంబుగశ్యపుండు మహర్షిగన్న
నోసలు। నాపాదమస్తకంబఖిలాంగకంబులు నక్షరద్వ్యాశాఖాక్షరాత్మకంబు।
లాంబోతువాహనంబవతంసకుసుమంబు తరుణనిర్మలసుధాధామరేఖ తరణి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బింబంబుగగనసౌధంబుమీఁద। బసిఁడికుంభంబుచందంబు పరిఢవింపఁ। గా
నవచ్చినమధ్యాహ్నకాలసంధ్య। యందుసావిత్రికఖిల విద్యాధినాథ॥ గీ॥వచ
నపావకుఁబ్రజ్వలింపంగజేసి। వైశ్వదేవంబొనర్పంగవలయుశిష్టుఁ। జణకకోద్ర
వమాషనిష్పావకములు। తైలలవణంబులునుగావు తద్విధులకు॥ గీ॥అగ్నికా
ర్యంబొనర్చియనంతరంబ। హంతకారంబునిష్టఁజేయంగవలయు। హంతకారం
బొనర్పఁబ్రహ్మఘ్నులైన। త్రిదశముఖ్యులుదృప్తిఁబొందుదురుసూవె॥ గీ॥ హం
తకారంబనంగఁ బదాఱుగళ్ళు। గలశభవనాల్గుగళ్లు పుష్కరమనంగ। గ్రాస
మాత్రంబుభిక్ష యుష్టయ్యమఁగ్రసు। మూసిబృందారక తదన్నదానఫలము॥
క॥ బలిహరణము సేయఁగఁదగుఁ। గఁశీసుత వైశ్వదేనకమార్గాంతమునఁ। నిల
యబహిర్భాగంబున। జలధారాసంయుతముగ శ్రద్ధాపరతఁ॥ సీ॥ కైసేసియం
బువైక్లబ్యంబునొందక యుచితపీఠికనంఘ్రులొనరమోపి। యొండెనేఁబ్రా
ఙ్ముఖంబొండెనుదఙ్ముఖం బగుచుఁగూర్చుండి సాజ్యాభిఘార। మభ్యుష్ణమగు
విశుద్ధాన్నమాపోశన పూర్వంబుగాఁబ్రాణములునపాన। ములునాదియగు
ధాతువులకై దిటికిఁదృప్తి యావహిల్లంగస్వాహాంతములను। బంచవాయు
నామంబులబరమనిష్ఠ। వేల్చువిప్రుఁడుదర్భలుఁబ్రేళ్ళఁబూని। యశనకబ
ళాహుతులుజఠరాగ్నియందు। గుణమునగుణంబునెన్నఁడు గుడుపునకను॥
గీ॥ కడుపులోఁగాలి కొకయింతయెడమువిడిచి। యున్న పానీయములఁదృప్తి
యావహిల్లు। నవనినిర్జరుండనుపానమనుభవించుఁ। దక్షమైననుశీతలోద
కములైన॥ గీ॥ ధరణినిర్జరుఁడమృతాభిధానశబ్ద। పూర్వమంత్రంబుసముచితం
బుగబఠించు। సగమ్ముప్రాశించి యుదకంబుసగముభూమి। విడువవలయును
హస్తంబుగడిగికొనక॥ వ॥ అప్రక్షాళితదక్షిణహస్తాంగుష్ఠమూలనిష్ఠ్యూతం
బైనయాసలిలంబ పుణ్యనిలయంబైన రౌరవంబునం బద్మార్బుదనివాసులైన
పితరులకుం దృప్తినావహించుచుం జేతులకువార్చి యాచమనంబుసేసి శుచి
యైనకంకణసలిలంబు వలకాలిపెనుఁబ్రేలిమీఁద ధారయొత్తునది యద్ధారయ
య్యంగుష్ఠంబునాశ్రయించినయంగుష్ఠమాత్రుండగుపురుషుంబరితోషింపం
గజేయుననంతరంబు బొడ్డునివిడికొనుచుం బ్రాణాపానసమానోదానవ్యానం
బులుతృప్తింబొంది నాకునానందంబొసగుగాతయని యాశీర్వదించుకొనునది
తాంబూలచర్వణంబులం బుణ్యకథాశ్రవణంబులం బ్రొద్దుపుచ్చునది॥ గీ॥ వర్ణ
ములలోన బ్రాహ్మణవర్ణమెక్కు। డాశ్రమంబులలోన గార్హస్థ్యమధిక।
మనఘులక్షణవతిగ్రైన యాలుసూవె। తగినయవలంబనంబు తద్ధర్మమునకు॥
సీ॥ పాదతలంబుల రేఖలంగుష్ఠాంగుళీనఖంబులు మీఁకాళ్ళు గుల్ఫంబులుపి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క్కలుజంఘలురోమంబులుజానులూరులుకటినితంబంబుభగంబుజఘనంబు నాభికుక్షిపార్శ్వంబు మధ్యంబువళులు రోమావళి హృదయంబు వక్షోజద్వయంబు చూచుకంబులు జత్రుస్కంధభుజమణిబంధద్వయంబు మీాజేతులరచెయ్యికృకాటికకంఠంబు చిబుకంబుహనువులుకపోలంబున క్త్రింబు త్తిరోష్ఠాధరోష్ఠంబులుజిహ్వతాలువులుహాసింబునాసికకన్నులుపక్ష్మంబు భ్రూకర్ణలలాటశిరోరుహంబులునునిరువదియాఱంగంబులు లక్షణాన్వితంబులు గాన లయునట్టిలక్షణవతియైనభార్యగృహలక్ష్మి యట్టి గృహిణీకతంబునంగదాగృహస్థుండిహపర సౌఖ్యంబులకు భాజనంబగు ననిచెప్పి కుమారస్వామికుంభసంభవునకిట్లనియె॥ గీ॥ ఇన్నిపాటులబడగ లేదిల్వలాసు। హారివర్ణాశ్రమస్థులకలఘుమతుల। కూర్ధ్వలోకంబుముక్కననూర్పుగాలి। యుడిగినప్పుడె కాశియందొదవుముక్తి॥ వ॥ అనిసదాచారవర్ణనంబొనర్చి కుమారుండింక నేమియుడిగెదవడుగు మనిన గుంభసంభవుండు జ్ఞానకారణంబు లెయ్యవియనియడిగిసంగుమారుండు॥ గీ॥ అకిల వేదానువచనంబుయజ్ఞపరత। బ్రహ్మచర్యైకనిష్ఠదపంబుదమము। శ్రద్ధయుపవాసపరతంత్రతశమంబు। కలశసంభవవిజ్ఞానకారణములు॥ గీ॥ ధర్మనిర్మలహృదయశ్రోతవ్యమాత్మ। దారకబ్రహ్మనిష్ఠమంతవ్యమాత్మ। సర్వశాస్త్రప్రవీణద్రష్టవ్యమాత్మ। దంభరహితనిదిధ్యాసితవ్యమాత్మ॥ వ॥ ఆత్మావలోకనంబునకు యోగాభ్యాసంబుపరమసాధనంబు॥ సీ॥ కుంభినీధరగుహాక్రోడాటవీకుంజగర్భవాసముగాదుకారణంబు। గ్రంథతాత్పర్యపర్యాలోచనక్రియాకర్మతత్త్వముగాదు కారణంబు। దానంబువ్రతమునధ్వరములోనుగగల్గుకర్మకాండము గాదుగారణంబు। నాసాగ్రసంవీక్షణంబునాసనబంధకల్పనంబునుగాదు కారణంబు। మౌనమును శౌచమును యంత్రమంత్రములును। గావుకారణములు యోగకలనమునకు। నిశ్చయంబును నభియోగనిశ్చలతయు। గడకయునునభ్యాసముగానికలశజన్మ॥ గీ॥ ఆత్మదర్పించిమెలుగడన్యంబునెవ్వ। డాత్మసంతుష్టుడెవ్వడ హర్నిశంబు। నాత్మనాత్మనుకను నెవ్వడాత్మవెదుకు। నెవ్వడాతండుయోగలక్ష్మీశ్వరుండు॥ వ॥ కొందఱాత్మమనస్సమాయోగంబయోగంబండ్రు కొందఱుప్రాణాపానసమాయోగం బయోగంబండ్రు కొందఱువిషయేంద్రియసమాయోగంబ యోగంబయోగంబండ్రు కొందఱు పరమాత్మక్షేత్రజ్ఞసమాయోగంబ యోగంబండ్రు యమనియమాసనప్రాణాయామప్రత్యాహార ధ్యానధారణసమాధులుం గొందఱనిమిది యోగాంగంబులండ్రు నామతంబాసనప్రాణాయామప్రత్యాహారధ్యానధారణసమాధులాఱంగంబులయందు బ్రథమాంగంబైన యాసనంబు స్వ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సనంబు గోముఖాసనంబు పద్మాసనంబు వీరాసనంబు సింహాసనంబు భద్రాస
నంబు ముక్తాసనంబు మయూరాసనంబు సుఖాసనంబన బహుభేదంబులంగలి
గియుండు నిందొక్కయాసనంబున నాసీనుండై యోగి యోగంబభ్యసించు న
ది దంశమశకాకీర్ణంబుగాక కేశభస్మాంగారకీకసాది పరిదూషితంబుగాక
జీవసంకులంబుగాక సర్వబాధావిరహితంబై సర్వేంద్రియసుఖావహంబై మ
నఃప్రసాదజననంబై కుసుమసరిగ్వాసనాధూపామోద మేదురంబైన ప్రదేశం
బున నతృప్తుండును నతి క్షుధార్తుండును విణ్మూత్రబాధితుండును జంతా
కులుండునుంగాక నిమీలితాక్షుండై విత్తంబులుగూర్పక యింద్రియగ్రామం
బునియమించి ప్రాణాయామంబున కుపక్రమించునది॥ గీ॥ యోగియొయ్యొయ్య
పురిగించి యుసుపవలయు। గుక్షిగోళంబులో గాలి కుంభకమున। బలిమి నిలిపి
నరోమకూపముల వెడలి। యది పరికల్పించు గుష్ఠాదులైన రుజల॥ ఉ॥ ఎంతయు
ఘోరమైన విపినేభము మెల్లన మత్తరించి మా। వంతుడు గంఠపీఠిగు జెవైచి సు
ఖంబున నెక్కునట్టుల। శాంతము యోగసాధకుడు ప్రాణసమీరణమున్ని సర్గ
దు। ద్రాంతము వత్తరించి యవధానము మైధరియింపగాదగున్॥ గీ॥ కడగి సవ్యా
పసవ్యమార్గముల వెలికి। యూన మొనరించుగావున ప్రాణమయ్యె। జంద్రనాడి
కబూరించు సాధకుండు। భానునాడిక విడుచు బ్రాణానిలంబు॥ సీ॥ నలినాసనా
దినానావిధాసనముల గ్రమముమై దేహదార్ఢ్యము వహించు। బ్రాణానిలాయా
మపరిపాటి నివహించు నందండ కలుషసంహతుల నెల్ల। బ్రత్యాహృతిక్రియాపా
టవంబున జేసి పావనత్వంబు చేపట్టుమేన। ధారణావిధి ధురంధరతాబలంబున జర
మైన చిత్తంబు దిరము సేయు। ధ్యానమున నీశుజూచి సమాధియుక్తి। గర్మనిర్మూ
లన్నక్రియా కర్మశూర। మైన మోక్షంబు గాంచు వింధ్యాద్రిదమన। సాధకుండిది
యోగాంగషట్కఫలము॥ గీ॥ దమనియన బ్రాణియనగ స్తంభనియన। శమని
యనభ్రాపనియనగ సంయమీంద్ర। ప్రాణపవమానధారణలైదుగలుగ। జెప్పుదు
రు యోగసిద్ధాంతసిద్ధమతులు॥ గీ॥ ఓడ్డియానముద్రయును మహాముద్రయు।
మూలబంధ గగనముద్రికలును। సారతరవివేక జాలంధరంబును। ననగ యోగ
ముద్రలైదుసుమ్మ॥ వ॥ నాడిశోధనంబునకుం జంద్రసూర్యసంఘటనంబునకు
రసపోషణంబునకు మహాముద్ర కపాలకుహరంబున జిహ్వాప్రవేశంబు సేసి బ్రహ్మ
రంధ్రోపరి వేందుమండలసుధాధారానిష్యందనంబాస్వాదించుటకు నభోము
ద్ర యదియ ఖేచరీముద్రయు నుడ్డీనంబగు మహాఖగంబు నహోరాత్రంబుని
లుపుటకు నుడ్డియాణముద్ర నాదిజలంబు ధరించుటకు జాలంధరం బపానమా
రుతంబు బంధించుటకు మూలబంధం బీయైదుముద్రాబంధంబులు సమాధినిష్ఠా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రతిష్ఠాకారణంబులు గుప్తక్షయాపస్మారాది రోగోపద్రవ విద్రావణంబులు
బిందుస్థితికరణకారణంబులు గంధవహాధారణాధురంధరంబులు॥ గీ॥ ఊర్ధ్వము
ననున్న ప్రాణంబు నొడిచి త్రిప్పుచు। గ్రిందనున్న యపానంబు గిట్టిపట్టి। యూర్ధ్వము
ననున్న ప్రాణంబు నొడిచి త్రిప్పుచు। గ్రిందనున్న యపానంబు గిట్టిపట్టి॥ క॥ మానక
జీవుడు ప్రాణా। పానంబుల చేతి దివియబడు వెలుపలికిన్। లోనికి నెక్కుచు డిగ్గు
చు। బౌనఃపున్యమున బడనిపాటులబడు చున్॥ వ॥ హంకారంబున బహిర్గమనం
బును సకారంబున నంతర్గమనంబును జేయుచు హంసహంసయను ప్రణవాక్షర
మూలభూతంబగు నజ్జపమంత్రంబు నదివారాత్రంబులిరువదియొక్క వేయి నా
ఱునూరు వారంబులు శ్వాసనిశ్వాసరూపంబున జీవుండు జపించు నమ్మహామం
త్రంబు సంకల్పమాత్రంబున॥ సీ॥ వినుదూరవార్తలు వీక్షించు దవ్వుగానడుచు
ను శతయోజనములగడియ। నశ్రుతంబగు శాస్త్రమైన వక్కాణించు గొంపం
బొందు లాఘవము జెందు। బరకాయము జొచ్చు బక్షికీటమృగాదిబహుజీవ
జాతుల భాష లెఱుగు। దివ్యగంధంబును దివ్య తేజము దివ్యకర్ణంబులును దివ్య
కళయు దాల్చు। మోక్షనగరి మహాద్వార ముఖ కవాట। విఘటనారోహణుండు
కావిభ్రమమున నుల్లసిల్లెడును షడంగ యోగవిద్య। యభ్యసించిన సాధకుండద్రి
దమన॥ వ॥ ఇది యాభ్యంతరంబైన ముద్రాసహిత షడంగయోగం బింక బా
హ్యంబైన షడంగంబు వినిపించెద॥ గీ॥ విశ్వభర్త విశాలాక్షి విబుధగంగ। దం
డపాణి చమూనాయకుండు డుంఠి। కాలభైరవ దేవుండు కలశజన్ము। కాశినగరి
షడంగ యోగముగ నెఱుగు॥ గీ॥ విశ్వనాయకి దేవ త్రివిష్టపేశ। వీర కేదారనా
యకోంకారకృత్తి। వాసులిల్వల దైత్యవిధ్వంసి మాఱియు। గాశినగరి షడంగ
యోగముగ నెరుగు॥ సీ॥ వారాణసీపురవాటి సంచారంబు ఖేచరీముద్ర యాక్షిప్త
చరిత। వేగమై యానందవిపినంబునకు రాక భద్రయుడ్డియాణ భద్రముద్ర। కాశి
కానికటగంగావాహినీ వారి తలధరించుట జలంధరము ఘుటజ। శివరాజధాని తే
సిన మూలబంధంబు మూలబంధంబు సన్మునివరేణ్య। నహుషదమన మహాశ్మశా
నంబు మీఁద। భక్తి ముద్ర మహాముద్ర పరమ యోగ। విద్యను షడంగ ముద్రికా
న్వితము గాగ। నీకు జెప్పితి దృఢముగా నిలుపు మాత్మ॥ అనిన నగస్త్యుండు॥ క॥
ఆయురవసాన కాలం। బే యనువున దెలియవచ్చు నెఱిగింపుము గాం। గేయ యు
రిష్టాగమనము। లేయవళకునములు సూచి యెరుగంగదగున్॥ వ॥ అనిన గుహుం
డిట్లనియె॥ గీ॥ వామనాసాపుటమున నెవ్వానికేని। గాలి యుచ్ఛ్వాసని
శ్వాసగతి జరించు। బింగళానాడి నడువదు పెద్దయేని। వాడు మూడబ్దముల కని
ర్వాణమొందు॥ గీ॥ ఒంటి నమూడ పెహా రాత్రంబులొంట నేని। రెండ పెహా

శాత్రవులు సంచరించుహేళి। నరుని కెవ్వనికొక్క వత్సరముగాని। బ్రదుకడం
డ్రదు సుధర్మిణి ప్రాణనాథ॥ క॥ నాసాపుటయుగమునని। శ్వాసోచ్ఛ్వాసా
నిలములుసరియైనను చుర్ । వాసరము లెవ్వనికబడి। మాసత్రితయమునవాడు
మరణముబొందుర్॥ క॥ ఘ్రాణానలమెవ్వనికిని। ఘ్రాణపుటీయుగ్మకమున బ్ర
వహింపకనం। క్షీణాబ్జైనోర వెడలు। బ్రాణముతడు దొడగు వాసరత్రితయ
మునర్॥ గీ॥ అదరిపాటెవ్వడీక్షించు నాశసమున। హాటకపుగృష్ణపింగళుడై
నపురుషు। డాతనికివత్సరత్రయంబవధిసూవె। ప్రాణధారణమునకిల్వలాసు
రారి॥ ఉ॥ తుంమునునింద్రియంబు నిజతోయమలంబులునొండెనొండె మూత్ర
మ్మును మ్ముదుంము బలదార్ఢ్యముసాలక యెవ్వడేనినో। కృమ్మడినుత్సృ
జించునతండుడతడు ప్రాణముతోడగూడియే। కమ్మగువత్సరమ్ముగడగాంచిన
పిమ్మటవాసరార్థముర్॥ ఉ॥ కానడరుంధతీ ధృవుని గానడువిష్ణుపదత్ర
యంబును। గానడుమాతృమండలము గానడుగన్నులుగల్గియేనియే। మాన
వుడమ్మనుష్యునకుమాసములారు విరామమొందగా। గానగవచ్చు గుంభభవ
కాలునిబాధురసౌధవీధికల్॥ గీ॥ దృఢవివేక యరుంధతీదేవిజిహ్వ। నాసికా
గ్రంబుధ్రువుడిల్వలాసురారి। విష్ణుపదమది భ్రూమధ్యవీధియనఘ। మాతృమం
డలమక్షిపద్మము మునీంద్ర॥ సీ॥ అసితాదివర్ణంబునాళ్లాదిరసమునునన్యథా
భావంబునం దెసేని। దంతోష్ఠకంధరా తాలుజిహ్వాగ్రంబు లొండొక్క వర్ణం
బునొందెనేని। గరజేంద్రియంబులు గనుదోయికొలుకులుధూసధూమ్రత్వం
బుదొరసెనేని। నాఖండలీయకంబగుదనుశ్ఖండంబునభమున సై రేయిగన్పట్టె
నేని। నారుమాసములకుమర్త్యుడస్తమించు। వేగనే తెంచియూసర వెల్లితొం
డ। పాదములనుండితలదాక బ్రాకెనేని। నతడుషాణ్మాసములజూచుయముని
మొగము॥ గీ॥ జలకమాడినపిమ్మట జరణములను। హృదయమున నీళ్లు వేగంబయి
గురబాసు। దర్పణమునీడదోచు నాతామ్రకాంతి। నెవ్వనికివాడు నాల్గునెల్లనే
గుదివిక॥ వ॥ మఱిఛాయాప్రకంపంబును తిభ్రింశంబుచంద్రద్వయసూర్యద్వ
యదర్శనంబుపగలు తారకావీక్షణంబు రాత్రిదారకానభివీక్షణంబు గంధ
ర్వనగరావలోకనంబు పిశాచసృత్తవీక్షణంబు శ్రవణధ్వనిహానిస్వప్నంబునం
దు బిశాచకరవాయసభూతప్రేత శునకగృధ్రగోమాయుబాధ పాంసురా
శియూపదండవల్మీకారోహంబు దైలాభ్యంగముండనంబులుమరణ సూచ
కంబులు॥ క॥ ఈదుర్నిమిత్తములలో। నేదైననునొకటిగాంచిమెదలోనగదుర్।
ఖేదమునొందకనరుడుప్ర। మోదమ్మున గాశినగరమునకేగదగుర్॥ వ॥ అని
చెప్పినమహాత్మ్యాప్రపంచంబు నిర్వికల్పంబునిరాకారంబునిరస్తసమస్తోపా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ధికంబు నిశ్శ్రేయసంబునగు పరబ్రహ్మంబే క్షేత్రంబును నాశ్రయించి యుండు నా క్షేత్రంబునందు లలాటనేత్రుండు తారకబ్రహ్మవిద్యోపదేశకర్తయై కీటపతంగక్రిమిసరీసృపాదులగు నానావిధజంతువులకుం బ్రాణాంతకాలంబునన భయంబాపంగ నే క్షేత్రంబునకు నుత్తరవాహినియగు వియత్తటినియును కంఠంబునం గంఠముక్తాకలాపంబునుంబోలె బ్రవహించు నే క్షేత్రంబున కభ్యర్ణంబున మణికర్ణికాతీర్థంబు తీర్థరాజంబు రజనీకరకిరణసందోహసందేహదానదీక్షాధురంధర విసిమల కబంధకల్లోలమాలికా స్ఫాలితమహాదేవదివ్యలింగశతసహస్రలక్షకోట్యర్బుదన్యర్బుదంబై మాహాత్మ్యోత్కర్షంబుగాం జెనట్టి యవిముక్తక్షేత్రంబు మహిమ యింక నుపినవలతు నానతిమ్మని ప్రార్థించినం గరుణావశంవదుండై శిఖివాహనుండ తనికిట్లనియె ॥ గీ॥ బ్రాహ్మణోత్తమ పద్మకల్పంబునందు । మనువు స్వాయంభువుని కాలమున ధరిత్రి। యరువదేడు లనావృష్టియైనకతన। దద్దవందురికడును పద్రవము నొందె॥ సీ॥ అంభోధితీరంబు లద్రికాననములు నాశ్రయించిరి పేదలగుచు మనుజు। లంగళ్లయందు మిట్టాడ మానిసి లేక గుడియు బాడును జిక్కుజడియ నూళ్లు। లుద్యానములు వాపికోదకంబులు లేక వృక్షవాటంబులు వెల్లబోయె । వ్యాఘ్రాదులై నక్రవ్యాదహింస్రమృగంబు లెచ్చోటజూచిన నేపుమిగిలె। సంతతము దాను సృజియించు జంతుకోటి।గ అనుపాల్పడి మోములు గాళ్లువాచి। పండగాదిన్న బూరిలవరుసనడగ। భ్రమపిదిటదప్పి నివ్వెఱపడియె ధాత॥ గీ॥ రాజులేని కతంబున రాష్ట్రములకు। నన్నిటికి బాధగా దరిద్ర్యంబు తనమున। వ్రాలెనరువది యేండ్లపగ్రహంబు। గాచె వెలిబుచ్చ లోకపూలత్రిగాకయుండ॥ వ॥ అప్పుడు చింతాక్రాంతుండై జగద్యోని ప్రజాక్షయంబున యజ్ఞాది క్రియలు త్పాదనంబొందె సమాధి క్రియానాశనంబున నధ్వరభుజులు భూప్రజలచేత హవిర్భాగద్యభావంబున బుభుక్షాక్షోభంబు వహించి రింక నేమి సేయుదు నొక్కసింహాసనంబు గట్టినినాడు సర్వసర్వంసహామండలంబును నాఖండలుండు వర్షింపకుండుటం జేసి మోడిబెండువడిపోవుచున్నయది నిఖిలక్షోణీచక్రరక్షకైకధురంధరుండైన యంతటివాడెక్కడ గలుగునోయని యన్వేషించి మనువంశంబున రిపుంజయుండను వానినౌదార్యశౌర్యధైర్యాది గుణగరిష్ఠుం గాంచి సబహుమానంబుగా నతనికిట్లనియె॥ సీ॥ మనువంశ మకుటమండన యోరిపుంజయ ధర యేలు లవణాబ్ధి గరుసుగాగ। మత్ప్రసాదమున సామర్థ్యంబు తీండ్రంబు కలకాలము నునీకుగలుగగలదు। బర్హిర్ముఖ స్నేహపరిపూర్తి నైదివోదాసాఖ్య విఖ్యాతి వాల్తువీవు। వాసుకితనయ విలాసినీరత్నమనంగ మోహిని భార్యయగును నీ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కు। సవినయాంజలి సేసిమహాప్రసాద । మనుచుం బరమేష్ఠి యాసతి నాదరించి యి
ట్టులని విన్నవించె ధాత్రీశ్వరుండు। పద్మభవునకు గంభీర భాషణముల॥ ఉ॥ నెట్టి
ననన్ను సత్కృకుణనీరధి వేష్టితమైన ధాత్రికిం - బట్టముగట్టి చేసినొకబాసపి
తామహ యాత్మనెగ్గసగా। బట్టికవినుమ్ముభోగిపసుపర్వులు క్రిందనుమీదనుం
డునా। రొట్టిరుసత్యమహాధరణి నొక్కరుడున్ననుజేయ రాజ్యముల్॥ వ॥ అనిన
నట్లయగుంగాకయని బ్రహ్మ కాశీ నగరంబునకేగి విశ్వనాయకునకత్తెఱంగె
ఱిగించితదనుమతి దివోదాసుంబట్టాభిషేకంబు సేసి సత్యలోకంబునకుంజ
నియెననంతరంబ॥ శా॥ చాటించెన్ మనువంశవర్ధనుఁడు విశ్వక్షోణి నందం
దఘు। టాటంకారము దుందుభిధ్వనియుఁ గూడన్వేగమై దేవతా - కోటుల్మీవిని
నున్నదప్పగుజుడ్డోకోపంబు పాపంబుపా - త్తాటోపంబు మెయింగుటుంబ స
హితంబయిచేరుడ్డోనాకముల్॥ క॥ పాతాళమునకు జనరో - వాతాశను లెచ
టి కేనివలసిన మెడకుల్-భూతము లేగరొయనియ- త్యాతతగతిఁ జాటిరవనిన
ధిపతిమాత్రల్। వ॥ ఇవ్విధంబున దివోదాసదాసులు కాశిశ్రీశైలకుంభకోణ
కోణార్కపుండరీకపుర పాండురంగమహాకాళకాళహస్తి కాంచివేంకటశ్రీ
రంగవల్మీక రామేశ్వరాది దివ్యస్థానంబులఘూటాపథంబులఘూటా డిండి
మధ్వానులతోడంగూడంజాటిన బ్రహ్మానత్తపరానుభావంబునంగుటుంబసహి
తంబుత్ర్యంబకపీతాంబర హేరంబ భైరవమర్గావీరభద్రప్రధానులగునిర్జరు
లుదమతమచిందంబులతో దుందుభివేణుమృదంగకాంస్యకాహళ ఢక్కా
హుడుక్కానకంబులమోతదిక్తటంబులందిటుకొనం గిరీటకోటిఘటితమణి
మయూఖరేఖాపుంజంబుగల్లయుర సాజసాడవు వేడబాంబువిడంబింప వెల్లజ
గజంపుగొడుగులపెల్లును జెక్కియంబుల పెక్కువయునాలపట్టంబులడాలు
నుసీవిరుల తేపయు దాలవృంతంబులడంబును దాంబూలకరంకంబులపొం
కంబును గర్పూరికళాచికాపీఠ గండోపధానమణిమకురశయ్యా కటాహం
బులగల్మియు మహైశ్వర్యంబుప్రకటింప నిలింపమార్గంబున సవాహను
లుసాయుధులుసపరివారులుసశక్తులు సాలంకారులునై కాశీపట్టణంబున కే
తెంచివిశ్వేశ్వరాదేశంబున నెచ్చోటికైననుంజనువారై గంగాతీరంబునంవిక్కి
సికాశీశ్వరుండును ననేకక్రియాఫలంబునీజాలునట్టిప్రకారంబువిచారించి యు
టనున్న పెద్దకాలంబునంబట్టియవిముక్తక్షేత్రంబునందుసుంబోలె నిజశేఖర
దేశంబునందానధివసించుటఫలంబుగాగోరి తన్నునుద్దేశించి ఘోరవిరతపం
బు చేసినమందరాచలంబు కృతార్థంబగునట్లుగా నగ్గిరీంద్రంబునందుండిదివో
దాసుప్రతిజ్ఞ చెల్లించువాడై తత్కాలసన్నిహితంబైన నానాదిగ్దేశదేవతా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సమూహంబుగనుంగొనియిట్లనియె॥ ఉ॥ ఓసురముఖ్యులార కమలోద్భవుఁడా
దరమొప్పఁగాదివో! దాసునకిచ్చినాఁడువసుధావలయంబుజగద్ధితార్థమై। రా
సుతుఁడాతఁడీభువనరాజ్యభరంబువహించునప్పుడే। వాసురసిద్ధసాధ్యగరు
డామలవేల్పులబన్నగేంద్రులన్॥ గీ॥ ఆజ్ఞపెట్టినగానిరాజ్యంబుసేయ। బహు
ముఖంబైనరాజ్యంబుపదిలపడదు। ఫణులుపాతాళముననుండఁబాడివారు। ని
ర్జరులునాకమునయందునిలుచువారు॥ వ॥ అనివరంబువేడినబితామహుండును
నాయనుమతినభీప్సితంబునొసంగెననియానతిచ్చి॥ సీ॥ మహనీయరుద్రాక్షమా
లికాభరణులుభస్మత్రిపుండ్రకోద్భాసితులును। వికటపాటలజటామకుటవర్ధను
లునుసముదీర్ణశార్దూలచర్మధరులు। దంతనిర్మితయోగదండమండితులునునిల
భుగ్నబ్రహ్మసూత్రాన్వితులును। నాసాశిఖాగ్రవిన్యస్తలోచనులును బంచాక్షరీ
మంత్రపఠనరతులు। నైనప్రమథులుగొల్వరానగజతోడ। నందికేశ్వరునెక్కియా
నందలీల। సకలజగదీశ్వరుండుపర్జన్యవీథి। మందరాద్రికిఁగదలెసమగ్రబుద్ధి॥ వ॥ మ
ఱియు సారస్వతేశ్వరుండు రత్నజాతీశ్వరుండు సప్తసాగరేశ్వరుండు శైలే
శ్వరుండు త్రిపురేశ్వరుండు బాణేశ్వరుండు ప్రహ్లాదేశ్వరుండు భృంగీశ్వరుం
డు మొదలైనపరమేశ్వరులు దివ్యజ్యోతిర్లింగమూర్తులు శతసహస్రలక్షకో
ట్యర్బుదన్యర్బుదసంఖ్యాకులు విశ్వేశ్వరమహాదేవు ననుగమించిరి లోలార్క
కేశవులువిశాలాక్షియుడుంఠివిఘ్నేశ్వరుండును దండపాణియుంగదలి రండ
ఱువేల్పులిరుపక్కియలనుంబిఱుందనుంగూడి రాఁగాశీశ్వరుండు॥ సీ॥ లవణపా
థోధివేలావేష్టితంబైనయల్లోనేరెడుదీవియతికరించి। యిక్షురసాబ్ధిపరీతాం
చలంబైనప్లక్షాంఘ్రిపద్వీపపరిధిగడచి। హాలారసోదన్వదభిముద్రితంబయి
నశాల్మలద్వీపభూస్థలముదాటి। ఘృతపయోరాశిసంక్లిప్తావధికమైన చం
చత్కుశద్వీపజగతిఁజేరి। యమ్మహాద్వీపమునకురత్నాఢ్యమైన। మకుటమును
బోలెనొప్పారుమందరమున। గనకకలధౌతమాణిక్యకందరమున। గోపురము
సేసెశివుఁడంబికయునుదాను॥ వ॥ ఇట్లుకృతనివాసుఁడై యిందుధరుండమ్మంద
రాచలంబునందు మణికంధరామందిరంబున విహరించుచుం బర్వతరాజనం
దనంజూచియిట్లనియె॥ సీ॥ నలినాక్షి యైరావణంబు కుంభములతో సరివచ్చు
నీగుబ్బచన్నుదోయి। తన్వంగిపారిజాతప్రవాళములతో బ్రతివచ్చునీహస్తప
ల్లవములు। కాంతకౌస్తుభమణిగ్రావకందళముతో నెనవచ్చునీలేతయిగురు
మోవి। యలినీలకుంతలయమృతపూరంబుతో దొరవచ్చునీముఖసరసఫణి
తి। యువిదయీయుపమానవస్తువులుగలిగె। నంబునిధియందునీమనోజ్ఞాంగ
ములకు। నిమ్మహామందరాద్రికన్యమ్మగాఁగ। సురలునసురలుసంప్రీతిఁదరువఁబ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ట్టి॥ చ॥ చటిబడిలీవ్రఘోషణవశంబుననొక్కటదీగచుట్టునె। త్తులయియు
న్న ప్రాపతరిత్రాటిమలంకలనిర్ఝరాంబువుల్ । గిఱిగొనిమీఁదనుండిదిగగన్న
రకంఠిపమోధిద్రచ్చున। త్తఁకెఫణిరాజుచుట్టిన విధంబుననున్నది చూడుమిగ్గి
రిఁ॥ అనిమెనంత॥ సీ॥ సోమార్కమయమహాసోపానములుడిగ్గి పుష్కరా
భోగంబుపుక్కిలించి - గ్రహతారనక్షత్రగణము నాస్ఫాలించి విధుకిరీటుని
మౌళి వెల్లిగొల్పి - వడకుగుబ్బలిరాచవాఁడిమూర్ధంబెక్కి కనఖలక్షేత్రంబుగా
గలించి - కాశికానగరోప కంఠదేశముడాసి యేన్నూఱు ముఖములనేగె
జలధి। కిమ్మహానది యియ్యేటికిరుగెలకుల - విడిసియున్న నల్దిక్కుల వేలుపులు
ను - నంబుధర మార్గమున నేగిరభవుగూడ - మందరమునకుసంభృతానందలీల॥
గీ॥ అపుడుజంబూతరుద్వీపవిపులయందు - వాసికెక్కినయద్దివోదాసునా
జ్ఞ - గొందిసందిని నొకకుంటికుదుపిషేద - యనదభూతంబునుండ నీ వైరిభటు
లు॥ క॥ కోయిలఁదిరుమల బెరుమా - గోయిలఁదిరుపతులఁగుంభకోణాదికపు।
ణ్యాయతనంబులమాయం - బయిమెక్కడఁ బోయెనొకో మురాంతకు ప్రతి
మల్॥ గీ॥ మోసపోకము నానంపముద్దరాలు - దాఁసరిసప్పు లేక పాతాళము
నకు - దానుగొడుకులు నొకకొంతదడసెనేని - గుదిలపరువ రెన్నుపుబంట్లుగు
డెలవారు॥ వ॥ అప్పుడు చతురంతమహీమండలంబు సర్వదేవతాశూన్యంబగు
టంజేసి విఘ్నేశ్వ రావసథంబుల స్తవరాజస్తోత్రపాఠంబును కాశికాకో
షంబుల హృల్లేఖాదిమంత్రజపంబును శివస్థానంబులఁ బంచాక్షరీ పంచబ్రహ్మ
పాశుపతాద్యఘోరశారభాదివిద్యానుసంధానంబును విష్వక్సేనావాసం
బులం బురుషసూక్తద్వాదశాక్షరాష్టాక్షరప్రధాన నామస్మరణంబును
లేకతక్కుందక్కిన వేలుపులగుళ్ళయందును సంధ్యాకాల బలిపటహశంఖకా
హళకోలాహలంబుడిగె నేనునుం గర్ణాటదేశహాటకమణికిరీటంబును గిష్కిం
ధాచలహేమకూటమతంగగిరిప్రాంతంబును తుంగభద్రాతటి సైకటికంబు
ను భాస్కరక్షేత్రప్రాశికంబును బంపావిరూపాక్షదేవదివ్యవికటపాటలజటా
జూటకోటీపినద్ధముగ్ధేందు లేఖామయూఖ కందళగళదమృతబిందుధారాని
ష్యంద సేక సంవర్ధిత సుకుమారసరళసహకారజంబుజంబీరనారికేళ కేసర
కురువకాశోక శాకోటకుటజపారిభద్రద్రాక్షా రుద్రాక్షసర్జఖర్జూర భూర్జ
బిల్వచిరిబిల్వాదితరులతాకుంజ ఖంజన్మిహిరకిరణపుంజంబునగు పామిమల
నిడిచి మందరాచలంబునకరిగిరివ్విధంబున దేవసంఘంబులు దివికింగాద్రిలేయ
కులంబు బలీపద్మంబునకుంబోవ నిర్ద్వంద్వంబు నిరవగ్రహంబు నిస్సపత్నంబు
నుఁ గాఁ గాశీనగరంబు తనకు మొదలిపట్టణంబుగా నించికొని దివోదాసుం డేకవా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సర్వప్రాయంబుగా వత్సరాయుతాష్టకంబు రాజ్యంబు సేసిన నక్కాలంబు
నందు॥ ఉ॥ దేవతలెల్లఁ దక్కఁగల దివ్యులకుం దివికేఁగునట్టిచోఁ-బోవఁగ లేక
కుంటికుముపుంజిరు వేల్పులు దైత్యదానవుల్-. సేవకులై మహీవిభుని చేనధికార
నియోగవృత్తికై। జీవితమందినిల్చిరి త్యజింపఁగఁ జాలక జన్మదేశముల్॥ గీ॥ త
త్పరతమీఱఁగొలిచి రాధరణినాథు। దైత్యదానవులవధూతదానవారి। పతిత
పాత మాబాలగోపాలమైన। నుట్టిపగవారి పగవారి చుట్టలగుట॥ గీ॥ విశ్వదేవగణం
బుతోఁ వేఱు వేఱ వచ్చి పితృదేవతలు మహీశ్వరుని గొల్చి। చులకగాల్పట్టియీ
డ్చనఁ జూగువట్టి। వేలుదురుగాక తనవారు విడుతురెట్లు॥ సీ॥ సిద్ధులారాజుఁగొ
ల్చి ప్రసిద్ధిఁగాంచిరి గ్రహములకతఁడనుగ్రహముఁ జూపె। విద్యాధరుఁడయ్యె వి
ద్యాధరులకతఁడతఁడు రుద్రులకు సౌహార్ద్రి మొసఁగె। రక్షించెనాతఁడు రక్ష
స్సమూహంబునతఁడు తార్క్ష్యులకు సఖ్యత్వమిచ్చె। మన్నించెనాతఁడు గిన్నర
వ్రాతంబు తుష్టితులనతఁడు సంతోషపఱిచె। నతనిభూతపిశాచకూశ్మాండగ
ణము। ఢాకినీప్రేతరంభలు హాకినులును। గర్కరీపాదుకావీటికాకరంక। పేటి
కలుదాచ్చి కొల్చిరి భృత్యులగుచు॥ వ॥ అవ్విధంబున రిపుంజయుండు ప్రజాపాల
నంబు పరమధర్మంబుగా శక్తిత్రయ చతురుపాయ షాడ్గుణ్యంబులు గాలం
బెఱింగినడపుచుఁ బెద్దకాలంబు రాజ్యంబు సేసెఁ జాతుర్వర్ణ్యంబులుఁ చతు
రాశ్రమంబులు తమతమధర్మంబులు తప్పక వర్తించె నపుడు వేల్పులు ధరాని
యోగవేదనాదూయమానమానసులై మరుత్వంతుం బురస్కరించికొని మం
తనంబుండి దివోదాసునకు రాజ్యపదభ్రంశం బెవ్విధంబునం గావింతమొకో
యని విచారంబునకుం దొడంగి రప్పుడు గార్యంబు నిర్గమించి బృహస్పతియిం
ద్రాదిదేవతలకిట్లనియె॥ క॥ ప్రాణాపాన వ్యానో। దానసమానములు దృప్తిదల
కొనఁజేయం। గానోపుదునదియన్నము। ప్రాణంబనన్నమనఁగఁ బర్యాయం
బుల్॥ సీ॥ అగ్ని మనలోననొక్కఁడుఁ డౌనొకాఁడొ। చేయఁడే మారుతము మ
నచెప్పినట్లు। వరుణుఁడెవ్వరిపాఁడు మువ్వురును లేక। యాయితంబగు నెబ్భం
గినోయిరంబు॥ వ॥ వరుణానిలాగ్నులు దమతమశక్తులుపసంహరించిరేనిఁ బి
ఠరపాకంబు సాగదు పిఠరపాకంబు సాగక యోదనంబు పరిపక్వంబుగా నేర
దు పరిపక్వాన్నంబు లేక వైశ్వదేవబలిహరణాది క్రియాకలాపంబులు గుంఠి
తంబులగు హవ్యకవ్యక్రియాశూన్యులయిన బ్రాహ్మణులు రాజునందు విరక్తుల
గుదురు బ్రాహ్మణులు విరక్తులైనప్పుడ తక్కిన వర్ణంబుల ప్రజలు వైరాగ్యం
బువహింతురు ప్రజానురంజనంబునం గదా రాజు రాజౌట। ప్రజావిరక్తిఁగో
శదుర్గబలాది సప్తాంగంబులు పరిక్షీణంబులగు సప్తాంగ పరిక్షయంబునఁ ద్రి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నర్గంబునశించుఁ ద్రివర్గనాశంబున నుభయలోక మార్గంబును ఖిలీభవిం
చుంగావున॥ గీ॥ మొదలి వైశ్వానరునినిజమూర్తిశక్తి సంహరింపంగఁదగుఁ
గాశిజనపదమున। నగ్ని లేకున్న నోగిరం బనువుపడక। రాజు ప్రజలును నెబ్భంగిఁ
బ్రదుకఁగలరొ॥ ఉ॥ చండకరాన్వయాంబుధి చంద్రుఁడు భూమమండలం
డుటా। గుండియువాఁడు వేలుపులకోటులసంఖ్యలు భూతధాత్రిపైనుండఁగనీ
క కాశిపురి నొక్కఁడు రాజ్యము సేయు చెట్టులే। దండికి మెచ్చినారము ప్ర
తాపవిహీనుఁడు భూమిపాలుఁడే॥ గీ॥ అనిన నాచార్యువచనంబు లాదరించి।
యింద్రుఁడనుపఁగ ధాత్రికి నేగెనగ్ని। మొదలఁగాశీపురమునకు ముట్టడముగ।
సకలగృహములఁ దననూర్తి సంగ్రహించె॥ మ॥ కరమాశ్చర్యముగాఁ బ్రతిక్ష
యమునం గాష్ఠంబులందగ్ని దే। వరనిపృచ్ఛామై యడంగుడయు సర్వస్త్రీలు
పాకక్రియా। పరతల్లక్కారి యాయజూకభవనపాగ్వంశమధ్యంబులన్। వరి
బియ్యంబెడ యొల్కకీడును స్వధాస్వాహావషట్కారముల్॥ ఉ॥ యంత్రితభ
క్తిధ్యానమునన గ్నిసమింధనిసామిధేనిరు। జ్మంత్రములుచ్చరించుచుసమగ్రత
రారణిమంథనక్రియా। తంత్రము నాచరించి వసుధామరముఖ్యులు వీతిహో
త్రునా। మంత్రణ సేయలేరయిరి సచ్చరకించియుఁగాశికాపురిన్॥ ఆసమయం
బున॥ ఉ॥ భూపతిసమ్ముఖంబునకుఁ బోయికరద్వయముల్మొగిడ్చి విజ్ఞాపన సే
సె నాంధసికసంఘము మెల్లనకొంకికొంకియు। స్థాపకరోక్తిఁ జెప్పెడు నెడం
గడునజ్ఞులనీతిమోవనం। బ్రాపలు మేదినీశ్వరులమానసముల్దరిశంపు పూవు
లన్॥ గీ॥ అవధరింపుము నీప్రతాపాతిశయము। గరిమమునకోహటించి యోకా
నివహ్ని। కాశికాపట్టణమున నివేశమునకుఁ। బదిలమైయుండ నోపక పాఱిపో
యె॥ ఉ॥ అంబుజబాంధవాన్వయ నృపాగ్రణి బోనము నేఁడు సూర్యపా- కం
బున నాయితంబయిన ఖజ్జము భోజనశాలలోనఁ బ- ళ్యంబిడినారు పంకజద
ళాక్షులు రెండనజాముఘంటవ్రే- యం బడె నారగింపసమయంబని చెచ్చెర
విన్నవించిరన్॥ గీ॥ వేల్పులోనరించినట్టిదుర్వృత్తియగుట- నెట్టెఁగియింతియ
కాకయొండేమియనుచు- నారగించె దివోదాసుఁడర్కకిరణ- తాపపక్వంబు
లగుపదార్థంబు లెలమి॥ వ॥ భోజనానంతరంబ యాస్థానమధ్యంబునం గొలు
వుండి దివోదాసుండు వాసవాదులు సేసినయపకారంబునకుఁ బ్రతికారంబు
చింతించుచున్నయవసరంబునఁ బౌరజానపదులగుజను లగ్నితిరోధానంబున
నుభయంబంది యమ్మహోత్పాతంబు విన్నవింపనేతెంచిన॥ ఉ॥ అందఱనా
దరించి మిహిరాన్వయముఖ్యుఁడు వారియాత్మలా। నందముఁబొంద నిట్లనిమె
నాకనివాసులు సేసినట్టికీ- డొందునె నన్ను మీరు వెఱకుండుఁడు భూప్రజలా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రనేఁడయా-నందనవనంబునందు దహనంబు ఘటించెన యోగసంపద॥ మ॥ అ
నుమానింపక యాసుధాంధసులు మాయాకల్పనావంచనం-బునకై శ్వాసదు
ర్నిర్హరించిరి యుపుంభోయింతమాత్రంబులో। ననరా యోగమహానుభావము
నకుం భంగంబువాటిల్లునే। సనెకల్పించినఁ బెంప్లిమానునొకో దుశ్చరిత్రము
ల్గఁటిరే॥ సీ॥ దహనస్వరూపంబు దాల్చియేఁగై కొందుహవ్యకవ్యాహుతులధ్వ
రములఁ। బర్జన్యమూర్తిచేపట్టియేవర్షింతుసలిలధారలుసస్యములు ఫలింప। శ
శిదివాకరుల వేషము దాల్చికొనియే నఖండింతుగాఢాంధకారపటలిఁ। జవను
నాకారంబుభరియించి యేను బ్రాణ్యంతర్బహిర్వ్యాప్తినాదరింతు। వేల్పు
లందఱు నేననై వివిధకృతుల। విశ్వలోకంబు రక్షింతు వేయునేల। యింక నా
దానికటనేనయేలువాఁడ। నాగలోకంబు నాకంబు యోగశక్తి॥ వ॥ అని యోగ
విద్యాబలంబున సర్వదేవతామయుండై దివోదాసుండు రాజ్యంబు సేయుచుం
డె నంతనట్టఁబరమేశ్వరుండు మందరాచలంబునందధివసించి కాశీవియోగవే
దనాదూయమానమానసుండై తత్సమాగమోపాయంబుఁ జింతించుచుండెన
ప్పుడు॥ గీ॥ అభవుఁడింకకాథపడఁయ్యునమర। వాహినీధరుఁడయ్యు దుర్వా
రమైన। కాశికావిప్రయోగాభిఘాతజనిత। తాపభారంబు సైరింపనోపఁడ
య్యె॥ వ॥ అంతనొక్కనాఁడద్దేవుండు గజాననసింహముఖగృధ్రాస్యకాకతుం
డికయుష్ట్రగ్రీవహయగ్రీవవారాహిశరభానన యులూకిక శివారావమయూరి
వికటానన యష్టవక్త్రకోటరాక్షి కుబ్జవికటలోచనశుష్కోదర లలజ్జిహ్వాదం
ష్ట్రోగ్రవానరాననముక్తాక్షి కేకరాక్షి మహాతుండసురాప్రియకపాలర క్తరక్తా
క్షి శుకి-శ్యేని-కపోతిక-పాశహస్త-దండహస్త-ప్రచండ-చండవిక్రమ-శిశు
ఘ్ని-కపాలహర్త్రి-చకోరి-రుధిరపాయిని-గర్భభక్షిణి-యశనహస్త-యాం
త్రమాలిని-స్థూలకేశి-బృహత్కుక్షి-సర్పాస్య-దందశూక-కర-క్రౌంచి-మృ
గశీర్ష-వృషానన-యంత్రశ్యామ-ధూమనిశ్వాస-వ్యోమైకచరిత-యూర్ధ్వ
దృక్ - తాపని - శోషిణి - వృకోదరి - స్థూలనాసిక - విద్యుత్ప్ర
భ - మార్జాలి - పూతన - యట్టాట్టహాస - కామాక్షి - యనునీచతు
ష్షష్టియోగినులరావించి మీరు నానాప్రకారమాయావేష చేష్టావిడంబంబు
లం గాశీనగరంబునం బుణ్యస్త్రీలపాతివ్రత్యంబులు పురుషుల యాచారంబులు
చెఱుచునది వర్ణాశ్రమంబులు నిజధర్మంబున వర్తింపకున్న దివోదాసుండు రా
జ్యపదభ్రంశంబునుం బొందెడు నప్పుడుగాని మాకుఁ గాశీసమాగమంబు సిద్ధిం
పదనిన వారును మహాప్రసాదంబని॥ సీ॥ పుష్పలావికయోగ్యభూమికత్తి
యుయోగ్యగంధవాహినియోతర్కకర్తులం జె। హస్తాంఘ్రిరేఖాసమాలో

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కనక్రియాసాముద్రికజ్ఞానచతురయొత్తు। సలిలాగ్నివాయ్వాయస్తంభవిద్యా
కళాప్రావీణ్యయొత్తుసైరంధ్రియొత్తు। మానకమ్మయొకర్తు మంత్రవాదిని
యొార్తురంగవల్లివిచిత్రరచననిపుణ। చదువఁబాడంగనర్తింపసరసమాడఁ। గ
థలుసెప్పంగనగ్గింపఁగన్నులార్పు। వీణవాయింపఁబొగడంగవిరులుగట్ట। నేర్చు
నట్టిదియొకరితనియతయొార్తు॥ వ॥ ఇవ్విధంబుల నానారూపవిధంబులుగ్లా
నొనివారణాసికింజని రనంతరంబ॥ గీ॥ మనసిజారాతిసిద్ధయోగినులఁబంపి। యూ
రడిలియుండఁజాలకయున్నకరుని। ననిచెఁగాశీనగరికివృత్తాంతమరయఁ। గౌతుక
ముగాలయాపనాక్షమముగాదు॥ సీ॥ పురవైరిరవిగాశిపురికన్పునప్పుడేకాంతం
బుసేసియిట్లనుచుఁబలికె। వాసరాధిపదివోదాసుధర్మాత్ముని నేయుపాయంబున
నేనిధర్మ। విముఖుఁగావింపుమువిశిష్యంగనాడకుధర్మమూర్గైకతత్పరునినత
ని। మనమాదరింపకుండినధర్మమెబ్బంగినభివృద్ధిఁబొందుఁగావునసయంబు। ద
ప్పకుండదునెడనొకతప్పవెలిపు। మత్సరాహంకృతులనుగామమునుగ్రోధ।
మోహములఁబ్రత్యవాయంబునూఁదలించు। దప్పలేకయశిక్షింపఁదగవు
గాదు॥ గీ॥ కదలకుండుమనమది నెంతకాలమేని। ధర్మమతిసుస్థిరంబగుకర్మసా
క్షి। యంతకాలమునరునకునావహిల్ల। దేయుపాయంబునీసూక్ష్మమెఱిఁగి
కొనుము॥ వ॥ అనిచెప్పినంబ్రసాదంబనిశివాజ్ఞశిరంబునవహించి రవిగాశీపురం
బునకరిగి యాచకుం డొక్కొక్కమాటు దూతయొక్కమాటు వదాన్యుం
డొక్కమాటు దీనుం డొక్కొక్కమాటుగార్తాంతికుండొక్కొక్కమాటు
దృష్టప్రత్యయవాది యొక్కొక్కమాటుజటిలుం డొక్కమాటుదిగంబరుం
డొక్కొక్కమాటుజాంగలికుం డొక్కొక్కమాటుపామండుం డొక్కొ
క్కమాటుబ్రహ్మచారి యొక్కొక్కమాటుగృహి యొక్కొక్కమాటు వా
నప్రస్థుండొక్కొక్కమాటుయతియై నానాప్రకారవేషభాషాచేష్టాయంత్ర
మంత్రతంత్రమాయాప్రయోగబలంబున ॥ గీ ॥ ఇన్నివిధములజనియించియి
నుఁడుగాశి। వ్రణముగానంగలేఁడయ్యె రాజునందు। నవికరంబుమహీపాలునం
దయేల। కనఁగఁలేఁడయ్యెనొకవృద్ధజనునియందు॥ వ॥ ఇట్లువిఫలప్రయత్నుం
డయి యినుండునిజాంతర్గతంబున॥ సీ॥ కార్యంబునిప్పత్తిగతికిశాకుండంగమం
దరంబునకెట్లుమరలిపోదు। అదెవచ్చెనిదెవచ్చెననినాకెదురుచూచునీశునీ
క్షింతునేనేమొగమున। బతియాజ్ఞనిర్వహింపకకానిదేవతాప్రమథులందేనె
టుప్రభుతఁగాంతు। నొచ్చెంబుధరియించియొదిగియుండకయెట్లు నిటలలోచ
నుమ్రోలనిలుచువాఁడ। గనలియున్నాఁడునేఁడెల్లికాశివిరహ। వేదనాతిభ
రముచేతవేగిభర్గఁ। డడ్డపడువారెవ్వరుకులతేఁడలిగినపుడు। గాననిచటనకాలం.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బుగడపువాఁడ॥ వ॥ హరిశ్చంద్రశిబిదధీచిప్రముఖులగు పెద్దలుం గాశీసంసేవ
నంబున సంసారదుఃఖంబులుద్యజించిరని ప్రభావజ్ఞుండగు భాస్కరుండులోలా
ర్కుండను త్తరార్కుండనసాంబాదిత్యుండనగరుడాదిత్యుండనమయూఖా
దిత్యుండనఖఖోల్కాదిత్యుండననరుణాదిత్యుండనవృద్ధాదిత్యుండనవిమలాది
త్యుండనగంగాదిత్యుండనయమాదిత్యుండనం బండ్రెండుమూర్తులువహించి
కాశీపురంబునందధివసించెఁ గాశీవాసనిమిత్తంబుగా మనంబులోలంబగుటలో
లార్కుండయ్యెఁ గ్రమంబుననీయాదిత్యులప్రభావంబభివర్ణించెద నాకర్ణింపు
ము॥ సీ॥ కాశీపురికినుత్తరాశాప్రదేశంబునందునుండుటనుత్తరార్కుఁడయ్యె।
నితిహాస మొకటినయ్యనునిమహాత్మ్యంబుసంప్రకాశ మొనర్పఁ జాలెదునది। వి
నుపింతువినుకాశివిప్రుఁడొక్కఁడుసదాచారసంపన్నుఁడు శాంతిశాలి। యతిథి
ప్రియుఁడుప్రియవ్రతుఁడను పేరివాఁడతనిభార్యశుభవ్రతాభిధాన । దంపతులు
వారికుదయించెఁదనయ యొకర్తు। మూలనక్షత్రమునయందు మొదటికాల।
కేంద్రమున నాంగిరసుఁడుండఁ జంద్రవదన। బాలవర్ధిల్లెరూపసంపదను దాను॥
సీ॥ దాని పేరుసులక్షణమానివర్య । సర్వలక్షణసౌభాగ్యజన్మభూమి । బాల
యంతంతవర్ధిల్లెఁ బ్రతిదినంబుఁ। జింతతండ్రికివర్ధిల్లెనంతకంత ॥ గీ॥ తగినవరుఁడె
వ్వఁడొక్కొయీతలిరుబోఁడి। కనుగుణుం డెవ్వఁడొకో విశుద్ధాభిజాత్య। పర
మసౌభాగ్యభాగ్యసంపదలకనుచు। నిత్యమునుఁదండ్రియాత్మఁ జింతించుచుం
డె॥ గీ॥ మూలనక్షత్రమునయందు మొదలికాల । కన్యగండానఁ బుట్టినకారణ
మునఁ। గర్మతుఁడువిప్రుఁడానందకాననమునఁ। జచ్చెఁ జింతాజ్వరముపై నజ్వర
ముదాఁకి॥ వ॥ శుభవ్రతయునుం బతిననుగమించెసులక్షణదుఃఖావేశయయ్యు
నుధీరోదాత్తగావునఁ దాత్పర్యంబునం దలిదండ్రులకౌర్ధ్వదైహికవిధులుని
ర్వర్తించినిజాంతర్గతంబున ॥ సీ ॥ ప్రాణంబుప్రాణంబులైనతల్లినిదండ్రి
హృదయంబులోననే నెట్టుమఱతుఁ ! బితృమాతృహీననైయతి సైచ్యవృ
త్తినే నెబ్భంగినీఁదుదునీభవాబ్ధి । నేలకల్పించెనాకీరూపలావణ్య సౌభాగ్య
సంపదజలజభవుఁడు । కులశీలరూపాదిగుణములువీక్షించియెవ్వారికీ నేర్తునే
నన్ను । ననుచునిర్వేదముఁ నఁబొందెనలరుబోఁడి । పురుషు నెవ్వనిఁ జిత్తం
బుచొరఁగనీక । బ్రహ్మచర్యవ్రతస్థితిఁ బదిలపఱిచి ।. యుత్తరార్కునికడఁ జే
సెనుగ్రతపము ॥ ఉ॥ నిత్యమునిష్ఠతోఁడధరణీసురకన్యక కాశినుత్తరా ; ది
త్యునిపార్శ్వదేశమునఁ దీవ్రతపంబొనరింపవచ్చి సాం । గత్యముచేసెఁగూ
ర్మిచెలికత్తియకై వడినొక్కమేఁకసం । ప్రీత్యనులబ్ధినంగనయుఁ బ్రేమమొ
నప్పుచునుండెదానిపైఁ॥ గీ॥ రాత్రిదూర్వాప్రవాళచర్వణమొనర్చి। యు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

త్తరాదిత్యకుండికనుదకమాడి । పగలునాళ్లాలు సేవించుఁబద్మనయన । వత్స
లత్వమీరాజనెలఁద్రోవఁకవయసు మేఁక॥ వ॥అంతంబెద్దగాలంబున నీలలోహితుం
డుప్రత్యక్షంబై వరంబు వేఁడుమనిన సులక్షణయవ్విరూపాక్షునకుఁబ్రణమిల్లి
యిట్లనియె॥ గీ॥మీన కేతనదమనయీ మేఁకపిల్ల। ప్రాణసఖివోలెనాయొద్దఁబా
యకుండు।శర్వయీనోరువాలిసజంతువునకు। మొదలిపదమిమ్మునంమిమ్మునపి
దపనాకు। వ॥అనినవినిశంకరుండుగరుణాకింకరంబైనకటాక్షాంకురంబునంగు
రంగాక్షింగనుంగొనిగౌరీహృదయానురాగంబున బర్కరియన్యజన్మంబునం
గాశిరాజపట్టపు దేవికింగూతురై పుట్టుగావరంబొసంగినబర్కరి పేరనయ్యుత్త
రాదిత్యకుండంబు బర్కరీకుండంబనంబరఁగె గుణానురాగిణియైనగౌరిసులక్ష
ణఁదనకుంజెలికత్తియఁగాఁగైకొని విజయజయాంకిత శుభనందసునంద కౌ
ముదియూర్మిళచంపకమాలమలయద కర్పూరతిలక విశోకకమలగంధిని చం
దననిశ్వాసమృగమదోత్తమకోకిలాలాపమధురభాషిణి గద్యపద్యనిధియను
త్కజ్ఞమొదలయిన చెలికత్తియలనుంబోలె బాలబ్రహ్మచారిణియయిన య
య్యాలివేణినాదరించెనిది యుత్తరార్క మాహాత్మ్యంబనుటయు నైమిశా
రణ్యవాసులు మహాత్మా యింకనుంగాశికానగరపంచక్రోశ పుణ్యక్షేత్రంబు
నంగల దేవతాస్థానంబులుపుణ్యతీర్థంబులువివరించిమమ్ముంగృతార్థలం జేయు
మనుటయు. పంచమాశ్వాసము – సమాప్తము.

కాశీఖండము – షష్ఠాశ్వాసము.

ఆశ్రితకటాక్షవీక్షణ। విశ్రాణనవిభవవిజితవిహనాథరవ । ర్ణాశ్రమర
క్షాతత్పర। యాశ్రితమందారరెడ్డియల్లయవీరా॥ వ॥ అక్కథకుండుశౌనకా
దిమహామునులకిట్లనియె॥ సీ॥ యదువంశమునయందునవనిభారాపనోదార్థం
బుదుష్టదైత్యానలేప । హరణార్థముగఁబుట్టినంభోజనాభుండు సేవకికినివసు
దేవునకును। ద్వారవతీపురాధ్యక్షుండునై త్యారి యవరోధకాంతాసహస్ర
ములకునిగాం చెనందనులలక్షయునెనుబదివేలమాన్యులైనప్రధానమహిషు
లందు। జాంబవతియను దేవికిసాంబుగనియె । నక్కుమారుండు లేఁతప్రాయం
బునందు పీఠినొకనాఁడుసఖులతోవిహృతిసలుప । నెచటనుండియొ నారదుం
డేగుదెంచె॥ క॥ఆటతమకమునసమ్మఘు। కైటభరిపునందనుండుగౌరవబుద్ధిన్।
భాటింపనేరఁడయ్యెను।హాటకగర్భునితనూజునభ్యాగతునిన్॥ ఉ॥తోడికుమా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రులుక్సఖులు గూరమునందకరారవిందముల్। మోడిచి ఫాలభాగమున మోపి
నమస్కృతులాచరింపఁగా। నాడుచునుండఁగ నిమునికంజలి సేయఁగ సేఁ
డమ్మెన। ప్వేమకకాఁడుపుట్టెడోక వేళవివేకముదొడ్డవారికిన్॥ చ॥ త్రిదశమునీ
శ్వరుండనుమదింగలుషంబొకమూలనుండఁగా। యదుకులసార్వభౌముఁగని
యర్చనఁగైకొనియిష్టగోష్ఠితో। ముదితులనమ్మియేమహటమోసనుమీయని
బుద్ధి చెప్పనిచ్చుడురున నన్నుసేయఁదగజాంబవతీసుతునన్నె ధూర్తుగాన్॥
గీ॥ ఎన్నియాత్మోదయమునవిన్న కేగెడివికి। నారదుఁడు శౌరిచేతసత్కారమొంది
నెరసుపొడగాలేఁడయ్యె నెమకినెమకి । సాంబుపైఁబాంచజన్యరథాంగపా
ణి॥ వ॥ అంతఁగొన్నిదినంబులకు॥ గీ॥ సాంబునడఁచినదాఁకవ్రతంబుపట్టి। జలజ
సంభవతనయుండుచలపకారి। ద్వారవతికేగుదెంచెనంతఃపురములఁ। బుండరీ
కవిలోచనుండుండు పుటెఱిఁగి॥ గీ॥ వెదకిసాంబునిఁబొడగాంచివిబుధవరాని । హ
రికిఁదనరాక నెఱిఁగింపుమనుచుబలికెఁ। బోపుటనుచిత మొప్పదుపోవకునికి।
యేమిసేయుదునని యాతఁడిచ్చఁదలఁకి॥ వ॥ ఎట్టకేలకుశుద్ధాంతగతుండై స
తండ్రిసమీపంబునకరిగి యవ్వేళగమనాపరాధంబుగారణంబుగా శౌరిచేతఁ
గుష్ఠవ్యాధిబాధితుండుగా శపింపంబడి సాంబుండు॥ గీ॥ తండ్రికినినారదునికి
వందనముసేసి। జాంబవతిపట్టిశాపావసానమెఱిఁగెఁ। గాశికకునేగియత్యంత
గాఢభక్తి। భానుసేవింపనివ్యాధిమానుననియు॥ వ॥ ఇట్లునారదానుమతిం
గృష్ణుచేతశాపమోక్షప్రకారంబెఱింగి సాంబుండుకాశికరిగితదుపదిష్టమార్గం
బునభానుసేవించికుష్ఠవ్యాధిబాధావిముక్తుండయ్యె నిదిసాంబాదిత్యమాహా
త్మ్యంబు॥ సీ॥ పరమసంయమికశ్యపప్రజాపతికినివినతకాత్మజుఁడైనవిహగభ
ర్త। విషధికుక్షినిషాదవితతిభక్షించుచోద్విజుఁగాంచియుమిసినవిమలబుద్ధి।
యిభకచ్ఛపములరోహిణీశాఖతోఁదాల్చిదివిమీఁదఁ బాఱినపవనవేగి। య
రికోటిగెల్చిచిచ్చుచ్చిచక్రముదూరి యమృతంబుదెచ్చినయసమబలుఁడు।
జిష్ణుపవికొక్కయీఁకయిచ్చినప్రదాత। యచ్యుతునివాహనము తార్క్ష్యుఁడగ్ర
జులును। దానుఁదల్లియుఁ గాశికాస్థలమునందుఁ। గొలిచిరర్కులనలువుర
గుంభజన్మ॥ వ॥ అనిచెప్పినవినియగస్త్యుండుహస్తంబులుమోడ్చిపార్వతీహృ
దయానందవర్ధనకుమార యొక్కసందేహంబునడిగెదం దెలియనానతిమ్ము ద
క్షప్రజాపతిపుత్రికశ్యపప్రజాపతిపరిగ్రహఁబీగరుత్మంతుని జనని వినత యేమికా
రణమున దాస్యంబువహించెననియడుగుటయుబాహులేయుండు గుంభసంభ
వునకిట్లనియె॥ గీ॥ సవతికద్రువ శేషతక్షకులు మొదలు । గాఁగవేవురుభుజగ
పుంగవులఁగాంచె। సండములఁబూఁటిఁగలఘాతగండశైల । సన్నిభంబులఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గన్ఁబుణ్యసాధ్వివినత॥ ఉ॥ ఆదిగనైనయండమునయందుదయించెను సూ-
బప్రల్లుసూ। ర్యోదయవేళముజ్జగమును బ్బరఁబోవఁగనయ్యలాకమ। ష్టాద
శసంఖ్యదీప్రలకుసర్వవిహంగమకోటికిఁ మహా। హాదముగావహించెనులలా
టమునందక్షిరాజపట్టముఁ॥ గీ॥ ఖగములకునాదిజంబైనకారణమున। సమ్మ
తించివిహంగమజాతిమొదల। కౌశికమురాజ్యయోగ్యంబుగాదటంచు। న
గిరెఁబిమ్మటదుర్లక్షణములుసూచి॥ సీ॥ భంగించినట్లుండుఁబడఁతమాటికి
మాటి కూర్ధ్వకంపంబుసేయుటకతాన। జంకించినట్లుండుశ్రవణనిష్ఠురముగా
ఘెలఁగి ఘూత్కారంబుసేసెనేని। బెదరించినట్లుండుఁబృథువర్తులములైన
దృగ్గోళకంబులుదిరుఁగఁబడిన। గర్వించినట్లుండుఘుస్రంబునాల్గాలు నెదిరింద
న్నునుఁగాంచు నెఱుకలేమిఁ। బుట్టుపుణ్యంబుమాలినచెట్టుపులుఁగు। గూబ
యొక్కఁడఁగఁ హంసకోకకీర। నీలకంఠాదిబహుపక్షినివహరాజ్య। భారమె
క్కడనిదిమసంబంధమనుచు॥ వ॥ పలముపెద్దలుపరాభవించిన॥ ఉ॥ గద్ది
యెక్కిన కౌశికుఁడుగాదిలి సూనుఁడుగొండవట్టినన్। ముద్దియదక్షుకూఁతురు
వినూఢతలెంకవపుత్రుసైనను। దద్దయువేడ్కఁజూతుననితాలిమిలేకనఖాం
కురంబున। న్భిన్నముచేసె సైసగమునిండనిగర్భముతోడియండముఁ॥ వ॥
అపరార్థకాంక్షహీనుండును బూర్వార్థతనుండును నైనపుత్రుండనూరుండన
సుక్ష్వలించియపకారంబు సేసినతల్లింగినిసి సవతికిదాసివి గమ్మనిశపియించిన॥
సీ॥ ఏలరానాయన్నయేకాపరాధంబు సైరింపనైతివిశాపమునకు। మోక్షమె
న్నఁడుగల్గునక్షీణకారుణ్య గరిమఁజెప్పరయాత్మగలఁగెనాకు। ననవుడుఁ
బిచ్చికుంటమ్మతో నిట్లను నేనూఱువర్షంబులేగనంత। మూఁడవయాయం
డమునసుక్ష్వలించిన తనయుండుతల్లి నీదాస్యముడుపు। నేమరకదీనిరక్షింపు
మీవునియతి। ననుచుబుద్ధులుచెప్పియయ్యరుణుఁడరిగె। జననియనుమతిఁ
గాశికాస్థానమునకుఁ। దారకబ్రహ్మవిద్యానిదానమునకు॥ వ॥ ఆశాపంబు
కారణంబుగానొక్కనాఁడు కద్రూవినతలుసముద్రతీరంబున వినోదార్థంబువి
హరించువారు వేలావనధిప్రాంతంబున మరుత్వంతుని తురంగంబుచై్చ
శ్శ్రవంబు మేయుచున్నఁగసుంగొని వినతయో హోహాయిహయోత్తమంబిం
త యొప్పునె మహాపురుషకీర్తిపూరంబునుంబోలెఁ గాఁలిని జంద్రచం
ద్రికాధవళంబుయున్నగదిమనిఁ గద్రువయొకన్నులంగనుఁగొంటివితు
రంగంబునందునిండుబింబమాసందుఁ గందునుంబోలె వాలధియందుమాలం
బులోకకొన్నినీలంబులయియున్నవియనిపలికె సోనసియునుం గాదనియు
నుం గొంతవడివివాదంబుసేసి దాస్యంబుపణంబుగాఁ నిన్నిఁదంబుచేసి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చిన్నప్రాప్తునకుం బ్రొద్దుచాలమి నిజవాసంబులకేగిరి మఱునాఁడు ప్రా
తఃకాలంబునఁ గద్రువకొడుకులం బనిచిన నం గొందరక్కార్యంబు సమ్మ
తింపక కినుకం బడిరి గొందఱు వాలమాత్ర సూక్ష్మాకారంబులు వహించి
వాలంబునందు ద్రేలిరి వినత యోటువడి కద్రువకు దాస్యంబు సేయుచుం
డె మఱియేనూఱువత్సరంబులకుఁ దృతీయాండంబునం దుదయించిన
గరుత్మంతువలన నమృతాపహరణంబు నిష్క్రయంబుగా దాస్యంబువలన
విముక్తిం బొందెఁ గుంభసంభవ నీయడిగిన ప్రశ్నంబులకు నిది ప్రత్యుత్తరం
బు॥ సీ॥ పక్షిసామ్రాజ్య సంపత్ప్రదభ్రంశంబుఁ బొందిన వెనుకటి జప్పు
లుఁగుత్తేఁడు। కటిభాగమునక ధఃకాయంబు శేషంబు వెలవడుగు జట్టువి
చ్చుగుంటు। సవతి కేనూఱువత్సరములదాఁక దాస్యంబు సేసి కృశాంగి యైనవి
నత। యనిలాశనములవీఁపు సంబెద్దకాలంబు భరియించితిఁ గిసపక్షిరాజు। తల్లి
నలువురుగాశికాస్థానసీమ। హరుని ప్రతినిధులైన భాస్కరులఁ గొలిచి। యచి
రకాలంబున నయభీష్టార్థసిద్ధిఁ। గనిరి ప్రతిబంధములు వాసి కలశజన్మ॥ వ॥ గరుడుని
పేరఁ గరుడాదిత్యుండు నను లోకంబు పేర మయూఖాదిత్యుఁడును వినతపేర
ఖఖోల్కాదిత్యుండును నరుణుని పేర నరుణాదిత్యుండును ననం బరఁగెం గవృ
ద్ధాదిత్య కేశవాదిత్య విమలాదిత్య గంగాదిత్య యమాదిత్యుల మాహాత్మ్యం
బు సెప్పెద నాకర్ణింపుము॥ సీ॥ వృద్ధహారీతుండు వృద్ధత్వమునఁ బాసి యువకుఁడై
హరిఁగొల్చి వరము వడసె। నాదికేశవ దేవుఁ ధ్యానమున నుబ్బి యనిశంబు గొ
ల్చిన యర్కమూర్తి। విమలాహ్వయుఁడు రాజగమలబంధుఁ బ్రజంచి ప్రియులకు
ష్ఠవ్యాధిబాధఁ బాసె। దొల్లి గంగ భగీరథుఁడు దెచ్చునప్పుడ నప్పుడర్కుఁ జూచినను
తించినాఁడు ధరణి। యముఁడు యమతీర్థమునఁ దండ్రి నర్కుఁ గొల్చి। తపముగా
వించి పడసె దత్కారుణసిద్ధి। నిదిమెచిహ్నంబులగుఁ గాననిసులకెల్ల। వాటమై
యుండు ధరవాని వానివలన॥ వ॥ వెండియుం గాశీవియోగ వేదనాక్రాంత
స్వాంతుండై యంధకారాతి తన త్రాంతర్భవనమహాలంబున విధాత
మహాప్రకేతనిలయులబున నకుంబంచువాఁడై యన్వేషించి రావించి యుట్లనియె॥
ఉ॥ పోయెను యోగినిబలము పోయెను బోకను బాయెఁ బిన్నటం। బోయెజ బాం
ధవుండ తాఁకునుండడ సెంగను నేను చూడఁగ ... బోయినయట్టి తామఁ బోలికి
సందఱుగాశి జక్కఁగేతో యమునీ పునోగ్రహీనలో వెటివారలయట్లు కాకు మీ
వ॥ అనినం బ్రసాదంబని పూని బ్రహ్మప్రకృష్ట బాహ్యప్రవేశంబునఁ గాశి ప
వేశించి పోలగంబున్నది వోదాసునాకర్షించి యుట్లనియె॥ గీ॥ భావయా
నందకాననాభవ్యభారమున। యజ్ఞములు సేయువాఁడనీయభ్యసుక్షణమను మతిం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రముఖపాపయ్యమాచరింపు । రాజునపకింప కెట్లుభగ్నంబునడచు॥ గీ॥ అకట విశ్వేశ్వరుఁడు లేమినవదవోలె । నున్న యది కాశి కాపుర ద్యోనృపాల । యున్న వేల్పులు రాకున్న నుండ్రుగాని । వామదేవునిరప్పింపవలెను మయ్య॥ వ॥ అని సమ్మోదిగా నాడి యర్ధాంగీకారంబు వడసి ధాత దశాశ్వమేధ యాగంబులు సుప్రయోగంబులుగా నాచరించి బ్రహ్మేశ్వరదేవుం బ్రతిష్ఠించి భాగీరథీపశ్చిమతీరంబున సంతర్గృహంబున దక్షిణద్వారంబున దశాశ్వమేధంబు సన్వతీర్థోత్తమంబు॥ గీ॥ ధాతగాశీపురంబునఁ దశయుటయును । సుల్లమున యుండుఁగోపింపకున్న శివుఁడు । రాజపాళికనుమార్త్యంతరంబుగాదె । గణన సేయుం గనాసంటకానసంబు॥ వ॥ అప్పుడు గౌరీకాంతుండు నిజాంతర్గతంబున యోగినీబృందంబు మసలెవివస్వంతుండు వెనుకమఱచె నంభోజసంభవుండును గదల నికంబుబరమ్యో నికంబర మవిశ్వాసనిధులగు పరిముఖులంబంచెదం గాకయ నిబహుమానపురస్సరంబుగా నొక్కతోయంబున శంకుకర్ణ మహాకర్ణులను నొక్కవగఘంటాకర్ణమహాకాళులను నొక్కకడ సోమనందినంది శేషకాహళపింగళకుక్కుటులను నొక్కవర్గంబును గుండోదరమయూరబాణగోకర్ణుల నొక్కమొత్తంబునందిలకర్ణస్థూలకర్ణద్రుమిచండప్రభామయ సుకేశి స్థూగలేయుకపద్గిపింగాక్ష వీరభద్రకిరాతచతుర్ముఖనికుంభ పంచాక్ష సారభూతపక్షశ్రేనుకలిరాధసుముఖాదులనుం బంచిన॥ గీ॥ భక్తపనిపూనిసజముగాఁబ్రతినవట్టి । పోదు రానందకాననంబునకుఁబోయి । మోహమాహాత్మ్యమెట్టిదోమునివ రేణ్య । ప్రమథులప్పుడుమఱతురు భవునియాజ్ఞ॥ శా॥ నేమం బొప్పఁగఁగాశికానగరికిన్ విశ్వేశ్వరాజ్ఞామహా । సామర్థ్యంబు జటాకిరీటములపై సంధించిమునొప్పయితే । తీసమాంతంబు ననంతయున్మఱచియాసిద్ధుల్ శివార్చారతిఁ । స్వామిద్రోహముపాపికొండ్రెచట మెచ్చన్వచ్చుఁ దజ్జ్ఞానమున్॥ వ॥ అందుం గపర్దియను ప్రమథుండు ప్రతిష్ఠించిన కపర్దీశ్వరలింగంబు ప్రభావంబు సన్యసించెద నాకర్ణింపుము॥ సీ॥ కాశికుత్తరదిక్ప్రదేశంబునందును విమలోదకంబను కమలసరసిరయంబావి తేటసీరాస్వాదించిననందుఁదీర్థమాడినఁ భక్తిదేనతార్థి!క్రతిభక్తిఁదర్పణంబాచరించిన మర్త్యుఁడఘకోటిఁ దునిమిబాటాడఁజాలు । సీపూర్వమునవొక్కయలిపొసమెనీకుఁజెప్పెదదృఢభక్తిఁజిత్తగింపు । మాద్రి త్రేతాయుగంబున యుందొకండు । హాసునిభక్తుఁడు వాల్మీకియనఁగఁగలఁడు । వాఁడు హేమంతబుతుకాలవాసముల । దివిరియక్కుండములయందుఁ దీర్థమాడు॥ వ॥ ఒక్కనాఁడు మధ్యాహ్నవేళ నవ్వాల్మీకి విమలోదకుండంబు సంగుఁరికమవెట్టిమసంతరంబ యాహాటవమస్తంబుగా భస్మోద్ధూళనంబు సేసి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రుద్రాక్షమాలికలుధరియించికపర్దీశ్వరమహాదేవుసమ్ముఖంబుసంబంచాత్మ
శ్రీ పంచబ్రహ్మ శతరుద్రాదిమంత్రంబుల ధ్రువమఠప్రతిమఠం బకరాస
కాదుల వేలాకరణాకీవర్ణ న్యాయముల గుమాధశబ్దభేదంబులు నెడ నెడఘంఘం
హుంహుం ప్రధాననానాస్తోత్రశబ్దాక్షరంబులు సరిగమాదిస్వరంబులుదివ్య
స్తుతిపదంబులు త్రిపురవిజయదక్షాధ్వరధ్వంసాదిబిరుదంబులు శంఖమురజా
దివాద్యంబులు దినంబును సంఘటించి ప్రస్ఫురితాందోళిత కంప్రభిన్నాది
గమకభేదంబులతోడ నయ్యాయిప్రయోగంబుల నాహతప్రత్యాహతంబు
లు పుట్టించుచుఁ జంచుపుట.చాచపుటషట్పితాల పుత్రసంపద్వేష్టకోద్ఘంటి
కాదితాళంబుల ఘంటారవశంకరాభరణాదిగ్రామంబు లనురాగరాగాం
గభాషాంగక్రియాంగోపాంగాది దేశిరాగంబులను సంఘటించి దత్తిలకో
హళభరతమతంగనంది కేశ్వరాది మతానుసారంబున వివిధప్రబంధంబుల
నిర్మించి వానికిబహువిధస్థానమండలచారికరణాంగహార రేచకదళనవర్తనా
దిశిరోభావచక్షుర్వ్యాపచాలనంబులు మెఱయ దేశిమార్గలాస్యతాండవంబు
లుపరిఢవించుచునిట్లు దానతూర్యంబుననుసంధించుచుఁగొంతదడవవ్విరూపా
క్షునిఁజాతుషంబైనయోగంబునం జింతించుచుండె నయ్యవసరంబున॥
సీ॥ఘూర్ణంబునీచమైకన్నులువెల్లనై యుదరంబువీఁపుతోనొత్తగిల్లఁ। జేదోయి
గుఱిచనై చెవులువిల్వంకలై పూస జెముకలుముల్లుఁబోయిసట్టి। వక్షంబుగుం
తయైనస్సంబుపరుసనై తెరనోరిచేవుఁడుల్లీఁగెసాఁగ। శీర్షంబువలుదనై కోక
ల్లులోఁతులై ముష్కద్వయీశిశ్నములుగ్రుళించి। యస్థిచర్మావశేషావయ
వములందు।జుబురుకొన్నతనూరుహస్తోమములను। బొలసుకంపునభీభత్సవా
డమఁ జేయఁ। గట్టెదురవచ్చినిలచెరాక్షసుఁడొకండు॥ వ॥ ఇట్లుబహిరంగణం
బునరాక్షసుంజూచివాల్మీకిపంచాక్షరాఘోర పాశుపతమంత్రాభ్యాసనావ
శంబునంబుట్టిన దిట్టతనంబునందరలకనిలచి యెవ్వాఁడ వెచటనుండివచ్చితివె
చ్చోటికేగెదవు దృష్టిపథంబుననిలచిన పిశాచభూతభేతాళకూశ్మాండ ప్రే
తసంఘంబులలోనొక్కరుండవుగాఁపలయు మేమువపస్వులము శివనామజా
పకులముమంత్రస్థులము భస్మోద్ధూళనచర్మధరులము రుద్రాక్షమాలికార
క్షోవజ్రపంజరమధ్యస్థితులము మముఁబొమ్మనీకు వెఱపింపంబనిలేదు చేర
రాకఘటయుండుమనినంగృతాంజలియై యబ్భూతం బమ్మహీసురునకిట్లని
యె॥ గీ॥ ధాత్రిగోదానరేఁపంభుకటమునందుఁ। బ్రథితమైనప్రతిష్ఠాన సత్పురా
మున। నగ్రజన్ముండఁదుష్టప్రతిగ్రహముల। కారణంబున బ్రహ్మరాక్షసుఁడనై
తి। గీ॥ఎండనెంచితిమంచుననివముగొంటి । వానఁడడసితిశీతునసడఁకుచుంటి।

గాలిపూలితిసశనంబు గాననైతి । డప్పిగుందితి కస్పిదట్టంబునైతి॥ వ॥ ఇవ్వి
ధంబునఁ బెక్కుకాలంబు కలిలపక్షి యాచారవిరహితుండనై యొక్క పురుషునా
శ్రయించువాఁడనై నిరాధారంబునఁజరించుచునొక్క నాఁడు॥ సీ॥ మాటలాడు
చుమాత్రమలములుత్సర్గించుమిహిరోదయంబున మేలుకొనఁడు। సంధ్యవా
ర్పఁడుమంత్రజపసంయుతంబుగవిడకచ్చతోనుండువిడువ కెపుడు । బ్రహ్మసూ
త్రముధరింపఁగసిగ్గునహియించుఁజిడ్డియోగిరమునిచ్చలుభుజించు । ఋతు
వేళనపరిగ్రహింపఁడునిజభార్యనన్యకళత్రంబునభిలషించు । నెవ్వఁడవ్విప్ర
దాయాదుఁడేగుదెంచె । మాగ్గవశమునభాగ్యసామగ్రికలిమి। నాశ్రయించితి
నతనిమధ్యాహ్నవేళ। శ్రాంత దేశంబునందొక్క రావినుండి॥ వ॥ అతండిప్పుడ
ర్ధాక్షినంబునకుని కాశికాపురంబు కేగుదెంచెఁ పుణ్యక్షేత్రప్రభావంబునం
బరాభూతుండనై బహిర్భాగంబుననయున్నవాఁడనింక నేమి సేయుదు నాథా
రఘూతంబైనయతనింగోలుపోయితి నెచ్చోటనుండియేనియునే తెంచి కాశి
కారక్షకులునన్ను బాధ పెట్టుదురోయని భీతియయ్యెడు నిన్ను శరణంబు వేఁడె
దమహాత్మా రక్షింపవేయనినం గృపావశంవదుండై యవ్వాల్మీకి కక్షపాలం
బులోని విభూతిహస్తంబునధరించిడగ్గరంజని పంచాక్షరీమంత్రంబుననభిమం
త్రించి లలాటంబునరక్షాతిలకంబులిఖించి కాశీనగరంబుప్రవేశింపుమమద్వి
భూతిధారణమహిమంబుననిన్ను భైరవాదులుభర్జింపనోడుదురు గపర్దీశ్వర
సేవుదర్శింపు మద్దేవుండునీకునరిష్టనిరసనంబును నిష్టావాప్తియుం జేయునని
స మహాప్రసాదంబనియతండట్లసేసిముక్తుండయ్యె నిదికపర్దీశ్వర మాహా
త్మ్యంబు॥ క॥ ఆదిఋషిపాదులునీ । చందంబునశంభులింగసంస్థాపనమా।
నందవనీనగరంబున । యందొనరించిరియతిప్రయత్నంబులతోన్॥ గీ॥ కలశ
సంభవవిశ్వేశకులగృహంబు। కటకసాధారణంబెకీ కాశినగర। ముందు రేఖా
వతంసు మోహింపఁజేయఁ। జాలునటదానిమహిమగోచరమెపొగడ॥ ఉ॥ కీట
పతంగసర్పపశుకీశమృగాదిసమస్తజంతుసం । ఘాటముఖండనిద్రకయికాశి
కిఁగన్నులుమోడ్పువంతలోఁ। గైటభజిద్విరించిబలఘస్మరముఖ్యసమస్తదేవ
తా । కోటికికీటకూటములఁగూర్చునమస్కరణార్హణాంజలుల్॥ క॥ ఏనా
టనుండివచ్చియు । మానవులేకొక్కఁడు దివుటమైత్రావరుణా । యానంద
కాననంబున । నానాకైవల్యశోభనములకుఫలముల్॥ గీ॥ మరణమానంద
వనములో పుంగళంబు । భూరికాశీపురంబులో భ్రమణంబు । గోరియవి
ముక్తమునఁబొందుఁ గుంభజన్మ । పరమునిర్వాణజనులకుఁ బట్టుచేల॥
వ॥ కుంభసంభవదశాశ్వమేధతీర్థంబున దశహరాఖ్యతీర్థ దశాశ్వమేధ స్నాన

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దర్శించి మానవుండు దశజన్మార్జితంబులైన పాపంబుల దహించు శంకుకర్ణేశ్వరు శశాంకకళాలంకారు మహాకర్ణేశ్వరు దృక్కర్ణకుండలు ఘంటాకర్ణేశ్వరు ముక్కంటి మహాకాళేశ్వరుఁ గాళగళు సోమనందీశ్వరు నందివాహను నందీశునీశ్వరుఁ గందర్పదమనుఁ గాళపింగళేశ్వరు గంగామౌళిఁ గుక్కుటేశ్వరు లలాటాక్షుఁ గుండోదరేశ్వరుఁ బాండురాంగు మయూరేశ్వరు నారాయణప్రియు బాణేశ్వరుఁ బినాకపాణిఁ దిలకర్ణేశ్వరుఁ జలమ్నగమమౌళి రత్నాంబు స్థాలకర్ణేశ్వరు గరుడాపూర్ణహృదయు ద్రుమిచండేశ్వరు సంధ్యాతాండవప్రియుఁ బ్రభామయేశ్వరుఁ ద్రిభువనాధిపతి శుకేశ్వరు నాకాళికేశుం గొలిచి మర్త్యుండు గార్యార్థంబు నొందుఁ గపర్దికోదగ్భాగంబునం బింగళాక్షేశ్వరు నవిముక్తేశ్వరునకుం బశ్చిమభాగంబున వీరభద్రేశ్వరుఁ గేదారేశ్వరు దక్షిణభాగంబునం గిరాతేశ్వరు వృద్ధకాళేశ్వరుసన్నిధిం జతుర్ముఖేశ్వరు విశ్వేశ్వర శ్రీమన్మహాదేవు దక్షిణంబునం బంచాక్షరేశ్వరు సంతర్గృహోత్తరద్వారంబున బారభూతేశ్వరుం ద్రిలోచనేశ్వరు పురోభాగంబునం ద్వ్యష్టేశ్వరు విశ్వేశ్వరోత్తరభాగంబున లాంగలేశ్వరు భజించు పంచజనుండు పంచమహాపాతకంబులం భంజించు నివ్విధంబునం బ్రముఖులు లింగప్రతిష్ఠలాచరించి లింగార్చనాపరులై వారాణశీపురంబునం బ్రతివసించుటయు ॥ క ॥ చింతించె విశ్వనాథుం। డంతఃకరణమున నేయుపాయంబున నేఁ। గాంతునొకో కాశీప్ర। ప్రాంతంబని మందరాచలాగ్రస్థితుఁడై ॥ సీ॥ ఏమి సేయుదునో యోగినీమండలంబిప్పు కాశికాకటక శృంగాటకముల। నానందకాననాభ్యంతరంబున యుండు బిసరుహాప్తుం జేలమసలెనో కా। వారాణశీపురావాస సౌఖ్యంబుల మరిగి వాక్పతి మున్న మఱచెనో కా। గణనాయకులు శంఖకర్ణాదులవిముక్తమునందుఁ గాపురంబుండిరో కా। యొక్క మత్తమునఁ బరంధునునికేమేలు। ఖేదమున నన్యరాజ్యలబ్ధికిఁ జనంగు। నాకునాయంతవారెన్నంగఁ గలిగెఁ। దడసి కార్యంబు గొనుటహితంబు కాదె॥ గీ॥ ఊరకుండంగ నేటికి వారణాస్యుఁ। గాశికనిచెద నవృత్తాంతగతులు దెలియ। బుద్ధిమంతుండు పోకలఁ బోయినాఁడు। కూర్పవిఘ్నంగ నోపు నాకొడుకు గుజ్జు॥ వ॥ అని వినాయకు రావించి బుద్ధులానతిచ్చి పంచినం బనిపూని కాశికానగరంబునకరిగి॥ సీ। గంధర్వనగర రేఖలు మేఘపదమునఁ జేకొనుదులు వేశ్మసీమలందు। నమరకోదండ ఖండములున్న నడురేయి ఘూమకేతువు జలస్వాహకాష్ఠ। నరమస్థ్యమ్ములైన సకలలును నిద్రలయందు నొప్పుఁగాఁ బ్రసన్నయుం గళ్ళగములఁ బలుకుఁగు। గంధర్వసమితిత్రోవల నెన్నికలముల పురవీథికామధ్యమునవలఖ్లో। బాష్పసలిలంబు జెవతాప్రతిమలందుఁ గలుగఁ జేయుచుఁ బ్రజల

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాశీస్మరకంబు। వెలిప్రభూతించునందందవిఘ్నరాజు। ప్రతిదినంబునుగాశికాపట్ట
ణమున॥ గీ॥ తానయుత్పాతములు మూడుబ్బెదరతరంబు। తానవిఘ్నియించు
చుండునుత్పాతశాంతి। తానహితనూచరించుమిత్రంబుఫోలె। దానవెలసిం
చుభావిమనశ్శలుచెప్పు॥ సీ॥ కలలోనఁబుట్టినకథలెన్నియన్నియుఁబూసగ్రుచ్చి
నటులు పొసంగఁజెప్పు। హస్తరేఖలుచూచియాయుష్యమునుభవిష్యముఁదె
టతెలిపిగానానతిచ్చుఁ। గూఁతుబిడ్డఁబునీకుఁగొడుకుబిడ్డఁబునీకు ననిమోము
[illegible] విసత్యంబునాడుఁ। బాలగారినువావిఁడనవారితనమొప్ప గురుసుమో
[illegible] బుంతిపరసమాఘు। వ్రతమునోమించుదివసవారములుదెలుపు। ననుకలం
[illegible]భామినీజనుల మోదను। గుండుబొజ్జయుశిఖయునుగులుచపోడవు। వే
లిచరెభ్ఛంకుశంబునొప్పువిఘ్నరాజు॥ ఉ॥ ఏనికమోముబూనియునహించిచరిం
చుచుఖుంపుకాపుఘు। ధేనువుపుంతిగాశినిదిచెల్లమువేల్పులగిడ్డిగాని నాఁ।డీను
నెనమాప్తలెణ్ణకమునిచ్చునె కాంక్షితపుష్పసారమూ। శ్యానవిశల్లనానలులు
వైచినసూత్రనభక్తకోటికిన్॥ వ॥ ఇవ్విధంబున దివ్యాంతరిక్షభౌమోత్పాతం
బులుపుట్టించుచు నానాప్రకారంబులఁజరించుచుం గాశీపట్టణంబున కదిరకా
లంబున దరిష్టంబుప్రాపింపంగలదనువార్తమోయించి హితుండునుంబో
లెలోలోనసాధించి పౌరజనంబులంగొండఱం గుటుంబసహితంబుగా వేలా
ర్చియంతరంబోవక యంతఃపురంబులు మాయాబలంబునంబ్రవేశించి రాజశు
ద్ధాంతకాంతలనవిప్రసుభభాజనంబై జితేంద్రియుండునుస్థానపరుండు శమద
మాదిగుణగరిష్ఠుండునసత్యసంధుండు నిస్పృహుండనితన్నుసర్వజనులుసంస్తుతిం
పనట్లుగాఁజుంతిభట్టారకుండనునామంబున మెలంగిలీలావతియను పట్టపదేవి
ముఖంబునదివోదాసుంగాంచియుతండడిగినప్రశ్నంబులకుసదుత్తరంబులిచ్చి
మెప్పువడసియుతనిపురోహితులలోనొక్కరుండై వర్తించుచుండె నంతనొ
క్కనాఁడు॥ ఉ॥ వారణకాశియందు నలువంకలఁబుట్టెడు దుర్నిమిత్తముల్।
పౌరులువిన్నవింపనరపాలుఁడు విస్మయమందితత్ప్రతీ। కారమునాచరించుట
కుఁ గాహితచింతకునాప్తుఁడుండుభ। ట్టారకుఁబిల్వఁబంచి నికటంబునసుంచిప్రి
యంబెలర్పఁగాఁ॥ గీ॥ చెప్పుమాయుంతిభట్టకాశీపురమున। బుట్టుచున్నవి
యుత్పాతములవేమిచుగ। గారణంబెద్దినికిఁగలుగుమెట్లు। వాటిలెనొధర్మ
మెనంకల్లాతిలెనొ॥ వ॥ అనినతండిట్లనియె॥ గీ॥ పార్థివోత్తమయుష్మత్ప్రసా
[illegible]ప్రాపకులకు శాంతిఁగా వింటిమంత్రతంత్రబలమున। నాకుఁజూడంగఁగాశికా
నగరివిడి వి। యుండఁదగుఁగొన్ని దినములీవాంఛవంక॥ శా॥ అత్యాశ్చర్యంబుఘ
నంబుధర్మ్యముననాత్యాశ్చర్యంబుపరాధ్వదిక్కం। బాత్యాశ్చర్యంబును [illegible]

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నమాత్మార్థంబు గేహాచ్ఛ్రియం । బాత్మార్థంబు పరిత్యజింపఁదగు న్గా
జ్యంబైననస్పందమై । యాత్మార్థంపృథివీంత్యజే త్తనెడువాక్యంబ శ్రుతంబే
స్పృహా॥ వ॥ అనిచెప్పి యింకనుం బెద్దలతోడ విచారించునది యేనుద్రికాల
జ్ఞుండ నేటికిఁ బదునెనిమిదియగు దినంబునకు నుత్తరదేశంబుననుండి యొక్క
బ్రాహ్మణుండు రాఁగలండతండు నీకుహితోపదేశంబు సేయఁగలండుతద్వా
క్యంబులుప్రమాణీకరించునది యనిసుంతిభట్టారకుండు నిజనివాసంబునకరిగె
నంతనక్కడ॥ క॥ అరవిందాక్షునిఁగనుఁగొని। హరుఁడును గాశీప్రవృత్తియా
రయఁబంచెం। గరివదనుండునునీవును। బరికింపుండేక కార్యపరులై యనుచున్॥
క॥ పనిపూని కాశికింజని। వనరుహలోచనుఁడు వెడఁదవాలికకన్నుల్। తనకుఁ
గలబలముగనియెం। బనివడితద్విభవలక్ష్మిపరికించునెడన్॥ వ॥ గంగావరణా
సంగమంబునం బాణిచరణతలంబులు ప్రక్షాళించి యవగాహనంబు చేసినది
గారణంబుగాన త్తీర్థంబు పాదోదకతీర్థంబనంబరఁగెఁ గృత కాలోచితక్రియాక
లాపుండై పుండరీకాక్షుండు॥ గీ॥ త్రిపురకాంతలశీలంబులపహరింప। బుద్ధ
వేషంబుగైకొన్నపోకలాఁడు। జలజనాభుండు సుగతవేషముధరించెఁ। గాశికా
ప్రజకులధర్మగతిహరింప॥ వ॥ పుణ్యకీర్తి నామంబు వహించి తనమూలభృత్యుం
డైన గరుత్మంతునకు వినయకీర్తియని పేరుపెట్టి యతనిశిష్యుంగాఁ బరిగ్రహిం
చిలక్ష్మిం బరివ్రాజకం గావించి యమ్మహాదేవికి జ్ఞానకౌముదియను నామధే
యంబు గల్పించి తానుశిష్యుండును నొక్కముఖంబునం బురుషులఁ బ్రమోహిం
పనుగమలయొక్కతియును నొక్కముఖంబునం బురంధ్రిజనంబులం బ్రబో
ధింప సంకేతంబు సేసి వేఱువేఱమార్గంబులం గాశికానగరంబు ప్రవేశించి॥
గీ॥ పటములందు నాగరలిపిప్రస్ఫుటముగ। వరమషీతూలికారేఖ వ్రాసినట్టి।
యర్హదాగమగ్రంథమత్యాదరమున। సరసఁబఠియింపబోధించుసద్గురుండు॥
గీ॥ తత్త్వదృష్టినినాదిసిద్ధంబుభవము। భవముఁబుట్టింపనడఁపంగఁ బ్రభుఁడులేఁ
డు। దనకుఁదానుద్భవంబొందుఁదనకుఁబొని। విలయమునఁబొందుభవమిదివి
నుమకీర్తి॥ గీ॥ బ్రహ్మవిష్ణురుద్రాదులబ్రదుకులెల్లఁ। బట్టిచూడంగమనబోం
ట్లబ్రతుకులట్ల। యనఘవారిదేహంబులునస్మదాది। దేహములఁబోలెఁగాలం
బుదీనఁగాన॥ క॥ భద్రగుణాయాహారము। నిద్రాభయమైథునములునిఖిలయ
గుతనూ। భృద్రాజికిసాధారణ। ముద్రలుమరితారతమ్యముల పనులేలన్॥
సీ॥ హంసతూలికపాన్పులందురా నేలను శయనించువారికిసరియెనిద్ర। మె
ఱుఁగుఁదీఁగెలఁబోలు మెలఁతలెందఱుగల్గి నప్పుడునొక్కతొయ్యలియరతికి।
డప్పికినీరువంటక మాఁకలికశేష జంతుసంతతికాత్మశక్తిగొలఁది। యాఁకట

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ష్టాకై టభాసురాంతకమెల్లఁ బ్రాణికోటికిఁ బ్రాణభయము సమము । గాన
దనయట్ల మెదిరిని గాన్పుగాన్పు। జీవులకుఁ దారతమ్యంబు చెప్పఁదగదు। సర్వ
భూతములందును సమత మేలు। కరుణ చేపట్టవలయుఁ గాఁగాదు హింస॥ గీ॥ చెల
గియీ శ్రీనుమశకంబు చీమనల్లి। యల్పమను బుద్ధి హింస సేయంగఁదగదు। నా
నిహృదయంబులందున్న నాఁడు జీవుఁ। డాతఁడల్పుండె యితరజీవాత్మకం బె॥
వ॥ సుఖంబె స్వర్గంబు దుఃఖంబె నరకంబు శరీరత్యాగంబు మోక్షంబు॥
మ॥ అహహా వేదము దాన చెప్పను నహింసాత్సర్వభూతానియం। చహహా
తానక థాక్రతుక్రియలఁ బశ్వాలంభ మున్మేదినీ। రుహవిచ్ఛేదము చేయుఁ జె
ప్పనదియుర్ద్రోహంబు కాదో కదా। బహుభాషల్దిరుగంగ నాడుటలునుం
బ్రామాణికత్వంబు లే॥ వ॥ అహింసపరమధర్మంబు హింసనరకభీరువులైన న
రులు పరిత్యజించునది హింసకుండు నరకంబునకు నహింసకుండు స్వర్గంబునకుం జ
ను దానంబులనేకంబులు గలుగ నీయయ్యవియు నభీతిదానంబుం బోలనేర
వు పరమపురుషులును నానాసిద్ధాంతశాస్త్రంబు లాలోకించి భీతునకభయదా
నంబును వ్యాధితునకౌషధదానంబును శిశ్రూషునకు విద్యాదానంబును నాఁ
కొన్నవారి కన్నదానంబును దానంబులలో నెల్లం బ్రశస్తదానంబులని చెప్ప
దురు మణిమంత్రౌషధి ప్రభావంబు లచింత్యంబులు ప్రయత్నంబునం దద్వి
ద్యాభ్యాసం బాచరింపనది పరిపూజ్యంబులు ద్వాదశాయతనంబుల వియెయ్య
వియుం జేనిఁ గర్మేంద్రియజ్ఞానేంద్రియ పంచకంబులును మనోబుద్ధులని హే
తుదృష్టాంతంబులం బ్రమాణప్రమేయాది షోడశపదార్థవాదులగు నైయా
యికులును ద్రవ్యగుణాది షట్పదార్థవాదులగు వైశేషికులును నవ్యక్తమ
హదహంకృతి చతుర్వింశతి తత్త్వవాదులగు సాంఖ్యులును శివశక్తిసదాశివే
శ్వరవిద్యాతత్త్వప్రభృతి షట్త్రింశత్తత్త్వవాదులగు శైవుల నపలపించుచుఁ
బ్రత్యక్షానుమానోపమానార్థాపత్తి జ్ఞానంబులయందు నింద్రియార్థస
న్నికర్షోత్పన్నంబై యవ్యభిచారియు వ్యవసాయాత్మకంబునగు జ్ఞానంబు ప్ర
త్యక్షంబు ప్రత్యక్షజ్ఞానంబు సర్వజనంబులకుం జేటదెల్లంబుగావునం బ్రత్య
క్షంబవలంబించి యెల్లవారినిం దనుతమ ధర్మంబులు విడిచి సుగతధర్మంబు చే
పట్టునట్టుగాఁ బుణ్యకీర్తినామధేయుండగు మధుసూదనుండును వినయకీర్తి
నామధేయుండగు శిష్యుగరుత్మంతు బోధింపుచుండ వేఱొక్కయెడ విజ్ఞాన
కౌముదియను పేరువహించి పరివ్రాజకా వేషధారిణియగు విషధికన్యయుప
న్యాసచాతుర్యంబొప్ప మాధుర్యగుణధుర్యంబయి మధుసమయమంథరగం
ధసారగిరిగంధవాహప్రవాహలహరికాస్ఫాలనానందకందళిత మాకందమస్ప

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ణకిసలయరసాస్వాదనకషాయకంఠకలకంఠకామినీకోమలకుహూయమా
నకోలాహలపంచమంబు ననుకరించు తిన్ననిమెలుంగున॥ సీ॥ బ్రహ్మమా
నందరూపంబట్టి తథ్యంబునానాత్మపరికల్పనంబుమిథ్య। ముదిమినింద్రియశ
క్తిముఉవపోకుండంగ మైథునక్రీడ యేమఅనియుయువు। సౌఖ్యార్థిమైనయా
చకునికిచ్చుటపాడిపంచభూతాంశుకప్రకృతిదనువు। యౌవనంబులువోమె
నారావుక్రమ్మఱి సపరిక్షయమ్ములుసంచయములు। గడచినప్పుడుక్రిములొం
డెంగాకులొండెం। గుక్కలొండేనియునుభుక్తిం గొనెడుదేహ। మొకఁడుపా
ర్థించియడిగిన నొసఁగవలదె। తన్నునిచ్చినయదిగదాదానగుణము॥ వ॥ వావి
వర్ణంబువిచారింపవలదు వృద్ధాచారంబు విచారించిచూచిన బ్రహ్మపుత్రు
లుగదాదక్షుండునుమరీచియు మరీచినందనుండయిన కశ్యపుండు ధర్మమా
ర్గంబునందక్షునికన్యకలఁ బదుమువ్వురనెట్టువివాహంబయ్యె నిదానింతను
లుమర్త్యులల్పబుద్ధులల్పపరాక్రములుగావున నిదిగమ్య యిదియగమ్యయని
విచారంబుసేయుచున్నవారు పరమపురుషుని ముఖబాహూరుపాదంబులం
జాతుర్వర్ణ్యంబుజన్మించె నొక్కతనువునందుఁబుట్టిననలువురు నేకోదరులౌ
దురో కారో యట్టివారికి భిన్నవర్ణత్వంబెట్టు సిద్ధించుంగావున వర్ణావర్ణ
వివేకంబువిడిచివలసినట్టు పురంధ్రీపురుషులువిహరించునదియని పెక్కుప్రకా
రంబుల విజ్ఞానకౌముది సమయశాస్త్రంబు వక్కాణింపవిని పురాంగనలు భ
ర్తృశుశ్రూషాది ధర్మంబులుజ్జగించి రయ్యవసరంబున॥ చ॥ వననిధికన్యయుర్
హరియువాడలవాడలబౌద్ధధర్మముల్। జనమతముల్ నిరంతరముఁజెప్పఁగఁ
జెప్పఁగఁగాశికాపురిం। దనతనధర్మముల్ విడిచి తామరసాయతలోచనాజ
నం। బును బురుషవ్రతానమునుబూనెను బుద్ధజనవ్రతంబులం॥ గీ॥ వర్ణా
ములునాశ్రమంబులువరుసఁదప్పె। వేదములునాగమంబులువిన్నఁబోయె। సా
రభంబులుకృష్ణపంచములుఁజెడియె। వృద్ధిఁబొందెనధర్మంబు విశ్వమునను॥
వ॥ అప్పుడుదివోదాసుండుడుంఠిభట్టారకుండు సెప్పినవిప్రుండెప్పుడు వచ్చు
నోయనిదివసంబులు లెక్కవెట్టుకొనుచుండం బదునెనిమిదవదివసంబున మ
ధ్యాహ్నకాలంబునందు సుగతవేషధారియగుమధుసూదనుండు బ్రాహ్మణ
వేషంబుదాల్చియేతెంచిసముచితప్రకారంబునదివోదాసుంగాంచియాశీర్వదిం
చియతండునుపనమున్నతకనకాసనంబునంగూర్చుండె నావేళవిఘ్నేశ్వరుండు
రాజహృదయంబునందునావేశరూపంబుననధివసించెవినాయకాధిష్ఠుండై భూ
పతివైరాగ్యంబువహించి కపటబ్రాహ్మణునకిట్లనియె॥ గీ॥ బడలువడితిరాజ్య
భారంబుభరియించి। పొడమెమదిపవక్తిభూసురవర్య। యేమిసేయువాఁడనెక్క

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

డకేగుమా। నేవిదిక్కు నాకు నెఱుఁగఁజెప్పు॥ వ॥ తపస్సామర్థ్యంబునం బర్జన్యా
గ్ని వ్యనిలాత్మకుండనై తిఁ బ్రజలౌరసులైన పుత్రులుంబోలెఁ బరిపాలింపంబ
డిరి దేవతలంద్రుణీకరించిన యొక్కయపరాధంబునుండక్క నాయందుం గా
నవచ్చినయపకారంబొండు లేదు నాభాగ్యంబుననీవు హితోపదేశంబు సేయ
నాచార్యుండునుంబోలె నేగు దెంచితింతగాలంబు నారాజ్యంబున నకాలమర
ణంబునుజరావ్యాధిదారిద్ర్యంబులు లే విప్పుడేమిగారణంబుననో యవియు
నుదివ్యాంతరిక్షభౌమోత్పాతంబులు పుట్టుచున్నయవి నాకుంజూడ వేల్పుల
వేడబంబకావలయు మృత్యుంజయుండు త్రిపురవిజయంబును నారాయణుం
డు బలిధ్వంసనంబును బురందరుండు వృత్రాసురవధంబునుమాయాబలంబు
ననొనర్చిరబలవద్విరోధంబుధురంతంబవుటయిప్పుడెఱుంగంబడియె నిన్నియు
నట్లుండనిమ్మెను బదివేలేండ్లు రాజ్యంబు సేసితి జరాభరాక్రాంతుండనై తి
నింద్రియంబులువిరతింబొందుచున్నయవియింకసకలకర్మనిర్మూలనక్షమంబై
నమోక్షంబపేక్షింపవలసియుండు నమ్మహాపదార్థంబు నాకేయుపాయంబు
ననిద్ధించు నానతిమ్మనినవిని బ్రాహ్మణవేషధారియగు హృషీకేశుండమ్మహీ
వరునకిట్లనియె॥ గీ॥ కాశికాపట్టణమునలింగప్రతిష్ఠ। యాచరింపుముకల్పింపు
హర్మ్యరేఖ। బొందితోడనశివలోకమునకునరిగె। దనఘనామాట వేదతుల్యం
బునూవె॥ గీ॥ పుత్రుఁబట్టంబుగట్టుముబుద్ధిచెప్పు। మాతనికి దేవతాభక్తియుతిశ
యముగఁ। దనయుసంక్రాంతసామ్రాజ్యతంత్రుఁడగుచు। వనమునకునేగఁగాఁ
దగువార్ధకమున॥ వ॥ అనిబుద్ధిచెప్పి బ్రాహ్మణుండెక్కడికేనియుం బోయె
దివోదాసుండునునమాత్యులమండలేశ్వరులనధ్యక్షులం బురోహితులంబ్ర
తిహారులబుత్విజులగణకుల రాజపుత్రుల బ్రాహ్మణుల సూపకారులఁ జికి
త్సకులనంతఃపురజనంబులను రావించెఁ గుమారుసమరంజయునందఱికి నప్ప
గించియతనికింబట్టాభిషేకంబు సేసి కాశికానగరంబునందుఁ దనసర్వశ్రీస
మృద్ధియు వెచ్చించిమహాప్రసాదంబునిర్మించి యందు శివలింగంబుఁబ్రతిష్ఠిం
చి కింకిణీజాలమండితంబైనదివ్యవిమానంబెక్కి శరీరంబుతోడనశివలోకంబు
నకుంజనియె నాప్రసాదంబుసర్వశ్రీసమృద్ధివినియోగనిర్మితంబుగావున భూ
పాలశ్రీయనం బ్రసిద్ధిఁగాంచె దివోదాసేశ్వరలింగంబు భాగీరథీతీరంబునభ
జించువారికి భుక్తిముక్తిప్రదాయకంబయి ప్రకాశించె నిదిదివోదాసవృ
త్తాంతం బీయుపాఖ్యానంబువిన్నను బఠించినలిఖించిన జనులకాయురారో
గ్యైశ్వర్యాభివృద్ధియగునని చెప్పి కుమారుండుకుంభసంభవునకిట్లనియె॥ చ॥ క
రివదనుండునిండరయుఁగైటభవైరియుఁబెక్కుమాయల। స్థరణిపుఁగాశికా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పురమున న్వెడఁ బాపి పినాకపాణికిం। బరమసముద్యమస్ఫురణఁ బంపిరి లేఖలు స
ర్వకార్యముల్। గరగరనయ్యె రమ్ము శశిఖండశిఖామణి యంచు భక్తితోన్॥ సీ॥
సంతోషమునఁ జతుష్షష్టిశక్తిగణంబు నామోదనృత్తంబు నభినయించె। రవులు
లోలార్కకేశవఘటోల్కాదులు పన్నిద్దఱు ప్రమోదభాజులైరి। వనజాసనుఁడు
నాల్గువదనంబుల నుతించె వేదార్థముల భక్తి విశ్వనాథు। గణనాయకులు శంఖక
ర్ణఘంటాకర్ణ నందిసేనాదులానంద మొంది। రఖిలమాయాప్రయోగనై యా
త్యగరిమ। ఢుంఠివిఘ్నేశ్వరుండునై కుంభపతియుఁ। గమలవాసినియును నేకకా
ర్యపరత। నాదివోదాసు వెడలంగనడఁచుటయును॥ వ॥ అనంతరంబు విదితదివో
దాసవృత్తాంతుండై యంతకమథనుండంబికయును మహాశాఖ విశాఖనైగ
మర్షులు రుద్రులు ప్రమథులు దేవర్షులు దిక్పాలురుం గొలిచి చనుదేరఁ గిన్నరకింపు
రుషగరుడగంధర్వసిద్ధవిద్యాధరులు జయజయధ్వనులతోడం గైవారంబు సేయ
నందివాహనారూఢుఁడై మందరంబుననుండి యానందకాననంబునకు విచ్చేసి
యవిముక్తమంటపంబునం బేరోలగంబుండి తత్కాలసన్నిహితులయిన యో
గినీ భానుపద్మభవప్రమథలక్ష్మీనారాయణుల యథాప్రధానంబుగా సంభా
వించి ఢుంఠివిఘ్నేశ్వరునాలింగనంబుసేసి గండస్థలంబున నఖాంకురవ్యాపారం
బాచరించుచు నిట్లనియె॥ సీ॥ నీకతంబునఁ గాదె లోకభీకరులైన త్రిపురదా
నవులమర్దింపఁ గలిగె। నీకతంబునఁ గాదె కాకోలవిషవహ్ని నలవోకయును
బోలెనార్పఁ గలిగె। నీకతంబునఁ గాదె నిరవగ్రహస్ఫూర్తి నంధకాదులగర్వ
మడఁపఁ గలిగె। నీకతంబునఁ గాదె నేఁడు వారాణశీ సంగమోత్సవకేళి సంభ
వించె। నాత్మజుఁడవన్న మిత్రంబవన్న భటుఁడ। వన్న సచివుండవన్న నా
కన్న నీవ। నిన్ను నెబ్బంగి వర్ణింప నేరవచ్చుఁ। గంఠపీఠాగ్రకరిరాజ ఢుంఠి
రాజ॥ వ॥ జయజయ విఘ్నేశ్వర భక్తనిర్విఘ్నకారక విఘ్నవిఘ్నకర సర్వగు
ణాధీశ సర్వగుణాగ్రగణ్య గణప్రణతపదాబ్జ గణనాతీత సగుణసద్గుణ సర్వజ్ఞ స
ర్వేశ సర్వభూతనిదాన సర్వమాయాప్రపంచ సర్వకర్మాగ్రపూజిత సర్వ
మంగళ యమంగళోపశమన సిద్ధవంద్యపద సిద్ధివినాయక సర్వసిద్ధైక నిలయ
సర్వబలాధార సర్వబలాశ్రయ సర్వఫలప్రదబలాకోజ్జ్వల దంతాగ్రయనంత
మహిమాధారధరాధర విదారణదంతాగ్రపోత దిఙ్ముఖనాగవిభూషణ భువ
నంబుల కభ్యుదయంబుగా వింపుము॥ గీ॥ ఆవరణరూపమునఁ గాశి యహరహం
బు। గావఁదగు నీకు బహువిధాకారకలన। ననుచు నానతియిచ్చెఁ జంద్రార్ధమౌ
ళి। భవుఁడు భువనాద్భుతకీర్తియాప్రాధి మెఱయ॥ వ॥ అట్లు దేవుండవధరించుట

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యు గంగాసంభేదనంబున నర్కవినాయకుండు గాశీక్షేత్రదక్షిణంబున దు
ర్గావినాయకుండు భీమచండిసమీపంబున నిర్ృతిభాగంబున భీమచండవినా
యకుండు పశ్చిమదిగ్భాగంబున దేహళీవినాయకుండు వాయవ్యదిగ్భాగంబున
డుంఠివినాయకుండుత్తరదిగ్భాగంబునం బాశపాణివినాయకుండు గంగావర
ణాసంగమంబున ఖర్వవినాయకుండు యమతీర్థంబునకుఁ బశ్చిమదిగ్భాగం
బున సిద్ధవినాయకుండు వీరు బాహ్యావరణదేవతలు గంగాపశ్చిమతీరంబున
నుత్తరార్కసమీపంబున లంబోదరవినాయకుం డాపశ్చిమంబునఁ గూ
టదంతవినాయకుండు భీమచండునకుం గించిదీశానదిగ్భాగంబునఁ గాల
కంఠవినాయకుండు దేహళీవిఘ్నేశ్వరునకుం బ్రాగ్దిగ్భాగంబునం గూ
ష్మాండవినాయకుండు దంతవిఘ్నేశ్వరునకు నాగ్నేయదిగ్భాగంబున డుంఠివి
నాయకుండు పాశపాణివిఘ్నేశ్వరునకు దక్షిణంబున వికటవినాయకుండు
ఖర్వవిఘ్నేశ్వరునకు నిర్ృతిభాగంబున రాజపుత్రవినాయకుండు గంగాపశ్చి
మతీరంబున రాజపుత్ర విఘ్నేశ్వరునకవాగ్భాగంబునం బ్రణవవినాయ
కుండు వీరుద్వితీయావరణదేవతలుత్తరవాహినియగు వియద్గంగాతీరంబున
లంబోదరున కుదగ్భాగంబున వక్రతుండవినాయకుండు కూటదంతున కుద
గ్భాగంబున నేకదంతవినాయకుండు కాలకంఠున కీశానదిగ్భాగంబునఁగపిసిం
హాద్విపత్రిముఖవినాయకుండు కూష్మాండునకుం బూర్వదిగ్భాగంబునం బం
చాస్యవినాయకుండు ఢుంఠి విఘ్నేశ్వరునకాగ్నేయదిగ్భాగంబున హేరం
బవినాయకుండువికటదంతునకు సమీపంబుననాశావినాయకుండురాజపుత్రి
పుత్రునకు నిర్ృతిభాగంబున వరదవినాయకుండు ప్రణవవిఘ్నేశ్వరునకు
యామ్యదిగ్భాగంబునం బిశంగిలాతీర్థంబున దేవనదీతటంబున మోదకప్రియ
వినాయకుండు వీరుతృతీయావరణదేవతలు వక్రతుండున కుదగ్భాగంబున గం
గాతీరంబున నభయవినాయకుం డేకదంతునకుం గౌబేరదిగ్భాగంబున సింహ
తుండవినాయకుండు వక్రతుండునకీశానదిగ్భాగంబునఁ గూణితవినాయకుం
డు పంచాస్యునకుం బ్రాగ్దిగ్భాగంబున క్షిప్రప్రసాదవినాయకుండు హేరం
బునకు వహ్నిదిగ్భాగంబునకుఁ జింతామణివినాయకుండు విఘ్నరాజునకవా
గ్భాగంబున దంతహస్తవినాయకుండు వరదునకుయాతుధానదిగ్భాగంబునం
బిచండిలవినాయకుండు మోదకప్రియునకు దక్షిణంబున నుద్దండముండ
వినాయకుండు వీరుచతుర్థావరణదేవతలు అభయప్రదునకుత్తరంబునగం
గాతీరంబునస్థూలదంతవినాయకుండు సింహదంతునకు దగ్దిగ్భాగంబునఁ గరిప్రి
యు వినాయకుండు గూణితునకీశానదిగ్భాగంబునంజతుర్దంతవినాయకుం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దుక్షిప్రప్రసాదునకుంబూర్వదిగ్భాగంబున శ్రీతుండవినాయకుండుచింతామణి
కివహ్నిదిగ్భాగంబునఁ జ్యేష్ఠవినాయకుండు దంతహస్తునకు దక్షిణదిగ్భాగంబు
నదక్షవినాయకుండుపిచండిలునకుయామ్యదిగ్భాగంబునఁ గాలవినాయకుండు
దండతుండునకు దక్షిణదిగ్భాగంబుననాగవినాయకుండువీరుపంచమావరణదే
వతలుంవారణాశికి దాగ్నియమనిర్మృతివరుణ వాయుకుబేరేశాన దిగ్భాగం
బులమణికర్ణికాపత్యాశావినాయకసృష్టివినాయకయక్షవినాయకగజకర్ణవి
నాయకచిత్రవినాయకస్థూలజంఘవినాయకమంగళవినాయకులుయమతీర్థం
బునకుత్తరంబున మిత్రవినాయకుండు వీరుషష్ఠావరణదేవతలు మోదాదిపం
చవినాయకులునుజ్ఞానవినాయకుండును ద్వాదశవినాయకుండునుమహాద్వా
రవినాయకుండును వీరలవిముక్తక్షేత్రసప్తమావరణదేవతలీయేఁబది యా
ఱుసప్తమావరణ వినాయకులు గాశీక్షేత్రంబురక్షింతురు॥ గీ॥ ఏఁబదియు
నాఱుమూర్తులనెసకమెసఁగి। యావరణసప్తకంబుననధివసించి। కాశికాపురి
రక్షించుఁగదలకెపుడుఁ। గుధరకన్యకతోలుచూలుకొడుకుడుం॥ వ॥ ఇట్లుగణే
శ్వరపరిపాలితంబయినపురంబునందు॥ చ॥ శుభదివసంబునన్విమలశోభనల
గ్నమునందుమేరుసన్నిభమగుహేమపీఠమున నిల్పిరమాదులు నేసలొల్కఁగాఁ।
ద్రిభువనరాజ్యలక్ష్మికినతిస్థిరభక్తిరతిన్సరోరుహ। ప్రభవుఁడుఁగైట
భాంతకుఁడుఁ బట్టముగట్టిరిఫాలలోచనున్॥ గీ॥ హరియువినతాసుతుండుదు
గ్ధాబ్ధిసుతయు। సౌగతాదివికారవేషంబులుడిగి। యాత్మవేషంబులువహించి
రనఘవికృత। వేషములుగాశియందువేశ్వేరనిలిచె॥ వ॥ తత్ప్రసంగంబునంది
ర్థంబులుగలిగె నవిమెయ్యవియనినఁ బాదోదకతీర్థంబులుగలిగెక్షీరాబ్ధితీ
ర్థంబుగదాతీర్థంబు లక్ష్మీతీర్థంబుతార్క్ష్యతీర్థంబునారదతీర్థంబుప్రహ్లాదతీర్థం
బంబరీషతీర్థంబుదత్తాత్రేయతీర్థంబుభృగుతీర్థంబువామనతీర్థంబునరనారాయ
ణతీర్థంబువిదారణనారసింహతీర్థంబుగోపీగోవిందతీర్థంబు విశేషతీర్థంబుశంఖ
మాధవతీర్థంబుహయగ్రీవతీర్థంబు లివివైష్ణవతీర్థంబులు॥ మ॥ అలఘుశ్రీనిధిఁ
గాశికాపురిఁ బ్రసంగానుప్రసంగంబులం। దెలియంజెప్పితిఁ గొన్నిలింగము
లనుందీర్థంబులన్నిక్కమై। తిలమాత్రంబునునందుఁదద్విరహితోద్దేశంబు
లేకున్కికిం గలశీసంభవపన్నిదంబుగెలువంగావచ్చుఁ బద్మోద్భవున్॥ వ॥ అని
నవినియగస్త్యుండు మహాత్మా పంచనదీతీర్థమాహాత్మ్యం బెఱిగింపవే యని
నంగునూరుండు॥ సీ॥ వేదశిరుండునావిప్రర్షిభృగువంశసంభవుండు దపంబుస
లుపుచుండఁ। జైత్రోపశుచియునుబాకశాసనుఁగొల్వమానినీమణియెటయే
నిఁబోవ। నయ్యప్సరనుజూచి యమ్మునీంద్రుండుప్రస్ఖలితేంద్రియుండయ్యెఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గదల వెలిఁచి। కనులలోఁ జననమస్కారంబు సేయుచు బ్రత్యవాయమునకు భ
యముఁ బొంది । వెఱకుమని పల్కె తపసి యవ్వీర్యరసము । మెలఁత కుడిచేతి
లోఁ బోసి భ్రమింగుమనియెఁ । బ్రాఁవియది గర్భమై యుప్పుతనయఁ గాంచి। సంయ
మీశ్వరునకు నిచ్చె జనిమె దివికి॥ గీ॥ బాలమెనిమిది యేఁడుల ప్రాయమగుడు।
వెవ్వనికి నిత్తు నిన్నంచు బుసి పలికిన । నయ్యవిశ్వాధికుండైన యతనికిమ్ము । న
న్ననని పల్కెనో యమ్మ నలినవదన॥ వ॥ అనుటయు నమ్మునీంద్రుండు తపోబలం
బునం గాని యట్టిపతి సిద్ధింపఁడు కాశీక్షేత్రంబునం దపంబు సేయుము బాల్యం
బునం దునికు ధర్మంబు సిద్ధించెం గావున ధూతపాపయను నామంబు వహింపు
మనిన మహాప్రసాదంబని యానందకాననంబునందు ఘోరంబయిన తపం బా
చరించిన॥ గీ॥ బ్రహ్మ ప్రత్యక్షమై వచ్చి పద్మనయన । యడుగు వరమన్నఁ బ్రాం
జలియగుచు నింతి । పరమపావనిఁ గాఁ జేయు బ్రహ్మ నన్ను । ధరణిఁ బావనవస్తు
సంతతులలోన॥ వ॥ అని సంగములాసనుండు॥ గీ॥ ధరణిలో మూఁడుకోట్లు నర్థంబు
లెక్క । గలుగు పుణ్యతీర్థంబులు గమలవదన । ప్రతివసించు నురోమకూపంబు
లందు। నిపుడు నిద్దేహమున నునికీ వరంబు॥ వ॥ అని విధాతయంతర్హితుండయ్యె
నొక్కనాఁడు ధర్ముండు దన్నభిలషించి పై బడంగం దలంచిన నవ్విధూతపాప
చేయూ కతలంగిన। గీ॥ జముఁడు శపియించె దానిఁ బ్రస్తరము గాఁగ। దరుణి శ
పియించె జము జడత్వంబుఁ బొందఁ । జంద్రకాంతశిలాంబు నిర్ఝరము సతియు
జడమహానిర్ఝరంబు దాజముఁడునయ్యె॥ వ॥ చంద్రకాంతశిలారూపంబుఁ గై
కొని చంద్రోదయంబున స్రవియించుచు ధూతపాపపుణ్యనదియయ్యె ధర్ముం
డును ధర్మనదంబను పేరఁ బుణ్యనదంబయ్యె వేదశిరుండు నదీస్వరూపిణియైన స
కూఁతురు ధూతపాప నదస్వరూపుఁడైన ధర్మునకు వివాహంబు సేసె గభస్తి
మాలి గభస్తీశ్వరుసన్నిధి మంగళాగౌరి నుద్దేశించి మయూఖాదిత్యతీర్థంబునను
గ్రతపం బాచరించిన నతనికిరణంబుల వలనం బ్రస్వేదంబుద్భవించి కిరణా
నదియనం బ్రారె ధర్మనదంబును ధూతపాపనదియునుం గిరణాతరంగిణియుగం
గాయమునలుఁ గూడనైదునదులు పంచనదంబను పేర బుణ్యతీర్థంబై త్రైలో
క్యప్రసిద్ధిఁ గైకొనియె నిది పంచనదీతీర్థం బీతీర్థంబున నాప్లుతుండైన మాన
వుండు పాంచభౌతికంబయిన శరీరంబుఁ బావనంబు సేసె పంచమహాపాతకంబు
లం బాయుదివోదాసు నుచ్చాటనంబు సేసె కైటభారాతి పంచనదంబునందు వి
శ్రమించె నగ్నిబిందుండను మహామునీంద్రుండొనర్చు నానావిధస్తోత్రంబుల
కుం బరితుష్టిఁ బొంది యిష్టవరంబు గృపచేసె వెండియు॥ గీ॥ అగ్నిబిందుని పేరని
జాహ్వయంబు। గూర్చి మధుకైటభారాతి కూర్మిమిగుల। బిందుమాధవుఁడను

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పేరబెరిమపడసె। నచ్యుతుడుభక్తపరతంత్రుడౌనోకాంచ॥ వ॥ బిందుతీర్థం
బునందుండియగ్నిబిందునకు గోవిందుండానందకాననంబునందుఁ దీర్ఘమాహా
త్మ్యకథన ప్రసంగంబున దానధర్మవ్రతంబులనేకంబులుపదేశించి కరుణావ
శంవదుండై యతనింగనుంగొని యింకనేమియడిగెదవడుగుమనుటయు॥గీ॥అ
ధికసద్భక్తిసంపదనగ్నిబిందుఁ । డచ్యుతునకునమస్కారమాచరించి। పద్మ
లోచనకాశికాపట్టణమునఁ। బ్రతివసించిననీదురూపంబులెన్ని॥ వ॥ మఱియు
భవిష్యద్రూపంబులెన్ని యానతిమ్మనినమధుసూదనుండతనికిట్లనియె॥సీ॥పా
దోదకంబునఁబ్రథమతీర్థంబుననాదికేశవుఁడననధివసింతుఁ। దద్దక్షిణమునశ్వే
తద్వీపముననేను జ్ఞానకేశవసంజ్ఞసంశ్రయింతు । దార్క్ష్యతీర్థమునందుఁదా
ర్క్ష్య కేశవుఁడనై భూజనంబులచేతఁబూజఁగొందు। నందు నారదతీర్థమాతీర్థ
మునఁగేశ వాభిధానుండనై యధివసింతుఁ। గ్రమముతోడనీనాల్గుతీర్థముల
యందు।నమృతతాజ్ఞానతార్క్ష్యమహత్వములను। బ్రహ్మవిద్యోపనిషదర్థపరి
చయంబు। పంచజనులకుఁగలుగు నాప్లవనపరత॥క॥ ప్రహ్లాదకేశవునినను। నా
హ్లాదముతోడ సెవ్వఁడభ్యర్చించుం । బ్రహ్లాదతీర్థముననే।బ్రహ్లాదనతనతనికిత్తు
భవ్యశుభంబుల్॥గీ॥అంబరీషతీర్థంబుననధివసింతుఁ। గేవలంబసనాదిత్యకేశ
వుఁడనఁ। బాతకధ్వాంతవిధ్వంసపాటవమునఁ। జేయుదుశుభంబుతత్తీర్థసే
వకులకు॥ వ॥ దత్తాత్రేయభృగువామననరనారాయణవిదారణ నరసింహగో
పీగోవిందలక్ష్మీనృసింహ శేషమాధవశంఖమాధవహయగ్రీవ కేశవనిర్వా
ణకేశవ త్రిభువనకేశవ జ్ఞానమాధవ శ్వేతమాధవ ప్రయాగమాధవులను
దివ్యమూర్తులుధరించి బహుప్రదేశంబులనుండుదునీతీర్థంబులుమదీయ నా
మ వ్యపదేశంబులం బ్రసిద్ధంబులై యుండు నివి మదీయతీర్థంబులు॥ చ॥
అసఘరహస్యమొక్కటి ప్రియత్నమునన్వినుపింతునీకుస। జ్జనకుఁగానిచెను
ప్పకుముసాధుచరిత్రునకీవు నెన్నఁడుం । బెనుమసనంబునంగలవు పెక్కులు
తీర్థములన్నితీర్థము। ల్ఘనమహిమంబ్రసిద్ధిమణికర్ణికఁబోలవు నిక్కమిం
తయ్యుఁ॥రగడ॥ శ్రీమత్కాశీపుటభేదనలక్ష్మీస్త్రశ్రుతిమణికర్ణికమణికర్ణిక।
యామవతీవరచూడామణికివిహారకమలదీర్ఘికమణికర్ణిక।పాదోదకపంచ
నదాదిమహాపావనతీర్థోత్తమమణికర్ణిక। వేదపురాణాగమవిద్యాపణవీథీ
మాణిక్యముమణికర్ణిక। పంచమహాపాతకతిమిరౌఘవిపాటన రవిమండలి
మణికర్ణిక।కాంచనగర్భహిరణ్యాకమండలు గండూషితజలధరమణికర్ణిక
పంచారించినకైవల్యశుభప్రచయంబులకునుఖనిమణికర్ణిక।పంచకోశము
క్షేత్రాబ్జమధూళీపూరముమణికర్ణిక।బిందుమాధవుఁడనునాకెంతయుఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బేరిమకళాపాత్రిము మణికర్ణిక। మందాకిన్యంభోవేణీభరమధ్య నాభిచక్రము
మణికర్ణిక। నరనారాయణమూర్తిధారియగునాకు విహృతిదేశము మణిక
ర్ణిక। గరుడఖచరవిద్యాధరకిన్నరగంధర్వనిషేవితమణికర్ణిక। ఢుంఢివినాయ
కమదజలమిళనకటుప్రవాహపుష్కరమణికర్ణిక। కంఠేకాలకిరీటవిటంకగ్లా
రుచిచుళుకితజలమణికర్ణిక। మాణికర్ణికంబగుతీర్థంబున మజ్జనమాడిన మాన
వోత్తముఁడు భ్రూణహత్య మొదలైనయఘౌఘము పొడవడఁగించును నిమిష
మాత్రమునఁ। గాశీతీర్థములెన్నియన్నియునుగదలివచ్చి మధ్యాహ్నకాలము
న। రాశిఁగూడి శ్రీమణికర్ణికతీర్థంబునాశ్రయించుఁ బ్రతిదినమ్మును। మధ్యాహ్న
సమాగమమున నేనును మదనధ్వంసియు నంబరమేష్ఠియు। సాధ్యసిద్ధగంధర్వా
దులతోఁ సంసేవింతుము శ్రీమణికర్ణిక। వత్తురు మధ్యాహ్నస్నానమునకు వాసుకిశే
షాదులు భుజగేశ్వరు। లుత్తరవాహినియగు గంగానదికుత్తమభూషణమగుమ
ణికర్ణిక। నిచ్చలుఁ బ్రాతఃకాలము మణికర్ణిక మణికర్ణిక మణికర్ణిక యని। యుచ్చ
రించు మానవుల హస్తములకు సిరికకాయలు మోక్షవైభవము। లొకదానము
కోటిదానసమమై యొసఁగు ఫలము నరునకు మణికర్ణిక। యొకపూర్తము కో
టిపూర్తసమమై యొసఁగు ఫలము నరునకు మణికర్ణిక। యొకయాగము కోటియా
గసమమై యొసఁగు ఫలము నరునకు మణికర్ణిక। యొకధర్మము కోటిధర్మసమమై
యొసఁగు ఫలము నరునకు మణికర్ణిక। యుదయవేళ నెవ్వఁడు మణికర్ణికయుదకం
బునఁ గ్రుంకును మాఘంబునఁ। ద్రిదశులు నమ్మానవునకు సంపాదింతురు సేవాంజ
లులు మకుటముల। మణికర్ణికహరిశ్చంద్రతీర్థమున మానవుఁ డెవ్వఁడు పితృతర్ప
ణములు। ప్రణిదానంబును జేయు నాతనికి భద్రపరంపరలిత్తురు పితరులు। మణి
కర్ణికప్రహద తీర్థరాజతటమధ్యమున హరిశ్చంద్రేశ్వరుఁడన। గణనాథుని భజి
యించువారలకుఁ గామధేనువై యభిమతములొసఁగు। మణికర్ణ్యంతరమున
గాయత్రీమంత్రంబొకమాఱుచ్చరించినను। గణకులుపదివేలమాఱ్లు గాశీ
గాయత్రిజపించిన ఫలమొసఁగును। నొకవంకను గంగాకేశవులను నొకవంక హ
రిశ్చంద్రమంటపిని। సకలుష మానస మణికర్ణికతీర్థావధి సీమంబులుగా నెఱుఁ
గుము। యావజ్జీవంబగ్నిహోత్రవిధి యాచరించినట్టి ఫలముగలుగుఁ। బా
వకునందుప మణికర్ణికనొక భవ్యాహుతిఁ వోసినమాత్రంబున। నుపమణికర్ణి
క నాజ్యతిలాహుతి హోమవిధానము మానవవర్యున। కపరిమితంబై నిరతిశ
యంబై యక్షయ్యంబగు ఫలము ఘటించును। చక్రపుష్కరిణియను నామమునఁ బ్ర
శస్తి వహించినయది మణికర్ణిక। చక్రనేమిచంక్రమమునఁ దిరిగెడు సంసృతికి నివిడు
గర మణికర్ణిక। శివుఁ గాశీపతి విశ్వనాయకుని సేవింపఁ దలంపెత్తినయప్పుడు ద్రవ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రూపంబుపరిత్యజించిననితారూపముఁదాల్చునుమణికర్ణిక।ప్రత్యక్షంబైపుణ్య
పురంధ్రీభావంబు భజించినసమయంబున।నత్యంతమనోహరహావభావాభిరామ
యగుశ్రీమణికర్ణిక। నాలుగుభుజములు వాలికకన్నులునయనాన్వితమగుఫా
లభాగమును। బాలేందుకళామధ్యంబునసితభసితంబుధరించునుమణికర్ణిక। క
టకహారకేయూరమేఖలాకంకణాదిభూషణభూషితయై।కుటిలాలకములమీఁ
దఁజిన్నిపువ్వుఁగుత్తరించునచ్చగమణికర్ణిక।బహుకల్పాంతంబులుసరిగడచిన
పంద్రెండేఁడులచిన్నప్రాయమున। జహదజహద్వ్రీడంబగుచేతస్సంపుటము
వహించునుమణికర్ణిక । యొకచేనిందీవరమాలికయును నొకచేమాదిఫలం
బుఫలంబును। ప్రకటితంబుగనుదోఁడయింయంజలి బంధంబువహించునుమణి
కర్ణిక। పద్మసమానంబగునాననబింబముచేనొప్పెడునదిమణికర్ణిక । పద్మరా
గమాణిక్యంబులనగుపలువరుసలుగలయదిమణికర్ణిక। పడమరముఖమైనాసా
శిఖరముపైనిష్కళంకంబగుచూట్కులెసఁగ । నుదురాజకళాభరణునుల్లమున
సువీక్షించును శ్రీమణికర్ణిక। కన్నియగేదఁగి పూరేకుఁగబరికాభారమునం
దురుమణికర్ణిక। చిన్నిపూఁపచన్నులవలిపెపుకంచెల ధరియించునుశ్రీమణిక
ర్ణిక। మణికర్ణికచింతామాణిక్యముమణికర్ణికబృందారకధేనువు।మణికర్ణికకల్ప
ద్రుమువాపికమణికర్ణికసిద్ధరసస్యందము । శ్రీమణికర్ణికయణిమాదిమహాసిద్ధి
కారణముసేవకకోటికి। శ్రీమణికర్ణికనగ్నిబిందుముని సేవింపుముపుణ్యాత్ముఁడ
వర్యోదు॥ వ॥ మణికర్ణికాతీర్థంబునకవాగ్భాగంబునం బాశుపతతీర్థంబందుఁబ
శుపతీశ్వరుండు లింగరూపధరుండై పశుపాశమోక్షంబు సేయుఁ బాశుపతతీ
ర్థంబునకుంబురోభాగంబున రుద్రావాసతీర్థంబాతీర్థంబునకు రుద్రేశ్వరుండ
ధిదేవతరుద్రావాసతీర్థంబునకుయామ్యదిగ్భాగంబున విశ్వతీర్థంబందు విశ్వనా
థుండు విశ్వాభిధానయగు గౌరితోఁగూడి విశ్వపూజ్యుండై యుండు విశ్వతీ
ర్థంబునకుసంగడిమోక్షతీర్థంబు మోక్షేశ్వరునకుసమీపంబున నవిముక్తేశ్వ
రుండవిముక్తేశ్వరునకుసమీపంబునఁ దారకతీర్థంబందుఁదారకేశ్వరుండు సం
సారతారకుఁడధివసించుఁ దారకతీర్థంబునకుసమీపంబునస్కందతీర్థంబుస్కాం
దతీర్థంబునకు నవ్వలఢుంఢితీర్థంబు ఢుంఢితీర్థంబునకుసమీపంబున భవానీశంక
రతీర్థంబు॥ సీ॥ మణికర్ణికాతీర్థమధ్యవీథికి సాఁగి శ్రీపాశుపతతీర్థసీమఁగడచి । శ్రీ
రుద్రతీర్థపశ్చిమభాగముననేగి విశ్వతీర్థంబు వెన్వెంటమెలఁగి । మోక్షేశ్వరస్థా
నసూర్ధన ర్త్మముదాఁటి తారకబ్రహ్మతీర్థంబుగడచి। బాహులేయక్షేత్రప
దమునుల్లంఘించి ఢుంఢిరాట్తీర్థోపకంఠ మొరసి।భవతిభిక్షాంప్రదేహియన్నలు
కుపలికి। వటువుసాఁచినకాశికాపదమునందు। నాఁకొనినవారికిడుసుధాహారభి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క్షు। గొంకిణంకణములుఘల్లుఘల్లుమనఁగ। మ॥ నియమంబొప్పఁగఁగాశికాపురి భవానీశంకరుల్ విష్టపత్రయముంగాతురు తల్లిదండ్రులగుచు న్దాక్షిణ్యామొప్పంగఁబ్ర। త్యయమేతద్విషయంబునం దెలియఁగా దాయప్పుమధ్యాహ్నమ। క్షయభిక్షాన్నము వెట్టుచుందురుబుభుక్షాక్షీణమర్త్యాళికిన్॥ గీ॥ గృహము వారాణశిసీమగృహిణిగౌరి। విశ్వనాథుండుగృహమేధి శాశ్వతుండు। పరమకారుణ్యనిధులుదంపతులుండారు। మునికినప్పుడుసిద్ధించుమోక్షభిక్ష॥ వ॥ భవానీతీర్థంబునకు సమీపంబునజ్ఞానతీర్థంబు జ్ఞానవాపీసమీపంబున జ్ఞానేశ్వరు సేవించిననరుండు జ్ఞానవంతుండగుజ్ఞానతీర్థసమీపంబున శైలాదితీర్థంబు శైలాదితీర్థసమీపంబున నందితీర్థంబు నందితీర్థంబున కవాగ్భాగంబున విష్ణుతీర్థంబందేను సన్నిహితుండనైయుండుదు నాతీర్థంబునకవాగ్భాగంబునం బితామహతీర్థంబు పితామహతీర్థసమీపంబున నాభితీర్థంబు నాభితీర్థసమీపంబునబ్రహ్మనాదతీర్థంబు స్వర్గద్వారసన్నిధి భాగీరథీతీర్థంబు తద్దక్షిణంబున ఖరతీర్థంబాతీర్థదక్షిణంబున మార్కండేయతీర్థంబు మార్కండేయతీర్థసమీపంబున వసిష్ఠతీర్థంబు వసిష్ఠతీర్థసమీపంబున నరుంధతీతీర్థంబు వసిష్ఠతీర్థంబునకు యామ్యదిగ్భాగంబున నర్మదాతీర్థంబు తత్సమీపంబునం ద్రిసంధ్యాతీర్థంబు తత్సమీపంబున యోగినీతీర్థంబు తత్సమీపంబుననగస్త్యతీర్థంబు తత్సమీపంబున గంగాకేశవతీర్థంబు తత్సమీపంబున వైకుంఠమాధవతీర్థంబు తత్సమీపంబున వీరమాధవతీర్థంబు తత్సమీపంబునఁ గాలమాధవతీర్థంబు తత్సమీపంబున నిర్వాణమాధవతీర్థంబుతత్సమీపంబునమహాబలనరసింహతీర్థంబు తత్సమీపంబునజ్వాలాజాలనరసింహతీర్థంబుతత్సమీపంబునఁగోలాహలనరసింహతీర్థంబుతత్సమీపంబునమహాభయనరసింహతీర్థంబు తత్సమీపంబుననత్యుగ్రనరసింహతీర్థంబుతత్సమీపంబునవికటనరసింహతీర్థంబు తత్సమీపంబుననంతవామనతీర్థంబు తత్సమీపంబునదధివామనతీర్థంబుతత్సమీపంబునఁదామ్రవారాహతీర్థంబు॥ సీ॥ వారాశరంబులోవటపత్రశయనుఁడౌయబ్జనాభులునూఱునైదుపదులు। తరిగొండకమ్మతాబ్ధిఁద్రచ్చుచోఁగుదురైనముచుకచ్ఛపములునూఁడుపదులు। సోమకాసురుఁజంపిశ్రుతులుదెచ్చివిధాతకర్పించునట్టిమత్స్యములిరువది। ధర్మగోపాలవేషమున వ్రేపల్లెలోవిహరించు కృష్ణులువేలసంఖ్య। పరశురాములుముప్పఁద్రుభానుకులులు। రాఘవేశ్వరులేకోత్తరంబుశతము। విష్ణురూపుఁడనొకఁడ నేవినుమునీంద్ర। కాశికాపట్టణంబైదుక్రోశములను॥ గీ॥ శంఖపద్మగదాఖడ్గసంయుతుండు। ననఘుమధుసూదనాహ్వయుండైననన్నుఁ। గమలమునుశంఖమునుజక్రగదలుదాల్చి। నట్టినన్నునసం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కర్ణుండం(డుబుధులు॥ గీ॥ శంఖకౌమోదకీచక్రజలజపాణి । నైననన్నుదా
మోదరుండం(డుబుధులు । శంఖచక్రాంబురుహగదాసహితునన్ను । వామ
నుండందు రాగమవ్యాప్తమతులు॥ గీ॥ పాంచజన్యంబుగదయునుజంకజంబు।
చక్రమునుదాల్చి ప్రద్యుమ్న సంజ్ఞదాల్తు । శంఖఖడ్గగదాంభోజసహితున
న్ను। విష్ణుఁడందురువిజ్ఞానవిమలహృదయ॥ గీ॥ శంఖచక్రగదాఖడ్గ సహితున
న్న । మాధవుండం(డుమేధాసమగ్రమతులు । శంఖగదలునుజక్రాంబుజము
లుదాల్చు। నన్నుఁబురుషోత్తముండం(డునున్నదురిత॥ గీ॥ శంఖకౌమోదకీ
పద్మచక్రధరుని। ననుజనార్దనుఁడనుచుఁజెప్పనుబుధాలి। శంఖచక్రగదాంభో
జసహితునన్ను। విశ్వవినుతచరిత్రగోవిందుఁడం(డు॥ గీ॥ శంఖపద్మగదాచక్ర
సహితుఁడైన। యట్టినన్నుఁద్రివిక్రముఁడం(డుబుధులు। శంఖమునునంబుజం
బునుజక్రగదలు। దాల్చుననుఁజెప్పుజగముశ్రీధరునిఁగాఁగ॥ వ॥ శంఖగదాప
ద్మంబులహృషీకేశుండును శంఖచక్రపద్మగదల నృసింహుండును శంఖగదా
పద్మరథాంగంబులనచ్యుతుండును శంఖాసిగదాపద్మచక్రంబుల వాసుదేవుం
డును శంఖపద్మగదాచక్రంబులనారాయణుండును శంఖపద్మచక్రగదలం బ
ద్మనాభుండును శంఖగదాసికమలంబుల నుపేంద్రుండును శంఖచక్రపద్మగ
దలహరియును శంఖగదాపద్మచక్రంబులఁ గృష్ణుండునుం బ్రకాశింతురివిమ
దీయదివ్యమూర్తి భేదంబులని యానతిచ్చి కార్యాంతర వ్యాసంగంబున
నూధవదేవుండంతర్ధానంబుసేసె నగ్నిబిందుండునుంజరితార్థుండై బిందుమా
ధవదేవునియందు నేకీభవించె నిదిబిందుమాధవాగ్నిబిందుమాధవసంవాదం
బనునితిహాసంబిదివిన్నునుంబఠించినను వ్రాసినను మానవులకు భోగమోక్షము
లుసిద్ధించుననినం గుమారున కభివాదనంబుసేసి కుంభసంభవుం డిట్లనియె॥
సీ॥ పార్వతీనందనపాంచజన్యధరుండు విష్ణురాజును శ్రీయువేలువేల। వివి
ధమాయోపాయ వేషభాషాదులభ్రమియించి కాశికాపట్టణమున। నుఙ్కది
వోదాసునుచ్చాటనముసేసి యామేలువార్తమంధాద్రినున్న । హరునకుఁ
జెప్పిపంపిరిహరుఁడునువచ్చెఁ గాశికానగరికిఁగరమువేడ్క । వచ్చిపేరోలగం
బుండి వరుసతోడ। యోగినులభానువిధిఁబ్రమథోత్కరంబు । హరినిలక్ష్మివి
నాయకునాదరించి। భువనసామ్రాజ్యపట్టంబుపూనెనంట॥ వ॥ సామాన్యం
బున సంక్షేపరూపంబుగావినుటంజేసి తద్వృత్తాంతశ్రవణంబునందు నాకుం
దృప్తిచాలకున్నయదివిశేషంబుగావిస్తరించియానతిమ్ము కాశీమాహాత్మ్యం
బునకుందక్కినవృత్తాంతంబులానుషంగికంబులు ఈవృత్తాంతం బధికాంబు
గదాయనుటయు నత్యంత సంతుష్టాంతరంగుండై గాంగేయుండు కుంభసం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భవునకిట్లనియె॥ ఉ॥ కైటభదైత్యవైరియధికంబుగ నేర్పునమన్నఁ జేనిక
చ్చాటనమాచరించి తనబంటుఖగేంద్రునిఁ బంచెఁ గ్రమ్మఱన్। హాటకలేఖదా
నునుగజాస్యుఁ డులక్ష్మిఁ గ్రియుఁ జేసినట్టికై । లాటమునన్ ఘటిల్లెసకలార్థముదే
వర యాజ్ఞ పెంపునన్॥ వ॥ అగుచుసంతోషపద్ధతిలిఖించి గరుత్మంతునిచేతికి
చ్చిపంచిననతిత్వరితగతిలవణేక్షుసురాసముద్రంబులుదాఁటికుశద్వీపంబుఁ డాసి॥
శా॥ తథ్యానవ్యవధానమానసునిమంథక్ష్మాధరాధిత్యకా। మధ్యాధ్యాసితుశం
భుడగ్గఱె గరుత్మంతుండు గార్యార్థసం । సిద్ధిత్వంబునుదీర్ఘపక్షయుగవిక్షేప
ప్రభేదంబుచే। నథ్యాహార్యముగానిశంకుశమహాహంకారధీరోద్ధతిన్॥ వ॥ డాసి
యంతంతసాష్టాంగదండప్రణామంబులాచరించి చేరవచ్చినందికేశ్వరునిచేతికి
సందేశప్రతికయిచ్చి సమీపంబున బద్ధాంజలియైయుండ విదితదివోదాసవృ
త్తాంతుండై మృత్యుంజయుండు గాశీపట్టణంబునకుం బయనం బగుటయు॥
ఉ॥ ఎత్తిరిటెక్కెయంబులును నెల్లలునంబరవీథిదీటుకో। నొత్తిరిశంఖకాహ
ళము లూఁదిరిశృంగళసంశకాండముల్। మొత్తిరిదుందుభుల్ ప్రమథముఖ్యు
లుహర్షితచిత్తవృత్తులై। యత్తఱిఁగాశికానగరి యానమహోత్సవజృం
భణంబునన్॥ వ॥ అప్పుడునందికేశ్వరుండు॥ సీ॥ ఏనుంగు లెనిమిదివృషభంబు
లెనిమిదితురగంబు లెనిమిదిహారు లెనిమిది। గంగాతరంగిణీకాళిందిరీపలుసా
యంబు రేపుసుజక్రయుగము। ధవళాతపత్రంబు తారకావర్తంబురజితంబు
మొలలతారాగణంబు। ప్రణవంబుమునికోలపాదపీఠంబుగాయత్రివేదంబుస
ర్వాంగరక్ష। ద్వారసంరక్షకులుదీప్రధామవిధులు। మార్గదర్శకమామ్నాయ
మండలంబు। గానమున్నతమగుశతాంగంబుపన్ని। ప్రాంగణంబుననిల్పెశివా
దనుతుండు॥ వ॥ విశ్వేశ్వరుండునుగైసేసి భవానీసహితుండై యుద్ధివ్యస్యందనం
బెక్కె ముప్పదిమూఁడుకోట్లదేవతలును గోట్యయుతద్వయప్రమథగణంబు
లును నవకోటిమర్గలును గోటిభైరవులును గోటికుమారు లేడుకోట్లవినాయ
కులు షడశీతిసహస్రమునులు నందఅగ్రహ మేఘులును మూఁడుకోట్లుపాతా
ళతలభుజంగంబులును రెండుకోట్లు దైత్యదానవులు నష్టాయుతగంధర్వులు
సుగోట్యర్ధలక్షరాక్షసులును బదివేవురువిద్యాధరులును నలువదివేలప్సరస
లు నెనిమిదిలక్షలుగోమాతలును షణ్ణవత్యయుత సుపర్వులును సప్తసాగరం
బులును నెనిమిది వేలుకిన్నరులును మున్నూఱువనస్పతులును గొలిచిరావా
యువేగంబున ముహూర్తమాత్రంబుననభోమార్గంబునంజని కాశిఁ బ్రవేశిం
చె నప్పుడుగోమాతలుదుగ్ధవర్షంబులుగురిసిరి జైగీషవ్యుండనుమహామునీశ్వ
రుండు వేదార్థసారంబులగు కైవారంబులం బరమేశ్వరుం బ్రస్తుతించె నప్పర

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మేశ్వరుండు జ్యేష్ఠమాసంబున శుక్లపక్షంబునఁ జతుర్దశినాఁడు ప్రవేశించెన
దికారణంబుగా జ్యేష్ఠస్థానంబనుతీర్థంబును జేగిషవ్యస్తోత్రంబు గారణంబుగా
జేగిషవ్యతీర్థంబును గోమాతృ దుగ్ధవర్షణంబుగారణంబుగా క్షీరోదతీర్థంబు
నుంగలిగెనిట్లు కాశీపట్టణంబుప్రవేశించి॥ గీ॥ బ్రహ్మవిష్ణువిహిత పట్టాభిషి
క్తుఁడై। జగములెల్లఁగొల్వఁజంద్రధరుఁడు। గారితోడఁగూడఁ బేరోలగంబు
న్న। వేళవచ్చెఁగాశివిప్రగణము॥ అందు॥ సీ॥సంస్తుతించిరి బహ్వృచప్రపంచం
బులనొకకొందఱనుతిం
చిరాశ్యాకళత్రునధ్వర్యుశాఖ। శివునిఁబ్రశంససేసిరియొకకొందఱుసద్భక్తిమై
సప్తసామములను। సర్వజ్ఞుఁబొగడిరథర్వవేదంబున నొక్కకొందఱు ప్రసం
గోచితముగఁ। గాశికాతీర్థవాసులుగర్మకరుల। భూతిరుద్రాక్షధారులఁబుణ్య
నిధుల। నందఱినిఁజూచి కరుణాసమగ్రబుద్ధి।నిట్టులనియానతిచ్చెవిశ్వేశ్వరుం
డు॥ గీ॥ సేమమేవిప్రులారయనామయంబె। పరమమాహేశ్వరాచారనిరతు
లార। కుశలమే కాశికాతీర్థకోటిదివ్య। లింగపూజైకతానాంతరంగులార॥
వ॥ అనినవినిమందాకినీతీర్థంబు హయతీర్థంబు మత్స్యోదరీతీర్థంబుకపాల
మోక్షతీర్థంబు నాదిగాఁగల తీర్థంబులనుండియే తెంచిన బ్రాహ్మణోత్త
ములుమృత్యుంజయునకు నమస్కరించి యిట్లనివిన్నవించిరి॥ గీ॥ అసియువ
రుణయుఁగూడినయంతనుండి। సంమేశ్వరతీర్థదేశంబుదాఁక। గగనగంగా
తటంబునఁగదలకుండు। తీర్థవాసులమమృతదీధితికిరీటి॥ గీ॥ పదియునేఁబది
వేలునుబంచశతియు। నెనుబదియునైదుసంఖ్యలయిండ్లవార। మాశ్రితులు
గాశికాపురియస్మదీయ। లీశపల్లేరుదుడిచిపాడెక్కినారు॥ వ॥ అనియనంతరం
బయాశీర్వదించియార్ద్రాక్షతంబులుచల్లి. మంగళసూక్తంబుల సంస్తుతించి
బ్రాహ్మణులు ప్రబద్ధకరసంపుటులై దేవాభవదీయకటాక్షవిక్షేపసంభూత
ప్రభూతానుకంపాసంపత్తిగలుగ మాకు సేమంబనామయంబు గుశలంబేమి
భ్రాంతియుదియునుంగాక॥ క॥ వృషభగమనభవదాళీ। విషవృషితనిషేకజని
తవిషమదశాదు। ర్విషహాప్మదోషసర్వం। కషములుకాశీసమీపగంగా
మృతముల్॥ వ॥ అనినవిని పినాకిదానునుం గాశీనామాక్షరద్వయంబు గరా
మృతంబనియును గాశీక్షేత్రధూళిత్రసరేణువులు సర్వాంగరక్షలనియును
గమనాసనస్వప్న జాగరణంబులం గాశీనామస్మరణంబు పాపంబులఁ బాపం
జాలుననియును బ్రహ్మాండగోళంబునంగలతీర్థజాలంబులెల్లను గాశీక్షేత్రంబు
నంబంచక్రోశంబునవసించియుండుననియును గాశినిర్వాణమాణిక్యఖనియని
యును గాశిమోక్షలక్ష్మీనివాసకుశేశయంబనియును గాశి సంసారబీజాంకు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రమగుభూమియనియునుంగొనియాడి తానునమ్మహీసురులు గొంత్రతడవభీష్ట
గోష్ఠీవినోదంబులం బ్రొద్దుపుచ్చి వారుచూడంజూడ నంతర్హితుండై దివ్య
భవనాంతరంబైన జ్యోతిర్లింగంబునం దంతర్భవించె బ్రాహ్మణులు నిజని
వాసంబులకుంజని రిదివృషభధ్వజావిర్భావంబనునుపాఖ్యానంబుభోగమోక్ష
ప్రదాయకంబు॥ ఉ॥ పంచసహస్రలింగములుభాసురమూర్తులు జ్యేష్ఠనాథతీ।
రాంచల భూమియందు స్రబణతాఖిలనిర్జరముఖ్యమండలీ। కాంచనమౌళిరత్న
... కిరీటాంఘ్రులి। భ్యంచితభోగమోక్షవిభవాకరముల్గలశ్రీ
... వా॥ వ॥ అవిమొయ్యవియనిననాదిత్యలింగంబువరచానేశ్వరలింగంబు
...డవేశ్వరలింగంబు మంకిణేశ్వరలింకంబుజానుకేశ్వరలింగంబు సుమంతీ
శ్వరలింగంబు భారద్వాజేశ్వరలింగంబు వాజపేయేశ్వరలింగం బగ్నివర్ణేశ్వ
రలింగంబు భృగివేశ్వరలింగంబు మత్స్యేశ్వరలింగంబు కుక్కుటేశ్వరలింగం
బు పర్ణాదేశ్వరలింగంబు సక్తుప్రస్తేశ్వరలింగంబు మండూకేశ్వర లింగంబు
బాభ్రివేశ్వర లింగంబు వచనేశ్వరలింగంబు కళింబేశ్వరలింగంబు క్రోధనే
శ్వరలింగంబు శంఖుకేశ్వరలింగంబు కుండలేశ్వరలింగంబు కంఠేశ్వరలింగం
బు తుంబురు నారదేశ్వర లింగంబు మతంగేశ్వర మాగధేశ్వర జతుకర్ణేశ్వర
జంబుకేశ్వర చారుధీశ్వరజలేశ్వరకాళేశ్వరగాలవేశ్వర మహాలింగంబులాది
గాఁగల మహాలింగంబులు వెండియు॥ సీ॥ ఒక్కనాఁడుభవానియుబుసుపో
కకుఁబైఁడిజలపోసనముకసీసంపుపట్టు। బంతిగుట్టిమభూమిఁ బాణిపల్లవమున
నాస్ఫాలనముచేయుచాడుచుండ। నప్పుడంబరవీథినసురలిద్దఱుగంటుక క్రీడస
లుపునగ్గౌరిఁజూచి। ప్రమథవేషముదాల్చి పట్టంగవచ్చిరి కనుసన్న చేసిశంక
రుఁడుచూపఁ। బర్వతాత్మజయక్కూట పారిషదులఁ। జంపెనచ్చెండుసనయు
రక్షసులులవైచి। కపటదైత్యులఁబరిమార్చెఁగందుకంబు।కందుకేశ్వరుఁడనఁ
గాశిఁగాంచెమహిమ॥ వ॥ ఇదికందుకేశ్వరసంభవంబు॥ సీ॥ దండభూతా
ఖ్యతీర్థముననందుదుందుభి నిర్హ్రాదుఁడనుయామినీచరుండు। ప్రహ్లాదమామ
యప్పాపిదేవతలకు నహితంబుగానధ్వరాంశదాత్మ।లైనవిప్రులఁజంపఁబూని
కాశికివచ్చిశివరాత్రియందుఁ దక్షేత్రవాసి। యొక్కవిప్రుఁడుశశాంకోత్తం
సుఁబూజింపఁ బులివేషముధరించిపాంచెఁగరవ। నతఁడుపూజించువృషభాం
కుఁడదియెఱింగి। చంపెనాదైత్యునొఱలంగఁజక్కనిఱికి। పుండరీకంబుఁజంపి
యుఖండపరశుఁ। డుండెఁగాశినివ్యాఘ్రేశ్వరుండనంగ॥ వ॥ వెండియుజ్యేష్ఠే
శ్వరు సమీపంబునఁ గుక్కుటేశ్వర పితామహేశ్వర గదాధరేశ్వరవాసుకే
శ్వర కపాలభైరవ మహాతుండవృషభేశ్వర సాగరేశ్వర గండేశ్వర దుంద

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మాలేశ్వర కర్కోటకేశ్వర సంప్రతీశ్వర తుండికేశ్వర మండలేశ్వరులు ది
వ్యలింగంబులు భజించువారికి భోగమోక్షప్రదాయకంబులు॥ సీ॥ ఒకనాఁడు
మునివర్యుఁ డుర్వీధరేంద్రుని రొమ్ముఁ గూర్మినాజయునికిఁ దెలఁచి। పేదజీవనమయ్యె
బిడ్డకు రాఁగుండె వాఁడవు గానని వాయురయువు। కాశి నెట్లున్న క్షేత్రమ లాయతే
క్షణ దర్శించి వచ్చుట తగవు గాదె। మొలనాఁగ పుట్టిన యింటివారలు దన్ను నర
యకుపేక్షించు నపుడె వెగడు। సకలబహుసంపదలతోడ సరిగియతఁడు। క్రతు
భుగీశ్వరుపురలక్ష్మి సతిశయించు। తత్పురముఁ జూచి శివుఁ జూచి తనయఁ జూచి।
తెలిసి యర్వీటలింగప్రతిష్ఠ సేసె। వ। శైలాధిపతిప్రతిష్ఠితంబైన యాలింగం
బు శైలేశ్వరలింగంబు॥ ఉ॥ అంబికకెంచుఁ దెచ్చిన మహామణిసంఘము పోఁ
కపోసియ। య్యంబుజహస్తయానలినయద్రికులాగ్రణి నిల్పె రత్నలింగంబు మ
హాప్రమాణమునఁ గాశికనుద్ధతినేఁడు నింద్రచాపంబులనీనుచు స్వెలుఁగు శాఖ
ష్ణామలం దపరాహ్ణవేళలన్॥ గీ॥ చిత్తగింపుమనాదిసంసిద్ధమైన। యొక్క పు
ణ్యేతిహాసము వ్యాసచరిత। శిశిరగిరిరాజసంప్రతిష్ఠితవిశుద్ధ। రత్నలింగేశుమహి
మ విభ్రాజితంబు॥ సీ॥ కాశికానగరంబు వేశవాటికలోనఁ గర్పూరతిలకనా
గణికయొకతె। యసమసాయకునియూ అవపుష్పబాణంబు రత్నేశునాస్థానరం
గభూమి। గుండలీనృత్తంబు గోహళాద్యాచార్యమతభేదములఁ జేసి మార్గసర
ణి। జారికాకరణాంగహారరేచకములభ్రమరికావళులనర్తనగతులను। నాడి
మెచ్చించు నెట్టిచోద్యంబు తరుణి। మీనకేతనహరుఁ డెట్లు మెచ్చు నట్లు। తా
నుదాండవవిద్యాప్రధానగురుఁడు। లలనపార్వతిసుకుమారలాస్యజనని॥ వ॥ ఇ
ట్లు పరమేశ్వరునారాధించి యనంతరంబ యొక్కనాఁడు గార్యాంతరవ్యా
సంగంబున సన్న్యాసవేశంబునకుం బోయి విధివశంబునఁ గాలధర్మంబు నొంది ప్రా
గ్భవీయంబైన యీశ్వరారాధనసుకృతంబునం జేసి గంధమాదనంబున వసు
భూతియను గంధర్వరాజునకుం బ్రభవించి రత్నావళియను పేర రూపలావ
ణ్య విభ్రమవిలాసంబులకు నావాసంబై పూర్వజన్మవాసనావశంబునఁ గాశి
కానగరంబున రత్నేశ్వరుం బ్రతిదినంబునుం గొలిచి నిజనివాసంబునకుం బోవు
చుండు॥ గీ॥ ఇద్ధకరుణాన్వితుండు రత్నేశ్వరుండు। తన్ను ననిశంబు గొలుచు గం
ధర్వసుతకుఁ। దనకు సేవకుఁడైన పాతాళరాజు। శేషకులు రత్నచూడును జేసెఁ
బెండ్లి॥ గీ॥ దండకహారంబుకలలోనఁ దరుణిఁ గూర్చెఁ। గాంతికలలోన దండకహా
రంబు నునుచు। నెట్టివేడుకకాఁడొ రత్నేశ్వరుండు। దంపతులఁ జేయఁ దాకను
జలముకానియొ॥ క॥ లీలాకైవల్యవినో। దాలంబంబగుచు లోకయాత్రావి
ధులం। బాలించు మనుబుసుపోకకు। హాలాహలగళుఁడు కాలయాపనబుద్ధిన్॥

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ॥ రత్నలింగేశ మందిరప్రాంతభూమి। రత్నచూడాఖ్యుఁడగు భోగిరాజు పేర।
రత్నచూడాహ్వయంబు తీర్థంబు వెలసెఁ। గాశికాస్థానమునయందుఁ గలశజన్మ॥
వ॥ ఇంకఁ గృత్తివాసస్తీర్థమాహాత్మ్యంబు వినుమొక్కనాఁడు కాశీప్రవేశవి
ష్కంభంబున గంభీరకంఠగర్జితఘోషంబున జలదంబులం జాతకవ్రాతంబు
ను భువి శిఖండిమండలంబును నొండొండ నుల్లసిల్లం జేయుచు సముల్లసత్క
దంబకుసుమకేసరవాసనాసంపాదిత మదసుధాసార సౌరభ్యంబున దశదిశా
భోగంబులు భుగులుకొని మూర్ధోద్ధూళనంబున బ్రహ్మాండఖండంబు దళనకు
లిశకోటికి తప్పదించు భంగి సంగీకరించుచు సముద్దండ శుండాకాండ గండూ
షితోక్షితంబగు విబుధనిర్ఝరిణీపాథఃపూరంబునఁ బయోధరవీధిచక్రంబు
వీడ్కొలుపుచు జరణఘట్టనంబునం బుడమిం గదిసివినంగపటకిటిజరఠకమఠ
భుజగపరివృఢులు గూడి గిల్లంబడఁ గఠోరచూత్కారపవనధారాభిఘాతంబు
నజీమూతవ్రాతంబు చెదరి పఱవఁ గర్ణతాళదుందుభిధ్వానంబుల కుధరగ
హ్వరక్రోడంబులం బ్రతిధ్వనులం బుట్టింప నుచ్చకుంభకూటాట్టాలకంబగుట
గర్వంబునకు నివాసదుర్గంబును శీకరాసారశిశిరంబగుటం గ్రోధంబునకు సీహా
రధారాగృహంబును దానప్రవాహంబులకుఁ బ్రావృట్కాలంబును దర్పాం
ధకారంబునకుఁ గాళరాత్రిసమయంబును నైన యానంద కాననంబున నవష్టం
భసంరంభ విజృంభణంబున॥ స్రగ్ధర॥ చిం చెం జెండాడె మట్టెం జదిమి విఱిచె
గ్రొచ్చెన్ విఘట్టించెదం చేన్। ద్రుంచెన్ జక్కాడె మోదెన్ దొడసెఁ గెడ
సెనత్యుగ్రశక్తిన్ గాశికాపూః పంచక్రోశీధరిత్రీపరిధిఁ గరిసుర ప్రత్యనీకుండు హే
లా। సంచారోదగ్రభంగిన్ జలముగొనివనీ సౌధవప్రాట్టవీథుల్॥ మఱియు॥
సీ॥ భారభూతేశ్వరప్రాకారగోపుర ప్రఘణభూములమద ద్రవముఁ గురియ।
ఘర్షించి గండభాగము ఘుష్టాల్కాదిత్యభవనోపకంఠాంఘ్రిపంబు శాఖ।
ధూత్కారమొనరించి ద్రుమిచండపతి మేను దొండంబు దుప్పర దొప్పదోఁ
చు। సలుపువప్రక్రీడ శంఖుకర్ణేశ్వర స్థానమాణిక్యపాషాణవేదిఁ। బాఱెంబా
ఱఁగ వేతాళప్రమథకోటి। గర్జ సేయు భూతంబులు గళవళింప। మలయుఁ గాశీపు
రంబులో మాఱులేక। దనుజహితజయభాసురుఁడు సింధురాసురుండు॥ క॥ గజ
దైత్యుఁ డివ్విధంబున। గజబిజ సేయంగఁ గాశికానగరమునం। బ్రజనితభయకం
పమునం। బ్రజ హాహారవపాతుస్త్రీళ్ళ భంగిం జెలఁగెన్॥ ఉ॥ క్రొవ్వునఁ గన్నుఁ గా
నకయుఁ గుంజరదైత్యుఁడు విక్రమోద్ధతిం। జివ్వకుఁ జేయ నాచితనుఁ జేరఁగవచ్చి
నలోచనంబులన్। నవ్వుచుఁ గాశికానగరనాథుఁడు విశ్వవిభుండునైన చెందా।
నెవ్వఁడ యాతుధానపతి నేలయుకాలహసం దిరిశూలమున్॥ గీ॥ ఆత్రిశూలా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యుధంబులీవాఁ త్రిశూలకోటి। భాశ్చటాభాసురముగుం భవదము నాటి రక్తధా
రలతోనయా రాక్షసేంద్రు కలుషములు గాల్చియే తెంచెఁ గ్రమ్మఱంగ॥ వ॥ అ
ప్పుడు నిర్మలాంతరంగుండై యారాక్షసేంద్రుండు విరూపాక్షు ననేకప్రకారం
బులం బ్రస్తుతించిన బ్రసన్నుండై విశ్వేశ్వరుండు గజాసురు వరంబు వేఁడు
మనిన నాదైత్యుండు మృత్యుంజయునకిట్లనియె॥ ఉ॥ పుట్టినవారికిన్ని యతిము
ల్మరణంబులు విశ్వనాథనా। యట్టికృతార్థుఁడెవ్వఁడు చరాచరవిశ్వవిధాతసృ
ష్టికిం। బట్టపురాజనానతసుపర్వకిరీటతటీవిటంకసం। ఘట్టితపాదపీఠునినుఁగం
టిఁ జుదిం గరుణాపయోనిధీ॥ గీ॥ అమరవందితశూలాయుధమునఁ జేరి। నొం
డలు దిత్తొల్చితోలు పచ్చడము చేసి। యుత్తరాసంగముగఁ జేసియుండవలయు।
నోడిగిలి రక్తబిందువులుట్టిపడఁగ॥ ఉ॥ అంధకవైరి నామొదఁ దయాగుణసంప
దగల్గనేనిని। స్కంధమునొందనాయొడలి చర్మము పాయక యుండుఁ గాక దు।
ర్గంధము లేక కర్కశము గాక చివుంగక వెండికొండపైఁ। గంధరఖండమున్న
మొసకంబున నీవర మేవరించెదర్॥ వ॥ అనిసింధురాసురు గోరినవరంబిచ్చి
యంధకవైరి కృత్తివాసుండయ్యె నదిగారణంబుగాన త్తీర్థంబు కృత్తివాసతీ
ర్థంబన విషమభవకలుషవిషనిషేకభంగజాంఘులికంబైన గగనగంగాతీరంబు
నం బరమఖ్యాతిగైకొనియె ననంతరతీర్థంబులాకర్ణింపుము॥ మ॥ కలశీసం
భవయత్నభింబొకటి యాకాశంబునన్ రెండుగాఁ। గులుగాకాకృతిగాను గాఁ
గళకళాక్రూరప్రకారోద్ధతిన్। గలహంబాడి కొలంకులోనఁ బడి లోకంబెల్లవీ
క్షింపఁగాఁ। గలహంసత్వము నొందెనిట్టివి సుమీ కాశీప్రభావోన్నతుల్॥
వ॥ అదికలహంసతీర్థంబు॥ సీ॥ హంసతీర్థంబు డగ్గరియున్నదిశలఁ। బదియువేలు
నుమునుప్పాలు భవ్యచరిత। శంభుభవ్యలింగంబులు సన్మునీంద్ర। సంప్రతిష్ఠాపి
తములభీష్టప్రదములు॥ వ॥ లోమకేశ్వరలింగంబు మాలతీశ్వరలింగం బంతికే
శ్వరలింగంబు జనకేశ్వరలింగంబు సీతాంగభైరవతీర్థంబు శుష్కోదరతీర్థం
బగ్నిజిహ్వామణికుండము మహాబలలింగ శశిభూషణలింగ మహాకాళయోగదేశ్వ
రమహానాదతీర్థంబులును విమలేశ్వరలింగంబు మహాదేవలింగంబు పితా
మహేశ్వరలింగంబు రుద్రస్థలీతీర్థంబు చండేశ్వర నీలకంఠేశ్వర విజయేశ్వర
శ్రీకంఠేశ్వర కపర్దీశ్వర యక్షేశ్వర జయంతేశ్వర త్రిపురాంతక కుక్కుటేశ్వ
రత్ర్యంబక హరిశ్చంద్రేశ్వర చతుర్వేదేశ్వర సహస్రాక్షేశ్వర శేశానేశ్వర సం
హారభైరవస్థానోగ్రభవేశ్వర డిండీశ్వర భద్రేశ్వర కాలకలశేశ్వర కామేశ్వర
లింగంబులును గపాలలోచనతీర్థంబును దీప్తేశ్వర రామేశ్వర స్వయంభూ
మహాలక్ష్మీశ్వర ధరణీవరాహేశ్వరలింగంబులును గణపతిక్షేత్రంబును మ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

త్రోన్న్యవరతీర్థంబును భూస్ఫువస్వర్లింగంబును హాటకేశ్వరకిరాతేశ్వరభార
భూతేశ్వరనకులేశ్వర నైరృతేశ్వర జయప్రదపశ్చిమేశ్వర దేవేశ్వరాంకారే
శ్వర ప్రాపాదపర్వతలింగంబులివి యష్టషష్ట్యాయతనంబులు॥ సీ॥ శ్రీవిశా
లాక్షి చేశిశిరభానుకిరీటు నర్థాంగలక్ష్మి చేనగజచేత. లలితచేదరుణపల్లవపా
టలాంగిచే జనశాలిచే లోకజననిచేత. బూబోకిచేవిశ్వభుజచేత హ్రీంకా
రపనపనాటవివిహారవరటచేత. శివదూతిచేత బశ్చిమనాడికాపీఠంబరమయో
గులుగాంచుఫలముచేత. ఛత్రకంఠికచేనిలచికుంచేత భద్రకాళికచేదైత్య
భయదచేత. నిగళభంజనచేగృహానిఘ్నచేత. గరిమగైకొనె శ్రీకాశికాపు
రంబు॥ గీ॥ గుబ్జమోహినీకమాదికుబ్జామహాదేవి. భక్తలోకకీర్తపత్రగముల
కు. గమలగమలనాభగారాబుచేపేరి. గ్రామదైవతములుగాశినగరి॥ సీ॥ ఐరా
వణము నెక్కియుశనిచేధరియించి హైమేంద్రఘంటాపీఠి యందు మెలగు. విహ
రించుశృంగారవిపినవీథులయందు గామారిశిఖ శాబకంబు నెక్కి. చంద్రశే
ఖరునాదిశక్తిమహేశ్వరియాంబోతు నెక్కి వాహ్యాళి వెడలు. జడలేటిసైక
తస్థలులవినోదించు వలవోకబ్రాహ్మిరాయంచ నెక్కి. విహగపతి నెక్కివైష్ణ
విప్రహరిదిరుగు. బంచమియునుజాముండయుసంచరింతు. శావనావాహనంబు
లనెక్కియుహరహంబు. ననఘుశ్రీకాశికాపురాభ్యంతరమున॥ గీ॥ చిత్రఘం
టామహాదేవి శివపురంధ్రి. గౌరిసేవ్యాడుసేవించుగాశినగరి. నాతడుసవిసం
డుప్రాణప్రయాణవేళ. యమలులాయుకఠోరఘంటారవంబు॥ శా॥ ఝుంకిం
చుంగరతగ్గనీముఖముసర్వ శైలేశ్వరీ దేవిగా. శ్యేకస్థాయునిభక్తికోటిబహు
విఘ్నౌఘంబులన్నిచ్చలు. హ్రీంకారాక్షరమాత్రసాధశిఖరక్రీడాకళాలోల
సా. హంకారామరవైరిమర్దనవిధివ్యాపారపారీణయై॥ గీ॥ భద్రనాగమహా
తీర్థపరిసరమున. భద్రవాసికయందు నాప్లవమొనర్చి. భద్రకాళికవీక్షించి
పంచజనుడు. భద్రసంతతిగాంచు విధ్యాదిదమన॥ క॥ సిద్ధివినాయకగడ
పర. సిద్ధిప్రదసంధ్యాంబు సేవసేసిననరయుక్త. సిద్ధించుమనుజునకును. శ్రద్ధా
వంతునకువిభవసంపత్సిమలే॥ క॥ విభవశక్తిగాశికాపుర. విభవనిరవధినిరంభిసం
ధిసిరవధికకృపా. భ్యధికవిభేశ్వరశివసన్నిధిగొలిచిననరుడుగాంచునిరుపమ
సిద్ధుల్॥ గీ॥ అధికభక్తిపోడవమ్మృతేశ్వరీదేవి. సిద్ధలక్ష్మిసంభజించిననరుడు.
నిశివిగాగ్రజముకు విదువంగముతువంగ. పెరిగినయినకలిమివృద్ధిబొందు॥
వ॥ వెండియుత్రిలోకసుందరియనుకందర్పదమనుశక్తియునిముక్తక్షేత్రంబు
నకుంగస్తూరికాతమాలపత్రంబు శ్రీకంఠసన్నిధియందు మహాలక్ష్మి భజించు
వారికిజగాగమహాపులుమున్నైలవాసగు లక్ష్మీకంబు మహాస్థానంబునదకాభీ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

స్థదంబు కమలాపీఠంబున కు త్తరంబున హయకంఠియను దేవికతనరు కుశా
రథారాఘట్టనంబున విఘ్నదుర్మదపండంబు ఖండించుc బాశపాణిదక్షిణంబు
నగార్గళరంబులుఘటించు వాయవ్యభాగంబున శిఖిచండిశిఖండినీ రూపధారి
ణియయిజాములజాములc గేకాధ్వనులు సేయు భీమచండియు త్తరద్వారంబుర
క్షించుచుండు॥ గీ॥ కాశిభీమేశ్వరునిచక్కఁగ ప్రేమతోడc। బాశపుష్కరపాణి
నైభద్రకాళి। భీమచండిమహాదేవిభీమకుండ। పార్శ్వభూమండలంబునc బొ
యకుండు॥ గీ॥ భాగవతాశ్వరీదేవి శంభుశక్తి। వృషభకేతనుడీశానవ్యదిశ
ధియుండుc। గదిసిసేవించువారివిఘ్నముల నెల్ల। మేయుcజగురాకుభక్షించు
మేకవాశ॥ గీ॥ తాటిపొడవున నవిముక్తధామసీమ। తాళజంఘేశ్వరీదేవి త
లిరుబోడి। విఘ్నములcజీరికొట్టును వెదకి వెదకి। తాటిcబంబునచ్చహస్తము
నcదాల్చి॥ క॥ వికటావనయను దేవత। మకుటాంగదకటకహారమండనకాళీ।
నికటమునసుండుc బాయక। యకలంకశశాంకశకలమాదలనుండ॥ క॥ ఉద్దా
లకతీర్థంబున। నుద్దాలకనామధేయుcడుడుపతిమకుటుc। డుద్దండదండధరమ
ద। భిదాశేఖట్వాంగుcడుండుc బ్రియమెసలారc॥ గీ॥ అందువసియించుచుండుమ
దంష్ట్రియను నెమదేవి। పూర్వదిగ్భాగమునకు విభూషయగుచు। నట్టహాసశక్తి
నవమందహాసమయిన। మెల్లచూపునవలపించుమృదుసిమానసు॥ గీ॥ దారుకే
శ్వరమనెడు తీర్థంబునందు। దారుకేశ్వర దేవునిద్ధప్రకాశుc। దారుకేశ్వరసేవా
వతంసుశివుని। దారకబ్రహ్మనిధిcగొల్చు ధన్యతముcడు॥ సీ॥ ఆదారుకేశ్వ
రంబనుతీర్థమే లెడు దారుకేశ్వరునిప్రత్యంతభూమి। సప్తపాతాళవిష్కంభ
తాళద్వయాభీకరంబును దందశూకరాజ। జిహ్వాతలంబును జీమూతవిద్యు
త్తీక్ష్ణంబునూర్ధ్వాధరోష్ఠదళము। దారకానతభ్రుకుటిదళనమండలము విద్యు
ద్దండదంష్ట్రావికృతాస్యంబు। నైనవదనంబు దేజరిల్ల బ్రహ్మాండపిండికబళనమున
కుcజేసాచుకాళరాత్రి। గాళికాటోపకదరీ దేవిగడలకుండుc। జన్మమొందకుండcజే
లిక త్తైలదమున॥ సీ॥ జంఘాలమునుగవ్యాఘ్రచర్మాంబరముగట్టి కపాలంబున
లచేతగీలుకొలిపి। భస్మత్రిపుండ్రంబు ఫాలపట్టికcదీర్చి నిడుదంపుcజడలునడన్నిద
ముతాల్చి। చనుదోయిగికనసరక్కలాపముపూనితెనువన్నెరక్తకర్గ్సములెంది।
గరళాంబనముకల్కిcగ్రాలుకన్నులcదీర్చి మధుపానమునను బ్రమదకిన్నెసగి।
వాస్గలిమహాసీతసనమునందు। సంతతంబును విహరించుcజన్మముండు। చండ
మండనమఘసమూహఘcజన్మ। ముండయద్యమాహారుండమునిపశైవ్య॥ శ్రాహ
లాపానమునర్చియిద్దఱును నన్యోన్యంబుమ త్తిల్లికా। కేలిస్ఫ్రాప్తనోడకండు
కమ శిక్షిత్రిడావిహారక్రియా లీలాహాస్యకథాప్రసంగములనుల్లంఘించు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శా॥ కాల్కాలాంబుద్ఘటజన్మకాశినదుమర్ష గర్వించియద్దేవతల్ ॥భుజంగప్రయా-
తము॥ హయగ్రీవతీర్థంబు నందభ్రగంగా।పయోవేణినిర్ధూతపాదారవింద।
ద్వయీరత్నపీఠాంకదోర్దాళ్ళప్రమాణా। భయఘ్నా మహాకుండభావింతురా
ర్యుల్॥ వ॥మహాకుండకుం బశ్చిమదిగ్భాగంబున స్వప్నేశ్వరి యనుస్వప్నేశ్వ
రిభజించువారలకు భూతభవిష్యచ్ఛుభాశుభార్థంబులుగల యంపుం దెలుపు
చు నవమ్యష్టమీచతుర్దశీ దినసంబులం బూజగొను నాస్వప్నేశ్వరికి నరు
ణదిగ్భాగంబున దుర్గాదేవి యనుమర్గకాశీక్షేత్రంబునదక్షిణద్వారదేశం
బు రక్షించుచుండునని యాకుంభసంభవుండు శంభుతనూభవునకిట్లనియె॥ గీ॥తు
హినగిరిరాజకన్యకదుర్గయయిన। కారణం బేమికందర్పవైరితనయ। అనలిమ్మ
న్న గుహుఁడువింధ్యాద్రిపమన। వినుమనుచుఁ జెప్పఁదొడఁగెసవిస్తరముగ॥
వ॥ దుర్గుండనఁగనొక్క రాక్షసుండురురునికొడుకు తపోబలంబుననవధ్యుండై
భూర్భువస్స్వర్భువనంబుల బాధింపందొడంగిన దేవతలు మహేశ్వరునభయం
బు వేఁడిరి శివుండును రాక్షసునింభంజింపదాక్షాయణిని నియోగించిన॥ గీ॥ గౌరి
వింధ్యాద్రి కేతెంచి కాళరాత్రిఁ। బంచె రాత్రించరేంద్రునిబట్టి తేరఁ। జంపఁ
బాతాళమునకన్పఁజాలునట్టి। శక్తియును నేర్పునిచ్చియైశ్వర్య మొసఁగి॥వ॥కా
ళరాత్రియురుద్రాణియాజ్ఞ శిరంబునఁదాల్చి యద్దైత్యుసన్నిధికరిగి యతని
తోనిట్లనియె॥ గీ॥ రాయబారంబువచ్చితిరాక్షసేంద్ర। యచలకన్యకపనుప
వింధ్యమునుండి। బుద్ధిమంతుఁడవై తేని భువనములకు। బాధసేయకనుండు
నిష్పాపబుద్ధి॥ వ॥ వేదోక్తంబులైన సర్వక్రియాకలాపంబులుం బ్రతిష్ఠింపం
బాలుపడ్డయదిభవాని యమ్మహాదేవి యాజ్ఞంజేసి పెద్దకాలము బ్రతుకుము
గాదేనిబంటవై యకుంఠితోత్సాహంబున నక్కంఠీరవవాహతోడయుద్ధము
గావింపుము॥ గీ॥ హితము చెప్పితివిన నేర్చితేని లెస్స। జగముబాధింపకుండు
టచాలుమాకు। తుహినగిరికన్యయానతిద్రోచితేని। నీక్ష్చికొనిపోదు వెండ్రుక
తిరియఁబట్టి॥ వ॥ అనిగర్వించిపలికిన కాళరాత్రిం జూచికనలి రాత్రించరేశ్వ
రుండు॥ సీ॥ అట్టహాసముచేసి యోరాపరితాపోక్తులాడదానికి నింతయదటు
వలసె। ఏమున్ననని యోగా కేమిమీమేలిక పానినివచ్చితిఁజాలుమాకు। జగ
దేకసామ్రాజ్యసంపత్తియునుబోని యీవుండవలదెమాయింట నెపుడు। నేత
దర్థమకడాబుపి దేవతాకోటిఁ దట్టిపెట్టినవాఁడఁ బట్టితెచ్చి। వంటయిలు
సాచ్చెఁ గుంజేలువనజనయన। మెచ్చివారమువిధినిన్నుఁ దెచ్చినపుడ। యుడ
విలోపలనున్న గేహమునను న్నఁ। బొందఁగలభాగ్యవిభవంబుపొందుబురుషు॥
వ॥ అనియంతఃపురచరుల డెనిసభ్యంతరంబునకుం గొనిపొండనిపలికినం గళ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వళింపక కాళరాత్రి శాత్రించ శేశ్వరున కిట్లనియె। ఉ॥ నీతివిదుండుపురజనీ
చరవంశవరేణ్యయహర్నిమే। దూతలమాటకుంగినియదూతలు నేరకయాడిన
ప్పుడుం। గాతురుదప్పువిశ్వసయకార్యధురంధరులై నభూపతుల్। దూతకుని
ష్టసిద్ధికయితూలంగనాడంగంజెల్లుభూపతీ॥ సీ॥ నయపరాక్రమము లెన్నడుం
బ్రయోగింపవే దేశకాలములుశోధించిచూచి। నన్నుంబట్టంగ నేమియున్నది
పట్టంగరాదెననన్నె లెడు రాజవదన। నెందఱుబ్రహ్మనీకు సేనుసైతంబుగాంబర్వతా
త్మజపట్టువఢ్ఢయుప్పు। డేనాంకనున్నప్పుడెవ్వాపుచూపెదరింక నెఱింగియయ్యం
దువదన। వేంటకానికిమృగములే వెంటవచ్చుం। దెలియుమాదిముంగాలిచితి
న్నపిదప। నన్నుంబట్టియసాధింపునగతనూజం। బ్రహ్మనిర్మితదిగధీశరాత్రసేశ।
గీ॥ కాంతగందువంబట్టినీకడకుమేలు। చెప్పవచ్చిననన్నుశిక్షింపందగునె। మొ
నసిహితమాచరించిన ముండముక్కు। కోంతపడునను మాటనర్గోచరించె॥
శా॥ నీయాజ్ఞగడుగాసిం బట్టెదరునర్బెక్కంద్రునంతంపుర। స్థయుల్ ప
ర్షధపుల్ పయోధరతటీసంవ్యానముల్గొప్పునర్। జేయుగ్జెట్టియుంబట్టిరాజు
లుపరస్త్రీనింత సేయింతురే। న్యాయంబాయిదిమాన్పు నిగ్రహముమేలందిం
డు నీకెమ్మెయిన్॥ వ॥ అనికాళరాత్రిసకరుణంబుగాం బలుకం గ్రోధాంధుం
డై యప్పాబుధవిరోధివినియు విననియట్లయూరకుండెం బాదపాదమనిపాఁడిద
ల్లులు హస్తపల్లవంబులుపట్టితివిచిన నప్పంకజాక్షి కంకణఝణఝణత్కారం
బుగాంగెంగేలుగుదిలిచిలిపిచికొని వికటకుటిలభ్రుకుటినటనభీషణఫాలఫలక
మైకలకలంగటికినగవునగి కన్నులనిప్పులురుల హుంకారంబు సేసినం గల్పాంత
కాలాదికరాళకాళవ్యాళఘనాఘనఘటాకఠోరదీర్ఘనిర్ఘాతఘటాపాతంబు
నకు దాతయగునానిర్ఘోషంబువిని గుండియలవిసిబెండువడియంగజాలలు గా
లుగాలంబెఱచుకొని చాపకట్టువడంగూలిన నచ్చెరువుమచ్చరంబునుగోప
బును నాటోపంబును నెరయమెరయదుర్గా సురుండు ఖడ్గఖేటకంబులు
రియించిడిగ్గనగద్దియదిగనుఱికిన నప్పుహస్తంబుచొచ్చి దుర్ముఖుండు సీరపా
యుం బాశపాణియుసురేంద్రదమనుండును ఖడ్గరోముండు సుగ్రాక్షుండు
దేవకంపనుండునహంపూర్వికాసంఫుల్లపుటంబులగుచేత స్సంపుటంబులం
టపుటనియవష్టంభంబుపూని కుంభీంద్రసన్నిభాకారులుకుఠారభిండివాల
డలాగ్రత్రిశూలపట్టిసప్రాసతోమరంబులు ధరియించి యమ్మహాదేవింజు
ముట్టిపట్టనురువడించిన॥ మ॥ ఘనసరాక్షోద్ధతిభద్రకాళికకటాక్షజ్యోత్స్న
గౌంపారను। హ్వానివక్త్రింబుబిగించి యూందుటయునులాగ్నిచ్ఛటల్
వ్మ్మనె। చ్చనిజంఘూపవమానముప్పతిలఁరక్షఃకోటినొక్కుమ్మడిన్। గొనెదా

మోకావిసువీధిఁ దోఁచు చోపునాకుంబోలె నెంజేసియుఁ॥ గీ॥ పరఁగ నిబ్బంగి శ
తకోటిఁ బారనూఁడి। కరసహస్రంబొనర్చియుఁ గాళరాత్రి। యకిగగనాశాళవి
ధివింధ్యాచలమున। కసుపయుసుశక్తి వేటాడియుఁ గుడెంచె॥ గీ॥ అంబరక్షోణి
చక్రమధ్యంబు నిండి। కోటికోటిసిత్రాటులు గాలిచిన సువ। గాళరాత్రి మహాశ
క్తిఁ గదిసి వెంట। నేసు డెంచె దుర్గాసురు జేకధాటి॥ వ॥ అప్పుడు శతకోటిర
థంబులు నర్బుదశతద్వయగజంబులు గోట్యర్బుదహయంబులు నసంఖ్యాతయో
ధులుం గాలునడువ దుర్గాసురుఁడు దట బృందారకమార్గంబున నిరర్గ
ళాటోపంబున నేతెంచు కాళరాత్రిని దవ్వదవ్వులం గాంచి మహాభుజసహ
స్రాఢ్యయు మహాతేజోభిబృంహితయు మహాఘోర ప్రహరణ పరంపరాధ
గద్దగిత ధామ చ్ఛటాచ్ఛాదితాంబరయును బాలిద్యచ్చండ మార్తాండమం
డల సహస్రకాంతి తేజశ్చక్రమధ్యవర్తినియును లావణ్యవార్ధి సమృద్ధిచం
ద్రికయును త్రైలోక్య కల్యాణమంగళ ప్రదీపికయునై యాసర్వమంగళ గ
ట్టాయితంబై నిలిచె నప్పుడు॥ గీ॥ ధరణీధర రాజతనయపాదముల కెరలి। కర
సరోజద్వయము మోడ్చి కాళరాత్రి। యాదినుండియుఁ దనదువృత్తాంత మెల్లఁ।
బూసగ్రుచ్చినచందానఁ బొసఁగఁ జెప్పె॥ వ॥ అనంతరంబ దుర్గాసురుండు విం
ధ్యాటవీమధ్యంబున బలంబు విడిసి జంభ కుంభ జవికటానన లంబోష్ఠ సింగాక్ష
మహిషగ్రీవ మహాబాహ్వాత్యుగ్రనిగ్రహ క్రూరాస్యక్రోధన సంక్రందనమ
హాభయ జితాంతక దుందుభ్యంబ కానన సింహాస్య శూకరాస్య క్షర శివారవమ
హోత్కట సుకతుండ ప్రచండ ముండ మహాభీషణాదులగు దొరలరావించి
యుద్ధసంగసుంగొనియునై ప్రస్థానంబున నిట్లనియె॥ ఉ॥ తెంపెసలా
రఁగాముని లక్షీకరించియున్నది యొక్కతె మదా। స్సంపద వింధ్యభూధర విశాల శిర
స్థ్సలి నీతలోదరిం। జంపక పట్టి తేవలయుఁ జయ్యన నేగి సరోరుహాక్షులం। జం ప
కపుష్పకోమలులఁ జంపుట ధర్మమె వీరకర్మమే॥ క॥ చలమున నొంచెను నొంచెద
ను। బలమున బంధించి యొండె బ్రార్థనలీలా। కలసమున పెంగొనిరా। నల
యుఁ వనిత గండకుండ వాడకయుండన్॥ ఉ॥ క్రచ్చుట నవ్వఁ జేనిగ సుగందక
యుండఁ జకోరలోచనం। జెప్పను సామమార్గమునఁ జెప్పిన యప్పుడె వేసు
వానికిఁ। మెచ్చుడిపోవకుండ పులితిని పట్టి యాగులు వేయు నుంచనీ। యిచ్చి
తివిశ్వలోకస దమిందఱు సాక్షిగఁ బొందుగొన్నజన్॥ వ॥ అను యువస్న
ద్దనై నాయకులు సుందరకామంబున జంఘాలుర నదప్పినకథంబున భువనం
బులు ముంచి తం దమ్మారకాంతపై విజృంభించి శంఖఘోష హాహాకా
రావంబులో దసికు హారంబు పురటిల్లం జేసు ధాళీమాడలంబు సదనసనపంక్తి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సడచిరా సంరంభంబున॥ గీ॥ శక్తిరాక్షసుతోడ రాక్షసుఁడు శక్తి। తోడఁదల
పడ సమధికాద్భుతము గాఁగ। ద్వంద్వయుద్ధంబు సాగె వింధ్యంబు మీఁద। ప్రక
టనిష్ఠుర బహువిధ ప్రహరణముల॥ వ॥ త్రైలోక్యవిజయతోడ దుర్ధరుండును
దారతోడ దుర్ముఖుండును జయతోడ శిరుండును త్రైలోక్యసుందరితోడ సీర
పాణియుఁ ద్రిపురతోడఁ బాశపాణియు జగన్మాతతోడ సురేంద్రదమనుండును
త్రిపురభైరవితోడ దేవకంపనుండును గామాక్షితోడ ఖడ్గసోముండును గ
మలాక్షితోడ వజ్రపాణియుఁ ద్రిపురతాపసితోడఁ బిడాలాక్షుండును జయం
తితోడఁ గుక్కుటాక్షుండును విజయతోడ గపింజలుండును నపరాజితతోడ
గాకవక్త్రుండును శంఖినితోడ ఘూకరవుండును గజవక్త్రతోడ శంఖకర్ణుం
డును మహిషాక్షితోడ జలధరుండును రణప్రియతోడ బకుండును శుభానంద
తోడఁ గిమ్మీరవుండును గోటరాక్షితోడ ధూమ్రనఖుండును శివారావ
తోడ ధూమ్రాక్షుండును త్రినేత్రతోడఁ బింగాక్షుండును దలపడినం బోరు
ఘోరంబయ్యె నయ్యవసరంబున॥ శా॥ ద్యావాపృథ్వ్యవకాశముల్ భుగులు
కొనం దందవింధ్యాద్రి ఘం। టావీథిన్ జెలఁగెన్ గఠోరతర కంఠక్ష్వేళ నాదంబు
తో। దేవీదానవకోటినిష్ఠుర భుజాతి ప్రౌఢ నానాధను। ర్జ్యావల్లీభవ భూరిఘాం
కృతులు రుద్రాఘిష్ఠదీర్ఘ ధ్వనిన్॥ క॥ శక్తులతో సరిపోరెను। నక్తంచర కోటి ప్ర
హరణవ్రాతములన్। ముక్తాముక్తంబులఁ గర। ముక్తంబుల యంత్రముక్తము
లముక్తములన్॥ మ॥ తిమిరంబుల్ ఘటియించెఁ బట్టపగలున్ దేవీమరుద్విద్వి
ష। త్సమరారంభములన్ సముద్భటభుజాచక్రీభవద్దీర్ఘదు। ర్దమకోదండవి
నిర్గతంబులయి హేరాళంబు పారశురప్రమహాభల్ల శిలీముఖాంజలిక నారా
చార్ధచంద్రేషువుల్॥ వ॥ ఇవ్విధంబున నుభయసైన్యంబులు సరిపోరుచుండ
వింధ్యవాసినీ మహామాయ వాయవ్యాస్త్రంబు ప్రయోగించి రాక్షసుల శ
స్త్రాస్త్రంబులు దూలనడఁచిన నిరాయుధులై యద్దైతేయులు విచ్చి పఱచిరం
తదుగ్రాసురుండు డగ్గరి మహాశక్తి నిజశక్తిం గొని వైచిన॥ గీ॥ రాక్షసుఁడు
వైచినట్టి యాప్రబలశక్తి। శక్తి వైచి విఖండించె శంభుశక్తి। చక్రమున వైచె
వింధ్యాద్రి సదనసుర। శైలకన్యక యది ద్రుంచెఁ జక్రమునను॥ గీ॥ అనిమిషా
రాతి విల్లెత్త నగజ ద్రుంచె। శూలమెత్తిన ఖండించె నీలవేణి। పరియలుగఁ జే
సెగద యెత్త భద్రకాళి। ఖడ్గమెత్తినఁ జక్కాడెఁ గంబుకంఠి॥ మ॥ వడి వింధ్యా
చలగండశైలమున దన్వ్యవంగ నేతెంచుచో। నుడురాజార్ధశిఖావతంసు సతి
యత్యుగ్రంబు వహ్న్యస్త్రముల్। దొడి దుర్గాసురు నేయ వాఁడు వడియెన్ దు
ర్వారవజ్రాహతిన్। బడు శైలంబును బోలి మెచ్చిరి హరిబ్రహ్మాదిబృందారకు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మొక్కవిను వీధి గ్రొమ్మెచాయ నాకుం బోలె నెంజేనియుణ్ణా॥ గీ॥ పరఁగనిబ్బంగి శ్వేతకోటీశ్వరునకు। నతిసహాసంబొనర్చియు కాళరాత్రి। యకి గెనాకాశవీధి వింధ్యాచలమున। కనుఁగయును శక్తి వేటాడియుఁగు దెంచె॥ గీ॥ అంబరక్షోణిచక్ర మధ్యంబు నిండి। కోటికోటిని శాటులుగొలిచినట్టి। కాళరాత్రి మహాశక్తి గదిసి వెంట। నేగుదెంచె మగా సురుండేకధాటి॥ వ॥ అప్పుడు శతకోటిరథంబులును నర్బుదశతద్వయగజంబులు గోట్యర్బుదహయంబులును సంఖ్యాతయోధులుం గొలువ నమ్మదుగాసురుండు దట బృందారకమార్గంబున నిరర్గళాటోపంబున నేతెంచు కాళరాత్రిని దవ్వుదవ్వులం గాంచి మహాభుజసహస్రయు మహాతేజోభివృంహితయు మహాఘోర ప్రహరణ పరంపరాధగద్ధగితధామ చ్ఛటాచ్ఛోటితాంబరయును బాలిద్యాచ్చండ మార్తాండ మండల సహస్రకాంతి తేజశ్చక్రమధ్యవర్తినియును లావణ్యవార్ధి సమృద్ధిచంద్రికయును త్రైలోక్య కల్యాణమంగళ ప్రదీపికయునై యాసర్వమంగళ గట్టాయిత యై నిలిచెనప్పుడు॥ గీ॥ ధరణీధర రాజతనయపాదముల కెరలి। కరసరోజద్వయము మోడ్చి కాళరాత్రి। యాదినుండియుఁ దనదు వృత్తాంతమెల్లఁ। బూసగ్రుచ్చినచందానఁ బొసఁగఁ జెప్పె॥ వ॥ అనంతరంబ దుర్గాసురుండు వింధ్యాటవీమధ్యంబున బలంబు విడిసి జంభ కుంభ జవికటానన లంబోష్ఠ పింగాక్ష మహిషగ్రీవ మహోత్సాహాత్యుగ్రనిగ్రహ క్రూరాస్యక్రోధన సంక్రందనమహాభయజిత్తాంతక దుందుభిన్రుకానన సింహాస్య శూకరాస్య ఖర శివారవమహాత్కటశుకతుండ ప్రచండముండ మహాభీషణాములగు దొరలరావించి యుండకఁ గలయుంగనుం గొనియున్నై ఎన్నవనంబున నిట్లనియె॥ ఉ॥ తెంపెసలారఁగా మనలఁ జీకొనియున్నది యొక్కతెమదా। స్వంపదవింధ్యభూధరవిశాలశిరస్థ్సలినీతలోదరిం। జంపక పట్టితేవలయుఁ జయ్యన నేగి సరోరుహాక్షులం। జంపక పుష్పకోమలులఁ జంపుట ధర్మమె వీరకర్మమే॥ క॥ చలమునఁ దొంగెను నొంచెను। బలమున బంధించియొండెఁ బ్రార్థనలీలాఁ। గలసమున వేగఁగొనిరా। వలయుఁ బనుణిగండకుండ వాదనయుండన్॥ ఉ॥ క్రచ్చఱ నవ్వఁ దేనిగసుగంధకయుండెఁ జకోరలోచనం। జెప్పను పాయమార్గమునఁ జెప్పిన యప్పుడ దేనువానికిఁ। మెచ్చు డిపోవను దానుఁ జెప్పి వాఁగులు వేయునుండనీ। యిచ్చితి నింద్రలోక పదమిందఱు సాక్షిగఁ బొందుగొన్నుఁడన్॥ వ॥ అను యుసన్నద్ధులై రాక్షసులు సంవర్తకాలంబున జలధులు చేరవచ్చినక్రియ బల భువనంబులు ముంచి కంచుకొంచకముతు పై విజృంభించి శంఖభేరీ పటహ కాహళారావంబులు రోదసీకుహరంబు పూరటిల్లం జేయుచు ధాత్రీమండలంబు నడనడకఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పడచిరాసంరంభంబున॥ గీ॥ శక్తిరాక్షసుతోడ రాక్షసుండుశక్తి। తోడఁదల
పడసముద్ధికాద్భుతము గాఁగ। ద్వంద్వయుద్ధంబుసాగె వింధ్యంబు మీఁద। బ్రక
టనిష్ఠురబహువిధప్రహరణముల॥ వ॥ త్రైలోక్యవిజయతోడ దుర్ధరుండును
చారతోడ దుర్ముఖుండును జయతోడ శిరుండును త్రైలోక్యసుందరితోడ సీర
పాణియుఁ ద్రిపురతోడఁ బాశపాణియు జగన్మాతతోడ సురేంద్రదమనుండును
త్రిపురభైరవితోడ దేవకంపనుండును గామాక్షితోడ ఖడ్గసోముండును గ
మలాక్షితోడ వజ్రపాణియుఁ ద్రిపురతాపసితోడఁ బిడాలాక్షుండును జయం
తితోడఁ గుక్కుటాక్షుండును విజయతోడ గపింజలుండును నపరాజితతోడ
గాకవక్త్రుండును శంఖినితోడ ఘూకరవుండును గజవక్త్రితోడ శంఖకర్ణుం
డును మహిషాక్షితోడ జలధరుండును రణప్రియతోడ బకుండును శుభానంద
తోడఁ గిమ్మీరవుండును గోటరాక్షితోడ ధూమ్రనాసికుండును శివారావ
తోడ ధూమ్రాక్షుండును ద్రినేత్రతోడఁ బింగాక్షుండునుం దలపడినం బోరు
ఘోరంబయ్యె నయ్యవసరంబున॥ శా॥ ద్యావాపృథ్వ్యవకాశముల్ భుగులు
కొనందంద వింధ్యాద్రి ఘం। టావీథీజెలఁగెఁ గఠోరతరకంఠక్ష్వేళ నాదంబు
తో। దేవీదానవకోటినిష్ఠురభుజాతి ప్రౌఢ నానాధను। ర్జ్యావల్లీభవ భూరిఘాం
కృతులురుద్రాఘిష్ఠదీర్ఘధ్వనుల్॥ క॥ శక్తులతో సరిపోరెను। నక్తంచరకోటిప్ర
హరణవ్రాతములన్। ముక్తాముక్తంబులఁగర। ముక్తంబులయంత్రముక్తము
లముక్తములన్॥ మ॥ తిమిరంబుల్ ఘటియించెఁ బట్టపగలున్ దేవీమరుద్విద్వి
ష। త్సమరారంభములన్ సముద్భటభుజాచక్రీభవద్దీర్ఘదు। ర్దమకోదండవి
నిర్గతంబులయి హేరాళంబు పారక్షుర। ప్రమహాభల్లశిలీముఖాంజలిక నారా
చార్ధచంద్రేషువుల్॥ వ॥ ఇవ్విధంబున నుభయసైన్యంబులు సరిపోరుచుండ
వింధ్యవాసినీ మహామాయ వాయవ్యాస్త్రంబు ప్రయోగించి రాక్షసులశ
స్త్రాస్త్రంబులు దూలనడఁచిన నిరాయుధులై యద్దైతేయులు విచ్చి పఱచిరం
తదుర్గాసురుండు డగ్గరి మహాశక్తి నిజశక్తిం గొని వైచిన॥ గీ॥ రాక్షసుఁడు
వైచినట్టి యాప్రబలశక్తి। శక్తి వైచి విఖండించె శంభుశక్తి। చక్రమున వైచె
వింధ్యాద్రి సదనసురక। శైలకన్యక యదిద్రుంచెఁ జక్రమునను॥ గీ॥ అనిమిషా
రాతి విల్లెత్తనగజ ద్రుంచె। శూలమెత్తిన ఖండించె నీలవేణి। పరియలుగఁ జే
సెగదయెత్త భద్రకాళి। ఖడ్గమెత్తినఁ జక్కాడెఁ గంబుకంఠి॥ మ॥ పడి వింధ్యా
చలగండశైలమున దన్నైవంగనే తెంచుచో। నుడురాజార్ధశిఖావతంసు సతి
యత్యుగ్రంబు వహ్న్యస్త్రమున్। దొడిదుర్గాసురు నేయ వాఁడు వడిమెన్ దు
ర్వారవజ్రాహతిన్। బడు శైలంబును బోలి మెచ్చిరి హరిబ్రహ్మాదిబృందారకు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లా। వ॥ అప్పుడు దేవీజగద్ధాత్రీ జగత్త్రయీజననీ మహేశ్వరీ మహాశక్తిచై
త్యాద్రుసుకుమారిక త్రైలోక్యవ్యాపిని శివా శంఖచక్రగదాశార్ఙ్గధారిణీ వి
ష్ణుస్వరూపిణీ హంసయానసృష్టివిధాయినీ యనాదినిధన వాగ్జన్మభూమి చతు
రాననసైంద్రీ కౌబేరీ వాయవీవారుణీ యామినీ నైరృతీ మైశీ పావకీ శశాంకకౌ
ముదీ సౌరీ సర్వమయీ పరమేశ్వరీ గౌరీ సావిత్రీ సరస్వతీ ప్రకృతి యహంకృతీ బ్ర
హ్మాండాంతస్థమహాదేవి పరయపరపరాపరపరమపరమాత్మస్వరూపిణి సర్వస్వ
రూపసర్వగచిచ్ఛక్తి మహఃపూయస్వాహాస్వధాశ్రౌషడ్వౌషట్ స్వరూపిణి
ప్రణవాత్మిక సర్వమంత్రమయీ చతుర్వర్గాత్మిక చతుర్వర్గఫలోదయయని య
నేకప్రకారంబుల దేవతలు ప్రస్తుతించిరి భద్రకాళియు నిర్జరులకభీష్టవరంబులు
ప్రసాదించె దుర్గాసురుని మర్దించి, జగంబుల దుర్గతి మాన్పుటం జేసి భర్గగృహి
ణికి దుర్గాభిధానంబు గలిగె దుర్గాదేవి కాశీక్షేత్రంబునం దుపసర్గాదిదో
షంబులు మాన్చు దుర్గాకుండంబున సంగృతస్నానుఁడైన నరుండు దౌర్గత్యంబు
లు వాయు దుర్గాశరీరంబునందుం బుట్టిన శక్తులు దుర్గాసమీపంబున నధి
వసించి పంచక్రోశంబున నిరాక్రోశంబుగా శాసింతురు మరియు శతనేత్ర సహ
స్రాస్యాయుతభుజయశ్వారూఢ గజాస్యత్వరితశవవాహిని విశ్వసౌభాగ్యగౌ
రిపేరుతొమ్మండ్రుఁను శక్తులు రురుండు చండుండసితాంగుండు గపాలి విక్రోధనుం
డున్మత్తభైరవుండు భీషణభైరవుండీయెనమండ్రు భైరవులు విద్యుజ్జిహ్వుండు
లలజ్జిహ్వుండు క్రూరాస్యుండు క్రూరలోచనుండుగ్రుండు వికటదంష్ట్రుండు వ
క్రాస్యుండు వక్రనాసికుండు జంభకుండు జృంభణముఖుండు జ్వాలానేత్రుండు వృ
కోదరుండు రక్తనేత్రుండు మహానేత్రుండుత్తుంగనేత్రుండు ముండుండు జ్వలత్కే
శుండు కంబుశిరుండు వృద్ధగ్రీవుండు మహాహనుండు లంబకర్ణుండు కర్ణప్రావర
ణుండాదిగాఁ గల భేతాళు లసంఖ్యాతులు భూతంబుల సంఖ్యలెందఱు కాశీక్షే
త్రంబు సంరక్షింతురనినఁ గుంభసంభవుండు కాశీస్థానంబున దివ్యలింగంబులె
న్ని తత్ప్రభావంబానతిమ్మనినఁ బార్వతీదేవికిభవుండానతిచ్చిన ప్రకారంబున
నయ్యగస్త్యునకుఁ గుమారుండిట్లని చెప్పె॥ సీ॥ ఆనందవిపినంబునందాదిమబ్ర
హ్మదపమాచరించె నత్యంతనిష్ఠఁ । బర్యాయమున నేగఁ బదిమాఱులు యు
గంబులంతఁ బాతాళలోకాంతరమున । నుండి యుద్భుతమయ్యెనొకదివ్యలింగం
బు బహుకోటిరవివిభాభాసితంబు । విధిమనోపేక్షి భావించునే తేజమాతేజం
బు లింగమూర్తిత్వ మొందె । భూరిభువనాగ్రభాగవిస్ఫుటనవేళ । సంభావిం
చిన ఘటఘటాశబ్దధారఁ । క్రియముతోడ సమాధియోగంబు విడిచి । కన్నులెని
మిషయును విచ్చెఁ గమలభవుండు సీ॥ కటిమపేటంబు సాధకారముహోఁ చేఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గై టభారాతియకారరేఖ। సట॥జూడ॥జూడబ్రత్యక్షమయ్యెనుకారమంబుజా
సనునిరూపంబుదాల్చి। తదనంతరంబచంద్రశిఖావతంసుచందంబుగై కొనిమకా
రంబుమెఱసె। నంతశబ్దబ్రహ్మమయిననాదంబునభువనహేతువును బిందువును
దోఁచె। నఖిలమునుగూడిమోంకారమయ్యె॥బిదప॥ క్రమముతోఁగుంభభ
వయకారమునుకార। మునుమకారంబునగువర్ణములును నాద। బిందువులు
ధాతయగ్రంబునందునిలిచె॥వ॥ఎయ్యదిసంసారతారకంబగుట దారకంబయ్యె
నెయ్యదిప్రకర్షంబునంజేసి యశేషవిక్రియావిరహంబును గూటస్థనిత్యంబ
య్యును బరమానంద ప్రకాశంబున సర్వదాఽభినవంబగు పరబ్రహ్మంబున
కు వాచకం బగుట॥ బ్రణవాభిధానంబు వహించె నెయ్యది యకారో
కార మకారబిందు నాదంబులైదవయవంబుల నలననుం బంచాశత్కళా
రూపయగుమాతృకలకుం గారణభూతంబయ్యె నెయ్యదిత్రయీమయంబుతురీ
యంబుతురీయాతీతంబునిఖిలాత్మకంబనంబరఁగు నెయ్యదిచతుశ్శృంగంబుస
ప్తహస్తంబుద్విశీర్షంబు త్రిపాదంబుత్రిధాబద్ధంబై వృషభాకారంబై మొ
యునెద్దానియందు బ్రహ్మస్థంబగు జగంబఖిలీనంబై యుండు నెయ్యదియకా
రోకారమకారంబులను వర్ణత్రితయంబుచే వేదచతుష్టయాత్మకంబును గా
ర్హపత్యదక్షిణాహావనీయ సంవర్తకాగ్నిరూపంబును బృథివ్యంతరిక్షద్యు
సోమలోకాత్మకంబును నుదాత్తానుదాత్త స్వరితప్రత్యయాత్మకంబును భూ
తభవిష్యద్వర్తమాన సాధారణకాలాత్మకంబును నాఁజను నెద్దానియందాధ
ర్మంబునందు ముఖంబునుంబోలె స్వప్రకాశకచిద్రూపుండు పరమేశ్వరుండు
ప్రతిబింబించు నెయ్యదియకారాదివర్ణంబు లేకత్వంబు నొందునట్లుగాసం
యోజింపసాద్గుణయను సంధిగూడి మంత్రత్వంబునొందు నట్టియోంకారమం
త్రంబు దివ్యలింగస్వరూపంబై యావిర్భవించినం గనుంగొని పంకజాసనుం
డు నమఓంకారస్వరూపాయ నమస్సర్వరూపస్వరూపిణే నమోరుద్రాయన
మోభవాయనమశ్శర్వాయ నమఉగ్రాయనమస్సామర్గ్యజుస్స్వరూపాయ
నమోనాదాత్మనేనమోబిందుకళాత్మనే నమోలింగాయ నమోలింగస్వరూ
పాయనమోభీమాయ నమఃపశుపతయే నమస్తారస్వరూపాయ నమశ్శివాయ
నమఃకపర్దినే నమశ్శితికంఠాయ నమోమీఢుష్టమాయ నమోగరిష్ఠాయనమ
శ్శిపివిష్టాయనమోహ్రస్వాయ నమోబృహతేనమోవృద్ధరూపిణేనమఃకుమా
రగురవే నమఃశ్వేతాయ నమఃకృష్ణాయ నమఃపీతాయ నమోరుణమూర్తయే
యేనమోధూమ్రవర్ణాయ నమఃపింగళాయ నమఃకిమ్మీరవర్చసే నమఃపా
టలవర్ణాయనమోహరిత్తేజసే నమోనానావర్ణస్వరూపాయనమోవర్ణ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పతయే నమస్స్వరూపాయ నమో వ్యంజనరూపాయ నమ ఉదాత్తానుదాత్త
స్వరితరూపాయ నమో హ్రస్వదీర్ఘ ప్లుత విసర్గాత్మనే నమోనుస్వారస్వ
రూపాయ నమస్సానునాసికాయ నమో నిరనునాసికాయ నమో దంత్యాయ
నమస్తాలవ్యాయ నమ ఓష్ఠ్యాయ నమ ఉరస్యాయ నమ ఊష్మస్వరూపాయ న
మోంతస్థాయ నమః పినాకినే నమో నిషంగిణే నమో నిషాదపతయే నమస్తారా
య నమో మంద్రాయ నమో మధ్యమాయ నమో ఘోషాయ నమో ఘోష
మూర్తయే నమస్తానస్వరూపాయ నమో మూర్ఛనాస్వరూపాయ నమస్స్థాయి
సంచారస్వరూపాయ నమో లాస్యతాండవజన్మనే నమస్తౌర్యత్రికస్వరూపాయ
నమస్తాళాయ నమస్సూక్ష్మాయ నమో దృశ్యాయ నమోర్వాచీనాయ నమః ప
రాచీనాయ నమో వాక్ప్రపంచస్వరూపాయ నమ ఏకాయ నమోనేక భేదా
య నమస్సదసత్పతయే నమశ్శబ్దబ్రహ్మణే నమః పరబ్రహ్మణే నమో వేదాంత
వేద్యాయ నమో వేదపతయే నమః పార్వతీశ్వరాయ నమో జగదీశ్వరాయ న
మో దేవదేవాయ నమశ్శంకరాయ నమస్తుభ్యం మహేశ్వర నమస్తుభ్యం జగ
దానంద నమస్తుభ్యం చంద్రశేఖర నమస్తుభ్యం మృత్యుంజయ నమస్తుభ్యం
త్ర్యంబక నమస్తే పినాకహస్తాయ నమస్తే త్రిశూలధారిణే నమస్తే త్రిపురఘ్నా
య నమస్తేంధకనిషూదనాయ నమః కందర్పదర్పదళనాయ నమో జలంధర
దహరాయ నమః కాలాయ నమః కాలకూటవిషాదినే నమో భక్తవిషాదహం
త్రే నమో నమయని యనేకప్రకారంబులం బ్రస్తుతించిన॥ సీ॥ హరుఁడ కాశే
శ్వరుండై కైటభారాతి యాకారరేఖఁ బ్రత్యక్షమయ్యె। శివుఁడు కాశేశ్వర
శ్రీమహాదేవుఁడై ధాతృస్వరూపంబు దాల్చియొలసె। గంగాధరుండు మకా
శేశ్వరుండయి విధుమౌళి శైవ నావిర్భవించె। నాగకేయూరుఁడు నాగేశ్వరుం
డయి భాసిల్లి శబ్దరూపతవహించె। విశ్వలోకైకభర్త బిందీశ్వరుండయి। భువ
నకారణభావంబు పూనిమెఱసె। నిందఱును బ్రహ్మకిచ్చిరభీప్సితంబు। లైదులిం
గంబులును బ్రణవాత్మకములు॥ వ॥ ఈయైదును దివ్యలింగంబులు॥ గీ॥ దమను
డను బ్రాహ్మణుఁడు భరద్వాజగోత్రుఁ। డాదిమాశ్రమమునను వింధ్యాద్రిద
మన। పాశుపతదీక్షఁ గైకొని కాశియందు। సిద్ధిఁ జేకొనెను విముక్తసీమయందు॥
గీ॥ భూతభూతేశ్వరుఁడు యక్షభర్త దిశకు। నింద్రదిశకును మణికర్ణికేశ్వరుండు।
బ్రహ్మ గోకర్ణపతులవాక్పశ్చిమములకవధులు విముక్తమునకు వింధ్యాద్రిదమన॥
వ॥ అట్టహాసుండు ప్రాగ్ద్వారమును భూతధాత్రీశ్వరుండు దక్షిణద్వారంబును
గోకర్ణుండు పశ్చిమద్వారంబును ఘంటాకర్ణుండుత్తరద్వారంబును ఛాగవ
క్త్రుండు ఈశదిక్కోణంబును భీషణుండు వహ్నిదిక్కోణంబును శంకుకర్ణుండు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రాక్షసదిక్కోణంబును ద్రుమిచండుండు వాయుదిక్కోణంబును నానాప్రమథ
గణపరివృతులై రక్షింతురు గోలాక్షరణభద్రకాళీయకాలకంపనులు గంగా
తీరంబును వీరభద్రనభశేకర్దమలిప్తవిగ్రహస్థూలకర్ణమహాబాహు లసితీరం
బును విశాలాక్షమహాభీమకుండోదరమహోదరులు దేహళీదేశంబును నం
దిషేణపాంచాలఖురపాదకరండకానందకాయబభ్రులు వరణాతీరంబును గాచి
యుందురు॥ గీ॥ కపిలసావర్ణ్యులకును శ్రీకంఠపింగ। ళాంశుమంతులకును నొ
క్కయవసరమున। నేపురకుఁగల్గెనాశ్చర్యమేమిచెప్ప। దనుపుత్రోడనశివుఁ
గూడికొనఁగఁగాశి॥ చ॥ కలశతనూజయచ్చెరువు కాశికయందొక శంభులింగ
ము। దిలలనునక్షతంబులను ధీనిధియొక్కఁడు పూజచేసిపో। నొలికినవానిమే
యుటకునొలిఁ బ్రదక్షిణమాచరించిచి। ట్టెలుకశరీరముం దొఱఁగ కైక్కొను
భోరజతాద్రికూటముల్॥ క॥ ఘటసంభవ శ్రీకాశీ। కటకమునకునికటగగన
గంగాతటిని। చటులకృపీటోర్మిఘటా। స్ఫుటదఘమునకెనమెయితెరపుట
భేదనముల్॥ శా॥ అంభోజాసనునంపవానికినిశక్యం బేను తింపంగనో। కుంభీ
సంభవ డుంఠిరాజకరటక్రోడక్షరద్దానవా। స్సంభేద ప్రవిజృంభమాణవరణా
సంపర్కసంపన్నకా। క్షింభర్యామరసింధు సైకటకముల్ శ్రీకాశికాక్షేత్ర
ముల్॥ క॥ అవిముక్తంబవిముక్తం। బవిముక్తంబనుచుఁ బ్రాతరారంభము
లం। దవధానపరతనెవ్వం। డు వచించును వాఁడు ధన్యుఁడు మునిప్రవరా॥ గీ॥
మొగుచుజంతువుగాశికానగరసీమ। సపునరున్మీలనమునకై యక్షియుగముఁ।
గాంచునిక్కలగా నొక్కకలయునపుడు। త్రిణయనుండుగఁదన్ను సద్దీర్ఘనిద్ర॥
ఉ॥ ఎట్టునుతింతునల్పమతినిల్వ్వలమన్ననయేను గాశికా। పట్టణ శంభుమూర్తుల
కృపాగుణమూర్తులఁ దాంగితేపెదు। రక్కట్టునముంగిటం గనవుగాంద్రయుఁ
బుచ్చుచుఁ ప్రేతిచీపురుం। గట్టియుదానుజొచ్చెఁ గలకంఠునినోంకృతినాదదే
వుని॥ గీ॥ ఓంకృతి శ్రీమహాదేవునొద్దఁగలదు। బిలముపాతాళమున కేగుఁ బె
ద్దత్రోవ। దానివాకిటనుండుదు వాతాపిదమన। సావిదల్లులుకుఱుపల్లజడల
ఋషులు॥ గీ॥ వెంటఁబడివచ్చెఁగాశికి వెలచిభేకి। తిరిగెనందందనోంకారదే
వుభవన। మటఁ బ్రదక్షిణమొనరించెనట్టిమహిమ। నొడలితోడనెయాకప్ప
మృడునిగలసె॥ గీ॥ పాడిమెచ్చించెనొకయింతిపంజళమున। నాడిమెచ్చించె
లేమలాస్యమునొతుల్। పొగడిమెచ్చించెనొకలేమచిగురుఁబోఁడి। కరుణ
గలవాఁడు కాశినోంకారభర్త॥ మ॥ మనుజుండెవ్వఁడు కాశికిం జనఁడు శ్రీమ
త్స్వర్ణదరీతీర్థమం। గనఁడోంకారశశాంకమూర్ధునకు మ్రొక్కండద్దురాత్ముం
డపో। మునిశార్దూలవినాశకారణముదోర్మాలాగ్నికూలంకష। స్తనభారా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లసనూత్నసుధ్యజననీతారుణ్యసంపత్తికిన్॥ చ॥ పనివడిఫాలలోచనుఁడుపర్వ
తరాజతనూజకానతి। చ్చినపరిపాటినీకునరసేయుక చెప్పెదసావధానతన్। వి
నుకలశీతనూభవత్రివిష్టపనాథసమాహ్వయత్రిలో। చనచరితంబుసర్వకలు
షఘ్నముపుణ్యసమృద్ధ్యుపఘ్నమున్॥ క॥ విరజాహ్వయమగుపీఠము। పరమ
ఋషిప్రవరకాశిపట్టణరత్నా। భరణముతద్దర్శనమున। నరుఁడునువిరజస్కుఁ
డగుననఘునిమిషమునన్॥ గీ॥ అనఘచారిత్రకాళిందియునుసరస్వ। తియును
నర్మదయునుదదంతికమునందుఁ। గాలుదిక్కునఁబ్రవహించుఁ గాలకూట।
కంఠపాదాబ్జపీఠోపకంఠమొరసి॥ ఉ॥ సంభృతభక్తిభావనఁద్రిసంధ్యమునందు
నునాతరంగిణుల్। శంభుఁద్రివిష్టపేశ్వరుని జంద్రకళాధరుఁదీర్ఘమూర్చ్ఛవి।
స్రింభమునంగరాంబురుహసంగతమంగళశాతకుంభకుం। భోంభితగంధసార
రసయోగసుగంధనవాంబుధారలన్॥ క॥ స్థాపించెనాస్థలంబున। నాపుణ్యాతరం
గిణిత్రియముచంద్రకళా। నైపథ్యంబులభుజగక। లాపంబులవిమలమణిశిలా
లింగములన్॥ ఉ॥ నిండుమనంబుతోడరజనీకరమౌళిఁద్రివిష్టపేశ్వరున్। దం
డనమస్కృతిప్రణతిన్ భజియించినమర్త్యకోటికిన్। వెండియుఁగర్మబంధ
ములెవెండియునాదివికారబాధలే। వెండియుమాతృయోనిపదవిచ్యుతిసంకట
మేసుటోద్భవా॥ మ॥ గయకేలాయసుగంగమాసవులకుం గాశీపురీవాహినీ।
త్రియవేణీపులినంబులందునిడరాదాతల్లినిందంద్రినిం। బ్రియమాతామహ
లంబితామహులనుం బేర్కొంచుబిండాన్నము। ల్గయికోరోటుప్రియంబు
తోడఁబితరుల్సంస్తాగ్రిముల్సాచుచున్॥ గీ॥ దక్షిణంబుద్రివిష్టపస్థానమున
కుఁ। జెంగటనుసస్వతీమహాక్షేత్రమనఘ। యిచ్చఁగొలిచినవారి కయ్యందు
ధరుఁడు। గరుణసారస్వతంబైనపరమపదము॥ క॥ యమునేశ్వరుఁడుద్రివిష్ట
ప। సమీపముననంబుపతిదెసన్వసియించున్। యమపురభేదననికట। దుర్మ
వాటికఁజూడరవ్యాధుధరునిభక్తుల్॥ గీ॥ ఆత్రిలోచనుప్రాగ్దిక్కునందునుం
డు। నర్మదేశుండునిజభక్తశర్మదాయి। శైవదీక్షావిధిజ్ఞతత్సేవకులకు। మా
తృగర్భార్భకత్వంబునుందుకొడుకు॥ గీ॥ అఖిలనీవారముష్టింప చాగ్రిగణ్య।
ప్రత్యహంబుద్రివిష్టపద్రిష్టయొవ్వఁ। డవ్వశిష్ఠుఁడువిష్టరాభ్యంతరమున। వీస
మంతటిమాత్రంబువెలితిస్రిష్ట॥ ఉత్సాహ॥ లీలమనుజుఁడెవ్వఁడేఁబిలిప్పిలా
తరంగిణీ। దేలిశ్రీత్రివిష్టపేశుఁద్రిపురమథనుశశికళా। మౌళిఁబూజసేయుఁగు
సుమమాల్యములనలెండుడా। కాలిమడమఁజప్పిడించుఁ గాలమృత్యువక్త్రి
మున్॥ మాలిని॥ ఉత్తరవాహినిప్రోపవహించుచు నున్నపిలిప్పిలఁగుంకిమ
ద్రిం। దత్తరపాటొకయించుకలేక యథావిధిఁగోమలతారకరా। ఢక్తకిరి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

టుఁ ద్రివిష్టపనాయకుఁ డెన్నసమంబుగఁ గొల్చినభా। గ్యోత్తరుఁ గాంచినను
స్మృతి సేయుదు రుప్పరవీథిఁ జరించు సురల్॥ గీ॥ ఇతరదేశంబులందు పార్జితము
లయిన। పాపములు వాయుఁ గాశికాపట్టణమునఁ। గాశిఁ జేసిన పాపమెక్కడను
బాయ। దదియుఁ బాయుఁ ద్రివిష్టపోపాంతభూమి॥ గీ॥ కాశిజంబూతటస్వోపక
నకభూప। గాశియందు త్తమంబులు గమనిరూఢి। సింధుసంభేదమోంకారశివప
దంబు। శ్రీత్రివిష్టపనాయకక్షేత్రతలము॥ క॥ విదితముగఁ గాశినడుమం ద్రిదశ
మణికిరీటకోటిదీధితివిలస। త్పదుని ద్రివిష్టపుఁ గొలిచిన। నదవీయసి మోక్షపద
వియధికవివేకా॥ శా॥ కుంభీసంభవ శ్రీత్రివిష్టపుని గ్లాకోటీరుసింధుత్రయీ। సం
భేదస్థలివాసుఁ గొల్చునరునిన్ సాధింపఁ గాఁజాలునే। కుంభీపాకముఖప్రధానన
రకక్రూరప్రకారవ్యధా। సంభారంబులనీనఁజాలు మదిరాస్వాదాదిపాపౌఘ
ముల్॥ సీ॥ క్రూరుండు పిశునుండు గోఘ్నుఁ డభక్ష్యభక్షకుఁడు విస్రంభవిఘాతు
కుండు। గురుతల్పగుఁడు నిందకుఁడు నాస్తికుఁడు కూటసాక్షి పరద్రవ్యచౌర్యప
రుఁడు। మాతాపితృత్యాగి యాతతాయి శఠుండు పరదారలోలుండు గరళదుం
డు। కులధర్మవిముఖుండు గురుజనద్వేషుండు బ్రహ్మహత్యాసురాపానరతుఁ
డు। నాఁగఁగలపాపులకఘంబు నీఁగదిక్కు। శ్రీత్రివిష్టపదేవుండు శేషధరుఁడు।
నీలలోహితు నభవు నిందించునట్టి। కర్మచండాలునికిఁ దక్కఁ గాశియందు॥ క॥
ఇందుకళాశేఖరునిన్। నిందించుట నిగమపదము నిందించుట ద। ల్లిందండ్రిన్నిం
దించుట। నిందించుట హర్యజాదినిర్జరకోటిన్॥ క॥ శివనింద సేయు పాతకు। దవు
దవ్వునఁ జూచి తొలఁగఁదగు శైవులకున్। శివనిందాపరుపలుకులు। చెవియొడ్డి
వినఁగఁదగదు శివభక్తులకున్॥ ఉ॥ సత్యము పల్కెదన్ శ్రుతులు శాస్త్రము
లాగమముల్ పురాణముల్। ప్రత్యయ మయ్యె నే నిజముఁ బల్కెద రింతియ కాక
యేమిదు। ర్గత్యపహారదక్షయగు కాశియ తీర్థము తీర్థకోటిలో। నిత్యుఁడు విశ్వ
నాయకుఁడు నిక్కపుదైవము దైవకోటిలోన్॥ గీ॥ ఆదిపంచనదంబునయందు
మునుఁగు। నాఁడు మణికర్ణికాతీర్థమంత మీఁద। విశ్వనాథుని భక్తి సేవిం
చుఁ బిదప। నటవిఖండించు మనుజుఁ డొక్కఁ డయఘంబు॥ శా॥ వాతాపీల్వల
దైత్యమర్దనతగున్ వర్ణింపదివ్యామృత। జ్యోతిర్లింగతనున్ ద్రివిష్టపుని నస్తోక
ప్రభావాన్వితున్। బాతాళంబుననుండి వెల్వడిపురీపర్యంతభాగీరథీ। స్రోతస్వి
న్యుపకంఠభూమిఁ గృతవాసుం జ్ఞానసర్వేశ్వరున్॥ వ॥ త్రివిష్టపేశ్వరునకుఁ బ
శ్చిమభాగంబున ద్రోణేశ్వరలింగంబు తదగ్రభాగంబున నశ్వత్థామేశ్వరలింగం
బటపిలుంద శాంతనవేశ్వరలింగం బశ్వత్థామేశ్వరలింగంబునకు వాయుదిగ్భా
గంబున వాలఖిల్యేశ్వరలింగంబు తత్సమీపంబున వాల్మీకేశ్వరలింగంబు [illegible]

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యుఁ ద్రివిష్టపేశ్వరలింగంబుమాహాత్మ్యంబభివర్ణించెద ॥ గీ॥ అమ్మహాదేవ
ప్రాసాదమాశ్రయించి। యుండుపారావతంబులు రెండు నెమ్మి। నాలుమగఁడు
నగహ్యర్గాహార్హస్థ్యగరిమ। సకలకాలంబుగవఁగూడిసంచరించు॥ సీ॥ పక్షా
గ్రములవీచిప్రాసాదవలభికా పర్యంతములధూళిపాఱఁదుడుచుఁ । జరువు
యాతాయాతములఁ బ్రదక్షిణములు మాటిమాటికిగర్భమంటపికకు । సోమ
సూత్రప్రణాళీమార్గనిష్ఠ్యూత తీర్థోదకంబులుదివుటఁ గ్రోలు । భక్షించుదే
హళీబల్యర్థనిక్షిప్తపిండసిక్థములుసంప్రీతిమెసఁగ । వినుతిత్రికాలంబునర్చనావే
ళలందు। శంఖకాహళపటహఝర్ఝరరవంబు। కాశినగరంబునఁద్రివిష్టపే
శునగరి। నవ్విహంగమరత్నంబులనుదినంబు॥ వ॥ ఇవ్విధంబునం బారావతస్త్రీ
పుంసంబులు సంసారసుఖంబులనుభవించుచు నొక్కనాఁడు త్రివిష్టపదేవభ
వనచంద్రశాలాగర్భవితర్దికానిర్వ్యూహవిటంకనీడంబునంగూడిమెలంగి యా
డుచుండ నొక్కశ్యేనంబుమిథునంబుదవ్వుదవ్వులంగనుంగొనిచేరవచ్చి జాల
కంబులలోనుండె తన్నునలవోకయుంబోలెఁగనుంగొనుచు దుర్గసమాశ్రయ
బలంబుననయ్యుగ్మంబు లెక్కసేయక యున్ననప్పటికినొడుపుదప్పితొలంగి యె
క్కడికేనియుంబోయెఁ బరేంగితజ్ఞానచతురయగునప్పారావతిపతికిట్లనియె॥ సీ॥
మనపాలివేఁటువిత్తనియెఱుఁగుదుగదా యెఱుఁగవొశ్యేనంబు హృదయనా
థ। ప్రబలమైనట్టిదుర్గంబులోనున్నార మగుటనేటికిఁదప్పెఁ బ్రాణభయము।
నైపుదప్పినమహాకోపంబుతోడనపోయె వైరంబాత్మఁబూనిదాయ । యొండు
చోటికినేగుటుచితంబుమనకింకవానికిన్నకునొర్చువారమెట్లు । చిచ్చువాతను
బరివాతఁజిక్కనడక ।తప్పిపోయినవార లేతజ్జులంపుఁ। దాతకట్టిన చెఱువంచుఁ
దగునెమునుఁగ। నిల్లువిడువంగ లేక చావేలమనకు ॥ చ॥ అనవినిపారువంబునవ
యావనగర్వమునంబడంతికి । ట్లనునిదియేమి నాబలపరాక్రమసంపదయింత
మాత్రమే । తనసరివారికిన్వొఅచిధామము పాడరఁజేసెడాగఁబో । యినసరి
యుండ్లనాకుసగరేఖగమోయదియేమిదయ్యనో ॥ గీ॥ అదివిహంగమమేను
విహంగమంబ । పెసరగింజకుఁదక్కువే పెసరగింజ । యబలయటుచూడుమ
పక్షియపటడఁతుఁ। గుటిలచంచూపుటీకోటికుట్టినముల ॥ వ ॥ అనిసధర్మ
జయతియనుచుం బారావతియూరకుండ మఱునాఁడుత్రేపకడనాశ్యేనంబుద్రి
విష్టపేశ్వరునగరీప్రాసాదంబుమీఁద నిర్గమద్వారంబురోధించిపొంచియుండి
సంచారార్థంబుదిక్కుల్కువెడలునక్కలరవంబుల నుక్కఁదండసంబువోని
ముక్కునసంకుశంబులంబోలుచరణనఖాంకురంబులం జెట్టనుంబోతునుంగఱి
చియుఁ జేకియుంబట్టియేకాంతప్రదేశంబునభక్షించునదియై యంతరిక్షంబున

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దవ్వుగాఁ గొనిచని యెనప్పుడు సేయునది లేక కాందిశీకత్వంబునం జిక్కుపడియు
వివేకనిధియైన పారావతి పాఱువంబు దప్పక చూచి నయనసంజ్ఞం గాలుంగ ఱువు
మనిపలికిన॥ ఉ॥ శ్యేనముగాలిఁ వ్రేలుగఱచెఁ దిటదప్పక పాఱువంబులో। నూని
నతీవ్ర వేదనకునోరువఁ జాలక సత్క్రియానుసం। ధానము పాదధూననము దత్స
మయంబునఁ జేసెఁ బత్రియా। మానమునంద పారిరసమానరయంబునఁ బక్షిదం
పతుల్॥ వ॥ పారియొక్కచోటం గూడి బలవద్విరోధంబునం జేసి కాశినుండ వె
డలి యయోధ్యానగరంబున సరయూతీరంబునం బెద్దకాలంబు మనువుమని
యపరజన్మంబున మందారవామకుండను విద్యాధరుండును రత్నావతియను నా
గకన్యకయునై జన్మించి జాతిస్మృతివశంబున సపాఱువంబులు రెండును దంపతు
లై కాలక్రమంబునఁ గాశీత్రివిష్టపేశ్వరు సేవించి ముక్తులైరి ఈత్రివిష్టపేశ్వర
మాహాత్మ్యంబు॥ గీ॥ ఆదిపరమేశ్వరుఁడు గౌరి కానతిచ్చె। నట్టిపరిపాటిఁ జెప్పె
దనఘునీకుఁ। గాశికేదారశంభులింగంబుమహిమ। సావధానత వినుము వింధ్యా
ద్రిదమన॥ వ॥ అనేకజన్మసంచితంబులైన పాపంబులు గేదారేశ్వరస్మరణంబు
నం బాయు సాయంప్రాతఃకాలంబులం గేదారేశ్వరస్మరణంబు సర్వదురితహ
రంబు॥ శా॥ ప్రాతఃకాలమునందు మర్త్యుఁడు హరుకేదారనామాభిధానప్రద।
స్ఫీతఃపూరమునన్ మునింగి పరమజ్యోతిర్మయంబున్ మనిని। ధ్యాతవ్యంబును శాశ్వ
తంబునగు కేదారేశలింగంబు సం। ప్రీతిం జేరి భజించ కాంచు వితతాభీష్టార్థ సంసి
ద్ధుల॥ వ॥ తొల్లి రథాంతరకల్పంబునందు వసిష్ఠుండను విప్రుండు హిరణ్యగ
ర్భాచార్యువలనం బాశుపతదీక్షునడసి కేదారేశ్వరుని సేవించి ముక్తుండయ్యె
నెండియు॥ సీ॥ శిశిరభూధరకన్య చిఱుబంతిపసపాడు నెందు సాయంకాలమిం
పెలర్ప। నరుఁడందు జలము నుద్ధరణంబు సేవించి శంభులింగము దాల్చు జఠరపీఠి।
వినుపీథిఁ బోరాడి వివశంబులై కూలి హంసంబులయ్యె వాయసము లెందుఁ। బ్రవ
హించు నెందు శ్రీభాగీరథికిఁ బోటి యమృతస్రవాహ్వయమైన తటిని। యదివి
ముక్తవధూకంఠహారతిలక। దివ్యకేదారలింగైకతీర్థభూమి। నదనదీవాగ్వి
పల్వలప్రవాహసమగ్ర। ద్రాక్షపందిలి కాశికోద్యానమునకు॥ వ॥ అందు గౌరీకుం
డంబు గౌరీతీర్థంబు నమృతస్రవాతీర్థంబు గలహంసతీర్థంబు మొదలుగా
ననేకతీర్థంబులు గలిగియుండుఁ గేదారేశ్వరంబునకుత్తరంబునఁ జిత్రాంగదే
శ్వరలింగంబు దత్సమీపంబునం గేదారేశ్వరస్థానంబు దక్షిణంబున నీలకంఠే
శ్వరలింగంబు నీలకంఠక్షేత్రంబునకు వాయవ్యభాగంబున నంబరీషేశ్వరలిం
గంబు దత్సమీపంబున నింద్రద్యుమ్నేశ్వరలింగం బాదక్షిణంబునఁ గాలంజే
శ్వరలింగంబు చిత్రాంగదేశ్వరునుత్తరంబున క్షేమేశ్వరలింగం బది కేదారలిం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గమాహాత్మ్యం బెంకధర్మరాజేశ్వరలింగమాహాత్మ్యంబువివరించెద॥ గీ॥ అనిన:బ్రియమందినై మిశేను నిగణంబు। సూతునర్చించిభక్తిసమేతమగుచు। ధర్మరాజేశశివుమహాస్థానమహిమ। గుహుఁడుసెప్పినవిధమునఁగుంభజునకు॥ వ॥ అవ్విధంబు మాకానతిమ్మనుటయు॥ శా॥ కల్పాంతానిలఘూర్ణమానజలముంగర్జానినాదోద్భవా। సల్పాటోపకఠోరధాటిపటహాహావ్యర్థోపవిధ్వస్తసం। కల్పారాతిస్పృపాలసంశ్రితకులక్ష్మాభృద్గుహాగేహయా। కల్పక్ష్మామపటీరహీరహిమవాక్కాశ్మీరచంద్రద్రవా॥ క॥ వీరావతారవితరణ। పారాయణహృదయరాజపరమేశ్వరది। గ్వారణకరిసన్నిభభుజ। ధారాసురదానదర్పధ:ణీధ్వపతీ॥ మాలిని॥ ధరణిభరణహేలాధఃకృతక్రోడలీలా। జరఠకమఠభూభృచ్చక్రచక్రేశ్వరాశా। ద్విరదనివహశుంభద్దీర్ఘదోస్తంభయుగ్మా। భరితగుణవలీపాపంటవంశప్రదీపా॥

గద్య॥ ఇది శ్రీమత్కమలనాభపౌత్ర మారయామాత్యపుత్ర సుకవిజనవిధేయ శ్రీనాథనామధేయప్రణీతంబైన కాశీఖండంబను మహాప్రబంధంబునందు షష్ఠాశ్వాసము సమాప్తము.

శ్రీ ర స్తు.

కాశీఖండము – సప్తమాశ్వాసము.

శ్రీరాజరాజకరుణా। ధారధరాభరణకరణధౌరంధర్యా। స్ఫారభుజార్గళభక్తిస। మారాధితభుజగహారయన్నయవీరా॥ వ॥ అక్కథకుండు శౌనకాది మహామునులకిట్లనియె॥ గీ॥ ధృథవివేకధర్మేశ్వరతీర్థమహిమ। యబ్జజునకైనవర్ణింపనలవియగునె। యమ్మహాక్షేత్రముననున్నయండజములు। బ్రహ్మవిజ్ఞానవాసనాప్రవణమతులు॥ వ॥ కాశీమధ్యంబున నఘ్ర్యమణినిర్మితంబై మోక్షలక్ష్మీవిహారస్థానంబై సముత్తంభితశాతకుంభమండలీమండితసుధాధవళసౌధవీథివిభ్రాజితంబై యవతరణరభసశీర్ణస్వర్ణదీస్రోతశ్శీలాశాసుకారిపుంగవపతాకాలంకృతంబై గవాక్షవివరోద్గీర్ణ గుగ్గులు మహీసాక్షిధూపధూమరేఖాస్మారితస్మరహరకంఠమూలకఠోరకాలకూటవిషచ్ఛాయాచ్ఛటగుచ్ఛంబైయుండుముక్తిమంటపంబున ముక్కంటి మధ్యాహ్నకాలంబున బ్రాహ్మణవేషంబున వైశ్వదేవబలిహరణంబులు సేయుమహాప్రసాదంబునకుపేంద్రదిగ్భాగంబున జ్ఞానమంటపంబునందు బాలేందుధరుండు దక్షిణామూర్తిస్వరూపంబుధరియించిబ్రాహ్మణులకుజ్ఞానోపదేశంబు సేయుఁదత్ప్రాం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తంబునవిశాలాక్షి హర్మ్యంబునందును బ్రతివాసరంబును గతపకాలంబునందు॥
సీ॥ పసిఁడికమ్ములతోడి కుసుమపూవన్నియ నిద్దంపుఁ బుట్టంబు నెఱియఁగట్టి। యిం
ద్రనీలములతో నెడకట్టి గ్రుచ్చిన రమణీయ తారహారము ధరించి। పారిజాతకసు
ప్రసవగర్భిణియైన కబరిపైఁ జెంగల్వకచ్చు నిలిపి। ఫాలభాగంబునఁ జన్నిరువెంది
చినకమ్మకస్తురితిలకమ్ము దీర్చి। పలుదచన్నులఁ జలుగు కంచులికఁ దొడిగి। కటి
భరంబున వజ్రాలకమరుఁ దాల్చి। యరసియాఁకొన్న నారికి నమృతభిక్ష। గరుణ
నిడు శ్రీవిశాలాక్షి కాశియందు॥ వ॥ విశాలాక్షి పీఠస్థానంబునకు సమీపంబునఁ
జక్రపుష్కరిణీతీర్థంబు॥ గీ॥ భవ్యతఁ నిష్ఠను భయదర్భలును దాల్చి। సంధ్యవా
ర్చుచుఁ జక్రపుష్కరిణియందు। ఫాలనేత్రుండు దాంక బ్రహ్మమంత్ర। వర్ణ
కర్ణేజపుఁడు ప్రతివాసరంబు॥ వ॥ ఆతీర్థంబునకు సమీపంబున రత్నేశ్వరలిం
గంబు దత్సమీపంబున వృషభధ్వజలింగంబు తత్సమీపంబున నాదకేశవపీ
ఠంబు తత్సమీపంబునం బంచనదతీర్థంబు తత్సమీపంబునఁ బంచముద్రమ
హాపీఠంబు తత్సమీపంబున వీరేశ్వరలింగంబు తత్సమీపంబున సిద్ధేశ్వరపీఠం
బు తత్సమీపంబున యోగినీపీఠంబు॥ గీ॥ కలవు పీఠంబులానందకాననమునఁ।
జెట్టు ద్రెవేసినఁ జేరెడ క్షీణపుణ్య। యర్థవాదంబుగాదు సత్యంబ కాని। పెద్దపీఠం
బు ధర్మేశపీఠకంబు॥ క॥ విశ్వభుజాగౌరీపర। మేశ్వరి సేవించియుండు నింద్రాణి
సమ। గైశ్వర్యము సౌభాగ్యము। శాశ్వతముగ భర్తసంప్రసాదముఁ గాం
చెన్॥ వ॥ విశ్వభుజాదేవి మనోరథతృతీయావ్రతంబున నారాధించి శచీదేవి
యింద్రుని నరుంధతి వసిష్ఠు ననసూయ యత్రిని సునీతి యుత్తానపాదుని భర్త
లంగా వరంబు వడసి రీవిశ్వభుజాదేవి సమీపంబున నాశావినాయకుండు పరి
శాఖలభక్తమనోరథసిద్ధిదాయకుండై యుండు॥ గీ॥ వృత్రవధసంభవంబైన
వృజినమునకు। శాంతిగాఁ గాశికాపురి జంభభేది। ధర్మపీఠంబునకును బ్రాంతంబు
నందు। నిష్ఠతో శంభులింగప్రతిష్ఠ సేసె॥ వ॥ ధర్మతీర్థంబు బ్రహ్మహత్యాదిపా
పంబులపనయింపఁ జాలు నిందేశ్వరుండు దారకేశ్వరునకుఁ బశ్చిమభాగంబున
శచీశ్వరుండును నింద్రేశ్వరుం బరివేష్టించి లోకపాలేశ్వరులును ధర్మేశ్వరున
కుం బశ్చిమభాగంబున సూర్యశశీశ్వరుండును దారుకేశ్వరునకు నాలుగుదిక్కుల
దత్తేశ్వర వైరాగ్యేశ్వర జ్ఞానేశ్వరైశ్వర్యేశ్వరులు నుండ్రు గదంబశిఖరంబును
వింధ్యపాదంబునద మునికొడుకు దుర్దముండను వాఁడు దురాచారుండై యొక్క
పురుషునివలన జ్ఞానోపదేశంబు వడసి కాశికిం జని లింగప్రతిష్ఠ సేసె నా దుర్దమేశ్వరు
భజించు నారలకు భోగమోక్షప్రదాయకుండై యుండు నమిత్రజిత్తను రాజు
విష్ణుభక్తిపరాయణుండు నారదమునుపదేశంబువలనఁ గాలకేతుండను రాక్షసు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నిచేతనపహరిఁ బంబడి పాతాళలోకంబునం జంపకావతియను పట్టణంబునను
డిమలయగంధియను విద్యాధరకన్యకం బెండ్లియాడి యానందకాననంబునకరిగి
విశ్వేశ్వర దేవదివ్యలింగస్థాపనంబునందు నకాంతిమనోరథతృతీయావ్రతంబు
నోమించి పుత్రవంతుండయ్యె॥ గీ॥ మరి హయగ్రీవతీర్థంబు మానినర్య। కాశికా
తీర్థములలోన ఘనము మహిమ। నంతకంటెను గజతీర్థ మభ్యధికము। ప్రథిమఁ
గోలాన రాహాతీర్థంబునట్లు॥ వ॥ దిలీపతీర్థంబు సప్తాబ్ధితీర్థంబు హంసవ్యాఘ్రే
శ్వర ముకుంద పృథు పరశురామ బలభద్ర దివోదాస హరంపాశ తాశ్వమే
ధ బంది శుక్ర భవానీ ప్రభాస గరుడ బ్రహ్మ వృద్ధార్క నృసింహ చిత్రరథ ధ
ర్మ విశాల లలితా గౌతమ గంగా కేశవ నర్మదా వసిష్ఠ మార్కండేయ భా
గీరథీ ఖురకర్తరీతీర్థంబులివి మహాపుణ్యతీర్థంబులు॥ గీ॥ ఇపుడు సెప్పిన
తీర్థంబు లెన్ని గలవు। వీనినన్నిటి రాశిగా వించియందు। మూఁడు గోటులు
శివలింగములను నిలుప। నీసమష్టి వీరేశ్వరు నెనయ లేవు॥ గీ॥ అర్థిసేతీర్థమునఁ
దీర్థమాఁడె నెవ్వఁ డతనికా తీర్థమాడిన యంత ఫలము। అనఘ వీరేశ తీర్థమాడిన
నయంత। గాంచు నిశ్శేష తీర్థావగాహ ఫలము॥ గీ॥ మలయగంధి తనూజుండు క
లశజన్మ। వీరుఁడను వాఁడు వాఁడు సేవింపఁ బట్టి। యబ్బ శివునకు వీరేశుఁడనెడు
నామ। మనఘ యానందకాననాభ్యంతరమున॥ వ॥ మఱియు సంగమేశ్వరతీర్థం
బు పాదోదకతీర్థంబు క్షీరాబ్ధితీర్థంబు శంఖతీర్థంబు మఱియుఁ జక్రపద్మగరు
త్మద్వైకుంఠ నారదాంబరీష దివ్యకేశవ దత్తాత్రేయ భాగవత వామన నీల
గ్రీవోద్దాలక నరనారాయణ యజ్ఞవరాహ విదారణ నరసింహ లక్ష్మీనరసిం
హ గోపీ గోవింద శేష సాంఖ్య మహిషాసుర బాణ వైతరణీ ప్రణవ పిశంగి
లా పిలప్పిలా నాగేశ్వర కర్ణాదిత్య భైరవ ఖర్వ నృసింహ పంచనదతీర్థంబు
లివి మహాతీర్థంబులు భోగమోక్షప్రదంబులు॥ స్రగ్ధర॥ ఆనందారణ్యపూర్ణమ
ధ్యమునఁ గలవు కోట్లర్బుదన్యర్బుదంబుల్। నానాముక్తిప్రదంబుల్ నలినజము
రభిన్నాకరాడ్వందితంబుల్। స్థానంబుల్ గల్గు నీపంచనదమున మహాశంభుతీ
ర్థంబుతోడన్। వానిన్ సామ్యంబు సేయన్ వలదు బహులనిర్వాణలక్ష్మీసమృ
ద్ధిన్॥ వ॥ మఱి జ్ఞానప్రసాదతీర్థంబు మంగళతీర్థంబు మయూఖాద్రితీర్థంబు మఖ
తీర్థంబు బిందుతీర్థంబు పిలిప్పిలాతీర్థంబు మఱియు వరాహమరుదీశ్వర
మిత్రావరుణాగ్న్యంగారక కాలచంద్ర విఘ్నేశ్వర హరిశ్చంద్ర పర్వత కంబ
లాశ్వతర సరస్వత్యుమాభౌమ మణికర్ణికాతీర్థంబు లివి తీర్థోత్తమంబులు॥
గీ॥ వింటివిని పుణ్యతీర్థంబులు వేనవేలు। కలశసంభవ చెప్పితిఁ గారణమున। హె
చ్చు నందాఢదగవుగాదిల్వలారి। యన్నిటికిఁ బెద్ద మణికర్ణికయని యెఱుంగు॥

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ॥ అనిదశాశ్వమేధమగ్రంబుతీర్థంబు। పంచనదముగాశిఁ బసగలయది। వాని
కంటెఁ బెద్దనాతాపితాపన। చక్రపుష్కరిణియసంశయంబు॥ వ॥ ఇంకదుశ్వా
సోఽంగమాహాత్మ్యంబు వినుపించెద నాకర్ణింపుము॥ గీ॥ సకలదేశంబులందు
ను సంచరించి। ఋషివరేణ్యుఁడు దూర్వాసుఁ డేగుదెంచె। నఖిలముక్తివధూవి
హారావరోహ। సౌధవీధికిఁ గాశికాస్థానమునకు॥ వ॥ ఇట్లు వచ్చి యమ్మహాభాగుం
డు భాగీరథీనదీమాతృకంబులై ముక్కారును బండు పంటవలంతి కేదారక్షే
త్రంబు నిర్ధౌతకలధౌతశలాకాశికలశంకనంకురింపఁజేయుఁజాలు క్రొత్తమొల
కలెత్తునవియును సుకుమారశుకచ్ఛదచ్ఛటాచ్ఛాయాదంబులై యడ్డపచ్చ
గొనునవియును నార్యావర్తదేశమత్తకాశినీజంఘాకాండ పాండిత్యంబుగం
డూషించు చిగురుపొట్టలఁ గనుపట్టునవియును బదియాఱువన్నె కడానికుందనం
బు హెచ్చుకుందాడు పసిమిఁ బచేల్మిమంబులగు నవియునైన పానఁగుంజేలు
ను వికటఘటీయంత్ర వ్రాతవాపికాసలిలధారాధోరణీ ప్రవాహసేక సంవ
ర్ధితంబులై జంబూజంబీరనారికేళ సహకారకురువకవకుళాశోక శాకోటకు
టజముఖనిఖిలవిటపివాటికాభిరామంబులైన యారామంబులును సముద్దండ
పుండరీక కువలయకుముదషండమండితంబులగు తీర్థకుండంబులును నారసా
తలగంభీరసలిలసంభారంబులయిన పరిఘాచక్రంబులును గనకగిరిప్రదీప్రవప్రా
కారంబులగు ప్రాకారంబులునుం గనుంగొనుచు భూర్భువస్స్వర్మహాలింగమ
కుటగంగాతరంగకూటకోలాహలవ్యాజృంభితసముత్తంభితశాతకుంభ సౌధభ
వనచంద్రశాలావలభీగర్భక్రోడంబులను ఖషోల్కాదిత్యప్రత్యగ్రకిరణకందళీసం
దోహస్పందకందళితమందాకినీకనకారవిందకాననంబును జేగిషవ్యేశ్వరభూ
షాభుజంగభూత్కారపవనధారాతరంగితోత్తుంగపుంగవ పతాకాకౌశేయప
ట్టపటీవల్లీవేల్లితనభోంగణంబును వికటదేవీకరకఠోరడమరుఢాంకార బృంహి
తబ్రహ్మాండమండలంబును ద్రుమిచండవతీకళాకంఠ మూలకాకోల విషమ
షీవిస్తృత్వరాంధకారచ్ఛటా సంఘాతజ్యోతిరింగణాయమాన శశివతంసమండ
లంబును మాహేశ్వరీవాహనవృషలంబకగళకంబళకషణ మసృణత్వక్ శా
ఖాస్కంధపరిణాహ బంధురావరణా సింధురోధఃప్రత్యాసన్నచైత్య ద్రుమం
బును ఢుంఠిరాజశుండాకాండచుళికితోన్ముక్తజ్ఞానవాపికాసలిల నిర్ఝరఝ
లాంతరితంబును గ్రోధభైరవప్రబలహుంకారకఠినతరకహకహాట్టహాసముఖ
రిత ప్రాకారగోపురాట్టాలకంబును గర్మబీజంబులకునూషరంబును బుట్టువుల
కువిషకోలును గల్మషంబులకుఁ గర్తరియును మంగళంబులకు నాస్పదంబు
ను గైవల్యంబులకు ఘంటాపథంబును జ్ఞానంబులకుఁ జానకంబును విరక్తికి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నెలవును విభవంబులకుఁ బ్రభవంబును విలాసంబులకు నివాసంబయిన కాశి
కాపట్టణంబుఁ బ్రవేశించి॥ గీ॥ తపసిపెద్దయుఁగాలంబు దపము సేసి। కాలగళుపే
టనానందకాననమున। ఫలముగకుదూరమైనఁగోపంబు వుట్టె। కాశినగరంబుశ
పియింపఁగా దలంచె॥ అప్పుడు ప్రత్యక్షంబై॥ చ॥ కహకహనవ్వెదంప్రికలగ
ల్లమెఱుంగులు భానుదీప్తిసం। గ్రహముదిరస్కరింపశితికంఠుఁడు కుంఠితరోషదీ
ప్తుఁడై। యహహ దురాత్మ కాశిపయినల్గెదవే యనుపల్కుపల్కె నాగ్రహ
మున నేను ఢుంఠిగణరాజును దేవ్ఛతిమమ్మునీంద్రునికా॥ అప్పుడు॥ సీ॥ నందిచే
సువిలోచనముల నిప్పులు రాలెఁ శూలంబు చేనందె సోమనంది। మృత్యుప్రకంప
నుమే నెల్లఁ జెమరించె దండుఁడాస్ఫోటించె ధరణిఁ గాలఁ। గుంభోదరుండు భ్రూ
కుటిఫాలమునఁ బూనెఁ గోకిలాక్షుఁడు పండ్లు గొరికికొనియె। నగ్నిజిహ్వుండు
ఘోరాట్టహాసము సేసెఁ గృత్తివాసుండు హుంకృతి యొనర్చె। భృంగితుండు
లుతాండవప్రియుఁడు రేఁగె। డమరుకంబులు వాయించె రమితపటిమ। రాజశేఖ
ధరుండు దుర్వాసు మీఁద। నలుగు బెట్టెఁగి తదీయరోషానువృత్తి॥ శా॥ ఆభు
గ్నభ్రుకుటీకరాళముఖులై యుంగంబులుప్పొంగ ద్యా। వాభూమ్యంతరమట్ట
హాసడమరుధ్వానంబులన్ బిట్టుసం। క్షోభింపం బ్రమథధ్వజిన్యధిపతుల్ కుంభోద
రాదుల్ మహా। భూభృత్సన్నిభులంఘ్రులన్ ధరణియాస్ఫోటించి తాటించు
చున్॥ క॥ జడముడులు జటిలభృకుటులు। ముడివడఁగనుఁగవలఁ గెంపుమొల
తేరంగా। మృడుప్రమథులు పులితోలుం। గడవసములు మడిచికొను చుఁగడు
రభసమునన్॥ ఉ॥ చంపుదు మేకృతాంతుశిఖిచండ మయూఖుల బారిగొందు
మే। దంపుదు మేకుభృత్పరివృఢంబుల మొత్తుదుమే యజాండముల్। జంపుదు
మే చతుర్దిశలు జృంభితబాహుపరాక్రమక్రియా। సంపద సాంపుమీఱఁబురశా
సను నానతియింతిగల్గినన్॥ అని వెండియు॥ గీ॥ మాటిమాటికిఁ గోపసంభ్రమము
పేర్మి। గత్రపాత్రంబులందున్న గమ్మభూతి। వదనములఁ బ్రామికొనుచు నిర్వ
క్రలీల। హరహరా యనిపల్కిరి యుభ్రమథులు॥ వ॥ అప్పుడు దుర్వాసుండు శ
ర్వాణీపతికి దండప్రణామం బాచరించి తలవకారముండకఛాందోగ్య శ్వేతా
శ్వతరాద్యుపనిషదర్థగర్భితంబులైన బహువిధస్తోత్ర సందర్భంబుల నమ్మహా
దేవుఁ బ్రస్తుతించె శివుండునుం బ్రసన్నుండయి యమ్మునీంద్రునకుం గోరిన వ
రంబులొసంగి యంతర్హితుండయ్యె ననంతరంబ॥ గీ॥ అమ్మునీంద్రుఁడు దన
పేరనధికభక్తిఁ। గాశియందుఁ బ్రతిష్ఠించెఁ గాలకంఠు। దివ్యలింగంబు భాగీర
థీతటంబు। సంధుమణికర్ణికాతటోపాంతభూమి॥ వ॥ దుర్వాసోలింగంబు సర్వా
భీష్టఫలదాయకంబును రవిశ్వేశ్వరలింగంబు ప్రాదుర్భావంబు వివరించెద

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సావధానమతివై యాకర్ణింపుము త్వష్టప్రజాపతికొడుకు విశ్వకర్మ బ్రహ్మచర్యంబున భిక్షాన్నభోజనుండై గురుకులంబున విద్యాభ్యాసంబు సేయుచుండఁగా నంత॥ సీ॥ వానకాలమున వచ్చినవర్షంబులందంద జడివట్టికురిసె నాశ్రమ మియందు। గురుఁడు నాకొక్క మందిరము నిర్మింపుము నుదక ధారలచేత నురవకుండ। గురుపత్ని నాకొక్క కుబుసంబు కుట్టుము చలిగాలి యొడలిపైఁ బొలయకుండ। గురునందనుండు నాకురచింపు పాదుక లడుసు పాదంబులందంటకుండ। గురుతనూభవ నాకు బంగరువు తొడవు। వజ్రభూషలు సేయు తాల్పంగవలయు। ననుచుఁ బ్రార్థించి రందఱికి తఁడు మొక్కి। యిన్నియును దానుగల్పింపనియ్యకొనియె॥ వ॥ ఇవ్విధంబున గురునకు గురుపత్నికి గురుపుత్రునకు గురుతనూభవకు నారలుగోరిన యర్థంబులు సంఘటింపనను వెఱుంగక చింతాక్రాంతుండై దైవయోగంబున నొక్క పుణ్యపురుషు నుపదేశంబున గాశికరిగి శివలింగంబు ప్రతిష్ఠించి పరమనిష్ఠం బద్ధకాలంబు తపంబాచరించినం బ్రత్యక్షంబై విరూపాక్షుండనుగ్రహింప సర్వధాతువులకు సర్వదారువులకు సర్వశిలలకు సర్వమణులకు సర్వరత్నంబులకు సర్వపుష్పంబులకు సర్వవస్త్రంబులకు సర్వసుగంధంబులకు సర్వకందమూలఫలంబులకు సర్వచక్రంబులకు దానకర్తయగునట్లుగా వరంబు వడసి గురుజనంబుల యాజ్ఞ చెల్లించి విశ్వోపకారపరుండయ్యె నతనిపేరఁ గాశివిశ్వకర్మేశ్వరుండు విశ్వాభీష్టఫలప్రదాయకుండై యున్నవాఁడింక దక్షేశ్వరలింగంబు ప్రాదుర్భావంబు వివరించెద॥

ఉ॥ సామజదైత్యశాసనుఁడు సాంసగర్వుఁడునచ్యుతుండును। త్రాముఁడునాదిగాసురకదంబము గొల్వనశేషలోకర। షా మహనీయమౌక్తికరజతశైలముపైఁ గొలువుండె సద్ధము। క్షౌమమణిభూషితంబైన కాంచనరమ్యశిలాతలంబునన్॥

తదనంతరంబ॥ గీ॥ వేలుపులనెల్లఁ బరిపాటినీక్షణొలిపె। సముచితంబైన తారతమ్యమున శివుఁడు। మఱి చెదక్షప్రజాపతి మామననుప। నెట్టివారికి మఱపులేదెట్లోకపుడు॥ వ॥ ఖిన్నుండై యతండును మరలి నిజస్థానంబునకుం బోయి నిజాంతర్గతంబున॥ సీ॥ ఇతనివంశం బెద్ది యెఱుఁగంగవచ్చునె యితని గోత్రం బెవ్వఁడెఱిఁగినాఁడు। దేశంబుగుఱుతు సాధింపంగవచ్చునె వర్తనం బెఱుఁగంగవచ్చునెట్లు। వృషభవాహనుఁడఁట విషముదిన్నాఁడఁట యితనిసమాచారమేమిలెస్స। యస్త్రంబుధరియించునఁట తపస్వియునట్టె మఱియట్టి వేడబము లెయ్యెడలగలవె। కాశిలోనుండు గార్హస్థ్యగణనయెట్లు। బ్రహ్మచారియు గృహియు నెబ్భంగినయ్యె। శూద్రుఁడో బ్రాహ్మణుండో వైశ్యుండొ రాజొ। తెలియవచ్చునె యీతని కలతెఱంగు॥ వ॥ అర్ధనారిగావునం బురుషుండుఁగాఁడు గడ్డంబుగలిగి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నెలవును విభవంబులకుఁ బ్రభవంబును విలాసంబులకు నివాసంబయిన కాశి
కాపట్టణంబు ప్రవేశించి॥ గీ॥ తపసి పెద్దయుఁగాలంబు తపము సేసి। కాలగళుపే
టనానంద కాననమున। ఫలము గడు దూరమైనఁ గోపంబు పుట్టి। కాశినగరంబు శ
పియింపఁ గాఁదలంచె॥ అప్పుడు ప్రత్యక్షంబై॥ చ॥ కహకహన వ్వెదంపి త్రికలగ
ల్లమెఱుంగులు భానుదీప్తిసం। గ్రహము దిరస్కరింప శితికంఠుఁడు కుంఠితరోషదీ
ప్తుఁడై। యహహ దురాత్మ కాశిపయినల్గెదవే యనుపల్కు పల్కె నాగ్రహ
మున నేనుడుంతగిన బాజును దేచ్చితిమమ్మునీంద్రునిన్॥ అప్పుడు॥ సీ॥ నందిషే
ణువిలోచనముల నిప్పులురాలె శూలంబు చేనం దెసోమనంది। మృత్యుప్రకంప
ను మేనెల్లఁ జెమటంచె దండుఁడాస్ఫోటించె ధరణిఁగాల। గుంభోదరుండు భ్రూ
కుటిఫాలమునఁ బూనెఁ గోకిలాక్షుండు పండ్లు గొఱికికొనియె। నగ్నిజిహ్వుండు
ఘోరాట్టహాసము సేసెఁ గృత్తివాసుండు హుంకృతియొనర్చె। భృంగితండు
లుతాండవప్రియుఁడు లేఁగి। డమరుకంబులు వాయించిర మితపటిమ। రాజశేఖా
ధరుండు దుర్వాసుమీఁద। నలుగు పెఱిఁగె తదీయరోషానువృత్తి॥ శా॥ ఆభ
గ్నభ్రుకుటీకరాళముఖులై యంగంబులుప్పొంగ దర్యా। వాభూమ్యంతరమట్ట
హాసమధ్వానంబులన్ బిట్టుసం। క్షోభింపం బ్రమదధ్వజిన్యధిపతుల్ కుంభోద
రాదుల్ మహా। భూభృత్సన్నిభులంఘ్రులన్ ధరణియాస్ఫోటించి తాటించు
చున్॥ క॥ జడముడులు జటిలభ్రుకుటులు। ముడివడఁగనుఁగవలఁ గెంపు మొల
తేరంగా। మృడుప్రమథులు పులితోలుం। గడవసములు మడిచికొనుచుఁ గడు
రభసమునన్॥ ఉ॥ చంపుదమే కృతాంతు శిఖిచండమయూఖుల బారిగొందు
మే। దంపుదమే కుభృత్పరివృఢంబుల మొత్తుదమే యజాండముల్। జింపుదు
మే చతుర్దిశలు జృంభిత బాహుపరాక్రమక్రియా। సంపద సాంపుమీఱఁ బురశా
సను నానతియింత గల్గినన్॥ అని వెండియు॥ గీ॥ మాటిమాటికిఁ గోపసంభ్రమము
పేర్మి। గత్తపాత్రంబులందున్న గమ్మభూతి। వదనములఁ బ్రామికొనుచు నిక్వ
క్రకేళి। హరహరాయని పల్కిరి యుభ్రమథుల॥ వ॥ అప్పుడు దుర్వాసుండు శ
ర్వాణీపతికి దండప్రణామం బాచరించి తలవకారముండకఛాందోగ్య శ్వేతా
శ్వతరాద్యుపనిషదర్థగర్భితంబులైన బహువిధస్తోత్ర సందర్భంబుల నమ్మహా
దేవుం బ్రస్తుతించె శివుండును బ్రసన్నుండయి యమ్మునీంద్రునకుం గోరిన వ
రంబులొసంగి యంతర్హితుండయ్యె ననంతరంబ॥ గీ॥ అమ్మునీంద్రుఁడు దన
పేరనధిక భక్తి। గాశియందుఁ బ్రతిష్ఠించెఁ గాలకంఠు। దివ్యలింగంబు భాగీర
థీతటంబు। సందు మణికర్ణికాతటోపాంతభూమి॥ వ॥ దుర్వాసోలింగంబు సర్వా
భీష్టఫలదాయకంబు మఱి విశ్వకర్మేశ్వరలింగంబు ప్రాదుర్భావంబు వివరించెద

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సావధానమతివై యాకర్ణింపుము త్వష్టప్రజాపతికొడుకువిశ్వకర్మబ్రహ్మచ ర్యంబున భిక్షాన్నభోజనుండై గురుకులంబున విద్యాభ్యాసంబు సేయుచుండె నంత॥ సీ॥ వానకాలమునఁ బైవర్షంబులందంద జడివట్టికురిసె నాశ్రావియం దు। గురుఁడు నాకొక్కమందిరమునిర్మింపుము నుదకధారలచేఁ దడవకుండ। గురుపత్ని నాకొక్కకుబుసంబుకుట్టుము చలిగాలి యొడలిపైఁ బొలయకుండ। గురునందనుండు నాకురఁ జెంపుపాదుక లడుగుఁ బాదంబులందఁ గందకుండ। గురుత నూభవ నాకుబంగరుపుతొడవు। వజ్రభూషలు సేయుతాల్పంగవలయు। నను చుంబార్థించిరందఱికతఁడు మొక్కి। యిన్నియును దానుగల్పింపనియ్యకొ నియె॥ వ॥ ఇవ్విధంబున గురునకు గురుపత్నికి గురుపుత్రునకు గురుతనూభవకు వారలుగోరినయర్థంబులు సంఘటింపనను వెఱుంగక చింతాక్రాంతుండై దై వయోగంబున నొక్కపుణ్యపురుషునుపదేశంబునం గాశికరిగి శివలింగంబుప్ర తిష్ఠించి పరమనిష్ఠం బెద్దకాలంబు తపంబాచరించిన ప్రత్యక్షుండై విరూపా క్షుండనుగ్రహింప సర్వధాతువులకు సర్వదారువులకు సర్వశిలలకు సర్వమ ణులకు సర్వరత్నంబులకు సర్వపుష్పంబులకు సర్వవస్త్రంబులకు సర్వసు గంధంబులకు సర్వకందమూలఫలంబులకు సర్వచక్రంబులకు దానకర్త యగునట్లుగా వరంబు వడసి గురుజనంబుల యాజ్ఞ చెల్లించి విశ్వోపకార పరుండయ్యె నతనిపేరఁ గాశివిశ్వకర్మేశ్వరుండు విశ్వాభీష్టఫలప్రదాయకుం డై యున్నవాఁ డింక దక్షేశ్వరలింగంబు ప్రాదుర్భావంబు వివరించెద॥

ఉ॥ సామజదైత్యశాసనుఁడు సాంబసగర్వుఁడునచ్యుతుండును। త్రాముఁడునా దిగాసురకదంబముగొల్వ నశేషలోకర। క్షామహనీయరాజతశైలముపైఁ గొలువుండె శుద్ధము। క్షామణిభూషితంబైన కాంచనరమ్యశిలాతలంబునన్॥

తదనంతరంబ॥ గీ॥ వేలుపుల నెల్లఁ బరిపాటి వీడ్కొలిపె। సముచితంబైన తార తమ్యమున శివుఁడు। మఱి చెదక్షప్రజాపతి మామ ననుప। నెట్టివారికి మఱపులే దెట్లొకపుడు॥ వ॥ ఖిన్నుండై యతండును మరలి నిజస్థానంబునకుం బోయి నిజాం తర్గతంబున॥ సీ॥ ఇతనివంశంబెద్ది యెఱుఁగంగవచ్చునె యితనిగోత్రంబెవ్వఁ డెఱిఁగినాఁడు। దేశంబుగుఱుతుసాధింపంగవచ్చునె వర్తనంబెఱుఁగంగవచ్చు నెట్లు। వృషభవాహనుఁడఁట విషముదిన్నాఁడఁట యితనిసమాచారమేమి తె స్స। యస్త్రంబుధరియించునఁట తపస్వియునట్టె యిట్టి వేడబము లెయ్యెడలగల వె। కాశిలోనుండుగాహస్త్యగణన యెట్లు। బ్రహ్మచారియు గృహియు నెట్లుం గినయ్యె। శూద్రుఁడో బ్రాహ్మణుండో వైశ్యుండో రాజో। తెలియవచ్చునె యీతనికులతెఱంగు॥ వ॥ అర్ధనారిగావునంబు పురుషుండుగాఁడు గడ్డంబుగలిగి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నకేతంబున యోషఁగాదు సమర్చనీయలింగమూర్తి యగుట నపుంసకుండుఁ గాఁ
డు పెద్దకాలంబునాఁడుగావున బాలుండుఁగాఁడు చిరంతనుండుగావునఁ బరుణుం
డుఁగాఁడు జరామరణవర్జితుండగుట వృద్ధుండుఁగాఁడు మహాకల్పాంతంబున బ్ర
హ్మాదుల సంహరించియుం బాలకిఁగాఁడు తని చందం బెవ్వండెఱుంగు నది యు
ట్లుండె॥ క॥ మామకగుప్తస్థానంబున। సామాన్యుఁడ నెట్లు జలజసంభవ సుతుఁ
డఁగ। సౌముఖ్యంబున యోగ। క్షేమములారసి ప్రియంబు చెప్పందగునే॥ క॥ మా
తాపితృవర్జితుఁడగు। నీతనికిని నెట్లు బిడ్డ నిచ్చితి నాదిఁ। నాతప్పగాక యిదిదా।
నీతని తప్పెట్లు నాకునిటు కావలయుఁ॥ గీ॥ పెద్దలయ్యును గడు బిఱ్ఱబిగిసియుండు।
నట్టియభిమానములను గర్వములఁబట్టి। యెల్లవారికి నెట్లనీయవగుణంబు। వెన్న
తోఁ బెట్టినదియుం తెవిసువనేల॥ గీ॥ అహహయుల చంద్రుఁడనువాఁడహంకరిం
చి। రోహిణీదేవి నొల్లక రోసియుండ। బ్రాతినతని క్షయవ్యాధి బాధితుఁడుగఁ।
గినిసి శపియింప నేనల్లఁ గనిన నోర్వ॥ క॥ ఇది ధర్మంబకు వీనుల। కిదివిధి మాతాపి
తృప్రహీనులకహహా। యిదికట్టడ లిరుపురులకు। నెదిరించను నెఱుఁగకునికి కే
లామాటల్॥ శా॥ తానెట్టేవిధి రస్కరించె నను నాస్థానంబునం దేవతా। హాని
వ్రాతములోన మామయను సన్మానంబు శూన్యంబుగా। నేనుందన్నుఁ దిరస్క
రించెద మఘుం బిప్పాటఁ గల్పించి సం। ధానై యత్యముఁ బూని యల్లుఁడను సన్మా
నంబు శూన్యంబుగఁ॥ వ॥ అని యజ్ఞసంభారంబు లొడంగూర్చి యజ్ఞపురుషుం
డైన పురుషోత్తముండు సద్రష్టగా బ్రహ్మవాదులగు మరీచ్యత్రిభరద్వాజాదిస
ప్తర్షులు ఋత్విజులుగాఁ బ్రైలోక్యంబును దక్షిణాద్రవ్యంబుగా భృగుండు బ్ర
హ్మగానాంగీరసుండాచార్యుండుగా భగపూషాదులు సదస్యులుగా దిక్పాలకు
లురక్షకులుగా నట్లు ధర్ముండును జంద్రుండును గశ్యపుండును సహాయులుగాఁ
గామధేను ప్రహవిస్సును గల్పవృక్షంబులు సమిత్కుశంబులును విశ్వకర్మదా
రుపాత్రశకటమంటపాలంకారంబులు గల్పించువారుగా ధర్మపత్నియగు శత
రూపాదేవితోఁ గూడ మహాధ్వరము సేయం బ్రారంభించిన॥ గీ॥ అరణిసంగ్ర
హ మొనరించి యజునిపట్టి। పెద్దకోలు వుండెముత్యాలగద్దె యెక్క। చుట్టుబలిసి
కూర్చుండిరి సురలు మునులు। వింధ్య మూఁకిడి నెట్లుండె విశ్వసభయు॥ వ॥ అప్పు
డుపరమమాహేశ్వరుండు దధీచుండను విప్రర్షి సభామధ్యంబున నిలిచి యెల్లవా
రును విననిట్లని యె॥ సీ॥ భారతీదేవికై వారవాక్యంబులు పఠియించుచున్న దిగ్ర
స్ఫుటముగ। నాచార్యపదవికి నర్థిమైనాయితంబై యున్నవాఁడు చథ్యానుజుం
డు। కర్మకాండవిమంబుగాఁ జేయుచున్నాఁడు బ్రహ్మత్వమునకు క్షణం బందిభృగుఁ
డు। గట్టువాలై లక్ష్మి కై సేయుచున్నది చేరియంతఃపుర స్త్రీజనముల। దేవిశత

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రూపచాలమెదిర్చెహాని। నీవుదీక్షిష్యమాణుండవిద్ధమహిమ। నధ్వరారంభ
మింతొప్పునయ్యాదక్ష। శివునిఁదోడ్తేనియొక్కయొచ్చెంబకాని॥ క॥ అపరా
ధమింక నెట్టిది। నెపుడామఖమునకుఁదన్నుఁజీరనమాత్రం। ద్రిపురాంతకుఁబిలి
పింపక। యుపదర్శనమాచరించుటుచితమెహరికి॥ క॥ వామాంగము నైకుం
ఠుఁడు। వామాంగము వేధమదనవైరికినినిమో। సోమపమెఱుఁగుదొమెఱుఁ
గవొ। యామృడురప్పింపవలదె యధ్వరమునకున్॥ సీ॥ శితికంఠునకును నెచ్చె
లికాఁడుగాఁడకో యటమటీఁడైనయీయక్షభర్త। యహికంకణునకుమూఁ
డవకన్నుగాఁడొకో పాల్మాలునట్టియీపావకుండు। పురవైరికవతంసపుష్పంబు
గాఁడొకో నిర్భాగ్యుఁడైనయీనీరజారి। గంగాధరునకు లెంకల లెంకగాఁడొ
కో పెనుగూళయైనయీయనిమిషేంద్రుఁడు। డేమిగుడువంగవచ్చినా రిండ్లువిడి
చి। హరుని వెలి వెట్టినట్టియీయాగమునకుఁ। బంచవదనునికను జేవురించెనేని।
దక్షణమునందతమయాంద్రశతాళ్ళుదెగవె॥ గీ॥ ఏలవచ్చినవాఁడు బాలేందు
మౌళి। విరహితంబైనయీయాగవిధికిజముఁడు। మఱచెనే శూలిడాకాలిమడ
మత్రాఁపు। దీర్ఘనిర్ఘాతసంఘాతనిర్ఘృణుండు॥ క॥ వినవే శ్వేతాశ్వతరోపని
షత్తుహరుఁడుభోక్తభర్గుఁడుభోగ్యం। బనిలాశిధరుఁడు ప్రేరితయని చెప్పెనో
లేదొయదిప్రయత్నముతోడన్॥ వ॥ వియదాదిపరమాణ్వంతంబైన చరాచ
రాత్మజగత్ప్రపంచంబునకు సృష్టిస్థితిలయకారణంబైన శంభుండునీకుమాననీ
యుండుగాకుండుటయెట్టువిచారింపుము॥ గీ॥ బ్రాహ్మణుఁడనాశ్రితుడనీకుఁజర
మహితుడ। దక్షమొకమాటవినవయ్యతగవుగల్గి। క్రతుఫలాధీశుభువనరక్షాధు
రీణు। భోగికంకణురప్పింపుయాగమునకు॥ వ॥ అర్థహీనంబైనవాక్యంబును గర్మహీ
నంబైనశరీరంబును బతిహీనంబైన నారీరత్నంబును గంగాహీనంబైనదేశంబు
ను బుద్ధిహీనంబైనదాంపత్యంబును దానహీనంబైనవైభవంబును మంత్రిహీ
నంబైనరాజ్యంబును శ్రీహీనంబైనయాకారంబును మోహహీనంబైన సౌ
ఖ్యంబును దర్భహీనంబైన సంధ్యావందనంబును దిలహీనంబైన పితృతర్పణం
బును హవిర్హీనంబైన హోమంబును శివహీనంబైనక్రియాకలాపంబులునిర
ర్థకంబులు॥ గీ॥ అనినఁగోపించిదక్షుఁడీయవనిసురుని। వెడలఁద్రోయుఁడుప్రా
గ్వంశవేశ్మమునఁగ। దనకుఁదానడచుచునాస్థానమెల్ల। దల్లడిల్లంగవెడలె
నుద్దామభంగి॥ వ॥ అతనితోడదుర్వాసుండును దండుండును నుపమన్యుండును
రుచికుండును గాలవుండును మాండవ్యుండును వామదేవుండును నుద్దాలకుండు
ను వెడలిగంతకమున్నమీఁదెత్తింగిబ్రహ్మసత్యలోకంబునకరిగె మఖంబు ప్రా
రంభింపంబడియెఁదద్వృత్తాంతంబంతయునారదువలనవినిసతీదేవిమహేశ్వరున

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నుమతిదివ్యకథారూఢయై తండ్రికిబుద్ధిచెప్పఁబోఁ గైలాసంబుననుండియే
తెంచి॥ గీ॥ యజ్ఞవాటంబుసొత్తెంచి యఖిలజనని। యర్థిఁగూర్చుండెరత్నసిం
హాసనమున। భక్తితో దేవసభయును బ్రహ్మసభయు। నంజలులు ఫాలభాగం
బునందుఁగూర్చె॥ వ॥ అప్పుడు దక్షప్రజాపతికోపించికూఁతుంచిత్తంబెఱింగియి
ట్లనియె॥ సీ॥ హరుఁడమంగళవేషుఁడౌఁగాఁడొ చెప్పుమా యెఱుఁగకిచ్చితిమి
నిన్నేమిచెప్పు। నిటుచూడుమిందఱునింతొప్పియున్నవా రఖిలభూషణభూషి
తాంగులగుచుఁ। దనరూపునకుఁదోడు దలముదప్పినగర్వ మరగంటఁజూడఁ
డేయరిగినపుడు। నాపెండ్లికొడుకులందేపాటివాఁడుదా నేనేలరప్పింతునిట్టివా
ని। నీవువచ్చితిమేలయ్యెనిదియచాలు। నతఁడురాకున్నఁగొదలేశమైనలేదు।
దానుభిక్షాకపాలంబుదాల్చివచ్చి। బంధుసేయుటకంటె రాకుండుటుఱువు॥
అనినవినిసతీదేవితండ్రికిట్లనియె॥ శా॥ ఆహాలెస్సవివేకమేపురహరుండాసించి
యున్నాఁడెనే। స్వాహాకారముశంభుఁబాసియుటనీసత్రంబునందేనుమ్ము। స్టా
హారంబుభుజింపవచ్చితినె మోహాంధుండవై యీశ్వరద్రోహంబేటికిఁజేసె
దంచుహితబుద్ధుల్ సెప్పఁగావచ్చితిన్॥ గీ॥ శివుఁడుదాతభోక్త శ్రీమహాదేవుం
డు। సర్వమునుహరుండు శాశ్వతుండు। శంభువేఱుసేసిసాగింపవచ్చునే క్రియ
లువెట్టివేలయయితిచెపుమ॥ దండకము॥ వినుమతఁడుసదానిదిధ్యాసితవ్యుం
డుమంతవ్యుఁడాతండుశ్రోతవ్యుఁడాతండు ద్రష్టవ్యుఁడాతండు జన్మస్థితిధ్వంస
నంబుల్ దిరోభావ మోక్షంబులుఁగృత్యముల్గాఁగనాతండు లోకంబులుం
బట్టిపాలార్చురుద్రుండు విశ్వాధికుండంచు నామ్నాయసంఘాత మామ్రేడి
తప్రక్రియందోయమై యాతనిం జెప్పు సత్యంబు నిత్యంబు శుద్ధంబు బుద్ధంబ
నంతంబు శాంతంబుగూటస్థ మాత్మప్రతిష్ఠంబఖండంబు సత్తద్వితీయంబు చి
త్తేశమానంద మాద్యంబవేద్యంబు దిగ్దేశకాలవ్యవచ్ఛేదనీయంబు బ్రహ్మం
బుదత్తత్వముల్ వేదవేదాంత విద్యామహావాక్యమీమాంస హంసుల్విచా
రింతురధ్యాత్మయోగంబునన్ షణ్ణవత్యంగుళీమాన యుగేష్టామధ్యాంతరా
ళానలావాసకోణత్రయీగేహ మోహాప్రభాలేఖ కాసూత్రతనిర్భిన్నషట్పు
ష్కరీగర్భవిష్కంభ నిష్కంపనీవారశూకోపమాభామ ధామచ్ఛటాకోటి
శంపాలతాలంఘిత ధ్వాంతశాంతేందు నిష్యందమానామృతాసారధారాప్ల
వాస్పందితానందుఁడై యోగిబృందారకుల్ లీలతోలోనఁగండ్రాతనిన్నిక్క
మైయాతఁడొక్కండ భూతాత్మభూతంబు నందుండి నానాత్వముంబొందిన
ట్లుండు నెట్లన్ఘటాంతస్థితంబై ఘటాకాశమయ్యున్ మఠాంతస్స్థితంబై మ
ఠాకాశమయ్యున్నిజంబొక్క యాకాశమాకాశముల్ పెక్కులైనట్టి చందం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బులన్ భ్రాంతిదోఁచుఁగదా త్రిపురమథను ఫాలనేత్రుం ద్రిలోకీగృహస్థుం
ద్రయీమౌళిమాణిక్యఖడ్గంబు బ్రహ్మాండకుక్షింభరిన్ శంభుఁ గుంభీనసగ్రామ
ణీకంఠహారుం గటీభాగశాటీభవత్సింధురక్రవ్యభుక్కృత్తి మృత్యుంజయుం
గూఢపాత్కుండలుం బాండురాంగుం గురంగాంకఖండావతంసుం గిరీశున్ ల
లాటేక్షణావిర్భవద్భీషణోదర్చిర్ఘజ్వాలమాలాసమాలీఢపుండ్రేక్షుకోదండు
నిన్ భూర్భువస్స్వర్జగద్దాహలీలాకళాదోహళవ్యాళ హాలాహలగ్రాసకల్మా
షకంఠోపకంఠున్ నమద్బ్రహ్మవైకుంఠముఖ్యామరగ్రామకోటీరకోటీమణి
శ్రేణిశోణప్రభాజాల బాలాతపస్మేర పాదారవిందున్ భజింపం దగున్ స
త్క్రియారంభకాలంబునన్ జనకకనకశైలకోదండుఁ డల్పుండుగాఁ జూచి
తే తంద్రికల్పాంతసంధ్యామహాతాండవాడంబరారంభసంరంభసంక్షోభితా
శేషలోకప్రపంచుం డువంచింపనర్హుండొకో యయ్య త్రయ్యంతవిద్యావధూర
త్నసీమంతసిందూరపాంసుచ్ఛటాపాటలశ్రీపదాంభోజయుగ్మండు తన్మా
త్రుఁడే తాత దైతేయలీలావతీగండపాళీపరిన్యస్తకస్తూరికాపత్రవల్లీమతల్లీక
ళాదోహిబాహార్గళాస్తంభుడై నీకవష్టంభసంరంభమేలయ్య యీలాగు
నన్ మధుమథనమహాప్రబుద్ధుండనీవిట్టి దుశ్చేష్టితం బెట్లు వీక్షింపుచున్నాఁ
డవజ్ఞాస్తనీయిల్లు వేల్పుండనీబండ దుర్గోష్ఠిలోఁ గూడియున్నాఁడ వింకొక్క
నాఁడైన నే మోమునం జూచెదీశాను పాదాబ్జముల్ వహ్నియీ కూడు దీపయ్యె
నేనీకు నిర్భాగ్య యేణాంక యంతఃకళంకంబు దెల్లంబు గావించితిన్నాళ్ళకున్
లెస్సగా కేమి పౌలస్త్య నిన్నుం గనుంగొన్న సిగ్గయ్యెడున్ శక్ర నీ మొక్కుళం
బుల్ పినంబడ్డ వేకావె వాచస్పతీ నీచరిత్రంబు నీచంబు చాలున్ వృథాలాప
ముల్ సేయ నీయున్నవారిందఱున్నారు చూడంగ నేఁడెల్లి యెల్లుండి యీలో
న నేపాకముం బొందనున్నారొ యేదుర్గతిం జెందనున్నారొ యేయాపదం దూ
లనున్నారొ యేపంచలం గూలనున్నారొ యీమీఁద దైవంబెఱుంగున్॥
వ॥ అనిపలికి భవానికన్ను మొగిచిన॥ సీ॥ పాదపద్మములందుఁ బ్రభవించునప్పు
డు ప్రత్యగ్రయావకద్రవము చెలువు। కటిమండలంబుపైఁ గనుపట్టునప్పుడు క
నకకాంచీదామకంబు జాలు। వలుదచన్నులమీఁద మొలతెంచునప్పుడు కా
శ్మీరజాంగరాగంబు పోలుపు। సీమంతపదమునఁ జిగురొత్తునప్పుడు రమణీయ
సింధూరరజముసొబగు। ప్రోదిసేయుచు భుగ్గన భుజగహారు। రాణివాసంబు దివ్య
విగ్రహమునందు। రవులుకొనిముంజె నాస్థానరంగభూమి । నఖికరోషోద్దీతంబు
యో గానలంబు॥ సీ॥ ఆక్రోశమొనరించె హాహాస్వనంబుతో బంధువర్గము శోక
పరవశమున। మొగములు దెల్లఁగాముసుఁబు దేవతలును భీతిల్లిచేతులు పిసికి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కొనిరి।చ్యుతవిశంకటతరుస్రుక్స్రువప్రకరమైవిభ్రాంతిఁబొందె ఋత్విగ్గణంబు।
ప్రజ్వలింపఁగరానిభంగిగా కొకభంగిఁదఱుచుగానుండె వైతానవహ్ని।పుట్టె
నుత్పాతములు పెక్కుభువినిదివిని। విఱిచిపోయిరియొకపాటి విబుధముని
లు। యజ్ఞవాటంబునందుఁగామారిదేవి। యోగవహ్నికి దేహమాహుతియొ
నర్చె॥ గీ॥ భామతోఁగూడివచ్చినపారిషదులు। వేగముననేగిసతిసుద్దివిన్నవిం
ప। భవుఁడుగోపించె భ్రూకుటీభయదఫాల। భాగుఁడై యప్పుడొకమహాప్ర
భజనించె॥ వ॥ ఆప్రభామండలంబునందునొక్కదివ్యపురుషుండావిర్భవించి
యమ్మహాదేవునకు నమస్కరించి॥ సీ॥ వదనంబుదెఱచిమ్రింగుదునెబ్రహ్మాం
డంబు పలుమోవకుండంగఁ బొందుగాఁగ। పిండిపీచంబుగాఁ బృథివీధరంబు
లుదంతునేకాలదండమునన భవ। దండశూకాధీశుతలలుదండసిలంగఁ దాటిం
తునేకాలధరమహేశ। వ్రచ్చివైతునెకేళివాలారునఖముల నఖలదిక్కులుశ
శాంకార్ధమకుట। యేమిసేయుదునానతియిమ్మునాకు। ననుచుఁగ్రమ్మఱమొ
క్కెబాహాప్పళించి। తన్మహాధ్వనిఁగలఁగియుత్కటములగుచు। జడధులేడు
నుఘూర్ణిల్లశంభుసుతుఁడు॥ వ॥ అనిన రుద్రుండతనికాదోరుద్రేకంబునకు
వీరరసలేఖాముద్రకుం బ్రమోదంబంది భద్రనీకువీరభద్ర నామంబిచ్చితి స
వ్యాక్షేపంబున దక్షయజ్ఞంబు సంక్షయంబునొందింపుము ప్రమథాక్షోహి
ణీబలంబునీకు సహాయంబయ్యెడునని యానతిచ్చిన మహాప్రసాదంబనివిరూ
పాక్షుంబ్రదక్షిణీకరించి దక్షిణాభిముఖుండై ధాటీసంరంభంబుననరిగెనప్పు
డు॥ క॥ సంగడిఁబిఱుందముందట। నింగియునేలయునునిండి నిష్ఠురభంగిం।
బుంగవకేతనుసుభటులు। భంగురవీరప్రతాపభయదస్ఫురణన్॥ క॥ కొండ
లుమహీరుహంబులుఁగండోపలములుధరించికహకహనగుచున్। మెండుకొని
యజ్ఞవాటిక। కొండొరులనుగడవనరిగి రుద్భటభంగిన్॥ వ॥ అందుఁగొందఱు
యూపస్తంభంబులుద్ఘాటించిరి కొందఱుకుండంబుపూరించిరికొందఱు మం
టపంబులుపడఁద్రోచిరి కొందఱు వేదికలుఁగ్రొచ్చిరి కొందఱుహవిస్సులు భ
క్షించిరి కొండఱన్నంబులారగించిరి కొందఱుపాయసంబులుమెసఁగిరి కొం
దఱుపిడివంటకంబులుమ్రింగిరి కొందఱుఘృతదధిక్షీరక్షౌద్ర పుండ్రేక్షు ఫ
లాదులాస్వాదించిరి కొందఱుయజ్ఞపాత్రంబులు పగులమొత్తిరి కొందఱు
స్రుక్స్రువంబులువిఱిచిరి కొందఱుశకటంబులు పీటతాటంబులుసేసిరి కొం
దఱుచషాలంబులుచెవులందగిలించుకొని యివ్విధంబున నిర్మర్యాదులై నిరవ
గ్రహంబై పారిషదుల యాగ్రహంబులు చెల్లుచుండం గోపాటోపసమున్ని
ద్రుండై॥ సీ॥ తనమీఁదవైవంగదంభోళియెత్తినఁ జెలఁగిసంస్తంభించెజిష్ణు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భుజము। కైటభారాతిచక్రము ప్రయోగించిన వెసఁజక్కెలముఁబోలె విఱిచి
బొక్కెఁ। బటుచపేటంబునఁబండ్లుడుల్లఁగమొత్తి పూషార్కువదనంబుబో
సిపుచ్చెఁ। జివ్వముత్యంబు రాల్చినభంగినలవోక భగునిగ్రుడ్లుధరఁబడఁగఁ
జిదిమె। నర్ధచంద్రబాణంబునయజ్ఞమృగము। శిరముదెగనేసికట్టె నంబరము
మీఁద। ధాత్రసతిముక్కుశోణంబు దాఁకఁగోసెఁ। బ్రకటవిస్ఫూర్తి శ్రీవీరభ
ద్రమూర్తి॥ గీ॥ దోహులగు వేలుపులలోన దొరలియున్న। పదియునొక్కం
డ్రురుద్రులఁబాఱవిడిచె। గాసిచేయక కాకోలకంఠుపట్టె। తండ్రిపేరివారగుట
చిత్తమునఁదలఁచి॥ వ॥ అంత॥ క॥ సిగ్గువసివిఱియఁబాఱిరి। భగ్నఁబోరివు
చ్చి వీరభద్రునిధాటిఁ। సుగ్గులయియవురుసవురయి। గ్రుగ్గులకాఱై వికావికల
యియమర్త్యుల్॥ గీ॥ దక్షునల్లుండ్రమెడలసూత్రములుగట్టి। యూపములు
సూత్రములతోడనుద్దిసేసి। దామెనలుగూర్చినడపించె దరతరంబ। వీరభద్రుం
డుపశువుల వ్రేల్చునట్లు॥ మ॥ పనిలేదేటికిబాధపెట్ట నను నీబ్రహ్మణ్యమైతో
మొఱఁగో। యనియుచ్చైర్ధ్వనిఁగూఁతవెట్ట మఖశాలాగ్రంబునన్ శారిద్ధదే। వు
నిఁగట్టించెను వీరభద్రుఁడు భటవ్యూహంబుచే నాగ్రహం। బున ధూమోర్ణా
పతియోధరద్వితయమ్ముమద్దాడుహస్తాబ్జముల్॥ క॥ తాపించెధనదువదనము।
గూ పెట్టఁగఁగాలకంఠుకొడుకుత్తరవే। దీపాషాణాంచలమునఁ। బాపపుయా
గమునఁదొట్టుపడిరుత్తములున్॥ చ॥ మతకరిపాకశాసనుఁడుమత్తశిఖావళ
శాబకంబునా। కృతిధరియించి ప్రాంతమునఁగేలిమహీధరశృంగమెక్కెని। ర్వృ
తమతినుండె వేలుపుల వేదనఁబెట్టెడువీరభద్రును। ద్ధతిఁబరికించుచున్ సయప
థంబుబృహస్పతిచేటెఱుంగఁడే॥ గీ॥ తఱిగెనర్యముదీర్ఘ దోర్దండయుగము।
క్రకచమున వీరభద్రుఁడు కరుణదొఱఁగి। త్ర్యంబకునిపట్టి పవనునవ్యంబుసేసె।
వానియంతఃపురస్త్రీలు వనటఁబొంద॥ చ॥ వలపలికాలముక్కుననువాతసు
ధారసముప్పతిల్లఁగా। వెలికిలవైచిమట్టె రణవీరశిఖామణి వీరభద్రుఁడు। చ్చల
మునరోహిణీరమణుచారుశరీరముదత్పదాహతిం। గలిగినకందుగాఁజెపోడగా
నఁగనయ్యెడునేఁడుచిహ్నమై॥ గీ॥ ఈశ్వరద్రోహిగర్వాంధ బుషిసురేంద్ర।
బంధునాకైకకారణపాపకర్మ। చావుమనిమొక్కపెట్టునఁజక్రధార। దక్షుత
లద్రెవ్వవేసె ఫాలాక్షుసుతుఁడు॥ వ॥ ఇవ్విధంబున మధుమథనచక్రాయుధం
బువిఱిచె జంభాంతకుభుజాస్తంభంబు సంస్తంభించె భగునికన్నులు కెలికెఁ
బూషుపండ్లు వెఱికె మఖమృగంబు శిరంబుఖండించె దక్షుతల ద్రెవ్వవేసె దా
క్షాయణీసుతుఁ బట్టుగుజ్జుఁజుక మట్టెభారతీదేవిముక్కు చిదిమె గాలినవ్యంబు
సేసె జమునిమెడదండెదగిల్చి యదితియధరపల్లవంబు చక్కడచియగ్ని నాలుక

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లు గోసినిర్‌ఋతివలనట్టివంచికింపురుషపతి మొగంబుపాషాణపట్టంబునబిట్టురాచి యనంతరంబగరుడులం దోలిఖచరులజోకొట్టి యచ్చరలసిగ్గువుచ్చి కిన్నరులం దన్నిగుహ్యకులగోడుకుడిపి సాధ్యులంజెజిచి రుద్రులంబఱపిమరుత్తులనుత్తాడించివిశ్వులవైచి విద్యాధరులవెలిచి గంధర్వులగారించియక్షులనధిక్షేపించి చక్షుశ్శ్రవులశిక్షించి చారణులజంకించి కింపురుషులంబరిభవించి వీరభద్రుండుమాఱులేకమలయుచుండె నివ్విధంబున॥ ఉ॥ తామరసాసనుండగుపితామహునూరిమిపట్టిరయైనమా। తామహుయాగతంత్రమునదంత్రమునుచేసినవాఁడుగ్రమో। ద్దాముఁడువీరభద్రుఁడుపదంపడియుందఱంగాచె దేవతా। గ్రామణులందఱునాత్రవణవికారములన్నియుమానునట్లుగన్॥ గీ॥ రణములోనైన తనువికారంబులెల్ల। దేవతలకుశమించెనద్దేవుకరుణఁ। దాల్చెదక్షుఁడుభవితవ్యతాబలమునఁ। గంఠనాళాగ్రమునయందుఁగలుగశిరము॥ గీ॥ శంకరద్రోహపాపప్రశాంతిఁగోరి। దక్షుఁడెంతయుఁగాలంబుదపముసేసె। బహుళకైవల్యసామ్రాజ్యపట్టభద్ర। సింహపీఠికఁగాశికాక్షేత్రసీమ॥ వ॥ దక్షుండుతనపేరదక్షేశ్వరలింగంబుప్రతిష్ఠించె॥ గీ॥ అంబికకుఁబుట్టినిల్లునీహారశిఖరి। యత్తవారిల్లుకాశిమహాపురంబు। హిమకరోత్తంసునకుఁబుట్టినిల్లుకాశి। యత్తవారిగృహంబునీహారశిఖరి॥ వ॥ నర్మదేశ్వరుండుసరస్వతీశ్వరుండురత్నేశ్వరుపురోభాగంబుననశివకింతురింకవ్యాసేశ్వరమాహాత్మ్యంబభివర్ణించెద॥ గీ॥ బాదరాయణుఁడఖిలభూపరిధియాదు। సకలతీర్థంబులనునాడిశాంతబుద్ధి। నైమిశంబనుపుణ్యకాంతారమునకు। నరుగుదెంచెనుశిష్యసంహతియుఁదాను॥ క॥ ఆతతమతినతఁడష్టా। శీతిసహస్రములుఋషులుశివుఁగొలువంగా। నేతెంచిశిష్యులునుదాఁ। బాత్రికకాలమునఁబొగడెఁబద్మేక్షణునిన్॥ వ॥ లక్ష్మీశ్వరుండదైవంబుజనార్దనుండెభుక్తిముక్తిప్రదాయకుండువిష్ణుధర్మంబెధర్మంబు॥ సీ॥ సత్యంబుభుజగేంద్రశయనుండెదైవంబు సత్యంబుదైవంబుచక్రధరుఁడు। సత్యంబువైకుంఠసదనుండుదైవంబుసత్యంబుదైవంబుశాశ్వతుండు।సత్యంబుకైటభశత్రుండదైవంబుసత్యంబుదైవంబుశార్ఙ్గధరుఁడు। సత్యంబువార్ధిజాసహితుండెదైవంబుసత్యంబుదైవంబుశ్యామతనుఁడు। మఱియుసత్యంబుదైవంబుమాధవుండు। మఱియుసత్యంబుదైవంబుమదనగురుఁడు। మాటలేటికిదైవంబుమఱియుమఱియుఁ। బుండరీకదళాయతాక్షుండొకండె॥ వ॥ అనియిప్రకారంబున వారణాశియందుఁ బంచనదంబునం బాదోదకంబులందీర్థంబాడ యాదికేశవుఁబాంచరాత్రవిద్యాగమమార్గంబుననర్చించి విశ్వేశ్వరభవనద్వారంబుననిలిచిదక్షిణహస్తంబెత్తి సకలవేదపురాణేతిహాససిద్ధాంతనిశ్చితార్థంబు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సత్యంబుసత్యంబుపునస్సత్యంబు వేదశాస్త్రములకుంబరంబైన జ్ఞానంబు గేశవు
కంటెఁబరంబైన దైవంబులేదనినవిని॥ శా॥ ఎట్టెట్టావినమైలిమింకనొకమా
టేత్పాటుగాఁజెప్పుమా! భట్టారాయనినంది కేశ్వరుండు విస్పష్టంబుగాఁబల్కె
నం। బట్టాగంత బిలంబు చెయ్యదివియద్రాదయ్యె వారాణశీ। హట్టస్థానము
నందువ్యాసునకుశిష్య శ్రేణిభీతిల్లఁగన్॥ క॥ భుజవాక్స్తంభంబునఁ। బ్రజని
తభయుఁడగుచుముట్టఁబడిమదిఁదలఁకెం। గజరాజవరదుగరుడ। ధ్వజుఁడప్పు
డయేగుదెంచెవ్యాసునికడకున్॥ వ॥ వచ్చిబాదరాయణుఁడబుద్ధిమంతుండవి
ట్టియపరాధంబెట్టుచేసితనికినిసి నందికేశ్వరనాకుంబ్రియంబుగానీతనియపరా
ధంబుక్షమించిగరుణార్ద్రదృష్టింజూడుమని వేఁడుకొనియె నప్పుడుసత్యవతీనంద
నునకువాగ్భుజాస్తంభంబులునివర్తిల్లెఁగృష్ణద్వైపాయనుండును బహుప్ర
కారంబులంబరమేశ్వరుంబ్రస్తుతించి తనపేరవ్యాసేశ్వరలింగంబు ప్రతిష్ఠించె
నావ్యాసేశ్వరుభజించువారలకు భోగమోక్షప్రదాయకుండనినవిని కుంభసం
భవుండు శంభునందనునకభివాదనంబు సేసిసవిస్రంభంబుగా నిట్లనియె॥ సీ॥ శై
వారివాగ్భుజాస్తంభంబొనర్చుట నజ్ఞానవిరహితుండయ్యెనేని। భాగీరథీతటో
పాంతస్థలంబునలింగప్రతిష్ఠగల్పించెనేని। పుణ్యపంచక్రోశభూతీర్థమహిమంబు
నెఱవుగాసర్వంబునెఱిఁగెనేని। ముక్తిమంటపమధ్యమునఁ బురాణంబులుశై
వంబులేపొద్దుఁజదువునేని। దపములకుబాధకములుగోధంబులగుటఁ। దెలి
సియొక్కింతయేనిఁదితిక్ష లేక। యేలశపియించెఁగాశిపురైకరాశి। గంధవతిప
ట్టియానతీకార్తికేయ॥ వ॥ అనినగాంగేయుండౌర్వశేయ యడుగవలసినయ
ర్థంబయడిగితి సాత్యవతేయుండు వాగ్భుజాస్తంభంబునాటంగోలె బుద్ధిమం
తుండైయుండెఁ గాశికానగరంబుమీఁదంగోపించి బాదరాయణుండుశపించు
టకుం గారణంబుమీఁదవివరించెదఁ గాశికామాహాత్మ్యవర్ణనావిశేషంబు
వినుము॥ గీ॥ కలుగనీకాశిశంభులింగములుకోట్లు। విశ్వనాథుండులింగంబుశా
శ్వతుండు। గలుగనీతీర్థములుగోట్లుగాశియందు। ననఘమణికర్ణికయతీర్థమ
నియెఱుంగు॥ క॥ సేవ్యుఁడువిశ్వేశుఁడుస్నా। తవ్యముమణికర్ణికాహ్రదజలౌ
ఘముశ్రో। తవ్యంబులుశంభుకథా । దివ్యపురాణములుగాశితీర్థమునందున్॥
సీ॥ వసియింపవలయుయావజ్జీవమునురక్తిపరతవారాణశీపట్టణమునఁ। జక్రపు
ష్కరిణినిచ్చలుఁదీర్థమాడంగవలయు సంకల్పపూర్వకముగాఁగ। నర్చింపవ
లయుగంధాక్షతంబులఁబుష్పఫలపత్రములవిశ్వపతిమహేశు। నిలుపంగవల
యును నెఱసువాటిలకుండ నాత్మధర్మస్వవర్ణాశ్రమముల। స్నానమహిమంబు
భక్తతాత్పర్యగరిమ। వినఁగవలయుఁబురాణార్థవిదులవలనఁ। దనయథాశక్తి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వలయును దానమిడఁగ। గాశికైవల్యమిన్నింటఁగాని లేదు॥ గీ॥ యాత్రవిష్వక్సేనరణిఁజేయంగవలయు। వలయుఁబరిపాటిక్షేత్రదేవతలఁగొలువ। వలదు బొంకొకనలమజీవములకలుగ। వలదునగ్నియైనఁబరమర్మములువచింప॥ గీ॥ ప్రాణసందేహమైనట్టిపట్టునందు। సస్రుతముబవల్కవలయునను సార్వశేయ। యన్యరక్షింపఁదలఁచుటత్యంతమైన। పరమధర్మంబుగాశికాపట్టణమున॥ క॥ కాలాంతకుకటకమునఁబి। సీల్కిగఁగాచుటమహర్షిబృందారకయా। త్రైలోక్యంబును గాచుట। పోలఁగనీధర్మసూక్ష్మములుదెలియుమిటన్॥ గీ॥ తీర్థసన్న్యాసకారుత్రైధీరబుద్ధిఁ। గాశివసియించుపెద్దలగారవించు। టధికధర్మంబుదానమాహ్లాదమందు। వివిధకైవల్యసంధాయి విశ్వభర్త॥ సీ॥ కుదియించునది నెట్టుకొన్ని యింద్రియవ్యాప్తి మనసుచాంచల్యంబు మాన్పునదియు। మదిలోనమోక్షకామమువీడకొనునది పాయంగనిడునది ప్రాణభయము। వ్రతదానధర్మసంరక్షణార్థంబుగాఁగావించునదియాత్మకాయరక్ష। తత్కాలదేహయాత్రామాత్రమునఁగాకసమకూర్చునదిధాన్యసంగ్రహంబు। సణఁచునదిదంభముజ్జగించునదియాస్య। యడుగునదిరాగలోభగర్వోదయములు। శాంతిదాంతితితిక్షానృశంససత్య। నిరతుఁడగునదికాశిలోనిలుచునరుఁడు॥ క॥ ఒకవర్షశతంబుననొండొకతీర్థమునందుఁగల ప్రయోజనలాభం। బొకదివసంబుననానం। దకాననమునందుసర్వదాసిద్ధించున్॥ క॥ నేమముననొక్కప్రాణా। యామంబునఁగాశిఁబడయునట్టిఫలశ్రీ। సామగ్రియొండెడమును। గ్రామణిసాష్టాంగయోగగతిగనరునపుల్॥ సీ॥ చక్రవాళపరీతసర్వసర్వంసహా ప్రథితతీర్థములలోఁ బెరుగుఁ గాశి। కాశికాపట్టణక్రోశపంచకతీర్థ సమితిలోసారంబుజహ్నుకన్య। జహ్నుకన్యాతీర్థసముదాయమునయందుఁగడుఁబెద్దమణికర్ణికాహ్రదంబు। మణికర్ణికాతీర్థమజ్జనఫలముకంటెనువిశ్వనాథు దర్శనమధికము। విశ్వపతికంటెఁ గైవల్యవిభునికంటెఁ। గాలకంఠునికంటెముక్కంటికంటెఁ। దీర్థములుదైవములు లేవుత్రిభువనముల। సత్యమింకనుసత్యంబుసంయమీంద్ర॥ సీ॥ అఖిలకాలముశంభువర్చించినఫలంబు సకృదీక్షణమునను సంభవించు। ధనసహస్రముల సంపాదితంబగుపుణ్య మొకప్రదక్షిణమునకుపమగాదు। పుష్పప్రదానంబుఁ బోలంగలేవుషోడశమహాదానకాండములుగూడి। తలఁకూడునశ్వమేధఫలంబుపంచామృతాభిషేకవిధానమాచరింప। వాజపేయసహస్రపరివర్తనమునగలఫలంబిచ్చునైవేద్యకల్పనమున। నిన్నియునుజిత్తగించి విశ్వేశునభవుఁ। గాశికాధీశుభజియింపు కలశజన్మ॥ క॥ గొడుగులువింజామరములుఁ। బడగలునుందాలవృంతపటవాసములున్। మృడునికొసంగినధన్యుఁడు। పుడమి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

స్థైర్యైకాత్రపత్రమునఁ బాలించుఁ॥ వ॥ మఱియు నాస్తిక్యబుద్ధివినయంబును మానావ
మానంబులవిక్రుతి లేమియు కామిత్వంబ నౌద్ధత్యంబ హింసయ ప్రతిగ్రహవృత్తి
యు దాంభికత్వంబలుబ్ధతయు నాలస్యంబ పారుష్యంబ దీనత యాదిగాఁగల గు
ణంబులు గాశీతీర్థవాసికవశ్యంబును సంభావనీయంబులు॥ గీ॥ కలశసంభవవ్యా
సుండు గాశిమీఁద। నేలకోపించెఁ జెప్పుమంచీవడిగితి। బాదరాయణకోపప్ర
పంచము నకుఁ। గారణము సెప్పెదను విను గారవమున॥ సీ॥ త్రిషవణస్నానంబు
దీర్చు భాగీరథి శివధర్మములు సెప్పు శిష్యతతికి। నుదరపోషణము సేయును మాధు
కరవృత్తి లింగార్చనంబు గల్పించు నియతి। ముక్తిమంటపమధ్యమునఁ బురాణ
ము చెప్పుఁ బంచాక్షరంబు జపంబు సేయు। భూతి సర్వాంగీణముగ సముద్ధూ
ళించు ధరియించు రుద్రాక్షదామకములు। శ్రుతులు నాల్గు నేర్పఱిచిన సూ
క్ష్మబుద్ధి। బ్రహ్మసంవేది యాదిపురాణకర్త। భారతాఖ్యానసంహితాప్రథమ
సుకవి। గంధవతిపట్టి యానందకాననమున॥ వ॥ ఇవ్విధంబునం బెద్దకాలంబు గా
శీనగరంబునఁ గృష్ణద్వైపాయనుండు శిష్యవర్గంబునుం దానును నపవర్గపదవిక
ల్యాణలాభార్థంబు వసింప నమ్మునిమనస్థైర్యంబు పరీక్షింపందలంచి విశ్వేశ్వ
రశ్రీమహాదేవుండు విశాలాక్షి కిట్లనియె॥ గీ॥ బాదరాయణు భక్తియే పాటియ
దియొ। యరయుదము గానియతఁడు భిక్షాటనమున। కేగుదెంచిన యప్పుడిం
టింట భిక్ష। గలుగకుండంగఁ జేయంగవలయు నీవు॥ వ॥ అనిన నద్దేవి మహాప్రసా
దంబని యఖిలభూతాంతర్యామిని గావునఁ గాశికానగరంబున గృహిణీగృహ
స్థులయంతరంగంబులనధివసించి భిక్షాప్రదానప్రతిష్టంభకారణంబై యుండెఁ
గృష్ణద్వైపాయనుండును॥ సీ॥ కాలోచితములైన కరణీయములు దీర్చి యరు
ణోదయము గాక యటకమున్న। యరుణాంశుమండలం బర్ధోదయమునందు
సమయంబు వీక్షించి సంధ్య వార్చె। గంగలోఁ జక్రపుష్కరిణీప్రహ్రదంబున నఘమ
ర్షణస్నానమాచరించె। నిలుచుండి జపియించె నియతిమై గాయత్రి సంఖ్య యష్టో
త్తరశతము గాఁగ। నగ్నికార్యము దీర్చెఁ గామారిఁ గొల్చె। ముక్తిమంటపికా
మధ్యమునఁ బఠించె। శివపురాణంబు మధ్యాహ్నసీమదాఁక। సపరనారాయ
ణుఁడు బాదరాయణుండు॥ మ॥ ఝుటితి స్యూతపలాశపత్రపుటికాశాటీప్రదే
శంబులుఁ। ఘటముల్ దామరపాకలుఁ గుగుళులఁ గండోలముల్ పూని బా।
నట వేదంబుఁ బఠించుచుం గదిసి వైశంపాయనాదుల్ సము। ద్భటభంగిం గొలు
వంగ నేగె ముని భిక్షాకృత్యయాత్రార్థమై॥ గీ॥ నెట్టుకొని కాయబీరెండ పట్టపగ
లు। తానుశిష్యులు నిల్లిల్లు దప్పకుండఁ। గాశికావిప్రగృహవాటికలనొనర్చె।

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నఖిలవిద్యాగురుండుభిక్షాటనంబు॥ శా॥ ఛాత్రుల్ పైలసుమంతజైమినులు
వైశంపాయనుండాదిగాఁ। ఛాత్రంబుల్ ధరియించియున్న దెసల౯ భైక్షంబు
వేడంగన। కుత్రాధీశ్వరునాళిపట్టణమునం గాశిందలంపన్మహా। చిత్రంబాఁగి
రమబ్బదయ్యెబుషికింజేకూరదయ్యెఁడుది౯॥ గీ॥ తిరిగెనింటింటభిక్షాంప్రదే
హియనుచు। బాదరాయణుఁడీకాశిపట్టణమున। నొట్టువెట్టినభంగి నేయుగ్మ
లియును। బిలిచియొకపట్టెడన్నంబుఁ బెట్టదయ్యె॥ గీ॥ వండుచున్నారమను
నొక్కవనజనేత్ర। తిరిగిరమ్మనునొక్క లేఁడిఁగబోఁడి। నేవకార్యంబునేఁడను
తెఱవయొకర్తు। చ్యాంకనాటంబుదెలిపదు వనితయొకతె॥ వ॥ ఇవ్విధంబునభా
గ్యహీనుండుధనంబుసుంబోలె భిక్షాన్నంబువడయలేకమఠంబునకుంజని జఠ
రక్షుధావ్యథాదూయమానమానసుండై కృష్ణద్వైపాయనుండు శిష్యులరా
వించియిట్లనియె॥ గీ॥ అక్కనేఁడుమీకుమధ్యాహ్నభిక్ష। బ్రహ్మపురివాఁడఁ
గాశికాపట్టణమున। నబ్బదోనాకపోలెమహర్షులార। వాడవాడలనీపెద్దవల్ల
కాఁట॥ సీ॥ దుర్భిక్షదోషంబుదొరకొన్నఁగడపని గడపనిగృహసూతకంబు
నంటు। నింటఁబీనుంగువోయినయేనిగడపని కడపనిపెనుద్రుముక్కగవిసెనేని।
కువలయేశుండుదండువుగొన్నగడపనికడపనిభవనంబుగాలెనేని। పితృకార్య
విధిసమీపించినఁగడపని కడపనిముట్టంటుగవిసెనేని। వేళగాకున్నఁగడపనివే
లుపులకు। మీఁదువోకున్నగడపనిమిన్నకెట్లు। గడపెనింటింట నీకాశికాపుర
మునఁ। బుణ్యగేహినియిదిమహాద్భుతముగాదె॥ వ॥ పెద్దకాలమునంబట్టిమ
నమున్నవారమిక్కాశీపట్టణంబునభిక్షాన్నంబుపుట్టనిదినంబుసుంగలదె కుతప
కాలంబునందు। సీ॥ ముంగిటగోమయంబునగోముఖముదీర్చి కడలనాలుగు
ముగ్గుకట్టువెట్టి। యతిఁజనచ్చోనిల్పి యర్ఘ్యపాద్యములిచ్చి పుష్పగంధంబు
లఁబూజచేసి। ప్రక్షాళితంబైనపసిఁడిచట్టుపమునన్నంబునునిచి నెయ్యభికరిం
చి। ఫలపాయసాపూప బహుపదార్థములతో భక్తివిశ్వాసతాత్పర్యగరిమ।
బెట్టుదురుమాధుకరభిక్షభిక్షుకులకుఁ। గంకణంబులతో సూడిగములురాయ।
గ్రమకరములబ్రాహ్మణాంగనలుగాశి। సన్నపూర్ణభవానికట్టనుఁగుఁజెలులు॥
క॥ అపరమపురంధ్రులయం। దేపుణ్యాంగనయుభిక్షయిడదయ్యెఁగటా। రేపా
డిఘేలుకనియె। నేపాపాత్మునిముఖంబునీక్షించితినో॥ గీ॥ వాఁడఁబారినయవి
వక్త్రపనసుహములు। భాజనంబులలోనసిప్పచ్చరంబు। మీకుభిక్షాన్నములు
లేమిమాకుఁదెలిసె। జేలపంటలుఁగొయ్యలేచెప్పఁగాదె॥ వ॥ చతుర్విధపురు
షార్థములకు సకటపుట్టినిల్లైన యిక్కాశీపట్టణంబునకు నేఁడుభిక్షాన్నంబు
పుట్టమికిఁ గారణంబెయ్యదియో మీరపరామర్శించిరండనిన నట్లకాకయని

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గురుని యోగంబుననందఱునన్ని ముఖంబులకుంజని యేఁచువకరంబునుం బొడఁ
గాక క్రమ్మఱవచ్చి శిష్యులందఱు బాదరాయణునకిట్లనిరి॥ గీ॥ అవధరింపుము నా
రాయణావతార। బాదరాయణ కాశికాపట్టణమున। నవకరము లేదునీయట్టియ
ధికపుణ్యు। లుండనివ్వీటి నెట్లుగీడొందఁ జేర్చు॥ సీ॥ విశ్వేశ్వరుండెందు విచ్చేసి
యున్నాఁడు కైలాసశైలశృంగంబు విడిచి। ప్రవహించునెందేని భాగీరథీగం
గ యుపకంఠమున హారమో యనంగ। నాఁకొన్నవారికి నమృతదివ్యాన్నంబు గృ
ప సేయు నెందేని గిరితనూజ। యుండుదుంఠి వినాయకుండెందు నొసలిపై యువ
రాజపట్టంబు నవధరించి। యెందులనుసుండ్రుమీయంత లేసివారు। పరమపు
ణ్యులు సంయమీశ్వరులనేకు। లట్టి కాశినిభిక్షాన్నమబ్బదనుట। వినఁగఁ బొసఁ
గునె యిది యేమివిధముగాక॥ సీ॥ జలుఁగుసంధ్యారాగ చీనాంబరము గట్టికుసు
మగర్భముగఁ గీలొక్క పువ్వుఁదుఱిమి। కస్తూరితోఁ గూర్చిగంధసారములందిముత్యా
లతాటంకములు ధరించి। సీమంతపథములఁ జేర్పుచుక్క సవరించి కురులపైఁ జిన్ని
పూగుత్తరించి। శ్రీపాదముల హేమనూపురంబులు దాల్చి కటిమీఁద వజ్రాలక
మరునిల్పి। యన్నపూర్ణా విశాలాక్షి యనెడు పేళ్ళఁ। గాశికామధ్యశృంగాట
కములయందు। విశ్వపతి జేవి మధ్యాహ్న వేళఁ బెట్టు। నమృతపాయసదివ్యా
న్నమనుదినంబు॥ గీ॥ మనము మనమన పూర్వజన్మములయందుఁ। గడపినార
ము మధ్యాహ్నకాలభిక్ష। యనుభవింపక పోవంగనలవియగునె। కమలజునకైన
నఁ బ్రారబ్ధకర్మఫలము॥ క॥ అందఱు భుజంగభూషణు। లందఱునుంగాఁకం
ఠులందఱు గిరిశుల్। అందఱు ధృతేందుకళలా। నందవనీనగరనివసనస్థిరులున
రుల్॥ గీ॥ బ్రహ్మలోకంబు గాశికి బడిసివాటు। విష్ణులోకంబు గాశికి వినిమయం
బు। దాసదాసానుదాసబృందంబు గాశి। కింద్రచంద్రాదిలోకంబులిద్ధమహిమ॥
సీ॥ శివునినివాళించు శేషాహినడురేయి బహుఫణారత్నదీపములచేత। సంత
ర్పితంబులై యర్చించునీశాను ఫలపుష్పములఁగల్పపాదపములు। కామధేను
వులిందుఖండశేఖరు నూధస్యధారలనోలలార్చు। నిధులుదొమ్మిదియుగం
తె కాలునకునిచ్చు నిర్మలమణులు గానికలుగాఁగ। గాశికాపట్టణంబు శంకరుని నె
లవు। గలి ప్రవేశింపదానందకాననమున। శ్రీనివాసంబు వారాణశీపురంబు। ము
క్తిసంధాయకంబ విముక్తకంబు॥ వ॥ అని శిష్యులు గాశీమాహాత్మ్యంబు ప్రశం
సించినవిని బాదరాయణుండు వారలకిట్టులనియె॥ గీ॥ ఉపవసింతుము గాక నేఁ
డుకిగిమఱిగిఁ। యస్తమించుచునున్న వాఁడహిమభానుఁ। జెల్లి పాణికైన లే
దెట్టు మనకు। మాధుకరభిక్ష బ్రాహ్మణమందిరముల॥ వ॥ అనియాత్రిగడ
పిముఖునాఁడు మధ్యాహ్నకాలంబున శిష్యులుం దాను పేఱువేఱ వేఱ వ్యాసుం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

డువిప్రభవనవాటికభిక్షాటనంబొనర్చి తొలునాఁటియట్లముక్కంటిమాయ నేమచ్చకంటియువాటకఁబువెట్టుకున్నఁ గటకటంబడి భిక్షాపాత్రఁబు నట్టన డువీథింబగులవైచి కోపాటోపంబున॥ గీ॥ధనమదంబును వేదవిద్యామదంబు। మోక్షలక్ష్మీమదంబునుమదిరేఁగాఁబె। కాశికాపట్టణంబునఁగరుణ లేక। బ్రాహ్మణులునన్ను నిటుభంగపఱిచిరనుచు ॥ వ॥ కృష్ణద్వైపాయనుండాత్మగతం బున॥ గీ॥ ధనము లేకుండెదరుమూఁడుతరములందు। మూఁడుతరములఁజెడు గాకముక్తిలక్ష్మి। విద్యయునుమూఁడుతరముల వెడలవలయుఁ।బంచజనునకు గాశికాపట్టణమున॥ వ॥ అనిపారాశర్యుండుక్షుత్పిపాసాపరవశుఁడై శపియిం పంజూచునవసరంబున నొక్కవిప్రభవనంబు వాకిటం బార్వతిప్రాకృతవేషం బున॥ ఉ॥ వేనలిపాటపాటనరవెండ్రుకతోఁదిలతండులాన్వయ। శ్రీనటియిం పఁగైసడలి వ్రేఁకనిచన్నులుపాలవంకలై। కౌనసియార్పవాలు దెలికన్నులక ల్కితనంబువీడ్కొనన్। మానినిహస్తమూఁదియొకమంజులభాషిణివచ్చెవీథి కిన్॥ ఉ॥ వేదపురాణశాస్త్రపదవిజ్ఞానదవీయసియైనపెద్దము। త్తైదువకాశికా నగరహాటకపీఠశిఖాధిరూఢయ। య్యాదిమశక్తిసంయమివరాయిటురమ్మని పిల్చెహస్తసం। జ్ఞాదరలీలరత్నకటకాభరణంబులుఘల్లుఘల్లనన్॥ వ॥ చేరం బిల్చియమ్ముత్తకాశిని సాత్యవతేయునకిట్లనియె॥ శా॥ ఆకంఠంబుగనిష్టమాధు కరభిక్షాన్నంబుభక్షింపగా। లేకున్నంగడునంగలార్చెదవుమేలే లెస్సశాంతుం డవే। నీకంటెన్మతిహీనులేకటకటానీవారముష్టింపచుల్। శాకాహారులుగం దభోజులుశిలోంఛప్రక్రముల్ దాపసుల్॥ గీ ॥ ఓమునీశ్వరవినవయ్యయున్న యూరు। గన్నతల్లియునొక్కరూపన్నరీతి। యటువిశేషించిశివునియర్ధాంగల క్ష్మి। గాశియివ్వీటిమీఁదనాగ్రహముదగదు॥ గీ ॥ వేయిశాఖలతోసామవే దరాశి। యేకవింశతిభేదమైబుజ్జిగమము। తొమ్మిదియునూటయొక్కండు) దోవలసది। నొరిమెనాధర్వణయజుస్సులుండుగాశి॥ వ॥ ఇట్టికాశికానగరం బుమీఁద భిక్షలేకుంటగారణంబుగానీయంతవాఁడు గటకటంబడిశపియింపం దలంచునె బ్రాహ్మణుండవుగదానీవేమన్ననుం జెల్లునటువిశేషించియాఁకొ న్నవాఁడఁగావున నీయవసరంబున నిన్ను హెచ్చు గుందాడుట మముబోఁటి గృహిణులకుమెచ్చుగాదుమాయింటికింగుడువరమ్ము కుడిచికూర్చున్న పిమ్మ టంగొన్నిమాటలునీతోనాడఁగలనప్పుడు॥ గీ॥ వైశ్వదేవాదివిధులసర్వము సుదీర్చి। యరయుచున్నాఁడునాభర్త యతిథిరాక। యతిథిపజ్క్తికిరాకున్న నారగింపఁ। డొంటియొకనాఁడుపతియిట్టియొఆకమునను॥ గీ॥ అభ్యాగంగను పస్పృశ్యనూచరించి। వేగవిచ్చేయవలయునావిభుఁడుదశమి। యాఁకటికినోర్వ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లేఁడు బ్రాహ్మణవరేణ్య! యర్కమండలమిదె క్రాలెనపరదిశకు॥ వ॥ అనినవే
దవ్యాసుండమ్ము త్తైదువకిట్లనియె॥ గీ॥ కమలలోచనకిన్నరాంగనవె నీవు। నీవు
గంధర్వభామవే నీలవేణి। యప్సరస్త్రీవె నీవు బింబాధరోష్ఠి। రమణి నీవు విద్యా
ధరరాజసుతవె॥ సీ॥ కల్యాణి నిన్ను నీ కాశికాపురములో నెన్నండుఁ గాననీ వెవ్వ
రమ్మ। నిన్ను దర్శింపంగ నిఖిలేంద్రియములకు నత్యంతసంతృప్తి యావహిల్లె।
రాహుదంష్ట్రాంకురక్రకచఘట్టనభీతిజగతికే తెంచినచంద్రకళవె। నన్ను రక్షిం
పంగ నాపాలఁ గల్గిన భాగ్యదేవతవు తప్పదు నిజంబు। ఒండెఁ గైవల్యలక్ష్మివి
యొండె నేని। గామినీత్వంబు గైకొన్న కాశిపురివె। యొండెనాఁ గొన్న వారల
నూఱడించి। యమృతభిక్షాన్నమిడు విశాలాక్షి వీవు॥ గీ॥ చేయఁగలవాఁడ
నేను నీ చెప్పినట్లు। బ్రాహ్మణుఁడఁ గాన నాకుఁ జావలము ప్రకృతి। బుద్ధిఁ గృపసేసి ర
క్షింపు పుణ్యసాధ్వి। కాంత నీ పేరు నాకు నిక్కముగఁ జెప్పు॥ వ॥ అనిన నమ్ముత్త
కాశిని సాత్యవతేయున కిట్లనియె॥ శా॥ ఊఁకో చెప్పఁగ నెంత యేని దడవౌ నోవి
ప్రశార్దూలస్మీ। వాఁగొన్నాఁడవు భోజనోత్తరమునం దాస్థ సమైయుండియు।
ఱాఁకం బెట్టక చెప్పెదన్ సకలవృత్తాంతంబునుం చేటగా। నీకన్ వేళ యతిక్ర
మించెఁ గుడువన్ విచ్చేయుమా క్రమ్మఱన్॥ వ॥ అనినం బారాశర్యుం డయ్యా
ర్యతో నమ్మా యొక్క విన్నపంబుగల దాకర్ణింపుమని యిట్లనియె। గీ॥ అయుత
సంఖ్యశిష్యులాయాయివీథుల। వేఱువేఱ భిక్షవేఁడి తేర। నేను నొక్కవీథి నే
కాంతవృత్తి మైఁ। బర్యటించి తెత్తుఁ బంచభిక్ష॥ చ॥ దినము దినంబు దప్పకిటుఁ ద్రి
మ్మరి చాలఁగ భిక్ష యెత్తియేఁ। జను నెడఁ గూడ వత్తురుకృశానసమానులు నన్ను
బైలజై। మినిముఖులైన శిష్యులు సమిద్ధమతిం బురసూర్యవీథికన్। మునుకొ
నియొయ్యనొయ్య గతముం గతవల్లియునుం బఠించుచున్॥ గీ॥ శిష్యులును నేను
గూడి రాజీవనేత్ర। యాశ్రమమునఁ బాషాణమతాంతరమున। రాశివోయుదుమ
ఖిలపాత్రములయందు। నాఁడఱును దెచ్చినట్టి భిక్షాశనంబు॥ సీ॥ పాయసాపూ
పసూపపదార్థనివహంబు లేకీభవించిన నేర్పడించి। యన్నింటసగమతిథ్యభా
గతార్థంబు భాజనంబుల నించి పాయఁ బెట్టి। సగము భాగీరథీసలిలధారాప్రపూ
రంబునఁ బ్రక్షాళితంబు సేసి। తారతమ్యమున వృద్ధపురస్సరంబుగఁ బరిపాటి వే
ర్వేఱఁ బంతి సాగి। యర్థి నమృతాయతామని యనుమతించి। యేను మున్ను ప్రా
ణాహుతులు త్తేఁ జూచి। చేయుఁ బ్రాణాగ్నిహోత్రంబు శిష్యకోటి। మొంత
యును గాలమీ వ్రతం బిట్లు సెల్లె॥ ఉ॥ ఎన్నఁడుఁ జూడ మున్నిపము నిట్టి మహాద్భు
తమేమి చెప్పుదుం। గిన్నరకంఠి యొట్టిడిన కీలునఁ గాశీపురంబునందు భిక్షాన్నము
లేదు నీయడుగులాన నిజంబుగ విన్నవించెదన్। నిన్నటనుండి యేము నిరుసీఁగియు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నుంటిమినిట్టుపాసముల్॥ ఉ॥ చట్టలుడప్పిమైనవురుసౌరయిఛాత్రులుదారుగా
శికా। హట్టములందుఁగూటికినుపాయములేక పరిభ్రమింపవా। రెట్టరిపోవని
మ్మనుచునించుకయేనియుఁదాల్మి లేకయే। నెట్టుభుజించువాఁడథవ శ్లేక్షణయొ
క్కఁడనీగృహంబునన్॥ గీ॥ అస్తమింపంగఁజేరి నాఁడహిమకరుఁడు। శిష్యులే
కాకయయుతంబుఁజిగురుఁబోఁడి। వ్రతముఁదప్పిభుజింపంగవలమగాదు। నేఁడు
నిన్నటిమఖునాఁడునిక్కువంబు॥ చ॥ అనవుతునల్లనవ్వికమలాననయిట్లను తె
స్సగాకయో। మునివరనీవుశిష్యగణముంగొనిచయ్యనరమ్మువిశ్వనా। థునిక్ర
పపేర్మినంధరలిఖుల్ చనుదెంచినకామధేనువుం। బనిగొనునట్లువెట్టుదునపా
రములైనయభీప్సితార్థముల్॥ వ॥ అనిననట్లకాకమహాప్రసాదంబని వేదవ్యా
సుండుశిష్యులంగూర్చికొని భాగీరథికింజనియుపస్పర్శంబాచరించియేతెంచిన॥
గీ॥ గొడుగుపాగలుగిలుకలుగులుకరింప । నిందుబింబాస్య నెదురుగానేగుదెం
చి। ఛాత్రసహితంబుగాఁబరాశరతనూజు।బంలిసాగించెభుక్తిశాలాంతరమున॥
వ॥ అనంతరంబావిశాలాక్షీమహాదేవియనుభానంబున నమ్మహామునులముం
దటంగనకరంభాపలాశపాత్రంబులయందు విచిత్రంబుగాఁగంటకాపూపలడ్డు
వంబులునిక్షైనకుడుములునప్పంబులు నిప్పట్లుజిల్లెడు కాయలువోసియలుసేవి
యలునంగరపూవియలుసారిపత్తెలుజొత్తరలుజక్కిలంబులు మడుఁగుఁబూ
వులుమోరండలుబుంగ్రడేకుఖండంబుఁబెండ ఖర్జూర ద్రాక్షానారికేళకదళీప
నసజంబూచూతలికుచ దాడిమీకపిత్థకర్కంధూఫలంబులు గసగసలుఁబెస
రుపులగములుఁజెఱకుగుడములునరిసెలుబిసకిసలయములవరుగులుఁజిరుగడ
ముబడిదములు బులుపలుబులివకుగులు నప్పడంబులుఁబప్పులు రొట్టియలును
జాపట్లుపాయసంబులు గర్కరీకారవేల్ల కూశ్మాండనిష్పావకపటోలికా కో
శాతక్యలాబూశిగ్రూదుంబరవార్తాకబింబి కాకరవిందశలాటువులును గంద
యుబొందయుఁజారులుఁ దియ్యగూరలుఁబచ్చడులు బజ్జులుగిజ్జిఱులువడియం
బులు గడియంబుగాయంబులును గంధతోయంబులునుండ్రాలుఁబాలును న
నుములుమినుములు బుడుకులు నడుకులునిడియును జలిమిడియును దెబ్బడ
యువడయునుసక్కెరలుచక్కెరలు నేతులుదేనెతొలలు భిట్టునుగంటును
దోఁపలుబూపలుమోదకంబులు గుడోదకంబులు ముక్కలుమిరియలిచా
క్కంపుపేరుఁభ్రాలమిలమిలని రాజనంపుమడుంగు టోగిరంబులు పాడబం
బులతోడంబానకంబులతోడం దిమ్మనంబులతోడదధిపిండ ఖండంబులతో
డమీఁగడలతోడమజ్జిగలతోడ నూరుఁగాయలతోడ నంబకళంబులతోడ
రసావళులతోడంగూడభుగభుగందొగవుఁగంపులతోడంబ్రతిభటించురామా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఠామోదంబును రామఠామోదంబుతోఁ మంతనంబాడు మెంతులనెత్తావులు మెంతులనెత్తావులతోఁ బిత్తరించు జీరకంబులసౌరభంబును జీరకంబుల సౌరభ్యంబులతోఁ డంద్రస్తరించు కుస్తుంబురుకిసలయవాసనలును గుస్తుంబురుకిసలయవాసనలతోఁ జంబిసాళించు గఱివేఁపాకుపరిమళంబును గఱివేఁపాకు పరిమళంబుతోఁ సంబంధించు కమ్మగసిందగంధంబును గమ్మగసిందగంధంబు తోడం దాఱ్కొను నేలకులసౌరభంబును నేలకులసౌరభంబులతోఁ సాళగించు కాలాగరుకురంగనాభికర్పూరగంధసారనీహారవాఃపూరంబులవలపును గాలాగరు కురంగనాభికర్పూరగంధసారనీహారవాఃపూరంబులతోఁ డంగలహించుమహిసాక్షి గుగ్గులుధూపధూమంబులకమ్మదనంబును భోజనాగారగవాక్షమార్గంబుల వెడలికాళికానగరఘంటానీధులం బౌరనాసికాపుటకుటీరంబులకుఁ గుటుంబకంబుగా మిరియంబు పెరిమయుఁ బసపుపసయున్ శొంఠిసొబగు నావశేవయు సింధుప్పచాగయుఁ గారాంబువ్వనువ్వంబును జిప్పిలియొప్పును నల్లంబుమొల్లంబును జింతగ్రొజ్జురజ్జును బేలపిండిమెండును నిప్పుపూమొగ్గల యగ్గలికయు వెన్నపెన్నాటకంబును గలిగియొక్కొక్కమఱియుఁ దనకుం దానునులి వేఁడి కట్టావితోఁ నావిర్భవించిన॥ సీ॥ తరుణకంకేళిపాదపపల్లవముచాయశవణించు జడలజూటంబుముడిచి। హైమంబులైనరుద్రాక్షకుండలములుశ్రవణపాశములందుసంతరించి। నిర్నాభిబిలముగా నెఱివీఁగు బొజ్జపై సలిలకాషాయవస్త్రముధరించి। యాపాదమస్తకంబఖిలాంగకంబుల నవ్యభస్మోద్ధూళనంబొనర్చి। పాశుపతదీక్షరూపంబువడసినట్లు। శాంతిపుంభావమొందినసోస్థవమున। బంతి నడిమికినేతెంచి భవనభర్త। తపసులకుభక్తినన్నంబుదారవోసె॥ గీ॥ ఆరగించెఁజతుర్విధాహారములను। మనసుకోరికెనిండంగమునిగణంబు। వారిబంతిన కుడిచెనావాసభర్త। ధర్మగేహినితాలవృంతంబువీవ॥ వ॥ భోజనానంతరంబు ననాస్థానమంటపంబున సుఖోపవిష్టుండై ధర్మపత్నియుం దానుగృహపతి బాదరాయణురానించి కూర్చుండనియమించి కనుసన్నఁ జేసి విశాలాక్షినతనితోఁ నాడఁగలమాటలాడుమనిన నమ్మహాదేవిసాత్యవతేయునకిట్లనియె॥ గీ॥ ఆరగించితెకడుపునిండారనీవు। శిష్యతతిభోజనంబు సేసెనెయఛేచ్ఛ। నదసుఁదప్పినఁ దలఁగియుంతంతనున్న। వారులేరుగదయ్యమీనంగడమునఁ॥ వ॥ అనినబాదరాయణుండుమహాదేవిషడ్రసంబులయందునొక్కొక్కరసంబుల్బణంబునునను ల్బణంబునుల్బణానుల్బణంబనుమూఁడుప్రకారంబులముయ్యాఱుభేదంబుల నాస్వాదనీయంబులైచతుర్విధాహారంబులయందు మాజిహ్వాకుంబండువుసేసికడుపునిండభుజించితిమి వాసరద్వయోపవాస సంప్రభూతజఠరగోళక్షుధా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గ్నితాపంబు శమించె నవసరంబు దప్పి భోజనంబు లేక యంతంతనున్నవారు మా
యం దెవ్వరును లేరు మున్నెన్నఁడుం జూడము వినము నీయట్టియద్భుతంబుం గల
దె పాత్రంబులయందు విచిత్రంబులగు నన్నంబులు సవ్యంజనంబులయి తమకుం
దామావిర్భవించు టెట్లు మీప్రభావంబు మీరె యెఱుంగుదురు మాకుఁ జూడ
విశాలాక్షి యీయయ్య యా విశ్వేశ్వరశ్రీమన్మహాదేవుండును గావలయు నని ప
లికిన విని యీ యాశానియతండు గాశీనగరంబునకుం జేసిన యపరాధంబునకుం దగిన
శిక్ష సేయం దలంచి యిట్లనియె॥ క॥ మేలగు కాశీనగరం। బీలాగున భక్తిగలిగె నే
భోజనమే। వేళంబుట్టదు పుట్టని। వేళలకున్నిదియ తగవు వేదవ్యాసా॥ ఉ॥ ఎట్టు
పురాణములు పదియు నెన్మిదిఁ జెప్పితి వెట్టు వేదముల్। గట్టితి వేర్పఱించి నుడికార
ము సొంపెసలార భారతం। బెట్టు రచించితీవు బుషి వెట్టయి యొక్కదినంబు
మాత్రలోఁ। బొట్టకు లేక తిట్టెదవు పుణ్యగుణంబుల రాశిఁ గాశికన్॥ క॥ క్రోధం
బు ఫలమొనిక్రమ్మల। బోధమునకుఁ దీర్ఘనాసమునకహంకారంబే। క్రోధము వారాణశి
పైఁ। గ్రోధించిన విశ్వభర్త గోపింపఁడొకో॥ వ॥ వారాణశి ముక్తిస్థానంబు తీ
ర్థము మీఁద నెవ్వండ న్యాయము దలంచువాఁడు రుద్రపిశాచంబగు నని పలికి భ
వాని భవుని యాననంబు వీక్షించిన॥ గీ॥ కాశినుండంగ నర్హుండు గాఁడు వీఁడు। వెడ
లిపొమ్మను మాటలు వేయు నేల। క్రోధనుం డెట్టు కైవల్యకలగ్రుహంబు। నాని
వాసంబు కాశికానగర మెట్లు॥ వ॥ అని విరూపాక్షుండు పరుషాక్షరంబులఁ దన్ను
నధిక్షేపించి పలికిన నంగలంగి వడవడ వడంకుచు వేదవ్యాసుండయ్యాదిమదంపతు
ల పాదారవిందంబులకుం బ్రణమిల్లి యపరాధంబు సేసితిఁ గోపంబు పసంహరింప
వలయు నని ప్రార్థించిన। సీ॥ కాశికాపురిఁ దొంటికట్టడ నుండ నీ పుణ్యకాలము
నందుఁ బూతతిథిని। వచ్చువాఁడవు శిష్యవర్గంబు నీవును నైదు గ్రోశములకు న
వుల నేల। నుండువాఁడవు పైఁడికుండలు ప్రాకారవలయంబుఁ బొడగాన వచ్చు
చోటఁ। దక్కన్యతిథులఁ దీర్థంబు నిందింపకు బుద్ధిమంతుఁడవు గాఁ బొమ్ము బ్ర
దుకు। మంచు నంత హితార్థుండయ్యె నగజతోడ। విశ్వనాథుండు మునియును వి
శ్వభర్త। యానతిచ్చిన యట్ల యధివసించెఁ। గాశికాపురి కెడద వ్వగలుగు
నడవి। గీ॥ అనిన విని కుంభసంభవుఁ డాదరమున। నాంబికేయునకభివాదనంబు
సేసి। కాశిఁ గల తీర్థములును లింగములు నాకు। నానతిమ్మని ప్రార్థించి యడుగు
టయును॥ వ॥ కార్తికేయుం డౌర్వశేయున కిట్లనియె॥ సీ॥ అనఘ యిట్టుల మా
తల్లి చూచి గౌశంభు। హస్తములు మోడ్చి యడిగిననధిక కరుణ। నానతిచ్చె విశాలా
క్షి యనేకు పేర। యస్మదంబకుఁ గరుణ చంద్రార్ధమౌళి॥ వ॥ విశాలాక్షి మోక్ష
లక్ష్మికిం బుట్టినిల్లగు కాశీపట్టణంబున విశ్వేశ్వరాభిధానుండనైన నా చుట్టు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సనుంబంచక్రోశమధ్యంబుననువిరించిహరిపురందరాదిబృందారకవందనీయం
బులై గూఢంబులు నగూఢంబులు గూఢాగూఢంబులగు దివ్యలింగంబులుం
బుణ్యతీర్థంబులుం బావనవాపీకూపతటాకంబులు లెక్కించి చెప్పఁగోచరంబుగా
వుద్దేశమాత్రంబునం జెప్పెద సావధానమతివై యాకర్ణింపుము సారసలోచన
సారస్వతేశ్వరుండు సారస్వతప్రదుండు నీలవేణిగోపేశుండు దాక్షిణ్యనిధియ
చలకన్యకదధీచీశ్వరుండు పాపమోచకుండు కనకకేతకీకుసుమగర్భపత్రసగోత్ర
గాత్రీశ్వరుండీమహామంత్రఫలప్రదాత లజ్జావతీవిశ్వేశ్వరుండు గుజ్జుకల్పతరు
పుతలోదరీవేదేశ్వరుండు కరుణోదధికుశేశయగంధియాదికేశవుండఖిలక్లేశనా
శకుండుతన్వంగిసంగమేశ్వరుండుతంగేటిజున్నురతిబోటిచతుర్ముఖేశ్వరుండుభ
యత్రాతయింతిశాంతికదేవి చింతామణికాంతికాంతికేశ్వరుండు సంతతికరుం
డువిపులశ్రోణికపిలాహ్రదంబులఖిలమదగదాగదంకారంబుకిసలయోష్ఠియా
నసూయేశ్వరుండు కొంగుపసిడి ముగ్ధసిద్ధివినాయకుండు కామధుగ్ధేనువుశర
ణ్యహిరణ్యకశిపులింగంబుముంగిటినిధానంబు మందగమనమందాసురేశ్వరుం
డువందారుజనమందారంబు సురతిసత్కవీశ్వరస్కందేశ్వర ప్రసన్నవదనేశ్వ
రులుశాశ్వతైశ్వర్యసంధాయులు చండిప్రసన్నోదకుండంబుదురితఖండనంబ
ష్టాదశ యోగపీఠికాధిష్ఠాత్రి యష్టహసేశ్వరుండుఘటితాఘప్రఘట్టుండుజగ
ద్ధాత్రిమిత్రావరుణవృద్ధవిశిష్టకృష్ణ యాజ్ఞవల్క్యప్రహ్లాదవైరోచనేశ్వరులుస
ర్వాధీనఫలప్రదాయకులు పల్లవపాణిబాణచంద్ర విద్యేశ్వరుల భద్రవిద్రావ
ణులుకర్ణమోటీనికటదేవిజంబేటికాలువగౌరీవీరేశ్వరుండు వారాణశిపం
చముద్రమహాపీఠపట్టాభిషిక్తుండు లీలావతీవాలిహనుమదాశ్వినేశ్వరుల లిం
గంబులుమంగళప్రదంబులు వెండియు॥ దండకము॥ వినుమభినవవిద్రుమాతా
మ్రదంతచ్ఛదాభద్రకుండంబు గండూషితాశేషదోషంబు భద్రేశ్వర శ్రీమ
హాదేవుఁడందుండుఁదత్కుండపూర్వోత్తరాశావిభాగంబునం జక్రకుండంబు
చక్రేశుఁడందుండుఁదత్సేవసంసారచక్రక్రమప్రక్రియాధిక్కృతిప్రౌఢతనైఁ
దుతాశంద్రికూటేశ్వరుండుండునాచేరువన్ శూలకుండంబుశూలాహ్రదస్నా
నపానంబులన్ మానవుండొందు నేనోనివృత్తిందదగ్రంబునన్నారదేశుండుగో
టీశుఁడుంగోటితీర్థంబునంగాలకాధీశుఁడున్ దుర్గచాముండియున్ భార్గవేశుం
డున్నగాపిలేశుండు నోంకార మత్స్యోదరీతీర్థరాజంబులన్ శంఖకర్ణేశ్వరా
ఘోరనాథేశుఁడున్ రుద్రదాసహ్రదంబున్ మహాపాతకోపద్రవోద్రేకవి
ద్రావణప్రౌఢముద్రాసమున్నిద్రరాత్రోదయస్ఫూర్తులై యుండ్రునాచక్కఁ
టింగాస్తుభేశుండుసిద్ధేశుఁడుంగామ కుండంబులక్ష్మీశ సత్యాన్నతేశానులుం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జం(ద్రకుండంబునిం దేశిచం దేశ్వరాగ్నీశులు బాలచం(ద్రేశుండు వృద్ధకా శేశలింగంబు దక్షేశలింగంబు నైరావణాధీశలింగంబు ధన్వంతరీశానలింగంబు నుం దుంగనాథేశలింగంబు శ్రీభైరవానీశలింగంబుదర్శించి మర్త్యుండుమృ త్యుధ్వంబైన భీత్యుద్భవంబుల బెడంబాయు వ్యాసేశ్వర వ్యాసకుండంబు లును బంచచూడాసరోమధ్యమేశానమందాకినీతీర్థముల్ రామభ(ద్రేశుండు జంబుక(శీమతంగేశులు సిద్ధకూపంబుసిద్ధేశుండు వ్యాఘ్రలింగంబుశాతా తపేశానుండు హారితేశుండు గాణాదకూపంబు గాణాదలింగంబు నాపాధనా థేశుండు భారభూతేశుండు శ్రీగభస్తీశుండు మంగళేశుండునుండ్వప్తు నాథేశుండు దైవదైతేశుండు మంగళాదేవియును శ్రీమయూఖాంకుండు వ్యాఘ్రపాదేశుండు శ్రీవిభాండేశలింగంబుసిద్ధేశలింగంబు నాలక్షకోట్య ర్బుదన్యర్బుదానేకలింగంబులాకాశగంగా(ప్రతీరంబునం గాశికాక్షేత్రసీమావి భాగంబునను భోగమోక్షంబులు సేవక(శ్రేణికిం జాలుకల్యాణికాత్యాయనీదే వి నారాయణీశ్రీవిశాలాక్షి సత్యంబుసత్యంబుసత్యంబుసత్యంబుముమ్మాటికిన్॥ క॥ గంగాధరుసన్నిధిహరి। ముంగిటం జదివినను విన్నముక్తిధరిత్రీ। లింగాభిధాన మాలిక। భంగించునుబంచజనునిపాపౌఘములన్॥ గీ॥ ఒక్కపేర్లింగంబు లు పెక్కుగలవు। కలవు పెక్కొక్కపేరివకలువకొలంకు। లొక్కపేరివకలవు పె క్కువివనములు। గాశికాపట్టణమునందుఁ గలువకంఠ॥ గీ॥ అంధువులసంఖ్య లె క్కింపనలవిగాదు। కుండములసంఖ్య లెక్కింపంగొలందిగాదు। వాపికలసంఖ్య లెక్కింపవలను గాదు। పద్మలోచన కాశికాపట్టణమున॥ మ॥ ముసువున్మెచ్చట యు(న్రహస్యమునను న్ముద్రించి నానాదివా। కసులాస్థానముగూడియాడుదు రుశ్రీకాశీ(ప్రదేశంబునన్। గస వైవు ప్పైటుభాగ్యమైనమనకున్ గల్పింపదా దైవ మీ। కసుమాలంబగునాకమేలయనియుత్కంఠాతిరేకంబునన్॥ గీ॥ కాశిశివ లింగకోటులఁగన్నతల్లి। కాశికైవల్యఫలదానకల్పవల్లి। గంగగారాబునెచ్చెలిక త్తె కాశి। సురనరోరగదైత్యసంస్తుత్యగాశి॥ గీ॥ శైలసుతసర్వతీర్థైకజన్మభూమి। సర్వవేదపురాణశాస్త్రములగరిడి। సర్వపాపౌఘజలదజంఝామరుత్తు। సర్వమో క్షమ్ములకునునాస్పదముకాశి॥ ఉ॥ దుర్గహిమాచలంబుపయిదుస్సహమైనతపంబు సేసితద్ధూర్గరిమంబునన్ననుగుతూహలిజేసితివీవుగాశినై। సర్గికమైనతేజమునసం తనమందగజేయుననున్నని। మార్గముకాశికానగరిమార్గముజూడుమ యెద్దియెక్కు డో॥ క॥ నీ వెంత(ప్రియవునాకును। దేవిపిశాలాక్షి సర్వదేవనమస్యా। కైవల్యజన్మ నిలయము। (శీవారాణశియునంత(ప్రియమైయుండున్॥ గీ॥ స్కందనందిమహాకాళక రటిముఖులు। నైగమేషవిశాఖులునలిననేత్ర। పట్టిచూడంగనాకెంతపరమహి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తులు। పాయకవిముక్తముననున్న ప్రజలునట్లు॥ గీ॥ వేల్చినారుతపంబుగావిం
చినారు। తీర్థములుసర్వములునుసాధించినారు। కమలలోచనయానందకాననము
నఁ। బాయకుండెడుజనులుప్రాగ్భవమునందు॥ గీ॥ భువనభారంబునకుఁగాఁగఁ
బుట్టినారు। కాశిఁగాపున్న ప్రజలుదక్కఁగలతాంగి। యక్షగంధర్వగరుడవిద్యా
ధరులును। దండశూకులునర్థవాదంబుగాదు॥ గీ॥ కాశికాపురినున్న పుల్కసునిఁ
బోల। రితరభూములనున్నవారెంతవారు। శ్రోత్రియులయింటఁబుట్టనీశ్రుతు
లునాల్గునభ్యసింపంగనీసరోజాయతాక్షి॥ సీ॥ సాక్షాద్ద్విసంఖ్యాధికేక్షణుఁడ
నవచ్చుఁగాశిఁగాఁపురమున్న కాఁపుకొడుకు। కాశిఁబంచక్రోశికడసీమ మొల
చినగరికతోఁ బ్రతిరావుకల్పకములు। కల్పాంతకాలంబుగరుసుదాఁటిననాఁడు
గాశిముంపఁగ లేదుకడలివెల్లి। బ్రహ్మమలకుఁగాశిపాదచారమకానియెక్కను
ర్యాదలేదెక్కిరింత। సుదతిపాపములకునుజుక్కెదురుకాశి। వెలఁదియుపపాత
కములకువిషముగాశి। భామకల్యాణమునకాటపట్టుకాశి। యింతిమోక్షముల
కుఁబుట్టినిల్లుకాశి॥ గీ॥ అగ్నికుండంబులనుదీర్థమాడినఫల। మన్నిలింగంబులకు
మ్రొక్కినట్టిఫలము। గలుగునీహారగిరిరాజకన్యనిజము। మరిగియాతీర్థములు
విన్నమానవులకు॥ సీ॥ జపియింపఁదగుఁబితృశ్రాద్ధకాలంబులనిమ్మహాస్తోత్రమ
ద్రీంద్రతనయ। పంచమహాపాపభద్రేభపంచాస్యమిమ్మహాస్తోత్రమద్రీంద్రత
నయ। పఠియించువారలపాలికల్పద్రుమంబిమ్మహాస్తోత్రమద్రీంద్రతనయ। నా
కునత్యంతమనఃప్రమోదావహంబిమ్మహాస్తోత్రమద్రీంద్రతనయ। డాంబికునకు
ద్ధతునకునధార్మికునకుఁ। గూటసాక్షికిశఠునికిఁగుత్సితునకు। హేతువాదికిఁగ్రూ
రునకీనర్హ। మిమ్మహాస్తోత్రరాజమద్రీంద్రతనయ॥ వ॥ అనిగంగాధరుండు కాశీ
లింగతీర్థవృత్తాంతంబు విశాలాక్షికివినిపించుచుండె నాసమయంబునమంద
రాచలంబుననుండిదివోదాసనివాసానంతరంబుగాశికేతెంచి బహిర్గేహంబునం
బట్టాభిషేకంబుగైకొని యంతర్గేహప్రవేశంబునకు శుభముహూర్తంబుప్రతీ
క్షించుచుండ నమ్మహోత్సవకాలం బాసన్నంబగుటయు నందికేశ్వరుం
డేగుదెంచియిట్లనియె॥ సీ॥ ఊర్జమాసంబుననుడురాజునభివృద్ధి ప్రతిపద్దినంబున
భాస్కరుండు। కనకహర్మ్యశిఖాగ్రకనకకుంభంబుగానభిజిత్తునందుమధ్యాహ్న
వేళఁ। బాలేయకరుఁడుసప్తమరాశితోఁగూడఁబంచగ్రహములుచ్చపదవినుం
డఁ। గరణంబుయోగనక్షత్రంబులును లెస్సగాలగ్నసంశుద్ధికలిమిమెఱయ। మం
చికాలంబుసాధించిమనసుగెలిచి। బ్రహ్మహరివాసవాదులుపరమనిష్ఠఁ। గాచి
యున్నారునీరాకఁగాలకంఠ। వేగవిచ్చేయుగేహప్రవేశమునకు॥ వ॥ అనినందికే
శ్వరుండువిన్నవించినం బరమానందకందళితహృదయారవిందుండై యింత

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శేఖరుండు విశాలాక్షీసహితుండై మోక్షలక్ష్మీవిలాసదర్పణంబైన యంతః
ప్రాసాదమందిరంబుఁ బ్రవేశించి సురభిగంధంబులై గంధవాహంబులు వొలసె
గంధర్వులు దివ్యగాంధర్వంబున మంద్రకాదిమహాప్రబంధంబులు నాడి రప్సరస
లాడిరి మహర్షులు హర్షించిరి చారణులు సంస్తుతించిరి ప్రమథులు ప్రమోదిం
చిరి విద్యాధరులు పుష్పవృష్టిఁ గురిసిరి చరాచరభూతజాతంబు సంప్రీతిమేదురం
బయ్యెఁ బంచమహావాద్యంబులు చెలంగె నిబ్భంగి గృహప్రవేశమహోత్స
వారంభంబు త్రిభువనదృక్కరంభంబయ్యె నయ్యవసరంబున॥ ఉ॥ వెగ్గలమైన
వాసనలు విశ్వజగంబును గ్రమ్మ వేల్వఁగాఁ। గుగ్గులుధూపధూమముల గోచర
లీలన జాండగోళము। న్వగ్గజుఁ బాఱవానిమిళనంబునఁగాదె నభంబు గల్వపూ।
మొగ్గయుఁ బోలె నిప్పుడు సమంచితనీలిమయయ్యెఁ జూడ్కికిన్॥ గీ॥ అవసరంబి
చ్చి శివుఁడు బ్రహ్మాచ్యుతాది। దేవతల గారవించె నతిప్రియమున। నటు విశేషించి
మధుకైటభాసురారి। నాదరించెను గారవంబతిశయిల్ల॥ గీ॥ నీకతంబునఁగాదె
నాళీకనయన। కలిగెఁ గ్రమ్మఱ నానందకాననంబు। తక్కరుఁడు నేర్చునే దివో
దాసనృపతి। విబుధసందోహవిద్వేషి వెడలనడువ॥ వ॥ నీకుం బ్రియం బెయ్యది
యది యవరంబుగా నిత్తుననిన నచ్యుతుండం బికావల్లభునకిట్లనియె॥ గీ॥ ప్రియము
నాకొండు గలుగదే త్రిభువనములఁ। గలదు ప్రియ మొక్కటియ చూడఁగా లకం
ఠ। వినుము కాశికాపురి నీనివేశనంబు। కరుణసొంపారనిమ్ము నీపొరుగునందు॥ వ॥
అనిన శంభుఁడౌఁగాక విశ్వంభర నాచేరువ నేయుండు మొదల నిన్ను నారాధిం
చి పిమ్మటఁ బ్రజలు నన్ను దర్శించునారిదె చూడు దక్షిణమంటపంబైన యీ
యపవర్గమంటపంబునఁ గాశీమాహాత్మ్యపుణ్యకథలు వినునది మణికర్ణికాస్నా
నానంతరంబు ముక్తిమంటపంబునఁ బురాణంబు వినుట గర్తవ్యంబు॥ గీ॥ కాశిఁ
దీర్థంబు లెన్నేనిఁ గలుగనిమ్ము। చక్రతీర్థంబు తీర్థంబు శార్ఙ్గపాణి। కాశిలింగంబు
లెన్నేనిఁ గలుగనిమ్ము। విశ్వపతి నేనలింగంబు విహగగమన॥ క॥ కైవల్యమంట
పంబిది। నా విహరణభూమి పద్మనాభ విముక్తిశ్రీవనితాశుద్ధాంతము। గైర్వేయ
విభూష కాశికాపురమున సర్వజ్ఞ॥ వ॥ ఈ ముక్తిమంటపంబునకు భవిష్యద్ద్వాపరంబు
నఁ గుక్కుటమంటపంబను నామాంతరంబు గలుగఁగల యదియా వృత్తాంతంబు
వివరించెద నాకర్ణింపు మానందకాననంబున మహానందుండను బ్రాహ్మణుండగ్రి
వేది పిన్ననాఁడు పితృమాతృవియోగంబు నొంది యవినయనివాసంబైన యౌ
వనంబున విషయాసక్తుండై విషమశరశరశలాకాకీలితంబైన చిత్తంబున నుత్త
మాంగనను బొరిగింటి బ్రాహ్మణుని భార్య మైత్రీచ్ఛద్మంబున నపహరించి య
పేయపానంబభక్ష్యభక్షణంబగమ్యాగమనంబనాచారాచరణంబులుగ్రత్యం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బులుగావర్తించుచు॥ సీ॥ శైవుఁడై యొకవేళసర్వాంగకంబుల భూతియురుద్రా
క్షములుధరించుఁ। బతియించు శ్రీగీతపరమభాగవతుఁడై యుపశాంతిధరియించు
నొక్కవేళ। గోరగయైనైలారుగొనియాడునొకవేళనొసలిపై బండారుపసపు
దాల్చి। ప్రణుతించునొక్కవీరాదేవినొకవేళబవనిడయిసమగ్రభక్తిగరిమ। బౌ
ద్ధుఁడై యొకవేళఁగాపాలికుఁడయి। యొక్కవేళనుజైనుఁడై యొక్కవేళఁ। దిరు
గుసాయూయిచిహ్నముల్వరిథవించి। యర్థకాంక్షనుహానందుఁడవనిసురుఁడు॥
గీ॥ శైవపరిషత్తుఁగూడవైష్ణవులనవ్వుఁ। బదరుశైవులవైష్ణవప్రతతిఁగూడు।
శైవుఁడునుగాఁడుతానువైష్ణవుఁడుగాఁడు। పరమధూర్తాగ్రగణ్యుండుబాపిష్ఠు
ఁడుండు॥ క॥ ఏవేషముధరియించిన। నావేషముతనకునందమైయుప్పాత్రీ। దేవుఁడు
చెట్టునఁబుడికిన। భావంబుననుండురూపుప్రాయముకలిమిన్॥ గీ॥ ద్వారవతిగంగ
మట్టిహస్తమునఁగరఁచి। ఫాలముననూర్ధ్వపుండ్రంబుపట్టెఁదీర్చి। యుభయద
ర్భలధరియించియుదయవేళ। గంగదరినుండుదానాభికాంక్షనతఁడు॥ ఉ॥ ఏమని
చెప్పఁగాశిపురినెందునుసంకుచితాగ్రహస్తుఁడై। భూమిసురుండుదానములుపు
చ్చుకొనండుదరిద్రుఁడయ్యునే। నేమఱపాటుచూచినను నేటితటంబునదాన
కాంక్షలేఁ। దామరపాకుచందమునహస్తములిచ్చియయుండుదానికిన్॥ గీ॥ ఇవ్వి
ధంబునబ్రాహ్మణుఁడటఁగిమెటఁగి। తిరుగుచుండఁగఁబెక్కువత్సరములరిగెఁ।
గలుగుదుగపుత్రులిద్దఱక్కాముకునకుఁ। గుండగోళకవంశంబుగొనలుసాగ॥
వ॥ అక్కాలంబునందొకచండాలుండుబహుధనాఢ్యుండు పర్వతదేశవాసి తీ
ర్థయాత్రాప్రసంగంబునఁగాశికేతెంచి చక్రపుష్కరిణీహ్రదంబునందీర్థమా
డి యూర్ధ్వవస్త్రుండై దరికినేతెంచి నలుదిక్కులుంజూచి యుచ్చైస్స్వనం
బున॥ శా॥ చండాలుండనువింధ్యభూధరమహాసానుస్థలీపక్కణాస్థుండంగాశికివ
చ్చిసిద్ధతటినీతోయంబులంగ్రుంకితిన్। వెండింబైఁడియుఁదెచ్చినాఁడఁగలఁడే
విప్రుండువిద్యాసమర్థుండీయర్థముహానికేనుపిత్రిసంతోషార్థమైయిచ్చెదన్॥
గీ॥ అనినవినిభూసురోత్తములద్దిరయ్య। కాశియఁటగంగయఁటమణికర్ణికయఁ
ట। విశ్వపతియఁటయవిముక్తవిహృతిభూమి। పూలచేదానమందుబ్రాహ్మణుఁ
డుగలఁడె॥ గీ॥ అనుచుఁజేతులఁగర్ణంబులదిమికొనుచుఁ। బోవనున్నారునదిను
న్నభూమిసురులు। చూపనున్నాఁడువేల్పులభూసురుఁడొకండు। సాహసికునిమ
హానందుసన్నసేసి॥ సీ॥ ప్రార్థింపనున్నాఁడుపాదాగ్రములవ్రాలి వెలివాడవాఁడు
దద్విప్రకులుని। మేల్గొననున్నాఁడుమిథ్యాసమాధియక్కపటధార్మికుఁడప్పుక
న్నుదెఱచి। ప్రణుతింపనున్నాఁడుబ్రాహ్మణబ్రువుమాలగేల్దోయినొసలిపైఁ
గీలుకొలిపి। దీవింపనున్నాఁడుదెలిసిదోహరిబంటు చెవినక్షమాలికచెఱిపిద్వి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జూఁడు। ప్రబలతరభక్తినీలీలఁ బ్రస్ఫుటముగ। వివిధదంభంబులిబ్బంగివిస్తరిల్ల।
నంత్యజుండునన గ్రజన్మాధముండు। గంగదరిఁదీర్చు నఖిలసత్కారవిధులు॥ వ॥
అనంతరంబపరద్రవ్యజిహీర్షాలోభగ్రహగ్రస్తుండై నయయ్యగ్రజన్మాధముండు
చండాలునింగటాక్షమునవీక్షించి నిస్పృహాత్వంబునటించుచు॥ గీ॥ ఆస లేదుధ
నంబుపై నంత్యజన్మ। చాలుయాయావరముశిలోంఛంబుమాకుఁ। గలుగునే
వేశ్వసములోష్ఠకాంచనులకు। నర్థములమీఁదననివిప్రుఁడపలపించు॥ వ॥ ఆచం
దంబునమనసుపట్టియుండంజాలక॥ సీ॥ అవుఁగాక యేమిద్రవ్యము దెచ్చినాఁడ
వు తెచ్చినాఁడధనంబుదిమ్మలుగను। దెత్తుఁగాకేమియీఁదీసు నెంతసువర్ణ
మెంతయిచ్చినఁజిత్తమిగుకునంత। మేలుగాకేమిటంకాలజాళెము లెవ్వియుల్ల
పెట్టియనిండియున్నయవియె। యుండుఁగాకేమి యేనోమెందటోపాత్రమీవ
పాత్రంబుగాకెందతేల। యనుచునొయ్యొయ్యమంతనం బాడుచుండ। బ్రాహ్మ
ణుండునుజండాలభటుఁడుఁగూడి। ద్రవిణలాభంబుతీర్థయాత్రాఫలంబు। దివ్య
టమైఁగోరిభాగీరథీతటమున॥ గీ॥ అంతనమ్మక బ్రాహ్మణుండర్థపరత। నిట్టులనుఁ
బుల్కసునితోడ నెడదవడఁక। నేనయీయర్థ ముపరిగ్రహించువాఁడ। నోరుఁడు
గలసిననీధనంబొల్లఁజూవె॥ వ॥ అనిపలికినఁజండాలుండుసమ్మతించి మణికర్ణికా
హ్రాదంబుతీరంబున గోమయంబునంబట్టుసేసి మార్తాండకిరణంబులతోమా
టుమండుపదియాఱువన్నెబంగారంబురాశివోసి చతురశ్రంబగునప్పట్టుమీఁ
ద బ్రాహ్మణునిలిపి భాగీరథీజలంబులఁదత్పాదంబులుప్రక్షాళించి గంధపుష్పా
క్షతలంబూజించి యమ్మహాదానంబుధారాసలిలపూర్వకంబుగా విశాలాక్షీ
సహితుండుగాశీపతివిశ్వనాథుండుసంప్రీతుండగుంగాకయని యతనికాదానం
బిచ్చిన బ్రాహ్మణుండుసంతుష్టాంతరంగుండై నిజనివాసంబునకరుగఁ జండా
లుండునుదనదేశంబునకుంబోవుఁ దదనంతరంబ॥ క॥ బహుళద్రవ్యంబుఁబ్రతి।
గ్రహముగొనియెమాలచేతగంగకడనుని। మ్మహీసురుఁడువంశమునకును। బ
హిష్ఠుఁడోయనుచుఁజాటఁబంపిరివిప్రుల్॥ క॥ చండాలాత్తద్రవిణుఁడు। చండా
లబ్రాహ్మణుండుజగతినిసాక్షా। చ్చండాలుఁడుగాశినివీఁ। డుండిన నేముండమం
దురుర్వీదివిజుల్॥ వ॥ ఇవ్విధంబునంగాశికానగరంబున భూతాక్రోశంబుగాఁ
గన్నవారెల్లనుం దన్నునిందింప వినివినివిసివి వేసరి యొక్కనాఁడర్ధరాత్ర
సమయంబున మహానందుం డానందకాననంబు వెడలి పౌరభీతుండై కాకభీ
తంబగు దివాంధంబునుంబోలెఁ జీకాకుపడి పుణ్యదేశంబులుచొర సెలవులే
మిఁగుటుంబసహితుండై కీటకదేశంబునకుంబోవువాఁడై యటవీమార్గంబున॥

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ॥ తానునిల్లాలుకొమ్మయుఁదనయయుగము। మొలలదీనారములజాళెములు
వహించి సాతుఁగూడిచనఁగఁదస్కరులుదాఁకి। నలుగురంబట్టిధనమెల్లనొలిచి
కొండ్రు॥ వ॥ ఒలిచికొనియాదొంగలిట్లనివిచారింతురు॥ గీ॥ ధనము హేరాళమ
బ్బెనీతఁడుభళాయి। వీఁడుప్రాణాననరిగిన వెదకి వెదకి। మనల నెపమార్చుఁగాకే
లమనఁగనిచ్చు। నితనివధియింతమనినిశ్చయింతురపుడు॥ వ॥ వధియింపనిశ్చయిం
చి బ్రాహ్మణునింజేరికత్తిదీఁడిమోయివిప్రుండనీవునీకుటుంబంబునుమాయిష్ట
దైవంబులందలంచికొండనుటయు॥ గీ॥ అంబురుహనేత్రశ్రీవిశాలాక్షిఁదలఁ
చు। బ్రాహ్మణుఁడుచిత్తమునవిశ్వభర్తఁదలఁచు। దలఁచుఁబుత్రత్రయంబునస
ద్భక్తియుక్తిఁ। గంఠపీఠాగ్రకరిరాజుఁడుంఠిరాజు॥ వ॥ వెండియుమహానందుండా
త్మగతంబున॥ సీ॥ పొరుగింటిబ్రాహ్మణిఁబుణ్యగేహినినేలయపహరించితిఁగన్ను
లార్చియార్చి। పడరానిబ్రాహ్మణపదవిభస్మంబుగామధుమాంసముల కేలమరు
లుకొంటిఁ। బరమనాస్తికుఁడనై పాషండవేషంబు ఘటియించుకొనియేలకాన
నైతిఁ। జక్రపుష్కరిణిలోఁజండాలకునిచేత ధనమపారంజేలధారగొంటి। నాత
తాయికిశఠునకన్యాయరతికిఁ। బాపబుద్ధికివిశ్వాసపాతకునకు। నాకునీప్రాప్తమ
నిమహానందుఁడుండె। మస్తకమువాంచికాంతారమధ్యభూమి॥ చ॥ తలలు దెగం
గ వ్రేయుదురుతస్కరవీరులువారినల్వురన్। నలువురుఁజచ్చియన్యజననంబునఁ
గుక్కుటజాతిఁబుట్టుటం। దలఁపఁగఁగోళ్ళనంగఁగలకోళ్లనునాలుగునుండుఁగా
ననప్పలుఁగులఁగూఁటఁబెట్టుకొనిపోదురుగాశికిసార్థవాహకుల్॥ సీ॥ శేపాడిమ
ణికర్ణికాపయోవేణికమజ్జనంబాడునేమంబుమెఱయ। ముక్తిమంటపముఁలో
మునిజనంబుపఠింపవినునాదిమపురాణవిస్తరంబు। విశ్వనాథునిదివ్యవేశ్మంబు
నకుఁజేయుమైత్రిమీఱఁబ్రదక్షిణత్రయంబు। ద్వారభూములఁజల్లునీరాజనక్రి
యాదివ్యాన్నములదీర్చుదేహయాత్ర। నాల్గుజాములునుసంజ్ఞాస్వనంబొనర్చుఁ।
గోరిభజియించునొకవేళఁగొమరుసామిఁ। బ్రణవమంత్రంబుఁగేంకారపదము
గూర్చు। మిక్కుటంబగుగరిమతోఁగుక్కుటములు॥ వ॥ ప్రాగ్జన్మవాసనావశం
బునజాతిస్మరణంబుగలిగి యాకుక్కుటచతుష్కంబుముక్తిమంటపంబునాశ్ర
యించిమోక్షంబువడయుఁగావున నమ్మంటపంబునకుఁ గుక్కుటమంటపంబ
నుసంజ్ఞాంతరంబుసంభవించుననిశంభుఁడు విశ్వంభరునకు నావృత్తాంతం బాన
తిచ్చివిశ్వేశ్వరలింగంబుతో సాంగత్యంబువహించెనని చెప్పుటయు॥ గీ॥ కుంభసం
భవుఁడంబికాసంభవునకుఁ। బ్రణతుఁడై దేవతాయాత్రపంముదెలుపు। క్రమ
ముమైనేదిమొదలుగాఁగాశియందుఁ। దీర్థమాడఁగనఘాంబుధివిజవంద్య॥
వ॥ అనినంగుమారస్వామిచక్రపుష్కరిణీతీర్థంబు దేవర్షిపితృతర్పణంబు నాదిత్య

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్రౌపదీవిష్ణుదండపాణిమహేశ్వరడుంఠివినాయకజ్ఞానవాపినందికేశ్వరనరకేశ కాఫేశ్వరుల సేవించి విష్ణువిశ్వేశ్వరులనారాధించునదియనంతరంబ యోంకారలింగంబుమత్స్యోదరీకృత్తివాసోలింగంబు రత్నేశ్వరుండుచంద్రేశ్వరకేదారేశ్వరకరవీరేశ్వరదక్షేశ్వరపార్వతీశ్వరపశుపతీశ్వర గంగేశ్వరస్వస్తీశ్వరసతీశ్వరతారకేశ్వరులదర్శించునది శైలేశ్వరసంగమేశ్వరమందాకినీశ్వరమణికర్ణికేశ్వరకోపేక్షేశ్వరకాపిలేశ్వర శుక్రేశ్వరాగీశ్వరులంగులేశ్వర భారభూతేశ్వరకపిశ్వరమంబారేశ్వరతిలకపర్ణీశ్వర త్రిపురాంతకేశ్వర మనఃప్రకారేశ్వరప్రీతికేశ్వర బ్రహ్మేశ్వరాగస్త్యేశ్వరకశ్యపేశ్వరహాటకేశ్వరసేనావినాయకత్రిసంధ్యేశ్వరవిశాలాక్షుమేశ్వర శాలినాయకవృద్ధాదిత్యచండచండేశ్వరభవానీశ్వరపరాన్నేశ్వరవీరభద్రేశ్వరపంచవినాయకులంబూజించునది॥ సీ॥ యాత్రాక్రమంబిది యానందకాననవాస్తవ్యదేవతావర్గమునకు। నిది కాశికాఖండమిమ్మహాఖండంబు శ్రీమహాస్కాందవార్ధికినమృతము । పఠియించినను దీనిఁ బ్రతిలిఖించినవిన్న దానంబుచేసినదారులోహ। పాషాణపీఠికోపరిభాగమునని ల్పిగంధపుష్పములనక్షతలఁబూజ। సేసినను గాశికాభర్త-శివుఁడు విశ్వ।నాయకుడులక్ష్మినిచ్చుదీర్ఘాయువొసఁగుఁ। బ్రాభవంబు ప్రసాదించు భక్తతతికి। శ్రీవిశాలాక్షికృపసేయుఁ జింతితములు॥ శా॥ కర్ణాటక్షితిపాలమౌక్తికసభాగారాంతరాకల్పిత। స్వర్ణస్నానజగత్ప్రసిద్ధకవిరాట్సంస్తుత్యచారిత్రము। ద్గార్ణోరాశిగభీర ప్రాహ్ణముఖమధ్యాహ్నపరాహ్ణార్చితా। పన్నావల్లభరాజశేఖరమణీపంటాన్వయగ్రామణీ॥ క॥ హేమాద్రిధీరదత్తా। రామశ్రీభీమశంకరకృపాలక్ష్మీ। సామగ్రీపరివర్ధిత। భూమీసామ్రాజ్యవిభవపుణ్యశ్లోకా॥

మాలిని॥ వికచకమలనేత్రా వేమనామాంబాసుపుత్రా।
సకలనృపశరణ్యాసంశ్రితాశేషపుణ్యా।
మకరనిధిగభీరా మానినీచిత్తచోరా।
ప్రకటగుణతరంగా రాయవేశ్యాభుజంగా॥

గద్య॥ ఇది శ్రీమత్కమలనాభపౌత్ర మారయామాత్యపుత్ర
సుకవిజనవిధేయ శ్రీనాథనామధేయ ప్రణీతంబైన
[illegible]ఖండంబను మహాప్రబంధంబునందు
సప్తమాశ్వాసము- సంపూర్ణము.

SRI JAGADGURU VISHWARADHYA
JNANA SIMHASAN JNANAMANDIR
LIBRARY
Jangamawadi Math, Varanasi
Acc. No. 1926

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri